# సమాజ విజ్ఞానం

## మౌలిక అంశాలు

ఖండం-1

పూర్వయుగం

ఖండం. 2

ఆధునిక యుగావిర్భావం

BRAOU

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0247

డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

1996

## రచయితల బృందం

CM-0247
31-3-97

ఆచార్య పి.రామయ్య (ఛైర్మన్)
ఆచార్య ఆర్.వి.ఆర్.చంద్రశేఖరరావు (సంపాదకుడు)
ఆచార్య వి.ఎస్.ప్రసాద్ (సహ సంపాదకుడు)
ఆచార్య వి.ఎల్.ఎస్.ప్రకాశరావు
ఆచార్య కె.రంగారావు
ఆచార్య ఎ.ప్రసన్నకుమార్
ఆచార్య జి.హరగోపాల్
ఆచార్య వై.వైకుంఠం
ఆచార్య తిప్పారెడ్డి
ఆచార్య కె.సుబ్రమణ్యం
డాక్టర్ (శ్రీమతి) అలోకా పరాషర్ సేన్
డాక్టర్. సంజయబారు
శ్రీ. ఎస్.సుధాకర్‌రెడ్డి
డాక్టర్ ఐ.రామబ్రహ్మం
డాక్టర్ వి.సర్పయ్య (కోర్సు సమన్వయకర్త)
శ్రీ. సి.వెంకటయ్య (కోర్సు సమన్వయకర్త)

Dr. B R.A.O.U. LIBRARY
Acc. No. CM-0247
Date 31.3.97
Call No

ముఖచిత్రం
చంద్ర

పరిష్కృత ప్రచురణ, ద్వితీయ ముద్రణ 1985, తృతీయ ముద్రణ 1986, చతుర్థ ముద్రణ 1988,
పంచమ పరిష్కృత ప్రచురణ 1989. **1993 - 94**, 1995-96

© 1985

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని
ఏభాగం అయినా ఉపయోగించుకోదలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతిపొందాలి.

ఈ భాగాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళికలో భాగం.
పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరిలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్), డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
రోడ్డ్ నెంబర్. 46, జూబ్లి హిల్స్, హైదరాబాద్ – 500 033

Printed at Boys Town Industrial Training Centre, Jahanuma, Hyderabad - 500 053.
✆ 524611, 524612, 524613, 524614, Fax: 040-563720.

# అధ్యయన లక్ష్యాలు

మానవ సమాజ పరిణామంలో చుట్టూగల పరిసరాల ప్రభావం, యుగ యుగాలుగా ఎలా మార్పులు చెందుతూ వస్తుందో దానిలోనున్న ప్రధాన ధోరణులను విద్యార్థులకు పరిచయం చేయడమే సమాజ విజ్ఞానం, విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర మౌలిక పాఠ్యాంశాల ముఖ్య ధ్యేయం. ఈ బోధనా ప్రయత్నానికి ప్రధాన కారణం ఇప్పటి ఉన్నత విద్యలో సమగ్రమైన మానవ చరిత్రకు తగిన ప్రాముఖ్యం లేకపోవడమే. అయితే మానవ చరిత్రకు ప్రాముఖ్యంగల పాఠ్యాంశాలు విద్యార్థులకు ఉపయుక్తం, ఉత్తేజకరమని ప్రతిచోటా గుర్తించారు. ఈ రకమైన పాఠ్యాంశ బోధన మానవ చరిత్ర క్రమంపట్ల స్పృహను, మానవుడు సాధించిన విజయాల ప్రాముఖ్యం పట్ల చైతన్యాన్ని కలిగిస్తుంది. విశ్వవిద్యాలయాల వివాళాల సంఘం దాదాపు ఈ పాఠ్యాంశాలు రూపొందించిన మార్గంలో మౌలిక అంశాలను ఉన్నత విద్యలో చేర్చాలని సూచించింది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఈ రెండు పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించడం అవసరమని భావించింది.

అధ్యయనం వీలుగా ఉండడంకోసం రెండు పాఠ్యాంశాలను వేరువేరుగా రూపొందించినా, ఈ రెండుకూడా విజ్ఞాన రంగంలో విడదీయరాని అంతర్భాగాలని గ్రహించాలి. ఉదాహరణకు సమాజ విజ్ఞానం మౌలికాంశాలలో సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక పరిణామాలను తెలిపే సమాజాభివృద్ధి చేరివుంటుంది. శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం మౌలిక అంశాలలో మానవుని చుట్టూ ఉండే భౌతిక ప్రపంచం పరిణామాన్నిగూర్చి, సాంకేతిక విజ్ఞానం కలిగించిన మార్పుల గురించి తెలుసుకుంటాం. మానవుని వైజ్ఞానిక, ఆర్థిక, సాంఘిక చరిత్ర, మానవుల ఆలోచనలు, నమ్మకాలు, కృషి తన చుట్టూవున్న భౌతిక ప్రపంచంపై చూపిన ప్రభావం యొక్క ఫలితమే అని తెలుసుకుంటాం. మరో విధంగా చెప్పాలంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిణామాలు మానవ చరిత్ర, మానవ జాతి పురోగతిలో అంతర్భాగాలే కాబట్టి ఈ రెండు పాఠ్యాంశాలు మానవుడు, ప్రపంచం అనే ఒక విజ్ఞాన విషయం గురించి తెలిపేవిగా భావించాలి.

ఈ సంపుటిలో సమాజ విజ్ఞానానికి సంబంధించిన అధ్యయనం ఈ క్రింది ఆశయాలను సాధించడానికి కృషిచేస్తుంది.

BRAOU

1. మానవ చరిత్రలో యుగయుగాలుగా సంభవించిన ప్రధాన పరిణామాలను ముఖ్యంగా సాంఘిక పరిస్థితులు, నమ్మకాలు, ఆలోచనలు, రాజకీయ మార్పులగూర్చి విద్యార్థికి అవగాహన కలగజేయడం. మరో విధంగా చెప్పాలంటే ప్రపంచ చరిత్రలో ప్రధాన చారిత్రక మార్పులను గురించి విద్యార్థులలో చైతన్యం కలగచేయటమే.

2. మానవ చరిత్రలో జరిగిన మార్పుల స్వభావాన్ని విద్యార్థి అర్థంచేసుకొనేటట్లు చేయడం, చారిత్రక మార్పులకు దారితీసిన పరిస్థితులను గురించి విద్యార్థి ఆలోచించేటట్లు చేయడం. ఈ సందర్భంలో మానవుని ఆలోచనలు, పనులు అతని చుట్టూవున్న భౌతిక ప్రపంచంపై కలుగచేసిన ప్రభావాన్ని విద్యార్థి దృష్టికి తేవడానికికూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది.

3. నేటి కాలంలో ముఖ్యంగా భారతదేశంవంటి మూడవ ప్రపంచ దేశాలలో కలుగుతున్న పరిణామాలు వివరంగా విశదీకరించటంతోపాటు మూడవ ప్రపంచంపై ఆధునిక పరిణామాలు కలుగజేస్తున్న ప్రభావాన్ని వాటి పరిమితులను కూడా విద్యార్థి దృష్టికి తేవడానికి కృషిజరిగింది.

ఈ కోర్సులో మూడు ఖండాలున్నాయి. మొదటి దానిలో ఆధునిక కాలానికి ముందు సంభవించిన ప్రధాన సంఘటనలను గురించి చర్చించటం జరిగింది. భూమిపై మానవుడు ఉద్భవించడం సమాజం ప్రారంభం కావడంను గురించిన చర్చతో ఈ కోర్సు మొదలవుతుంది. ఈ ఖండంలోని ఇతర భాగాలలో తొలి నాగరికతలు, ప్రాచీన నాగరికతలు, మధ్యయుగ సమాజాల గురించి చర్చించబడింది. ఆధునిక కాలంలో మానవ సమాజం వైజ్ఞానికంగాను, భౌతికంగాను పొందిన మార్పుల గురించి రెండవ ఖండంలో చర్చిస్తాం. నేటి ప్రపంచాన్ని అర్థంచేసుకోవాలంటే ఆధునిక చరిత్రపట్ల పూర్తి అవగాహన అవసరం. ఆధునిక ప్రపంచం ఆవిర్భావానికి కారణభూతమైన యూరప్‌మీద దృష్టి కేంద్రీకరించబడుతుంది. మూడవ ప్రపంచంగా పిలువబడే దేశాలలోని ప్రస్తుత పరిస్థితిని మూడవ ఖండంలో విశదీకరించడం జరిగింది. ఈ ఖండంలోనే భారతదేశాన్ని గురించి ప్రత్యేకంగా వివరించడం జరిగింది.

# విషయసూచిక


| భాగం పేరు | పేజి |
|---|---|
| 1. ఆదిమ మానవుడు | 2 |
| 2. సమాజ ఆవిర్భావం | 14 |
| 3. సంస్కృతి, నాగరికతల ప్రారంభ దశ | 22 |
| 4. ప్రాచీన నాగరికతలు : విశిష్టత | 36 |
| 5. నూతన నాగరికత ఆవిర్భావం | 43 |
| 6. నూతన నాగరికత ప్రధాన లక్షణాలు | 49 |
| 7. ప్రాచీన నాగరికతలు : భారతదేశం | 57 |
| 8. మధ్యయుగాలకు పరివర్తన | 65 |
| 9. మధ్యయుగాల ప్రధాన లక్షణాలు | 71 |
| 10. సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణ | 83 |
| 11. ఉదారవాద యుగం | 98 |
| 12. అమెరికా విప్లవం | 111 |
| 13. ఫ్రెంచి విప్లవం | 120 |
| 14. పారిశ్రామిక విప్లవం : పెట్టుబడిదారీ విధానం | 129 |
| 15. వలసవాదం, సామ్రాజ్యవాదం | 139 |
| 16. ప్రజాస్వామిక సామ్యవాదం | 149 |
| 17. మార్క్సిజం | 157 |
| 18. రష్యన్ విప్లవం | 166 |
| 19. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు | 176 |
| 20. ఐక్యరాజ్యసమితి | 186 |
| 21. ప్రపంచ శాంతి సమస్యలు | 198 |


BRAOU

# ఖండం - 1 పూర్వయుగం

జీవ పరిణామక్రమంలో జరిగిన సుదీర్ఘ ప్రయాణంలో జంతు ప్రపంచంలో మానవుడు చిట్టచివరి దశ అన్న విషయాన్ని చార్లెస్ డార్విన్ తన 'పరిణామం', 'ప్రకృతి వరణం' అన్న సిద్ధాంతాల ద్వారా వివరించాడు. భూవిజ్ఞాన సాక్ష్యాధారాలు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తుంది. ఆదిమ చరిత్రకు సంబంధించిన మానవ శాస్త్ర విశ్లేషణలవల్ల మానవుడు మొదటిసారిగా ఆఫ్రికా ఖండంలోని భూమధ్యరేఖ దగ్గర పుట్టినట్లు ఋజువవుతుంది. వాతావరణంలో కలిగిన మార్పులే మానవాకృతి కలిగిన జీవులు ఆవిర్భవించటానికి దోహదం చేశాయి.

ఒంటరి జీవనం కన్నా సామూహిక జీవనం ప్రయోజనాన్ని గుర్తించగలిగాడు. తమ నిత్యజీవితంలో ఒకరి అనుభవాలను మరొకరు పంచుకోవడం మొదలుపెట్టారు. ఈ సమిష్టి జీవనమే చివరిగా సంఘ జీవనానికి దోహదం చేసింది. మానవుడు తన భౌతిక పరిణామంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధిచేసుకున్నాడు. తొలి మానవుడు తన రక్షణకోసం ప్రకృతితో జరిపిన నిరంతర పోరాటమే దీనికి కారణం.

తొలిమానవుడు సాంకేతికపరంగా సాధించిన విజయాలు అతని భౌతిక, ఆర్థిక, సామాజిక, మానసిక అంశాలను ప్రభావపరిచి తద్వారా (భాష) లిపిని కనుగొనుటకు, కళలు, సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందటానికి, వృత్తులలో మార్పులకు పట్టణాల ఆవిర్భావానికి, వివిధ లోహాల ఉపయోగానికి దోహదం చేశాయి. మానవుని ప్రయత్నాల వల్లే సంస్కృతి, నాగరికతలు విలసిల్లాయి.

BRAOU

ఈ ఖండం ప్రధాన ఆశయం 'మానవుడు', 'సమాజం' పుట్టుకలను, సంస్కృతి నాగరికతల ఆవిర్భావాన్ని వివరించడమే. అలాగే నూతన నాగరికత ఆవిర్భావానికి కారణాలేమిటి? మధ్య యుగాలను చీకటి యుగాలని ఎందుకు పిలుస్తారనే అంశాలకు కూడా పరిశీలించడం జరిగింది.

ఈ ఖండంలో తొమ్మిది (1-9) భాగాలున్నాయి. ఇందులో మొదటి రెండు భాగాలు (భాగం 1, 2) మానవ పుట్టుక, ఆదిమ చరిత్ర, లిఖిత ఆధారాలున్న ప్రాచీన సంస్కృతులను తెలిపే చరిత్ర, వంటి విషయాలను వివరిస్తాయి. అలాగే ప్రాచీన కాలంలో జరిగిన వివిధ పరిణామాలను కూడా విశదీకరిస్తాయి. రెండూ, మూడు భాగాలు సంస్కృతీ, నాగరికతల ఆవిర్భావం, తొలి నాగరికతలు సాధించిన కృషిని వివరిస్తాయి. ఐదు, ఆరు, ఏడు భాగాలలో కాంస్యయుగ నాగరికత పరిమితులు, నూతన నాగరికత ఆవిర్భావం, ఇనుము సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తి అనే అంశాలు చర్చించబడ్డాయి. చివరి రెండు భాగాలు (8, 9) మధ్యయుగ సమాజాల స్వభావం, లక్షణాలను పరిశీలించడం కోసం ఉద్దేశించబడ్డాయి.

ప్రాచీన, మధ్యయుగ సమాజాలలో సంభవించిన ప్రధాన పరిణామాలను విద్యార్థి అవగాహన చేసుకోవడానికి ఈ ఖండం దోహదం చేస్తుందని ఆశిస్తాం.

# భాగం - 1: ఆదిమ మానవుడు

విషయక్రమం

1.0 ఉద్దేశాలు
1.1 పరిచయం
1.2 మానవ పరిణామక్రమంలో దశలు
1.3 సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, దాని ప్రభావం
1.4 ప్రాచీన శిలాయుగ ఆర్థికవ్యవస్థ
1.5 ప్రాచీన శిలాయుగ సామాజిక వ్యవస్థ, క్రతులు, కళలు
1.6 సారాంశం
1.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
1.8 మాదిరి ప్రశ్నలు

## 1.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- ప్రాచీన శిలాయుగ మానవుడి పరిణామంలోని వివిధ దశలను వివరించ గలుగుతారు.
- ప్రాచీన శిలాయుగ మానవుని సాంకేతికాభివృద్ధిని వర్ణించగలుగుతారు.
- పురావస్తు సాక్ష్యాధారాల వల్ల తొలి మానవుడి ఆర్థిక, సామాజిక వ్యవస్థల ఉనికిని చర్చించగలుగుతారు.

## 1.1 పరిచయం

భూమి మీద మానవుల కార్యకలాపాలను గురించిన అధ్యయనం గత రెండు శతాబ్దాలుగా ప్రాముఖ్యాన్ని సంతరించుకొంది. ప్రధానంగా ఐరోపా ఖండంలో పురావస్తు శాస్త్రవేత్తలు, మానవ శాస్త్రవేత్తలు, ఆదిమ చరిత్ర కారులు(చరిత్ర పూర్వస్థితిని పరిశోధించేవారు) మేధావులు భూమి మీద మానవుని ఉనికిని గురించి బహుశ్రద్ధగా అధ్యయనం చేస్తున్నారు. వీరి కృషి ఫలితంగాచరిత్ర పూర్వపు ప్రపంచాన్ని గురించి, దాని వైనాన్ని గురించి అతి విలువైనసమాచారాన్ని సేకరించగలిగాం. ఐరోపా ఖండ సిద్ధాంత కర్తల అభిప్రాయాలే మానవుడు పుట్టుకను గురించిన ఊహలను ప్రభావంచేసాయన్న విషయంప్రస్ఫుటంగా ముందుగానే గ్రహించాల్సి వుంది. 'ఆదిమ', 'అనాగరిక', 'సంస్కృతి' 'నాగరికత' వంటి పదాలన్నీ ఐరోపా సిద్ధాంతకర్తలే వాడారు. ప్రాచీన, నవీన శిలాయుగాలలో మానవుడు సాధించిన ఆర్థిక, సాంకేతిక అభివృద్ధి స్థితిని నిర్వచించటానికే ఎల్. ఎచ్. మోర్గన్ (1918-1981) ఆటవికుడు, బార్బేరియను (Barbarian) అన్న పదాలను 1907లో ప్రచురించిన 'ప్రాచీన సమాజం' (Ancient Society) అనే గ్రంథంలో వాడాడు. ఈ విధమైన సామాజిక భావనల ప్రభావం ఆదిమ చరిత్రను సాధికారికంగా వ్యాఖ్యానించిన గోర్డన్ చైల్డ్ (Gordon Childe 1890-1957) రచనలలో మనకు కన్పిస్తుంది. ప్రాచీన మానవుడి సాంకేతిక, సామాజిక, ఆర్థిక వ్యవస్థల పరిణామం ఆటవిక - బార్బేరియన్ - నాగరికత అనే క్రమంలో వున్నదని చైల్డ్ What Happend in History అన్న గ్రంథంలో వివరించాడు. ఈ విషయంలో చరిత్ర విద్యార్థులుగా మనం చైల్డ్‌కు ఎంతో రుణపడి ఉన్నాం.

ఈ నేపథ్యంతో 500,000 సంవత్సరాల కిందట ఆదిమ చరిత్రను, చరిత్ర పూర్వస్థితిని గురించి పరిశీలిద్దాం. లిఖిత పూర్వక సాక్ష్యాధారాలు కేవలం ఐదువేల సంవత్సరాల క్రితం ప్రారంభమై చరిత్రకు మాత్రమే పరిమితమైనవేగాక, భూగోళంలోని కొన్ని ప్రాంతాల చరిత్రకే పరిమితమైనాయి. లిపి నేర్చినప్పటి నుండే, అంటే క్రీ.పూ 3000 నుండే మానవ చరిత్ర ప్రారంభమైనందని మనం సర్వసాధారణంగా భావిస్తుంటాం. ఈ దశనే మనం నాగరికతగా కూడా అభివర్ణిస్తుంటాం. ఈ దశకు పూర్వం ఉన్న మానవ జీవనం ఆదిమ చరిత్రగా వర్గీకరించబడింది. వాస్తవంలో మానవుడి పుట్టుక గురించి తెలుసుకోవడానికి ఇంకా అంతకు పూర్వపు చరిత్రను కూడా తరచి చూడాల్సి వుంది.

జీవ పరిణామక్రమంలో జరిగిన సుదీర్ఘ ప్రయాణంలో జంతు ప్రపంచంలో చిట్ట చివరిదశ మానవుడు. ఈ విషయాన్ని ఛార్లెస్ డార్విన్ తన 'పరిణామం ప్రకృతి ఎంపిక' (Origin of Species 1859; The Descent of Man 1871) అన్న సిద్ధాంతాల ద్వారా చక్కగా వివరించాడు. ఈ విషయం భూవిజ్ఞానశాస్త్ర సాక్ష్యాలతో భూమిపై పొరలలో లభించిన శిలాజాల (Fossils) ద్వారా స్థిరీకరింపబడింది. మానవుడి పుట్టుకను గురించిన అధ్యయనం ప్రకృతి చరిత్ర (Natural History) తో ముడిబడి ఉంది. అందువల్ల అతిప్రాచీన కాలంలోని మానవుల కార్యకలాపాల్ని, సామాజిక ఆర్థిక స్థితిగతులను పురావస్తుశాస్త్రం, ఆదిమ చరిత్ర, మానవ శాస్త్రం ద్వారా మాత్రమే అధ్యయనం చేయగలం.

మానవుడు పరిసరాలను తనకనుగుణంగా మార్చుకునే ప్రయత్నంలో వుపయోగించిన పరికరాలే మానవ చరిత్రకు ప్రధాన సాక్ష్యాధారాలు. ఈ సందర్భంగా పురావస్తు శాస్త్ర ఆధారాలను గూర్చి చెబుతూ "పురావస్తు శాస్త్రజ్ఞులు తవ్వితీస్తున్నది వస్తువులను కాదు మనుషులను" అని ప్రఖ్యాత పురావస్తు శాస్త్రజ్ఞుడు సర్ మార్టిమర్ వీలర్ (Mortimar Wheeler) చక్కగా చెప్పారు. ఇంతవరకు చర్చించిన వివరణల వెలుగులో మానవ చరిత్రను విశ్లేషించటానికి ప్రయత్నిద్దాం. మానవ పరిణామక్రమంలో జరిగిన భౌతిక జీవపరిణామాలు, సాంకేతిక పరిజ్ఞానం వస్తువుల ఆవిష్కరణం, నూతన విషయాల చేర్పులు, సైద్ధాంతిక వాదాలు అన్నింటిని మనం మానవుడిని సామాజిక వ్యక్తిగా అర్థం చేసుకోవటానికి వినియోగిద్దాం. ప్రాచీన కాలంలో సంభవించిన విధి వైపరీత్యాలను ప్రతికూల పరిసరాలకు అనుగుణంగా జీవితాన్ని మలుచుకోగల్గాడు. పనిముట్లను అధునాతనం చేసుకోవడం ద్వారా పరిసరాలకు అనుగుణంగా జీవితాన్ని మలుచుకోగల్గాడు. జీవన పరిస్థితులు మెరుగు పరుచుకోవడానికి ధృఢ నిశ్చయం, శక్తియుక్తులు ప్రదర్శించగలిగాడు. తన సంతతి పెరగాలన్న ప్రగాఢవాంఛే ఇందుకు ప్రధాన దోహదకారి. అందుకు ఆనాటి మానవుణ్ని మనమందరం గౌరవించాల్సిందే.

సామాజిక జీవనంలో మానవుని పాత్రను గూర్చి ముందు పాఠాలలో తెలుసుకుంటాం. పరిసరాలను ప్రతిస్పందించిన మానవ ప్రయత్నమే అతని భౌతికాభివృద్ధికి కారణం. వివిధ మానవ సమాజాలు పరిసర పరిస్థితులకు అనుగుణంగా జీవన విధానాన్ని తీర్చి దిద్దుకున్నాయి. ఆహారం, ఇంధనం, ఇల్లు, పనిముట్ల అన్వేషణలో పరిసరాలను పరిశీలించి అర్థం చేసుకోగలిగాడు. ప్రత్యామ్నాయాలను సమకూర్చుకోగల్గాడు. అన్నిరకాలైన పరిస్థితులలో జీవించటానికి మానవ సమాజాలు అలవాటు పడ్డాయి. నూతన కల్పనలు, ఆవిష్కరణలు, ప్రాంతీయ, భౌగోళిక సరిహద్దులను, భాషా పరిమితులను అధిగమించి వ్యాప్తి చెందాయి. ఈ విధంగా పెరిగిన సంబంధ బాంధవ్యాలే సమాజాల మధ్య మార్పిడి జరగటానికి, సంస్కృతి సంప్రదాయాల వృద్ధికి దారితీశాయి. ప్రాచీన చారిత్రక, భౌతిక సంస్కృతిని అధ్యయనం చేయడంలో పురావస్తు శాస్త్రం బాగా సహాయపడుతున్నది. అయినప్పటికి సమాజాలను సమైక్యపరచటంలోను, సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పరచుకోవడంలోను ప్రధాన పాత్రను నిర్వహించిన సైద్ధాంతిక సూత్రాల ప్రాధాన్యతను విస్మరించటానికి వీలులేదు. మానవుని భావాలు అతని భౌతిక సంపద ఉమ్మడి సామాజిక సంస్కృతి నుండే ఉద్భవిస్తాయి.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

---

(1) చరిత్ర పూర్వచరిత్ర లేదా ఆదిమ చరిత్ర అంటే ఏమిటి?

అ) కింద సూచించిన స్థలంలో జవాబు వ్రాయండి.

ఆ) మీరు వ్రాసిన జవాబును ఈ భాగం చివరన ఇచ్చిన జవాబుతో సరిపోల్చుకోండి.



BRAOU

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

(2) ది అరిజిన్ ఆఫ్ స్పేసిస్ (The Origin of Spacies) గ్రంథ కర్త ఎవరు?

అ) చార్లెస్ డికిన్‌సన్

ఆ) చార్లెస్ డార్విన్

ఇ) సర్ మార్టిమర్ వీలర్

## 1.2 మానవ పరిణామ దశలు

BRAOU

ఆఫ్రికా, ఆసియా, యూరపు ఖండాలలో జరిపిన పురావస్తు తవ్వకాలలో లభించిన మానవ కళేబర అవశేషాలను, వస్తు సముదాయాలను సాక్ష్యాలను ఆదిమ యుగంగా పేరు బడిసిన ప్రాచీన శిలాయుగంలోని మానవ ప్రగతిని నాలుగు లేక ఐదు భాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు. పురావస్తు శాస్త్ర సాక్ష్యాధారాలను శాస్త్రీయ పద్ధతులలో పరిశీలన చేసినప్పుడు, అత్యంత ప్రాచీన సంస్కృతులు 500,000 సంవత్సరాలకు పూర్వం మొదలైనట్లు పేర్కొనవచ్చును. రాతి పొరలలో లభ్యమయ్యే వృక్ష (లేక) జంతు అవశేషాలలోని పొటాషియం, రేడియో కార్బనుల నిష్పత్తిని బట్టి కాలనిర్ణయం చేస్తారు. ఈ విధమైన ఆధునిక శాస్త్రీయ పద్ధతిని అనుసరించే ప్రాచీన శిలాయుగపు కాలనిర్ణయం చేయడం జరిగింది.

భూవిజ్ఞాన శాస్త్ర సాక్ష్యాలు కూడా 500,000 సంవత్సరాల క్రితాన్ని మానవ జీవన ప్రారంభంగా నిర్ణయించాయి. ఈ యుగంలోనే ప్రపంచమంతటా వాతావరణంలో పదేపదే మార్పులు సంభవించాయి. ప్రపంచ స్వరూపం చిత్రవిచిత్రంగా మారిపోయింది.

హిమయుగాల వాతావరణం మారి ఉష్ణస్థితి పెరగటంతో మానవుని లాంటి జీవులు ఆవిర్భవించాయి. ఈ మానవులనే హోమోనిడ్స్ (Homonids) అంటారు. హోమోసేపియన్లు (Homosapien) గా పిలువబడుతున్న ఆధునిక మానవులకూ, హోమినిడ్స్‌కూ స్వరూపంలో భేదాలున్నందున వారిని శాస్త్రపరిభాషలో అలా పిలుస్తారు. నిట్టనిలువుగా నిలువటం, రెండుకళ్లతో (ఏకముఖంగా) చూడగల్గటం, కళ్లు, మెదడు, అవయవాల పరస్పర సంబంధిత చలనం (Coordination)వేళ్లతోను, చేతులతోను పట్టుకోగల్గటం మొదలైన భౌతిక చర్యల మూలాన జంతు ప్రపంచంలోని తనదగ్గరి చుట్టాల నుంచి మానవుడు వేరయ్యాడు. ఇవేగాక బుద్ధిని ఉపయోగించి పనిముట్లు చేసుకొనే శక్తికూడా అలవడింది. ప్రాచీన శిలాయుగంలోను, మరింత ప్రస్ఫుటంగా నవీన శిలాయుగపు దశలలోను మానవుని శారీరక పరిణామం అతని సాంస్కృతికాభివృద్ధితో సమంగా సాగింది. మానవుని వస్తు సంస్కృతిని, ముఖ్యంగా మోటుగా ఉండే పనిముట్లను నేర్పుగా మెరుగుపరచి సున్నిత పరికరాలుగా చేయటం, మరణించిన వారి ఉత్తర క్రియలు, లలితకళలలో సాధించిన ప్రగతి, అతని సామాజిక ఆర్థిక వ్యవస్థపై ప్రబల ప్రభావాన్ని కలుగజేశాయి. ఈ పాఠంలో ఈ విషయాలను విశదీకరించటంతో పాటు భూగోళం మీద మానవుని జీవితాన్ని గూడా చర్చిద్దాం. ఆఫ్రికా ఖండంలో భూమధ్య రేఖకు సమీపాన గల ప్రాంతంలో మొదటిసారిగా మానవుడు ఆవిర్భవించినట్లు ఆదిమ చరిత్రను తెలిపే మానవశాస్త్రం వెల్లడించింది.

మానవుని పూర్వీకులు ఆస్ట్రలోపిథికస్ (Australopithecus) అనే దక్షిణాది తోకల్లేని కోతుల (ఏప్స్) సంతతికి చెందినవారు. ఈ సంతతికి చెందిన శిలాజలాలన్నీ ఆఫ్రికాలో, అందునా టాంజీనియాలోని ఓల్డ్‌వాయిగార్జ్ ప్రాంతంలోనే లభించాయి. జావాలో దొరికిన పిథికాంత్రోపస్ (Pitheconthropus) చైనాలోని హోమోనిడ్స్ అయిన సినాంత్రోపస్ (Sinanthropus) ఇండియాలోని రమాపిథికస్ (Ramapithecus) శిలాజాలాన్ని తోకలేని కోతులకూ మానవునికి మధ్య పరిణామంలోని కొలుకులు (missing Links) గా భావించబడుతున్నాయి. ఇవి భౌగోళిక శిలాపరిణామం తర్వాత వచ్చిన యుగానికి చెందినవి. ఈ కాలాన్నే పురావస్తు శాస్త్రజ్ఞులు ప్రాచీన శిలాయుగంగా పేర్కొన్నారు. ఈ యుగం 2,50,000 నుండి 1,40,000 సంవత్సరాల పూర్వపు కాలానికి చెందినది.

మనకు బాగా తెలిసిన హోమోనిడ్స్ సంతతి సమూహాలు ప్రాచీన శిలాయుగం తరువాత మధ్యయుగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. (1,40,000 - 40,000 సంవత్సరాల పూర్వం) ఈ సంతతి యూరోపులో ప్రబలంగా ఉండి నియాండర్‌తల్ (Neandearthal) నరులుగా పిలువబడ్డారు. వీరు హోమోసేపియన్ వర్గానికి చెందినవారుకారు. ఇంతవరకు మనం చూసిన రకరకాల పిథికస్, ఏంత్రోపస్‌ల కంటే నియాండర్‌తల్ నరుడు, మనకు చాలా సన్నిహితుడు. వాతావరణంలో మార్పులు సంభవించిటంతో నియాండర్‌తల్ సంతతి అదృశ్యమైంది. పాలాస్తీనా, దక్షిణాఫ్రికా, జావాలలో లభించిన శిలాజాలు మధ్య ప్రాచీన శిలాయుగానికి సమాంతరమైన యుగానికి చెందినవి. ఇవన్నీ మానవ పరిణామ దశలో అతి ముఖ్యమైన ఘట్టాలను సూచిస్తాయి. ఈ మనిషినే శాస్త్ర పరిభాషలో హోమోసేపియన్స్‌గా వర్గీకరిస్తారు.

ఆధునిక మానవజాతి 38,000 - 10,000 సంవత్సరాలకు పూర్వంగల ప్రాచీన శిలాయుగపు తుదిదశలో ఆవిర్భవించినట్లు పురావస్తు శాస్త్రం సాక్ష్యాలు భావిస్తాయి. ఈ పరిణామం యూరోపు, ఆఫ్రికా, పాలస్తీనా, చైనాలో ఏకకాలంలోనే సంభవించింది. ఆ విధంగా ఆవిర్భవించగల సంతతులు వివిధ జాతులుగా రూపం దాల్చుకున్నాయి. యూరోపులోని లోగ్రిమార్టి, కొంత్‌కాపెల్లి వర్గాలను ఉదాహరణలుగా చెప్పవచ్చు. ప్రత్యక్ష సాక్ష్యాధారాలు ఎక్కువగా లేకున్నప్పటికీ ఆదిమ కాలం నుండి ఇప్పటి మనిషికి పూర్వపు సంతతి పరిణామం చెందుతున్నదన్న సిద్ధాంతాన్ని పైన చెప్పిన విషయాలు బలపరుస్తున్నాయి.

BRAOU

## ఆస్ట్రాలోపిథికస్ బోయిజి

ఇది శాఖాహారి. తూర్పు, దక్షిణ ఆఫ్రికాలలో దీనికి సంబంధించిన శిలాజాలు లభించాయి. ఎంతవరకిది నిటారుగా లేచి నిలువ గలిగిందనేది తేల్చి చెప్పలేం. ఇది మానవజాతి పూర్వీకుడు కాదు. ఒక మిలియన్ సంవత్సరాల పూర్వమే ఇది భూమి పైనుండి అంతర్ధానమైంది.



## రామాపిథికస్

మానవుని పోలికగల ప్రాణి. ఈ ప్రాణులకు సంబంధించిన దంతాలు, దవుడ ఎముకలు ఆధారంగా ఇది క్రీ.పూ 9 14 మిలియన్ల సంవత్సరాలకు చెందినట్లు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇది నిటారుగా (రెండు కాళ్లపైననే) నడువగలిగిందా లేదా అనే ఆధారాలేమీ లేవు.



BRAOU

## ఆస్ట్రాలోపిథికస్ ఆఫ్రికానస్ హబిలస్

దీని ఆధారాలు కూడా తూర్పు, దక్షిణ ఆఫ్రికాలలో లభించాయి. ఇదీ ఆస్ట్రాలోపిథికస్ రకానికి చెందిందే. మానవుడికి చాలా దగ్గరి బంధువు. ఇది నిటారుగా నడిచేది. కాల్రక్రమేణ కొంత మానసిక పరిణతి కూడా చెందింది. రెండు మిలియన్ సంవత్సరాలకు పూర్వం ఉన్నవాటిని హెబిల్ అని పిలిచేవారు. కొంత మంది శాస్త్రజ్ఞులు ఈ రకాన్ని మానవులుగా గుర్తించారు.

## ఆస్ట్రాలోపిథికస్ రోబస్టస్

ఆఫ్రికానస్‌కు చాలా దగ్గరి సంబంధం గల ఈ ప్రాణి ఉనికి ఆధారాలు దక్షిణ ఆఫ్రికాలోనే లభించాయి. ఇవికూడా ఒక మిలియన్ సంవత్సరాలకు పూర్వమే అంతరించిపోయాయి.



BRAOU

## హోమో ఎరక్టస్

మొదటి మానవుడు ఒకటిలేదా ఒకటిన్నర మిలియన్ సంవత్సరాల పూర్వం ఆఫ్రికానస్ హెబిలస్ మధ్య ఆవిర్భవించడం ప్రారంభించాడు. ఈ జాతి బాగా పరిణతి చెంది, నిటారుగా రెండు కాళ్లపైననే నడువగలిగాయి. నివాసాలను, పనిముట్లను తయారు చేసుకోవడమేగాక ఆసియా, యూరప్, ఆఫ్రికాలకు వ్యాపించాయి. ఇవి 300,000 సంవత్సరాలకు పూర్వమే హోమో సెపియన్లనబడే ఆధునిక మానవ జాతిగా పరిణతి చెందాయి.

## నియన్‌డర్తల్ నరుడు

ఆధునిక మానవజాతి పోలికలే గల నియన్‌డర్తల్ నరుడి ఉనికి 100,000 సంవత్సరాలకు పూర్వం ఉన్నట్లు గోచరిస్తుంది. చివరి మంచుయుగంలో ఈ జాతి మానవులు నైపుణ్యంగల వేటగాళ్లుగా తయారయ్యారు. ఈ జాతి ఉనికి చాలా ప్రదేశాలకు విస్తరించడమేగాక, ఇవి రాతి మరియు ఇతర పనిముట్లను తయారు చేసుకోగలిగాయి. వీటి తర్వాతే 40,000 సంవత్సరాల పూర్వపు ఆధునిక మానవుడు ఆవిర్భవించాడు.

## హోమో సెపియన్లు

క్రోమాన్యన్ నరుడి ఆరంభం ఆధునిక మానవుడి ఆరంభానికి నాంది. ఈ జాతి దాదాపు ప్రాచీన ప్రపంచమంతటా విస్తరించిన నియన్‌డర్తల్ మానవుల నుండి పరిణతి చెందింది. దీనికి సంబంధించిన పురాతన అవశేషాలు కనీసం 40,000 సంవత్సరాలకు చెందినవై ఉన్నాయి. దక్షిణ ఫ్రాన్స్, స్పెయిన్ ప్రాంతాలలో 20,000 సంవత్సరాల పూర్వం వరకే ఈ జాతులు గుహ చిత్రకళను, సంస్కృతిని తెలిపే ఇతర వస్తువులను తయారుచేశాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) కింద పొందుపరచిన వాటిని జతపరచండి

వీటికి సరియైన జవాబులు ఈ భాగం చివరన ఇవ్వబడ్డాయి.

| | | |
|---|---|---|
| అ) పేలియోలిథిక్ | ( ) | 1. కొత్తరాతి (నూతన శిలా) యుగం |
| ఆ) నియోలిథిక్ | ( ) | 2. ఆధునిక మానవుడి శాస్త్రీయమైన పేరు |
| ఇ) హోమోసెపియాన్స్ | ( ) | 3. దక్షిణప్రాంతపు కోతి |
| ఈ) ఆస్ట్రాలోపిథికస్ | ( ) | 4. పాతరాతి (ప్రాచీన శిలా) యుగం |
| ఉ) పిథికాంథ్రపస్ | ( ) | 5. జావాదేశపు కోతిరూప మానవుడు. |

## 1.3 సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి – మానవుని జీవన విధానంపై దాని ప్రభావం

భౌతిక లక్షణాల్లో వచ్చిన పరిణామంతో పాటు మానవుని సాంకేతిక నైపుణ్యం కూడా అభివృద్ధి చెందింది. మానవుడు తయారు చేసుకొన్న ప్రతి వస్తువు గురించి వివరాలు ఇవ్వటం సాధ్యపడదు. పనిముట్లు తయారు చేసుకోవటంలో కనబరచిన ప్రజ్ఞను బట్టి మానవుని అంతస్తును అంచనా వేయవచ్చును. శిలా యుగపు మానవుల సాంస్కృతికాభివృద్ధిని అంచనా వేయటానికి ఆనాడు ఉపయోగించి పనిముట్లే మనకు ప్రత్యక్ష సాక్ష్యాలు.

BRAOU

ప్రాచీన శిలాయుగంలో మానవుడు తప్పుచేసి సరిదిద్దుకునే పద్ధతిలో తన అనుభవాలను జోడించి అవసరమైన పనిముట్లను తయారు చేసుకొన్నాడు. ప్రకృతిలో సహజంగా లభించిన వస్తువులనే పనిముట్లుగా వాడారా లేక కొంత నైపుణ్యాన్ని ఉపయోగించి పనిముట్లు చేసుకున్నారా అన్నది వివాదాస్పదమైన విషయం. పాత రాతియుగం చివరి దశలోని మానవులు సర్వసాధారణంగా ఉపయోగించిన నాల్గో, అయిదో ముఖ్యమైన పనిముట్లను ఆధునిక కాలంలో ఉపయోగిస్తున్న గొడ్డలితోను, పారతోను పోల్చవచ్చును. వివిధ సామాజిక సమూహాలు ఉపయోగించిన పనిముట్లు ఒకే రకంగా లేవు. వివిధ పరిసరాలు అవసరాలకు అనుగుణమైన మానవుని ప్రతిస్పందనకు ప్రతి రూపాలే ఈ పనిముట్ల స్వరూపాలు.

పాతరాతి యుగపు మధ్య కాలం నాటి మానవులు మానవ సంస్కృతికి క్రియాత్మకంగా కృషి చేశారు. వారు మరిన్ని రకరకాలైన పనిముట్లను వాడటం ప్రారంభించారు. నియాండర్‌తల్ మానవులు వారితో కలిసివున్న మోస్టీరియన్ సంస్కృతి రాతిపెచ్చులతో ఏర్పాటు చేసుకొన్న పనిముట్లను స్థిరీకరించుకున్నారు. భూమిని చదును చేయటానికి, చెట్టుచేమలను నరకటానికీ అవసరమైన పనిముట్లను చేయటం నేర్చుకున్నారు. ఆసియా, ఆఫ్రికా ఖండాలలో రాతిని అదిమి పట్టి పెచ్చులు ఊడదీయటం ద్వారా పనిముట్లను తయారు చేసే పద్ధతిని అవలంభించారు.

ప్రాచీన శిలాయుగపు తుది రోజుల్లో మంచిపనిముట్లను చేయటం నేర్చుకున్నారు. ఈ యుగం సంస్కృతుల్లో స్పష్టమైన వైవిధ్యం కన్పిస్తుంది. వీటిలో ఫ్రాన్సులోని ఛాతెల్ పెర్రొనియన్ (Chatelperronian) పశ్చిమాసియాలోని అరిగ్నేసియన్ (Aurignacian) మధ్య యూరోపులోని గ్రావెట్టియన్ (Gravettian) ఆఫ్రికాలోని అటేరియన్ (Aterian) సంస్కృతులను ప్రధానంగా పేర్కొనవచ్చు. తర్వాత స్థానికమైన సంస్కృతులు కూడా ఆవిర్భవించాయి. విభిన్న స్వరూపాలను సంతరించుకొన్నాయి. ముఖ్యంగా పశ్చిమ యూరోపులోని సొలూట్రియన్ (Solutrean) మాగ్దలీనియన్ (Magdalenian) సంస్కృతులను ఇందుకు ఉదాహరణలుగా చెప్పవచ్చు పైన వివరించిన పురావస్తు సంస్కృతులన్నీ మానవ శాస్త్రంలో చెప్పే ఏ ఒక్క జాతి ప్రత్యేకతలుగానో కన్పించవు.

పాతరాతి యుగంలో రాళ్లు చెక్కి పనిముట్లను తయారు చేసేవారు. అవి మొరటుగా ఉండేవి. ఇవి కొత్తరాతియుగంలో వాటిని బాగా నునుపుగా చేయటం, అరగదీసి పదును పెట్టడం ఆరంభం అయింది. దీని

వల్ల పనిముట్ల నాణ్యత ఉపయోగం అభివృద్ధి చెందాయి. చిన్న చిన్న రాతి పనిముట్లు ఉపయోగంలోకి వచ్చాయి. అలుగు, చిన్న ఉల్లి, ఎముకలుతో, దంతాలతో చేసిన పనిముట్లు చెకముకి రాళ్ల పనిముట్లు ఉపయోగించటం ఆరంభించారు. ఈ జాబితాలో తొలిసారిగా వాడిన పనిముట్లూ, వాటిని తయారు చేయటంలో సహాయపడే పనిముట్లు చెక్కడానికి పనికివచ్చే పరికరాలు కూడా ఉన్నాయి. ఈ యుగంలో సాధించిన అత్యున్నతమైన నూతన పరికరాలు విసిరే బల్లెం, విల్లూ, బాణం.

ఆదిమకాలపు పనిముట్ల తయారీలో నైపుణ్యం, ప్రయోజనం ప్రధాన పాత్ర నిర్వహించాయి. బ్రతకటానికి అవసరమైన భౌతికావసరాలకు, సుఖజీవనానికి మానవులు ముందుచూపుతో శాస్త్రీయంగా పనిముట్లను రూపొందించుకున్నారు. ఆ విధంగా రూపొందిన ప్రతి పనిముట్టు మూర్తీభవించిన విజ్ఞానశాస్త్రం అని (శాస్త్రీయతకు ప్రతిరూపమని) గోర్డన్ చైల్డ్ వ్యాఖ్యానించారు.

భూగోళంపై గల మానవ చరిత్రలో 98 శాతం ఉన్న ఈ ప్రాచీన ఆదిమ చరిత్ర చాలా నెమ్మదిగా సాగిపోయింది. అవసరాలకు తగిన పనిముట్లను రూపొందించుకునే సాంకేతిక నైపుణ్యం మానవ జీవిత సరళిని నిశ్చయించింది. ఈ నైపుణ్యం అలవడడానికి జీవ సంబంధమైన మానసికాభివృద్ధికి కూడా తోడ్పడింది. పనిముట్ల తయారీలో చేస్తున్న చేయికంటే ఆలోచిస్తున్న మనస్సుప్రధాన పాత్రను నిర్వహించింది. ఈ పరిణామ క్రమమంతా మానవుని సామాజిక ప్రవర్తనను ప్రభావ పరిచింది. ప్రవర్తనలోని మార్పులు మానవుడు చేపట్టిన చర్యలన్నింటిలోనూ ప్రతిబింబించాయి. ఈ దశలో వృత్తి విభజన ఏర్పడలేదు. అందువల్లనే ప్రాచీన శిలాయుగపు మానవుడు ఒకేసారి వేటగాడూ, వృత్తికారుడూ కూడా.

ఈ యుగానికి చెందిన కట్టడాలేవీ లేవు. ప్రాచీన శిలాయుగపు తుదిరోజులకు సంబంధించిన 20,000 సంవత్సరాల క్రిందటి గుహాలో చిత్తరువులు లభ్యమయ్యాయి. ఈ బొమ్మలు ఆ రోజుల్లో వేటాడటాన్ని, వేట జంతువుల సమాచారాన్ని మాత్రమే అందిస్తున్నాయి. దీనినే శిలాయుగంలో భావప్రకటనకూ మానవుడు నేర్చుకున్న కళగా భావిస్తున్నారు. వేటకు సిద్ధం కావటం, వేటజంతువుల కొరకు పొంచి ఉండటం లాంటి చిత్తరువులు లభించాయి. ప్రాచీన మానవుడు వేటలో తనకు కలిగిన అనుభవాన్ని మిగతా వారికోసం చిత్తరువులుగా వేశాడు. ప్రపంచమంతటా ప్రాచీన శిలాయుగపు సంస్కృతి ఇలాంటి చిత్తరువుల ద్వారానే లభ్యమౌతున్నది. వీటిలో ఫ్రాన్సులోని మాగ్డలీనియన్ సంస్కృతికి చెందిన చిత్తరువులను ప్రముఖంగా చెప్పవచ్చును. మన దేశంలో మధ్యప్రదేశ్‌లోని భింబేట్కా (Bhimbetka) గుహాలలో కూడా ఇలాంటి చిత్తరువులు లభించాయి. ఈ బొమ్మల ద్వారానే ప్రాచీన శిలాయుగపు మనిషి తోకలేని కోతి లాంటి వాడు కాదని, మానవాకారుడేనని వెల్లడవుతుంది.

BRAOU



పటం 3: ప్రాచీన శిలాయుగం మొదటి దశలో వాడిన పనిముట్లు



పటం 4: మధ్యశిలాయుగంలో వాడిన పనిముట్లు



పటం 5: ప్రాచీన శిలాయుగం చివరి దశలో వాడిన పనిముట్లు

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

---

(1) ఎగువ ప్రాచీన శిలాయుగం (UpperPalaeolithic)లో వాడిన కొన్ని పనిముట్ల పేర్లను పేర్కొనండి.

BRAOU

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 1.4 ప్రాచీన శిలాయుగ ఆర్థిక వ్యవస్థ

ప్రాచీన శిలాయుగంలో మానవుని ఆర్థిక వ్యవస్థలో పెద్దగా మార్పేమీ రాలేదు. అతడు ఆహారం కోసం అస్తమానం అన్వేషించే వేటగాడుగా ఉండిపోయాడు. మానవ సంతతికి ముందున్న మానవుడి లాంటి జీవులు ఆహారం కోసం చెట్లమీద, పండ్లమీద ఆధారపడ్డారు. మొట్టమొదటి హోమోనిడ్‌లు ఈ విధమైన జీవితాన్నే గడిపారు. కొన్ని ఆస్ట్రాలోపిథికస్‌లు ఈ విధానాన్ని త్యజించి చిన్న చిన్న జంతువులను ఆహారంగా స్వీకరించేవారు. పాతశిలా యుగపు తుది రోజుల్లో మానవులు పెద్ద పెద్ద జంతువులను వేటాడేవారు. చేపలను పట్టి తినేవారు. ఆహారపు అలవాట్లు మారటం వల్ల, ఆహార పదార్థాలు విరివిగా లభించటం వల్ల విరామం పెరిగింది. విరామ సమయం పెరగటం వల్ల మానవ గణాల్లో అవగాహన, సహచర భావం పెంపొందాయి. పెద్ద పెద్ద జంతువులను వేటాడడంతో ఆయుధాలు, నైపుణ్యంతోపాటు సంఘటిత శక్తి కూడా అవసరం అయింది. పెద్ద జంతువులను వేటాడడంలో పరస్పర సహకార అవసరం ఏర్పడి జట్లుగా ఏర్పడ్డారు. అలా జట్లుగా ఏర్పడినప్పుడు ఎవరికి వారే స్వతంత్రంగా ప్రవర్తించే వీలులేదు. భాషద్వారా పరస్పర సహకారం, సమన్వయం

అవసరమయ్యేవి. ఈ విధమైన సహకార జీవనమే మానవుల సమూజాలుగా పరిణామం చెందటంలో సహాయ పడింది. ఇలాంటి సామూహిక జీవనంలో పరోక్షంగా మంత్రగాడు, పురోహితుడు, కళాకారుడు ప్రవేశించారు.

ఆశించిన ఆహార పదార్థాలు వేటవల్ల లభించటం కష్టమైనప్పుడు శిలాయుగపు మానవులు దూర ప్రాంతాలకు తరలిపోవటం ప్రారంభించారు. చైనాలోని సినాంత్రోపస్‌లనే తొలి హోమోనిడులు గుహల్లో నివసించినట్లు, ఉన్నట్లు దాఖలాలు ఉన్నాయి. ఇక్కడకూడా ప్రాచీనకాలపు అవశేషాలు లభ్యమయ్యాయి. నిప్పును ఉపయోగించిన సాక్ష్యాలు కూడా లభించాయి. జంతువులు, హోమోనిడుల కాలీకాలని ఎముకలు, చేత్తో పగుల గొట్టినట్లు కనిపించిన చీలిన ఎముకలు ఈ గుహల్లో లభించటాన్ని బట్టి ఆనాటి వారికి జంతు మాంస భక్షణ అలవాటని నిర్ధారించవచ్చు. ప్రాచీన మానవులు వదలి వెళ్లిన సామూహిక అనుభవాల వారసత్వంపై తరువాతి తరాలవారు ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దుకోగల్గారు. వేటగాళ్లు చలినుండి రక్షణ పొందటానికి స్వయంగా జంతు చర్మాలతో చేసిన దుస్తులను, గుడారాలను నిర్మించుకొన్నారు.

---

### మీ అవగాహన పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) ప్రాచీన శిలా (పాతరాతి) యుగ మానవుడి ప్రధాన వృత్తిని తెలపండి.

అ) వేట, ఆహార సేకరణ

ఆ) వ్యవసాయం

ఇ) గొఱ్ఱల పెంపకం

---

## 1.5 సామాజిక వ్యవస్థ, క్రతువులు, కళలు

BRAOU

ప్రాచీన శిలాయుగపు మానవుల మతం, సామాజిక వ్యవస్థల అధ్యయనం చేయటానికి జాతుల పరిశీలనలవల్ల దొరుకుతున్న సాక్ష్యాధారాల వల్లనే సాధ్యమౌతుంది. రక్తసంబంధాల ప్రాతిపదికపై తెగలుగా ఆనాటి మానవులు జీవనం సాగించేవారు. ఆస్ట్రాలోపిథికస్ సంతతికి చెందినవారి పుర్రెలు, అస్థిపంజరాల సాక్ష్యంవల్ల ఆనాటి వారు 20 సంవత్సరాల వయస్సు రాకముందే చనిపోయేవారని తెలుస్తుంది. అందువల్ల పిల్లలను పెంచటానికి, బుద్ధులు నేర్పించటానికి తెగ అను ఒక సామాజిక వ్యవస్థ ఉండి ఉండాలి. ఇండ్లు, ఇండ్లలో వాడే వస్తువులు తప్ప వేట, భూములు, చేపలు దొరికే స్థలాలు ఉమ్మడిగానే అనుభవించేవారు.

నియాండర్‌తల్ సంతతికి చెందినవారే మొదటిసారిగా మరణించిన వారిని పాతిపెట్టే ఆచారం ప్రారంభించారు. ప్రాచీన శిలాయుగపు తుది దశలోనే మానవులు మరణించిన వారి అంత్యక్రియలు విపులంగా నిర్వర్తించేవారు. మరణించిన వారి సమాధులలో ఆభరణాలు, పనిముట్లు, ఆహారం ఉంచటం ఆచారమైంది. వారి ఆధ్యాత్మిక నమ్మకాలకు అనుగుణంగానే అంత్యక్రియలు కార్యకలాపాలు కొనసాగేవి. ఈ సమాధులలో స్త్రీల ప్రతిమలు కూడా లభించాయి. వీటిని రాతితో కాని దంతంతో కాని చేసేవారు. ఈ ప్రతిమలలో కామసంబంధమైన లక్షణాలు గోచరిస్తున్నాయి. బహుశా సంతాన ప్రాప్తిని గురించిన పూజాధికాలేవైనా ఉండేవేమో. సమాజం ఆమోదించిన విషయాలే కళాత్మక ప్రదర్శనీయ వస్తువులుగా భావించబడ్డాయి. వస్తు సముదాయాన్ని బట్టి ప్రయోజన లక్ష్యమైన మంత్ర తంత్రాల ప్రమేయం ఉన్నదనుకున్నప్పటికి అవి వారి ఆధ్యాత్మిక సంస్కృతిని వెల్లడిస్తున్నాయి. మాగ్డలినియన్ సంస్కృతికి సంబంధించిన గుహలలో ఎముకల గొట్టాలు, పిల్లనగ్రోవులు ఈలల లాంటివి లభ్యంకావటంతో మరొకరకమైన కళ కూడా ఆ రోజుల్లో ఉండేదని భావింపబడుతున్నది.

ఈ పరిణామ దశలోనే మానవుని ఆలోచనా పటిమ, భాష ఆవిర్భావానికి దోహదం చేసింది. కళలు మతం, సాంకేతిక నైపుణ్యం, ఆదిమ శాస్త్ర విజ్ఞానం ఈ పరిణామ దశలోనే ఆవిర్భవించాయి. ఆలోచనలలో తట్టిన భావాలను భాషారూపంలో ఇతరులతో చర్చించగల, తెలియజెప్పగల సామర్థ్యం వల్లనే ప్రాచీన శిలాయుగపు తుది రోజుల్లో మానవుడు అనేక నూతన కల్పనలు చేయగల్గాడు. వివిధ మానవ సమూహాల మధ్య వస్తువుల మార్పిడి జరిగిందన్న విషయాన్ని పురావస్తు శాస్త్రం బలపరుస్తున్నది. ఈ విధమైన మార్పిడి భావసమ్మేళనానికి దారి తీసింది.

ప్రాచీన శిలాయుగపు చివరి రోజుల్లో మానవుడు తన్ను తాను తెలుసుకోవడమేగాక పరిసరాలను కూడా క్షుణ్ణంగా అర్థం చేసుకున్నాడు. పరిసర పరిస్థితులపై అతనికి గల అవగాహన ప్రాతిపదిక మీదనే నాగరికత అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది.

ప్రాచీనకాలంలో మానవుడు సాధారణ అనుభవాల ద్వారా తన్ను తాను తెలుసుకున్నాడు. ఇలాంటి అనుభవాలే ప్రాచీన శిలాయుగంలోని మానవున్ని నాగరికుని చేయటంలో సహాయపడ్డాయి. విస్తరించే ఇలాంటి అనుభవాల చుట్టూ మానవ చరిత్ర పరిభ్రమిస్తుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5

(1) ప్రాచీన శిలాయుగ ప్రజల క్రతుల గూర్చి వ్రాయండి.

మీ జవాబు కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

BRAOU

## 1.6 సారాంశం

భూమి మీద మానవుల కార్యకలాపాలను గురించిన అధ్యయనం గత రెండు శతాబ్దాలుగా ఐరోపా ఖండపు శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తున్నారు. లిపి నేర్చినప్పటి నుండి మానవ చరిత్ర ప్రారంభమైందని మనం సర్వసాధారణంగా భావిస్తుంటాం. ఈ దశకు పూర్వం ఉన్న మానవ జీవనం 'ఆదిమ చరిత్ర'గా వర్గీకరింపబడింది. ఆదిమ కాలపు మానవుని సామాజిక ఆర్థిక కార్యకాలాపాల అవగాహనలో మనకు పురావస్తు శాస్త్రం, పాక్షికంగా మానవశాస్త్రం దోహదం చేస్తున్నవి. త్రవ్వకాలలో లభించిన అవశేషాల, వస్తు సముదాయాల సాక్ష్యాధారాలను బట్టి మానవుని ప్రాచీన శిలాయుగంలో నాలుగు లేక ఐదు భాగాలుగా విభజించవచ్చు. భౌతిక లక్షణాలలో వచ్చిన పరిణామంతో పాటు ప్రగతిని మానవుని సాంకేతిక నైపుణ్యం కూడా ఒకేసారి అభివృద్ధి చెందింది. ఈ యుగంలో సాధించిన అభ్యున్నతమైన నూతన పరికరాలు విసిరేబల్లెం, విల్లూ, బాణం. ఆర్థిక విషాయానికొస్తే, అతడు ఆహారం కోసం అస్తమానం అన్వేషించే వేటగాడుగానే ఉండిపోయాడు. పిల్లలను పెంచటానికి, బుద్ధులు నేర్పటానికి ఒక సామాజిక వ్యవస్థ ఉన్నట్టుగా తెలుస్తోంది. అతనొక కళాకారుడు కూడ. గమనించాల్సిన విషయమేమిటంటే ఈ కాలంలోని మానవుడు తన మీద, తన పరిసరాల మీద అదుపు కలిగి ఉన్నాడు.

## 1.7 మీ అవగాహనను పరీక్షించుకోండి జవాబులు

అభ్యాసం 1

(1) లిపి కనుగొనక పూర్వం ఉన్న చరిత్రను ఆదిమ చరిత్ర అని వర్ణించబడింది.

(2) చార్లెస్ డార్విన్

అభ్యాసం 2

(1) అ - 4, ఆ - 1, ఇ - 2, ఈ - 3, ఉ - 5

అభ్యాసం 3

(1) విసిరే బల్లెం, విల్లూ, బాణం.

అభ్యాసం 4

(1) ఆహార సేకరణ, వేట

## 1.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. ప్రాచీన శిలాయుగంలో మానవుని ప్రగతికి సంబంధించిన ప్రధాన ఘట్టాలను వివరించండి.
2. ప్రాచీన శిలాయుగ మానవుడు పనిముట్లను ఏ విధంగా తయారు చేశాడో వివరించండి.
3. మానవుని ఆవిర్భావానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పేర్కొనండి.
4. ప్రాచీన శిలాయుగ మానవుని ఆహారం స్వీకరించే పద్ధతులను గురించి రాయండి.

II. ఈ క్రింది వాటికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. ప్రాచీన శిలాయుగ సంస్కృతి - అర్థం.
2. మానవుని ఆవిర్భావంపై డార్విన్ అభిప్రాయాలు.
3. చార్లెస్ డార్విన్ రచనల గూర్చి వివరించండి.
4. క్రతులు, కర్మకాండల ప్రాధాన్యత.

రచన డా. (శ్రీమతి) అలోకా పరాశర్ సేన్

BRAOU

# భాగం - 2: సమాజ ఆవిర్భావం

విషయక్రమం

2.0 ఉద్దేశాలు
2.1 పరిచయం
2.2 నవీన శిలాయుగ పరిసర స్థితిగతులు
2.3 నవీన శిలాయుగ సమాజాల ఉనికి, కాలం
2.4 నవీన శిలాయుగ ఆర్థికవ్యవస్థ ప్రాతిపదిక
2.5 శ్రమ విభజన
2.6 నవీన శిలాయుగ జీవనంలో మత, సామాజిక అంశాలు
2.7 సారాంశం
2.8 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
2.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 2.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- నవీన శిలాయుగ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను వర్ణించగలుగుతారు
- నవీన శిలాయుగ మానవుడి భౌతిక విజయాలను గుర్తించగలుగుతారు
- నవీన శిలాయుగ సంస్కృతిని వివరించగలుగుతారు

BRAOU

## 2.1 పరిచయం

క్రీ.పూ 8000 - 4000 సంవత్సరాల మధ్య కాలంలో, నవీన శిలాయుగంలో మానవుడు సాధించిన ప్రగతిని ఈ భాగంలో పరిశీలిస్తాం. సామాజిక వ్యవస్థల కార్యకాలాపాలను వివరించేటప్పుడు, సాంకేతిక నైపుణ్యం, నూతన ఆర్థిక వ్యవస్థలతో రూపొందిన వస్తు సంబంధమైన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలి. ఈ సమజాలలో సాముదాయిక కార్యకలాపాలలో సహకారం అందించటం ఆనవాయితీగా మారిపోయింది. సామాజిక వ్యవస్థలను విస్మరించినట్లయితే నవీన శిలాయుగంలో సాధింపబడిన అనేక నూతన కల్పనలను సరిగా అర్థం చేసుకోలేము.

ప్రాచీన శిలాయుగంలో ఒకే సంస్కృతి ఉండేది. నవీన శిలాయుగంలో అనేక సంస్కృతులు ఆవిర్భవించాయి. పనిముట్ల తయారీలో శిల లేదా రాతి ప్రధానమైన వస్తువుగానే వాడబడింది. పంటలు పండించటం, పశుపాలన అనేవి నవీన శిలాయుగంలో సాధించిన ప్రధాన అంశాలలో ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. ఇవేకాక ఇతర రంగాలలో సాధించిన నూతన కల్పనలు చరిత్రకంగా ప్రధానమైన ప్రభావం గలవి. ఈ యుగంలోని మానవులు ప్రకృతి మీద ఆధారపడ్డ పరాన్న భుక్కులవలె గాక, ప్రకృతిలో భాగస్వాములుగా పరిణతి చెందారని దీనినే ఆర్థిక (భౌతిక) శాస్త్రసంబంధమైన విప్లవంగా గోర్డన్‌చైల్డ్ నిర్వచించాడు.

## 2.2. నవీన శిలాయుగం పరిసర స్థితిగతులు

ఇప్పుడు భౌగోళిక, పరిసర ప్రాంతాల స్వరూపాన్ని తరచి చూద్దాం. వేటగాండ్ర గుంపులు సంపాదించిన ఆహార పదార్థాలు నిలువ ఉండే హిమ వాతావరణం, పదివేల సంవత్సరాల క్రింద మారిపోయింది. ఫలితంగా యూరప్ ఖండంలో అడవులు వృద్ధిచెందాయి. పశ్చిమాసియాలోని పోడు భూములు ఎడారిగా మారిపోయాయి. అందుకు తోడు ఒయాసిస్సులు. వాతావరణంలో వచ్చిన ఈ మార్పులవల్ల వ్యవసాయం మీద ఆధారపడ్డ వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయి. మానవ సమాజాల పురోగతిలో కూడా మార్పులు వచ్చాయి.

వేటమీదను, ఆహార సేకరణ మీదనూ ఆధారపడ్డ మానవ సమాజం వ్యవసాయం, పశుపాలన ప్రధానంగా గల సమాజంగా మార్పు చెందిన యుగాన్ని క్రీ.పూ 10,000 - 8,000 పురావస్తు శాస్త్రవేత్తలు మధ్యశిలా యుగం, (Mesolithic) గా పేర్కొన్నారు. పోర్చుగల్, ఫ్రాన్స్, బెల్టిక్ ప్రాంతంలో దొరికి పురావస్తు అవశేషాలలో వేటకు సహాయపడిన కుక్కల ఎముకలు లభించాయి. చేపలు కూడా ఆహార పదార్థాలలో చేరి పోయాయి. ఈ యుగంలోనే మానవులు కలపను వినియోగించుకోవటంలో అవసరమైన పనిముట్లను తయారు చేసి ఉండవచ్చు. అవే ఆ తర్వాత కాలంలో వడ్రంగి పనిముట్లు ఆయిన గొడ్డలి, బాడిసె, ఉలి, రంపంగా రూపాంతరం చెందాయి. ఈ పనిముట్ల వల్ల వేటలో కొత్త కొత్త పద్ధతులు ప్రవేశించాయి. కాని, సాంస్కృతికంగా ఏ విధమైన మార్పులు రాలేదు. మధ్య శిలాయుగపు మానవులు ప్రాచీన శిలాయుగపు సంప్రదాయాలనే పాటిస్తూ వచ్చారు. దక్షిణ యూరోపు నుండి వచ్చిన వేటగాళ్ల వల్లనే విరివిగా పెరిగే గడ్డి నుండి వచ్చే నూనె గింజల గురించిన విజ్ఞానం నవీన శిలాయుగం వారు పొంది ఉండవచ్చు. వేటగాళ్ల గుంపులు, వ్యవసాయదారుల సముదాయాలు ప్రపంచమంతటా కొనసాగుతూ వచ్చాయి. అయితే వారి మధ్య ఏర్పడ్డ సంబంధాలను స్థానిక పరిస్థితులు బాగా ప్రభావపరచ గల్గాయి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

(1) మధ్య శిలాయుగ మానవుడు వాడిన పనిముట్లను వివరించండి.

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

## 2.3 తొలి నవీన శిలాయుగ సమాజాల ఉనికి

మానవుడు మొదటిసారిగా ఒక పద్ధతి ప్రకారం పంటలు పండించటం, జంతువులను మచ్చిక చేసుకోవటం అనేది పశ్చిమ ఆసియాలోనే ప్రారంభమైందని చెప్పవచ్చు. క్రీ.పూ. 10,000 సంవత్సరాల క్రితం నుంచే మానవుడు ఆహార పదార్థాల విషయంలో వివిధ ప్రయోగాలు ప్రారంభించి ఉండవచ్చు. కాని క్రీ.పూ 6,000 సంవత్సరాల ప్రాంతంలోనే వ్యవసాయ దారుల సమాజాలు విరివిగా విస్తరించాయి. తూర్పు దిశగా మధ్యధరా సముద్ర ప్రాంతం నుండి ఎర్ర సముద్రం జ్యాగ్రోస్ (Zagros) పర్వతం వరకు, పర్షియా సింధూ శాఖ నుండి ఉత్తరంగా అనటోలియా (Anatolia) వరకు వ్యవయదారుల సమూహాలు విస్తరించాయి. ఆహారోత్పత్తుల విషయంలో అనేకమైన మార్పులు ప్రవేశించాయి. అయితే ఈ మార్పులు ఒక్క రోజులో సంభవించి

BRAOU

Dr. BRAOU LIBRARY
Acc. No: EM-8247
Class No: 301

నవి కావు. అన్ని ప్రాంతాలలోను ఒకే సారి మార్పులు రాలేదు. పశ్చిమ యూరోపులోను, తూర్పు ఆసియా లోను ఆహార వస్తువు ఉత్పత్తి విషయంలో సాధించిన ప్రగతి ఒకే విధంగాలేదు. క్రీ.పూ 4,000 సంవత్సరాల వరకే ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు ఈ మార్పులు విస్తరించాయి.

పురావస్తు శాస్త్రజ్ఞులు నవీన శిలాయుగంలో విభిన్న సంస్కృతులున్నాయన్నారు. అందువల్ల మరి కొన్ని టిని కూడా పరిశీలిద్దాం. వివిధ కాలాలలో జరిగిన భౌగోళిక విస్తరణను కూడా పరిశీలిద్దాం. పర్షియా ఎడారి లోని పశ్చిమ సరిహద్దులోగల సియాల్క్ ప్రాంతం, మెసపటోమియాలోని హసున్నా, సమర్రా, హలాఫ్ ప్రాంతా లలో వెలికి వచ్చిన సంస్కృతులు క్రీ.పూ 6,000 - 5,000 సంవత్సరాల క్రింద ఏర్పడినవి. క్రీ.పూ. 4,000 సంవత్సరాల వరకు ఈజిప్టులో ఫయూము (Faiyum) మేరిమ్డే (Merimde) లు, భారత ఉప ఖండంలోని కిలిగాట్ మొహమ్మద్, బుర్జహోంలు, చైనాలోని హువాంగ్ హువా లోయలోని యాంగ్‌షావో సంస్కృతుల అవ శేషాలను బట్టి చిన్న చిన్న వ్యవసాయ సమూహాలు స్థిరపడి ఉన్న దాఖలాలు కన్పిస్తున్నాయి. యూరోపు ఖండంలోని నవీన శిలాయుగ సంస్కృతులు సమీప ప్రాచ్యంలోని వాటికంటే పనిముట్ల నైపుణ్యంలో ప్రాచీన మైనవి. భూమి పైపొరలలో లభ్యమైన రసాయన పదార్థాల విశ్లేషణను అనుసరించి యూరోపులో సాంస్కృతి కాభివృద్ధి తూర్పు దక్షిణం నుండి ఉత్తర పడమరలకు విస్తరించిందని చెప్పవచ్చును. మధ్యధరా సముద్రప్రాం తంలో నవీన శిలాయుగం క్రీ.పూ 7,000 సంవత్సరాల నుండి ప్రారంభమై గ్రీకు, ఇటలీల గుండా పశ్చిమం వైపు విస్తరించింది. నవీన శిలాయుగపు ఆర్థిక వ్యవస్థలు యూరోపు, ఆసియా ఖండాలలో బాగా వ్యాపించాయని మనం గ్రహించవచ్చు.

వ్యవసాయం మొదలు ఆరంభమైందా, లేక పశుపాలన మొదలా అన్న విషయం వివాదాంశంగానే ఉండి పోయింది. పురావస్తుశాస్త్ర సాక్ష్యాధారాలను బట్టి పరిశీలించినప్పుడు నవీన శిలాయుగంలోని సమాజాలన్నీ వ్యవ సాయం, పశుపాలన మిశ్రమంగా కలిగినటువంటివే. వ్యవసాయదారులను, పశుపాలకులు ఓడించటం వల్లనే భేదాలు ఏర్పడి మిశ్రమ సమాజాలుగా వర్ధిల్లాయని కొందరి భావన. బర్గోస్ పర్వతశ్రేణి వద్ద ఇరాక్‌కు చెందిన జార్మోస్థలంలో (క్రీ.పూ 9,000) గొర్రెలు మొదలైన పెంపుడు జంతువులు ఉన్న సాక్ష్యం లభిస్తున్నది. ఈ స్థలంలో క్రీ.పూ 7,000 సంవత్సరాల నాటికి వ్యవసాయిక గ్రామం ఏర్పడింది. దీనికి భిన్నమైన గ్రామం జోర్డాన్ లోయలో జెరికో అనే ఒయాసిస్సు. కుండలు చేయటం నేర్చుకోవటం కన్నా ముందు, జంతువులను మచ్చిక చేసుకోవటానికి ముందు పెరట్లో చెట్లు నాటడం అలవాటయిందన్న సాక్ష్యం లభిస్తున్నది. ఇది క్రీ.పూ 7,000 సంవత్సరాల క్రిందటి మాట. ఆయా ప్రదేశాలు అతి ప్రాచీన నాగరికతా చిహ్నాలకు ఉదాహరణలు. ఇక్కడే మనకు వ్యవసాయపు ఆరంభదినాలు కన్పిస్తున్నాయి. కుండలు చేయటం నేర్వటానికి ముందుగల నవీన శిలాయుగ సంస్కృతిని ఇవి ప్రతిబింబిస్తున్నాయి. ఇలాంటివి పశ్చిమాసియాలో బాగా విస్తరించి ఉన్నాయని తెలుస్తుంది.

## 2.4 నవీన శిలాయుగ ఆర్థిక వ్యవస్థ ప్రాతిపదిక

ఇపుడు మనం శిలాయుగ సామాజిక ఆర్థిక వాతావరణంలో రైతుల జీవితానుభవాలను పరిశీలిద్దాం. రైతులు గతంలో వాడిన పనిముట్లకంటే నవీన శిలాయుగంలో అభివృద్ధి చెందిన పనిముట్లనే వాడారు. వ్యవ సాయదారులు మొదటిసారిగా చెట్లు నాటడం, జంతువులను మచ్చిక చేసుకోవటం ఆరంభించారు. కాని వ్యవ సాయ పద్ధతులన్నీ ప్రాచీనమైనవే. భూసారాన్ని పరిరక్షించే ఉద్దేశంతో వీరు ఎప్పుడూ కొత్త కొత్త భూభాగా లలోనే చెట్లు నరికి, పోగుపెట్టి, కాల్చి, దున్ని పోడు సాగుచేసేవారు. మిశ్రమ వ్యవసాయదారులు బహుశా పశువుల ఎరువును కూడా ఉపయోగించేవారు. ఈ విధంగా నూతన వ్యవసాయ పద్ధతులు అనుసరించటం వల్ల మానవుడు స్థిర నివాసాలను ఏర్పరచుకొన్నాడు. స్థిరనివాసం కోసం ఇండ్లు అవసరమయ్యాయి. భూమిని బాగుచేయటం, పశుగణాభివృద్ధి ప్రారంభిస్తుంది. జీవన సరళిలో కుటుంబం వారసత్వం చోటు చేసుకొన్నాయి. జన సంఖ్య పెరగటం వల్ల ప్రజలు ప్రాథమిక స్థానిక వ్యవస్థల నేర్పాటు చేసుకున్నారు.

ఈ యుగంలో మానవుని ఆలోచనశక్తి సాధించిన రెండు ప్రధాన విషయాలనే గోర్డన్‌చైల్డ్ 'ఆర్థిక' 'శాస్త్రీయ (Economic and Scientific) విప్లవాలు' గా పేర్కొన్నాడు. వ్యవసాయిక భూములు విస్తరించటం వల్ల

BRAOU

ఆహారోత్పత్తులు పెరిగి ఇతరులకు కూడా సరఫరా చేయగల స్తోమత సిద్ధించినందున, ఆర్థికాభివృద్ధి కొనసా
గిందని చెప్పటం మొదటిది. ఈ అభివృద్ధి తరువాత కాలంలో వ్యావసాయిక సమాజాలు పెరగటానికి సహా
యపడింది. భూమితో కలిగిన నూతన సంబంధం, యాజమాన్యం సామాజిక ప్రాముఖ్యతలకు దారి తీసి, వివా
దాలు ఆరంభమయ్యాయి. నవీన శిలాయుగంలోని నూతన కల్పనలు, ఆవిష్కరణలు సామర్థ్యాన్ని పెంచటమే
గాక ప్రజల భౌతిక స్థితిగతులను మెరుగుపరచి మానవుల మధ్య కొత్త సంబంధాలు ఏర్పడటానికి ప్రాతిప
దికను ఏర్పరచాయి. పరస్పర సహకారంతో సాధించిన అనేక విషయాలను ఇందుకు ఉదాహరణలుగా పేర్కొ
నవచ్చు.

భూమిలో పైరు విత్తటం, నాటటం, నీరు పెట్టటం, కోయటం లాంటి పనులన్నీ మానవుడు మొదటి
సారిగా తెలుసుకున్నాడు. వివిధ పంటలకు వివిధ వ్యవసాయ పద్ధతులను అవలంబించటం, ఒకే రకమైన
పంటకు వాతావరణం, భూసారాన్ని బట్టి కొత్త పద్ధతులను కనిపెట్టం కూడా నేర్చుకున్నాడు. ఈనాడున్న వ్యవ
సాయ ఉత్పత్తుల విషయంలో నవీన శిలాయుగపు మనిషికి మనమెంతో ఋణపడి ఉన్నాం. పత్తి, నార లాంటి
పైరులు వేయటం ఆనాటి వారికి కూడా తెలుసు.

వ్యవసాయం విజయవంతంగా సాగటానికి అనువైన పరికరాలు చాలా అవసరం. భూమిని దున్నటానికి
పైరు కోయటానికి కావలసిన పనిముట్లను సిద్ధం చేసుకొన్నారు. పంటను నిల్వచేసే విధానం కూడా తెలుసు
కున్నాడు. పండిన పంటను ఆహారంగా మార్చటం కూడా తెలుసుకున్నాడు. రాళ్ళను పగులగొట్టి, చెట్లను నరికి
ఎత్తు పల్లాలుగా ఉన్న భూమిని చదును చెయటానికి అవసరమైన పార, గడ్డపార మొదట కనిపెట్టిన వ్యవ
సాయపు పనిముట్లు. రంపంలాంటి పళ్ళుగల క్ర కొడవళ్లను పంట కోయటానికి ఉపయోగించేవారు. పప్పు
ధాన్యాలను పండింటం కూడా ఆరంభించారు. పండిన పంటను మళ్లీ పంటవచ్చేదాకా నిలువ ఉంచటం కోసం
గాదెలు, ధాన్యపు కొట్లు, గోదాములు కట్టడం నవీన శిలాయుగంలో గ్రామస్థులు చేపట్టిన ప్రధాన కార్యక్ర
మాలు. అయితే ఈ కాలంలో గ్రామంలో మిగుల్చు ధాన్యం చాలా తక్కువగా ఉండేది. పంట నూర్చి ధాన్యం
తూర్పార పట్టటం ఈనాటి రైతులకు చాలా చిన్న విషయం. కాని ఆనాటి మానవుడు తప్పుచేసి సరిదిద్దుకునే
పద్ధతిలో ఈ విషయాలను నేర్చుకోగల్గాడు. గట్టి ధాన్యాన్ని పిండి చేయటానికి తిరగలి లాంటి రాళ్లను కను
గొన్నాడు. రొట్టె చేయడానికి అవసరమైన పొయ్యి, పెనం, కనుక్కోవటానికి చాలాకాలం పట్టింది. ఈ విష
యంలో ప్రాంతీయమైన విభేదాలు చాలా ఉన్నాయి. సారాయిని చేయటానికి అవసరమైన జీవరసాయన పద్ధతిని
కూడా ఇదే విధంగా నేర్చుకొని ఉండవచ్చు.

BRAOU

నూతన వ్యవసాయిక వ్యవస్థ అవసరాల వల్ల కుండలు చేయటం, నూలు వడకటం, బట్టలు నేయటం,
బుట్టలు అల్లటం లాంటి వృత్తులు ఆవిర్భవించాయి. కాలక్రమేణ ఈ వృత్తులు అవలంభించిన వారు నైపు
ణ్యాన్ని సంపాదించుకున్నారు. కుండల ఆకారాలలోని మార్పులేగాక వివిధ సందర్భాల కొరకు రకరకాలైన
కుండలు చేయటం నేర్చుకొన్నారు. ఉత్సవాల సందర్భానుసారం వివిధ చిహ్నాలతోను అలంకారాలతోను కుండలు
చేయటం మొదలు పెట్టారు. మొదట పరికరాలను అవసరం కోసం కనిపెట్టినా వాటినుంచే భౌతిక శాస్త్రసూ
త్రాలు ఉద్భవించాయి. కుండలు చేయటంలో రసాయనిక పద్ధతి, నూలు వడకటంలోను, నేయటంలోను, భౌతి
కశాస్త్ర విజ్ఞానం, ప్రత్తిపండించటంలో వృక్షశాస్త్రం ఆవిర్భవించాయి. ఈ విషయాలను మనం మానవుని నేర్ప
రితనంలోని చిహ్నాలుగా గుర్తించటంలో పొరపాటు ఏమీలేదు. పైన చెప్పిన విషయాలన్నీ సర్వ సామాన్యమైన
విషయాలే ఐనప్పటికి తరువాతి కాలంలో మానవుడు వివిధ పరికరాలను దృష్టిలో ఉంచుకోవలసి ఉంది. నూత
నమైన కల్పనలు జరిగి మానవ మేధాశక్తి పెరిగిన కొద్ది సామాజిక సంస్కృతి విలువ ప్రాధాన్యత పెరగటం
ప్రారంభమైంది.




పటం: 6 నవీన శిలాయుగంలోని ఈజిప్టుకు చెందిన మట్టిపాత్రలు. ఇందులో AB మెరిమ్‌డేకు CDEF బదిరియన్ దేశ మట్టిపాత్రలు కాగా GH జర్జియన్ అలంకారిత మట్టిపాత్రలు.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) తొలి పెంపుడు జంతువులు ఏవి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(2) నవీన శిలాయుగ రైతుల వ్యవసాయ పద్ధతులను వివరించండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(3) ఈనాటి మన వ్యవసాయ పరిజ్ఞానానికి సంబంధించి నవీన శిలాయుగ మానవుడికి మనం ఎలా ఋణపడి ఉన్నాం.

..............................................................................................................................

(4) నవీన శిలాయుగ గ్రామీణ జీవనాన్ని విశదీకరించండి.

(5) నవీన శిలాయుగంలోని మిశ్రమ వ్యవసాయం ఎందుకు విజయవంతంగా ఉండెను?

BRAOU

## 2.5 సామాజిక శ్రమవిభజన

మానవ జాతుల జీవన ఆధారాలను బట్టి ఆ కాలంలోని విధులన్నిటినీ అంటే సాగుచేయటంతో సహా స్త్రీలే నిర్వర్తించే వారనీ, పశుపాలన మగవారు చూస్తుండేవారనీ తెలుస్తుంది. గొడ్డళ్లు మొదలైన పెద్ద పని ముట్లను తయారుచేయడం, గుడిసెలను కట్టుకోవడం లాంటి భారీ పనులను కూడ మగవారే నిర్వర్తించేవారు. ఆదిమ కాలంలో కుటుంబ సభ్యులంతా అన్ని రకాల కాయకష్టం చేసేవారు. ఆడమగవారి మధ్య పెంపొం దిన సహకారమే మిశ్రమ వ్యవసాయానికి, ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు దారితీసిందని చెప్పవచ్చు. నవీన శిలా యుగంలోని గ్రామాలు చాలా చిన్నవి. ఒకటిన్నర నుండి ఆరున్నర ఎకరాలవరకు విస్తరించి ఉండేవి. చాలా గ్రామాలలో రహదారులు, వీధులు, కుంటలు కంచెలు వగైరాలన్ని వ్యక్తిపరంగా గాక సమాజపరంగా ఉండేవి. రక్షణ నిమిత్తమై కూడా ఇలాంటి సహకారాలే మానవుల మధ్య పెంపొంది ఉండవచ్చు.

గ్రామానికి వెలుపల కూడా కొంత మంది ఉండేవారు. వీరిలో కొందరు వేటాడటంలోనూ, అడవి నుండి కలప తేవటంలోనూ, పరికరాలకు అవసరమైన రాళ్లను పేర్చటంలోను నైపుణ్యాన్ని ఆర్జించారు. నూతన శిలా యుగంలో కూడా మానవులు పాక్షికంగా వేట, ఆహారం మీద ఆధారపడి ఉండేవారు. నూతన శిలాయుగపు ఆరంభ దశలోని సమాధులలో దూరప్రాంతాల నుండి తెచ్చిన చాలా వస్తువులు లభించాయి. ఈజిప్టుకు చెందిన ఫయూమ్ సంస్కృతిలోను, హంగరీ మధ్య జర్మనీలోను, మధ్యధరా సముద్రంలో లభించే గవ్వలు సమాధు లలో అవశేషాలుగా లభించాయి. స్థానికంగా లభించే వస్తువుల విషయంలోనూ, ఆహార పదార్థాల విషయంలోను స్వయం సమృద్ధిని సాధించటం నవీన శిలాయుగానికి చెందిన గ్రామాల ప్రత్యేకత. లోహయుగంనాటి సమా జాలకు నవీన శిలాయుగపు సమాజాలకు లోహవాడక విషయంలో భేదమున్నది. లోహయుగంలో రాతి పని ముట్లకు బదులు పాక్షికంగా లోహపు పరికరాలు వాడారు. అవసరానికి మించిన ఆహార పదార్థాల ఉత్పత్తిని నవీన శిలాయుగపు ఆర్థిక వ్యవస్థ ప్రోత్సహించలేదు.

## 2.6 నవీన శిలాయుగ జీవనంలో మత, సామాజిక అంశాలు

నవీన శిలాయుగ సమాజాలలో భూయాజమాన్యం, నాయకత్వం, అధికార స్వభావం మొదలైన విషయాలపై పురావస్తు శాస్త్ర ఆధారాలు చాలా తక్కువ. జాతి శాస్త్రం (Ethnography) ఆధారాలను బట్టి రక్త సంబంధ ప్రాతిపదికపైన ఆటవిక సమాజాలు ఉండేవని భావించవచ్చు. నవీన శిలాయుగపు పురావస్తు తవ్వకాలలో పెద్ద పెద్ద భవనాలు కాని, అలంకరింపబడిన సమాధులు కాని లభ్యం కానందువల్ల ఆ కాలంలో నిర్దిష్టమైన సామాజిక వర్గీకరణ లేదని చెప్పవచ్చు.

ఆనాటి కట్టడాలలోను, సమాధులలోను లభించిన పూజాధి కర్మాచారాలలో వాడే వస్తువులబట్టి వారి మత సంప్రదాయం అంచనా వేయవచ్చు. సమాధులలో దొరికిన చిత్తరువులను బట్టి అంత్యక్రియల సంప్రదాయాలను బట్టి ఆనాటి ప్రజలు 'అమ్మతల్లి' (శక్తిలాంటి మాతృదేవత)ని నమ్మే వారని చెప్పవచ్చు. మరణించిన వారిని ఇండ్లలోను, ప్రత్యేక సమాధులలోను పూడ్చి పెట్టేవారు. మట్టి నుంచే ధాన్యం పండేది. కనుక దేవతా విగ్రహాలను కూడా మట్టితో చేసేవారు. పశ్చిమాసియా, ఈజిప్టు, ఇండియా, ఆగ్నేయ యూరోపు ప్రాంతాలలో ఇట్టివి విరివిగా లభించాయి. వీటికి చిల్లులుచేసి దండలుగా కూర్చి మెడలో హారంగా ధరించేవారు. అవి ధరించిన వారిని వాటిలోని శక్తి ఆవహిస్తుందన్న నమ్మకం ఉండేదేమో.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) నవీన శిలాయుగ సమాజాల మత సాంప్రదాయాలు ఎట్టివి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

## 2.7 సారాంశం

నవీన శిలాయుగపు సమాజాలు ప్రపంచమంతట ఉన్నవన్న విషయం, వాటి పరిణామ క్రమాన్నీ విస్తృతినీ వెల్లడిస్తున్నది. సాగుభూమికోసం వేటగాళ్ల సమూహాల మధ్య జరిగిన సంఘర్షణలు సమాజాలు విస్తృతం కావటానికి తోడ్పడి ఉండవచ్చు. జనాభా వృద్ధివల్ల అంచలంచలుగా వర్గీకృతమైన సమాజం ఆవిర్భవించి కొన్ని సమస్యలు ఏర్పడ్డాయి. నవీన శిలాయుగ సమాజాలు ఆహార సమస్య పరిష్కరించుకోవాల్సి వచ్చి ఆనాటి ఆర్థిక వ్యవస్థ నాటి పెద్ద పెద్ద గ్రామ సముదాయాలను, వాటి సమీపంలో కొత్తగా ఏర్పడుతున్న గ్రామాలను ఆదుకొనే స్థితిని కోల్పోయింది. తరువాతి కాలపు నవీన శిలాయుగ జనావాసాలకు సంబంధించిన నిక్షేపాలలో అక్కడి పాత పనిముట్లే కొనసాగినట్లు. అయితే ఒక మిశ్రమ సంస్కృతి బహుశా ఏర్పడినట్లు సాక్ష్యాలు కనిపిస్తున్నవి.

కలసి మెలసి ఉన్న జన సముదాయాలుగా సామాజిక జీవనం సాగించాలన్న మానవుడి తొలి ప్రయత్నాన్ని నవీన శిలాయుగం సాధించిన ఘన విజయంగా పేర్కొనవచ్చు. ఇది ఏ విధంగా సాధింపబడిందో ఈ భాగంలో తెలుసుకున్నాం. స్వానుభవాలను, సామాజిక శ్రేయస్సుకు ఉపయోగించటమనే ప్రధాన పరిణామ క్రియను మానవ చరిత్రలో ప్రధాన విషయంగా భావించవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లోను, భావాజాలంలోను ఉన్న వైరుధ్యాలను తరువాతి కాలాల్లో వారు అధిగమించగల్గారు. మానవుని సాంస్కృతిక, సామాజిక, పరిణామక్రియ

నవీన శిలాయుగానికి చెందిన వ్యవసాయిక జన సమూహాల నుండే ప్రారంభమైంది. వారు సాధించిన ప్రగతి కొద్ది పాటిదే అయినా దాని ప్రభావం గణనీయమైంది, వ్యాప్తి విస్తృతమైంది.

## 2.8 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) మొదట మానవుడు కలపను వినియోగించుకోవటంలో అవసరమైన పనిముట్లు వాడాడు. అవే తర్వాత కాలంలో వడ్రంగి పనిముట్లు అయిన గొడ్డలి, బడిసె, ఉలి, రంపంగా రూపాంతరం చెందాయి.

అభ్యాసం 2

(1) మొదటి పెంపుడు జంతువు గొర్రె.

(2) భూసారాన్ని పరిరక్షించే నిమిత్తం నవీన శిలాయుగ రైతులు కొత్త కొత్త భూభాగాలలో చెట్లు నరికి, పోగుపెట్టి, కాల్చి, దున్ని పోడుసాగు చేసేవారు. మిశ్రమ వ్యవసాయదారులు కొన్నిసార్లు పశువుల ఎరువును కూడా ఉపయోగించేవారు.

(3) నేటి వ్యవసాయ పరిజ్ఞానానికి సంబంధించి మనం నవీన శిలాయుగ మానవుడికి ఎందుకు ఋణ పడి ఉన్నాం అంటే మొదటి సారిగా అతను వ్యవసాయ పద్ధతులైన 'నాటుపెట్టటం' కలుపుతీయడం, నీరు పెట్టటం, కోయటం లాంటి పనులన్నీ మానవుడు మొదటి సారిగా తెలుసుకున్నాడు. అలాగే వివిధ పంటలకు వివిధ పద్ధతులు అవలంభించి, ఒకే రకమైన పంటకు వాతావరణం, భూసారాన్ని బట్టి కొత్తపద్ధతులను కని పెట్టడం కూడా నేర్చుకున్నాడు.

(4) నవీన శిలాయుగంలో గ్రామాలు ఆహారం విషయంలో కొంత స్వయం సమృద్ధి సాధించాయి. గ్రామాలు తక్కువ జనాభాతో కూడియుండేవి. ప్రజలందరూ కలసిమెలసి యుండేవారు.

అభ్యాసం 3

(1) జవాబుకోసం 2.6 చివరి పేరా చూడండి.

BRAOU

## 2.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. నవీన శిలాయుగ వ్యవసాయ పద్ధతులలో ఆవిష్కరణలను పేర్కొని అవి సామాజిక మార్పుకు ఎలా దోహదపడ్డాయో పేర్కొనండి.
2. గోర్డన్ చైల్డ్ ఉద్దేశంలో ఆర్థిక, శాస్త్రీయ విప్లవం అంటే ఏమిటి?
3. నవీన శిలాయుగ సంస్కృతి ప్రప్రథమంగా ఎక్కడ అగుపించింది?
4. నవీన శిలాయుగ సమాజ విశిష్ట లక్షణాలను పేర్కొనండి?

II. ఈ కింది వాటికి సుమారు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. నవీన శిలాయుగ మానవుని ముఖ్య విజయాలు
2. పరివర్తన దశగా మధ్య శిలాయుగం
3. నవీన శిలాయుగ పరిసర స్థితిగతులు ఎట్టివి?
4. నవీన శిలాయుగ మత సాంప్రదాయాల గూర్చి వివరించండి.

రచన - డా. (శ్రీమతి) అలోకా పరాషర్ సేన్

# భాగం - 3: సంస్కృతి, నాగరికతల ఆవిర్భావం

విషయక్రమం

3.0 ఉద్దేశాలు

3.1 పరిచయం

3.2 సంస్కృతి, నాకరికత: అర్థవివరణ

3.3 నాగరికత వృద్ధి చెందడానికి కారణాలు

3.4 తొలి లోహయుగ నాగరికతలు

3.4.1 ప్రధాన లక్షణాలు

3.4.2 లోహయుగ జీవనానికి పరివర్తన

3.5 పట్టణ/సామాజిక విప్లవం: నూతన లోహ సాంకేతిక పరిజ్ఞానం ఆవిర్భావం.

3.5.1 విజయాలు

3.6 నూతన సాంకేతిక పరిజ్ఞానం - దాని ప్రభావం

3.7 సారాంశం

3.8 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

3.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 3.0 ఉద్దేశాలు

'సంస్కృతి', 'నాగరికత' అంటే ఏమిటో వివరించి, కంచుయుగ నాగరికత ప్రారంభదశలోని నాగరికత అభివృద్ధిని గూర్చి వివరించడం ఈ భాగం ప్రధానాశయం. ఈ భాగం చదివిన తరువాత మీరు:

- 'సంస్కృతి', 'నాగరికత'లు అంటే ఏమిటో వివరించగలుగుతారు.
- 'నాగరికత అభివృద్ధికి దోహదం చేసిన కారణాలను గుర్తించగలుగుతారు.
- నూతన సాంకేతిక పరిజ్ఞానం వల్ల సాధించిన విజయాలను, దాని ప్రభావాన్ని వర్ణించగలుగుతారు.

## 3.1 పరిచయం

ఈ భాగంలో నాగరికత, సంస్కృతి అనే పదాల అర్థం వివరించబడుతుంది. ఇందువల్ల రాబోయే భాగాలలో ఉన్న నాగరిక సమాజాలను గురించిన చర్చ అవగాహన సులభమౌతుంది. ఈ వివరణ మానవ ప్రగతి పథంలో నాగరికత ఆవిర్భావం యొక్క స్థానాన్ని నిర్దేశించగల్గుతుంది. ముందు భాగంలో నాగరికత ఏ విధంగా సాధించబడిందన్న విషయం దానికి సంబంధించిన వివిధాంశాలు చర్చించబడతాయి.

గత వంద సంవత్సరాలుగా లభించిన విజ్ఞాన దృష్టితోనే మనం నాగరికత పదానికి అర్థం చెప్పుకుంటున్నాం. ఇంతకు ముందు భాగాలలో మానవ ప్రగతి పథంలోని భిన్న దశలను గూర్చి తెలుసుకున్నాం. ప్రగతి భావన ఆధునిక విషయం. ఇలాంటి భావన 18వ శతాబ్దంలోనే ఆవిష్కరించబడింది. నేడు శాస్త్రీయ

హేతుబద్ధ ఆలోచనలు పెరిగిన దృష్ట్యా నాగరికతని గతంలోవలె మొరటుతనం, ఆటవికతలకు మధ్య వైరుధ్యంగా ఇప్పుడు భావించటం లేదు. అందుకు బదులు మానవునిలో గల పశువారసత్వానికి విరుద్ధమైన దానిగా నాగరికతను భావిస్తున్నారు. బాగా అభివృద్ధి సాధించిన వారితో సమానమైన కళాభిరుచులను కలిగి ఉన్నారని నిశ్చయంగా తెలియటం వల్ల, ప్రాచీన సంస్కృతి వర్గాలను కూడా నాగరికులుగా వర్ణిస్తున్నాం.

## 3.2 సంస్కృతి, నాగరికత : అర్థవివరణ

'సంస్కృతి' అనే పదాన్ని ఇంతకు ముందు జీవన విధానాన్ని సూచించే అర్థంలో వాడాం. ఇదే అర్థాన్ని నాగరికతకు కూడా వాడుతున్నాం. లిపి, నగర జీవనం, విస్తృత రాజకీయ వ్యవస్థలు, వృత్తి నైపుణ్యంలో గడించిన ప్రగతి మొదలైనవి గల సంస్కృతినే 'నాగరికతగా' కొందరు అభిప్రాయపడ్డారు.

'సంస్కృతి' మానవ వర్గాల జీవన విధానం. అది వారి భాషలో, సామాజిక వారసత్వంలో, ప్రత్యేక చిహ్నాలలోను ప్రతిబింబిస్తుంది. మానవ శాస్త్రాల సంప్రదాయంలో, రోమన్ల భావనలో సంస్కృతి అనుసరించదగిన వివిధ విషయాలుగా పేర్కొనబడింది. పొలాలు దున్నటం, దైవచింతన, మతం, ఆలోచనా సరళి మొదలైన విషయాలను ఇందుకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. భిన్న దృక్కోణాలలో పరిపూర్ణతకు చేసిన ప్రయత్నాలను సంస్కృతిగా పందొమ్మిదవ శతాబ్దంలో మాత్యూ ఆర్నాల్డ్ నిర్వచించాడు.

ఈనాడు ఆంగ్లభాషలో సంస్కృతి, నాగరికత పదాలు రెండింటిని భిన్నమైన అర్థాలలో వాడుతున్నారు. ఒక్కొక్కసారి రెండింటినీ ప్రత్యామ్నాయ పదాలుగా కూడా వాడుతున్నారు. రెండింటి అర్థాలను క్షుణ్ణంగా గ్రహించటం చాలా అవసరం. ఇటీవలి కాలంలో అమెరికన్ మేధావులు నాగరికతను ప్రాథమికంగా సమాజాపై సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి ప్రభావంగా నిర్వచించారు. సంస్కృతిని మతం, లలితకళలు, తాత్విక చింతనగా భావించారు. పై నిర్వచనాలచే ప్రభావం పొందిన మానవ శాస్త్రజ్ఞులు, ఇతరులు, సంస్కృతిని మానవులంతా భాగస్వాములుగా ఉండి సాధించుకొన్న విషయంగా భావిస్తున్నారు. నాగరికతను కొన్ని సమాజాలు మాత్రమే సాధిస్తాయన్న విషయం ఈ వివరణలో ఇమిడి ఉంది. జన బాహుళ్యంగల భారతీయ, గ్రీకు నాగరికతలను పరిమిత జనాభాగల గిరిజన సమాజాల ఆదిమ సంస్కృతితో పోలుస్తున్నాం. జనాభా నాగరికతకు గీటురాయి కాదు. స్వభావ పరిమాణం మాత్రమే నాగరికతను నిర్దేశించగల్గుతాయి.

BRAOU

పదవ్యుత్పత్తి దృష్ట్యా నాగరికత అంటే నగరంలో నివసించే సమాజమని అర్థం. ఈ అర్థంలో ఆటవికుల అనాగరికత, గ్రామీణ జీవులపట్ల న్యూనత, నగరవాసుల ఆధిక్యత మనకు గోచరిస్తుంది. నగరాలు అభివృద్ధి చెందిన చోటనే నాగరికతలకు స్థానం లభించిందని చెప్పవలసి వస్తుంది. వ్యవసాయిక జీవనం, వేటగాని జీవనం వినూత్న కల్పనలకు, ఆవిష్కరణలకు అవసరమైన విరామ సమయాన్ని అనుమతించవు. నాగరికతలోని ప్రధాన అంశాలైన భాష, మతం, నీతిసూత్రాలు, లలిత కళలు ఏవీ పుట్టుకతోనే లభ్యమయ్యేవికావు. భౌతికావసరాలకు అవసరమైన అంశాలను రూపొందించుకున్నట్లుగానే మానవుడు భాష, మతం, నీతిసూత్రాలను కూడా అలవరచుకొన్నాడు. పనిముట్లను ఎలా రూపొందించాడు? భాష ఎలా ఆవిర్భవించింది? నిప్పును ఎలా కనిపెట్టారు? వ్యవసాయ పద్ధతులు ఎలా నేర్చారు? నూలు వడకటం, నేత నేయటం ఎలా వచ్చింది? అన్న విషయాలన్ని విచిత్రాంశాలే. ఇవన్నీ రాతపూర్వకమైన సాక్ష్యాధారాలు ఏర్పడక పూర్వమే మానవుడు సాధించాడు. నాగరికతకు పూర్వం ఈ స్థితిని చేరుకోవటానికి మానవునికి అనేక వేల సంవత్సరాలు పట్టింది. ఈ విషయాల్లో దేనినైనా మనం అతిశయోక్తులుగా భావించరాదు. అయినప్పటికీ ఈ కృషి ఆనాటి నాగరికతకు అవసరమైన విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని సాధించటానికి చేసిన ప్రాథమిక ప్రయత్నం.

పురావస్తు శాస్త్ర పరిభాషలో లోహ యుగంగా పేర్కొన్ననాటి నుంచే మనం నాగరికతను మొదటిసారిగా చర్చిస్తున్నాం. అది బహుశా క్రీ.పూ. 3000 సంవత్సరాలకు పూర్వం ఉన్నదశ. లోహయుగంతో నగర జీవనం ప్రారంభమైంది. నగర జీవనం మానవ చరిత్రలో ప్రముఖమైన ఘట్టంగా పేర్కొంటున్నారు. గతించిన నాగరికతల కంటే లోహయుగపునాగరికత భౌతిక పరిస్థితులలో మిన్నగా ఉంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

(1) సంస్కృతి అంటే ఏమిటి?

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

(2) నాగరికత అంటే ఏమిటి?

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

BRAOU

## 3.3 నాగరికత వృద్ధి చెందడానికి గల కారణాలు

భూగోళంమీద ఎక్కడైనా సరే వ్రాయటం కనుక్కోవటాన్ని నాగరికత ఆవిర్భావానికి చిహ్నంగా భావించవచ్చని గోర్డన్ ఛైల్డ్ నిర్దిష్టంగా నిర్వచించాడు. "మానవుడు పొందిన స్వానుభవాన్ని, విజ్ఞానాన్ని ఇతరులకు చెప్పటానికి భాష వ్రాత సాధనంగా ఉపయోగపడిందని ఇది కొత్తగా రూపుదిద్దుకుంటున్న సామాజిక ఆర్థిక వ్యవస్థ అయిన నగరానికి బీజంగా పరిణమించింది" ఈ సంక్లిష్ట దశలోనే వర్గాలు ఏర్పడ్డాయి. సాముదాయకంగా మిగులుకొత్తగా ఏర్పడిన వృత్తి కళాకారులకు, నిపుణులకు జీవనధారం అయింది. జనాభా పెరుగుదల లోహాల వాడుక విషయంలో కలిగిన సాంకేతిక పరిజ్ఞానం ఆర్థికాభివృద్ధికి దోహదపడింది. దానినే ఛైల్డ్ నాగరిక విప్లవంగా నిర్వచించాడు. వ్రాత నేర్చుకొనటం వృద్ధి అయ్యాకనే పంచాంగం, ఖగోళ శాస్త్రం, జామెట్రి లాంటి విజ్ఞాన శాస్త్రాలు అభివృద్ధి చెందాయి.

ఛైల్డ్ పట్టణ నాగరికత వృద్ధికి, లోహం, నీటిపారుదల, నదీలోయ వ్యవసాయం లాంటి సాంకేతిక విషయాలను ప్రధాన కారణంగా పేర్కొన్నాడు. పట్టణ జీవనంలో భాగస్వాములుగా ఉన్న నూతన సామాజిక వర్గాలకు చెందిన వర్తకులు, లోహకారులు, పాలకులు, పురోహితుడు వ్యవసాయ రంగంలోని మిగులు ఉత్పత్తుల ద్వారానే వృద్ధిపొందారు. అయితే ఆర్.జె. బ్రెయిడ్ ఉడ్ మెసపొటేమియా గూర్చి, మాక్ ఆడమ్స్ నగర ఆవిర్భావం గూర్చి రాసిన గ్రంథాలలో నాగరికత పెంపొందటానికి అనేకమైన కారణాలను వివరించారు. వీరు సాంకేతిక పరిజ్ఞానం కన్నా సామాజిక విషయాలే నాగరికత పెంపొందటానికి ప్రధాన కారణంగా పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో సాధించిన ప్రగతే ఆహార పదార్థాల ఉత్పత్తిలో సామర్థ్యాన్ని పెంచిందన్న ప్రధాన విషయాన్ని వీరు అంగీకరించారు. బ్రెయిడ్ ఉడ్ సామాజిక రాజకీయ, మతసంబంధమైన విషయాలే పెరిగిన జనాభాను వ్యవస్థీకృత సమాజంగాను, సంస్కృతిగాను చేగల్గాయని వివరించాడు. సామాజిక రాజకీయ విషయాలే

పట్టణ ఆర్థిక వ్యవస్థకు ప్రాథమికమైనవని, అవి లేకుండా నాగరికత వృద్ధి కాలేదని చెప్పాడు. ఈ విషయాన్ని ముందు భాగాలలో విపులంగా తెలుసుకుంటాం.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

---

(1) గోర్డన్ చైల్డ్ ప్రకారం పట్టణ నాగరికత ఆవిర్భావానికి గల ప్రధాన కారణాలు వివరించండి.

.....................................................................................................................................................

.....................................................................................................................................................

.....................................................................................................................................................

.....................................................................................................................................................

.....................................................................................................................................................

---

## 3.4 తొలి లోహయుగ నాగరికతలు

ప్రాచీన ప్రపంచపు మొదటి మూడు నాగరికతలు టైగ్రిస్ యుఫరేట్స్, నైలు, సింధునది మైదాన ప్రాంతాలలో ఆవిర్భవించాయి. లోహయుగపు ప్రాథమిక వ్యవస్థీకృత జీవనంలో లోహాన్ని ఉపయోగించటం ఆరంభమైంది. లోహం వాడటంవల్ల దానికి ఏర్పడిన గిరాకీ సుదూరంగా ఉన్న ప్రాంతాలతో సంబంధాలకు దారితీసింది. నూతన జీవన విధానం కొన్ని ప్రత్యేక విషయాలను బహిర్గతం చేసింది.

BRAOU

### 3.4.1 ప్రధాన లక్షణాలు

లోహం వాడటంవల్ల నూతన జీవన విధానానికి దోహదం చేసిన కొన్ని అంశాలను ఇప్పుడు పరిశీలిద్దాం.

1. గుంపులుగా, సంచారులుగా, వేటగాళ్ళుగా గడిపే జీవనం అంతమై మొదటిసారిగా వ్యవస్థీకృత జీవనం ఆరంభం అయింది.

2. ప్రజలు వివిధ రంగాలలో క్రమశిక్షణతో మెలుగుతూ నగర జీవనం అందించిన సదుపాయాలను పయోగించటం మొదలు పెట్టారు.

3. కేవలం బతుకు వెళ్ళబుచ్చటంకన్నా మంచి జీవనం గడిపే విషయంలో ఎక్కువ ఆసక్తి కనబరచటం ప్రారంభించారు.

4. అలాంటి సమాజంలో కొన్ని వర్గాల వారికి విరామం ఎక్కువగా లభించటంవల్ల విజ్ఞాన సముపార్జనకు లలితకళల సాధనకు మార్గం ఏర్పడింది.

5. మొదటి సారిగా లిఖిత పూర్వక సాక్ష్యాలు వాడటం ఆరంభం కావడంతో సమాజంలో స్థిరత్వం ఏర్పడి వారి భూత, భవిష్యత్, వర్తమానకాలాల ఆలోచనలకు ఒక అర్థం ఏర్పడింది.

సమాజ జీవన పరిస్థితులను లిఖిత పూర్వక సాక్ష్యాలుగా ఉంచటంలో వివిధ దేశాలవారు భిన్న పద్ధతులను అవలంబించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో పరిమితంగా ఈ విధమైన సాక్ష్యాధారాలు లభిస్తున్నాయి. నాగరికత వృద్ధిని ఏ ఒక్క ప్రాంతానికో, ప్రజలకో అంటగట్టడం సాధ్యపడే విషయంకాదు. నాగరికత వృద్ధికి దోహదపడిన విషయాలను ఏ ఒక్క ప్రాంతం సమకూర్చలేదు. నాగరిక జీవనానికి అవసరరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పద్ధతులను ఏ ఒక్కరూ రూపొందించలేదు. ముడి పదార్థాల అవసరం అంతర్జాతీయ వర్తక వాణిజ్యానికి, సాంకేతిక పద్ధతుల వ్యాప్తికి దోహదం చేసింది. ఒక ప్రాంతంలోని భావాలు మరొక ప్రాంతానికి వ్యాప్తిచెంది, మార్పుచెంది, వృద్ధిగాంచి నాగరికత పెంపొందటానికి సహాయపడ్డాయి. వివిధ భావాలను

తమ భౌగోళిక ప్రాంత పరిసర పరిస్థితుల కనుగుణంగా తీర్చిదిద్దుకోవటం మానవుని ఆలోచనల గొప్పతనాన్ని సూచిస్తుంది. సహజ వనరులవల్ల ప్రాప్తించిన లాభాలతో ఆయా ప్రాంతాలలోని ప్రజల విరామ సమయం పెరిగి భావాల వ్యాప్తి జరిగింది. ఈజిప్టు, సింధునది నాగరికతలు మెసపొటేమియా నాగరికతకన్నా భిన్నమైనప్పటికీ, దానివల్ల ప్రేరణ పొంది ఉండవచ్చు. నాగరికతల మధ్య విభేదాలకు అనేక కారణాలున్నాయి. భౌగోళిక పరిస్థితులు, భాష, మతం, ప్రభుత్వం, జీవిత విలువలు జీవన సరళి నాగరికతల మధ్య భేదం కల్పించి ఉండవచ్చు.

పై చర్చల సారాంశం ఏ ఒక్కజాతి చరిత్ర కథనంకాదు. అన్ని దేశాల జాతులు నాగరికత పెంపొందటానికి సమిష్టిగా చేసిన కృషిని అధ్యయనం చేయటమే దీని లక్ష్యం. వాస్తవానికి లోహయుగంలో మానవుడు సాధించిన సాంస్కృతిక ప్రగతే ఆధునిక ప్రపంచ నాగరికతలో అంతర్భాగంగా ఉంటుంది.

### 3.4.2 లోహయుగ జీవనానికి పరివర్తన

ఇప్పుడు నాగరికత అభివృద్ధికి దోహదం చేసిన విషయాలనే ప్రధానంగా చర్చించుకుందాం. క్రీ.పూ. 4,000 సంవత్సరాల క్రిందట లోహయుగంతో నాగరికత ప్రారంభమైంది. ఈ యుగంలో మొదట రాగి, అటు తర్వాత వరుసగా కంచు, ఇనుము లోహాల వాడకం ఆరంభమైంది.

నవీన శిలాయుగపు వ్యావసాయిక జీవనం లోహయుగంగా మారటం చరిత్రలో మహత్తరమైన విషయం. అప్పటిదాకా రాతి పనిముట్లను వినియోగిస్తూ మానవులు లోహాన్ని ఉపయోగించటం నేర్చుకున్నారు. దీనితో ఆనాటి మానవ సంబంధాలలో మార్పులు ప్రవేశించాయి. నైపుణ్యం పెరగటంతో పంటలు బాగా పండించటం మొదలైంది. పూర్వంకంటే ఎక్కువ ప్రాంతాలలో మానవులు తిరగటం ప్రారంభించారు. నవీన శిలాయుగపు గ్రామాలన్నీ ఒక్కసారే లోహయుగంలోకి మార్పుచెందలేదు. లభించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి లోహాల వాడకం ఆరంభమైంది. ఒకే కాలంలో రాగిని ఉపయోగిస్తున్న గ్రామాలతో బాటు దాన్ని ఉపయోగించని గ్రామాలు కూడా ఉండేవి. నవీన శిలాయుగంలో ప్రగతి సాధించటానికి చాలాకాలం పట్టినట్లుగానే, లోహయుగంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగి మొదటి పట్టణాలు అంతరించటానికి గూడా చాలా కాలమే పట్టింది.

నవీన శిలాయుగం గ్రామాలకు లోహయుగంలో వెలసిన పట్టణాలకు మధ్యగల విశేషాలను గురించి పురావస్తు శాస్త్రం ఎన్నో సాక్ష్యాధారాలను సేకరించింది. ఈజిప్టు, మధ్య ప్రాచ్యాలలో, నవీన శిలాయుగానికి సంబంధించిన వాటికంటే చాలా ఎక్కువ సంఖ్యలో అస్థి పంజరాలు లభ్యంకావటంవల్ల జనాభా బాగా అభివృద్ధి చెందినట్లుగా భావించవచ్చు. నవీన శిలాయుగపు తుది రోజుల్లో అంతకు ముందే వాడుకలో ఉన్న పనిముట్లలో సున్నితత్వం ప్రవేశించింది. మోటుగా ఉండే రాతి కత్తి సున్నితంగా తయారయింది. కుండలు వివిధ రకాలలో కొత్త అలంకారాలతో తయారు కావడం మొదలైంది. నవీన శిలాయుగపు గ్రామాలుసాధించుకున్న స్వయంసంవృద్ధిలో కొన్ని ఒడిదుడుకులు సంభవించాయి. నూతన సాంకేతిక పరిజ్ఞానం అవలంబించటం వలన, కావల్సిన ముడిపదార్థాల కొరకు, ఆనాటి వారు తమ ప్రదేశాల వెలుపలి ప్రదేశాలపై ఆధారపడవలసి వచ్చింది. దీనితో వర్తకం చేయటంలో నైపుణ్యంగల వారు ఒక వర్గంగా తయారయ్యారు. వృత్తి కళాకారులు, బుట్టలు అల్లేవారు, నూలు వడికేవారు వర్గాలుగా ఏర్పడ్డారు. చిన్నదిగా ప్రారంభమైన వర్తకం పెద్దదిగా పెరగటం మొదలైంది. వీటన్నిటి ఫలితంగా వ్యవసాయిక విషయాలను గురించి నూతన విజ్ఞానం వ్యాప్తి చెందింది. లోహాల పరిజ్ఞానం కూడా విస్తరించింది. మానవుల పరిశోధనా వ్యాసంగంలో యాధాలాపంగా (అనుకోని విధంగా) లోహాన్ని కనుక్కొని ఉండవచ్చు. వివిధ ప్రాంతాల్లో వివిధ రీతుల్లో లోహవాడకం ప్రారంభమైంది. నవీన శిలాయుగపు నిక్షేపాల్లో రాతి పనిముట్లే లభించాయి. కాని లోహయుగపు ఆరంభ దినాల నిక్షేపాలలో మోటైన రాగి పరికరాలు, ఆయుధాలు లభ్యమయ్యాయి. పెరుగుతున్న జనాభాకు వ్యవసాయం ద్వారా ఆహార పదార్థాలు సమకూర్చలేక, నవీన శిలాయుగపు మానవులు పడిన పాట్లను ఇరాన్‌లోని సియాల్క్, ఇరాక్‌లోని తేపెగౌరా, సిరియాలోని హస్సున్నారా దగ్గర జరిగిన త్రవ్వకాలవల్ల మనం గ్రహించవచ్చు. ఈ ప్రాంతాల్లో సాధించిన సాంకేతిక పురోభివృద్ధివల్ల చాలా గ్రామాల్లో ఆహార నిమిత్తం వ్యవసాయ విస్తరణ జరిగింది. పరిసరాల్లో మార్పులు వచ్చినప్పుడే, మానవులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించి విజయవంతంగా ఉపయోగించటం నేర్చుకొన్నారు. దీని తరువాత, మెట్ట ప్రాంతాలలో లోహాన్ని ఉపయోగిస్తున్న మానవులు మైదానాల ప్రాంతాలకు ఎలా వలసవెళ్లారన్న సంగతి పరిశీలిద్దాం.

BRAOU

పటము:1




క్రీ.పూ. సుమారు 2500 సం॥ నాడు
వెలసిన నాగరికతలు

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) తొలి కాంస్యయుగ నాగరికత ప్రధాన లక్షణాలను పేర్కొనండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 3.5 పట్టణ/సామాజిక విప్లవం: నూతన లోహ సాంకేతిక పరిజ్ఞాన ఆవిర్భావం.

మొట్టమొదటి పట్టణ నాగరికత క్రీ.పూ. 3000 సంవత్సరాల క్రింద ఆవిర్భవించింది. ఇరాక్‌లోని టైగ్రిస్, ఈజిప్టులోని నైలు, ఇండియాలోని సింధు నదుల మైదాన ప్రాంతాలలో పట్టణాలు వెలిశాయి. మైదానాలకు ఎడంగా ఉన్న ప్రజలే ఈ పట్టణాలను నిర్మించారు. వీరికి లోహ పరిజ్ఞానం ఇదివరకే ఉంది. గ్రామీణ జీవనం వ్యవస్థీకృతమైంది. వ్యవసాయం చేయటంలో నైపుణ్యం పెరిగిన కొద్ది పంటలు బాగా పండించటం నేర్చుకున్నారు. నదీ మైదానాలలో వారు ఎదుర్కొన్న ప్రధాన సమస్య వరదలు. అవే వారి పాలిటి వరాలు కూడా. ప్రతి సంవత్సరం వచ్చే వరదలవల్ల ఒండ్రుమట్టి కొట్టుకొని వచ్చి భూములను సారవంతం చేశాయి. వరదల మూలంగా పంటల ఉత్పత్తి రెట్టింపు అయింది. వరదలను అదుపుచేయటానికి పెద్ద పెద్ద పంటకాలువలను నిర్మించుకున్నారు. వరదలు వచ్చే సమయాలను తెలుసుకోవటం ద్వారా వ్యవసాయిక ఋతువులను కనుక్కొన్నారు. సంఘటిత మానవ వ్యవస్థ లేకున్నట్లయితే ఇవేవీ సాధ్యపడేవి కావు. వ్యవసాయేతరులకు కావలసిన ఆహార పదార్థాల ఉత్పత్తులు పెరగటంవల్ల నూతన కల్పనలు ఆరంభమయ్యాయి. ఇదివరకే తెలిసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వృద్ధిపరచుకొన్నారు. క్రీ.పూ. 5000 నుండి క్రీ.పూ. 2000 సంవత్సరాల మధ్యకాలంలో మానవులు అనేక కొత్త విషయాలను తెలుసుకొని ఆవిష్కరణలు చేశారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకొన్నారు. కళాభిరుచిని పెంపొందించుకున్నారు. క్రీ.శ. "16వ శతాబ్దానికి ముందు మానవ చరిత్రలోని ఏ యుగంలోనూ సాధించనన్ని కల్పనలు, ఆవిష్కరణలు క్రీ.పూ. 3000 సంవత్సరాల నాడు, ఒక వేయి సంవత్సరాల కాల వ్యవధిలో సాధించగల్గారు. సమాజపు ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి అవి ఎంతో తోడ్పడ్డాయి. వాటినన్నిటినీ సామాజిక విప్లవం అని గోర్డన్ చైల్డ్ వ్యాఖ్యానించాడు.



పటం 7a ప్రాచీన ఈజిప్టులో పొలాన్ని దున్నడం, పాలుపితకడం, పొలాన్ని చదునుచేయడం.

BRAOU



పటం 7b. ఈజిప్టు పాలకుల నౌకా

BRAOU

### 3.5.1 విజయాలు

ఈ కాలంలో సాధించిన విజయాలు క్రింద పొందుపరచపడ్డాయి.

1. నగలి తయారుచేయడాన్ని కనుగొనడం.
2. పంటకాలువలు, చెరువులు నిర్మించి సేద్యపు నీటి వసతులు కల్పించుకున్నారు.
3. వ్యవసాయ పంటల విషయంలో పెరిగిన విజ్ఞానాభివృద్ధివల్ల తృణధాన్యాల సంఖ్య పెరిగింది. తోటల పెంపకం, పత్తిపండించటం ఆరంభమైంది.
4. రొట్టెలు, మత్తుపానీయాల తయారీలో ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించటం.
5. పశుశక్తి, వాయుశక్తిని ఉపయోగించటం.
6. ప్రయాణ సాధనాల అభివృద్ధి, చక్రాలబండి, ప్రయాణించేసే పడవల తయారీ.
7. కుమ్మరి చక్రంద్వారా కుండలు చేయటం పింగాణీ , పరిశ్రమాభివృద్ధి.
8. రాగి, కంచు లోహాలను ఉత్పత్తిచేసి ఉపయోగించటం - పరికరాలకు, విలాసవస్తువులకు లోహాలను వాడటం.
9. లోహాల ఉత్పత్తిలో లభించిన ఉపపదార్థాల వస్తు ధర్మాలను రసాయనిక చర్యలద్వారా తెలుసుకోవటం, విలువైన రాళ్లను ఉపయోగించటం.
10. ఎండబెట్టిన ఇటుకలను వాడడం - కాల్చిన ఇటుకలకోసం బట్టీ లను నిర్మించటం.
11. స్థిరనివాసాలు ఏర్పరచుకోవటం వల్ల భవన నిర్మాణ పద్ధతులను, అలంకారాలను నేర్చుకోవడం.
12. ప్రణాళికా బద్ధంగా నగరాలను నిర్మించటం - మురుగునీటి పారుదల పద్ధతి, నీటి సరఫరా, రోడ్లు, ఉమ్మడి ఆవాసాలు;
13. అక్షరాలు, అంకెలు రాసే పద్ధతిని కనిపెట్టడం (లిపి కల్పన)
14. తూనికలు, కొలతలు, ముద్రలను ఎక్కువగా ఉపయోగించటం.
15. సూర్యమాన పంచాంగం - ఇతర ఖగోళ సంబంధమైన ఆవిష్కరణలు.

పైన పేర్కొనబడిన విషయాలు అన్ని లోహయుగ సమాజాన్ని, దాని ఆర్థిక ప్రాతిపదికను అర్థం చేసుకోవటానికి ఉపకరిస్తాయి. నగరీకరణం విస్తరించినకొద్దీ పెద్ద పెద్ద సామాజిక రాజకీయ వ్యవస్థలు చోటు చేసుకొన్నాయి. లోహ యుగంలోని వివిధ సంస్కృతుల పరిసర పరిస్థితులన్నీ ఒకే రకంగా లేవు. కాని

వాటన్నిటి ఆర్థిక, సాంకేతిక పరిజ్ఞానపు ప్రాతిపదిక ఒక్కటే. ఇవన్నీ కలసి నగరాభివృద్ధిలో ఏకమైనాయి. నగరం అభివృద్ధి చెందటంలో దోహదంచేసిన నాలుగు ప్రధాన విషయాలను మనం, పరిగణనలోకి తీసుకో వాల్సి ఉంటుంది. అవి:

1. వ్యవసాయ ఉత్పత్తులలో మిగులుబాటు తగినంతగా ఉండి వరదల నుంచి, శత్రువులనుండి తగిన రక్షణ లభించినప్పుడే స్థిరనివాసమేర్పరచుకొన్న మానవులు నగరాల నిర్మాణాన్ని తలపెట్టారు.
2. లోహకారులు, వర్తకులు, కళాకారులు, వృత్తులవారు, ప్రత్యేక నైపుణ్యంగలవారు లేకుండా నగరాలు అనలేం. వ్యవసాయదారులు పోషించవలసిన వ్యవసాయేతర వర్గాలు వీరే.
3. నగరంలో వ్యవసాయేతర కార్యకలాపాలన్నీ, వర్తక, వాణిజ్య వ్యవహారాలు వృద్ధిపొందినందువల్లనే స్ఫూర్తి పొందగలిగాయి. లోహకారులు ముడిపదార్థాలను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చేరవేసేవారు. వీరికి అనుకూలమైన రహదార్లు ఏర్పడ్డాయి. రహదార్లవల్ల పరస్పర సంబంధాలు పెరిగి వ్యాపారం వృద్ధిచెందింది. ముడిపదార్థాల వర్తకం విలాస వస్తువుల వాణిజ్యానికి దారితీసింది.
4. ఈ ఆర్థిక ప్రగతివల్ల సామాజిక స్థితి చాలా మార్పులకు గురైంది. సమాజంలో కొందరు వ్యవసాయ దారులయ్యారు. కొంతమంది సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకొన్నారు. మరి కొంతమంది మిగులు పంటను జమచేసి కావలసిన వారికి ఇవ్వటం ద్వారా వర్తకం చేపట్టారు.

నగర ఆవిర్భావంతో సాంకేతిక పరిజ్ఞానం వల్ల లభించిన ఆర్థిక లాభాలను సమాజంలో ఏ విధంగా పంచాలనేది నిర్ధారించడం ఆర్థిక రాజకీయ అంశాలు ప్రధాన పాత్ర వహించాయి. భూమిపై యాజమాన్యం, స్థిరచరాస్తులు సామాజిక వ్యవస్థల లక్షణాలను నిర్ణయించాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

(1) ప్రాచీన కాలంలో తొలినాగరికతలు ఎక్కడ విలసిల్లాయో వివరించండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(2) కాంస్య యుగంలో శ్రామికుల సామాజిక వ్యవస్థ ఉన్నట్లు ఎలా చెప్పగలవు?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

BRAOU

## 3.6 నూతన సాంకేతిక పరిజ్ఞానం - దాని సామాజిక, ఆర్థిక ప్రభావం

నూతన సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఏ విధమైన సామాజిక, ఆర్థిక మార్పులు వచ్చాయో పరిశీలిద్దాం. పాత పనిముట్లు అయిన రాతి కత్తులు, గొడ్డళ్లు లోహయుగంలో కూడా ఉన్నాయి. కాని రాగిలోని గట్టితనం వల్ల, ఆ పనిముట్లు రాతితో చేసిన పనిముట్లకంటే ఉన్నతమైనవి. పాడైపోయిన పనిముట్లను మళ్లీ మంచివిగా తీర్చిదిద్దవచ్చు. పనిముట్ల తయారీలో మానవులకు సరళత్వం తెలియవచ్చింది. ఏ విధంగా మానవుడు లోహాన్ని కనుక్కొని ఉపయోగించటం నేర్చుకొన్నాడన్న చర్చలతో పాటు లోహాన్ని కనుక్కోవటం వల్ల కలిగిన సామాజిక మార్పులను పరిశీలించవలసి ఉంటుంది. పట్టణాలు నగరాలు వృద్ధికాక ముందే లోహ పరికరాలు ఆవిర్భవించి వ్యాప్తి చెందటాన్ని ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతంకు వెళ్లటం, భావాల వ్యాప్తిని కారణాలుగా చెప్పవచ్చు. ఆదిలో లోహ పరిజ్ఞానం తెలిసిన వారు దాన్ని రహస్యంగా ఉంచి తామే పరికరాలను తయారుచేసేవారు. కాలక్రమేణా లోహకారులు ప్రత్యేక సామాజిక వర్గాలుగా ఏర్పడ్డారు. లోహాలను ఇతర చోట్ల నుండి తెప్పించాల్సి వచ్చింది. గ్రామాల ప్రక్కనే లోహపు గనులు ఉండేవికావు. కనుక గనుల ప్రాంతాల నుండి లోహాలను తీసుకొని రావటం సామాన్యమైన విషయంకాదు. కంచు ఉపయోగంలోకి వచ్చినప్పుడు అది ఎక్కువగా లభించకపోవడమే గాక దానిని తయారుచేయటం కష్టమై ఎక్కువ శ్రామికశక్తి అవసరమయ్యేది. ఆదిలో విలాసమైన విషయంగా కన్పించిన లోహం రాను రాను సమాజానికి అత్యవసరమైన విషయంగా పరిణమించింది. లోహాన్ని ఉపయోగించటం వల్లనే వ్యవసాయోత్పత్తులు ఇనుమడించాయి. రాగి మొనలు లేదా కంచు మొనలు గల నాగళ్లతో దున్నటంవల్ల ఎక్కువ ఫలసాయం లభించేది.

ఇప్పుడు వివిధ వృత్తులలో విప్లవాన్ని సృష్టించిన చక్రం రూపకల్పనను పరిశీలిద్దాం. ఛైల్డ్ మాటల్లో "చరిత్రకు పూర్వంగల వడ్రంగంలో చక్రం మకుటాయమానమైన కల్పన" ప్రయాణవేగం పెంచటంలో చక్రాల బండ్లు అవసరమయ్యాయి రవాణా సౌకర్యం పెరిగింది. మొదట తయారైన చక్రం ఇప్పటి మాదిరిగా లేకపోయినా, దాని నిర్మాణంలో శాస్త్రీయ సూత్రాలు ప్రాముఖ్యత ప్రధానంగానే ఉంది. చక్రం ఏ విధంగా రూపకల్పన చేయబడిందన్న విషయంలో మనకు సరైన సమాచారం లభ్యంకావటం లేదు. కాని ఎద్దులు లాగే బండ్ల ఉపయోగంవల్ల రవాణా ప్రయాణ సౌకర్యాలలో విప్లవాత్మక మార్పులు ప్రవేశించాయి. వార్తా సాధనాల సౌకర్యాలు పెరిగాయి. భావాలు, పద్ధతులు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి విస్తరించాయి. యుద్ధంలో వాడిన రథాలకు గల చక్రాల గురించిన సమాచారం మనకు సుమేరియన్ సాక్ష్యాలలో లభిస్తున్నది. పరిశ్రమల్లో కూడా చక్రం ఉపయోగానికి వచ్చింది. కుండల తయారీలో చక్రం విరివిగా ఉపయోగించటంవల్ల నిర్దిష్ట రూపాలలో ఎక్కువ సంఖ్యలో కుండలు తయారుచేయటం సాధ్యపడింది. వడ్రంగులు, కుమ్మరులు, ప్రత్యేక వృత్తికారులుగా లెక్కకు వచ్చారు. వారికి ఆహార ఉత్పత్తులతో ప్రమేయం పోయింది. ఈ విధమైన పద్ధతులు ఉపయోగించటంవల్ల ప్రతివారు ప్రతి పనిచేసే అవస్థ తప్పి ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన పనిలో నైపుణ్యం సంపాదించటంతో సమాజంలో నిపుణులు వర్గాలుగా వర్గీకృతమయ్యారు.

BRAOU

వ్యవసాయేతర వృత్తుల వారు ఏవిధంగా జీవనం సాగించారన్న ప్రాతిపదికపై నగర సమాజాలుగా నగర పూర్వ సమాజాలుగా వర్గీకరింపబడ్డాయి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం వర్తక వాణిజ్యాలను పెంపొందించింది. ఈ పెరుగుదల పెద్ద ఎత్తున వ్యాపారానికి, నౌక వ్యాపారానికి నాంది పలికింది. దీని ఫలితంగా పట్టణ, నగర కార్యకలాపాలపై ఆధిపత్యం కలిగియుండే రాజకీయ ఆర్థిక శిష్టవర్గాలు ఆవిర్భవించాయి.

పైన చర్చించిన సాంకేతిక పరిజ్ఞానం అంతాకూడా మానవుడు తన అనుభవాల ద్వారా చేసిన ప్రయత్నం. నైలు నదికి మధ్యగల ప్రాంతాన్నంతా ఈ విషయంలో ఒకే ప్రాంతంగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలోని ప్రజలంతా ప్రకృతిని ఒకే విధంగా అర్థంచేసుకొని తమ వశం చేసుకొన్నారు. ఒకే రకమైన పద్ధతులు అవలంబించారు. ఇతర విషయాల చేర్పులతో ఆయా ప్రాంతాలలో విభిన్నమైన ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు ఆవిర్భవించాయి. పురావస్తు సాక్ష్యాధారాలో భవన నిర్మాణ పద్ధతుల్లోను, కళలలోను, అంత్యక్రియల సాంప్రదాయాలలోను, కుండలుచేయటంలోనూ వీరి మధ్య ఉన్న భిన్నత్వం ఏర్పడి ఉండవచ్చు. నవీన శిలాయుగానికి చెందిన తవ్వకాలలో వివిధ సామాజిక సాంప్రదాయాలకు చెందిన భవన నిర్మాణ పద్ధతులు, కుండలు వగైరాలు లభించాయి. మెసపొటేమియా, ఇరాన్‌లో సియాల్కులవలె లోహ యుగం వారు బహుశా ఇతరులపై పెత్తనం వహించేవారు.

యుద్ధంలో ఓడిపోయిన వారి మిగులు వస్తువులను స్వీకరించటం ఆనవాయితీ అయింది. యుద్ధంలో ఓడిపోయిన వారిని బానిసలుగా చేసి, భూమిని బాగుచేయటంలోను, పట్టణ నిర్మాణంలోనూ, పంట కాలువల తవ్వకాలలోను, వారిని వినియోగించి బృహత్తర కార్యక్రమాలను నిర్వహించేవారు. పంటలను, పశువులను రక్షించుకోవటానికే కాక యుద్ధాన్ని, ఆర్థిక పరిస్థితినీ మెరుగుపరుచుకొనుటకు ఉపయోగించేవారు. ఇలాంటి పరిస్థితులలో లోహం ఎక్కువ కావాలన్న ఆసక్తి సర్వత్రా వ్యాపించింది. లోహపు ఔన్నత్యం యుద్ధ భూమిలో ఎక్కువగా ప్రదర్శితమైంది.

ఈ విధంగా పరిణామం చెందిన సమ్మిళిత సామాజిక జీవనంలో పోటీ వాతావరణం ఏర్పడింది. పోటీ లవల్ల శాంతి భద్రతల సమస్యలు తలెత్తాయి. యుద్ధంలో గెలిచినవారు పాలకుల జాతిగా ఆవిర్భవించటం సర్వసామాన్యమైపోయింది. అధికారంలో వంశపారంపర్యపు హక్కు ఒక్క జాతికి లేక ఒక్క సామాజిక వర్గానికే చెందిందని చెప్పటం చాలా కష్టం. రాగి, కంచు యుగాలలో అధికారం ఏ విధమైన రూపం దాల్చిందన్న విషయాన్ని సూక్ష్మంగా తెలుసుకుందాం.

అభివృద్ధి చెందిన వ్యవసాయిక సమాజాలన్నీ వివిధ వృత్తులలో నైపుణ్యం సంపాదించిన వారిపైననే ఆధారపడ్డాయి. నైపుణ్యంగలవారు పూర్తి సమయాన్ని వృత్తికే వినియోగిస్తూ అనువంశీకులుగా రూపాంతరం చెందారు. సమాజపు మిగులు పంపకంలో వృత్తి నైపుణ్యాపు విలువలు పెరిగి వివిధ వర్గాలు ఏర్పడటం కంటే మిన్నగా అసమానత్వం చోటుచేసుకొంది. యుద్ధంలో విజయులైన వారిని సమాజంలో అత్యున్నత గౌరవనీయులైన వారుగా ఎంచబడ్డారు. ఆవాసాలను రక్షించటంలో సహాయపడ్డ వారిని కూడా యుద్ధవీరులతో సమానంగా చూశారు. వీరికి సమాజపు పెద్దలు కూడా తోడయ్యారు. సంప్రదాయం వీరికి అధికారాన్నిచ్చింది. అంతిమంగా పాలకులకు అతీంద్రీయ శక్తులన్నాయన్న నమ్మకం వ్యాప్తి చెందింది. మత విషయాలను పరమ పూజనీయ విషయాలుగా భావించి పురోహితులకు వదిలిపెట్టారు. చిట్టచివరకు భూమి కలవారికి సాంకేతిక పరిజ్ఞానం కలవారికి మధ్య వివాదాలు ఆరంభమయ్యాయి. సమాజం, రాజకీయ శక్తి వ్యవస్థీకృతం చెందటంతో సాంకేతిక పరిజ్ఞానం కలవారు నెమ్మదిగా భూమిపై ఆధిపత్యం ఏర్పరచుకోగలిగారు.

నగరాలలో ధనిక వర్తకులుండేవారు. వర్తక వాణిజ్య సంబంధాలలో రక్త సంబంధానికి తావులేని పరిస్థితి ఏర్పడింది. కంచు యుగానికి చెందిన నగరాలలో రాజకీయ నాయకత్వం ఎలాంటిదన్న విషయం పురావస్తు తవ్వకాలలో బహిర్గతమైంది. శిథిల నగరాలో బయటపడ్డ దేవాలయాలు, ఇతర పెద్ద కట్టడాలను బట్టి, ఆ రోజుల్లో నగరపాలక సంస్థలు ఉండేవన్న విషయం ద్యోతకమౌతుంది. ప్రతి ప్రాంతంలోని నగర పాలక వ్యవస్థలలో ఆర్థిక ప్రాధాన్యత కలవర్గాలైన వర్తకులు, భూస్వాముల సంబంధాలు వేర్వేరు విధంగా ఉంటుండేవి. సుమీర్ పట్టణ దేవాలయంలో మిగులు ధాన్యాన్ని నిలువచేసే ధాన్యాగారలు ఉండేవి. వివిధ వృత్తుల వారు దేవాలయ పనులమీద ఆధారపడి ఉండేవారు. నగరాలలో శిష్ఠ వర్గాలు ఏర్పడ్డాయి. వారు పెద్దపెద్ద భవనాలలో విలాసవంతమైన జీవితం గడిపేవారు. వారి భవనాలలో విలువైన వస్తువులు ఉండేవి మెసపొటేమియాకు సంబంధించిన తొలి గ్రంథాలు శిష్ఠ వర్గాల భాషను ఆచార సంప్రదాయాలను బాగా వర్ణించాయి సామాన్య ప్రజానీకం, శ్రామికులు నగరంలో మామూలు ప్రాంతాలలో నివసించే వారు. జనాభాలోని కొంత భాగం గ్రామీణ జీవనం గడిపేది. కంచుయుగంలోని నగరాలలో ప్రభుత్వ వ్యవస్థ ఉన్నదనటంలో సందేహమేమీలేదు. సమాజంలోని వివిధ వర్గాలకు ఆర్థిక సంపదను పంచటంలో ప్రధానమైన పాత్రను నగరాలు నిర్వహించాయి.

కంచు యుగానికి చెందిన వివిద సమాజాల ప్రత్యేక మత లక్షణాలు తరువాత భాగంలో వివరంగా నేర్చుకుంటారు. ఇక్కడ కొన్న ముఖ్య విషయాలను స్థూలంగా తెలుసుకుంటే చాలు. గతంలో ఆటవిక తెగలచే సామూహికంగా నిర్వహించబడే ప్రత్యుత్పత్తి, పూజాధిక కార్యక్రమాలు, సాంకేతిక, ఆర్థిక ప్రగతి వల్ల పూజారులనే ఒక కొత్తవర్గం ఏర్పడి ఈ కార్యక్రమాలన్నీ వీరే నిర్వహించడం ప్రారంభించారు. సాంకేతిక ఆర్థిక అభివృద్ధి పూజార్లుగాపిలువబడే కొత్త వర్గాన్ని కొన్ని పూజాదిక కార్యక్రమాల విధానలాను పూజారి వర్గం కావాలనే పరమగోప్యమైన విషయంగా దాచింది. జనన మరణాలలోను వివాహాలలోను పూజాధిక ఉత్సవాలు ఎక్కువై కట్నకానుకలు చోటుచేసుకున్నాయి. ఈ విధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించే వారు ప్రత్యేక వర్గంగా ఏర్పడ్డారు. వృత్తికారుల మాదిరిగా పూజారులను కూడా వ్యవసాయోత్పత్తుల కార్యక్రమాల నుండి సమాజం మినహాయించింది.

BRAOU

ముద్రలను వాణిజ్యపరమైన ఉపయోగం కొరకే గాక, ప్రత్యేక మహిమలుగల వాటిగా చేసి, వివిధ రూపాలలో "పచ్చబొట్టు"గా వేయించుకొనేవారు. ఇవి యాజమాన్య వర్గాలుగా గుర్తింపు కొరకు వేయించుకోవటం వల్ల కొంతమందికే ఈ ఆచారం పరిమితమైంది. అస్సీరియాలోని తేపెగౌరాలోను, మెసపొటేమియాలోను ఒకేచోట దేవాలయాలు బయల్పడినందున సామాజిక, రాజకీయ మార్పుల మధ్య మత వ్యవస్థ మార్పులు లేకుండా నిలిచి ఉన్నదని భావించే వీలున్నది. స్థానిక దేవతల పూజాధిక కార్యక్రమాలను సామాన్య మానవులు కూడా విధి తప్పకుండా నిర్వర్తించేవారు. మరి చిహ్నాలను ఆయా దేవాలయాలు ప్రదర్శించేవి. దేవతలకు సమర్పణలు, ఆచారాలు మారినాయి. అలాంటి ఆచారాలను దేవాలయాల గోడల మీద చిత్తరువులుగా కీర్తించబడ్డాయి. శ్మశానం నగరానికి వెలుపల దూరంగా ఉండేది. మెసపొటేమియా, ఈజిప్టులలో లభించిన సాక్ష్యాధారాలను బట్టి అంత్యక్రియల కార్యక్రమం విస్తృత పూజా క్రమాలలో రూపొందించబడింది. ఈజిప్టులోని ఫారనోలా సమాధులు చాలా ప్రసిద్ధి చెందినటువంటివి.

కట్టుదిట్టమైన మతం, లిపి ఆవిష్కరణ, శాస్త్ర పరిజ్ఞానం, లలిత కళలు నగర జీవనంతో కలసిపోయి, నగరీకరణ లక్షణాలుగా మారాయి. ప్రపంచపు మొదటి నగర నాగరికతలు క్రీ.పూ. 4000 సంవత్సరాల నాటికే విలసిల్లాయి. తరువాతి భాగంలో వీటిని గూర్చి విపులంగా తెలుసుకుందాం.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5

---

(1) నగర ఆవిర్భావానికి ప్రధాన అంశాలు ఏమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

BRAOU

---

## 3.7 సారాంశం

---

గత వంద సంవత్సరాలుగా లభించిన విజ్ఞాన దృష్టితోనే మనం నాగరికత పదానికి అర్థం చెప్తూ ఉంటున్నాం. ఒక విధంగా లిపి, నగర జీవనం, విస్తృత రాజకీయ వ్యవస్థలు, వృత్తి నైపుణ్యంలో గడించిన ప్రగతి గల సంస్కృతినే నాగరికతగా కొందరు అభిప్రాయపడ్డారు. అమెరికన్ మేధావులు నాగరికతను ప్రాథమికంగా సమాజంపై సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి ప్రభావంగా నిర్వచించారు. పదవ్యుత్పత్తి దృష్ట్యా నాగరికత అంటే నగరంలో నివసించే సమాజమని అర్థం.

సంస్కృతి మానవ వర్గాల జీవన విధానం. అది వారి భాషలో, సామాజిక వారసత్వంలో, ప్రత్యేక చిహ్నాలలో ప్రతిబింబిస్తుంది. పరిపూర్ణతకు చేసిన ప్రయత్నాలను సంస్కృతిగా కూడా నిర్వచించారు.

ప్రాచీన ప్రపంచపు మొదటి మూడు నాగరికతలు టైగ్రిస్ - యుఫరేట్స్, సింధునది, నైలు-నది ప్రాంతాలలో ఆవిర్భవించాయి. ఈ నాగరికతలు వ్యవస్థీకృత జీవనం, లోహాన్ని ఉపయోగించడం చూశాయి. నాగలిని కనుగొనడం, కృత్రిమ నీటి పారుదలను అభివృద్ధి పరచుకోవడం ఈ యుగపు కొన్ని విజయాలు. నగర జీవనం కూడా ఉండేది.

## 3.8 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) సంస్కృతి అంటే ఒక మానవ సమూహపు జీవన విధానం. ఇది వారు భాషను వాడే విధానం, చిహ్నాలను, సామాజిక వారసత్వంలో ప్రతిబింబిస్తుంది. అమెరికా మేధావుల ప్రకారం సంస్కృతి 'మతం, తత్వ శాస్త్రం, కళలను సూచించేదిగా భావించబడుతుంది.

(2) లిపి వాడుక, నగరాలు విలసిల్లడం/జీవనం, వృత్తినైపుణ్యం, రాజకీయ వ్యవస్థల అభివృద్ధి చెంద డానికి ప్రతీక 'నాగరిత'గా చెప్పబడుతుంది. కొందరు నగర జీవనం అభివృద్ధి చెందటమే నాగరికతగా భావిస్తున్నారు.

అభ్యాసం 2

(2) గోర్డన్ ఛైల్డ్ ప్రకారం, లోహాల వాడుక; నీటిపారుదల నదీలోయ వ్యవసాయ పరిజ్ఞానం అభివృద్ధి చెందడంవల్ల పట్టణ నాగరికతలు ఆవిర్భవిస్తాయి.

అభ్యాసం 3

(1) తొలి కాంస్యయుగ నాగరికత ప్రధాన లక్షణాలు:

(అ) వ్యవస్థీకృత సామాజిక జీవనం ఆరంభమగుట

(ఆ) ప్రజలు వివిధ వృత్తులను చేపట్టుట.

(ఇ) సమాజంలోని కొన్ని వర్గాల వారికి విరామం లభించి, విజ్ఞాన సముపార్జనకు దోహదం చేసింది.

అభ్యాసం 4

(1) ప్రాచీన కాలంలో మొదటిసారిగా పట్టణ నాగరికతలు ఇరాన్, ఈజిప్టు, ఇండియాలలోని నదీలోయ ప్రాంతాలలో మొదలయింది.

(2) వ్యవసాయానికి సంబంధించి ఆనాటి రైతులు నదీలోయ/మైదానాలలో వారు ఎదుర్కొన్న ప్రధాన సమస్య వరదలు. ఈ వరదలను అరికట్టడానికి వారు ఆనకట్టలను కట్టి దాని ద్వారా దాన్ని వ్యవసాయ సాగునీటికి మళ్లించుకున్నారు. సంఘటిత/వ్యవస్థీకృత మానవ వ్యవస్థ లేకున్నట్లయితే ఆనకట్టలు కట్టటం సాధ్యమయ్యేపని కాదు. దీని ద్వారా ఆనాడు వ్యవస్థీకృత మానవ వ్యవస్థ ఉన్నట్లు ద్యోతకమవుతుంది.

BRAOU

అభ్యాసం 5

(1) నగర ఆవిర్భావానికి కావలసిన పరిస్థితులు:

(అ) వ్యవసాయ మిగులు రూపంలో కావలసిన ఆహార పదార్థాల సరఫరా.

(ఆ) శత్రువులు, ఇతర విపత్తుల నుండి రక్షణ.

(ఇ) వివిధ వృత్తులు చేపట్టే వారు ఉండటం.

(ఈ) వర్తకం, మారకం ఉండుట.

(ఉ) ఆహార ఉత్పత్తిదారులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని నియంత్రించే వారు, వ్యవసాయ మిగులును సరఫరా చేసే వారు ఉండటం.

## 3.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. నూతన శిలాయుగం మలిదశ నుండి లోహయుగానికి పరివర్తన చెందిన ప్రక్రియను వర్ణించండి.
2. మానవుడి సాంఘిక, ఆర్థిక జీవన విధానంపై విస్తృతంగా వాడిన రాగి/ కంచు ఉపయోగ ప్రభావం ఎటిదో వివరించండి.

3. క్రీ.పూ. 3000 సంవత్సరాల ప్రాంతంలో ఆవిర్భవించిన నాగరికతకు గల కారణాలను వివరించండి.

4. కంచు యుగంలోని ప్రధాన ఆవిష్కరణలను, నూతన కల్పనలను తెలపండి.

II. ఈ కింది వాటికి సుమారు 15 పంక్తులో జవాబు రాయండి.

1. 'నాగరికత' నిర్వచనాన్ని తెలపండి.

2. పట్టణ ఆవిర్భవానికి కావలసిన వసతులు ఏమి.

3. నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రభావాలు ఎట్టివి.

4. కాంస్యయుగ నాగరికత లక్షణాలు తెలపండి.

రచన డా. (శ్రీమతి) అలోకా పరాషర్ సేన్.

BRAOU

# భాగం - 4: ప్రాచీన నాగరికతలు: విశిష్టత

విషయక్రమం


4.0 ఉద్దేశాలు

4.1 పరిచయం

4.2 నూతన సాంకేతిక పరిజ్ఞానం:
జీవన ప్రమాణం పెరుగుదలలో దాని పాత్ర

4.2.1 వ్యవసాయాభివృద్ధిలో కృషి

4.2.2 వాస్తు శాస్త్రాభివృద్ధి

4.2.3 లోహసంగ్రహణ పద్ధతులు

4.2.4 లిపి అభివృద్ధి, విజ్ఞాన సముపార్జన

4.3 లోహయుగ (కంచు) మత ఆచారాలు

4.4 లోహయుగ మానవుడి కళల విశిష్టత

4.5 సారాంశం

4.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

4.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 4.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- నూతన సాంకేతిక పరిజ్ఞానం విశిష్టతలను వివరించగలుగుతారు.
- కంచు (లోహ) యుగ మానవుడి భౌతిక, సాంస్కృతికాభివృద్ధిని సమీక్షించగలుగుతారు.

## 4.1 పరిచయం

ఇంతకు ముందు భాగాలలో మనం వివిధ ప్రాచీన నాగరికతల సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా లోహ వినియోగం ద్వారా లేదా ఉపయోగం వల్ల ఏర్పడిన పరిణామాలు మొదలైన వాటిని చర్చించాం. క్రీ.పూ. 3000 సం.ల నాటికి మానవుడు నూతన ప్రక్రియల ద్వారా, పనిముట్ల ద్వారా ఏ విధంగా ఒక నూతన సాంఘిక వ్యవస్థను నిర్మించుకోగలిగాడో తెలుసుకున్నాం. ఇటువంటి మహత్తరమైన మార్పులు జరిగిన కాలాన్ని 'కాంస్య యుగం' అంటారు. అయితే కేవలం వారి అభివృద్ధి నూతన లోహ విజ్ఞానం వల్లనే సాధ్యమైందన్న అభిప్రాయానికి మనం రాకూడదు. వాటి పరిణామాలు వైవిధ్యంలో కూడినవేగాక అవి అనేక రంగాలకు విస్తరించాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

(1) కాంస్య యుగం అంటే ఏమిటి?

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 4.2 నూతన సాంకేతిక పరిజ్ఞానం: జీవన ప్రమాణం పెరుగుదలలో దాని పాత్ర:

సంకుచిత దృక్పథంతో చూసినట్లయితే కాంస్యయుగ సమాజంలో అభివృద్ధి అన్ని వర్గాల ప్రజలకు విస్తరించిందని చెప్పవచ్చు. ఆహార పానీయాలలో రకరకాల ప్రత్యామ్నాయాలు, వస్త్రధారణ, నివాస గృహాలు, పట్టణాలు వీటిలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుంది. వారి అవసరాలకు మించిన ఉత్పత్తిని అన్ని రంగాలలో, ముఖ్యంగా ఆహార రంగంలో సాధించారంటే వరదలు, కరవు కాటకాలు వారి అసరాలను పరిమితం చేయలేదని చెప్పవచ్చు. ప్రజలు ఆహారం, గృహ సదుపాయం, బట్టల విషయంలో ఏ విధంగాను నికృష్ట స్థితిలో లేరన్న విషయం స్పష్టంచేస్తుంది. మానవ చరిత్రలో ఇది ఒక మైలురాయి. రాతియుగం నాటి మానవుడు బహుశా ఏ విధంగాను ఇంత అభివృద్ధిని ఊహించే ఉండడు.

విశాల దృక్పథంతో పరిశీలించినట్లైతే కాంస్యయుగంలో మొదటిసారిగా మానవ చరిత్రలో మానవుడి సాంస్కృతికాభివృద్ధి విస్తృత స్థాయిలో జరిగిందని చెప్పవచ్చు. ప్రజానీకం వివిధ రంగాలలో సాంకేతిక పరిజ్ఞానం, పనిముట్లు, లోహశాస్త్ర విజ్ఞానం, వాస్తుశాస్త్ర ఉపయోగం అధ్యయనంచేసి వినియోగించారనిపిస్తుంది. విజ్ఞాన శాస్త్ర రంగంలో వాతావరణ శాస్త్రం, భూగర్భశాస్త్రం, ఖగోళశాస్త్రం, రసాయన శాస్త్రం, జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, గణితం మొదలైన వాటిలో క్రమపద్ధతిలో అభివృద్ధిని సాధించినట్టు ఆధారాల పరిశీలనద్వారా తెలుస్తుంది. మతపరమైన భావాలలో అద్భుత శక్తులతో ప్రగాఢ నమ్మకం, మానవుడు, ప్రకృతి పరిసరాల పట్ల కొన్ని అనుభవాలను రూపొందించడానికి ఉపయోగపడ్డాయి. వీటితోపాటు కళలు, నూతన విలువలు సంతరించుకొన్నాయి.

మానవుడు తన దైనందిన అవసరాలను తీర్చుకోవడానికే కాకుండా, సుఖమయ జీవనాన్ని గడపడానికి తగిన సాధనాలను సంపాదించుకోటానికి నూతన ఆర్థిక వ్యవస్థ తోడ్పడిందని మొట్టమొదటగా మనం చెప్పుకోవాలి. అంతేకాక ప్రక్రియలు, పనిముట్లు మానవుడు విశ్రాంత పూరిత జీవితాన్ని గడపడానికి కళలు, సంగీతం, సాహిత్యం మొదలైన ఉదార విలువలు ఆసక్తులను నెరవేర్చుకోవటానికి సహకరించాయి. ఈ అంశాన్ని మనం ఏ మాత్రం నిర్లక్ష్యం చేయలేం. అంతేకాకుండా ఈ అభివృద్ధి ఇంతకు ముందు కొన్ని వేల సంవత్సరాల నుంచి (క్రీ.పూ. 3000 సం.లు) సాధించిన అంశాలను సమన్వయం చేస్తున్నాయి.

### 4.2.1 వ్యవసాయాభివృద్ధికి కృషి

కాంస్య యుగం సాధించిన గణనీయమైన వ్యవసాయాభివృద్ధిని ఈ క్రింది విధంగా క్రోడీకరించవచ్చు.

1. కాలువల నిర్మాణం ద్వారా వ్యవసాయ భూములను నీటిపారుదల సౌకర్యం (మెసపొటేమియా)

2. రాతి నాగలి స్థానంలో కలప నాగలిని ఉపయోగించడం (ఆధునిక నాగలి పరికరాలను లోహంతో తయారుచేయడం మొదటిసారిగా కాంస్య యుగంలోనే ప్రారంభమైంది. వ్యవసాయ పనిముట్లలో అభివృద్ధి వాతావరణ మార్పుల ఫలితంగా జరిగింది.)

BRAOU

3. క్రీ. పూ. 3000 సంవత్సరాల ముగింపునాటికి మానవుడు రకరకాల పంటలు, ఫలాలు, వస్తువుల వినియోగాన్ని తెలుసుకున్నాడు. ఎద్దులను వ్యవసాయంలో ఉపయోగించటం కూడా తెలుసుకున్నాడు.

4. యుద్ధాలలో మొదటి సారిగా గుర్రాలను ఉపయోగించటం ప్రారంభించారు. ముఖ్యంగా ఈజిప్టు, మెసపొటేమియాలలో గుర్రాలను పూనిన రథాలను యుద్ధంలో వినియోగించేవారు. క్రీ.పూ. 2000 సం.ల తరువాతనే మిగతా ప్రపంచానికి గుర్రాల ఉపయోగం తెలిసివచ్చింది.

5. ఆహార పదార్థాల ఉత్పత్తి అటుంచి, ప్రత్తి ఉత్పత్తి కూడా ఈజిప్టులో మొదటిసారిగా ఈ యుగంలో ప్రారంభమైంది. గొర్రెల పెంపకం వాటి ఉన్నిని దుస్తుల తయారీకి ఉపయోగించడం తద్వారా వస్త్ర పరిశ్రమ అభివృద్ధి ఈజిప్టు నాగరికత మానవ సమాజానికి కల్పించిన మహత్తర వరం.

ఎలామ్ నుంచి దిగుమతి చేసిన ముడిపదార్థాలతో మెసపొటేమియాలో ఉన్ని వస్త్రాల ఉత్పత్తి విరివిగా జరిగింది. ఇండియా, ఈజిప్టులలో నూలువస్త్రాలను అధికంగా ఉపయోగించేవారు.

### 4.2.2 వాస్తుశాస్త్రాభివృద్ధి

రాళ్లను కట్టడాలకు, భవన నిర్మాణానికి వినియోగించడం ఈజిప్టులో ముఖ్యంగా పిరమిడ్ల కట్టడంలో వివిధ ఆకారాలలో, పరిమాణాలలో ఉన్న రాళ్లను తగిన ఆకారానికి పగులగొట్టి స్వరూపాన్ని కల్పించి ఉపయోగించిన ఘనత ఈజిప్టు పనివారికే దక్కింది. ఈ పరిశ్రమ అంతటితో ఆగకుండా వాస్తు శాస్త్రాభివృద్ధికి దారితీసి శిల్పులను, వాస్తుకళా కారులను ఉదారంగా పోషించింది.

కట్టడాలలో రాళ్లనే కాకుండా మట్టిని ఉపయోగించి ఇటుకల తయారీ కూడా ప్రారంభమైంది. ధనవంతులు లోహాలతో, రాళ్లతో కట్టుకుంటే సామాన్య ప్రజలు చక్కగా ఇటుక బట్టీలు పెట్టి ఇటుకలను తగు పాళ్లలో కాల్చి దిట్టమైన, నివాసయోగ్యమైన గృహాలను కట్టుకొని ప్రశాంతంగా జీవించేవారు.

మొదట ఇటుకలను ఎండలో ఎండబెట్టేవారు. తరువాత వాటిని కాల్చి తయారుచేసుకొనేవారు. ఇటుకల తయారీతో పాటు ఆకులను ఉపయోగించి కుటీర పద్ధతిలో సాధారణ గృహ నిర్మాణ పద్ధతులను కూడా విరివిగా ఉపయోగించారు. ఈ విధంగా క్రీ.పూ. 2000 సం.ల నాటికి ఈజిప్టు, మెసపొటేమియాలో గృహ నిర్మాణానికి సంబంధించి వాస్తు శాస్త్రజ్ఞులు, శిల్పులు, మేస్త్రీలు పరిణతి పొందారు.

BRAOU

### 4.2.3 లోహ సంగ్రహణ పద్ధతులు

కాంస్యయుగం సాధించిన అంశం ముఖ్యమైనది. లోహ శాస్త్రానికి సంబంధించిన మెళకువలను, పద్ధతులను తెలుసుకొని ఉపయోగించడం. దానికి సంబంధించిన అంశాలను రెండవ భాగంలో చర్చించాం. కాబట్టి వాటిని ఇక్కడ తిరిగి చెప్పుకోవలసిన అవసరం లేదు. అయితే ఒక్క విషయం మాత్రం తప్పకుండా ప్రస్తావించాలి. లోహకళ అభివృద్ధిలో అన్ని రకాల లోహాలను, వస్తువులను, తయారు చేయడంలో అనుభవం సంపాదించుకున్నారు. కత్తులు, గొడ్డాలు, సుత్తులు మొదలైన పనిముట్లను ఉపయోగించడంలో నేర్పును సంపాదించారు. ఒక్కసారి మౌలికమైన నైపుణ్యాన్ని సంపాదించడంలో మానవుడు దానిని ఉపయోగించి క్రొత్త ప్రయోగాలు చేయడం ప్రారంభించాడు. అందువల్ల ఒక ప్రత్యేక క్షేత్రంలో మానవుడు ప్రత్యేక నిపుణతను సంపాదించుకొన్నాడు. దీనితో లోహకళ విపరీతంగా పెరిగి మంచి వ్యాపారంగా మారింది.

ఈ భాగంలో అన్ని అంశాలను వివరంగా చర్చించలేం. కొన్ని ముఖ్యమైన వాటిని ప్రస్తావిద్దాం. కుండలను తయారుచేసే కుమ్మరి చక్రం కుండల పరిశ్రమను విప్లవాత్మకంగా మార్చివేసింది. కేవలం పాత్రలను తయారుచేయటానికి పరిమితం కాకుండా ఇతర కళాత్మకమైన వస్తువులను తయారుచేయటానికి కావలసిన సమయం కుమ్మరికి లభించింది. అద్దాల సంబంధమైన వస్తువుల తయారీలో కూడా అభివృద్ధి కనిపించింది. వడ్రంగి పనిలో నేర్పును సంపాదించడంతో కలప వినియోగం విపరీతంగా పెరిగింది. దంతం, ఖరీదైన రాళ్లు (వజ్రాలు) వీటిని ఉపయోగించడం కూడా తెలుసుకోవడంతో విలాస వస్తువుల తయారీకి ప్రోత్సాహం లభించింది.

### 4.2.4. లిపి అభివృద్ధి, సముపార్జన

నిశ్చితత్వంగల శాస్త్రాలను మరింత వివరంగా రూపొందించటం ఈ నాగరికత సాధించిన విజయాలలో ఒకటి అని చెప్పవచ్చు. సాంప్రదాయక పద్ధతిలో లిపిని తయారు చేయడం విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధికి చాలా వరకు దోహదం చేసింది. రాత, లిపి అవసరం నూతన ఆర్థిక వ్యవస్థకు ఉంది.

ఎందుకంటే వ్యవహారాలకు లిఖిత పూర్వకమైన ఒడంబడికలు, ఒప్పందాలు అవసరమవుతాయి కదా! చిత్రలిపి మొట్ట మొదట్లో ఉంది. మెసపొటేమియాలలో మొదటి లిపి చిత్తరువుల ద్వారా ప్రారంభమైంది. తరువాత క్రమంగా చిత్తరువులను ఆధారం చేసుకొని అక్షరలిపి ఏర్పడింది.

ఈ పద్ధతి ఎలమ్, ఇండియాలలో కొంతకాలం కొనసాగింది. సుమేర్‌లో మొదట రాత అర్థాన్ని లేదా వస్తువుని సూచించక ధ్వనిని మాత్రమే చెప్పేది. ఈ లిపిని కీల లిపి అంటారు. ఇందులో 500 నుంచి 600 ముద్రలు, రూపాలు ఉండేవి. ఈజిప్టులో కాంస్యయుగం నాటికి అక్షరలిపి అన్ని శబ్దాలను సూచించే విధంగా పూర్తిగా సమగ్రంగా అభివృద్ధి చెందింది. ఈజిప్టు లిపిని "హిరోగ్లిఫిగ్" అంటారు. ఈ లిపిని పెద్ద కట్టడాలపై ఎక్కువగా ఉపయోగించడం వల్ల అందులో చిత్రాలను కూడా వినియోగించే పద్ధతి కొనసాగించారు.

లిపిని వృద్ధిచేయడంతో జమా ఖర్చులను, దేవాలయం ఆదాయాన్ని లిఖిత రూపంలో ఉంచడం ప్రారంభించారు. నైలు నదికి సంవత్సరంలో ఎప్పుడు వరదలు వస్తాయో ఊహించి పంచాంగం ప్రకారం రాయడం మొదలుపెట్టారు. కాలాన్ని గుణించడం, వస్తువుల విలువను తూనికలు, కొలత ద్వారా నిర్ణయించడం ద్వారా చట్టబద్ధం చేయడం మొదలైన లావా దేవీలన్నీ రాత లిపి వృద్ధి చెందిన నాటి నుంచి ఏర్పడిన పరిణామాలు. ఇవన్నీ కూడా విజ్ఞానం అభివృద్ధికి దోహదం చేశాయి.

గణితం, ఖగోళం, వైద్యం మొదలైన ఖచ్చితమైన విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి లిపి చాలా తోడ్పడింది. సాహిత్యం, జ్యోతిష్యశాస్త్రం అభివృద్ధికి సంబంధించిన రచనలు విరివిగా కొనసాగించడానికి తగిన ప్రోత్సాహం లభించింది. ప్రాచీన ఈజిప్టు దేశీయులు "పంచాంగాన్ని" రూపొందించుకొని పిరమిడ్ల నిర్మాణంలో ఖచ్చితమైన కొలతలను పాటించి ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఉండగలిగారు. లెక్కించడంలో ఒక పద్ధతిని వారు కనుగొన్నారు. మెసపొటేమియాలో దీనికి భిన్నంగా గణితశాస్త్రంలో బీజగణితాన్ని ఉపయోగించారు. సుమేరియన్‌లు పగలు 12, రాత్రిని 12 గంటల చొప్పున విభజించారు. దానితో 24 గంటలు ఒక రోజుగా అమలులోకి వచ్చింది. కాలాన్ని నిర్ణయించటంలో సూర్యరశ్మిని, నీటిని కొలిచే సాధనాలను ఉపయోగించటం ప్రారంభించారు. ఈ సాధనాల ద్వారా కాలాన్ని నిర్ణయించేవారు. సంవత్సరాన్ని నిర్ణయించటంలో చాంద్రమాన పంచాంగాన్ని అనుసరించేవారు. సంవత్సరాన్ని వివిధ ఋతువులుగా విభజించి అన్ని పండగదినాలు అందులో వచ్చేటట్లు జాగ్రత్త వహించేవారు.

BRAOU

లిపి అభివృద్ధి క్రమంగా పైన వివరించిన మార్పులను ప్రవేశపెట్టింది. విజ్ఞాన శాస్త్రాలు పురోగమించాయి. గణితంలో సూత్రాలు, నిర్వచనాలు చోటు చేసుకున్నాయి. ముద్రలు, సంకేతాల ద్వారా సామాన్య మానవుడు మతం పట్ల ఆసక్తిని, భక్తిని ప్రదర్శించేవాడు. ఇది కూడా విజ్ఞానాభివృద్ధిలో ఒక భాగమే.

కాంస్యయుగం నాటి ముఖ్యలక్షణాలు ఏమిటంటే విజ్ఞాన శాస్త్రం చాలా వరకు పరిశీలన మీద ఆధారపడింది. తరువాత కాలంలో కొన్ని ఊహలను ఆధారం చేసుకొని ప్రయోగాలు చేయటం వాటిని వాస్తవాలకు వర్తింపజేయటం జరిగాయి. అటు తరువాత విజ్ఞానాన్ని వివిధ విభాగాలుగా క్రోడీకరించటం ప్రారంభమైంది. శాస్త్రీయ విజ్ఞానం అంటే వాస్తవాలను సేకరించడం, పరిశీలన చేయటం నిజమే. కాని కాంస్యయుగం ఇంత వరకే పరిమితం అయిందే కాని మరొక్క అడుగు ముందుకు వేయలేదు. అంతేగాక మంత్ర తంత్రాలు, మత మౌఢ్యాలు విస్తృతంగా ప్రచారంలో ఉండటం వల్ల శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రామాణికంగా వారు భావించలేదు. నిజానికి నూతన శాస్త్రాలలో ఉపయోగించిన సాంకేతిక పదజాలం అంతా మత నమ్మకాల నుంచి వచ్చినటువంటివే.

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

---

(1) కాంస్యయుగంలోని అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉండేవని ఎలా చెప్పగలవు?

..............................................................................................................................

..............................................................................................................................

(2) కాంస్యయుగ సమాజాలు ఆర్జించిన విజ్ఞానాన్ని వివరించండి.

## 4.3. లోహ (కాంస్య) యుగ మత ఆచారాలు

ప్రకృతిని జయించటానికి, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షించుకోవటానికి మానవుడు క్రీ.పూ 3000 సం.లో చేసిన ప్రయత్నాలన్నీ మత విశ్వాసాల నుంచి జరిగినవే. ఈ సందర్భంగా ఈజిప్టు, సుమెర్ ఇతిహాసాలు ఉదాహరణలుగా చెప్పవచ్చు. సుమెరియన్‌ల నమ్మకం ప్రకారం మానవుడు భగవంతుడి ఆహార పానీయాలను, ఆశ్రయాన్ని సమర్పించటానికే జన్మించారు. అందువల్ల భగవంతుడు వారి నగర జీవనానికి ప్రధాన ప్రాతిపదిక అయినాడు. వారు దైవాన్ని పురోహితుల ద్వారానే కలుసుకోవచ్చునని భావించేవారు. పురోహితులే అన్ని చిక్కు ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలరని, వారే దైవ ప్రతినిధులని భావించేవారు. ఇటువంటి సాధారణ నమ్మకానికి ఎటువంటి తాత్విక భావం ఆధారంగా లేదు. దీనికి ఎటువంటి హేతుబద్ధ మైన వివరణ లేదు. కాగా సంకేతాలు క్రతువులు పురోహిత వర్గం అధికారాన్ని స్థిరం చేసింది. ఈజిప్టు ప్రజల సాంఘిక జీవనాన్ని అత్యంత ప్రభావంతో నిర్దేశించింది. వారికి సూర్యునిపై ప్రజల విశ్వాసం, సూర్య దేవుని ప్రతినిధే రాజని, రాజు అధికారాలు శాశ్వతమని, సృష్టిలోని అన్ని జీవరాసులకు మూలం సూర్యుడేనని భావించేవారు. దానితో పాటు సూర్యుడు ప్రతిరోజు ఉదయించినట్లు పునర్జన్మ కూడా సాధ్యమని నమ్మేవారు. భవిష్యత్తులో మరోజన్మం ఏ విధంగా జయిస్తాం అనే భావం ఎక్కువ ప్రాధాన్యం వహించేది. సమాధులో ఎన్నెన్నో వస్తువులను చేర్చటానికి మరణానంతరం జీవితం మీద ఉన్న ఈ నమ్మకమే ప్రధాన కారణం.

తను పూర్వీకులైన రాతియుగం ప్రజల నుంచి కాంస్యయుగం ప్రజలు అనేక విషయాలను గ్రహించారు. వాటిని క్రోడీకరించి క్రమపద్ధతిలో అనుసరించేవారు. పురోహిత వర్గం ప్రత్యేక ఆసక్తి ఏమంటే దేవతలు ఏ రూపంలో ఉంటారు? వారిని ఏ విధంగా ఆరాధించాలి? ఆలయాల నిర్మాణం వంటి నిర్వహణ మొదలైన అంశాలలో నిర్ణయాత్మక అధికారాన్ని చెలాయించేటట్లు చేశాయి. దీనిలో మతపరమైన మూఢవిశ్వాసాలు, స్థిరపడటం ప్రారంభమైనాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) సుమేరియన్ల మతభావాలను వివరించండి.

BRAOU

## 4.4 లోహ (కాంస్య) యుగ మానవుడి కళల విశిష్టత

మానవుడికి గుడ్డి నమ్మకం ఏర్పడేటట్లు చేసిన అన్ని మతపరమైన విశ్వాసాలు భావ వికాసానికి అడ్డు గోడలుగా నిలిచాయి. అన్ని అంశాల్లో ఇంచుమించుగా ఇదే ధోరణి కనిపిస్తుంది. ఉదాహరణకు పిరమిడ్ల నిర్మాణం తీసుకున్నట్లయితే ఇందులో కళాకారుని పనితనాన్ని సూచించే సౌందర్యభావం కంటే విశ్వాసమే ఎక్కువగా కానవస్తుంది. సమాధిలో ధన ధాన్యాలు, పనివారు, స్త్రీలు విలాస వస్తువులను చనిపోయిన రాజులతో పాటు సజీవంగా సమాధి చేసేవారు. ఇవన్నీ పరలోకంలో చనిపోయిన ప్రభువుకు సేవచేస్తాయని ఈజిప్టు ప్రజల నమ్మకం.

సాహిత్య రంగంలో కూడా అనేక కృతులు మతాన్ని ప్రస్తావించేవే. గేయ కావ్యాలు సమాజ చింతనను ప్రస్తావించక మత ప్రయోజనాలకు, విశ్వాసాలకు ఎక్కువగా ప్రాముఖ్యం ఇచ్చేవి. కాంస్యయుగంలో అభివృద్ధి చెందిన అనేక కళలు వాస్తవిక అవసరాలను తీర్చుకోటానికి ఉద్దేశించినవే.

ప్రాచీన నాగరికతలు ఒక ప్రత్యేక యుగంలో ఏర్పడి అభివృద్ధి చెందాయి. ఈ నాగరికతలు సాధించిన విజయాలన్నీ, చేసిన ప్రయోగాలన్నీ తక్షణ సమస్యలను పరిష్కరించుకోటానికే కాని సౌందర్యోపాసన దృక్పథంతో చేసినవి కావు. కాంస్యయుగం సాంకేతిక పరిజ్ఞానం మొత్తం అడవుల పెంపకం, యుద్ధాలలో విజయం, వ్యాపారంలో మెళకువలు, సంతానం, ఆరోగ్యం మొదలైన వాటికే పరిమితమైనాయి. అందువల్ల మానవుడి ప్రధాన ఆసక్తి భౌతిక వనరులను తన ప్రయోజనాలకు వినియోగించడం మాత్రమే. అతని ఆసక్తి తత్వవిచారంపై కాని, విజ్ఞానాభివృద్ధిపై కాని ప్రసరించలేదు. విజ్ఞానం విజ్ఞానం కోసమే అనేభావం కాంస్య యుగం నాటి మానవుడి ఆలోచనను ప్రభావితం చేయలేదు. అందువల్ల అతనికి వాస్తవిక దృక్పథం మాత్రమే బాగా అలవడింది. ఈ భావం అన్ని రంగాలకు విస్తరించింది. సంగీతం, సాహిత్యం మతప్రయోజనాలకు పరిమితం కాగా ఇతర భౌతిక కళలు జీవన విధానానికి ఉపయోగపడ్డాయి.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) కాంస్యయుగ మానవుడి కళలకు సంబంధించిన అంశాలు ఏట్టివి?

## 4.5 సారాంశం

ప్రాచీన నాగరికతల సమగ్ర అధ్యయనం వల్ల మనం తెలుసుకొనేదేమిటంటే అవి సాధించిన ప్రయోజనాలు ఇంత అతి తక్కువ కాలంలో మిగతా ఏ నాగరికతలు సాధించలేదని చెప్పవచ్చు. ముఖ్యంగా జీవన ప్రయోజనాలను నెరవేర్చుకోవటానికి కావలసిన ప్రయోగాలన్ని చేశారు. తమ సమయాన్ని భౌతిక జీవనానికి సంబంధించిన ప్రయోగాలకే ఎక్కువగా వినియోగించేవారు. చరిత్ర నిర్మాణానికి కాంస్యయుగం పునాదులు వేసింది. చారిత్రక, సాంస్కృతిక, సాంఘిక తదితర రంగాలలో మానవుడు సాధించిన ప్రగతిని తెలుసుకోటానికి కాంస్యయుగం చరిత్ర నేపథ్యంగా ఉపయోగపడుతుంది.

## 4.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) మానవుడు నూతన ప్రక్రియలు, పనిముట్ల ద్వారా (లోహ) నూతన సాంఘిక వ్యవస్థను ఏర్పరచుకున్న కాలాన్ని (క్రీ.పూ. 3000 సం.లు) కాంస్యయుగం అంటారు.

అభ్యాసం 2

(1) ఆహార పానీయాలలో రకరకాల ప్రత్యామ్నాయాలు, వస్త్రధారణ, నివాసగృహాలలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుంది. వారి అవసరాలకు మించిన ఉత్పత్తి సాధించారు. కాబట్టి అభివృద్ధి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు విస్తరించింది.

(2) జవాబుకోసం 4.2 రెండవ పేరా చూడండి.

అభ్యాసం 3

(1) సుమేరియన్ల ప్రకారం మానవుడు భగవంతుడికి ఆహార, పానీయాలను, ఆశ్రయాన్ని సమర్పించడానికే జన్మించాడు. దేవుడు సృష్టించిన విషయాలు, ఇతర చిక్కు ప్రశ్నల వివరణకై పూజారులను ఆశ్రయించేవారు. వారు దైవాన్ని భగవంతుడి ద్వారానే కలుసుకోవచ్చని భావించేవారు.

BRAOU

అభ్యాసం 4

(1) కాంస్య యుగంలో అభివృద్ధి చెందిన కళలు, అతని (మానవుడు) ఆసక్తి అంతా భౌతిక వనరులను తన ప్రయోజనాలకు వినియోగించుకోవటం మాత్రమే. అతని ఆసక్తి తత్వవిచారం, విజ్ఞానాభివృద్ధి పై ప్రసరించలేదు.

## 4.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. కాంస్యయుగ నాగరికత వ్యవసాయ రంగంలోని మార్పులకు ఏవిధంగా దోహదపడింది.
2. కాంస్యయుగంలోని లిపిని పేర్కొని, వ్రాత ప్రాధాన్యతను వివరించండి.
3. కాంస్యయుగ విజ్ఞానశాస్త్ర స్వభావాన్ని పేర్కొనండి.
4. కాంస్యయుగ మతాచారాలను వివరించండి.

II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. కాంస్యయుగంలో వాస్తుశాస్త్రం ప్రాధాన్యత ఎట్టిది.
2. హైరోగ్లిఫిక్ లిపిఅంటే ఏమిటి.
3. జీవన ప్రమాణాన్ని మెరుగు పరచడంలో లోహ సాంకేతిక పరిజ్ఞానం పాత్ర ఎట్టిది?
4. కాంస్య యుగంలోని కళల ప్రాధాన్యత గూర్చి రాయండి.

రచన డా. (శ్రీమతి) అలోకా పరాషర్ సేన్

# భాగం-5: నూతన నాగరికత ఆవిర్భావం

విషయ్రకమం


5.0 ఉద్దేశాలు

5.1 పరిచయం

5.2 నూతన నాగరికత

5.3 కంచు యుగ నాగరికత పరిమితులు

5.4 ఇండో - యూరోపియన్లు: ఇనుము సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ

5.5 సారాంశం

5.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

5.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 5.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- కంచుయుగంలోని నగరాలు, పట్టణాల క్షీణతకు గల కారణాలను వివరించగలుగుతారు.
- ఇనుము సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తిలో ఇండో - యూరోపియన్ల పాత్రను విశదీకరించగలుగుతారు
- భారతదేశం, చైనాలలో మొదటిసారిగా ఇనుము వాడిన ప్రాంతాలను గుర్తించగలుతారు.

BRAOU

## 5.1 పరిచయం

ప్రాచీన సమాజాల అధ్యయనాన్ని, నూతన నాగరికత ప్రస్తావనతో ప్రారంభిద్దాం. కొత్త ఇనుము సాంకేతిక పరిజ్ఞాన ప్రవేశం వల్ల ప్రాచీన సమాజాలు రెండవసారి నగరీకరణం చెందటాన్ని నూతన నాగరికతగా మనం పేర్కొంటున్నాం.

## 5.2 నూతన నాగరికత

నూతన నాగరికత ఆవిర్భావం క్రీ.పూ 1500 సంవత్సరాల ప్రాంతంలో ఆరంభమైందని భావింపబడుతున్నది. క్రీ.పూ మూడవ సహస్రాబ్దికి చెందిన తామ్ర లోహయుగం(chaledithic)లో నాగరికత ప్రారంభమైందని పూర్వపు భాగాలలో తెలుసుకున్నాం. నూతన నాగరికత ఆవిర్భవించాక కూడా తామ్ర లోహయుగం కొంత కాలం కొనసాగింది. అయితే అప్పటికే తెలిసియున్న తామ్ర, కాంస్య లోహాలతోపాటు మొదటిసారిగా ఇనుప లోహం ఉపయోగించటం ప్రారంభం కావటంతో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. సాంకేతిక విజ్ఞానంలో వచ్చిన మార్పులతో బాటు గతంలో విస్తరించిన ప్రాంతాలకు కూడా నాగరికత విస్తరణ ప్రారంభం అయింది. నూతన నాగరికతతో పాటు ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడే ప్రజల వలసలు కూడా ఆరంభమయ్యాయి. ఈ ఇండో- యూరోపియన్ భాషలు మాట్లాడే ప్రజల వలసలే యూరోపు, ఆసియా ఖండాలలో ఇనుము సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తికి ప్రధానంగా బాధ్యత వహించాయన్న విషయం సర్వత్రా అంగీకరింపబడింది.

ఈ కొత్త మార్పులన్నీ క్రీ.పూ రెండవ సహస్రాబ్దిలోనే సంభవించాయి. అయితే ఇవి పూర్వ కాంస్యయుగ నాగరికతలు పూర్తిగా క్షీణించి అంతర్థానయ్యాయా లేదా అన్న విషయాన్ని నిర్ధారించటంలేదు. కొన్ని సందర్భాలలో తెరమరగవుతున్న కాంస్యయుగపు సమాజాలలో ఇనుము సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటున్న ప్రజలు తిష్టవేసి స్థిరపడిపోయారు. మరికొన్ని సందర్భాలలో ఇనుము ఉపయోగిస్తున్న ప్రజలు కొత్త భౌగోళిక ప్రాంతాలకు వలసవెళ్లారు. ఆరంభంలో ఇనుమును గురించిన సాంకేతిక పరిజ్ఞానం సంచార జాతులకు, నగరీకరణం అనుభవంలేని వ్యవసాయ జాతులకు మాత్రమే తెలునున్న విషయం ప్రధానంగా మనం గమనించాల్సి ఉంది.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

---

(1) నూతన నాగరికత అంటే ఏమిటి?

మీ జవాబు కింద ఇచ్చిన స్థలంలో రాయండి.

......................................................................................................................................................

......................................................................................................................................................

......................................................................................................................................................

......................................................................................................................................................

......................................................................................................................................................

## 5.3 కంచుయుగ నాగరికత పరిమితులు

BRAOU

కాంస్యలోహ సాంకేతిక పరిజ్ఞానం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. అందువల్ల అది సమాజంలోని కొన్ని వర్గాలవారికే పరిమితమైంది. ఫలితంగా సమాజంలో వ్యత్యాసాలు చోటుచేసుకున్నాయి. రాగి, కంచు లోహాల పరిజ్ఞానం తెలిసినవారికి మాత్రమే కాంస్య నాగరికత లాభాలు పరిమితమయ్యాయి. ఈ లోహాల తయారీకి ఉపయోగించే సాధనాల సేకరణ కష్టతరమైనందున చాలా మంది ప్రజలు వాటిని సమకూర్చలేకపోయారు. ఈ కారణంగానే, ఈజిప్టులోని ఫరాహోలు, మెసపొటేమియాలోని దేవాలయ సంస్థలు సాంకేతిక పరిజ్ఞానంపై గుత్తాధిపత్యాన్ని వహించారు. లిపి, పరిజ్ఞానం మొదలైన లాభాలు కూడా ఉన్నతవర్గాల వారికే పరిమితమయ్యాయి. ఈ కారణం వల్లనే తామ్రలోహపు సాంకేతిక పరిజ్ఞానం, కంచు తయారుచేసే పద్ధతి మైదాన ప్రాంతాలకు బయట వ్యాప్తి చెందలేకపోయాయి. కాంస్యయుగ నాగరికత అత్యున్నత దశకు చేరుకున్న తరువాతనే నగర ఆర్థిక వ్యవస్థలు కొత్త ప్రాంతాలకు విస్తరించాయి.

ఈ విధమైన వ్యాప్తి రెండు మూడు ప్రాంతాలలోనే జరిగింది. ప్రధానంగా మధ్యధరా సముద్ర ప్రాంతం, అందునా గ్రీసులోని మినోవాస్ (Minoas), మైసీనియన్ ప్రాంతం (Myceneau) (క్రీ.పూ. 2000 - 1200), ఆసియా ఖండపు టర్కీలోని అనటోలియా (Anatolia) క్రీ.పూ 2000 - 1500 లను పేర్కొనవచ్చును. ఈ ప్రాంతాలలో మెసపొటేమియా సాంస్కృతిక ప్రభావాన్ని గమనించవచ్చు. ఇతర ప్రాంతాలలో ముఖ్యంగా చైనాలో కాంస్య యుగం స్వతంత్రంగానే అభివృద్ధి చెందింది. నదీలోయ ప్రాంతాలలోని నాగరిక సమాజాల అవసరాల నిమిత్తం ఈ విధమైన వ్యాప్తి జరిగియుండవచ్చన్న విషయం తక్కిన కారణాలకు ప్రధానమైనదిగా భావించవచ్చు. వివిధ ప్రాంతాల మధ్య జరిగిన వర్తక, వాణిజ్యాలు భావాల వ్యాప్తికి సహకరించాయి. మెసపొటేమియా నుండి మధ్య ఆసియా మైనర్‌కు, గ్రీకు దీవులకు, ఈజిప్టునుండి ఉత్తర సిరియా, క్రీట్ మొదలైన ప్రాంతాలకు వస్తువులు, భావాలు విస్తరించటంలో వర్తకం బాగా సహాయపడింది.

కాంస్యయుగం గణనీయమైన అభివృద్ధి సాధించి వ్యాప్తి చెందినప్పటికి దాని ఆర్థిక వ్యవస్థలలోని అంతర్గత లోపాలను నగరాలు క్షీణించటానికి ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. పై భావానికి అనుగుణంగా రెండు ఉదాహరణలను పరిశీలిద్దాం. మెసపొటేమియాలో దురాక్రమణవల్ల, రాజకీయ అస్థిరత్వం వల్ల మార్పులు వచ్చిన కాంస్యయుగం చాలా కాలం వరకు కొనసాగింది. క్రీ.పూ 2000 - 1800 ప్రాంతంలో అనాగరిక అర్థ సంచార జాతుల వారి అక్రమ ప్రవేశంతో మెసపొటేమియా నాగరికత క్షీణదశకు చేరుకుంది. ఈ దురాక్రమణ వల్ల సమాజంలో అంతర్గత భేదాలు అంకురించాయి. నగరాలకు అత్యవసర ముడిపదార్థాలు లభించటం కష్టమై పోయింది. మెసపొటేమియాలో కాంస్యయుగ క్షీణదశలో కూడా పాత నాగరికతా పద్ధతులు కొనసాగటం గమనార్హం. ఇందువల్లనే సుమేరియన్ నగరాలు పూర్తిగా క్షీణించిపోలేదు. కాని రాజకీయ ప్రాధాన్యం టైగ్రిస్, యుఫ్రటిస్ లోయ ఉత్తర దిశకు మారింది. భారతదేశంలో నగరాలు పూర్తిగా క్షీణించిపోయినా హరప్పా సంస్కృతి కొనసాగింది. అప్పుడప్పుడు వచ్చిన వరదల మూలంగా నగరాలు నశించటం హరప్పా నాగరికత క్షీణించిపోవటానికి కారణమని అందరూ అంగీకరిస్తున్నారు. వాయువ్య భారతంలోకి ఇండో ఆర్యనుల దురాక్రమణలు ఆరంభమయ్యే నాటికన్నా ముందే(క్రీ.పూ. 1900) సింధూనది లోయలోని నగరాలు అంతరించిపోవడం ప్రారంభమైంది.

పై చర్చలలో మనం నాగరికత అంతర్థానానికి గల కారణాలన్నింటిని పరిశీలించలేదు. అయితే వివిధ నాగరికతలు క్షీణించటానికి గల కారణాలలో భేదాలున్నాయన్న సంగతిని మనం పరిశీలించాం. మెసపొటేమియా, ఈజిప్టు,టైగ్రిస్, యుఫ్రటిస్‌లోయ, నైలు నది ప్రాంతాలల్లో ఇనుము సాంకేతిక పరిజ్ఞానం చోటుచేసుకుంది. కాని భారతదేశంలో ఇనుము సాంకేతిక పరిజ్ఞానం సింధూనది ప్రాంతాలలో గాక గంగానది ప్రాంతాలలోనే ప్రారంభమైంది. ప్రాచీన ప్రపంచంలో ఇనుము ప్రవేశించే విషయం వరకే మన అధ్యయనం పరిమితం కారాదు. ఇక నుండి మన అధ్యయనం విశాల భౌగోళిక ప్రాంతాలకు విస్తరించబడుతుంది. మనం చైనా, మధ్యధరా సముద్ర ప్రాంతాలలో కొత్తగా జరిగిన ప్రగతిని కూడా అధ్యయనం చేస్తాం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

BRAOU

(1) కాంస్యయుగ నాగరికత ప్రధాన పరిమితులను జాబితా వేయండి.

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 5.4 ఇండో యూరోపియన్లు, ఇనుము సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ

క్రీ.పూ 2000 సంవత్సరాల ప్రాంతంలో ప్రారంభమైన ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడే ప్రజల వలసల గమనాన్ని పరిశీలించకుండా ప్రాచీన ప్రపంచంలో జరిగిన ఇనుము సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తిని అధ్యయనం చేయలేం. వారి వలసలు ఎందుకు? ఎటువైపు సాగినవన్న వైనం కూడా మనం తెలుసుకోవాల్సి ఉంది. ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడే ప్రజల వలసల వల్ల ఇనుము సాంకేతిక పరిజ్ఞానం వ్యాప్తిచెంది ఉండవచ్చు. కాని వాళ్లు వెళ్లిన ప్రతి ప్రాంతంలో ఇనుమును ప్రవేశపెట్టినట్లు చెప్పలేం.

క్రీ.పూ 18, 19 శతాబ్దాలలో జరిగిన లాటిన్, సంస్కృతం లాంటి ప్రాచీన భాషల అధ్యయనం వల్ల లాటిన్, గ్రీకు, సంస్కృతం తదితర ఇండో అర్యన్, ఇరానియన్ భాషల పదజాలంలోను, వ్యాకరణంలో సామీప్యం ఉందన్న విషయం ఋజువైంది. ఈ విధమైన అవగాహనలు ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడేవారి పూర్వ సంస్కృతి ప్రధానంగా ఒక్కటేయన్న భావం కూడా బలపడింది.

పురావస్తు, భాషా శాస్త్రాల సాక్ష్యాధారాలతో ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడే ప్రజల జన్మ స్థలం, సంస్కృతులను తెలుసుకోడానికి కొంతమంది పరిశోధకులు ప్రయత్నాలు చేశారు. ఆధునిక పరిశోధకులలో జాతీయతా భావం, గర్వం తల ఎత్తటంతో ఇండో యూరోపియన్ల జన్మస్థలాన్ని గురించి వివాదాలు కల్పించబడ్డాయి. దక్షిణ రష్యాలోని పచ్చిక మైదానాలు, కాస్పియన్ సముద్రానికి తూర్పుగా ఉన్న ప్రాంతాల నుండే ఇండో యూరోపియన్ల వలసలు ప్రారంభమై యుండవచ్చునన్న విషయంలో పరిశోధకులలో కొంత ఏకీభావం వెల్లడైంది. దక్షిణ రష్యా, తుర్కిస్తాన్‌ల మధ్య ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలలో క్రీ.పూ 2000 సంవత్సరాల కాలంలోనే వ్యవస్థీకృతమైన తెగలు ఉండేవి. ఈ తెగలన్నీ ఒకే సంస్కృతీ భావాన్ని కలిగి ఉండేవి. సంచార తెగలుగా జీవనం సాగించేవారు. వారు మాట్లాడే భాష ఇండో యూరోపియన్‌లు మాట్లాడే భాషకు దగ్గరగా ఉండేది. ఇండో యూరోపియన్ కుటుంబానికి చెందిన మొట్టమొదటి భాషా వికాసం హిట్టైట్ సామ్రాజ్యానికి చెందిన వివిధ శాసనాలలోను, పత్రాలలోను లభిస్తుంది. హిట్టైట్ సామ్రాజ్యం వ్యాపించిన ఆసియా మైనరులో ఈ సాక్ష్యాధారాలు లభించాయి. తరువాత క్రీపూ 1600 సంవత్సరాలలో బాబిలోను సామ్రాజ్యానికి చెందిన సాక్ష్యాల వల్ల కాస్సైట్ (Kassite)నే నూతన రాజవంశం నెలకొల్పబడిందని తెలియవస్తుంది.

ఈ రాజవంశీకులు ఇండో యూరోపియన్ పేర్లనే పెట్టుకొన్నారు. పై రెండూ విషయాలవల్ల ఇండో యూరోపియన్లు మధ్య ఆసియా నుండి తూర్పుగా విస్తరించారని భావించవచ్చు. క్రీ.పూ 1450 - 1500 మధ్యకాలంలో కాస్సైట్ రాజ్యానికి వాయవ్యదిశగా మిటాన్ని (Mitanni) అనే రాజ్యం ఏర్పడిందన్న విషయం కూడా ఇండో యూరోపియన్ల వ్యాప్తిని బలపరుస్తుంది. మిటాన్నియన్ పాలకుల పేర్లు వారి దేవతల పేర్లు (మిత్ర, వరుణ, ఇంద్ర) ఇండో యూరోపియన్ల పేర్లే. మొట్టమొదటిగా విస్తరించిన ఈ వలసలు ఆసియా మైనరు, మెసపొటేమియాలలో కాంస్య యుగానికి చెందిన రాజ్యాల క్షీణతకు దోహదం చేశాయి.(క్రీ.పూ 2000 - 1500.)

క్రీ.పూ రెండవ సహస్రాబ్దిలో ఇరాన్, భారత దేశాలలోనికి ఇండో యూరోపియన్ తెగలు ప్రవేశించాయని పురావస్తు శాస్త్ర సాక్ష్యాలు సూచిస్తున్నాయి. ఇదేకాలానికి చెందిన గ్రంథాలు ఇరాన్, భారతదేశాలలో రచింపబడ్డాయి. ఇరాన్‌లోని అవెస్థా, భారతదేశంలోని ఋగ్వేదం రెండు ఇండో యూరోపియన్‌ల మత గ్రంథాలే. రెండింటికి పోలికలున్నాయి. ఆ గ్రంథాలు మనకు, ఇండోయూరోపియన్ భాషల పదజాలం తెలియజేయటమే గాక, అవి వెలువడ్డ సంస్కృతులను గురించిన విజ్ఞానాన్ని కూడా అందిస్తున్నాయి. క్రీ.పూ 1500 వరకు అటు ఇరాన్‌లోకి ఇటు భారతదేశంలోకి ఇండో యూరోపియన్ తెగల వలసలు తరంగాలుగా ప్రవేశిస్తున్నాయి. ఇరాన్‌లో కాంస్యయుగపు వ్యవసాయ నాగరికతలలో వలసలు స్థానం సంపాదించుకున్నాయి. భారతదేశంలో హరప్పా సంస్కృతి నగరాలలో మొదట సంబంధాలు ఏర్పడ్డాయి. కాని చివరకు గంగానది లోయ ప్రాంతాలలో స్థిరపడ్డారు. గ్రీసు, తూర్పు యూరోపు ప్రాంతాలో ఇండో యూరోపియన్‌ల వలసలు ఎలా ప్రవేశించాయన్న విషయం పూర్తిగా విశదంకావటం లేదు. దక్షిణ మార్గంగా ఆసియా మైనరు నుండి గాక, కాస్పియన్ సముద్ర ఉత్తర ప్రాంతం నుండి ఇండోయూరోపియన్లు వలసవచ్చారన్న విషయం భాషా శాస్త్రం వెల్లడి చేస్తుంది.

దక్షిణ రష్యా ప్రాంతంలో క్రీ.పూ మూడవ సహస్రాబ్ది చివరలో రెండవ సహస్రాబ్ది మొదటిభాగం లోను ఇండో యూరోపియన్ తెగల ప్రాథమిక సంస్కృతి కొంత వ్యవసాయాత్మకంగాను, మరికొంత సంచారాత్మకంగాను ఉండేది. చిన్న చిన్న స్థిరమైన ఆవాసాలు ఉండేవన్న విషయం ఆనాటి సమాధుల తవ్వకాలలో వెల్లడైంది. వీరికి గొర్రెలను, పశువులను మచ్చిక చేసుకోవటమేగాక, గుర్రాలను పెంచి యుద్ధాలలో ఉపయోగించడం కూడా తెలుసు. రాతి, రాగి, పనిముట్లతో బాటు ఇనుప పనిముట్లు కూడా వాడుకలో ఉన్నాయన్న విషయం సమాధుల తవ్వకాలలో లభించింది. ఇండో యూరోపియన్లు వలసవెళ్లిన ప్రతిచోట ఇనుప ఆయుధాలు లభించటాన్నిబట్టి స్థానికులపై వారిఆధిక్యం రుజువవుతుంది. వారు యుద్ధాలలో సంపాదించిన విజయాలనుబట్టి స్థానికుల సాంకేతిక

BRAOU

పరిజ్ఞానమే మిన్న అనే విషయం విశదమౌతుంది. గండ్రగొడ్డలి (Battle Axe), రథం ఇండయూరోపియన్ల ప్రత్యేకతలుగా పేర్కొనవచ్చు. సాహిత్యంలో కూడా వారు రథానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఇందుకు ఉదాహరణలుగా మిట్టానియా రాజు రథాలను గురించి వ్రాసిన గ్రంథాన్ని పేర్కొనవచ్చు. వీరి అందరి మత గ్రంథాలలోను ప్రకృతి పూజ కేంద్రంగా గల పురాణాల ప్రశంస ఎక్కువగా ఉంది. అదిలో ప్రారంభమైన ఇండో యూరోపియన్ల వలసలు, యూరోపు, ఆసియా ప్రాంతాలలో ఒకే తీరుగా లేక భిన్నత్వాన్ని సూచిస్తాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) ఇండో యూరోపియన్లు మొదటిసారిగా ఇనుము వాడినట్లు తెలిపే ఆధారాలను వివరించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 5.5 సారాంశం

BRAOU

ఇనుము సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశం వల్ల ప్రాచీన సమాజాలు రెండవసారి నగరీకరణం చెందటాన్ని నూతన నాగరికతగా మనం వాడుతున్నాం. మొట్టమొదటి సారిగా రాగి, ఇత్తడితో పాటుగా ఇనుము వాడబడింది. ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడే ప్రజల వలసలే యూరోప్, ఆసియా ఖండాలలో ఇనుము సాంకేతిక పరిజ్ఞానవ్యాప్తికి ప్రధానంగా బాధ్యత వహించాయన్న విషయం సర్వత్రా అంగీకరించబడింది.

కాంస్యలోహయుగప్రయోజనాలు సమాజంలోని కొన్ని వర్గాల వారికే పరిమిత మైంది. ఫలితంగా సమాజంలో వ్యత్యాసాలు చోటు చేసుకున్నాయి. ధర అధికమవటం వలన కూడా అది అందరికీ అందుబాటులోకి రాలేదు. ఇనుము సాంకేతిక పరిజ్ఞానం టైగ్రీస్, యూఫ్రటస్ మరియు నైలు నదీ పరివాహక ప్రాంతాలలో ప్రవేశపెట్టబడి, భారతదేశంలో సింధూనది నుంచి గంగానది వైపు ప్రయాణించింది.

## 5.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) ప్రాచీన కాలంలో ఇనుము సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశపెట్టటం వల్ల అది రెండవసారి నగరీకరణ ప్రక్రియకు దోహదం చేసింది. ఇదే నూతన నాగరికతగా పిలువబడుతుంది.

అభ్యాసం 2

(1) కాంస్యయుగ నాగరికత ప్రధాన పరిమితులు ఏవనగా.

అ) సమాజంలోని కొద్దిమందికి మాత్రమే కాంస్య సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంటుంది.

ఆ) కాంస్య సాంకేతిక పరిజ్ఞానం దానిపై నియంత్రణ కలిగియుండే వారికే అంటే కొద్దిమంది ఉన్నత వర్గాలకే ప్రయోజనకారిగా మారింది.

ఇ) ఈ లోహ (కాంస్య) పరికరాలు, సామగ్రి తయారీ ఎక్కువ ఖర్చుతో కూడియున్నందున అధిక సంఖ్యాకులకు అందుబాటులో లేకుండెను.

అభ్యాసం 3

(1) జవాబుకోసం 5.4, చివరి పేరాను చూడండి.

## 5.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I ఈ కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. కంచు యుగంలో పట్టణాల క్షీణతకు గల కారణాలను చర్చించండి.
2. చైనా, భారతదేశాలలో ఇనుప లోహ ఉపయోగానికి సంబంధించిన తొలి చరిత్రను వివరించండి.
3. క్రీ.పూ రెండవ సహస్రాబ్దిలోని ఇండో యూరోపియన్ తెగల మౌలిక సాంస్కృతిక లక్షణాలను వివరించండి.
4. ఇనుము సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించుటలో ఇండో యూరోపియన్ల పాత్రను వివరించండి.

II ఈ కింది వాటికి 10 పంక్తులలో జవాబు రాయండి.

1. ఇండో యూరోపియన్ల జన్మస్థానం
2. నూతన నాగరికత అంటే అర్థం.
3. కాంస్యయుగ నాగరికత పరిమితులు
4. ఇండో యూరోపియన్ తెగల ప్రధాన వృత్తి.

రచన డా. (శ్రీమతి) అలోకా పరాషర్ సేన్.

BRAOU

# భాగం-6: నూతన నాగరికత ప్రధాన లక్షణాలు

విషయ్రకమం


6.0 ఉద్దేశాలు

6.1 పరిచయం

6.2 ఇనుము సాంకేతిక పరిజ్ఞానం: ఉపయోగం

6.2.1 ఆసియా మైనరు

6.2.2 ఈజిప్టు

6.2.3 ఇరాన్

6.2.4 మెడిటెర్రేనియన్ (మధ్యధరా సముద్రప్రాంతం)

6.2.5 ఇండియా

6.2.6 చైనా

6.3 అయో (ఇనుము) యుగ ప్రధాన లక్షణాలు

6.3.1 ద్రవ్య ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం

6.3.2 రాజకీయ మార్పులు

6.3.3 సామాజిక మార్పులు

6.3.4 మానవ విజ్ఞానం

6.4 సారాంశం

6.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

6.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 6.0 ఉద్దేశాలు

నూతన నాగరికత ఆవిర్భావానికి దోహదం చేసిన ఇనుము సాంకేతిక పరిజ్ఞానం సమాజంపై ఎటువంటి మార్పులకు దోహదం చేసిందనేది వివరించే ఈ భాగం చదివిన తరువాత మీరు:

- వివిధ ప్రాంతాలకు ఇనుప సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన తీరును వివరించగలుగుతారు.
- ఇనుము (అయో) యుగ నాగరికత లక్షణాలను గుర్తించగలుగుతారు.
- నూతన నాగరికత సాధించిన విజయాలను వర్ణింపగలుగుతారు.

## 6.1 పరిచయం

లోహ సాంకేతి పరిజ్ఞాన ఉపయోగాన్ని నూతన నాగరికత ప్రత్యేక లక్షణంగా పేర్కొనవచ్చు. ఇది క్రీ.పూ. 1000 సంవత్సరాల నుండి ప్రజల రాజకీయ ఆర్థిక, సామాజిక జీవితాలపై ప్రగాఢ ప్రభావం కలుగజేసింది. ఇనుము సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించిన ప్రతి దేశంలోను మొదటి ఐదువందల సంవత్సరాలు ప్రజలు కొత్త భౌగోళిక ప్రాంతాలకు అలవాటుపడే కృషిచేయటం గమనార్హమైన విషయం.

పశ్చిమాసియాలోని టైగ్రిస్, యూఫ్రటిస్ ప్రాంతాలలో కాంస్యయుగ సంస్కృతులు కేంద్రీకరింపబడి ఉండగా, ఆసియా మైనరులోని అనటోలియా ప్రాంతంలో మొదటిసారిగా ఇనుపలోహపు ఉపయోగంతో ప్రయోగాలు ప్రారంభమయ్యాయి. ఇదే విధంగా సింధూనది ప్రాంతాలలో రాగి, కంచు లోహాలు ఉపయోగిస్తున్న రోజుల్లోనే గంగానదిలోయ ప్రాంతాలలో ఇనుమును కరిగించి, పనిముట్లు చేయటం ప్రారంభించారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

(1) ఈ కింద పేర్కొన్న వాటిలో నూతన నాగరికత ప్రధాన లక్షణం ఏదో సూచించండి

(అ) కాంస్య సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా ఉపయోగించటం

(ఆ) ఇనుము సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా ఉపయోగించటం

(ఇ) రాగి సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా ఉపయోగించటం.

## 6.2 ఇనుము సాంకేతిక పరిజ్ఞానం:

ప్రాచీన ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఇనుప లోహపు ఉపయోగ కాలక్రమాన్ని మనం పరిశీలిద్దాం. ఈ విషయం వివిధ ప్రాంతాలలో జరిగిన ఇండో యూరోపియన్ తెగల వలసలతో ముడిపెట్టవలసిన అవసరం లేదు. అయితే మనం ఈ తెగలవారికి ఇనుము సాంకేతిక పరిజ్ఞానం బాగా తెలుసునన్న విషయం విస్మరించవీలులేదు.

### 6.2.1 ఆసియా మైనరు

హిట్టైట్ రాజులు ఇండో యూరోపియన్ భాషను వాడటాన్ని బట్టి అనటోలియా (ఆసియా మైనరు) ప్రాధాన్యాన్ని గుర్తించవచ్చు. వీరు క్రీ.పూ. రెండవ సహస్రాబ్దిలో ఉండేవారు. ఈ కాలపు అస్సేరియన్ ముద్రలలో హిట్టైట్ పేర్లు ఉన్నాయి. హట్టూషా (Hattusha) రాజధానిగా ఏర్పడ్డ సామ్రాజ్యం హిట్టైటు చరిత్రలో ప్రాధాన్యం వహించింది. క్రీ.పూ. 12వ శతాబ్ది ప్రాంతంలో సిరియా నుండి యూఫ్రటిస్ డెల్టా వరకు విస్తరించిన సామ్రాజ్యం క్షీణించిపోయింది. హిట్టైట్ ప్రజలు ఇనుము ఉత్పత్తిపై పూర్తినైపుణ్యాన్ని సాధించటం ఈ యుగ ప్రత్యేక విషయంగా పేర్కొనవచ్చు. వాస్తవానికి అనటోలియా పీఠభూమి యందు ముడి ఖనిజాలు పుష్కలంగా లభించటం వల్లనే వీరు ఈ ప్రాంతానికి వచ్చియుండాలి. ఇనుములోహ సాంకేతిక పరిజ్ఞాన రహస్యాన్ని కాపాడటం ద్వారా వీరు దాదాపు ఒక వేయి సంవత్సరాలపాటు దాని ఉత్పత్తిపై గుత్తాధిపత్యాన్ని నిర్వహించటం ఆసక్తిదాయకమైన విషయం. వారి సామ్రాజ్యం పతనమైన తరువాతనే ఇనుము సాంకేతిక పరిజ్ఞానం పశ్చిమాసియాలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది.

### 6.2.2 ఈజిప్టు

క్రీ.పూ. మొదటి సహస్రాబ్ది ప్రథమ భాగంలో ఆఫ్రికాలో ఇనుములోహం ప్రవేశించింది. దీన్ని మొదట అస్సేరియనులు ఈజిప్టులో ప్రవేశపెట్టారు. ఆ తరువాత ఈజిప్టునుండి ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. ఈ విషయంలో ఫెనీసియన్ వర్తకులు ప్రధానమైన పాత్రను నిర్వహించారు. సిరియా ఉత్తర కోస్తాలో ఫెనీసియన్లు మొట్టమొదటి వలసలను ఏర్పరచుకున్నారు. ఆ కాలపు ప్రధాన వ్యాపారస్తులుగా ఫెనీసియన్లు ఇనుము సాంకేతిక పరిజ్ఞానం మధ్యధరా సముద్ర ప్రాంతంలో విస్తరింపజేయటంలో ప్రముఖమైన పాత్రను నిర్వహించారు. ఈజిప్టులోకి ఇనుము ప్రవేశించినప్పటికీ, అస్సేరియా, పర్షియా దండయాత్రల ఫలితంగా (క్రీ.పూ 1075లోనే) నాగరికత అంతరించిపోయింది.

### 6.2.3 ఇరాన్

క్రీ.పూ. 1400 ప్రాంతంలో ఇండో-యూరోపియన్ భాషలు మాట్లాడే తెగలు ఇరాన్‌లో ప్రవేశించాయి. అయితే వీరు ఇండో-యూరోపియన్ భాషను వాడటాన్ని పురావస్తుశాస్త్ర నిక్షేపసాక్ష్యాలతో జోడించడం కొంత క్లిష్టంగా ఉంటుంది. క్రీ.పూ 900 సంవత్సరాల నుండియే ఇరాన్ ప్రజలు ఇనుమును వాడుతున్నారని పురావస్తు

శాస్త్రజ్ఞులు తెలియజేస్తున్నారు. ఇనుప యుగంలో ఇరాన్‌లో రెండు పాలకవర్గాలు ఉండేవి. వీరిని మీడ్స్ (Medes)గా, పర్షియనులుగా ఆస్సీరియన్ రికార్డులు నమోదు చేశాయి. యదార్థంలో పర్షియనులు మీడ్ సామంతులు. రెండవ సైరస్ ఆధ్వర్యంలో క్రీ.పూ 549లో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించుకున్నారు. అది దశాబ్దంపాటు విలసిల్లింది.

పశ్చిమాసియా, పర్షియా, ఈజిప్టు ప్రాంతాలలో ఆహార పదార్థాల ఉత్పత్తులలోనూ, నగర జీవనరోనూ, అతి ప్రాచీన ప్రయోగాలు జరిగాయి. కాని అయోయుగంలో ఈ ప్రాంతాలు తెరమరుగునపడ్డాయి. మధ్యధరా సముద్ర ప్రాంతం ఒక్కటే ఇనుప యుగం చరిత్రలో ప్రాధాన్యం వహించింది.

### 6.2.4 మధ్యధరా సముద్ర ప్రాంతం

నేటి సిరియాలోని దక్షిణ ప్రాంతమే ఫెనీసియనుల మొట్టమొదటి జన్మస్థానం. క్రీ.పూ. మొదటి సహస్రాబ్దిలోనే ఫెనీసియన్లు కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. ఆకాలంలోనే వారు మధ్యధరా సముద్రపు పశ్చిమ, మధ్య ప్రాంతాలలో వలసలు ఏర్పరచుకున్నారు. గ్రీసులో కాంస్య యుగపు మైసీనియమ్ నాగరికత అవతరించాక ఫెనియనులు ప్రముఖ వ్యాపారస్థులుగా చలామణి అయ్యారు. ఇందుకు వారి జన్మస్థానపు భౌగోళిక ప్రత్యేకత బాగాతోడ్పడింది. గ్రీకులు వర్తకులుగా ఉన్న రోజుల్లోనే అంటే క్రీ.పూ. 1200 సంవత్సరాల ప్రాంతంలో ఫెనీసియన్లు ఆధిక్యం పొందగలిగారు. వారు ధైర్య సాహసాలుగల వర్తకులు, ప్రాచీన ప్రపంచాన్ని బాగా తరచి చూశారు. క్రీ.పూ. 800 సంవత్సరాల ప్రాంతంలో గ్రీకులు వర్తకం చేపట్టేదాక ఫెనిసియన్లు మధ్యధరా సముద్ర ప్రాంతంలో వర్తకంపై నియంత్రణ నిర్వహించగలిగారు. ఫెనిసియన్లు ఇనుప పనిముట్లను విరివిగా వాడేవారని, అక్షరాన్యులని పురావస్తు శాస్త్ర సాక్ష్యాలు తెలుపుతున్నాయి. బహుశా వీరే మధ్యధరా సముద్ర ప్రాంతంలో ఇనుప పనిముట్ల వాడకాన్ని బాగా వ్యాప్తి చెందించి ఉంటారు.

గ్రీసులో ఇనుము వాడకం క్రీ.పూ. 1000 సంవత్సరాల ప్రాంతంలో ఆరంభమైంది. చాలా త్వరగా ఇనుమును పనిముట్లకు, ఆయుధాలకు ఆభరణాలకు వాడటం ప్రారంభమైంది. ఇదే సమయంలో ఉత్తరం నుండి గ్రీసులోని దారియన్లు దురాక్రమణలు ప్రారంభించారు. ఇనుము సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడ్డ నాగరికత గ్రీసులో క్రీ.పూ. 800 సంవత్సరాల ప్రాంతంలో ప్రారంభమై యుండవచ్చు. క్రీ.పూ. 800-500 సంవత్సరాల కాలంలో గ్రీకులు సంపన్నతను సాధించటంద్వారా మధ్యధరా సముద్రంపై ఆధిపత్యాన్ని నిర్వహించగలిగారు. ఈ యుగం గ్రీకుల చరిత్రలో ఆర్కెయిక్ (Archaic) యుగంగా కీర్తించబడింది. క్రీ.పూ. అయిదు, నాలుగు శతాబ్దాలలో గ్రీకుల రాజకీయ, సాంస్కృతికాభివృద్ధి పరాకాష్టతను చేరుకుంది.

మధ్యధరా సముద్రపు మధ్య ప్రాంతాలలో కూడా (ఇటాలియన్ ద్వీపకల్పం) క్రీ.పూ. 1000-900 సంవత్సరాల కాలంలోనే కాంస్యయుగపు సమాజాలలో ఇనుము ప్రవేశపెట్టబడింది. వర్తకం ద్వారా ఇనుము స్వతంత్రంగా ఈ ప్రాంతాలలో ప్రవేశించింది. క్రీ.పూ 7, 8 శతాబ్దాలలో ఏర్పడ్డ పెనీసియన్, గ్రీకు వలసల కన్నా ముందునుండే అయోయుగ అవాసాలు నగర ప్రాతిపదికంగా ఏర్పడ్డాయి. మధ్యధర సముద్ర ప్రాంతంలో రోమన్ సామ్రాజ్యం ఆవిర్భవించటానికి పూర్వమే క్రీ.పూ. 700 సంవత్సరాల ప్రాంతంలో ప్రారంభమైన ఎట్రూస్కన్ (Etruscan) నాగరికత విలసిల్లుతూ ఉండేది.

### 6.2.5 భారతదేశం

చైనా, భారతదేశాలలో క్రీ.పూ. 1000 సంవత్సరాల కాలం నాడు గణనీయమైన మార్పులు వచ్చాయి. పశ్చిమాసియాలోవలె ఈ ప్రాంతాలలో కూడా ఇండో-యూరోపియన్ ప్రజల వలసల ద్వారానే ఇనుము ప్రవేశపెట్టబడింది. గంగానది లోయ ప్రాంతంలో ఇండో-యూరోపియన్లు ప్రవేశించటంతోనే ఇనుము ఉపయోగించటం ప్రారంభమైంది. గంగానదిలోయ ఉత్తర ప్రాంతాలలో లభ్యమైన బూడిదవర్ణపు పురావస్తు సంస్కృతి చిహ్నాలే ఇనుము ఉపయోగాన్ని తెలుపుతున్నాయి. ఇందు గురించి క్రీ.పూ 1000 సంవత్సరాలనాటి సాక్ష్యాధారాలు లభ్యమయ్యాయి. క్రమంగా తూర్పుదిశగా ఇండో ఆర్యన్ వలసలు ప్రారంభమై, ప్రాచీన యాంత్రిక నాగరికత ఆవిర్భవించింది. ఇది చరిత్ర ప్రారంభం కావటానికి నాంది. తరువాత అయోయుగంలో క్రీ.పూ. 700 సంవత్సరాల కాలంలో గంగానది లోయకు తూర్పు ప్రాంతంలో రాజ్యాలు స్థాపించబడ్డాయి. దక్కన్, దక్షిణ భారతంలోకి ఇనుము ఉపయోగం క్రీ.పూ 600 సంవత్సరాలనుండి ఆరంభమైంది. అంతకు పూర్వమే ఇనుము ఉపయోగించబడినా, స్థిరమైన సాక్ష్యాలు అప్పటి నుండియే లభిస్తున్నాయి. అయితే దక్షిణ భారతంలో స్వతంత్రంగానే ఇనుము ఉపయోగించటం ప్రారంభింపబడ్డదన్న వాదనకూడా లేకపోలేదు.

BRAOU

## 6.2.6 చైనా

ఇండో-యూరోపియన్ తెగలతో ప్రమేయం లేకుండానే చైనాలో స్వతంత్రంగా ఇనుము ఉపయోగం ప్రారంభించబడింది. చైనాలోని అతి ప్రాచీన నాగరికతను షాంగ్ పేరుతో పిలుస్తున్నారు. స్థానిక నవీన శిలాయుగపు సంప్రదాయాల నుండి క్రీ.పూ 1850 ప్రాంతంలో కాంస్యయుగపు సమాజం ఆవిర్భవించింది.

క్రీ.పూ. 1030 సంవత్సరంలో షాంగ్ రాజ్య పతనానంతరం 'చౌ' రాజ్యం ఏర్పాటైంది. ఈ కాలంలోనే చైనాలో ఇనుము సాంకేతిక పరిజ్ఞానం మనకు కన్పిస్తున్నది. క్రీ.పూ. 771 సంవత్సర ప్రాంతంలో 'చౌ' రాజ్యపు విస్తరణ ప్రారంభమై విశాల ప్రాంతాన్ని ఆవరించింది. అది క్రీ.పూ 249 దాకా విలసిల్లింది. 'చౌ' వంశ రాజుల తరువాత చింగ్ వంశపు రాజులు అధికారాన్ని చేపట్టారు. పురావస్తు శాస్త్ర సాక్ష్యాలతో పాటు వాఙ్మయ సంప్రదాయం కూడా చైనా ప్రాచీన చరిత్రను, సంప్రదాయాలను వెల్లడిస్తున్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) కింద పేర్కొన్న వాటిలో ఏది నిజం కాదో సూచించండి.

(అ) క్రీ.పూ. 12వ శతాబ్దంలో ఆసియా మైనరులోని హిట్టైట్ పాలకులు ఇనుము సాంకేతిక పరిజ్ఞానం కలిగియుండి, విరివిగా వాడారు.

(ఆ) మధ్యధరా సముద్ర ప్రాంతంలో ఇనుము సాంకేతిక పరిజ్ఞానం వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణం ఫొనిసియన్లు.

(ఇ) భారతదేశంలో ఇనుమును విరివిగా వాడటం ఈ దేశానికి ద్రావిడుల వలసవల్లే సాధ్యపడింది.

## 6.3 అయో (ఇనుము) యుగ ప్రధాన లక్షణాలు

BRAOU

అయోలోహ సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన భౌగోళిక ప్రాంతాల విషయం కూడా మనం అవగాహన చేసుకోవలసియుంది. అయోలోహ సాంకేతిక పరిజ్ఞానపు ఆవిష్కరణపైననే ప్రాచీన సమాజిక వ్యవస్థ ఆధారపడియుంది. ఇప్పుడు మనం క్రీ.పూ. 1000 సంవత్సరాల ప్రాంతంలో ఆవిర్భవించిన నూతన సమాజపు లక్షణాల పరిశీలనవైపు దృష్టి సారిద్దాం. చాలా దేశాలలో తీవ్రతరమైన వ్యవసాయం, వ్యాపారలపై ఆధారపడ్డ ఆర్థిక వ్యవస్థలు ఏర్పరచటం మనం గమనించవచ్చు. దీనితో పాటుగా క్రొత్త రాజకీయ వ్యవస్థలు కూడా ఏర్పడ్డాయి. ద్రవ్యవ్యవస్థపై ఆధారపడ్డ నగర జీవనం ఆవిర్భవించింది. కొత్త భాషా పద్ధతికూడా అమలులోకి వచ్చింది. గ్రీసు, చైనా, భారతదేశాలలో ఆవిర్భవించిన వివిధ తాత్విక చింతనల భావాలను విస్మరిస్తే, అయో యుగపు ప్రారంభ దినాలను మనం క్షుణ్ణంగా అధ్యయనం చేయలేం.

గార్డన్ చైల్డ్ అభిప్రాయంలో కాంస్య యుగంలో కంటే అయోయుగంలో నాగరికత భౌగోళిక విస్తృతిని సంతరించుకోవడమేగాక, బహుళ జనామోదాన్ని పొంది ఎక్కువగా విస్తరించింది. అయోయుగపు మూడు విభిన్న లక్షణాలను ఈ విధంగా పేర్కొనవచ్చు. 1. ఇనుము విస్తారంగా ఉపయోగపడటం, 2. అక్షరాలు రూపకల్పన చేసుకోవటం, 3. నాణెముల ద్వారా విస్తృత ద్రవ్యమారక పద్ధతి ఏర్పడటం. ముందు ముందు పాఠాలలో ఈ విషయయాలను విపులంగా పరిశీలిద్దాం.

ప్రారంభంలో అన్ని దేశాలోను ఇనుమును ఆయుధాల తయారీకి సైనిక అవసరాలకు ఉపయోగించేవారు. కాలక్రమేణ ఇనుము పనిముట్లు విస్తృతంగాను, చౌకగాను లభించటం వల్ల వ్యవసాయ పద్ధతుల్లో మార్పుల కొరకు సామాన్యులు కూడా వాడటం ప్రారంభించారు. కొత్తలోహం భూమిని లోతుగా త్రవ్వటానికి, చదును చేయటానికి, దున్నటానికి బాగా అక్కరకు వచ్చింది. భూమిని ఎక్కువగా సాగుచేయయటానికి కూడ ఆఇనుము బాగా సహాయపడింది. వ్యవసాయం మరింత తీవ్రతరం చేయబడింది. రవాణా సౌకర్యాల నిర్మాణంలోను, వస్తువుల తయారీలోను ఇనుము బాగా సహాయపడింది. ప్రజోపయోగకరమైన పనుల నిర్వహణ కూడా

సులభతరమైంది. కాంస్యయుగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వర్తకులు, రాజకుటుంబాల వారు, చేతిపనులవారు మాత్రమే గుత్తాధిపత్యంగా వినియోగించుకునే వారు. కాని ఆ యుగంల ఇనుపలోహ పరిజ్ఞానాన్ని వాడుకోవటం ప్రారంభించాడు.

ఫినీసియన్ల చేత రూపకల్పన చేయబడిన అక్షరాలు పాపిరస్ మీద వ్రాయడానికి అనుకూలంపై ఈ అక్షరాలే గ్రీక్ ఎట్రూస్కన్, రోమన్, అరమాయిక్, దక్షిణ అరేబియా లిపులకు ఆధునిక యూరోపియన హీబ్రూ, అరబిక్, భారతీయ భాషల అక్షరాలకు మూలమయ్యాయి. ఈ కాలంలోనే అక్షరాల సంఖ్య తగ్గి, భావ సంకేతాలు, చిత్ర సంకేతాలు లేనందున వ్రావడం, చదవటం సులభసాధ్యమైపోయాయి. విజ్ఞానం సమాజంలోని అన్ని వర్గాల వారికి అందుబాటులోకి వచ్చింది. సామాన్య వృత్తి కళాకారులు, వ్యవసాయదరులు తమ తమ వ్యవహారాలకు అక్షరరూపం కల్పించగల్గారు. అక్షర జ్ఞానం ప్రత్యేకంగా ఏర్పడ్డ పురోహిత వర్గానికే పరిమితం కాలేదు. అయోయుగంలో లిపిజ్ఞానం అనేక నూతన కల్పనలకు, ఆవిష్కరణలకు దారితీసింది.

### 6.3.1 ద్రవ్య ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం

నాణేల తయారి, వర్తక వ్యవహారాలు సులభంగా నిర్వహించటానికి అనుకూలించింది. నాణేలను ప్రధానంగా వెండితోను, బంగారంతోను చేసేవారు. ద్రవ్య ఆర్థిక వ్యవస్థ ఏర్పడటంతో సామాన్య వర్తకులకు లాభం కలిగింది. గతంలోని వస్తు మార్పిడి పద్ధతి స్థానంలో ద్రవ్యపద్ధతి అమలులోకి వచ్చింది. చిల్లర నాణెముల వల్ల సామాన్య వ్యవసాయదారునికి కూడా లాభం చేకూరింది. వ్యవసాయదారుడు మిగులు వస్తువులు అమ్ముకోడానికి అవసరమైన వస్తువులు కొనుక్కోవడానికి మార్గం ఏర్పడింది. అయోయుగంలో విదేశీ వర్తకం కూడా బాగా అభివృద్ధి చెందింది. విదేశీ వస్తువులు, అత్యవసర వస్తువులు అధిక సంఖ్యలో ప్రజానీకానికి అందుబాటులోకి వచ్చాయి.

పైన వివరించిన సాంకేతిక విజ్ఞాన మార్పులు కొత్త ఆర్థిక వ్యవస్థపై ప్రగాఢ ప్రభావాన్ని కలుగజేశాయి. వ్యవసాయ ఉత్పత్తులు పెరగటంవల్ల దేశీయ వ్యాపారం వృద్ధి చెందింది. కొత్త మార్కెట్ పట్టణాలు ఆవిర్భవించాయి. కొన్ని నగరాలుగా పరివర్తనం చెందాయి. కాంస్య యుగంలో కంటే ఇనుము యుగంలో నగరీకరణ పరిమాణాత్మకంగాను, గుణాత్మకంగాను అత్యున్నత శిఖరాలకు చేరుకున్నది. రాజకీయ కేంద్రాలు, సామ్రాజ్యాల రాజధానులు ప్రముఖ నగరాలయ్యాయి.

BRAOU

### 6.3.2 రాజకీయ మార్పులు

ఆర్థికపరమైన మార్పులు ఆనాటి రాజకీయ, సామాజిక వ్యవస్థలో ప్రతిబింబించాయి. ఆనాటి ఆచార వ్యవహారాల, మత సాంప్రదాయాలలో కూడా ఆర్థిక మార్పులు ప్రభావాన్ని కలుగజేశాయి. మొదట వ్యవసాయ జీవితంలోనూ, అటుపిమ్మట విస్తృత వ్యవసాయంపై ఆధారపడ్డ నగర ఆర్థిక వ్యవస్థలోను గల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగానే రాజకీయ మార్పులు జరిగాయి. ప్రాంతాల ఆర్థిక లక్షణాలు, జీవన వాతావరణం మొదలగునవి అయో యుగపు రాజకీయ వ్యవస్థల స్వభావాన్ని నిర్ణయించాయి. చాలా దేశాలలో ప్రధానంగా ఈజిప్టు, బాబిలోనియా, అస్సీరియా, చైనా, భారతదేశాలలో కాంస్య యుగపు రాజరికపు పద్ధతియే కొనసాగించబడింది. అయినప్పటికీ ఆయా ప్రాంతాల రాజరికపు భావనలలో కొన్ని మార్పులు, చేర్పులు చేయబడ్డాయి. ఈజిప్టులోవలెగాక చైనాలో చౌ వంశపు రాజులు ఫ్యూడల్ రాజరికపు వ్యవస్థను ఏర్పరిచారు. భారతదేశంలో మైదాన ప్రాంతాలలోనే రాజరికపు ప్రభుత్వాలు వెలిశాయి. పర్వత ప్రాంతాలలో గణ రాజ్యాలు చోటు చేసుకున్నాయి. చాలా గ్రీకు రాజ్యాలు, ఫినీసియన్ల ఎట్రుస్కన్‌ల రాజ్యాలు గణరాజ్యాలుగా ఉండేవి. ఈ దేశాలలో ప్రజలచేత ఎన్నుకోబడిన మాజిస్ట్రేటులు కార్యనిర్వాహక విధులను నిర్వర్తించేవారు. సెనేటు లేక పెద్దల సమితి (సభ) సాధారణ విధాన నిర్ణయాలు చేసేది. అన్ని విషయాలలోను రాజ్యంలోని ప్రధాన కుటుంబాల వారు పెత్తనం చేసేవారు. రాజరికాలలో రాజుకు ఉద్యోగి బృందాలు, శాశ్వత సైన్యం ప్రభుత్వ వ్యవహారాలలో సహాయకులుగా ఉండేవి. రాజు, మంత్రులు నిర్ణయాలు చేస్తుండేవారు.

### 6.3.౩ సామాజిక మార్పులు

అయో యుగంలో వ్యవసాయ సమాజాలు ఏర్పడటంలో అంతకు ముందు గల ఇండో-యూరోపియన్ తెగల వ్యవస్థా లక్షణాలు అంతరించాయి. వివిధ రాజ్యాలలో భిన్న సామాజిక అంతస్తులు చోటుచేసుకున్నాయి. అన్ని సమాజాలలోను భూ యాజమాన్యపు హక్కు ప్రధాన పాత్రను నిర్వహించింది. భూ యాజమాన్యం అనుభవించే వారికి, దానిపై కష్టించి పనిచేసి పండించేవారికి మధ్య తీవ్రమైన భేదం ఏర్పడింది.

గ్రీసులో శ్రేష్ఠవర్గాల వారికి బానిసలు పొలాల్లో, పరిశ్రమల్లో కష్టించి పనిచేసి లాభం చేకూరుస్తుండేవారు. భారతదేశంలో చతుర్వర్ణ వ్యవస్థ ఏర్పడి సమాజం నాలుగు వర్ణాలుగా విభజించబడింది. శూద్రులను అందరి కంటే తక్కువ స్థాయిగల వారిగా పరిగణించేవారు. చాలా దేశాలలో నగర సమాజాలు ఏర్పడటం సామాజిక అసమానతలకు దారి తీసిందన్న విషయం మనం గ్రహించవచ్చు. ప్రత్యేక నైపుణ్యంపై ఆధారపడి ఏర్పడిన వర్గాలవారైన వృత్తి కళాకారులు, వర్తకులు నగరాలల్లో కేంద్రీకృతమయ్యారు. నగరాలు రాజకీయ కేంద్రాలుగా మార్పు చెందటంవల్ల అవి అధికారులకు, సైనికాధికారులకు ఆవాసాలుగా మారిపోయాయి. ఆర్థికస్థితి, అధికార ప్రాప్తినిబట్టి సమాజంలోని జనం వర్గీకరించబడ్డారు.

### 6.3.4 మానవ విజ్ఞానం

సంచార తెగల జీవనం స్థిరనివాసాల వ్యవసాయ జీవనంగా మార్పుచెందింది. దీనితోపాటు కొత్త రాజకీయ, సామాజిక, పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇవన్నీ ఆనాటి సామ్రాజ్య వ్యవస్థలో ప్రతిబింబించాయి. వీటన్నింటినీ ప్రాచీన ప్రపంచం సాధించిన ప్రగతిగా చెప్పవచ్చు. అయో యుగపు సమాజాలలో వివిధ భావనలకు స్థానం ఏర్పడటాన్ని ప్రాచీన ప్రపంచం సాధించిన రెండవ విజయంగా పేర్కొనవచ్చు. అక్షరాల రూపకల్పనవల్ల వ్రాయడం బహుళ జనామోదం పొంది ఒకరి భావాలను మరొకరు వ్యక్తం చేసుకోవడానికి దోహదం చేసింది. కొత్తగా ఏర్పడిన వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థలవల్ల ప్రజలకు విశ్రాంతి సమయం పెరిగింది. విశ్రాంతి సమయం పెరుగుదల ఆహార వృత్తులలో భాగస్వామ్యంలేని వ్యవస్థల ఆవిర్భావానికి దారితీసింది. ఇలాంటి వ్యవస్థలు నగరంలో కేంద్రీకృతమయ్యాయి. ఇట్టి పరిస్థితులలో లలిత కళలు, సాహిత్యం, తత్వశాస్త్రం మొదలైన విజ్ఞాన శాఖలకు మంచి ప్రోత్సాహం లభించింది.

కాంస్య యుగంలో ఇండో-యూరోపియన్ తెగల వ్యవస్థలలోను మతం, ప్రకృతి శక్తులైన అగ్ని, వర్షం, ఉరుములు మొదలైన వాటి మీద నమ్మకాలపై ఆధారపడి ఉండేది. అయో యుగపు ఆరంభదశలో కూడా ప్రజలు ప్రకృతి శక్తులనే పూజించటం కొనసాగించారు. సామాజిక ఆర్థిక వ్యవస్థలలో వచ్చిన నూతన మార్పుల వల్ల పాత జీవన విధానం అంతరించి నూతన సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలు కొత్త మార్గాలు అవలంబించసాగారు. విశ్వాంతరాళం, అందులో మానవుడి స్థానం, మోక్ష సంప్రాప్తి వగైరాలను గురించి అనేక తాత్విక ప్రశ్నలు ఉద్భవించాయి. క్రీ.పూ. ఆరవ శతాబ్ది ప్రాంతంలో వ్యక్తికీ సమాజానికి గల సంబంధాల ప్రాతిపదికగా మతపరమైన ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. చైనాలో టావోయిజాం, కన్ఫ్యూసియ నిజం ఆరంభమై హేతుబద్ధ ఆలోచనలకు దారితీశాయి. భారతదేశంలో బౌద్ధమత భావాలు వైదిక మతాన్ని ఎదిరించాయి. దైవిక శక్తులకన్నా మానవుని నైతిక జీవనానికి ఎక్కువ ప్రాముఖ్యత ఉండాలన్న వాదన ప్రారంభ మైంది. గ్రీసులో తాత్వికులు సామాజిక వ్యక్తిగత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించారు. పైన వివరించిన మార్పులవల్ల అయో యుగంలో ప్రకృతిని పూజించే బదులు, ప్రకృతిలో వివిధ శక్తుల విశ్లేషణకు ప్రయత్నాలు జరిగాయి. సమాజంలో ఉన్నట్లే ప్రకృతిలో కూడా భిన్న భాగాలున్నవని అంగీకరించబడింది. ఈ విధమైన తాత్విక చింతనలు అయో యుగంలో క్రమబద్ధం గావింపబడ్డాయి. నూతన విజ్ఞానానికి సంబంధించిన అనేక ఇతర రంగాలను కూడా తరచి చూడటానికి ప్రయత్నాలు జరిగాయి.

విజ్ఞాన శాస్త్ర రంగంలో గణితశాస్త్రం, బీజగణితం, రేఖా గణితం ఆవిర్భవించాయి. ఇదివరకే తెలిసి యున్న నక్షత్ర, జ్యోతిష శాస్త్రాలు మరింత అభివృద్ధి చెందాయి. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, జంతు వృక్షశాస్త్రాల పరిజ్ఞానమూ ఆధారంగా పెరిగాయి. కాంస్య యుగంలో వలెగాక ఇనుప యుగంలో ప్రజల సాహసిక ప్రవృత్తి బాగా పెరిగింది. అన్ని రంగాలలోనూ ప్రయోగాత్మక చర్యలు ప్రారంభమై విజ్ఞాన పరిధి విస్తృత మైంది. శాస్త్రీయ విజ్ఞానంలో సాహిత్యం, తాత్విక చింతనలపై గ్రంథ రచన కొనసాగింది. ఈ ప్రక్రియలో మొట్టమొదటి గ్రంథాలు ఈ యుగంలోనే రచించబడ్డాయి. ఉజ్వలమైన మానవ విజ్ఞానంగా పరిగణించదగిన భూగోళశాస్త్రం, రాజనీతి ఆ రోజుల్లోనే వెలువడ్డాయి.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

---

(1) ఇనుము (అయో) యుగ ప్రధాన లక్షణాలను పేర్కొనండి.

.......................................................................................................................

BRAOU

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

(2) ప్రాచీన కాలంలో ఒక వస్తువునిచ్చి మరో వస్తువును కొనుక్కునే పద్ధతిని ఏమంటారు.

(అ) టోటమ్

(ఆ) బార్టర్ పద్ధతి/వస్తుమార్పిడి పద్ధతి

(ఇ) పితృస్వామ్యం

(3) ఇనుప యుగంలో భారతదేశ సామాజిక నిర్మాణాన్ని వివరించండి.

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

BRAOU

## 6.4 సారాంశం

క్రీ.పూ. 1000 సంవత్సరాల ప్రాంతంలో ప్రారంభమైన అయో యుగం క్రీ.పూ. నాలుగు, మూడు శతాబ్దాలలో అత్యున్నత దశనందుకొని, ఆధునిక ప్రపంచానికి పునాదులేర్పరచింది. మొదటి సారిగా నాగరికత విశాల భౌగోళిక ప్రాంతాలకు విస్తరించింది. ఒక వైపున చైనా నుంచి మరో వైపున మధ్యధరా సముద్రం వరకు విస్తరించిన ప్రాంతాలలో మొదటి సారిగా అక్షరాస్య సమాజాలు, నగరాలు ఆవిర్భవించాయి. సామ్రాజ్య వ్యవస్థలు ఏర్పడటం ప్రాచీన ప్రపంచ రాజ్యాల ప్రత్యేక ప్రధాన లక్షణంగా గమనించవచ్చు. రాజకీయ రంగంలోని ఐక్యత సమాజాల సమైక్యతకు దారితీసింది. వివిధ సమాజాల మధ్య సమీప సంబంధాలు స్థానం ఏర్పరచుకున్నాయి. మానవ సమాజం మొట్టమొదటి సారిగా ప్రజల ఆర్థిక, సామాజిక క్షేమాన్ని నియంత్రించే రాజకీయ అధికారం వ్యవస్థీకృతం అయింది. రాజకీయ వ్యవస్థీకరణలో వివిధ దేశాలలో జరిగిన కృషిని ముందు వచ్చే భాగంలో చర్చిస్తాం.

## 6.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) ఇనుము సాంకేతిక పరిజ్ఞానం విరివిగా వాడటం

అభ్యాసం 2

(1) భారత దేశానికి ఇండో-యూరోపియన్ల రాకతో ఇనుము సాంకేతిక పరిజ్ఞానం భారతదేశంలో వాడటం జరిగింది.

అభ్యాసం 3

(1) ఇనుప యుగ ప్రధాన లక్షణాలు

(అ) ఇనుము సాంకేతిక పరిజ్ఞానం విరివిగా వాడటం

(ఆ) అక్షరాలు, లిపిని కనుగొనడం

(ఇ) నాణేల చలామణి

(2) వస్తుమార్పిడి (బార్టర్) పద్ధతి

(3) జవాబుకోసం 6.3.3 రెండవ పేరా చూడండి.

## 6.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. ఇనుప యుగ నాగరికత కాలంలోని సాంఘిక, రాజకీయ వ్యవస్థల మౌళిక లక్షణాలను పరిశీలించండి.
2. తొలి ఇనుప యుగ సమాజాల మత, తాత్విక చింతనల గూర్చి సంక్షిప్తంగా వ్రాయండి.
3. ఇనుప సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడంలో ఫెనిషియన్ల పాత్రను గూర్చి వివరించండి.
4. "కాంస్య యుగ నాగరికత కంటే ఇనుప యుగ నాగరికత పలు ప్రాంతాలకు విస్తరించడమేగాక, అది చాలా ప్రసిద్ధి పొంది సమాజంలో గట్టిగా వేళ్లూనుకొంది" వివరించండి.

II. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. చైనాలో ఇనుప సాంకేతిక పరిజ్ఞానం గూర్చి తెలపండి.
2. ఫెనిషియన్లంటే ఎవరు.
3. ఆసియా మైనరులో ఇనుము సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ గూర్చి వ్రాయండి.
4. తొలి ఇనుపయుగ నాగరికతలో మానవ పరిజ్ఞానం.

BRAOU

రచన డా॥ (శ్రీమతి) అలోకా పరాషర్ సేన్.

# భాగం-7: ప్రాచీన నాగరికతలు: భారతదేశం

విషయక్రమం

7.0 ఉద్దేశాలు

7.1 పరిచయం

7.2 ఇనుప నాగరికత: రెండు ప్రధాన దశలు

7.2.1 మొదటి దశ

7.2.2 రెండవదశ

7.3 భారతదేశంలో ఇనుపయుగ నాగరికత విలసిల్లడం

7.4 సారాంశం

7.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - **జవాబులు**

7.6 మాదిరి పరిక్షా ప్రశ్నలు

## 7.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- భారతదేశంలో ఇనుపయుగ నాగరికత ఆవిర్భావం, పరివ్యాప్తిని వర్ణింపగలుగుతారు.
- ఇనుపయుగ నాగరికత వ్యాప్తివల్ల కలిగిన రాజకీయ, ఆర్థిక, సామాజిక మార్పులను గుర్తించగలుగుతారు.

BRAOU

## 7.1 పరిచయం

భారతదేశంలో అయోయుగ (ఇనుము) నాగరికత పుట్టడంతో మన పరిశీలన రంగం సింధూనది మైదానం నుండి గంగానది మైదాన ప్రాంతాలకు మారుతుంది. ఇండో ఆర్యనులు భారత ఉపఖండంలో వలసలు ఏర్పరచుకోవడం ప్రారంభంకాగానే ఇనుము దేశంలో ప్రవేశించింది. ప్రస్తుతం లభిస్తున్న మొట్టమొదటి వాఙ్మయ గ్రంథాలన్నీ ఇండో ఆర్యన్లచేతనే రచించబడ్డాయి. ఋగ్వేదంలోని వివిధ రచనలు గంగానది మైదాన ప్రాంతంలోని వివిధ రచనలు, గంగానదీ మైదాన ప్రాంతంలోని ఆది ఆర్యుల జీవితం గురించి ముఖ్యమైన సమాచారాలను అందిస్తున్నాయి. ఇటీవలి తవ్వకాలలో లభించిన పురావస్తు శాస్త్ర సాక్ష్యాలు కూడా ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. క్రీ.పూ. 1500 సంవత్సరాల నుండి దాదాపు ఒక సహస్రాబ్దం పాటు ఇండో ఆర్యన్లు తూర్పు దిశగా వలసలు వెళ్లారన్న విషయం మనం గమనించాల్సి ఉంది. అందువల్లనే ప్రాచీన కాలంలోని రాజ్యాలన్నీ గంగానది మైదాన మధ్య ప్రాంతంలోనే వర్థిల్లాయి.

ఈ భాగంలో మనం అయోయుగం బారతదేశంలో ఎలా ఆవిర్భవించి ఉపఖండంలో వ్యాపించిందో పరిశీలిద్దాం. అయో యుగపు మొట్టమొదటి నగర సమాజాలన్నీ ఈ ప్రాంతంలోనే విలసిల్లాయి. అయితే ఇనుము ఉపయోగం దక్షిణ భారతదేశానికి కూడా వ్యాపించిన విషయం మనం గమనించాలి. ఈ అధ్యయనానికి కావలసిన సమాచారం మనకు భిన్న సాక్ష్యాధారాల ద్వారా లభిస్తుంది. వీటిలో వాఙ్మయ గ్రంథాలే ఎక్కువ సమాచారాన్ని అందిస్తున్నాయి.

మొట్టమొదటి మత గ్రంథాలైన ఋగ్వేదం, ఉపనిషత్తులు, బౌద్ధ సాహిత్యం, ధర్మశాస్త్రాలు, సంగమ సాహిత్యం, అశోకుడి శాసనాలు మొదలైన వాటినన్నింటిని ఈ యుగపు సాహిత్య కృషిగా భావించవచ్చు. పురావస్తు శాస్త్ర రంగంలో ఇటీవల లభించిన సమాచారం ఆర్యుల జీవితాలను గురించి తెలియజేస్తున్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

(1) భారతదేశంలో తొలి ఆర్యుల జీవన విధానానికి సంబంధించిన తగు సమాచారాన్నిచ్చే గ్రంథాలు, సాక్ష్యాధారాలు పేర్కొనండి.

(అ) ఋగ్వేదం, పురావస్తు సాక్ష్యాధారాలు.

(ఆ) సామవేదం, పురావస్తు సాక్ష్యాధారాలు

(ఇ) అర్థశాస్త్ర (కౌటిల్యుని అర్థశాస్త్ర)

(2) భారతదేశంలో ఇనుప యుగ నాగరికతకు చెందిన ప్రధాన సాహిత్య గ్రంథాలు / కృషి పేర్కొనండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

## 7.2 ఇనుప నాగరికత: రెండు ప్రధాన దశలు

అయోయుగంలో జరిగిన ముఖ్య విషయాలను పరిశీలిద్దాం. ఇవి సాంకేతిక రంగంలో వచ్చిన మార్పులకు ప్రత్యక్ష ఫలితాలు. ఒకే భాగంలో ఈ విషయాలన్నింటినీ కూలంకషంగా చర్చించడం సాధ్యమైన విషయం కాదు. అయితే ఈ యుగంలో జరిగిన ప్రధాన సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులను రెండు దశలుగా విభజించి పరిశీలించవచ్చు.

**A.** ఇనుము ఉపయోగం పరిమితంగా ఉన్న దశ: ఈ దశ పశుపాలన అర్థవ్యవసాయ లక్షణాలు గల ఆర్థిక వ్యవస్థ. ఈ దశలో సంచార జీవనం ప్రధానం అన్న విషయాన్ని సాహిత్యం, పురావస్తు శాస్త్ర నిక్షేపాలు సమర్థిస్తున్నాయి. ఈ విధమైన ఆర్థిక వ్యవస్థ పంజాబు ప్రాంతంలోనూ, ఎగువ గంగా, యమున మైదానాల్లోనూ కేంద్రీకరింపబడింది. ఈ దశ క్రీ.పూ. 1200-700 సంవత్సరాల కాలంలో ఉంది.

**B.** ఇనుము ఉపయోగం బాగావ్యాప్తి చెందిన రెండో దశ: ఈ దశలో వ్యవసాయం బాగా వ్యాప్తిచెంది నగర ఆర్థిక వ్యవస్థ ఆవిర్భవించింది. ఈ దశలో తూర్పు భారతదేశంలోని ఉత్తరప్రదేశ్, బీహారు ప్రాంతాలకు విస్తరణ జరిగింది. ప్రజాజీవనం స్థిరత్వదశ నందుకుంది. క్రీ.పూ. 700-400 సంవత్సరాల ప్రాంతపు అనేక నగరాల వర్ణన మనకు ప్రధానంగా బౌద్ధ సాహిత్యంలో కనబడుతుంది.

### 7.2.1 మొదటిదశ

ఆర్యులు భారతదేశానికి అర్ధసంచార ప్రజలుగా ప్రవేశించారు. వారిది వ్యవసాయం, పశుపాలన సమ్మిళితమైవున్న ఆర్థిక వ్యవస్థ. వీరు పంజాబు ప్రాంతంలో స్థిరపడినప్పుడు ఇండో ఆర్యన్ తెగల మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. పశుపాలన ప్రధానవృత్తి అయినందున, పశువులే వారి ముఖ్య ఆర్థిక సంపద. పశువులే యుద్ధాలకు ప్రధాన కారణాలు కూడా. వ్యవసాయ పద్ధతులు తెలిసినప్పటికీ ఈ దశలో బహుశా భూమిపై అందరికీ సమిష్టి యాజమాన్యం ఉండి ఉంటుంది.

మొట్టమొదటి ఇండో ఆర్యన్‌లు పశుపాలకులైనందువల్ల ఈ దశలో రాజ్యం లాంటి రాజకీయ వ్యవస్థ ఏదీ ఏర్పడలేదు. రాజత్వం తెగలకు సంబంధించిన సంస్థ గనుక రాజ్యాధికారం తెగ సభ్యులచేత ఏర్పాటు చేయబడిన సభలకు చెందివుండేది. తెగ సభ్యుల మధ్య సంబంధాలు, రక్తసంబంధం ప్రధాన ప్రాతిపదికగా తెగలు వివిధ గోత్రాలుగా విభజింపబడి ఉండేవి. ఇలాంటి వ్యవస్థలో సమాజం పితృస్వామిక కుటుంబంలా ఉండేది. ఋగ్వేదంలో పేర్కొనబడ్డ దేవతలందరూ మగవారే అయినందువల్ల దానిని పురుషాధిక్య సమాజంగా భావించవచ్చు. కుటుంబాలు, ప్రజలందరూ కలసి నిర్వర్తించే యజ్ఞయాగాదులు ఋగ్వేదంలో వివరించబడ్డాయి.

అంతర్వేది ప్రాంతం (గంగా, యమునా నదుల మధ్యప్రదేశం)లోనే ప్రప్రథమంగా ఇనుము ఉపయోగించిన సమాచారం లభించింది. అత్రాంజికేద, హస్తినాపుర ప్రదేశాలలో జరిపిన త్రవ్వకాలలో ఇనుము విస్తారంగా ఉపయోగింపబడిన ఆయుధాలు లభించాయి. ఆనాటి వాఙ్మయంలో కూడా నల్లలోహమైన శ్యాలు అయస్ ప్రసక్తి లభిస్తుంది. గంగా మైదానంలోకి ప్రవేశించిన ఈ సాంకేతిక విజ్ఞానంతో ముడిపడి, పాదార్థిక సంస్కృతి రంగులద్దిన బూడిద వర్ణపు పాత్రలు అనబడే పురావస్తు సంస్కృతిద్వారా మనకు తెలుస్తున్నది. పురావస్తు అవశేషాలుగా దొరికిన కుండలు, గృహ నిర్మాణాలు, పెంపుడు జంతువులు అస్థిపంజరాలు మొదలైనవి ఈ ప్రాంతాలలోని ఇండో ఆర్యన్‌లు సంచార జాతులు కారన్న అభిప్రాయం కలిగిస్తాయి. వ్యవసాయ విస్తరణ అంతకుముందు ఏర్పడ్డ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచింది. దొరికిన ఇనుప వస్తువులలో ఆయుధాలే ఎక్కువగా ఉండటాన్ని బట్టి వివిధ తెగల మధ్య యుద్ధాలు జరిగాయనీ, వ్యవసాయాభివృద్ధి మందకొడిగా సాగివుండవచ్చునీ భావించవీలున్నది. అయినప్పటికీ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన పై మార్పులు సాధారణ ప్రజాజీవనంపై ప్రగాఢ ప్రభావాన్ని కలుగజేశాయి. మొదటిసారిగా వైదిక వాఙ్మయంలో లోహకారులు, కుమ్మరులు, వడ్రంగులు, నేతపనివారు, చర్మకారులు, ఆభరణాలు చేసేవారు మొదలైన వారిని గురించి ప్రస్తావన ఉంది. ఈ వృత్తులు వృద్ధికావటంవల్ల వర్తక వాణిజ్యాల ప్రారంభం బీజరూపంలో జరిగివుండాలి. ఈ దశలోనే సామాజిక వ్యవస్థ మూడు లేక నాలుగు వర్ణాలుగా వర్గీకరించబడింది. మత వ్యవహారాలలో బ్రాహ్మణులకు గౌరవస్థానం లభించింది. క్షత్రియులు యుద్ధవీరులుగా గుర్తింపు పొందారు. వైశ్యులు వ్యవసాయ వ్యాపారాలలో నిమగ్నులయ్యారు. శూద్రులు ఉన్నత వర్ణాల వారికి సేవలు చేసేవారుగా నిర్ణయింపబడ్డారు. సామాజిక వర్గీకరణతో సామాజిక నియమాలు, పరిమితులు వ్యవస్థీకృతమై ఆదిలోని తెగల ఆచార సంప్రదాయాలను తుడిచివేశాయి.

BRAOU

రాజకీయ రంగంలో రాజరికం భౌగోళిక రాజ్యస్వరూపాన్ని సంతరించుకుంది. పురావస్తు శాస్త్ర సాక్ష్యాలు, వాఙ్మయం ఈ విషయాన్ని సమర్థిస్తున్నాయి. కురు, పాంచాల, కోసల, కాశీ మొదలైన రాజ్యాల ప్రసక్తి ఆనాటి వాఙ్మయంలో కనిపిస్తున్నది. ఈ రాజ్యాలలో రాజుకు పన్నుల రూపంలో ఆదాయం లభించేది. పురోహితుడు, కోశాధికారి (సంగ్రహీత) లాంటి అధికారులు, ఇతర ఉద్యోగులు రాజుకు పరిపాలనలో సహాయపడేవారు. అందువల్ల స్వాభావికంగానే తెగలకు చెందిన "సభ" అధికారాలు తగ్గి తెరమరుగయ్యాయి. ఇండో ఆర్యనుల మతం వ్యవస్థీకృతం గాబడింది. యజ్ఞయాగాదుల సంఖ్య పెరగటమేగాక వాటికి సంబంధించిన సాంగ్యాల విస్తృతి పెరిగింది. ఫలితంగా మత వ్యవహారాలలో గుత్తాధిపతులుగా పురోహితుల ప్రాధాన్యం పెరిగింది. బ్రాహ్మణులు రాజులకు దగ్గరై వారితో అశ్వమేధ యాగాలు, రాజసూయ యాగాలు చేయిస్తూ ఉండేవారు. మత వ్యవహారాలలో యజ్ఞయాగాది క్రతువుల సంఖ్య పెరగటంతో మత వ్యవహారాలు సంక్లిష్టతను సంతరించుకొన్నాయి. సామాన్య ప్రజలకు మతం ఖర్చుతో కూడుకొన్నదై దాన్ని అనుసరించడం కష్టమైంది. అందువల్లనే వైదికమతం లోపలనే దానిపట్ల వ్యతిరేకత ఏర్పడినట్లు కనబడుతుంది. ఈ సంగతిని మనం ఉపనిషత్ గ్రంథాలలో పరికించవచ్చు. ఉపనిషత్తులు తాత్విక సూత్రగ్రంథాలు. వాటిలో పూజా సంబంధమైన మంత్రతంత్రాలకు చోటు లేదు. వైదిక సాంప్రదాయాలలో వచ్చిన ఈ మార్పులను పరిశీలించిన మనం గంగానది మైదాన ప్రాంతాలలోని ఇండో ఆర్యన్ల చరిత్రలోని రెండవ దశను పరిశీలిద్దాం.

### 7.2.2 రెండవదశ

క్రీ.పూ. 700 సంవత్సరాల ప్రాంతంలో తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ఇనుము విస్తృతంగా ఉపయోగించటంవల్ల ప్రజల ఆర్థిక జీవనంలో బాగా మార్పులు సంభవించాయి. ఇనుము తయారు చేయడంలో నూతన పద్ధతులు ప్రవేశపెట్టబడి వ్యాప్తి చెందాయి. సైనిక అవసరాలేగాక, ఇతర పనులకు అవసరమయ్యే పనిముట్లు భారీ ఎత్తున తయారుచేయటంలో ఇనుమును వాడినట్లు పురావస్తు శాస్త్ర సమాచారం తెలియజేస్తుంది. ఇనుము నాగలి, కర్రలూ, ఇతర సాధనాలు విరివిగా వాడుకలోకి వచ్చాయి. భారీ ఎత్తున వ్యవసాయం విస్తరించే ముందు

గంగానదీ మైదాన ప్రాంతంలోని దట్టమైన అడవులను నరికి భూమిని చదును చేయాల్సి వచ్చింది. ఇవన్నీ వ్యవసాయ ఉత్పత్తులు అధికం కావడానికి దారితీశాయి. మిగులు ఉత్పత్తులు ఎక్కువ కావటం వర్తక వాణిజ్యాలకు దారితీసింది. వ్యాపారాభివృద్ధి వివిధ రకాల మార్కెటు కేంద్రాల ఆవిర్భావానికి దారితీసి, నగరాలు వెలిశాయి. క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో చంప రాజగృహం బీహారులోని వైశాలి, సాకేత, ఉత్తర ప్రదేశ్‌లోని కౌశాంబి, బెనారస్, శ్రావస్థి నగరాల ప్రసక్తి బౌద్ధ జైన గ్రంథాలలో ఉంది.

ఈ కాలపు పురావస్తు శాస్త్ర సంస్కృతులను ఉత్తరాది నల్లని నున్నని పాత్రల దశగా (ఇది గంగానది మైదాన ప్రాంతాల మృణ్మయ పాత్రల ప్రత్యేకత) వర్ణించబడిన నగరాలన్నీ ఈ కాలంలో సౌభాగ్యాన్ని సంతరించుకున్నట్లు ఇవి తెలుపుతాయి. ఆనాటి నగరాల్లో ప్రజాజీవన వర్ణనం మనకు బౌద్ధ వాఙ్మయం ద్వారా తెలియ వస్తుంది. ఈ దశలో ఉత్తర భారతం, ఉత్తర దక్కను ప్రాంతాల మధ్యధరా సముద్ర ప్రాంతానికి భూమార్గాన వాణిజ్యం పెంపొందింది. ఆనాటి వాణిజ్య వస్తువులలో వస్త్రాలు, అశ్వాలు, అలంకరించిన జాడీలు, ఇతర విలాస వస్తువులు ప్రముఖమైనవి. వర్తకులు ఈ యుగంలో రంధ్రాల నాణేలు వాడేవారు. నగరాలు వాణిజ్యం, ద్రవ్య ఆర్థిక వ్యవస్థల వృద్ధి అంతకు ముందు దశలో ప్రారంభమైన వివిధ వృత్తుల లలితకళల అభివృద్ధికి దోహదం చేసింది. బౌద్ధ వాఙ్మయంలోని వర్ణనలలో వివిధ వృత్తుల సంఖ్య అధికమైనట్లు తెలియవస్తుంది. వీరిలో కమ్మరులు, కుమ్మరులు, శకటాలు చేసేవారు, స్వర్ణకారులు, పూలదండలు అల్లేవారు ముఖ్యమైన వారు. వస్తువుల ఉత్పత్తిలో ప్రత్యేకీకరణ ప్రవేశించింది. వివిధ వృత్తుల వారు సంఘాలుగా ఏర్పడిన సందర్భాలు అనేకంగా ప్రస్తావించబడ్డాయి. సంఘాలకు అధ్యక్షులు ఉండేవారు.

వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ విస్తరణ, నగర ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత చెందటం సమాజంపై ప్రగాఢ ప్రభావాన్ని కలుగజేశాయి. గ్రామీణ ప్రాంతాలలో సంపన్న భూస్వాములు (గణపతులు) నగరాలలో సంపన్న వర్తకులు (సేఠీలు) ఆవిర్భవించారు. పైరెండు సామాజిక బృందాల ఆవిర్భావంవల్ల ఆనాటి సామాజిక వ్యవస్థలో అసమానతలు మరంత చోటుచేసుకున్నాయి. ప్రాచీన తెగలలో ఏర్పడి ఉన్న సమానత్వ భావాలు పూర్తిగా అంతరించిపోయాయి. వైదిక ధర్మశాస్త్రాలు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలను రెండు సార్లు జన్మించిన ద్విజులుగా పేర్కొంటూ అనేక సామాజిక, ఆర్థిక, శాసనపరమైన హక్కులు వారికి కట్టబెట్టాయి. విస్తరించిన వ్యవసాయ వ్యవహారాలకు కార్మికులైన శూద్రవర్గం అధమస్థానానికి పోయింది.

సంచార, అర్ధసంచార జీవన స్థితిగతుల నుండి మార్పు చెందిన ఆర్థిక వ్యవస్థలవల్ల పట్టణాలు రాజకీయ కేంద్రాలుగా పెద్ద పెద్ద రాజ్యాలు ఆవిర్భవించాయి. వాఙ్మయ గ్రంథాలలో క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో 17 రాజ్యాలు భారతదేశంలో నెలకొని ఉన్నట్లుగా ప్రస్తావించబడింది. వీటిలో కాశీ, కోసల, మగధ, విజ్జి సమాఖ్య బహుళ ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. ఈ రాజ్యాల మధ్య అనేక రాజకీయ వివాదాలుచెలరేగి చిట్టచివరకు భారతదేశంలో ప్రబలమైన కేంద్రీకృత రాజకీయ శక్తిగా మగధరాజ్యం ఆవిర్భవించింది. ఆనాటి రాజకీయ వ్యవస్థ ప్రధానంగా రాజరికమే. హిమాలయ ప్రాంతంలో మాత్రం కొన్ని రాజ్యాలలో తెగ రాజకీయ వ్యవస్థలు నెలకొని ఉన్నాయి.

ఆవిర్భవించిన రాజరికపు వ్యవస్థలో భూమిపై విధించబడిన పన్ను గణనీయమైన, శాశ్వతమైన ఆదాయంగా ఉంటుండేది. బలి అనబడు కప్పంతో పాటుగా భాగ, కర మొదలైన కొత్త పన్నులు కూడా రాజ్యకోశానికి చేరుతుండేవి. రాజుకు బాసటగా సైనిక యంత్రాంగం, పన్నులు వసూలుచేసే అధికార వర్గాలు నెలకొని ఉండేవి. ఇవన్నీ స్థానిక పరిపాలనా వ్యవస్థల ఆధారంగా ఏర్పడ్డ విశాల రాజ్య వ్యవస్థలోని వివిధ భాగాలు. గ్రామాల ప్రాతిపదికగానే రాజ్యవ్యవస్థ ఏర్పాటు గాబడింది. పురోహితుడుకాక, సేనాపతి, భాగదుగ, అనే పన్నులు వసూలు చేసే అధికారి మొదలైనవారు న్యాయవ్యవస్థతో సంబంధం కలిగి యుండేవారు. వైదిక ధర్మగ్రంథాలలో అనేక కొత్త కొత్త మండలాల ఏర్పాటు వర్ణించబడింది. ఇవి సమాజంలోని ఉన్నత వర్గాల వారితో ఏర్పడి పౌర, నేర, న్యాయ వ్యవహారాల స్వభావాలను నిర్ణయిస్తుండేవి. సారవంతమైన గంగానది మైదాన ప్రాంతాలలోనే రాజరికపు ప్రభుత్వ వ్యవస్థలు అవతరించాయి. హిమాలయ పర్వత ప్రాంతాలలో గణరాజ్య వ్యవస్థలు ఏర్పడ్డాయి. గణ రాజ్యాలు కార్పొరేటు రాజ్యస్వభావం కలిగి ఉండేవి. అనగా తెగల ప్రతినిధులతోనూ కుటుంబ పెద్దలతోనూ ఏర్పాటైన "సభ" రాజ్య వ్యవహారాలను పర్యవేక్షిస్తుండేది. సభలలో శిష్టవర్గాల కుటుంబ పెద్దలు ప్రముఖ సభ్యులుగా ఉండేవారు గనుక ఆ అల్ప సంఖ్యాకులే పెత్తనం నిర్వహిస్తుండేవారు గణ రాజ్యపు సభాపతికి

BRAOU

రాజబిరుదు ఉండేది. రాజ్యాధినేతగా సేనాపతి వ్యవహరించేవారు. ఈ రాజ్యాల రాజకీయ నిర్మాణంలో సైనిక వర్గాల ప్రాధాన్యం కొట్టవచ్చినట్లు కనిపించేది. బౌద్ధ, జైనమతాచార్యులైన బుద్ధుడు, మహావీరుడు ఇలాంటి గణ రాజ్యాలకు చెందినవారే.

మితిమీరిన పూజా విధానాలతోను, యజ్ఞయాగాది క్రతువులతోను కూడుకున్న వేద సంప్రదాయానికి వ్యతిరేకంగా మతోద్యమాలు ప్రారంభం కావటాన్ని క్రీ.పూ. ఆరవ శతాబ్దపు అత్యంత ప్రముఖ లక్షణంగా పేర్కొనవచ్చు. ప్రఖ్యాతి గాంచిన బుద్ధుడు, మహావీరులతో బాటుగా వెలసిన వివిధ వైదిక మత వ్యతిరేక ప్రచారకుల ప్రసక్తి కూడా మనకు కనిపిస్తుంది. వారే లోకాయుత, అజ్జీవిక మత శాఖల స్థాపకులు. వివిధ నూతన మత శాఖల ఆవిర్భావానికి కొత్తగా వెలసిన సామాజిక ఆర్థిక జీవన లక్షణాలను ప్రధాన కారణాలుగా భావించేవారు కూడా ఉన్నారు. ఈ లక్షణాలు వేదమతంతోనూ, సాంప్రదాయాలతోను వివాదం పడ్డాయి. కొత్త ఆర్థిక వ్యవస్థలో బాగుపడిన వివిధ సామాజిక బృందాలు స్వాతంత్ర్యాన్ని కోరాయి. బౌద్ధ, జైన మత బోధనలలో నూతన ఆర్థిక వ్యవస్థ స్వభావాలు స్థానం కల్పించుకొన్నాయి. బౌద్ధ, జైన మతాల బిక్షువులు బహిరంగ స్థలాలో భుజించడాన్ని కాని, నగరంలోని ఇతర వర్గాల ప్రజలతో కలిసిమెలసి ఉండడాన్ని కాని నిషేధించకపోవడం ఇందుకు ఉదాహరణలుగా పేర్కోవచ్చు. అవి వర్ణవ్యవస్థ రద్దును కోరలేదు గాని కింది వర్గాల వారిని సాను భూతితో చూశాయి. కొత్తగా పైకి వచ్చిన గ్రామీణ నగర శ్రేష్ట వర్గాల వారి నుండియే బౌద్ధ, జైన మతాలకు మంచి ఆదరణ లభించింది. బౌద్ధ, జైన మతాలవారు పశువులను చంపకూడదని అహింసా మార్గాన్ని ప్రవేశ పెడుతూ వ్యవసాయాభివృద్ధి బాగా ప్రోత్సహించారు. వారు సమకాలీన ప్రపంచపు వ్యవసాయ అవసరాలను బాగా అవగాహన చేసుకున్నారు. అహింసా సిద్ధాంతం వ్యాపార వర్గాల వారికి బాగా నచ్చింది. వేద వాఙ్మయ ధర్మశాస్త్రాలు వ్యవసాయ వ్యాపార వర్గాల వారికి తృతీయస్థానం కల్పించాయి. బౌద్ధ, జైన మతాలు ప్రజలకు తాత్విక బోధనలు చేస్తూ, నైతిక జీవితానికీ, మోక్ష మార్గాలకు ప్రత్యామ్నాయ పద్ధతులను సూచించాయి.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

BRAOU

(1) భారతదేశంలో తొలిసారి ఇనుము ఎక్కడ వాడబడిందో వివరించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

(2) భారత దేశంలో ఇనుపయుగం రెండవ దశలో విలసిల్లిన ప్రధాన పట్టణాలు/నగరాలను పేర్కొనండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 7.3 భారతదేశంలో ఇనుపయుగ నాగరికత విలసిల్లడం

ఇంతవరకు ఉత్తర భారతదేశంలో క్రీ.పూ. శతాబ్దాలలోని సాంకేతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ మత జీవన స్వభావాలను పరిశీలించటం జరిగింది. సంచార, తెగ, పశుపాలక జీవనం నుండి స్థిరమైన వ్యవసాయ జీవనం క్రమంగా ఏర్పడటాన్ని మనం గమనించాం. ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం ప్రాతిపదికగా ప్రాచీన భారతంలో రాజ్యాలు అవతరించాయి. తొలి అయోయుగ నాగరికత భారతదేశంలో క్రీ.పూ. 321 ప్రాంతంలో స్థాపించ బడిన మౌర్యసామ్రాజ్యంతో పరాకాష్టకు చేరుకుంది. అప్పటికే మగధ రాజ్యం రాజకీయ వ్యవహారాలకు కేంద్రంగా ఆవిర్భావం పొందింది. వ్యవసాయానికి అనువైన దిగువ గంగానది మైదానాన్ని నియంత్రించే భౌగోళిక పరిస్థితిలో మగధరాజ్యం ఏర్పాటైంది. ఆ ప్రాంతాలలో లభించే రాగి, ఇనుము ముడి ఖనిజాల నిక్షేపాలపై మగధ రాజ్యం పెత్తనం చేసింది. క్రమంగా మగధ రాజ్యం దాదాపు ఉత్తర భారతమంతటికీ, దక్షిణ భారతంలో కొన్ని ప్రాంతాలకు విస్తరించి సామ్రాజ్య రూపాన్ని సంతరించుకుంది.

చంద్రగుప్తుడు, అశోకుడు మౌర్య వంశానికి చెందిన శక్తి సంపన్నమైన ప్రముఖ రాజులు. వారిరువురు కేంద్రీకృతమైన మహాసామ్రాజ్య వ్యవస్థను ఏర్పరిచారు. దాని సైనిక సామర్థ్యం పేరెన్నికగన్నది. అశోకుడు కొత్త ధర్మ సిద్ధాంతాన్ని ప్రబోధించినప్పటికీ, చాలా వ్యవస్థీకృతమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దాడు. ఆ యంత్రాంగానికి దృఢమైన వ్యవసాయ ప్రాతిపదిక ఉండేది. దాని ద్వారా రాజ్యానికి తగినంత భూమి శిస్తు వచ్చేది. పాలనా యంత్రాంగమంతా రకరకాల పన్నుల వసూలుకు అనుగుణంగానే ఉండేది. అధికార వర్గం సైన్యం ప్రభుత్వ ప్రధానాంశాలుగా ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. ప్రభుత్వాధికారుల జీతాలు నగదు రూపంలో చెల్లించబడేవి. వ్యాపార వాణిజ్య వ్యవహారాలపై కూడా అధికారులు నియంత్రణను అమలుజరిపేవారు. ఉత్పత్తికి సంబంధించి వివిధ రంగాలపై ప్రభుత్వం గుత్తాధిపత్యాన్ని నిర్వహించేది. వ్యక్తిగత చొరవకు తగిన స్థానంలేదు. మౌర్యపాలనా వ్యవస్థ వివిధ ప్రభుత్వ శాఖల వ్యవస్థీకరణకు మంచి ఉదాహరణ. ప్రభుత్వ వ్యవస్థ సామర్థ్యానికి పరిణతి చెందిన పాలనా వ్యవస్థా, గూఢచార వ్యవస్థా కారణాలుగా ఉండేవి.

విస్తృత మౌర్య సామ్రాజ్యంలో భిన్న సామాజిక, ఆర్థిక వర్గాలు, భిన్న మతశాఖలు, భావాలు సంప్రదాయాలు ఉంటూ ఉండేవి. వివిధ వర్గాల విశ్వాసాలమధ్య ఘర్షణలేదని భావించటం సమంజసంకాదు. నిజానికి అలాంటి ఘర్షణ ఉన్నందువల్లనే అశోకుడు ధర్మసిద్ధాంతాన్ని ప్రబోధించాడని మనం అర్థంచేసుకోవాల్సి ఉంది. సామ్రాజ్యంలోని వివిధ వర్గాల మధ్య ఉన్న సంకుచిత సామాజిక ఉద్రిక్తతలను తగ్గించి సామరస్య పూర్వక సంబంధాలు నెలకొల్పటమే అశోకుని ప్రధాన ఉద్దేశం. అశోకుని ధర్మ సిద్ధాంతంలో అహింసా భావనలతో పాటుగా సామాజిక సంక్షేమ కార్యక్రమాల ప్రసక్తిగూడా ఉంది. అశోకుని పరిపాలన అంతంకావడానికి ముందు సామ్రాజ్యంపై ఆయనకు గల పట్టు సడలి, బలహీనపడింది.

BRAOU

భారతదేశంలో మొదటుగా ఆవిర్భవించిన సామ్రాజ్య క్షీణతకు అనేకమైన కారణాలున్నాయి. సామ్రాజ్యపు ఆదాయం సన్నగిల్లిపోవటం అన్నిటికన్నా ప్రధానమైన కారణంగా పేర్కొనవచ్చు.

మౌర్య సామ్రాజ్య పతనంతో ముగిసిన 500 సంవత్సరాలలో భారతదేశంలో రాజకీయ, న్యాయ, సామాజిక ఆర్థిక జీవన విధానానికి గట్టి పునాదులు ఏర్పడ్డాయి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) కింద సూచించిన ఎవరి పాలనలో ఇనుపయుగ నాగరికత బాగా విలసిల్లింది.

(అ) గుప్తుల పాలన కాలం

(ఆ) మౌర్యుల పాలనకాలం

(ఇ) మొగలుల పాలన కాలం

(2) కింద పేర్కొన్న వాటిలో ఏది అశోకుని 'ధర్మ' (ధమ్మ) సిద్ధాంతానికి సంబంధించినది.

(అ) ఇది హింసను ప్రోత్సహించింది.

(ఆ) ఇది మత సిద్ధాంతాలను ప్రచారం చేసింది.

(ఇ) ఇది అహింస, సంఘసంక్షేమాన్ని ప్రచారం చేసింది.

## 7.4 సారాంశం

ఋగ్వేదంలోని వివిధ రచనలు నదీ పరివాహక ప్రాంతాలలోని ఆర్యుల జీవితం గురించి ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. ఇనుప యుగంనాటి పట్టణ వాసులు గంగానదీ ప్రాంతంలో ఉన్న దాఖలా లున్నవి. దక్షిణ భారత దేశంలోని కొన్ని ప్రాంతాలకు అది వ్యాపించింది. అత్రాంజికేద, హస్తినాపుర ప్రదేశాలలో జరిపిన త్రవ్వకాలలో ఇనుము విస్తారంగా ఉపయోగింపబడిన ఆధారాలు లభించాయి. దొరికిన ఇనుము వస్తువులలో ఆయుధాలే ఎక్కువగా ఉండటాన్ని బట్టి వివిధ తెగలమధ్య యుద్ధాలు జరిగాయనీ, వ్యవసాయాభివృద్ధి మంద కొండిగా సాగివుండవచ్చనీ భావించవలసివున్నది. రాజకీయ రంగంలో రాచరికం భౌగోళిక రాజ్యస్వరూపాన్ని సంత రించుకుంది. కురు, పాంచాల, కోసల, కాశీ మొదలైన రాజ్యాలు విలసిల్లినవి. రాజుకు పన్నుల రూపంలో ఆదాయం లభించేది పురోహితుడు, కోశాధికారి, ఇతర ఉద్యోగులు రాజుకు పాలనలో సహాయపడేవారు. యజ్ఞయాగాది క్రతువులు చేయిస్తుండే వారు. అశ్వమేధయాగం, రాజసూయయాగం అందులో కొన్ని.

రెండవ దశలో ఇనుమును సైనిక అవసరాలకేగాక, ఇతర వ్యవసాయ పనులకవసరమయ్యే పనిముట్లు తయారు చేయటంలో కూడా వాడారు. మిగులు ఉత్పత్తులు ఎక్కువ కావటం వలన వర్తక వాణిజ్యాలు ఎక్కువైనవి. వ్యవసాయ ఆర్థిక విస్తరణ, నగర వ్యవస్థ పటిష్టత రెండు రకాల వర్గాల ప్రజలను ఏర్పాటు చేశాయి. గ్రామాలలో సంపన్న భూస్వాములు, నగరాలలో సంపన్న వర్తకులు ఆవిర్భవించారు.

మితిమీరిన పూజా విధానాలతోను, యజ్ఞయాగాది క్రతువులతోను కూడుకున్న వేద సంప్రదాయానికి వ్యతిరేకంగా మతోద్యమాలు ప్రారంభమయ్యాయి.

BRAOU

## 7.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) (అ) ఋగ్వేదం, పురావస్తు సాక్ష్యాధారాలు

(2) ఇనుపయుగ నాగరికత సాహిత్య విజయాలు:

(అ) వేదాలు, ఉపనిషత్తులు

(ఆ) బుద్ధమత సాహిత్యం, ధర్మశాస్త్రాలు

(ఇ) సంగమ సాహిత్యం

(ఈ) అశోక చక్రవర్తి శిలాశాసనాలు

అనేవి ఈ యుగానికి చెందిన ప్రధాన సాహిత్య కృషి లేదా విజయాలు.

అభ్యాసం 2

(1) జవాబుకోసం 7.2.1 మూడవ పేరా చూడండి

(2) ఇనుపయుగంలో వెలసిన ప్రధాన పట్టణాలు:

చంపా, రాజగృహ, వైశాలి, సాకేత్, కౌసుంభి శ్రావస్తి.

అభ్యాసం 3

(1) (అ) మౌర్యుల పాలన

(2) ఇది అహింసా, సంఘ సంక్షేమాన్ని బోధించింది.

## 7.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటికి సుమారు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. అయోయుగ (ఇనుప యుగ) శాస్త్ర విజ్ఞాన వ్యాప్తివల్ల భారతదేశంలో సంభవించిన ఆర్థిక రాజకీయ మార్పులను సంక్షిప్తంగా సమీక్షించండి.
2. భారతదేశంలో అయోయుగ కాలంలో రాజరిక, రిపబ్లికన్ ప్రభుత్వాల ముఖ్య లక్షణాలను చర్చించండి.
3. "ఆరవ శతాబ్దంలో వివిధ నూతన మతోద్యమాల ఆవిర్భావానికి, కొత్తగా వెలసిన సామాజిక ఆర్థిక జీవన లక్షణాలు ప్రధాన కారణాలు" - వ్యాఖ్యానించండి.
4. మౌర్యుల సామ్రాజ్య వ్యవస్థని గురించి క్లుప్తంగా వివరించండి.

II. ఈ క్రింది వాటికి సుమారు 10 పంక్తులలో జవాబు రాయండి.

1. ఆరవ శతాబ్ద మహాజన పదాలలో ముఖ్యమైనవి పేర్కొనండి.
2. ప్రాచీన భారతదేశంలో రాజ్యం వసూలుచేసే ముఖ్య పన్నులు ఏవి.
3. ఇనుప యుగ నాగరికత అభివృద్ధి దశలను వివరించండి.
4. అశోక చక్రవర్తి ధర్మ సిద్ధాంతం గురించి వ్రాయండి.

BRAOU

రచన డా. (శ్రీమతి) అలోకా పరాషర్ సేన్.

# భాగం-8: మధ్యయుగాలకు పరివర్తన

విషయక్రమం

8.0 ఉద్దేశాలు

8.1 పరిచయం

8.2 మధ్యయుగాల కాలనిర్ణయం

8.3 మధ్యయుగాలకు పరివర్తన

8.3.1 యూరోపులో

8.3.2 పశ్చిమ ఆసియాలో

8.3.3 భారతదేశంలో

8.3.4 చైనాలో

8.4 సారాంశం

8.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

8.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 8.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- చరిత్రలో వివిధ కాలాలను గుర్తించడంలో గల సమస్యలను తెలుసుకోగలుగుతారు.
- ఐరోపా, పశ్చిమ ఆసియా, ఇండియా, చైనా దేశాలో మధ్యయుగాల పరివర్తనను వర్ణింపగలుగుతారు.

## 8.1 పరిచయం

ప్రాచీన యుగంలో మానవ సమాజాలు ఏ విధంగా ఆవిర్భవించి, నాగరికతలుగా రూపుదిద్దుకొన్నాయో, మనం ఇంతకుముందు భాగాలలో చర్చించాం. చరిత్రలో యుగాలను నిర్ధారించటం చాలా కష్టమైన పని. కాల క్రమ ప్రాతిపదికమీద వివిధ దేశాల, ప్రాంతాల చరిత్రను ప్రాచీన, మధ్య ఆధునిక యుగాలుగా వర్గీకరించటం కొంతవరకు సంప్రదాయం. ఇది యెలా చేస్తారు? యూరోపియన్ చరిత్రను అనుసరించి వివిధ దేశాల చరిత్రను వర్గీకరించటం జరుగుతున్నది. యూరోపియన్ చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలుగా విభజించటం మొత్తం మీద సరైనదే. భిన్న లక్షణాల ఆధారంగా ఈ మూడు యుగాలు నిర్ధారించటం జరిగింది. ఇతర దేశాల నాగరికతల పరిశీలనలో ఈ వర్గీకరణ సరైనది కానక్కరలేదు. యూరోపియన్ చరిత్ర అధ్యయనం, యూరోపియన్ చరిత్రకారుల ప్రభావాలవల్లనే ఇతర దేశాల చరిత్రను అలా వర్గీకరించటం సంప్రదాయమైపోయింది.

## 8.2 మధ్య యుగాల కాల నిర్ణయం

చారిత్రక పరిణామాల ఆరంభ దినాల కాల నిర్ణయం ఎంతటి సంక్లిష్ట విషయమో మనం ఇదివరకే గమనించాం. చారిత్రిక వ్యక్తి జననం, యుద్ధ ప్రారంభంలాంటి విషయాలలో సరైన ఆధారాలు లభించినప్పుడు

కాల నిర్ణయం చేయటం చాలా సులువైన పని. సుదీర్ఘకాలపరిధిలో మానవుడు లోహ సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకోవటం భిన్న భావాలతో ప్రభావాల లాంటి విషయాలతో కాల నిర్ణయం చేయటం చాలా కష్టమైన పని. అందుచేతనే యూరోపియన్ చరిత్రలో కూడా మధ్య యుగాల దశ నిర్ణయం, సమస్యగా పరిణమించింది. అయితే స్థూలంగా కాల నిర్ణయం చేయవచ్చు. మధ్యయుగాలు క్రీ.శ. అయిదవ శతాబ్ది ప్రాంతంలో ఆరంభమయ్యాయని అంగీకరించబడింది. ప్రాచీన, ఆధునిక చరిత్రలకు మధ్యగల కాలాన్నే మధ్యయుగాల దశగా పేర్కొనటం జరుగుతున్నది. యూరోపు ఖండంలో ప్రాచీన దశ గ్రీకు, రోమన్ నాగరికతలకు చెందినదన్న విషయం మీరు ఇంతకుముందు భాగంలో గ్రహించే ఉంటారు. క్రీ.శ. అయిదు, ఆరు శతాబ్దాల నాటికి రోమన్ సామ్రాజ్యం అంతరించిపోయింది. రోమన్ సామ్రాజ్య పతనం దాదాపు పూర్తి అయిన తరువాతనే మధ్యయుగాల దశ ఆరంభమైందన్న విషయం బాగా గుర్తుంచుకోవాలి. క్రీ.శ. 14వ శతాబ్దంలో ప్రారంభమైన నూతన పరిణామాలతో మధ్యయుగాల దశ అంతమైంది. నూతన భావాలు నూతన రాజకీయ వ్యవస్థలు, కొత్త ఆర్థిక శక్తులు నూతన పరిణామాలకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చును. క్రీ.శ. 14, 15 శతాబ్దాల నుండి ఆధునిక యూరోపియన్ చరిత్ర దశ ఆరంభమౌతుంది.

ఇతర నాగరికతల చరిత్రలో మధ్యయుగాల ఆరంభ అంత్యదినాలకు ఇదే విధమైన కాలక్రమం నిర్ణయించటం సమంజసమేనా? ఇంతకు ముందు యూరోపు చరిత్రలోని యుగ విభజన ఇతర ప్రాంతాలకు అన్వయించే విషయంలో తలెత్తిన సంశయాలను మనం గుర్తుంచుకోవలసివుంది. పశ్చిమాసియా (ఇప్పటి ఇరాన్, అరేబియా ద్వీపకల్పం, ఉత్తర ఆఫ్రికా, టర్కీ ప్రాంతాలు), భారతదేశ నాగరికతల విషయంలో మనం యూరోపియన్ చరిత్ర యుగ విభజనను అనుసరించవచ్చు. కాని తూర్పు ఆసియా (చైనా, జపాన్) నాగరికతల విషయంలో ఈ విధమైన యుగ విభజనను అనుసరించటం అంత సులువైన పనికాదు అయినప్పటికీ, ఇతర ప్రాంతాలలో మధ్యయుగాల నాడు సంభవించిన మార్పుల లాంటి సంఘటనలు ఈ ప్రాంతాలలో కూడా సంభవించటంవల్ల అదే యుగ విభజనను అనుసరించ వీలున్నది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

BRAOU

(1) మధ్యయుగాల క్షీణతకు దోహదం చేసిన పరిణామాలను వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

---

## 8.3 మధ్యయుగాలకు పరివర్తన

క్రీ.పూ. కొన్ని శతాబ్దాలనాడు రోమన్ సామ్రాజ్య ఆవిర్భావం ప్రారంభమై క్రీ.శ. ఒకటి, రెండు శతాబ్దాలలో అత్యున్నత శిఖరాలకు చేరుకొంది. రోమన్ సామ్రాజ్యం దక్షిణ యూరోపు, ఆగ్నేయ యూరోపు, ఈజిప్టు పాలస్తీనా మరి ఇతర ప్రాంతాలకు వ్యాప్తిచెందింది. రాజకీయ, న్యాయశాస్త్ర రంగాలలో అది అనేక విజయాలను సాధించింది. రోమన్ సామ్రాజ్య కాలంలోనే, రోమన్ నాగరికత అనేక మార్పులకు గురైంది. తొలిదినాల్లో

ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకుని ఎన్నుకునేవారు. క్రమంగా ప్రజాస్వామ్య పద్ధతి స్థానే నియంతృత్వం
చేటుచేసుకొని లాటిన్ భాషలో సీజరుగా పిలువబడే మహోన్నత వ్యక్తి అధికారంలోకి వచ్చాడు.

## 8.3.1 యూరోప్‌లో

కాలక్రమంలో రోమన్ చక్రవర్తుల అధికారాలు తగ్గటానికి అనేక కారణాలు దోహదం చేశాయి. రోమన్
స్మామ్రాజ్యంలో క్రైస్తవ మతం అధికారిక మతంగా ఆవిర్భవించిన విషయం మనం ఇదివరకే తెలుసుకొన్నాం.
క్రమంగా క్రైస్తవ చర్చి వ్యాప్తిచెందటంతో దాని అధికారాలు పెరిగి చక్రవర్తుల అధికారాలు తగ్గనారంభించాయి.
రోమన్ స్మామ్రాజ్య క్షీణతకు తూర్పు, మధ్య యూరోపులనుండి ఆటవిక తెగల దండయాత్రలను ప్రధాన కార
ణాలో ఒకటిగా పేర్కొనవచ్చు. అప్పటికీ ఆ ప్రాంతాలు రోమన్ స్మామ్రాజ్యపు అంతర్భాగాలుకావు. అనాగరిక
ఆటవిక తెగలవారు పశ్చిమ, దక్షిణ యూరోపు ప్రాంతాల పైకి దండయాత్రలు ప్రారంభించటంతో రోమన్
స్మామ్రాజ్య అధికారం క్షీణించనారంభించింది. దండయాత్రలు చేస్తూ వచ్చిన కొత్త తెగలవారు ఈ ప్రాంతాలలో
స్థిరనివాసాలు ఏర్పరచుకొన్నారు. ఈ విధంగా ఇక్కడికి కొత్తజాతులు వచ్చాయి. ఫలితంగా యూరోపియన్ నాగ
రికత సరిహద్దులు విస్తృతమయ్యాయి. నూతనంగా వచ్చిన ఆటవిక తెగల వారు నాగరికతాభివృద్ధి చెందిన
యూరోపియన్ ప్రాంతాల వారితో సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకొన్నారు. దీనివల్ల కొత్త భౌగోళిక ప్రాంతాలు
అందుబాటులోకి వచ్చి వ్యవసాయం బాగా అభివృద్ధి చెందనారంభించింది. ఆటవిక తెగల నాయకుల (అనగా
కొత్తగా చేర్చబడిన ప్రాంతాలలో ఏర్పడిన చిన్న చిన్న రాజులు) రోమన్ స్మామ్రాజ్యంలోని ప్రాంతాల చిన్న
రాజులు కొత్త భూములను వారి రక్త సంబంధితులకు, క్రింది సైనిక నాయకులకు రోమన్ కాథలిక్ మత
గురువులకు కూడా ధారాదత్తం చేశారు. ఈ విధంగా కొత్త భూములు సాగుబాటులోకి రావడమేగాక కొత్త భూయా
జమాన్య వ్యవస్థ ఫ్యూడల్ వ్యవస్థ ఆవిర్భవించింది. ముందు భాగాల్లో దీని గురించి విపులంగా తెలుసుకుంటాం.

## 8.3.2 పశ్చిమ ఆసియాలో

యూరోపులో మధ్య యుగాలు ప్రారంభం కావడంతో, ప్రపంచంలోని మరికొన్ని ప్రాంతాలలో కూడా
ప్రాచీన యుగాలు అంతరించాయన్న విషయం మనం ఇదివరకే తెలుసుకొన్నాం. పశ్చిమాసియా ప్రాంతాన్ని
ఇందుకు మనం ఉదాహరణగా చెప్పవచ్చు. పశ్చిమాసియాలోని చాలా ప్రాంతం రోమన్ స్మామ్రాజ్యంలో భాగంగా
ఉండేది. రోమన్ స్మామ్రాజ్య పతనంతో ఈ ప్రాంతాలలో కూడా కేంద్ర అధికారం క్షీణించటం ప్రారంభమైంది.
పాలస్తీనా, ఈజిప్టు మరికొన్ని ప్రాంతాలు రోమ్ నగరం నుండి, కాన్‌స్టాంటినోపిల్ నగరం నుండి కాని పాలిం
చటం కష్టతరమై పోయింది. ఈ ప్రాంతాలలో కూడా స్థానికంగా చిన్న చిన్న రాజులు స్వతంత్ర అధికారం
స్థాపించుకోవటం ప్రారంభించారు. ఈ కారణాలన్నింటికంటే ప్రధాన మైన విషయం ఇస్లాం మత వ్యాప్తి.
(ఇస్లాంనే మహమ్మదీయ మతంగాకూడా పిలుస్తుంటారు) ఈ మతం అరేబియాలో ఆవిర్భవించింది. మహమ్మదు
ప్రవక్త ఈ మతానికి స్థాపకుడు దయామయుడు. సర్వ సమర్థుడు అయిన భగవంతుడు ఒక్కడే అన్న ప్రాతి
పదికగా ఈ మతబోధ ప్రారంభమైంది. ఆ రోజుల్లో అరేబియాలో వివిధ దేవతల నారాధించే సంచారక, ఆట
విక తెగలుండే వారు. మహమ్మదు ప్రవక్త బోధనలు ఆ ప్రాంతంలోని ప్రజలను బాగా ప్రభావపరిచాయి.

పశ్చిమాసియాలో మధ్యయుగాల ఆవిర్భావాన్ని మరొకరకంగా కూడా పరిశీలించవచ్చు. ఈ దశలోనే ఈ
ప్రాంతంలోని ప్రజలు అరబ్బులుగా ప్రత్యేక గుర్తింపును పొందారు. ఈనాడు వీళ్లు అరబ్బులుగా మనకు పరి
చితులే. కాని యూరోపియన్ చరిత్రలోని ప్రాచీన యుగాలనాడు ఈ ప్రాంతాల ప్రజలు అరబ్బులుగా పిలువ
బడేవారు కారు. ఈజిప్టులో నివసించే వారిని ఈజిప్షియనులుగాను, ఈనాటి ఇరాక్ ప్రాచీన బాబిలోను ప్రాంతాల
ప్రజలను మెసపొటేమియన్లుగాను, అరేబియా ప్రాంతాల ప్రజలను బిడౌన్సుగాను పిలిచేవారు. అరేబియా మధ్య
ప్రాంతంలో ఇస్లాం మతం ఆవిర్భవించి, ఉత్తర ఆఫ్రికాలోని మధ్యధరా, అట్లాంటిక్ సముద్రతీరాలదాకా పశ్చి
మంగా వ్యాపించి, ఆ ప్రాంతాల ప్రజలందరి గుర్తింపు పొందేటట్లుగా దోహదపడింది.

ఇస్లాం మతవ్యాప్తి, శక్తివంతమైన ఇస్లామిక్ రాజ్యస్థాపనకు కూడా తోడ్పడింది. ఇంతకు ముందు రాజ
కీయంగా వ్యవస్థీకరింపబడిన పశ్చిమాసియా ప్రాంతం, రాజకీయ సమైక్యతను సంతరించుకొని శక్తివంతమైన
రాజ్యాలను ఉత్పన్నం చేసింది.

ఇస్లాం, క్రైస్తవ మతాలకు పోటీ ఏర్పడి ఘర్షణలు ప్రారంభంకావడాన్ని మధ్యయుగాల ఆవిర్భావపు
మరొక ముఖ్యలక్షణంగా భావించవచ్చు. ఈ రెండు మతాల మధ్యన దాదాపు ఎనిమిది వందల సంవత్సరాల
పాటు ఘర్షణలు కొనసాగాయి. పశ్చిమాసియాలోని శక్తివంతమైన ఇస్లామిక్ రాజ్యాలకు సమవుజ్జీగా శక్తివంతమైన

BRAOU

యూరోపియన్ క్రైస్తవ రాజ్యాలు మోహరించటంవల్లపోటీ తీవ్రస్థాయిని సంతరించుకుంది. పాలస్తీనా యూదులకు జన్మస్థలం. ఇక్కడనుండే క్రైస్తవ మతం పుట్టి వ్యాప్తిచెందింది. పాలస్తీనా ఏసుక్రీస్తు జన్మస్థలమైనందున క్రైస్తవుల కది పవిత్రస్థలం. ముస్లింలు దాన్ని జయించి, తమ అధికారం కిందికి తెచ్చుకున్నారు. పాలస్తీనా పవిత్ర భూమిపై అధికారం సంపాదించటానికి ఇరువురూ ఘర్షణపడ్డారు. ఈ పవిత్ర భూములకొరకు జరిగిన యుద్ధాలు పవిత్రయుద్ధాలుగా వర్ణించబడ్డాయి.

## 8.3.3 భారతదేశంలో

భారతదేశ చరిత్రలో కూడా దాదాపు ఇదే కాలంలో మధ్యయుగాలు ఆరంభమయ్యాయి. క్రీ.శ. ఎనిమిదవ శతాబ్దంలోనే ఇస్లాం మతం భారతదేశంలో ప్రవేశించింది. కాని క్రీ.శ. తొమ్మిదవ శతాబ్దంలో వాయువ్య ప్రాంతంలోని పర్వత కనుమలగుండా ఆఫ్ఘనులు దండయాత్రలు జరపడంతో ఇస్లాం మతం ప్రాముఖ్యతను సంతరించుకుంది. అప్పటి నుండి ఇస్లాం మతం బాగా వ్యాప్తిచెందటం ప్రారంభమై అనేక ముస్లిం రాజ్యాలు ఆవిర్భవించాయి. హిందూ యుగంగా పిలవబడుతున్న దశ అంతమైపోయింది.

ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోని సమాజాలను మార్చినట్లుగా ఇస్లాం మతం హిందూ సమాజాన్ని మతాంతరీకరణ చేయలేకపోయిందన్న విషయం మనం బాగా గమనించవలసివుంది. రెండు మతాల మధ్య ఏర్పడ్డ సంబంధాలు ప్రత్యేక స్వభావాన్ని ఏర్పరచుకొన్నాయి. హిందూ, మహమ్మదీయ సమాజాలు తరుచుగా ఘర్షణ పడుతుండేవి. అదే సమయంలో సుదీర్ఘకాలంలో ఏర్పడ్డ సంబంధాలు రెండు సంస్కృతులు సమ్మేళనం కావడానికి దోహదం చేశాయి. ఒక సంస్కృతి మరొక సంస్కృతి సమైక్యంకాలేదు. కాని రెండు సంస్కృతుల సమ్మేళనపు సూచనలు బహిర్గతమయ్యాయి.

భారతదేశ చరిత్రలోని ఈ పరివర్తన దశ మరొక పరిణామానికి దారితీసింది. ముస్లిం దండయాత్రలన్నీ ఉత్తర భారతదేశానికే పరిమితమవడంవల్ల దక్షిణ భారతంలో ఇస్లాం మత ప్రభావం అంతగా వ్యాప్తి చెందడంలేదు. సనాతనసత్వంలోను, సామాజిక దృక్పథంలోనూ, ఉత్తర దక్షిణ భారతదేశ ప్రాంతాల మధ్య భిన్నత్వం గోచరిస్తుంది. దక్షిణ భారతంలో సనాతన హిందూమతం స్వేచ్ఛగా ఎదురులేకుండా కొనసాగింది. ఉత్తర భారతంలో ఇస్లాం మత ప్రభావంవల్ల సనాతన హిందూమత సంప్రదాయాలలో కొంత ఉదారత్వం చోటు చేసుకొంది. ఈ పరివర్తన దశల సాంస్కృతిక, సామాజిక విలువలలో భిన్నత్వం ప్రధాన లక్షణంగా గోచరిస్తుంది.

BRAOU

## 8.3.4 చైనాలో

యూరోపు, పశ్చిమాసియా చరిత్రలలో కనిపించినంతగా చైనాలో మధ్యయుగాలకు జరిగిన పరివర్తన స్పష్టంగా మనకు గోచరించదు. అయినా మనం ఇంతకు క్రితమే అంగీకరించినట్లుగా కొన్ని పోలికలను పసికట్టవచ్చు. చైనాలో క్రీ.శ. 1500 సంవత్సరాలకు మధ్యగల కాలంలో సంభవించిన కొన్ని ముఖ్యమైన మార్పుల వల్ల, ఈ కాలాన్ని ప్రాచీనకాలం నుండి విడదీవచ్చును. చైనాదేశం మొత్తంగా కొన్ని ప్రధాన రాజవంశాల పాలన కింద సమైక్యం కావటాన్ని మొదటి మార్పుగా మనం గమనించవచ్చు. పైవిధంగా అన్నప్పుడు మొత్తం చైనా సమైక్యమైపోయిందని భావించరాదు. చైనాలాంటి పెద్ద దేశం చాలా కాలం పాటు సమైక్యంగా ఉండగల్గటం చాలా కష్టమైన విషయం. యూరోపు ఖండం, భారతదేశం విషయంలో కూడా రాజకీయ సమైక్యత కొన్ని కాలాలలో మాత్రమే సాధ్యమైందన్న విషయం మనం ఇదివరకే గ్రహించాం. చైనాలో కూడా ఇదే పరిస్థితిగా ఉండేది. బౌద్ధమత వ్యాప్తి ఈ కాలంలో జరిగిన మరొక ప్రధానమైన మార్పు. టాంగ్ (Tang) వంశీకుల కాలంలో (క్రీ.శ. 7, 8 శతాబ్దాలు) బౌద్ధ మతం (మహాయాన బౌద్ధమతం) చైనాలో ప్రవేశించింది. బౌద్ధమతం చైనాలోని ఇతర మతాలతో చాలా దగ్గర సంబంధాలను ఏర్పరచుకొంది. బౌద్ధమత ప్రవేశంతో మతం చైనీయులను ప్రగాఢంగా ప్రభావపరచింది. బౌద్ధమత వ్యాప్తివల్ల ప్రాచీనమైన చైనా నాగరికత ప్రప్రథమంగా ప్రాచీనమైన భారతీయ నాగరికతతో సంబంధాలను ఏర్పరచుకోగలిగింది. ఈ దశలోనే భారతదేశంలో బౌద్ధ మత క్షీణత ప్రారంభమైంది. కాని కొన్ని ముఖ్యమైన మార్పులతో చైనాలో బౌద్ధ మతం కొనసాగింది. భారత దేశంలోను, ప్రపంచలోని ఇతర ప్రాంతాలలోను ఏర్పడ్డ మత ప్రభావం కన్నా చైనాలో మత ప్రభావం భిన్నంగా ఉంది. ఇదే దశలో ఇతర సాంస్కృతిక ప్రభావాలు కూడా చైనాలో ప్రవేశించి ఆదరణ పొందాయి. క్రైస్తవ మత ప్రబోధకులు చైనాలో ప్రవేశించారు. పర్షియా, ఆఫ్ఘనిస్తాన్‌లలో బాగా వ్యాప్తి చెందిన ఇస్లాం మత ప్రభావాలు చైనాలో కూడా ప్రవేశించాయి. ఈ విధంగా మొదటిసారిగా చైనా ఈ దశలో బయటి ప్రాంతాల ప్రభావాలతో సంబంధాల

ఏర్పరచుకోగల్గింది. క్రీ.శ. పదమూడవ దశాబ్దంలో చైనాకు ఉత్తరంగా ఉన్న మంగోలియాకు చెందిన మంగోలు జాతి ఆటవిక ప్రజలు చైనాపై దండయాత్రలు చేయప్రారంభించారు. క్రమంగా వీరు చైనా ప్రజలతో కలిసి పోయారు. ఇలా కలిసిపోవటంవల్ల చైనా సమాజంలో నూతన వర్గాల వారికి ప్రవేశం లభించింది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) యూరప్‌లో మధ్యయుగాల అవిర్భావంవల్ల కలిగిన ఆర్థిక ప్రభావాలు ఎట్టివి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(2) పశ్చిమాసియాలో మధ్యయుగాల పరివర్తన ప్రధాన లక్షణాలను వివరించండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

BRAOU

(3) కింద పేర్కొన్న వాటిలో చైనాలో జరిగిన మధ్య యుగాల పరివర్తనకు సంబంధంలేని అంశమేదో సూచించండి.

(అ) చైనాను సంఘటిత పరచడం

(ఆ) బౌద్ధమత వ్యాప్తి

(ఇ) క్రైస్తవ మత ప్రచారకుల ప్రవేశం

(ఈ) చైనాపై మంగోలుల దండయాత్ర (దాడులు)

(ఉ) ఇస్లాం, బౌద్ధమతాల మధ్య సంఘర్షణలు

---

## 8.4 సారాంశం

వివిధ దేశాల, ప్రాంతాల చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలుగా వర్గీకరించటం కొంతవరకు సంప్రదాయకం, యూరోపియన్ చరిత్ర ననుసరించి వర్గీకరించటం జరుగుతున్నది. కష్టమే అయినా, చీకటి యుగాలుగా కూడా పిలువబడే మధ్యయుగాలు ఐదవ శతాబ్దంలో ఆరంభమయినట్టుగా చెప్పబడుతుంది. మధ్య

యుగాలు పురాతన మరియు ఆధునిక యుగాలకుమధ్యన వస్తాయని కూడా చెప్పబడుతుంది. పధ్నాలుగవ శతాబ్దం నుంచే యూరోప్‌లో ఆధునిక యుగం ప్రారంభమైనట్టుగా చెప్పబడుతుంది. రోమన్ సామ్రాజ్య క్షీణతతో మధ్యయుగాల దశ ఆరంభమైంది. క్రైస్తవ మత వ్యాప్తితో చక్రవర్తి అధికారాలు తగ్గాయి. రోమన్ సామ్రాజ్య క్షీణతకు తూర్పు, మధ్య యూరోపుల నుండి ఆటవిక తెగల దండయాత్రలు కూడా మరొక కారణం. పశ్చిమ, దక్షిణ యూరోప్‌ప్రాంతాలపై రోమన్ చక్రవర్తి అధిపత్యం తగ్గుముఖం పట్టింది. భారతదేశంలో ఇస్లాం మత ప్రవేశంతో హిందూ యుగంగా పిలువబడుతున్న దశ అంతమైంది. కాని, అది రెండు సంస్కృతుల సమ్మేళనానికి దోహదం చేసింది. చైనాలో పరివర్తన గోచరించదు. చైనాలో సంభవించిన కొన్ని ముఖ్యమైన మార్పులవలన ఈ కాలాన్ని ప్రాచీన కాలం నుండి విడదీయవచ్చు. మొత్తం దేశం సమైక్యం కావటం, బౌద్ధ మతవ్యాప్తి ఈ మార్పులలో కొన్ని.

## 8.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) మధ్యయుగాల పరిసమాప్తి (క్షీణత)కి, ఆధునిక యుగ ఆవిర్భావానికి దోహదం చేసిన పరిస్థితులు ఏమనగా:

(అ) నూతన భావాలు, రాజకీయ సంస్థల ఆవిర్భావం;

(ఆ) నూతన ఆర్థిక శక్తులు ఉద్భవించడం.

అభ్యాసం 2

(1) యూరోపులో మధ్యయుగాల అవిర్భావం వల్ల కలిగిన ఆర్థిక ప్రభావం ఫ్యూడల్ (భూస్వామ్య) విధానం ఆవిర్భవించడం.

(2) పశ్చిమాసియాలో మధ్యయుగాల పరివర్తన ప్రధాన లక్షణాలు ఏమనగా:

(అ) ఇస్లాం మత ఆవిర్భావం, వ్యాప్తిచెందటం

(ఆ) ఇస్లాం - క్రైస్తవ మతాల మధ్య సంఘర్షణలు చెలరేగుట

(3) (డ)

BRAOU

## 8.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి

(1) రోమన్ సామ్రాజ్య క్షీణతకు గల కారణాలు, ప్రాధాన్యతను వివరించండి.
(2) ఇండియా, చైనాలలో మధ్య యుగాల పరివర్తన గూర్చి వర్ణించండి.
(3) చరిత్రలో వివిధ కాలాలను/యుగాలను గుర్తించడంలోగల ఇబ్బందులు ఎట్టివి?
(4) పశ్చిమాసియాలో మధ్యయుగాల పరివర్తనను వివరించండి.

II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

(1) మధ్యయుగాలలో క్రైస్తవ, ఇస్లాం మతాల మధ్య చెలరేగిన సంఘర్షణలకు గల కారణాలు ఏమి?
(2) మధ్య యుగాలలో ఇస్లాం - హిందూ సమాజం మధ్య జరిగిన పరస్పర చర్య స్వభావం ఎట్టిది?
(3) రోమన్ సామ్రాజ్య క్షీణతకు గల కారణాలు ఎట్టివి.
(4) భారతదేశంలో పరివర్తనగూర్చి వ్రాయండి.

రచన-ఆచార్య ఆర్. వి.ఆర్. చంద్రశేఖర్ రావు.

పరిస్థితుల స్వభావం మరింత గందరగోళంగా ఉండేది. జన్మనుబట్టి వర్ణ వ్యవస్థలో వర్ణాలు నిర్ణయింపబడేవి. ఈ పరిస్థితులలో ఉన్నత కులాలకు చెందిన వారు సంపన్న వర్గంగా ఉండాల్సిన అగత్యం లేదు. మూడవ వర్ణంగా నిర్ణయింపబడిన వైశ్యులు వృత్తిరీత్యా సంపన్న వర్గానికి చెందినవారు. క్రింది కులాలకు చెందిన వారు కాలక్రమేణా భూమిని కలిగివుండే వర్గాలుగా ఆవిర్భవించాయి. తమ విషయాలలో సామాజిక అంతస్తు, మర్యాదలు ఉన్నత వర్ణాల వారికే లభించేవి. సామాజిక అసమానత్వానికి వర్ణ వ్యవస్థ మంచి ఉదాహరణ. అంటరానితనం పాటించడం ఇంతకంటే కూడా హీనమైన సంప్రదాయం. అంటరానితనం ఆనాటినుంచి హిందూ సమాజంలో దృఢంగా పాతుకొనిపోయింది.

చైనాలో కూడా సంపన్నత ప్రాతిపదికగా వివిధ వర్గాలు ఏర్పడ్డాయి. అధ్యయనం కోసం అంకితమైన వారు మాండరీన్లుగా పిలువబడుతూ గొప్ప గౌరవ మర్యాదలను పొందుతుండేవారు. ఇతర ప్రాంతాల మాదిరిగానే పాలకవర్గాల వారైన బౌద్ధ భిక్షువులు ప్రాముఖ్యం సంతరించుకున్నారు. సామాన్య రైతులకు చాలా తక్కువ గౌరవ మర్యాదలు లభిస్తుండేవి.

మధ్యయుగాల్లో సామాజిక అసమానత ఎందువల్ల, ఏ విధంగా సర్వసామాన్య విషయమైందన్నదే ప్రధాన ప్రశ్న. ఇందుకు సరైన సమాధానం ఇవ్వటం చాలా కష్టం. అయితే కొన్ని కారణాలను వివరించవచ్చు. మొదటిది భూమి ఆస్తిగా పరిగణింపబడి కొందరు మాత్రమే యాజమాన్యం కలిగివుండేవారు. భూయాజమాన్యపు ప్రాతిపదిక సమాజంలోని అసమానతలకు ప్రధాన కారణం. రెండు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మత విశ్వాసాలు ప్రతి ప్రాంతంలోను సామాజిక అసమానతలను సమర్థించాయి. మానవులంతా సమానులేనని అన్ని మతాలు బోధించినప్పటికీ యదార్థంలో అసమానతలకు సమర్థించాయి. క్రైస్తవ చర్చి ఏ విధంగా పెద్ద ఎత్తున ఆస్తులను సంపాదించిందో మనం తెలుసుకున్నాం. చర్చి స్వతహాగా పెద్ద ఆస్తులను సంపాదించుకోవటంవల్ల ఉన్నత వర్గాలవారు బడుగువర్గాల వారిని హీనంగా చూడటాన్ని ప్రశ్నించలేకపోయింది. అన్ని మతాలకంటే సమానత్వాన్ని బాగా ప్రబోధించిన ఇస్లాం మతం కూడా సామాజిక అసమానతలను నిరుత్సాహపరచలేదు. హిందూమతం వర్ణ వ్యవస్థ ద్వారా హీనమైన సామాజిక అసమానతలకు స్థానమేర్పరిచింది. చైనాలో ఎన్నడూ మతం ప్రగాఢ ప్రభావాన్ని కలిగించలేదు. పెద్దలను గౌరవించాలనే తాత్విక భావన, బౌద్ధమత ప్రభావంవల్ల ప్రజలు సామాజిక అసమానతలను అంగీకరించగల్గారు. జన్మించిన అదృష్టదశ తమ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్న మతవిశ్వాసాల ప్రభావంవల్ల ప్రపంచమంతటా తమ సామాజిక స్థితిని అంగీకరించారు. చివరగా సామాజిక ఆచారాలను సంప్రదాయాలను ఆధునికులు ప్రశ్నించినంతగా మధ్యయుగాల ప్రజలు ప్రశ్నించలేదు. మత యుగం జ్ఞాన దాహాన్ని నిరుత్సాహపరచడం ద్వారా సామాజిక అసమానతలను, అన్యాయాలను ప్రశ్నించడాన్ని నిరుత్సాహపరచింది.

BRAOU

## 9.2.5 భూస్వామ్య ఆర్థిక విధానం

మధ్యయుగాల వ్యవస్థీకృత సమాజాన్ని ఫ్యూడలిజమని పిలుస్తుంటారు. ఎప్పుడైనా ఆర్థిక పరిస్థితులకు వ్యవస్థీకృత సమాజానికి దగ్గర సంబంధం ఉంటుంది. మధ్యయుగాల సమాజం వికేంద్రీతమైన బలహీనవ్యవస్థ. గ్రామీణ సమాజాలు ఒకదానికొకటి దూరంగా ఉండేవి. నగరాల సంఖ్య పరిమితంగా ఉండేది. అలాంటి సమాజపు ప్రజలు పెద్ద, చిన్న, సంపన్న, బీద మొదలైన అసమానవర్గాలుగా ఉండేవారు.

భూయాజమాన్య వ్యవస్థ సమాజంలోని హెచ్చు తగ్గుల వర్గీకరణకు ప్రధాన కారణం. వ్యవసాయ భూముల యాజమాన్యం ఆధారంగా ఆనాటి వ్యవస్థను ఫ్యూడల్ (భూయాజమాన్య) వ్యవస్థగా వర్ణింపబడింది. దీన్ని సంక్షిప్తంగా పరిశీలిద్దాం.

సూత్రరీత్యా చక్రవర్తి రాజ్యంలోని భూమికంతకూ యజమాని. అతని చుట్టూ పెద్ద పెద్ద కౌలుదార్లు ఉండేవారు. వీరిలో కొందరు క్రైస్తవ చర్చికి సంబంధించిన బిషపులు, అబాట్‌లు కూడా ఉండేవారు. మిగతా ...రిని డ్యూక్‌లు, బారనులు, నైటులు అని పిలిచేవారు. రాజు ఇచ్చిన భూములకు బదులుగా వీరు ప్రధాన ...ారుగా కొన్ని సేవలను అందిచ్చేవారు. ఈ సేవలలో సైనిక బలాలకు నిర్ణీత సంఖ్యలో స్వంత ఖర్చుల ...లను సరఫరా చేయటం ప్రధానమైనదిగా ఉండేది. కొన్ని సందర్భాలలో రాజుకు ప్రధాన కౌలు ... కూడా సేవనందించేవారు. ప్రధాన కౌలుదార్లు రాజదర్బారులో ఉంటూ రాజుకు పాలనా ...ో సహాయపడుతుండేవారు.

ఈ ప్రధాన కౌలుదార్లు తమ భూములను విధేయులైన కౌలుదార్లుకు ఇచ్చేవారు. చిన్న కౌలుదార్లుగూడా సేవలందిచ్చే బాధ్యతలను కలిగివుండేవారు. చిన్న కౌలుదార్లు రాజుకు ప్రత్యక్ష విధేయత కలిగి ఉండాల్సిన నియమం ఉండేది. కాల్రకమేణా రాజు అధికారం బలహీనమవడంవల్ల రాజుకు విధేయత కల్గి ఉండడమనేది అంతర్థానమై పోయింది. ఫలితంగా ఫ్యూడల్ రాజ్యాలలో అధికారం వికేంద్రీకృతమై స్థానికమైన ప్రభువులు, నాయకులు, రాజుకు బదులుగా నిజమైన పాలకులుగా పరివర్తన చెందారు. ప్రభువులు, నాయకులమధ్య ఉత్పన్నమైన తగాదాల పరిష్కారానికి మాత్రమే రాజు ఉనికి గుర్తింపబడుతుండేది. యుద్ధాలలో రాజే నాయకత్వం వహించేవారు.

ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థ భూమికి కౌలుదార్లుగా ఉండే వివిధ అంతస్తుల మయంగా ఉన్నప్పటికీ కొంతమంది భూమిపై స్వంత యాజమాన్యం కలిగిన వారు ఉంటుండేవారు. అయితే భూవ్యవస్థ మాత్రం, ఫ్యూడలిజం ప్రధాన భూస్వామ్య వ్యవస్థగా ఉండేది. ఈ పద్ధతిలో క్రిందగల కౌలుదార్లు ప్రధాన కౌలుదార్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేవారు. కొన్ని సందర్భాలలో ప్రధాన కౌలుదార్లు న్యాయ పరిపాలనను కూడా నిర్వహిస్తుండేవారు. ఈ వ్యవస్థలో గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన పరిస్థితులు చాలా హీనస్థితికి దిగజారి పోయాయి. అయితే క్రమంగా సామాన్య ప్రజలకు ఫ్యూడల్ భూస్వాముల నిరంకుశ విధానాల నుండి రాజుకు రక్షణ లభించింది. కొన్ని సందర్భాలలో రాజు సామాన్య ప్రజలతో ఏకమై భూస్వాముల అధికారాలపై సర్వోన్నతాధికారులను ఏర్పరచుకొనేవాడు. ఈ విధమైన వ్యవహారాలు యూరోపు ఖండంలో కొన్ని ప్రాంతాలలో జాతి రాజ్యపాలనకు దారితీశాయి.

జీవనోపాధి నిమిత్తమై వ్యవసాయ కార్యక్రమాల స్వభావం సామాజిక సంబంధాలైన శాసనాలను, సాంస్కృతిక విలువలను నిర్ణయిస్తుందని చాలా మంది మేధావులు భావిస్తున్నారు. ఇది కొంతవరకు యదార్థమే. భూయాజమాన్యంలోని అంతస్థులు సమాజంలో అసమానతలకు ప్రధాన కారణాలు. ఇతర విధములైన కారణాలు కూడా తోడైనందున వర్గ విభేదాలు సామాజిక గుర్తింపును పొందగల్గాయి.

ఫ్యూడల్ వ్యవస్థ పశ్చిమాసియా, భారతదేశాలలో కూడా స్థానం సంపాదించిందని స్థూలంగా చెప్పవచ్చు. ఆ రోజుల్లో ప్రజలు గ్రామాల్లో నివసించేవారు. వ్యవసాయం వారి ప్రధాన వృత్తి. భూమిపై యాజమాన్యం ఉన్నత వర్గాల వారికే పరిమితమై ఉండేది. ఉన్నత వర్గాలలో సైనికాధికారులు, శిష్టవర్గాల కుటుంబాలు, మసీదులు, దేవాలయాల లాంటి మత సంస్థలు కూడా ఉండేవి. సాగుబడి నిమిత్తం భూములు క్రింది వర్గాల వారికి కౌలుకు ఇవ్వబడేవి. వ్యవసాయ భూములతో గల సంబంధాలను బట్టి సమాజంలోని ప్రజల అంతస్థులు నిర్ణయింపబడేవి. ఇదివరకే గ్రహించినట్లుగా భారతదేశంలో వర్ణ వ్యవస్థ సామాజిక నిర్మాణాన్ని మరింతగా క్లిష్టపరచింది. భూమిపై యాజమాన్యం ఆర్థిక స్వభావం గలది. ఫలితంగా కుల వ్యవస్థ ఆవిర్భావంతో అసమానతలు మరింతగా పెంపొందాయి. చైనాలో కూడా ఫ్యూడల్ వ్యవస్థ ఉండేది. కాని మధ్యయుగాలలోని కొన్ని శతాబ్దాలలో ఫ్యూడల్ వ్యవస్థ బాగా బలహీనపడింది. రాజ్యమే సమర్థమైన ఉద్యోగి బృందాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వాధికారాలను కేంద్రీకృతం చేయగలిగింది. ఈ విధానాలవల్ల సుదూర గ్రామీణ ప్రాంతాలను కూడా సమర్థంగా పరిపాలించగల్గారు. కేంద్రీకృత పాలనవల్ల స్థానిక భూస్వాములు సైనిక వర్గాలు బలహీనపడిపోయాయి.

ఫ్యూడలిజాన్ని గురించి తెలుసుకుంటున్నప్పుడు పశ్చిమాసియా భారతదేశాలలో ఉన్న దానికి యూరోపు ఖండంలో గలదానికి భేదాన్ని మన గుర్తించాల్సి ఉంది. యూరోపులోని ఫ్యూడలిజంకు ప్రత్యేక లక్షణం ఉంది. కాని ఇతర ప్రాంతాలలో ఫ్యూడలిజానికి శాసనబద్ధతలేదు. విశాల దృష్టితో పరిశీలించినప్పుడు మధ్యయుగాల నాడు ఫ్యూడల్ సమాజాలు సర్వసామాన్యమైన విషయంగా మనం భావించవచ్చు. ఆసియా (పశ్చిమాసియా, భారతదేశం,చైనాల)లో ఫ్యూడలిజం యూరప్‌లోకంటే ఎక్కువ కాలం కొనసాగింది. యూరప్ ఖండంలో ఆధునిక యుగ ఆవిర్భావంతో ఫ్యూడలిజం అంతరించిపోయింది. కాని ఆసియా ఖండంలో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. వ్యవసాయ వర్గాలైన ధనిక భూస్వాములు, బీద రైతులు, వ్యవసాయ కూలీలు ఫ్యూడలిజంలో భాగస్వాముల ఇప్పటికీ సామాజిక సంబంధాలలో అసమానతలను పాటిస్తూనే ఉన్నారు. అందువల్ల ఫ్యూడల్ భావాలు, రాలు ఆసియా ఖండంలోని కొన్ని ప్రాంతాలలో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) మధ్య యుగాలలో స్థాపించిన కొన్ని విశ్వవిద్యాలయాల పేర్లను తెలపండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

(2) కింద పేర్కొన్న వాటిలో ఏది సరైనది కాదో వివరించండి.

(అ) మధ్య యుగాలను చీకటి యుగాలుగా పిలుస్తారు. ఎందుకంటే ఈ యుగాంతం వరకు కూడా సూర్యుణ్ణి నల్లని మేఘాలు అలముకొని యుండెను.

(ఆ) ఇతర మతాల యెడల ఇస్లాం తక్కువ సహనం కలిగియుంది. ఎందుకంటే ఈ మతం వ్యాప్తి చివరికి యుద్ధ మార్గాన్నైన అనుసరించమని ఇది తన మతస్థులను ఆజ్ఞాపించింది.

(ఇ) ప్రసారాలు, రవాణా సౌకర్యాలు వృద్ధి చెందనందున మధ్యయుగాలలో సమాజం ఎక్కువగా వికేంద్రీకృతమై యుండెను.

(3) మధ్యయుగాలలో సామాజిక అసమానతలు ప్రబలి యుండటానికి గల కారణాలు పేర్కొనండి.

BRAOU

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 9.3 సారాంశం

మధ్యయుగాల సాధారణ లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నవి: (1) మత ప్రాబల్యం, (2) కేంద్రీకృత రాజ్యాధికార లోపం, (3) సైనిక వర్గాల ప్రాధాన్యత పెరుగుదల, (4) క్రమశ్రేణి సామాజిక వ్యవస్థ, మరియు (5) ఫ్యూడల్ ఆర్థిక సంబంధాలు.

మధ్యయుగాలను మతయుగాలుగా వర్ణించవచ్చు. ఈ దశలో క్రైస్తవ, ఇస్లాం మతాలు ప్రధాన మతాలుగా విలసిల్లినవి. ఆలోచనల్లో, భావాల్లో మత విలువల ప్రభావం అధికమైంది. మానవుని ఆలోచనలన్నింటినీ మతం ప్రభావితం చేసింది. మానవుడి హేతువాదం నిర్బంధించబడింది. అందుకని ఈ యుగాలను చీకటియుగాలుగా కొంతమంది పిలిచారు. భారతదేశంలో యూరోప్‌లోని మధ్య యుగాలకంటే చాలా ముందుగానే మత యుగం

ఆవిర్భవించింది. చైనాలో మతం కొంత ప్రాధాన్యం ఏర్పరుచుకుంది. కాని ఎక్కువ ఆదరణ లభించలేదు.

మధ్యయుగాలలో యూరోపియన్ సమాజం వికేంద్రీకరణ చెందటం మరొక లక్షణం. సామ్రాజ్యంలోని సుదూర ప్రాంతాలను సమర్థవంతంగా పాలించడం కష్టమైంది. దానికి కారణం వార్తా, రవాణా సౌకర్యాలు బాగా వృద్ధి చెందకపోవటం. రాజు అధికారం సమర్థవంతంగా నిర్వహింపబడని సుదూర ప్రాంతాలలో స్థానిక నాయకులు, సైనికాధికారులు ప్రాధాన్యం పెంచుకొని, పాలనాధికారాన్ని చేజిక్కించుకున్నారు. భాష దీనికి బాగా తోడ్పడింది. 'జాతి', 'జాతిరాజ్య' భావనలు అంత జనాదరణ పొందలేదు. కేంద్రంలో చక్రవర్తి, స్థానికంగా స్వతంత్రించిన రాజులు, జాతి రాజ్య స్థాపనను ఆపగల్గారు. ఇదే పరిస్థితి ఇస్లాం మతమున్న ప్రాంతాలలో, ఇండియా, చైనాలలో కొనసాగింది.

సంఘర్షణలు, యుద్ధాలు సర్వసాధారణమైనవిగా ఉండేవి. స్వాభావికంగా సైనిక నాయకులకు సమాజంలో గౌరవం లభిస్తుండేది. సామాజిక హోదాకు సైన్యంలో ఉద్యోగం గౌరవ ప్రదంగా భావించబడేది. యుద్ధాలలో ఉపయోగించే ఆయుధాల తయారీ సామాజిక, ఆర్థిక జీవనంలో ప్రాముఖ్యం సంతరించుకుంది.

సమాజం క్రమానుగత శ్రేణీ ప్రాతిపదికపై వ్యవస్థీకృతం అయ్యింది. రాజులు, ప్రభువర్గాలు, పౌరోహిత వర్గం, సామాన్యులు, 'సెర్ఫ్'లుగా సమాజం విభజింపబడి ఉండెడిది.

ఇస్లామిక్ సమాజాలలో కూడా ధనిక, బీద, గౌరవ మర్యాదలుకల, లేని ఉన్నత, బడుగు వర్గాలుండేవి.

భారతదేశంలో జన్మనుబట్టి వర్ణవ్యవస్థలో వర్గాలు నిర్ణయింపబడేవి. అది పురోహితులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు - అనే నాలుగు వర్ణాలుగా విభజింపబడి ఉండేది. చైనాలో మాండరిన్లకు మొదటి స్థానం, బౌద్ధ భిక్షువులకు రెండవ స్థానం, సామాన్య రైతులకు ఆఖరిస్థానం ఇవ్వబడింది.

ఆనాటి సామాజిక పరిస్థితుల్లో ప్రజలు అంతస్తుల, గౌరవ భేదాలనుబట్టి వివిధ వర్గాలకు చెందిన వారుగా పరిగణింపబడే వారు. భారతదేశంలో జన్మనుబట్టి వర్గాలుగా విభజింపబడినవి. సామాజిక న్యాయం అనే భావన అసలు గుర్తించనే లేదు.

ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థ మధ్య యుగాల మరొక లక్షణం. భూయాజమాన్య వ్యవస్థ సమాజంలోని హెచ్చు తగ్గుల వర్గీకరణకు ప్రధాన కారణం. సూత్రరీత్యా చక్రవర్తి రాజ్యంలోని భూమికంతకు యజమాని. అతని చుట్టూ కౌలుదార్లు ఉండేవారు. రాజు ఇచ్చిన భూమికి బదులుగా వీరు సైనిక బలాలకు నిర్ణీత సంఖ్యలో స్వంత ఖర్చులమీద సైనికులను సరఫరా చేయాలి. ఈ ప్రధాన కౌలుదార్లకు విధేయులైన చిన్న కౌలుదార్లుం డేవారు. ఫ్యూడల్ వ్యవస్థ పశ్చిమాసియా, చైనా, భారతదేశాలలో కూడా స్థానం సంపాదించిందని స్థూలంగా చెప్పవచ్చు. యూరోప్ ఖండంలో ఆధునిక యుగ ఆవిర్భావంతో ఫ్యూడలిజం అంతరించిపోయింది. కాని ఆసియా ఖండంలో ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

BRAOU

## 9.4 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) మధ్యయుగాల కొన్ని సాధారణ లక్షణాలు ఏవనగా:

(అ) ప్రజల జీవన విధానంపై మతం ప్రాబల్యం కలిగి యుండింది.

(ఆ) బలమైన కేంద్రీకృత రాజకీయ అధికారం లేకుండెను.

(ఇ) సైనిక ప్రాధాన్యం కలిగియుండింది.

(ఈ) భూస్వామ్య ఆర్థిక సంబంధాలు ప్రబలియున్నాయి.

అభ్యాసం 2

(1) మధ్యయుగాలలో స్థాపించిన విశ్వవిద్యాలయాలు:

- పాడువా విశ్వవిద్యాలయం (ఇటలీ)

- బొలొగ్నా విశ్వవిద్యాలయం (ఇటలీ)
- సారబోన్ విశ్వవిద్యాలయం (ఫ్రాన్స్)
- సెంట్ ఆండ్రూస్ విశ్వవిద్యాలయం (స్కాట్లాండు)
- ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయం (ఇంగ్లాండు)
- కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం (ఇంగ్లాండు)

(2) (అ) ప్రజల జీవన విధానంపై మతం ఆధిపత్యం కలిగియున్నందున ప్రజలలో శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధత కొరవడ్డాయి. కావుననే మధ్యయుగాలను చీకటి యుగాలుగా వర్ణింపబడింది.

(3) మధ్య యుగాలలో సామాజిక అసమానతలు నెలకొని యుండటానికి ప్రధాన కారణాలు:

(అ) భూమి రూపంలో ఆస్తులు కలిగి యుండటం, కొద్ది మంది చేతులలోనే భూమి కేంద్రీకృతమై యుండటం;

(ఆ) పరోక్షంగానో లేదా ప్రత్యక్షంగానో మత విశ్వాసాలు కూడా సామాజిక అసమానతలు నెలకొనడాన్ని బలపరచడం;

(ఇ) ఇప్పటి మాదిరిగా సామాజిక అలవాట్లు, కట్టుబాట్లను ప్రశ్నించే విధానం లేనందున.

## 9.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కిందివాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. మధ్యయుగాలలో మతం యొక్క స్థానం గురించి వివరించండి.
2. మధ్యయుగాలలో యూరప్, ఆసియాలలోని ఫ్యూడల్ వ్యవస్థను గురించి చర్చించండి.
3. మధ్యయుగాలలో రాజకీయ అధికార స్వభావాన్ని పేర్కొనండి.
4. మధ్యయుగాలలో సామాజిక వ్యవస్థ స్వభావాన్ని చర్చించండి.

II. ఈ కింది వాటికి సుమారు 10 పంక్తులలో సమాధానం రాయండి.

1. మధ్యయుగాల సామాన్య లక్షణాలు పేర్కొనండి?
2. మధ్యయుగాలలో సైనిక వర్గాల ప్రాధాన్యత ఎట్టిది?
3. మధ్యయుగాల సామాజిక వ్యవస్థను వర్ణించండి?
4. భూస్వామ్య వ్యవస్థ స్వభావం ఎట్టిది?

రచన ఆచార్య ఆర్.వి.ఆర్. చంద్రశేఖర్ రావు.

BRAOU

# ఖండం:2 ఆధునికయుగ ఆవిర్భావం

యూరోపు (ఐరోపా) ఖండంలో సంభవించిన మార్పులు ప్రపంచలోని ఇతర ప్రాంతాలపై ఎలాంటి ప్రభావం కలిగియుందనేది చర్చించడమే ఈ ఖండం ప్రధాన ఉద్దేశం. ఆధునిక యుగ ఆవిర్భావ కాలం రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక, సామాజిక, మతపరమైన రంగాలలో అనేక మార్పులకు, సవాళ్లకు దర్పణం పడుతుంది. ఈ మార్పులన్నీ ప్రధానంగా యూరప్ ఖండంలోనే సంభవించాయి. తొలిసారిగా యూరోపులో ప్రారంభమైన సాంస్కృతిక పునరుజ్జీవనం వల్ల ఉదారవాద భావాల వ్యాప్తికి దోహదం చేసింది. తర్వాతి కాలంలోనే ఒక వ్యక్తిగా మానవునికున్న హోదా, గుర్తింపు పొందింది. అమెరికా, ఫ్రెంచి విప్లవాలు 'స్వేచ్ఛ', 'సమానత్వం', 'సౌభ్రాతృత్వం'లాంటి కొత్త విలువలను పెంపొందింపచేసి తర్వాతి కాలంలో ఇతర దేశాలలో విప్లవ పోరాటాలకు ప్రోత్సహించాయి. పారిశ్రామిక విప్లవం, పెట్టుబడిదారీ విధానం ఆవిర్భావం వల్ల కొన్ని దేశాల సంపదవిపరీతంగా పెరిగింది. సామ్రాజ్యవాద సిద్ధాంతాలు, రష్యా విప్లవం ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో చెలరేగిన విప్లవాలకు, విముక్తి పోరాటాలకు సైద్ధాంతిక ప్రాతిపదికను కల్పించాయి.

వలసవాదం, సామ్రాజ్యవాదం ఆవిర్భావానికి అధునిక యుగం దర్పణం పట్టింది. అలాగే విపరీతమైన ఆస్తినష్టం, ప్రాణనష్టానికి దారితీసి వినాశనకారియైన రెండు ప్రపంచ యుద్ధాలను కూడా చవిచూసింది. ఒక్కమాటలో చెప్పాలంటే అధునిక యుగ ఆవిర్భావం విరుద్ధ స్వభావం కలదిగా చెప్పవచ్చు. ఎందుకంటే ఇది ప్రగతి, వినాశకారి రెండు శక్తులను కూడా తనవెంట పెట్టుకొని వచ్చింది.

ఈ ఖండంలో 12 భాగాలున్నాయి (10 నుండి 21 భాగాలు). ఇందులోని మొదటి నాలుగు భాగాలు (10, 11, 12, 13) ఆధునిక యుగ ఆవిర్భావానికి, యూరోపు పునరుద్ధరణకు కారణభూతమైన పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమం, ఉదారవాద యుగం, అమెరికా, ఫ్రెంచి విప్లవాల గూర్చి వివరిస్తాయి. తరువాతి రెండు భాగాలలో (భాగాలు 14, 15) ఐరోపా (యూరోపు) ఆర్థిక పరివర్తనకు దారితీసిన ప్రధాన సంఘటనలైన పారిశ్రామిక విప్లవం, పెట్టుబడిదారీ విధానం ఆవిర్భావం, వలసవాదం, సామ్రాజ్యవాదం గూర్చి వివరించబడింది. ఆధునిక యుగ ఆవిర్భావాన్ని ఎంతగానో ప్రభావ పరిచిన సామ్యవాద భావనలైన ప్రజాస్వామిక సామ్యవాదం, మార్క్సిజం, రష్యా విప్లవం గూర్చి 16, 17, 18 భాగాలలో వర్ణించడం జరిగింది. అలాగే చివరి మూడు భాగాలలో (19, 20, 21) రెండు ప్రపంచ యుద్ధాలకు కారణాలు, వాటి పర్యావసనాలు, ప్రపంచ శాంతి సమస్యలను వ్యక్తపరచబడింది.

పైన వివరించిన సంఘటనల నేపథ్యంలో యూరోపు మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో సంభవించిన పరిణామాలను విద్యార్థి అవగాహన చేసుకోవడానికి ఈ ఖండం దోహదం చేస్తుందని ఆశిస్తాం.

BRAOU

# భాగం-10: సాంస్కృతిక పునరుజ్జీవనం-మత సంస్కరణోద్యమం

విషయక్రమం


10.0 ఉద్దేశాలు

10.1 పరిచయం

10.2 ఆధునిక యుగానికి పరివర్తన

10.3 పునరుజ్జీవనం

10.3.1 పుట్టుక

10.3.2 వ్యాప్తి

10.3.3 ప్రభావాలు

10.4 మత సంస్కరణోద్యమం

10.4.1 కారణాలు

10.4.2 వ్యాప్తి

10.4.3 ప్రభావాలు

10.5 జాతి రాజ్యాల ఆవిర్భావం

10.6 పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఆవిర్భావం

10.7 భౌగోళిక ప్రాంతాల ఆవిష్కరణలు

10.8 సారాంశం

10.9 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

10.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 10.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- ఆధునిక యుగ ప్రధాన లక్షణాలను చర్చించగలుగుతారు.
- 'పునరుజ్జీవనం', 'మతసంస్కరణోద్యమం'లను నిర్వచించగలుగుతారు.
- పునరుజ్జీవనం,మత సంస్కరణోద్యమాల పుట్టుక, పరివ్యాప్తి, ప్రభావాలను వివరించగలుగుతారు.
- ఐరోపాలో జాతిరాజ్యాల ఆవిర్భావానికి గల కారణాలను గుర్తించగలుగుతారు.
- 15వ శతాబ్దంలోని భౌగోళిక ప్రాంతాల ఆవిష్కరణలను, వాటి పర్యావసానాలను వివరించగలుగుతారు.

## 10.1 పరిచయం

మధ్యయుగాల్లో యూరోపు ఖండం ఏ విధంగా రూపొందిందో ఇంతకు ముందు భాగాలలో మనం గ్రహించాం. ఈ దశ ప్రధాన లక్షణాలను ఈ క్రింది విధంగా సంక్షిప్తీకరించవచ్చు.

(1) కాథలిక్ చర్చి ప్రజల జీవన, ఆలోచనలను నియంత్రించి ప్రభావవరచటం; (2) పవిత్రరోమన్

సామ్రాజ్యం యూరోపు ఖండంలోని విశాల భూభాగంపై అధిపత్యం వహించటం; ప్రజలపై గల అధికారాల విషయంలో చక్రవర్తులు, పోపులు, పరస్పరం కలహించుకొనటం; (3) పురోహితులు, రాజు, భూయాజమాన్యంగల శిష్టవర్గాలు ఉన్నత శ్రేణిగాను, వృత్తికారులు, బీద ప్రజలు చిట్టచివరి శ్రేణిగాను గల ఫ్యూడల్ సామాజిక ఆర్థిక వ్యవస్థ ఏర్పడటం; (4) పెద్ద పట్టణాలు, అసంఖ్యాకమైన గ్రామాల ప్రజా జీవనసరళిగల బలహీనమైన కేంద్రీకరింపబడిన సామాజిక వ్యవస్థ; (5) రాజుల పరోక్ష పాలన, ఎక్కువ మంది ప్రజలు గ్రామాలో ఫ్యూడల్ ప్రభువులచే పీడింపబడటం; (6) ప్రజల ఆలోచనలన్ని చర్చి, మత విశ్వాసాలపై ఆధారపడి ఉండటం, హేతుబద్ధమైన ఆలోచనా స్వేచ్ఛ లేకుండా ఉండటం.

ఏ చారిత్రిక ఘట్టం శాశ్వతంగా నిశ్చలంగా నిలిచిపోదు. చరిత్ర మారక తప్పదు. కొన్ని చారిత్రక యుగాల్లో మార్పులు త్వరత్వరగా వస్తుంటాయి. మరికొన్ని యుగాల్లో మార్పులు చాలా నెమ్మదిగా వస్తుంటాయి. అందువల్లనే మనం చరిత్రను యుగాలుగాను, దశలుగాను విభజిస్తుంటాం. కొన్ని చారిత్రక దశలలో మార్పులు లేకుండా ఉన్నట్లు మనకు గోచరిస్తుంటుంది. చారిత్రక మార్పులు వచ్చినప్పుడు చరిత్ర త్వరత్వరగా మారుతుంటుంది. చారిత్రిక మార్పులకు యురోపు ఖండంలోని మధ్యయుగాలు విభిన్నమైనవికావు. మనం ఇంతకు ముందు పాఠంలో గమనించినట్లుగా మధ్యయుగాలు తొలిమలి దశలుగా విభజించబడినాయి.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

---

(1) 'శకము' లేదా 'యుగం' అంటే ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

BRAOU

---

## 10.2 ఆధునిక యుగానికి పరివర్తన

---

క్రీ.శ. 1300-1500 సంవత్సరాల మధ్యగల మధ్య యుగాల చివరి దశను చరిత్రకారులు "నూతన శకారంభం." 'మార్పుల యుగం', 'మార్పులదశ', 'సాంస్కృతిక పునరుజ్జీవన యుగం'గా వివిధ పేర్లతో వర్ణించారు. పైన వివరించిన వర్ణనలన్ని ఈ యుగంలో జరిగిన కీలకమైన మార్పులను సూచిస్తున్నాయి. పాత వ్యవస్థ మారి నూతన సామాజిక వ్యవస్థ రూపుదిద్దుకోవటం ఈ యుగంలో జరిగిన ప్రధానమైన మార్పు. పవిత్ర మత యుద్ధాలు, మార్కోపోలోలాంటి మధ్య యుగాల యాత్రికులు ప్రాచ్య రాజ్యాలతో ఏర్పరచిన సంబంధాలు యూరోపు ఖండానికి నూతన విజ్ఞాన సమాచారాలను అందిచ్చాయి. ఫలితంగా వర్తక వాణిజ్యాలు బాగా వృద్ధి చెందాయి. యూరోపులో ప్రత్యేకంగా మధ్యధరా సముద్ర తీర ప్రాంతంలో నూతన నగరాలు అవతరించి వృద్ధిచెందాయి. సమాజంలో మధ్య తరగతి వర్గమను ఒక వర్గం రూపొందింది. ఫ్యూడల్ ప్రభువుల దోపిడికీ వ్యతిరేకంగా యూరోపులోని చాలా ప్రాంతాలలో రైతులు విప్లవోద్యమాలను ప్రారంభించారు. ఈ విధమైన మార్పులవల్ల క్రీ.శ. 1300-1500 మధ్యకాలంలో ఫ్యూడల్ వ్యవస్థ బీటలుపారి విచ్ఛిన్నం కావడం ప్రారంభమైంది. ఈ విచ్ఛిన్నత నుండి నూతన సామాజిక వ్యవస్థ అవతరించింది. దీనినే నూతన యుగావిర్భావంగా వర్ణించటం జరిగింది. ప్రజా జీవనపు సమస్త రంగాలలో నూతన యుగ ప్రభావం ప్రకటితమైంది. ఆధునిక యుగపు లక్షణాలైన సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమం, జాతి రాజ్యాల ఆవిర్భావం, ఆర్థిక వ్యవహారాల్లో పెట్టుబడిదారీ విధానం స్థానం పొందటం 15వ శతాబ్దంలో ఆరంభమై 16వ శతాబ్దంలో పటిష్టత పొందాయి.

అందువల్లనే 15వ శతాబ్దాన్ని ఆధునిక యుగపు మొదటి శతాబ్దంగా భావింపబడుతున్నది. మధ్యయుగాలు అంతరించి ఆధునిక యుగావిర్భావం కావడం ఒక్క యూరోపు ఖండ చరిత్రకే కాక యావత్ ప్రపంచ చరిత్రకు ప్రధానమైన విషయంగా భావింపబడుతున్నది. మధ్యయుగాల అంతర్థానానికి దారితీసిన కారణాలను మనం సవివరంగా తెలుసుకొందాం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) ఆధునిక యుగ ప్రధాన లక్షణాలను జాబితా వేయండి.

(అ) ..........................................................................................

(ఆ) ..........................................................................................

(ఇ) ..........................................................................................

(ఈ) ..........................................................................................

## 10.3 పునరుజ్జీవనం

చరిత్రలో జరిగిన రెండు కీలకమైన సంఘటనలతో మధ్యయుగాలు అంతరించటాన్ని సూచించటం సర్వసాధారణమైపోయింది. ఇవి సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమం. ఈ రెండింటిని గురించి తెలుసుకొనే ముందు వాటి అర్థాలను తెలుసుకొందాం.

సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని ఇంగ్లీషు భాషలో రినైసాన్స్ (Renaissance) అని పిలుస్తున్నారు. రినైసాన్స్ అనగా 'పునరుద్ధరణ'. లేక పునర్జన్మ అని అర్థం. రోమన్ కాథలిక్ చర్చి ప్రచారం చేసిన క్రైస్తవ మత ప్రభావాల వల్ల అడుగంటిన ప్రాచీన గ్రీకు రోమన్ భావాలకు, విలువలకు పునర్జన్మయన్న అర్థం చెప్పవచ్చును. గ్రీకు రోమన్ భావాల పునర్జన్మతో అవతరించిన బలవత్తరమైన మేధా శక్తులు మధ్యయుగాల భావనలను ఎదిరించి వాటి క్షీణతకు దోహదం చేశాయి. ఈ కారణంవల్లనే సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని ఆధునిక యుగ ఆరంభానికి దోహదపడిన మేధాశక్తిగా భావించటం జరుగుతున్నది. సాంస్కృతిక పునరుజ్జీవనం ఎప్పుడు జరిగింది? ఈ మార్పులు 15, 16 శతాబ్దాలలో జరిగాయని మనం ఇంతకు ముందు తెలుసుకొన్నాం. కాని యదార్థంలో ఈ మార్పులు 14వ శతాబ్దంలో ఆరంభమయ్యాయి. స్థూలంగా 15, 16 శతాబ్దాలను మనం సాంస్కృతిక పునరుజ్జీవన యుగంగా భావించవచ్చు. అయితే 15, 16 శతాబ్దాలలో ప్రాచుర్యం పొందిన ప్రాచీన గ్రీకు, రోమన్ భావాలలో సమన్వయలోపం ఉన్నదన్న విషయం మనం జ్ఞాపకముంచుకోవాలి. కాని ప్రాథమికంగా ఈ రెండు శతాబ్దాలు ఆలోచనాపరుల భావాలలో మార్పులు కలుగజేశాయి. తద్వారా ఆ రోజుల్లో సామాన్య ప్రజల ఆలోచన వ్యవహారాల్లో మతం, రాజకీయాలు సాంస్కృతిక పునరుజ్జీవన లలిత కళల పట్ల నెలకొని ఉన్న భావాలను, సాంప్రదాయాలను ఎదుర్కొన్నాయి.

### 10.3.1 పుట్టుక

ప్రాచీన యూరోపులో గ్రీకుల విద్యా విధానం మొట్టమొదటి శాస్త్రీయ తాత్విక చింతనగా భావింపబడుతున్నది. గ్రీకులు మానవ విజ్ఞానంలోని సాహిత్యం, తత్వశాస్త్ర, రాజకీయ, వైజ్ఞానిక శాఖలలో ప్రపంచానికి అపారమైన సేవలనందించారు. హోమర్, సోక్రటీస్, ప్లాటో, అరిస్టాటిల్ లాంటి కవులు, తాత్వికులు అందించిన సందేశాలలో మానవుని గురించిన ఆలోచనలే ప్రధానమైన విషయాలు. ప్రాపంచిక విషయాలన్నింటికీ మానవుడే కొలత బద్ధయన్న గ్రీకుల నానుడిలో పై భావమే వ్యక్తీకరింపబడింది. గ్రీకుల ఆలోచనలన్ని ప్రాథమికంగా మానవుడిని గురించే ఉన్నాయి. వారు భగవంతుడు దేవతల గురించి కూడా రాశారు. కాని దేవతలు

BRAOU

ఆధ్యాత్మికంగా అధికులన్న విషయం వర్ణించబడలేదు. మానవులకన్నా భగవంతుడు చాలా శక్తివంతుడైనందువల్లనే మానవుని భవిష్యత్తును నియంత్రించగల్గుతున్నాడని, అందువల్లనే నొసట వ్రాసిన రాతను మానవులు తప్పించుకోలేరని భావించేవారు. మానవుల కష్టాలను గురించి గ్రీకుల తాత్త్విక చింతన చాలా సానుభూతితో కూడి ఉంది. మానవుల గురించి, ఈ లోకంలో వారు అనుభవిస్తున్న పరిస్థితుల గురించి గ్రీకులు ఆలోచించారే కాని, మోక్ష సంప్రాప్తి, దైవ సాన్నిధ్యం లాంటి వాటిని గురించి వారు ఆలోచించలేదు.

అధ్యాత్మిక విషయాలకన్నా ప్రకృతి, బాహ్యప్రపంచ అధ్యయనానికే గ్రీకులు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారన్న విషయం మనం ప్రధానంగా గ్రహించాలి. వీటన్నిటి ఫలితంగా గ్రీకుల తాత్త్విక చింతన మానవ సంబంధమైన సమస్యలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. అందువల్లనే గ్రీకు తత్త్వశాస్త్రం, మానవతావాదంతో మమేకమైందని భావింపబడుతున్నది. భూమిపై నివసిస్తున్న మానవ జీవితం మంచిదిగాను సంతోషప్రదమైనదిగా చేయాలన్న ధ్యేయానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది. రోమన్లు కూడా ఇంచుమించుగా గ్రీకుల సాంప్రదాయాన్నే ఆదరించారు. మానవ ఔన్నత్యానికి ప్రాపంచిక చింతనలైన దండయాత్రలు రాజకీయ, న్యాయ శాస్త్ర వ్యవస్థలు మొదలైన వాటిని రోమన్ నాగరికత సాధించిన గొప్ప విషయాలకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చును.

## 10.3.2 వ్యాప్తి

గ్రీకు, రోమన్ నాగరికతల క్షీణత తర్వాత యూరోపులో వ్యాప్తిచెందిన క్రైస్తవమతం గ్రీకు, రోమన్ సంప్రదాయాలను ఆక్షేపించింది. క్రైస్తవమతం మానవజన్మ పాప ఫలితమైనదిగా భావిస్తుంది. అందువల్ల పశ్చాత్తాపుడైన మానవుడు క్షమించబడి, క్రైస్తవ మతావలంబకుడు కావాలి. పశ్చాత్తాపము పొందిన మానవుడు పాప పరిహారము పొందుటకు ప్రయత్నించాలి. క్రైస్తవమత సాంప్రదాయానుసారం భూమిపై మానవజన్మ శోకభరితమైనది. భగవంతుడు, మతం మొదలగు విషయాలను గురించి క్రైస్తవ బోధనలను అనుసరించుట ద్వారానే భూమిపైగల శోకభరితమైన మానవజన్మ అంతిమ మోక్షం పొందగలదని క్రైస్తవ మతం బోధిస్తున్నది. ఈ కారణాలవల్లనే క్రైస్తవ మతం మానవుల స్వేచ్ఛాభావనలకు సంకెళ్లు తగిలించిందని మనం గ్రహించాలి. మరొక పక్క క్రైస్తవ మతం జీవితానంతర మోక్ష సంప్రాప్తికి మానవ జీవన సరళికి లోబడి ఉండాలని కూడా ప్రబోధించింది. ఇంతకు ముందు చర్చించినట్లుగా క్రైస్తవమతం పరలోక సంబంధమైన విషయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. యూదు, హిందూ, బౌద్ధ, ఇస్లాం మతాలన్నిటికీ ప్రకృతి భావన ఒకే రకంగా ఉంది. ఈ లోకంలోని మానవజీవనం "వచ్చే జన్మకొరకు, మోక్ష సంప్రాప్తి కొరకు జరుగుతున్న నిర్విరామ కృషి"యని క్రైస్తవమతం ఎల్లప్పుడు అంగీకరిస్తూనే ఉన్నది. ఈ దృక్పథంలో మానవ జీవితం విస్తృత విశాల కార్యక్రమంలోని అంతర్భాగం. గ్రీకు, రోమన్ తాత్త్విక భావనలకు చెందిన కొన్ని విషయాలను క్రైస్తవమతం ఎందుకు నిరుత్సాహపరచి అణచివేసిందో తెలుసుకోవడం ఇప్పుడు చాలా సులభం. గ్రీకు తాత్త్విక భావాలు మానవున్ని మహోన్నత శిఖరాలకు తీసుకొని వెళ్లాయి. మానవ జీవనం మతబోధనలకు లొంగి వినమ్రమై ఉండాలని క్రైస్తవ చర్చి భావించింది. మానవాళి రక్షకునిగా భగవంతుని కీర్తించిన క్రైస్తవమతం మానవ జీవితానికి చాలా తక్కువ స్థాయిని కట్టబెట్టింది. మంచిచెడ్డల, నిజానిజాల నిర్ధారణకు హేతుబద్ధమైన మానవుల ఆలోచనలకు మతం అడ్డుకట్టవేసింది. ఈ విధంగా మధ్యయుగాలలో క్రైస్తవ మతం వృద్ధిచెంది ప్రాచీన గ్రీకు, రోమన్ తాత్త్విక భావనలతో సంబంధం కలిగిన మానవతా భావాలను బాగా వ్యతిరేకించింది.

## 10.3.3 ప్రభావాలు

సాంస్కృతి, పునరుజ్జీవన కాలంలో గ్రీకు భావాలు వెల్లుబికి మరల ప్రాపకం పొందాయి. ఈ విషయాన్ని మనం ఇంకొంచెం విపులంగా పరిశీలిద్దాం. మధ్యయుగాల చివరిదశ (13, 14వ శతాబ్దాలు)లో ఇటలీలోని కొందరు రచయితలు, మేధావులు గ్రీకుల విజ్ఞానంలో ప్రావీణ్యత సంపాదించుకొన్నారు. మానవుడే అన్ని విషయాల నిర్ధారకుడన్న గ్రీకుల మానవతా భావాన్ని ఇటలీలోని మారండోలాకు చెందిన పికో పునరుద్ధరించసాగటం ఇందుకు ఉదాహరణ. ఆయనలాంటి వారు ఈ లోకంలో మానవ జీవితపు పాత్రను గురించిన క్రైస్తవమత భావాలకు అసంతృప్తిని వ్యక్తీకరించారు. రోమన్ కాథలిక్ చర్చి తన సాంప్రదాయాలలో ఇప్పటికే పూర్తిగా కపటత్వాన్ని ప్రదర్శించసాగింది. చాలామంది పోపులు, బిషప్పులు, (మత గురువులు) ఇతరులకు పవిత్రతను సంతృప్తిని బోధిస్తూ తాము మాత్రం యదార్థంలో విలాసవంతమైన జీవితం గడపసాగారు. అందువల్లనే క్రైస్తవ చర్చిలోనే బోధనలను గురించి వ్యతిరేకత వెల్లుబుకటం సహజమైన విషయం. ఈ విధంగా యూరోపు ఖండంలో మానవతా వాదం స్థానం పొందసాగింది.

BRAOU

ఈ సమయంలోనే మరొక ప్రధానమైన సంఘటన జరిగింది. క్రీ.శ. 1453వ సంవత్సరంలో అప్పటి దాకా బైజాంటైన్ క్రైస్తవ సామ్రాజ్యానికి రాజధానిగా ఉన్న కాన్‌స్టాంటినోపిల్ పట్టణాన్ని తురుష్కులు వశపర చుకొన్నారు. యూరోపు ఖండానికి తూర్పు భాగంలో గల తెగలవారు ముస్లింలుగా పిలువబడేవారు. రెండువేల సంవత్సరాలుగా గ్రీకు నగరంగా ప్రసిద్ధి చెందిన కాన్‌స్టాంటినోపిల్‌లో అనేకమంది గ్రీకు విద్వాంసులు నివసి స్తుండేవారు. బైజాంటైన్ సామ్రాజ్యం రోమన్ సామ్రాజ్యంలో అంతర్భాగమైనప్పటికీ తరతరాలుగా కాన్‌స్టాంటినో పిల్ గ్రీకుల విజ్ఞాన కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. కాన్‌స్టాంటినోపిల్ పట్టణం తురుష్కుల వశమైనందున గ్రీకు విద్వాంసులందరూ పశ్చిమ యూరోపుకు ముఖ్యంగా రోమ్‌కు తరలివెళ్లారు. వలస వెళ్లిన గ్రీకు విద్వాం సులు తమతో అనేకమైన గ్రీకు విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను, వ్రాతప్రతులను రోమ్ నగరానికి తీసుకొని వెళ్లారు. ఇందువల్ల యూరోపు ఖండంలో గ్రీకుల విజ్ఞానానికి మరో పునర్జన్మ లభించింది. అందువల్లనే ఈ సంఘటనను సాంస్కృతిక పునరుజ్జీవనంగా పిలుస్తున్నారు.

ఈ విధమైన వాతావరణంలో యూరోపు ఖండంలో చాలా విధాలుగా మార్పులు సంభవించాయి. (1) ప్రాచీన గ్రీకు తత్త్వవేత్తలు బాగా పరిచయమయ్యారు. మానవుడు సృష్టిని గురించిన క్రైస్తవ మత సాంప్ర దాయ భావాలను ప్రజలు ప్రశ్నించసాగారు, (2) ఇంతకు ముందు తెలియనటువంటి వైద్య విజ్ఞాన శాస్త్ర రంగాలలో గ్రీకుల భావాలు బాగా ప్రాచుర్యం పొంది నూతన విజ్ఞాన ప్రగతికి బాగా దోహదం చేశాయి. (3) సహేతుకమైన మానవ మేధస్సు వినియోగంలో మానవుని పాత్ర పండితులను ఆకర్షించింది. (4) అప్పటి దాకా మత ప్రభావంలో మగ్గిపున్న సారస్వతం, లలిత కళలను మానవుడు నూతన మార్గం పట్టించాడు. మానవుని దృష్టి ప్రకృతి పరిశీలనపై కేంద్రీకరించబడింది.

సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదం చేసిన మరొక ప్రధాన విషయాన్ని మనం ఈ సందర్భంలో పరి శీలించాల్సి ఉంది. ఇదే ముద్రణా యంత్ర ఆవిష్కరణ. మొట్టమొదటగా 1450 సంవత్సరంలో గూటెన్‌బర్గు చలనం గల అక్షరాల అచ్చులను ఉపయోగిస్తూ ముద్రణాయంత్రాన్ని ఆవిష్కరించాడు. ఇది విజ్ఞాన వ్యాప్తిని బాగా ప్రభావపరిచింది. అప్పటిదాకా పుస్తకాలను చేతితో వ్రాసేవారు. అందువల్ల సామాన్యులకు గ్రంథాలు అందుబాటులో ఉండేవికావు. అంతేగాక చర్చి పురోహితులే గ్రంథాలు వ్రాస్తుండేవారు గనుక విద్యపై చర్చికే ఎక్కువ నియంత్రణా అధికారం ఉండేది. ముద్రణా యంత్ర ఆవిష్కరణతో విద్యపై చర్చికి గల నియంత్ర ణాధికారం తొలగిపోయింది. గ్రంథాలు చాలా సులభంగా సుందరంగా అతి తక్కువ ధరలో సామాన్యులకు అందించబడసాగాయి. ఒక విధంగా ముద్రణా యంత్ర ఆవిష్కరణ సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని సఫలం చేయగల్గింది.

BRAOU

యూరోపులోని స్థానిక భాషలు బాగా ప్రాచుర్యం పొందటం మరొక ప్రధాన మార్పు. రోమన్ కాథలిక్ చర్చి ఉపయోగిస్తున్న లాటిన్ భాషకు భిన్నమైన ఇటాలియన్ భాష సారస్వత భాషగా వాడుకలోకి తేబ డింది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇటాలియన్ కవి అలెగెరిడాంతే ప్రసిద్ధమైన "డివైన్ కామెడీ" అనే పురా ణాన్ని ఇటాలియన్ భాషలో వ్రాయటం ద్వారా ఆ భాషకు గౌరవాన్ని కలుగజేశాడు. డాంతే క్రైస్తవమత నీతి శాస్త్రం నుండి గ్రహించిన విషయాలతో ఈ గ్రంథాన్ని రచించాడు. పాపులైన మానవులకు భగవతానుగ్రహంగా మోక్షమార్గం ప్రాప్తింపచేయటమే ఈ గ్రంథంలో వర్ణించబడినప్పటికీ మానవ కృషి, అతని స్థాయి కూడా వర్ణించబడింది. ఈ విధంగా డాంతే గ్రీకుల తాత్త్విక చింతనా ప్రభావంతో మానవతా సాంప్రదాయాన్ని అనుస రించాడు. పెట్రార్క్, మెకియవెల్లీ, సెర్వాంటాజ్, ఎరాస్మస్, ఫ్రాన్సిస్ బేకన్, షేక్స్పియర్ మొదలైన రచయి తలందరూ తమ రచనలలో సాంస్కృతిక పునరుజ్జీవనం ప్రధానమైన మానవతా విషయాలపట్ల ఆసక్తిని పెంపొందించారు.

ఈ సందర్భంలో ప్రఖ్యాత డచ్ మేధావి డేసిడారియస్ ఎరాస్మస్ పేరును మనం గుర్తుపెట్టుకోవాల్సి ఉంది. క్రైస్తవమత విశ్వాసం సడలించకుండానే ఎరాస్మస్ పవిత్ర బైబిల్ గ్రంథాన్ని విమర్శనాత్మకంగా పరి శీలించాడు. ఆయన ఈ విధంగా పవిత్ర గ్రంథాల హేతుబద్ధమైన విమర్శనాత్మక పరిశీలనలకు నాందిపలికాడు. అంతేగాక ఎరాస్మస్ గొప్ప మానవతావాది. ఆయన 'In the Praise of Folly' అనే సుప్రసిద్ధ గ్రంథాన్ని రచిం చాడు. ఆయన ఇందులో మానవుని లోపాలను, పాపాలను క్రైస్తవ ఇతర మతాలు చెప్పినట్లుగా, దోషంగా భావిం చనక్కరలేదని, సానుభూతితోను, హాస్య చతురతతోను అర్థం చేసుకోవాల్సి ఉంటుందని వివరించాడు. ప్రపం చంలో మానవ జీవన స్వభావం పట్ల సాంస్కృతిక పునరుజ్జీవనం ఎంతగా శ్రద్ధ వహించిందో దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు.

ఎరాస్మస్‌లాంటి వారు క్రైస్తవ మతంలో సంస్కరణోద్యమానికి విత్తనాలుకూడా చల్లారు. వారు చాలా నిస్సంకోచంగా అనాటి పోపుల క్రైస్తవ మత నాయకుల భోగలాలస జీవితాన్ని నిశితంగా విమర్శించారు. జీసస్ క్రైస్తు అనుసరించిన శాంతియుత విధానానికి భిన్నంగా, క్రైస్తవ మతంలోని నాయకులకు వ్యతిరేకంగా యుద్ధం చేయమని నినాదం కూడా ఇచ్చారు. ప్రతివారు అధ్యాత్మిక విషయాలలో ఏమిచేయాలన్నది చర్చి నిర్ణయించటాన్ని వారు నిశితంగా ప్రశ్నించారు. పోపులు, పురోహితులు చెప్పినట్లుగా గాక వ్యక్తిపరమైన స్వేచ్ఛ వివేకాలతో ప్రతి క్రైస్తవుడు బైబిలును అర్థం చేసుకోవాల్సి ఉంటుందని భావించబడింది. ఈ భావమే అంతిమంగా 16వ శతాబ్దంలో ప్రఖ్యాత సంస్కరణవాది అయిన మార్టిన్ లూథర్ నాయకత్వంలో ప్రొటెస్టెంటు సంస్కరణోద్యమానికి ప్రధాన శక్తిగా నిలిచింది.

సాంస్కృతిక పునరుజ్జీవనం కలుగజేసిన మొట్టమొదటి ప్రభావం నూతన మేధా జాగృతి. ఇది ప్రజలలో పరిశోధనా భావనలకు దారితీసింది. మతపరమైన విద్యకే పరిమితంకాని మానవ హేతువు జ్ఞానాన్వేషణకు ప్రథమ తాంబూలం లభించింది. ఫలితంగా అనేక శాస్త్రీయ పరిశోధనలు ప్రోత్సహించబడి ప్రజలకు వివరించబడ్డాయి. సాంస్కృతిక పునరుజ్జీవన ప్రభావం ఇటలీ దేశస్థుడైన లియోనార్డో డావిన్సీలో మనకు ద్యోతకమవుతుంది. ఆయన ప్రఖ్యాత శిల్పియేకాదు చిత్రకారుడు కూడా. జ్ఞానాన్వేషణగల గొప్ప మేధావి. ఆయన మానవ శరీర శాస్త్రంలో పరిశోధనలు గావించి అనేకమైన యాంత్రిక పరికరాలను కనుక్కోవటమే గాకుండా విమానాలు, జలంతర్గాముల ఆవిష్కరణలకు (కనుక్కోవటానికి) కూడా మార్గదర్శకుడయ్యాడు. కోపర్నికస్, గెలీలియో లాంటి శాస్త్రజ్ఞులు ఖగోళ శాస్త్రంలో పరిశోధనలు గావించి అప్పటిదాకా నమ్మిన విశ్వానికి భూమియే కేంద్రమన్న సిద్ధాంతాన్ని సవాలు చేశారు. ఈ కాలంలోనే దూరదర్శిని కూడ ఆవిష్కరించబడింది. సాంస్కృతిక పునరుజ్జీవనం విశ్వాసయుగాన్ని విజయవంతంగా ఎదిరించి హేతుయుగ స్థాపనకు దోహదం చేసింది.

రాజకీయ రంగంలోకూడా చాలా మార్పులు సంభవించాయి. మధ్యయుగాలలో చర్చి చక్రవర్తులను నియంత్రించగల్గింది. రాజకీయ పాలకులు క్రైస్తవ నీతిశాస్త్రానికి లొంగి ఉండాలని భావించబడేది. సాంస్కృతిక పునరుజ్జీవన కాలంలో నికోల్, మెకియవెల్లి లాంటి రచయితలు మతపరమైన నీతిశాస్త్రం రాజులకు మార్గదర్శకం కారాదన్న ప్రధాన భావాన్ని ప్రచారం చేశారు. రాజ్యాధికార పటిష్టతకు, విస్తరణకు మాత్రమే రాజకీయాలు పరిమితమై ఉండాలన్నారు. అయితే కొన్ని సందర్భాలలో ఈ విధమైన భారం ప్రమాదకారిగా పరిణమించి పాలకులు నీతిని పూర్తిగా విడనాడే ప్రమాదం కూడా ఉంది. మరొక భావంలో ఇది చాలా కీలకమైన విషయం. ఈ భావం చర్చికి వ్యతిరేకంగా పాలకుల అధికారం పెరగడానికి దోహదపడింది. యూరోపులో రాజకీయాలకు మతపరమైన స్వేచ్ఛ లభించింది. స్వతంత్రంగా ఉండాలనే రాజుల కోరికలకు ఈ రాజకీయ భావన బాగా తోడ్పడింది. యూరోపు ఖండంలోని ప్రధాన భూభాగాలలో జాతి వాదంపైన ఆధారపడిన స్వతంత్ర రాజ్యాలు అవతరించాయి. పవిత్ర రోమన్ సామ్రాజ్య ప్రాధాన్యత క్షీణించిన విషయం మనం ఇదివరకే తెలుసుకొన్నాం. రాజ్యాలపై చర్చికి గల అధికారాలు గూడా అంతరించాయి. సాంస్కృతిక పునరుజ్జీవన ఫలితంగా జాతివాదం ప్రాతిపదికగా చాలా స్వతంత్ర రాజ్యాలు అవతరించాయి. మొదట యూరోపులోను తరువాత ఆసియా, ఆఫ్రికా ఖండాలలో జాతి రాజ్యాలు ఏర్పడటంతో మరో మూడు శతాబ్దాలు పట్టాయన్న విషయం సందేహంలేదు. సాంస్కృతిక పునరుజ్జీవన కాలంలోనే జాతి రాజ్యాల భావన రూపుదిద్దుకొన్నదన్న సంగతి మనం గుర్తుంచుకోవాలి.

యూరోపులో నూతన రాజ్యాల ఆవిర్భావంతో పాటు సుదూరాన ఆవిష్కరించబడిన భౌగోళిక ప్రాంతాలలో వలసలు స్థాపించటం ద్వారా సంపన్నత చేకూరటం ప్రారంభమైందన్న విషయం మనం విస్మరించరాదు. సాంస్కృతిక పునరుజ్జీవనం ప్రత్యక్ష పరోక్ష ఫలితాలే జాతివాదం, వలసవాదం, నూతన జ్ఞానాన్వేషణ, భౌగోళిక ప్రదేశాల ఆవిష్కరణలవల్ల యూరోపియన్ రాజ్యాలు ఆర్థికంగాను, సైనికంగాను శక్తివంతంకాగల్గాయి. ఫలితంగా ఆ రాజ్యాలకు మొదట స్వదేశీయులపైన అటు తరువాత దూర ప్రాంతాల ప్రజలపైన అధికారం ప్రాప్తించింది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

(1) "పునరుజ్జీవనం' అంటే 'పునరుద్ధరణ' లేదా 'పునర్జన్మ' లేదా 'భావాల పునరుద్ధరణ'. ఇది మేధావుల ఉద్యమానికి, తద్వారా మధ్యయుగాల క్షీణతకు దోహదం చేసింది."

పై వాక్యం సరైనదో కాదో సూచించండి.

(అ) తప్పు (ఆ) ఒప్పు

(2) క్రింది వాటిని జతపరచండి

| | | |
|---|---|---|
| (అ) గుటెన్‌బర్గ్ | ( ) | (1) ది డివైన్ కామెడి |
| (ఆ) అలిగేరిదాంటే | ( ) | (2) ప్రింటింగ్ ప్రెస్ |
| (ఇ) డెసిదారియస్ ఇరాస్మస్ | ( ) | (3) ది ప్రేయిస్ ఆఫ్ ఫోల్లి |

## 10.4 మత సంస్కరణోద్యమం

మత సంస్కరణోద్యమమనగా చర్చి వ్యవస్థలో సంస్కరణలు. క్రైస్తవ మతంలో మొలకెత్తిన ప్రొటస్టెంటు ఉద్యమం రోమన్ కాథలిక్ చర్చి వ్యవస్థను ఎదుర్కొంది. సాంస్కృతిక పునరుజ్జీవనం ద్వారా ఉత్తేజం పొందిన మేధాశక్తుల ప్రోద్బలమే ప్రొటెస్టెంటు ఉద్యమానికి మూలకారణం. సాంస్కృతిక పునరుజ్జీవనం మత సంస్కరణోద్యమం రెండూ పరస్పర సంబంధాలు కల్గిన సంఘటనలన్న విషయం మరచిపోరాదు. ఇప్పుడు మనం యూరోపు ఖండంలో ఏవిధంగా ఆరంభమై వ్యాప్తిచెందిందో దాని, ప్రభావమేమిటో పరిశీలిద్దాం.

ఆంగ్లభాషలో ప్రొటెస్టు అనగా ధిక్కరణ అని అర్థం. ప్రొటెస్టెంటు సంస్కరణోద్యమమనగా కాథలిక్ చర్చి అనుసరిస్తున్న సాంప్రదాయాలపట్ల ధిక్కరణ ఉద్యమమని చెప్పవచ్చును. ఇంతకు ముందు వివరించిన ట్లుగా కాథలిక్ చర్చి అతిశక్తివంతమైన వ్యవస్థగా అవతరించి, రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని అపరిమితమైన సంపదను, ఆస్తులను కేంద్రీకరించుకొంది. చర్చి అధికారాలలో చాలా మంది పాపకార్యాలు కూడా చేయనారంభించారు. ఇలాంటి పరిస్థితులు ఏ వ్యవస్థలోనైనా ఏర్పడక తప్పదు. అనేక మంది ప్రజల జీవితాలపై నియంత్రణను కలిగియున్న మత వ్యవస్థ కూడా అవినీతి దుర్మార్గ కపటత్వాలకు నిలయమైపోయింది. నిరాడంబర విలువలు, పవిత్రత, శాంతి, అహింస మార్గాలకు నిరాదరణ ప్రాప్తించింది. సామాన్యులపై, చక్రవర్తులపై, రాజులపై పెత్తనం చెలాయించటంలోనే చర్చి వ్యవస్థ తలమునకలైపోయింది. చర్చికి మూల్యంచెల్లించటం ద్వారా పాపములనుండి పరిహారము పొందవచ్చునని కొందరు పోపులు ప్రబోధించారు. అలాంటి మూల్యాలను "ఇండల్జన్సులు" అని పిలువసాగారు. ఆంగ్ల భాషలో ఇండల్జన్సు అనగా 'యథేచ్ఛా విహారము' అని అర్థం. ఎలాంటి పాప కార్యాలను చేసిన భగవంతుని చర్చికి దానధర్మాలు చేయుటద్వారా భగవదానుగ్రహం పొందవచ్చుని భావిస్తుండేవారు. 15, 16 శతాబ్దాలలో చర్చి అధికారులు ఇండల్జన్సు అను పాపపరిహార పత్రములను అమ్మటం ద్వారా వచ్చిన సంపదను పోపు, బిషప్పులు భోగలాలస జీవితం గడపటానికి, భగవంతుని కీర్తిని చాటే పెద్ద పెద్ద చర్చి భవనాలు నిర్మించటానికి ఉపయోగించుకొన్నారు. పాపపరిహార పత్రముల అమ్మకం అవినీతి దాయకమైనదేగాక ధనవంతులు తాము చేసిన పాపాలను చర్చి అధికారుల చేత మాఫీ చేయించుకొని పుణ్యము కొనుక్కోవచ్చుననే భావం స్థిరపడింది. ధనవంతులు మరింత పాపభూయిష్టులై విశృంఖల జీవనం గడపటానికి ఇవి బాగా ఉపయోగపడ్డాయి.

మార్టిన్ లూథర్ స్వయాన పవిత్రమైన కాథలిక్ పురోహితుడు. ఉన్నత స్థానాల్లో ఉన్న చర్చి అధికారుల కపట జీవన వ్యవహారాలతో విసిగిపోయాడు. అయితే మార్టిన్ లూథర్ కేవలం చర్చి వ్యవస్థలోని కపటత్వాన్ని మాత్రమే ప్రశ్నించలేదు. అనేకమైన ప్రాథమిక ప్రశ్నలను లేవనెత్తాడు. బైబిలు గ్రంథం భగవంతుని ప్రవచనంగా భావిస్తూ, కేవలం చర్చి అధికారుల వ్యాఖ్యానాలను మాత్రమే అనుసరించమని చెప్పటం సరికాదని లూథర్ అన్నాడు. బైబిలులోని విషయాలను ప్రజలకు వివరించి చెప్పే అధికారం తమకే ఉందని పోపులు, బిషప్పులు, చర్చి అధికారులు వాదించసాగారు. చర్చి అధికారులు తమను ప్రజలకు భగవంతునికి మధ్య, మధ్యవర్తులమని ప్రకటించుకొన్నారు. భగవంతుని అనుగ్రహం, మోక్ష సంప్రాప్తి పొందటంలో సామాన్యులకు చర్చి అవసరమని కూడా వివరించారు. ఈ వాదాన్ని మార్టిన్ లూథర్ బాగా నిరసించాడు. భగవంతుని మాటల మీద నమ్మకం, నిరంతర ప్రార్థనల ద్వారా ప్రజలు భగవత్ సాన్నిధ్యం పొందవచ్చునని కూడా అన్నాడు. లూథర్ వివరణలు చాలా సూటిగా ఉన్నాయి. లూథర్‌కు, పోపుకు మధ్య సంధానం కుదర్చటానికి

అనేక ప్రయత్నాలు చేయబడి విఫలమయ్యాయి. క్రీ.శ. 1517 సంవత్సరంలో ప్రథమంగా పోపును ఉద్దేశిస్తూ మార్టిన్ లూథర్ ప్రశ్నల పరంపర వ్రాసి జర్మనీలోని ఉటన్‌బర్గ్ కాథెడ్రల్‌లో ప్రదర్శించాడు. 1520 సంవత్సరంలో లూథర్ కాథలిక్ చర్చిని విడిచిపెట్టినప్పటికే, 1517 సంవత్సరంలోనే సంస్కరణోద్యమం ప్రారంభమైంది. లూథర్ ప్రకటించిన ప్రశ్నా పరంపరతో చాలామంది చర్చి అధికారులు ఏకీభవించారు. దీనితో యూరోపు ఖండ చరిత్ర గతిని మార్చిన మత సంస్కరణోద్యమం ప్రారంభమైంది. ఫలితంగా యూరోపులోని అనేక ప్రాంతాలలో రోమన్ కాథలిక్ చర్చిపట్లగల విధేయతకు భంగం వాటిల్లి నూతనమైన చర్చిశాఖ ఆవిర్భవించింది. ఈ నూతన చర్చి శాఖనే "ప్రొటెస్టెంటిజం"గా వ్యవహరించబడింది.

ప్రొటెస్టెంటు ఉద్యమం ఏకీకృతమైన ఉద్యమంకాదన్న విషయం మనం గుర్తుంచుకోవాల్సి ఉంది. కాథలిక్ చర్చికి వ్యతిరేకంగా కొందరు లూథర్‌తో చేతులు కలిపారేకాని తాత్త్విక, మత సమస్యల విషయంలో వారు లూథర్‌తో విభేదించారు. తర్వాత రోజుల్లో ప్రొటెస్టెంటు ఉద్యమం క్రైస్తవ మతంలో అనేక శాఖలు ఆవిర్భవించటానికి దారితీసింది క్రైస్తవ మతంలో "లూథరన్లు, బాప్టిస్టులు, కాంగ్రిగేషనిస్టులు, ప్రెస్బిటేరియనులు, కాల్వినిస్టులు" అను వివిధ శాఖలు స్థానం కల్పించుకొన్నాయి. ప్రపంచంలో క్రైస్తవమతంలో ఇప్పుడు దాదాపు వందకు పైగా ప్రొటెస్టెంటు మత శాఖలు ఉన్నాయి. ఏసుక్రీస్తు బోధలు, బైబిలు గ్రంథాన్ని అర్థంచేసుకోవటానికి స్వేచ్ఛ కావాలన్న నినాదంతో కాథలిక్ చర్చి అధికారాన్ని విజయవంతంగా ఎదిరించటం జరిగింది.

## 10.4.1 కారణాలు

కేవలం అధ్యాత్మిక మత సంబంధమైన విభేదాలవల్లనే కాథలిక్ చర్చిపట్ల మార్టిన్ లూథర్ ప్రదర్శించిన వ్యతిరేకత వెల్లడైందని భావించరాదు. రాజకీయ, ఆర్థికపరమైన కారణాలు కూడా తోడ్పడ్డాయి.

### (అ) రాజకీయ కారణాలు

కాథలిక్ చర్చికి వ్యతిరేకంగా లూథర్ తలపెట్టిన విప్లవానికి జర్మనీలోని కొన్ని రాజకీయ, ఆర్థిక కారణాలు గూడా సహాయపడినాయి. ఆ రోజుల్లో నామమాత్రంగా పవిత్ర రోమన్ సామ్రాజ్యంలో భాగంగా ఉన్న జర్మనీ చిన్న చిన్న రాజ్యాలుగా విభజింపబడి ఉంది. ఈ చిన్న చిన్న రాజ్యాలకు చెందిన రాజులు రోమన్ చక్రవర్తి, పోపు నియంత్రణ నుండి స్వేచ్ఛ పొందాలని భావిస్తుండేవారు. ఇలాంటి రాజులందరూ మార్టిన్ లూథర్‌ను బలపరుస్తూ తమ తమ ప్రాంతాలలో ఆయన ఉద్యమానికి రక్షణ కల్పించారు. ఇతర చోట్ల గల రాజులు కాథలిక్ చర్చి అధికారాన్ని ధిక్కరించటానికి ఇతర కారణాలు గూడా ఉన్నాయి. ఇంగ్లండులో ఎనిమిదవ హెన్రీరాజు వ్యక్తిగత కారణాలవల్ల పోపును వ్యతిరేకించాడు. ఆయన తన మొదటి భార్యకు విడాకులివ్వాలని భావించగా కాథలిక్ చర్చి, పోపు అందుకు అంగీకారం ఇవ్వలేదు. వారు హెన్రీరాజును క్రైస్తవ మతం నుండి వెలివేశారు. అప్పుడు ఎనిమిదవ హెన్రీరాజు ఇంగ్లండును కాథలిక్ చర్చి నుండి వేరుచేసి స్వతంత్రమైన ప్రత్యేక "ఆంగ్లికన్ చర్చిని" ఏర్పాటు చేశారు.

BRAOU

### (ఆ) ఆర్థిక కారణాలు

మత సంస్కరణోద్యమానికి ఆర్థిక కారణాలు కూడా దోహదం చేశాయి. వాటిలో (1) జర్మనీలోను, యూరోపులోను గల కొందరు రాజులు తమ తమ ప్రాంతాలలో చర్చి వ్యవస్థకు గల సంపద, ఆస్తులపైన అధికారం పొందటం కొరకు కాథలిక్ చర్చిని వ్యతిరేకించారు. (2) అనేక చోట్ల గల సంపన్న కుటుంబాల వారు వడ్డీ వ్యాపారాన్ని చేస్తూ రాజులకు చక్రవర్తులకు ఎక్కువ మొత్తంలో అప్పు ఇచ్చారు. అప్పులు ఇచ్చిన సంపన్న వ్యాపారస్తుల కొరకు స్వేచ్ఛ కావాలనుకున్నారు. (3) ప్రొటెస్టెంటు ఉద్యమ ఫలితంగా రోమన్ కాథలిక్ చర్చి వ్యవస్థకు చెందిన అపరిమితమైన సంపద, ఆస్తులు, వెండి బంగారాలు రాజులచే స్వాధీనం చేసుకోబడినాయి. ఈ ఆస్తుల స్వాధీనంవల్ల రాజులు అపరిమిత సంపన్నులైపోయారు. వారందరూ మార్టిన్ లూథర్‌ను బలపరచడానికి ఇదే కారణం. (4) యూరోపు ఖండంలోని వివిధ ప్రాంతాలలో కొత్తగా మధ్యతరగతి వరం ఆవిర్భవించి ప్రొటెస్టెంటు ఉద్యమానికి పరోక్షంగా తోడ్పడింది. యూరోపియన్ నావికులు అమెరికాలాంటి నూతన భౌగోళిక ప్రాంతాలను కనుక్కొన్నారు. వీటన్నిటి ఫలితంగా చైనా, భారతదేశాలతో వర్తక వాణిజ్యాలు బాగా వృద్ధి అయ్యాయి. అయినప్పటికీ కాథలిక్ చర్చి వర్తక, వాణిజ్యాలను నిరుత్సాహపరిచింది. సైద్ధాంతికంగా రోమన్ కాథలిక్ చర్చి రుణాలమీద వడ్డీ వసూలు చేయటాన్ని అనుమతించలేదు. వడ్డీల వసూలు

లేకుండా ఏవిధమైన బ్యాంకింగ్ వ్యాపారం కొనసాగదన్న విషయం మనం గమనించాల్సి ఉంది. ప్రొటెస్టెంటు ఉద్యమం వడ్డీ వసూళ్లను అంగీకరించటమే గాక ధర్మ వడ్డీ వసూలు చేయటం పాపంకాదని ప్రకటించింది.

ఈ విధంగా ప్రొటెస్టెంటు ఉద్యమం యూరోపు ఖండంలోని వర్తక వాణిజ్యాల అభివృద్ధికి బాగా దోహదం చేసింది. లూథర్ ఇతర ప్రొటెస్టెంటు నాయకులు ప్రజలను కష్టించి పనిచేస్తూ నిరాడంబరతను అలవరచుకోవాలని ప్రబోధించటం మనం గుర్తుంచుకోవాల్సి ఉంది. ప్రజలు స్వార్థాన్ని, భోగలాలసతలను విడనాడాలని కూడా ప్రొటెస్టెంటు మతం బోధించింది. కఠోరశ్రమ, నిరాడంబర జీవన సరళి సూత్రాలను, నైతిక మతవర్గాలు బోధించాయి. ఈ బోధనలు మానవునిలో నూతన ఉత్తేజాన్ని కలుగజేసి ఆర్థికంగా ప్రధానమైన వర్తక వాణిజ్యాలకు దారితీశాయి. అప్పటికి కొత్త భూభాగాలను కనుక్కోవటం వల్ల ఆర్థిక వ్యవహారాలకు బాగా ప్రోత్సాహం లభించింది. యూరోపియన్ ప్రజల సామాజిక, ఆర్థిక జీవనంలో వచ్చిన మార్పులను ప్రొటెస్టెంటు ఉద్యమం స్థిరీకరించింది.

## 10.4.2 వ్యాప్తి

ప్రొటెస్టెంటు సంస్కరణోద్యమం జర్మనీలో ప్రారంభించబడి యూరోపులోని ఉత్తర ప్రాంతాలకు వ్యాప్తి చెందింది. జర్మనీ పూర్తిగా హాలెండ్, నార్వే, స్వీడన్, డెన్మార్క్, స్కాట్‌లాండ్, ఇంగ్లండులు ప్రొటెస్టెంటు ఉద్యమాన్ని స్వీకరించాయి. యూరోపులోని దక్షిణ ప్రాంతాలైన ఇటలీ, ఫ్రాన్స్, స్పెయిన్, పోర్చుగల్ దేశాలు రోమన్ కాథలిక్ చర్చిని అభిమానించాయి. దక్షిణంలో గ్రీసు, ఉత్తరంలో రష్యాలలో ఆది నుంచి ఆర్థోడాక్స్ (సాంప్రదాయక) చర్చి అని పిలువబడే ప్రత్యేక చర్చి వ్యవస్థలు నెలకొన్నాయి. వాటి ప్రసక్తి ప్రస్తుతం చర్చనీయాంశం కాదు.

## 10.4.3 ప్రభావాలు

ప్రొటెస్టెంటు మత సంస్కరణోద్యమం వల్ల కూడా అనేకమైన ఫలితాలు సంభవించాయి. మోక్షసంప్రాప్తి అన్వేషణలో వ్యక్తికి స్వేచ్ఛ లభించటం తద్వారా ఆలోచనా స్వాతంత్ర్యానికి ప్రోత్సాహం లభించింది. ఈ ఆలోచనా స్వాతంత్ర్యం వల్లనే యూరోపు ఖండం యావత్ ప్రపంచంలో ప్రధానమైన పాత్రను నిర్వహించగల్గింది. ఈ విషయంలో సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమానికి మార్గదర్శకత్వం వహించింది కాని మత సంస్కరణోద్యమ పితామహుడైన మార్టిన్ లూథర్ ఆలోచనా స్వాతంత్ర్యానికి స్వయంగా వ్యతిరేకి. చర్చి అధికారాన్ని ప్రశ్నించినప్పుడు మార్టిన్ లూథర్ అధికారాన్ని ప్రశ్నించటమన్న భావాన్ని సమర్థించాడు. కాని ఆయనే విశ్వాసపాత్రుడైన ప్రతి క్రైస్తవుడు ఎదురు చెప్పకుండా బైబిలు మాటలను అంగీకరించాలన్నాడు. ప్రొటెస్టెంటు మతం ఆలోచనా స్వాతంత్ర్యాన్ని పెంపొందించటమేగాక బైబిలు వ్రాతలకు క్రైస్తవులు విధేయులై ఉండాలని కూడా శాసించింది. అనేక ప్రొటెస్టెంటు రాజ్యాలు క్రైస్తవ బోధనల ఆధారంగా ప్రజల దైనందినజీవనాన్ని విజయవంతంగా నియంత్రించగలిగాయి. కాథలిక్ రాజ్యాలు, ప్రొటెస్టెంటు రాజ్యాలకు మధ్య, ఇతర రాజ్యాల మధ్య యుద్ధాలు చెలరేగటానికి ప్రొటెస్టెంటు మతం కారణమైంది. అవి మత యుద్ధాలని పిలువబడుతున్నాయి. అవి 16, 18 శతాబ్దాల మధ్యకాలంలో జరిగాయి. వీటన్నిటి ఫలితంగా పరిశోధనా స్వేచ్ఛకు ప్రాతిపదిక అయిన సహనము యూరోపు రాజ్యాలలో నెలకొనలేదు. మత విశ్వాసాలు అసహనాన్ని ప్రోత్సాహపరిచాయన్న విషయం మత యుద్ధాలవల్ల తెలియవస్తున్నది. ఈ విధమైన ఆలోచనా స్వేచ్ఛ, భావ స్వాతంత్ర్యాలపట్ల సహనం 18వ శతాబ్దం తరువాత బాగా వృద్ధి చెందనారంభించింది. అందువల్లనే 18వ శతాబ్దాన్ని హేతువాద యుగంగా పేర్కొంటున్నారు.

ఆధునిక యుగం ఎలా ఆవిర్భవించిందనే విషయం పూర్తిచేయటానికి ముందు మరొక ప్రధాన విషయయం మనం గుర్తుంచుకోవాల్సి ఉంది. విశ్వాసయుగం హేతుయుగ ప్రారంభానికి మార్గదర్శకమైందన్న విషయం మనం గ్రహించాం. హేతుయుగ ఆవిర్భావం మానవ చరిత్రలో జరిగిన ప్రధాన సంఘటన. దీని ఫలితంగానే మానవుడు తన మేధాశక్తిని ఉపయోగించుకోవటానికి స్వేచ్ఛను కల్పించుకొన్నాడు. ప్రకృతిలోని రహస్యాలను తెలుసుకున్నాడు. ప్రపంచానికి సంబంధించిన విజ్ఞానాన్ని అలవరచుకొన్నాడు. విశ్వాసాన్ని గుర్తుంచుకున్నారు. దేవుడి దయతోగాక హేతుబద్ధమైన జ్ఞానాన్వేషణతో ఇవన్నీ తెలుసుకోగల్గాడు. విశ్వాస యుగం మానవ జ్ఞానాన్వేషణ ప్రగతిని అడ్డుకొన్నదని చాలా మంది భావించారు. ఇప్పుడు యూరోపులోని చాలా మంది మేధావులు

BRAOU

విశ్వాసయుగం పూర్తిగా చీకటియుగంకాదని నమ్ముతున్నారు. వారు హేతువాద యుగంలో కూడా పరిమితులు ఉన్నాయంటున్నారు. మానవ కల్యాణానికి దోహదం చేసిన శాస్త్రీయ విజ్ఞానానికి, సాంకేతిక ప్రగతికి హేతు యుగం పునాదులు వేసింది. అయితే మానవ హేతువు వాస్తవ యదార్థ నిరూపణకు దారితీస్తుందన్న విషయం ఇంకా చర్చనీయాంశంగానే ఉంది. మహానుభావులందరూ ఈ ప్రశ్నకు సమాధానం చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు. మన కాలంలో ఈ ప్రశ్న చాలా ప్రధానమైనదిగా తయారవుతున్నది. వాస్తవ విషయాలన్నింటినీ గ్రహించటానికి మానవ హేతువు ఒక్కటియే పద్ధతియా? బహుశా ఎవ్వరూ ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేదు.

సంక్షిప్తంగా సాంస్కృతిక పునరుజ్జీవపు మానవతావాదం, హేతువు, మత సంస్కరణోద్యమం యూరోపులో మధ్యయుగాల అవలక్షణాలను పోగొట్టి ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో సంభవించిన మార్పులను స్థిరపరిచాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) 'పాప పరిహార పత్రాలు' అంటే ఏమిటి?

BRAOU

(2) కాథలిక్ చర్చి అధికారాన్ని సవాల్లు చేసిన వ్యక్తి పేరు తెలపండి.

(అ) ఏసుక్రీస్తు

(ఆ) మార్టిన్ లూథర్ కింగ్

(ఇ) మోజెస్ (మోషే)

(3) కింది వాక్యం సరైనదో కాదో సూచించండి.

"ప్రొటెస్టెంటిజం" (నిరసనోద్యమం) అంటే కాథలిక్ చర్చి ఆధిక్యతకు వ్యతిరేకంగానూ అలాగే క్రైస్తవ మతంలో కొన్ని సంస్కరణలు తేవడానికి మార్టిన్ లూథర్ కింగ్ నడిపిన ఒక నిరసనోద్యమం."

(అ) తప్పు (ఆ) ఒప్పు

(4) కాథలిక్ చర్చి ఆధిక్యతకు వ్యతిరేకంగా మార్టిన్ లూథర్ కింగ్ నడిపిన నిరసనోద్యమంలోగల ఆర్థిక కారణాలు పొందుపరచండి.

## 10.5 జాతి రాజ్యాల ఆవిర్భావం

యూరోపు చరిత్రలో మధ్యయుగాలు అంతరించి ఆధునిక యుగం ఆవిర్భవించడానికి గల కారణాలు: జాతిరాజ్యాల ఆవిర్భావం, తగుమాత్రపు ఫలసాయాన్నిచ్చే వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ స్థానంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భావం, భౌగోళిక ప్రాంతాలను కనుక్కోవటం ద్వారా వర్తక వాణిజ్యాలు వృద్ధిఅయి, యూరోపుకు వెలుపల వలస ప్రాంతాలు ఏర్పడటం. వీటిని గూర్చి వివరంగా తెలుసుకొందాం.

యూరోపు ఖండంలో జాతిరాజ్యాల ఆవిర్భావంతో ప్రపంచ రాజకీయ చరిత్రలో నూతన శకం ప్రారం భమైంది. మధ్యయుగాల ఫ్యూడల్ స్వభావాన్ని మనం ఇంతకు ముందే తెలుసుకొన్నాం. రాజ్యంలోని భూమి ఫ్యూడల్ ఎస్టేటులుగా విభాగింపబడి, ఫ్యూడల్ ప్రభువులు యదార్థంలో అధికారాన్ని చెలాయిస్తుండేవారు. రాజు అధికారం పరోక్షమైనదిగా ఉంటుండేది.

15వ శతాబ్దంలో నాల్గు రాజవంశాలవారు బలమైన జాతిరాజ్యాల ఆవిర్భావానికి దోహదంచేసి సఫలీకృ తులయ్యారు. మారిన పరిస్థితుల కనుగుణంగా మారలేని ఫ్యూడల్ ప్రభువులు అంతరించారు. గతంలోవలె ఫ్యూడల్ ప్రభువులు రాజుకు మద్దతు పలుకలేని పరిస్థితి ఏర్పడింది. ఫ్యూడల్ ప్రభువుల అవసరం లేకుండానే రాజులు పరిపాలించసాగారు. యూరోపులో నూతనంగా ఆవిష్కరింపబడిన పొడవాటి బాణం, తుపాకీమందు ఫ్యూడల్ప్రభువర్గ ప్రభావాన్ని వారి దుర్భేద్యమైన కోటలను నాశనం చేశాయి. తుపాకీ మందుధాటికి నిలువ లేని ఫ్యూడల్ ప్రభువులు, వీరి వర్గంమీద రాజు ఆధారపడవలసిన అవసరంలేనందున వాణిజ్యం వృద్ధి చెంద టంతో ద్రవ్య ఆర్థిక వ్యవస్థ, మధ్య తరగతి వర్గం ఆవిర్భవించాయి. ఇవి వ్యవసాయిక సంపద మీదనే ఆధా రపడిన ఫ్యూడల్ ప్రభువుల ఆర్థిక గుత్తాధిపత్యాన్ని తగ్గించి వేసింది. నూతనంగా వెలసిన సంపన్న వర్గాల వారి మద్దతుతో రాజులు నూతన ఆయుధాలు కలిగిన శాశ్వత సైన్యాన్ని వ్యవస్థీకరించుకోగల్గారు. మధ్య తర గతి వర్గం వారి ఆర్థిక ప్రయోజనాల సాధనకు శక్తివంతమైన పరిపాలకుడు కావలసి ఉన్నందున రాజుకు మద్దతు బాగా లభించింది. భాషపై ఆధారపడిన జాతీయ స్పృహ జాతి రాజ్యాల అవతరణకు దోహదం చేసిన మరొక కారణంగా చెప్పవచ్చును. ఇప్పటి స్పెయిన్, బ్రిటన్, ఫ్రాన్స్, పోర్చుగల్, ఇటలీలలో ఒకే భాష ప్రాధా న్యమైనదై ఉంది. ఈ భాషలలోని సారస్వత స్రష్టలైన డాంటె, సెర్వాంటీజ్, రిబైలైస్ మొదలైనవారు జాతి గర్వానికి, విధేయతలకు దోహదపడే సాంప్రదాయాలను, అలవాట్లను ప్రోత్సహించారు. హేతువాదం ప్రధానంగా గల సాంస్కృతిక పునరుజ్జీవనం, మానవతావాదం, సంస్కరణ ధ్యేయంతో పోపును వ్యతిరేకించటం వంటి విష యాలను జాతిరాజ్యాల ఆవిర్భావానికి అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పరిచాయి.

15వ శతాబ్దంలో బ్రిటన్, ఫ్రాన్స్ స్పెయిన్ పోర్చుగల్ రాజ్యాలు తొలి ప్రాదేశిక జాతి రాజ్యాలుగా ఉంటుండేవి. అనేకమైన కారణాలవల్ల సమైక్య జాతిగా లేని ఇటలీ, జర్మనీలు 19వ శతాబ్దంలో జాతిరాజ్యా లుగా అవతరించాయి. జాతి రాజ్యం అధునిక యుగపు రాజకీయ వ్యవస్థగా రూపుదిద్దుకుంది. అప్పటి నుండి ఇప్పటి దాకా యావత్తు ప్రపంచ చరిత్ర యూరపులోని జాతిరాజ్యాలు మరి ఇతర రాజ్యాలచుట్టూ పరిభ్రమిస్తున్నది.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5

1) జాతి రాజ్యాల ఆవిర్భావానికి దారితీసిన 4 ప్రధాన కారణాలను పేర్కొనండి.

## 10.6 పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఆవిర్భావం

ఆధునిక రాజ్యాల ఆవిర్భావంతోపాటు ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థ కూడా రూపుదిద్దుకుంది. సర్వైక్యత సాధనకు అడ్డుగోడలుగా ఉన్న ఫ్యూడల్ ప్రభువర్గ వ్యతిరేకతను ఎదుర్కొనటంలో జాతిరాజ్యాల ఆవిర్భావానికి కారకులైన రాజులు మధ్య తరగతి వర్గాన్ని బాగా ఉపయోగించుకొన్నారు. మధ్య తరగతి వారిశక్తి, వారు వర్తక వాణిజ్యం ద్వారా కూడబెట్టిన సంపదలో దాగి ఉంది. ఈ విధంగా పెటుటబడిదారీ వ్యవస్థ ప్రైవేటు ఆస్తి, లాభార్జన, వ్యక్తిగతమైన శ్రామికశక్తి వినియోగం, వడ్డీలపై అప్పులివ్వటం వంటి వాటిపై ఆధారపడి ఉంది. కొన్ని వందల సంవత్సరాల తర్వాత వచ్చిన పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భావానికి గట్టి పునాది ఏర్పడింది.

క్రీ.శ. 11, 13 శతాబ్దాల మధ్యకాలంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ వాణిజ్య అభివృద్ధికి కొంత ప్రయత్నం చేసింది. పశ్చిమాసియా పవిత్ర భూములకు విపరీతంగా పెరిగిన ప్రజల ప్రయాణాలు, సరఫరాల వల్ల మధ్యధరా సముద్ర తీర ప్రాంత వర్తకులు సంపన్నులయ్యారు. ఇటలీకి చెందిన వెనిస్, జినోవా, ఫ్లోరెన్స్, నేపుల్స్ పట్టణాలు ప్రధాన వాణిజ్య కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. 15వ శతాబ్దంలో కన్‌స్టాంటి నోపిల్ పట్టణం తురుష్కుల వశమైపోయింది. ఫలితంగా యూరోపులో వాణిజ్యానికి కష్టకాలం వచ్చింది. యూరోపు ఖండానికి తూర్పు దేశాలకు మధ్య ప్రయాణం భూమార్గం గుండా ఉండేది. ఆ ప్రయాణమార్గం కాస్తా తురుష్కులవశమైంది. ఫలితంగా యూరోపులోని వాణిజ్యానికి విపత్తు సంభవించింది. తూర్పు రాజ్యాలకు గల ప్రయాణ మార్గం తమ వశంలో లేనందువల్ల జినోవా, వెనిస్ నగరాల ప్రాముఖ్యత తగ్గించే ఉద్దేశంతో సముద్ర మార్గాలు కనుక్కోవడానికి చేసిన ప్రయత్నాలలో నూతన భౌగోళిక ప్రాంతాలు ఆవిష్కరించటం జరిగింది. తొలి జాతి రాజ్యాలకు చెందిన ప్రభుత్వాలు, సంపన్నులు, ఆర్థిక వేత్తలు, వాణిజ్య మార్గాలకోసం నూతన ఆవిష్కరణలకు బాగా ఆదరణ చూపారు.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 6

(1) పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికి గల ప్రాతిపదికలేవి?

## 10.7 భౌగోళిక ప్రాంతాల ఆవిష్కరణలు

యూరోపు చరిత్ర మారటానికి ప్రధాన కారణం అమెరికాను కనుగొనడం. క్రీ.శ. 15వ శతాబ్దం వరకు యూరోపు ఖండానికి తూర్పుగా గల చైనా, భారతదేశాలకు నూతన సముద్ర మార్గాలను పరిశోధించాలని

తలంచారు. అప్పటి వరకు యూరోపు ఖండానికి, ఇతర ప్రాంతాలతో కేవలం భూమార్గపు సంబంధాలు మాత్రమే ఉండేవి. తూర్పు యూరోపు నుండి టర్కీ, పర్షియా, ఆఫ్ఘనిస్తాను, భారతదేశం, చైనాలకు భూమార్గం ఉండేది. ప్రాచీన కాలంలోను, మధ్యయుగాల కాలంలోను యూరోపు ఖండానికి ఆసియా ఖండంతో బాగా సంబంధాలు ఉండేవి. నూలు వస్త్రాలు సుగంధ ద్రవ్యాలతో బాగా వ్యాపారం జరుగుతూండేది. టర్కీ ముస్లింల వశమయ్యాక యూరోపియన్ల పట్ల ముస్లింలు విరోధ భావంతో చూడసాగారు. ఫలితంగా చైనా, భారత దేశాలతో వర్తకం చేయటం చాలా కష్టమైపోయింది. అందువల్ల భారతదేశానికి యూరోపు ఖండం నుండి సముద్ర మార్గం పరిశోధించాల్సి వచ్చింది. స్పెయిన్, పోర్చుగల్ రాజులు భారతదేశానికి నూతన సముద్ర మార్గం పరిశోధించేటందుకు సాహసవంతులైన నావికులను ప్రోత్సహించారు. అప్పటికే యూరోపులోని శాస్త్రజ్ఞులు నావికాదిక్సూచిని కనుగొన్నారు. నావికాదిక్సూచి వల్ల సముద్ర ప్రయాణం సులభతరమైపోయింది. ఫలితంగా అనేక నూతన సముద్రమార్గాలు, భౌగోళిక ప్రాంతాలు కనుక్కోవడం జరిగింది. 15వ శతాబ్దంలో స్పెయిన్‌రాజు భారతదేశానికి సముద్రమార్గం శోధించటానికి "క్రిస్టోఫర్ కొలంబస్‌ను" పంపించాడు. కొలంబ్ప్రయాణం తప్పుదారి పట్టి 1492లో మనం ఇప్పుడు బార్బేడస్‌గా వ్యవహరిస్తున్న ద్వీపం చేరాడు. కొలంబస్ ఆ తరువాత పెద్ద ఖండంగా భావింపబడుతున్న అమెరికా ఖండాన్ని కనుక్కొన్నాడు. అప్పట్లో కొలంబస్ తాను భారతదేశానికి చేరాలనుకొన్నాడు. అందువల్లనే ఆయన, ఆయన స్నేహితులు అమెరికాలోని స్థానికులను ఇండియన్లుగా భావించారు. తనకు తెలియకుండానే కొలంబస్ అమెరికా ఖండాన్ని కనుక్కొన్నాడు. ఆ తరువాత యూరోపునకు చెందిన అనేక మంది నావికులు (ఇటాలియన్,స్పానిష్) పోర్చుగీసు, ఇంగ్లీషు (ఫ్రెంచి) కొత్త ప్రపంచంలోని చాలా ఇతర ప్రాంతాలను కనుక్కొన్నారు. 1498లో మరొక పోర్చుగీసు నావికుడు "వాస్కోడిగామా" ఆఫ్రికా ఖండాన్ని చుట్టి భారతదేశంలోని పశ్చిమ కోస్తాప్రాంతానికి చేరాడు. వీటన్నిటి ఫలితంగా భారతదేశం యూరోపు ఖండం మధ్యసంబంధాలు వృద్ధిచెంది కాలక్రమంలో పోర్చుగీసు, డచ్చి, ఫ్రెంచి, చివరకుఇంగ్లీషు వారు వలసలు ఏర్పరచుకోవటం జరిగింది. ఇండోనేషియా, శ్రీలంక, ఇండో-చైనాలలో కూడాయూరోపియన్లు వలసలను ఏర్పరచుకొన్నారు. భారతదేశంలోను, ఆసియాలోను వివిధ ప్రాంతాలలో వలసలు ఏర్పాటు చేసుకోకముందే అమెరికాలో యూరోపియను వలసలు స్థాపింపబడ్డాయి. భౌగోళిక పరిశోధనలు అనేక ఫలితాలను కలుగజేశాయి. భౌగోళిక పరిశోధనలవల్ల యూరోపియన్లు అమెరికా ఖండంలో అధికారం సంపాదించుకోగలిగారు. స్పెయిన్, పోర్చుగల్ దేశాలు దక్షిణ అమెరికాలోవలసలు ఏర్పాటుచేసుకున్నాయి. నెదర్లాండ్స్, డెన్మార్క్‌లాంటి రాజ్యాలు అమెరికా ఖండానికి తూర్పున వలసలు స్థాపించుకొన్నారు. ఈ వలస ప్రాంతాల నుండి ముడిసరకులను, వెండి బంగారాలను యూరోపు ఖండానికి తరలించుకోసాగారు. యూరోపియన్లు అమెరికాలో ఏర్పరచుకొన్న కొన్ని వలసలలో కొన్నింటిలో చెరకు, పత్తి, గోధుమ, జొన్న పండించసాగారు. బానిసల వ్యాపారం వృద్ధి పొందటం భౌగోళిక పరిశోధనల అతి విషాదకర ఫలితంగా పేర్కొనవచ్చును. ఆఫ్రికా ఖండంలో ఆవిష్కరింపబడిన భౌగోళికప్రాంతాలనుండి అమెరికా ఖండానికి బానిసలను ఎగుమతిచేసే వారు. ఈ బానిసల చేత వ్యవసాయ భూములలో బలవంతంగా కూలిచేయించేవారు.

వాణిజ్య, వ్యాపార రంగాలలో భౌగోళిక పరిశోధనలు సత్వర ఫలితాలను కలుగజేశాయి. వాణిజ్య విప్లవం సత్వరం ఆరంభమైంది. యూరోపియన్ వాణిజ్య వర్గాలు తమ ప్రాంతాలనుండి బయటికి వచ్చి అమెరికా, ఆసియా, ఆఫ్రికా ఖండాలకు వాణిజ్యాన్ని విస్తరించారు. 16 నుండి 18వ శతాబ్దాల మధ్యకాలంలో జరిగిన వాణిజ్య విప్లవం వలన యూరోపియన్లు మార్కెట్లు బాగా విస్తరించిపోయాయి. నూతన ఉత్పత్తులైన పొగాకు, కాఫీ, ఆలుగడ్డలు, మొక్కజొన్న వినియోగం ప్రవేశపెట్టబడింది. వర్తకుల చార్టరు కంపెనీలు, జాయింట్ స్టాకు కంపెనీలు లాంటి వ్యాపారవర్గాలు అవతరించాయి. వీటి ఫలితంగా పెద్ద ఎత్తున ద్రవ్య వినియోగం ప్రారంభమైంది. 1600 సంవత్సరంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ, 1602లో డచ్ ఈస్టిండియా కంపెనీలు స్థాపించబడ్డాయి. ఇదే విధంగా బ్యాంకులు కూడ వ్యాపార ప్రయోజనాలతో వ్యవస్థీకరింపబడినాయి. ఉత్సాహవంతులైన మధ్యతరగతి వర్గాల ప్రోత్సాహం ఫలితంగానే పైన వివరించబడిన వృద్ధి సాధ్యమైంది. దీని ఫలితంగా ప్రపంచంలోని ఎక్కువభాగం యూరోపు ఖండ ప్రభావంలోకి తేబడింది.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 7

---

(1) భారతదేశానికి సముద్ర మార్గం కనుకొన్న వ్యక్తి పేరు, దేశంను సూచించండి

BRAOU

(అ) క్రిస్టోఫర్ కొలంబస్ (స్పెయిన్)

(ఆ) వాస్కోడిగామా (పోర్చుగీసు)

(ఇ) వాస్కోడిగామా (ఫ్రాన్స్)

## 10.7 సారాంశం

చరిత్రలో జరిగిన రెండు కీలకమైన సంఘటనలతో మధ్యయుగాలు అంతరించటాన్ని సూచించంచటం సర్వసాధారణ విషయం. ఇవి సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమం.

సాంస్కృతిక పునరుజ్జీవనం అనగా 'పునరుద్ధరణ' లేక 'పునర్జన్మ' అని అర్థం. అడుగంటిన భావాలకు, విలువలకు పునర్జన్మ. మత సంస్కరణోద్యమం అనగా చర్చి వ్యవస్థలో సంస్కరణలు.

సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఈ క్రిందివి కారణాలుగా పేర్కొనబడుతున్నవి:అవి (1) కాన్‌స్టాంటినోపిల్ పట్టణం తురుష్కుల వశమైనందున గ్రీకు విద్వాంసులందరూ పశ్చిమ యూరోపుకు ముఖ్యంగా రోమ్‌కు తరలి వెళ్లడం (2) గుటెన్‌బర్గ్ అచ్చు యంత్రం కనుగొనుట, (3) యూరోప్‌లో స్థానిక భాషల ప్రాచుర్యం.

ఎరాస్మస్ లాంటివారు పవిత్ర బైబిల్ గ్రంథాన్ని విమర్శ నాత్మకంగా పరిశీలించారు. ఆయన ఆనాటి పోపుల భోగలాలస జీవితాన్ని నిశితంగా విమర్శించాడు. అయితే మార్టిన్ లూథర్ మత సంస్కరణోద్యమ నాయయకునిగా పిలువబడుతున్నాడు. అతను నిర్వహించిన ఉద్యమాన్ని నిరసనోద్యమంగా పిలుస్తున్నారు. అనగా కాథలిక్ చర్చి అనుసరిస్తున్న సాంప్రదాయాలపట్ల ధిక్కరణ ఉద్యమమని అర్థం.

మత సంస్కరణోద్యమం మేధా జాగృతినేగాక, ఒకరకమైన నూతన ఉత్తేజాన్ని ప్రజలలో కలిగించింది.

ప్రొటెస్టెంట్ ఉద్యమం చాలా ముఖ్యమైన పరిణామాలకు దారితీసింది. మోక్ష ప్రాప్తిలో అది వ్యక్తి గత స్వేచ్ఛను బరపరిచింది. వ్యక్తి స్వేచ్ఛగా ఆలోచించే విషయాన్ని ప్రోత్సహించింది. క్యాథలిక్ మతం గల దేశాలు, ప్రొటెస్టెంట్ మతంగల దేశాల మధ్య యుద్ధాలకు కూడా దారితీసింది.

ఆ విధంగా పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమం మధ్యయుగాలలోని చెడులనుండి విముక్తి కలిగించి ఆరోజుల్లో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో వస్తున్న మార్పులను సంఘటిత పరిచింది.

BRAOU

## 10.9 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) శకం లేక యుగం అంటే ఒక కాలంలో చరిత్ర స్థిరంగా లేదా తక్కువ మార్పులు గలిగి, ఖచ్చితంగా ఉండటం.

అభ్యాసం 2

(1) ఆధునిక యుగ ముఖ్య లక్షణాలు:

(అ) సాంస్కృతిక పునరుజ్జీవనం

(ఆ) మత సంస్కరణ

(ఇ) జాతిరాజ్యాల ఆవిర్భావం

(ఈ) పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భావం

అభ్యాసం 3

(1) ఒప్పు

(2) (అ) - 2, (ఆ) - 1, (ఇ) - 3

అభ్యాసం 4

1. పాపపరిహార పత్రములనేడివి మూల్యం తీసుకొని పోప్‌గాని, బిషప్‌గాని క్రైస్తవ భక్తులకు వారిని పాప విముక్తులను చేయడానికై ఇచ్చే ధ్రువపత్రాలు.

(2) (ఆ) మార్టిన్ లూథర్‌కింగ్

(3) (అ) ఒప్పు

(4) జవాబుకు 10.4.1 చదవండి.

అభ్యాసం 5

(1) జాతి రాజ్యాల ఆవిర్భావానికి గల ముఖ్యమైన నాలుగు కారణాలు:

(అ) నూతనంగా అవిష్కరింపబడిన పొడవాటి బాణం, తుపాకీమందు.

(ఆ) వాణిజ్యం వృద్ధి చెందటంతో ద్రవ్య ఆర్థిక వ్యవస్థ, మధ్య తరగతి వర్గం ఆవిర్భావం.

(ఇ) భాషపై ఆధారపడిన జాతీయ స్పృహ జాతి రాజ్యాలు.

(ఈ) హేతువాదం ప్రధానంగా గల సాంస్కృతిక పునరుజ్జీవనం, మానవతా వాదం, సంస్కరణోద్యమం.

అభ్యాసం 6

1. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికి దారితీసిన ముఖ్య ఆధారాలు:

(అ) లాభార్జన ధ్యేయం

(ఆ) వ్యక్తిగత ఆస్తి భావన

(ఇ) వ్యక్తిగత పూనిక

(ఈ) కార్మిక శక్తి కొనుగోలు చేయుట

(ఉ) వడ్డీకి డబ్బును అప్పుగా ఇచ్చుట

BRAOU

అభ్యాసం 7

1. వాస్కోడిగామా (పోర్చుగీసు)

## 10.10 మాదిరి పరీక్ష ప్రశ్నలు

I క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి

1. 15, 16 శతాబ్దాలలో ఆవిర్భవించిన ఆధునిక యుగ ప్రధాన లక్షణాలను సంక్షిప్తంగా వ్రాయండి
2. పునరుజ్జీవనం అంటే ఏమిటో తెలిపి, దాని ఆవిర్భావానికి గల కారణాలను పేర్కొనండి
3. మత సంస్కరణ అంటే ఏమిటి? ప్రొటెస్టెంటు ఉద్యమం తలెత్తడానికి కారణాలను చర్చించండి
4. 15, 16వ శతాబ్దాలలోని భౌగోళిక ప్రాంతాల అవిష్కరణల ఫలితాలను, పర్యవసానాలను పేర్కొనండి

II క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. మతంపై ఇరాస్మస్ అభిప్రాయాలు
2. 1453లో టర్కీలు కాన్‌స్టాంటినోపిల్‌ను వశపరచుకోవడం వలన పర్యవసానాలు
3. పునరుజ్జీవనం - మత సంస్కరణోద్యమం మధ్యగల భేదం వివరించండి
4. ప్రొటెస్టెంట్ ఉద్యమంలో మార్టిన్ లూథర్‌కింగ్ పాత్ర ఎట్టిది

రచన ఆచార్య ఆర్.వి.ఆర్.చంద్రశేఖర్ రావు.

# భాగం-11: ఉదారవాద యుగం

విషయక్రమం

11.0 ఉద్దేశాలు

11.1 పరిచయం

11.2 ఉదారవాదం - ప్రధాన ప్రాతిపదికలు

11.3 ఉదారవాద భావాల ఆవిర్భావం, వ్యాప్తి

11.4 ఉదారవాదం: 18వ శతాబ్దంలోని విప్లవాలు

11.5 19వ శతాబ్దంలో ఉదారవాదం

11.5.1 ఉదారవాదం - జాతీయవాదం

11.5.2 ఉదారవాదం - పెట్టుబడిదారీ విధానం

11.5.3 ఉదారవాదం - సాంప్రదాయవాదం

11.5.4 ఉదారవాదం - వలసవాదం

11.6 సారాంశం

11.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

11.8 మాదిరి పరీక్ష ప్రశ్నలు

BRAOU

## 11.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- ఆధునిక యుగంలో ఉదారవాదానికి ఉన్న ప్రాధాన్యతను వివరించగలుగుతారు
- ఉదారవాద లక్షణాలను చర్చించగలుగుతారు
- ఉదారవాద పరిణామాన్ని, పరివ్యాప్తిని వివరించగలుగుతారు
- ఉదారవాదానికి - పెట్టుబడిదారీ విధానం, సామ్యవాదం, జాతీయ వాదం, వలసవాదాలకు గల సంబంధాలను వివరించగలుగుతారు.

ఇంతకు ముందు భాగాలలో సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణోద్యమం యూరోపులోని మేధావులను ఏ విధంగా ప్రభావపరిచిందో మనం గ్రహించాం. పరిశోధనా స్వేచ్ఛ, జాతీయవాదం, మానవుని స్వయం ప్రతిపత్తి ఆ యుగపు ప్రధాన లక్షణాలు. ఈ ఫలితాల సుదూర పరిణామమే ఉదారవాదం. 17వ శతాబ్దం నుండి ఉదారవాదయుగం ఆరంభమైంది.

ఇంగ్లీషు భాషలో ఉదారవాదాన్ని లిబరలిజమ్ (Liberalism) అని అంటారు. లిబరాలిన్ అనగా స్వేచ్ఛ యని అర్థం. లిబర్ అంటే స్వేచ్ఛ. స్వేచ్ఛ అనగా తన ఇష్టానుసారం ప్రవర్తించే మానవహక్కు. ఈ స్వేచ్ఛకు చాలా అర్థాలు ఉన్నాయి. స్వేచ్ఛ అనగా తనకు ఇష్టమైన అభిప్రాయాలు కలిగివుండటం, తిరుగు లేని అధికారాన్ని వ్యతిరేకించటం, ఇతరుల అభిప్రాయాల విషయంలోను, మతం పట్లను సమానత్వం కలిగి ఉండటం అనేది స్వేచ్ఛ హక్కులో అంతర్గతంగా ఉన్నది. వీటన్నిటి ఫలితంగా ప్రతివ్యక్తి వ్యక్తిత్వాన్ని గౌరవించాలని, భావాల మార్పిడిని ప్రోత్సహించాలన్న భావానికి బలం చేకూరింది.

ఇంతకు ముందు పునరుజ్జీవనం భాగంలో మానవతా వాదం ఏ విధంగా రూపొందించదో మనం తెలు
సుకున్నాం. ఈ విషయంలో గ్రీకు, రోమన్ భావాలు ఏ విధంగా ప్రభావపరచాయో కూడా గ్రహించాం. స్వేచ్ఛ
హక్కు ఉండాలనటం కూడా గ్రీకు, రోమన్ భావాల పునరుద్ధరణ ప్రయత్నమని చెప్పవచ్చు.

ప్రాచీన భావాల పునరాగమనమే ఆధునిక యుగంలోని ఉదారవాద ఆవిర్భావమని కూడా చెప్పవచ్చు.

ఉదారవాదం, పరిశోధనా స్వేచ్ఛ స్వాతంత్ర్య భావనల ఫలితమేనని మనం అంగీకరించినప్పుడు, అవి
ఆనాటి రాజకీయ, సామాజిక వ్యవస్థలను కూడా ప్రభావపరచాయని చెప్పక తప్పదు. 17వ శతాబ్దం వరకు
ఆధునిక రాజ్యాలు ఆవిర్భవించాయని ఇంతకు ముందు భాగంలో మనం తెలుసుకొన్నాము. అధికార ప్రాతిప
దికగా సమాజం వ్యవస్థీకరించబడినప్పుడు రాజు అధికారాలు పెరిగి రాజరికపు నియంతృత్వానికి దారితీశాయి.
రాజ్యాధికారం నియంతృత్వంగా మారుతున్న కొద్దీ ప్రజల నిరసన కూడా పెరగనారంభించింది. ఆ ప్రజల నిర
సనయే ఏకకాలంలో మత, రాజకీయ, ఆర్థిక, సామాజిక నిరసనగా ప్రకటితమైంది. ఈవిధమైన నిరసన ఉద్య
మమే ఉదారవాదానికి ప్రాతిపదికని మనం గమనించవచ్చు.

స్థూలంగా 17వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు గల కాలాన్ని ఉదారవాదం వృద్ధి, పటిష్టతల
శకంగా భావించవచ్చు. అందువల్ల ముందు భాగాల్లో చర్చించబోయే విషయాలు కూడా ఈ భాగంలో చర్చిం
చబడాయి. ఉదాహరణకు ఫ్రెంచి, అమెరికన్ విప్లవాలు ఉదారవాదం వృద్ధితో చాలా దగ్గర సంబంధాలు కలిగి
ఉన్నాయి. ఫ్రెంచి, అమెరికన్ విప్లవాలు అతి ముఖ్యమైన సంఘటనలైనందున వాటిని ప్రత్యేకంగా కూడా
చర్చించడం జరిగింది. అదే విధంగా పారిశ్రామిక విప్లవం, పెట్టుబడిదారీ విధానం ఉదారవాద వృద్ధిపై చాలా
ప్రభావాన్ని కలుగజేశాయి. అందువల్ల ఈ భాగంలో ముందు, ముందు చర్చించే భాగాల ప్రసక్తి కూడా
ఉంటుంది.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

---

(1) ఉదరవాదం అర్థాన్ని వివరించండి

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

(2) ఉదారవాద భావాలు రేకెత్తడానికి గల కారణాలు ఏవని మీరు అనుకొంటున్నారు

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

BRAOU

## 11.2 ఉదారవాదం - ప్రధాన ప్రాతిపదికలు

19వ శతాబ్దంలో ఉదారవాదం పూర్తి పటిష్టతను సాధించింది. అయితే ఇదివరకే చెప్పినట్లు ఈ భావాలన్నీ సుదీర్ఘకాలంలో వృద్ధి చెందాయి. ఇంగ్లండులో 17వ శతాబ్దంలో వ్యక్తి స్వేచ్ఛకు గుర్తింపు లభించటం ఇందుకు ఉదాహరణ. యూరోపులోని ఇతర ప్రాంతాలలో ఈ భావాల గుర్తింపు చాలా నెమ్మదిగా సాగింది. అయినప్పటికీ 18వ శతాబ్దంలోని ప్రఖ్యాత తత్త్వవేత్తలు, మేధావులు యూరోప్, అమెరికా ఖండాలలో ఉదార వాద భావాలను ప్రచారం చేశారు. 18వ శతాబ్దంలోని వ్యక్తి స్వేచ్ఛ మానవ స్వాతంత్ర్య పోరాటాలకు ఉదాహ రణలుగా అమెరికన్ ఫ్రెంచి విప్లవాలను పేర్కొనవచ్చు. 19వ శతాబ్దంలో ఉదారవాద భావాలకు బాగా పటి ష్టత చేకూరింది. సుదీర్ఘకాల పరిధిలో ఉదారవాదం వృద్ధి చెందినందున దాన్ని మనం నిక్కచ్చిగా నిర్వచించ లేము. ఈ క్రింది సూత్రాల విషయంలో 19వ శతాబ్దపు తాత్త్వికులలో అంగీకార భావం కుదిరింది. అవి (1)వ్యక్తి స్వేచ్ఛ ప్రాథమికంగా రాజ్యం, సమాజం సాముదాయకపు అధికారాలనుంచి రక్షణ కలిగివుండటంగా భావింపబడింది. (2) వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా ఉండే సమన్యాయ పాలన. ఎవరూ శాసనానికి అతీ తులుకారు. శాసనం ముందు అందరూ సమానులేయన్న సూత్రమే సమన్యాయపాలన. (3) పాలకుల ఇష్టా, ఇష్టాలను బట్టి గాక హేతుబద్ధంగా శాసనాలు రూపొందించటం, నవరించటం జరగాలి. (4) సమాజంలో శాంతి భద్రతల కాపాడేంతవరకే రాజ్యానికి పరిమితమైన అధికారం ఉండాలి. (5) స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో సార్వజనీన వయోజన ఓటింగ్ హక్కు ప్రాతిపదికగా జరిగే స్వేచ్ఛాయుత ఎన్నికల ద్వారా ప్రభుత్వం ఏర్పరచ బడాలి, (6) స్వేచ్ఛగాను, పరస్పర మార్పిడి ప్రాతిపదికగా గల ఆర్థిక వ్యవస్థ ఏర్పడాలి. (7) అడ్డంకి లేకుండా అంతర్జాతీయంగా ఉత్పత్తుల, సేవల పరస్పర మార్పిడి జరగాలి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) ఉదారవాదం ప్రధాన ప్రాతిపదికలకు సంబంధించి 19వ శతాబ్దపు ఉదారవాదుల అభిప్రాయాలేటివో క్రింద పొందుపరచండి.

BRAOU

## 11.3 ఉదారవాద భావాల ఆవిర్భావం, వ్యాప్తి

17వశతాబ్దంలో ఇంగ్లండులో రెండు పెద్దవిప్లవాలు సంభవించాయి. బ్రిటిష్ రాజుకు పార్లమెంటుకు మధ్య జరిగిన రక్తపాత పౌరయుద్ధం మొదటిది. ఈ పౌరయుద్ధం ఫలితంగా రాజుకు పార్లమెంటుకు మధ్య 1688లో జరిగిన రక్తరహిత విప్లవం రెండవది. సూక్ష్మంగా చెప్పాలంటే అవి రెండూ ఇంగ్లండులో నియంతృత్వ

సర్వాధికారాలు కావాలని పట్టుబట్టిన రాజుకు, బ్రిటిష్ రాజ్యాంగంలో పార్లమెంటును ప్రధానమైన వ్యవస్థగా గుర్తించాలని జరిగిన పోరాటాలే. చివరకు ప్రజలకు ప్రాతినిధ్యం వహించే కామన్స్ సభ (House of Commons) రాజుకన్నా ఆధిక్యతగలదని గుర్తింపు పొందింది. బ్రిటిష్ రాజ్యాంగంలో వ్యక్తులు సాంప్రదాయకంగా కొన్ని స్వేచ్ఛలు కలిగి ఉన్నారన్న విషయం కూడా అంగీకరించబడింది. వ్యక్తి స్వేచ్ఛకు గల హక్కులను రాజు, కార్యనిర్వాహక వర్గం హరించకుండా రాజ్యాంగ రక్షణ కల్పించాలన్న విషయం కూడా అంగీకరించబడింది. శాసనాల వ్యాఖ్యానం చెప్పి అన్వయించే స్వాతంత్ర్యం న్యాయ స్థానాలకున్నదన్న విషయం కూడా అంగీకరించబడింది. వీటన్నిటి ఫలితంగా ప్రభుత్వాధికారాలకు పరిమితులున్నవన్న విషయం, ప్రభుత్వ అధికారాల నుండి వ్యక్తుల హక్కులకు స్వేచ్ఛ ఉండాలన్న ప్రజా ప్రభుత్వ సూత్రాలు కూడా అంగీకరించబడ్డాయి. ఈ ప్రభావాలన్నింటిని అర్థం చేసుకోవటానికి ఇంగ్లండులో జరిగిన రాజ్యాంగ ఉద్యమాలను మనం సంక్షిప్తంగా తెలుసుకొందాం.

ప్రాచీన మధ్యయుగాల ప్రభుత్వ వ్యవస్థలలో కంటే వాస్తవంలో 16వ శతాబ్దంలో ట్యూడర్ వంశపు రాజుల కాలంలోనే రాజు అధికారాలు బాగా పెరిగాయి. బ్రిటిష్ పార్లమెంట్ ప్రాధాన్యత తగ్గింది. ట్యూడర్‌ల కాలంలో ఎనిమిదవ హెన్రీ (1509 - 1547) ఆయన కుమార్తె ఎలిజబెత్ (1558 - 1603) లు ప్రభుత్వాధికారాలన్నింటిని తమ గుప్పిట్లో వుంచుకోగలిగారు. వారు చాలా తెలివిగా పార్లమెంటు మద్దతుతో అధికారాలను కేంద్రీకరించుకోగలిగారు. ఆ రోజుల్లో ఇంగ్లండు వివిధ యూరోపియన్ రాజ్యాలతో యుద్ధాలు చేయడమే గాక, వివిధ పరిశోధనలు, ఆవిష్కరణలను కూడా ప్రోత్సహించటం జరిగింది. నూతన భౌగోళిక ప్రాంతాల పరిశోధనలలో బ్రిటన్ తక్కిన యూరోపియన్ దేశాలతో పోటీపడుతుండేది. రాజు అధికారాలను ఇంచుమించుగా పార్లమెంటు ఆమోదించింది. ఇందుకు మతపరమైన కారణం కూడా తోడుగా ఉంది. ట్యూడర్ రాజులు, రోమన్ కాథలిక్ చర్చినుండి విడివడి యూరోప్‌లోని చక్రవర్తి అధికారం నుండి స్వాతంత్ర్యం ప్రకటించారు. మధ్యతరగతి వర్గాల ఆవిర్భావాన్ని పార్లమెంటు అధికారం తగ్గి రాజు అధికారాలు పెరగటానికి ప్రధానమైన కారణంగా పేర్కొనవచ్చు.

ఇంతకు ముందు భాగంలో 16వ శతాబ్దంలో అనేక పరిశోధనలు, ఆవిష్కరణలు జరిగాయని మనం తెలుసుకొన్నాం. నూతన భౌగోళిక ప్రాంతాలను పరిశోధించి అక్కడి సంపన్న ఖనిజాలైన వెండి, బంగారం వ్యవసాయ భూముల ద్వారా లాభపడటానికి తక్కిన యూరోపియన్ రాజ్యాలతో బ్రిటిష్ రాజులు, రాణులు పోటీపడుతుండేవారు. ఫలితంగా సుదూర ప్రాంతాలకు వెళ్లి పరిశోధనలు చేసి ప్రాంతాలను ఆవిష్కరించటానికి సాహసిక వర్గాలు తయారయ్యాయి. వీరికి కావలసిన ధనాన్ని వాణిజ్యవర్గాలు సమకూర్చటానికి ముందుకు వచ్చారు. వాణిజ్య వ్యాపారాలతో అభిరుచిగల నూతనవర్గం బ్రిటన్‌లో ఆవిర్భవించింది. ఈ సామాజిక వర్గ, మధ్యతరగతి వర్గం అప్పటికే గల ప్రభువర్గం, శ్రేష్టవర్గం, గ్రామీణ వ్యవసాయ వర్గాలకంటే భిన్నమైనటువంటిది. 17వ శతాబ్దంలో మధ్యతరగతి వర్గాలు ఇంగ్లండులో రాజు అనుసరిస్తున్న విధానాలకు మద్దతు పలికారు. వీరు తమ వాణిజ్య వ్యవహారాలలో భూస్వామ్య వర్గపు జోక్యాన్ని సహించలేక పోయారు.

రాజుకు మధ్యతరగతి వారికీ మధ్య స్నేహం వృద్ధి చెందినందువల్ల మధ్య తరగతి వారు బిరుదావళులను పొంది మర్యాదలుపొందుతుంటూ తరువాతి కాలంలో ఒక ప్రత్యేకమైన శిష్టవర్గంగా అవతరించారు. 16, 17 శతాబ్దాలలో సామాజిక మార్పులు చాలా త్వరితగతిని సంభవించాయి. మధ్యతరగతి వర్గం అంతరించటం వల్ల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు బాగా ప్రోత్సాహం లభించింది. 16, 17 శతాబ్దాలలో రాజును సమర్థించినప్పటికీ తరువాత శతాబ్దంలో మధ్యతరగతి వారే రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం కొరకు పోరాడిన పార్లమెంటరీ పార్టీకి ప్రధాన మద్దతుదారులయ్యారు.

ట్యూడరుల తరువాత స్టూవర్టులకు వారసత్వం సంక్రమించింది. స్టూవర్టులు ట్యూడరుల విధానాలను మించిపోయారు. ట్యూడరు రాజులు పార్లమెంటు, న్యాయస్థానాల అధికారాన్ని ఎన్నడూ ప్రశ్నించలేదు. కాని స్టూవర్టు రాజైన 1వ జేమ్సు రాజులకు "దైవదత్తాధికారమున్నదని" వారు దైవాంశ సంభూతులన్న సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అంటే, రాజు అధికారాలన్నీ భగవంతునిచే ప్రసాదింపబడినవని అర్థం. ఈ విధానం అవలంభించటం వల్లనే ఒక వైపు రాజు, మరొకవైపు పార్లమెంటు, న్యాయస్థానాలు వర్గాలుగా ఏర్పడి సుదీర్ఘ పోరాటం జరిపారు.

BRAOU

అయితే ఈ చర్చ కేవలం సైద్ధాంతిక సూత్రాలకు పరిమితం కాలేదు. ఇతర వాస్తవ కారణాలు కూడా వున్నాయి. మత వ్యవహారంలో ఇంగ్లండు ప్రొటెస్టెంటు విధానాలను కఠినంగా అమలు పరచాలని మెజారిటీ ప్రజలు కోరుతూ, మత విషయాలలో స్టూవర్టులు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించసాగారు. రాజు మరల రోమన్ కాథలిక్ చర్చికి దగ్గరవుతున్నాడన్న భయం టు రాజును వ్యతిరేకించసాగారు. ఫలితంగా రాజుకు, పార్లమెంటు, న్యాయస్థానాలకు మధ్య రేకెత్తిన వివాదాలు మరింత జటిలమయ్యాయి. పార్లమెంటు ప్రదర్శిస్తున్న వ్యతిరేకతవల్ల స్టూవర్టు రాజులు పార్లమెంటును సమావేశపరచక, ఏర్పరచిన సమావేశములను రద్దు చేయసాగారు. పార్లమెంటు అంగీకారం లేకుండా రాజు ప్రజలనుండి పన్నులు కూడా వసూలు చేసేవాడు. ఈ విధానాలన్నింటిని పార్లమెంటు వ్యతిరేకించింది. "కామన్స్ సభ" హక్కులను, గౌరవ మర్యాదలను ఉల్లంఘిస్తున్నాడని నిందించటం ప్రారంభమైంది.

రాజుకు, న్యాయస్థానాలకు మధ్య వివాదాలు ఉత్పన్నమయ్యాయి. నేరస్థులుగా బంధించబడిన వారిని విచారించుటకు రాజులు కార్యనిర్వాహక న్యాయస్థానాలను ఏర్పరచారు. దీనితో రెచ్చిపోయిన న్యాయస్థానాల న్యాయాధిపతులు కార్యనిర్వాహక న్యాయస్థానాల ద్వారా న్యాయాధికారాన్ని నిర్వహించటాన్ని ప్రశ్నించారు. రాజు తనకు వ్యతిరేకంగా వున్న ప్రసిద్ధి చెందిన న్యాయాధిపతులను కూడా పదవి నుంచి తొలగించి జైలుకు పంపించే వరకు వెళ్లాడు. ఈ విధంగా 17వ శతాబ్దంలో ఇంగ్లండులో రాజ్యాంగ ప్రతిష్టంభన ఏర్పడింది.

1642వ సంవత్సరంలో పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా మొదటి ఛార్లెసు కొద్దిమంది సైనికులతో వెళ్లి కొందరు సభ్యులను అరెస్టు చేశాడు. ఇది పౌరయుద్ధానికి దారితీసింది. ఈ "పౌరయుద్ధం" నాలుగేండ్లపాటు కొనసాగింది. రాజును సమర్థించే సైన్యం, పార్లమెంటును సమర్థించే సైన్యం పౌరయుద్ధంలో పాల్గొంది. చివరకు రాజు ఓడిపోయి 1649లో విచారించబడి శిరచ్ఛేదము చేయబడినాడు. 1649 - 1660 మధ్య కాలంలో పార్లమెంటు రాజరికాన్ని రద్దుచేసి గణరాజ్యాన్ని స్థాపించింది. కామన్‌వెల్త్ పేరుతో ఏర్పరచబడిన గణరాజ్యం ఎక్కువ రోజులు నిలువలేకపోయింది.

పౌరయుద్ధంలో నాయకత్వం వహించిన ప్రఖ్యాత ప్యూరిటన్ నాయకుడు ఆలివర్ క్రాంవెల్, కామన్‌వెల్త్ (ప్రస్తుత కామన్‌వెల్త్ దేశాల సమూహం కాదు)కు నాయకత్వం వహించాడు. లార్డు ప్రొటెక్టర్‌గా పిలువబడిన క్రాంవెల్ అనతికాలంలో నియంతగా మారాడు. కామన్‌వెల్త్ అనుభవం సంతృప్తికరంగా లేకపోయింది. బ్రిటిష్ వారు సాంప్రదాయవాదులైనందున తిరిగి రాచరికాన్ని పునరుద్ధరించ నిశ్చయించారు. మొదటి ఛార్లెసు కుమారునికి సింహాసనం అప్పగించారు. ఈ విషయాన్ని అంగీకరించిన పార్లమెంటు సింహాసన పునరుద్ధరణను కేవలం రాజరికపు పునరుద్ధరణగా భావించలేదు. సామా న్యాయాన్ని అమలుపరచే న్యాయస్థానాలు, పార్లమెంటు, రాజు కలిసి పాలించే ప్రాచీన, మధ్యయుగాల ఇంగ్లీషు రాజ్యాంగాన్ని పునరుద్ధరిస్తున్నామని భావించారు. కాని కొత్తరాజు అతిత్వరలోనే అధికారులను కేంద్రీకరించుకోవటం ప్రారంభించినందుకు మరొక పౌరయుద్ధ పరిస్థితి ఏర్పడింది. ఈసారి పౌరయుద్ధం సంభవించలేదు కాని రాజు దేశం విడిచి పారిపోయాడు. 1688లో ఇంగ్లండు రాజు, రాణిగా విలియం, మేరీలను పార్లమెంటు ఆహ్వానించింది. రెండవసారి జరిగిన అహింసాత్మక పౌరయుద్ధాన్ని "1688 మహావిప్లవంగా" పిలుస్తున్నారు. రాజుకు స్వతంత్రమైన అధికారాలు వున్నా, కొత్తరాజు రాణీలు ప్రభుత్వాంగాలుగా గుర్తింపబడ్డారు. అయితే రాజు అధికారాలు పార్లమెంటు అంగీకారానికి లోబడి వుండాలి. రాజు ప్రజల హక్కులను గౌరవించటానికి న్యాయస్థానాల స్వతంత్ర ప్రతిపత్తిని గుర్తించటానికి అంగీకరించాడు. పౌరయుద్ధం, మహావిప్లవం కాలాల్లో పార్లమెంటు హక్కులు, న్యాయస్థానాల హక్కులు, ప్రజల స్వాతంత్ర్యాలను వివిధ రూపాలలో వర్ణిస్తూ చాల ప్రధానమైన పత్రాలు జారీ చేయబడినాయి. 1628లో "పిటిషన్ ఆఫ్ రైట్స్" 1641లో "గ్రాండ్ రిమాన్‌స్ట్రాన్స్" మొదలైనవన్నీ పైన చెప్పిన పత్రాలకు ఉదాహరణలు. మొదటి పత్రాల ద్వారా పార్లమెంటు తనకు న్యాయస్థానాలకు గల హక్కులను పునరుద్ఘాటించుకోవడానికి రాజుకు సమర్పించుకోటానికి ఉపయోగించబడింది. రెండవది పేరులోనే వున్నట్లుగా పార్లమెంటు తనకు గల హక్కులను పునరుద్ఘాటించుకొంది. రాజు రాజ్యాంగంలో భాగస్వామియే కాని అత్యున్నత అధికారి కాడు అన్న రాజ్యాంగ రాజరికం ఈ విధంగా అంగీకరించబడింది. ప్రజల హక్కులను ప్రభుత్వ నియంత్రణ నుండి రక్షించటానికి వీలయ్యే "పరిమిత ప్రభుత్వ సిద్ధాంతం" అంగీకరించబడింది. న్యాయస్థానాలకు రాజరికపు నియంత్రణ నుండి స్వేచ్ఛ అంగీకరించబడింది. ఈ విధంగా ఇంగ్లాండులో ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేయబడింది.

BRAOU

చారిత్రక సంఘటనలు, సైద్ధాంతిక మార్పులు జంటగా జరగటం సహజం. ఈ కాలంలో **పరిమిత** ప్రభుత్వం ప్రజల హక్కులకు ప్రఖ్యాత తత్త్వవేత్తలు సైద్ధాంతిక సమర్థనను సమకూర్చారు. 17వ **శతాబ్దంలో** తత్త్వశాస్త్రంలోను, వైజ్ఞానికరంగంలోను చాలా అభివృద్ధి జరిగింది. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడైన సర్ **ఇసాక్** న్యూటన్ తన "లాస్ ఆఫ్ మోషన్" సూత్రాలను ఆవిష్కరించి అప్పటిదాకా మూఢనమ్మకాలలోవున్న ప్రజల ఆలోచనలకు విముక్తిని కలిగించాడు. ఇది పరిశోధనా స్వేచ్ఛాభివృద్ధికి మంచి ప్రోత్సాహాన్నిచ్చింది. మేధాశక్తి ద్వారా సహజన్యాయాన్ని తెలుసుకొన్న మానవమేధాశక్తికి గుర్తింపు లభించింది. వీటితోపాటు రాజకీయ సిద్ధాంతాలు కూడా ప్రభావం చెందాయి. రాజ్యంలోని శాసనాలు, సహజన్యాయానిక వ్యతిరేకంగా వుండకకూడదన్న భావానికి ప్రాముఖ్యత లభించింది. మానవ న్యాయం, రాజశాసనాలు కూడా కొన్ని సహజప్రమాణాలను బట్టి నిర్ణయించబడాలన్న నమ్మకం పెరిగింది. ఈ విధమైన ఆలోచనలన్ని రాజు అధికారానికి పరిమితులు విధించటంలో సహాయపడ్డాయి.

సహజ న్యాయంలో ముడిపడివున్న భావాలే "సహజహక్కులు". మానవునికి కొన్ని సహజహక్కులు ఉన్నాయని వాటిని రక్షించటం పాలకుల విధియన్న భావం ఈ కాలంలో ప్రాధాన్యతను సంతరించుకొంది. ఈ రోజుల్లో ప్రజాస్వామిక హక్కులుగా భావిస్తున్న భావనలను సహజహక్కుల సిద్ధాంతంతో పోల్చవచ్చును. జాన్ లాక్ అను ప్రఖ్యాత రాజనీతి తత్త్వవేత్త సహజహక్కుల సిద్ధాంతాన్ని సమర్థించాడు. సమాజంలో వ్యక్తికి గల కనీసహక్కుల రక్షణకొరకే రాజ్యం ఏర్పాటు చేయబడిందని లాక్ వివరించాడు. ఆయన ప్రసిద్ధి చెందిన "సామాజిక ఒడంబడిక" సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒడంబడిక లేక ఒప్పందం మూలంగానే రాజ్యం ఏర్పడిందన్నాడు. ఈ ఒడంబడిక ప్రకారం ప్రభుత్వం ప్రజల కనీస స్వేచ్ఛ, ఆస్థిహక్కులను లాక్ కనీస హక్కులుగా ప్రకటించారు. ఇంగ్లండులో రాజుకు, పార్లమెంటుకు 17వ శతాబ్దం మధ్య పౌర యుద్ధాలు చెలరేగినకాలంలో జాన్‌లాక్ తన గ్రంథంలో స్టూవర్టు రాజుల నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంటు సాగించిన పోరాటాన్ని ఈ సిద్ధాంతం ద్వారా సమర్థించాడు. ఆధునిక రాజకీయ తత్త్వ**విచారంలో** వ్యక్తులహక్కులు, రాజకీయ అధికారానికి పరిమితుల విషయంలో లాక్ రచనే మొట్టమొదటి గ్రంథం.

17వ శతాబ్దంలో ఇంగ్లండు రాజకీయలలో లాక్ సిద్ధాంతం ఆచరణాత్మక రూపం దాల్చింది. అదే వ్యక్తుల హక్కులకు ప్రాతిపదిక అయింది. రాజకీయ, స్వాతంత్ర్యం, స్వేచ్ఛాభావనలు ఏ విధంగా ప్రజలను నియంతృత్వ పాలకులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి ప్రోత్సాహం ఇచ్చాయో నెదర్లాండు స్వాతంత్ర్య**పోరాటం** (1568 - 1648) మనకు తెలుపుతుంది. ఉత్తర యూరోపులో నెదర్లాండుకు చెందిన ప్రజలు 15వ **శతాబ్దంలో** స్పానిష్ పరిపాలన క్రింద స్వపరిపాలన కలిగిన చిన్న చిన్న రాజ్యాలుగా ఉండేవారు. 16వ శతాబ్దం వరకు నెదర్లాండు నగరాలు ప్రధాన వ్యాపార కేంద్రాలుగా సంపన్నతను సంతరించుకొన్నాయి. వృద్ధి చెందుతున్న **వాటి** వ్యాపారాలు యూరోపులోని ప్రపంచ వ్యాపారంలో సగానికి మించిన వ్యాపారంపై ఆధిపత్యం కలిగివుండేవారు. ఈ పరిస్థితులలో విభిన్న శక్తులు ఏకమై స్పానిష్ పాలకులకు వ్యతిరేకంగా నెదర్లాండులో విప్లవం ప్రకటించారు. స్పానిష్ పాలకులు నెదర్లాండు వాసుల లేక డచ్ ప్రజల సంపదను కొల్లగొట్టడాన్ని నిరసించారు. నెదర్లాండు వారేమో ప్రొటెస్టెంటు మతస్థులు, స్పానిష్‌వారు రోమన్ కాథలిక్ మతస్థులైనందున మతం కూడా విప్లవోద్యమానికి దోహదం చేసింది. గతంలో స్వేచ్ఛా నగరాలు, ప్రభుత్వాల క్రింద పాలించబడిన నెదర్లాండు ప్రజలు స్పానిష్ పాలకుల కేంద్రీకృత పాలనను వ్యతిరేకించారు. నెదర్లాండులో గల వివిధ రాజ్యాలు సమైక్య రాజ్యాలుగా ఏర్పడిన స్పానిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం ప్రారంభించారు. 16వ శతాబ్దానికి నెదర్లాండు వారు తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నారు. ప్రధాన యూరోపియన్ రాజ్యాలన్ని నెదర్లాండు స్వాతంత్ర్యాన్ని గుర్తించాయి. చివరకు 1649లో స్పానిష్‌వారు కూడా నెదర్లాండు స్వాతంత్ర్యాన్ని గుర్తించారు.

ప్రజలు గణతంత్రరాజ్యంగా నెదర్లాండు (డచ్చివారు) స్వతంత్రత ప్రకటించుకొన్నారన్న విషయం చాలా ప్రాముఖ్యత గలది. మరొకరకంగా చెప్పాలంటే జాతీయవాదం, రాజకీయ స్వాతంత్ర్యంలో నమ్మకం, గణతంత్ర రాజ్యభావనలన్ని మనకు డచ్చివారి అనుభవంలో ద్యోతకమవుతాయి. ఇంగ్లండులో రాజు, పార్లమెంటుల మధ్య పౌరయుద్ధం చెలరేగిన కాలంలోనే నెదర్లాండులో ఈ మార్పులు జరిగాయి. ఉదారవాద భావాలను డచ్చి రచయితలు బాగా ప్రచారం చేశారు. ముఖ్యంగా డెసిడారియస్, ఎరాస్మస్, హ్యూగోపియన్‌ల పేర్లు **ప్రముఖంగా** పేర్కొనవచ్చును. ఎరాస్మస్ సాంస్కృతిక పునర్జీవనపు గొప్పమేధావి. ఆయన తన రచనలలో రోమన్ **కాథలిక్** చర్చిని తీవ్రంగా విమర్శించాడు. ఆయన పరిశోధనా స్వేచ్ఛలో మానవతాదృష్టిని ప్రతిపాదించాడు. హ్యూగోగ్రో

BRAOU

పియన్ అంతర్జాతీయ న్యాయంపై సుప్రసిద్ధమైన గ్రంథం వ్రాశాడు. ఆయన రాజ్యాలు అంతర్జాతీయ సంబంధాలలో అనుసరించదగు సూత్రాలను గ్రంథస్థం చేశాడు. ఈ రకంగా 17వ శతాబ్దంలో వచ్చినవారి చరిత్ర ఉదారవాద రాజకీయ భావాలకు ప్రధానమైన పునాదులను వేసింది.

మనం ఈరోజుల్లో భావిస్తున్న ఉదారవాద ప్రజాస్వామ్యం, లేక ఉదారవాదాన్ని దీనితో పోల్చవచ్చు. వ్యక్తి హక్కులను హరించకుండా నిరంకుశ, రాజ్యాధికారం లేకుండా వుండటమే ఉదార ప్రజాస్వామ్యం యొక్క ప్రధాన భావం. దీన్నే మనం సమాజంలోని కొన్ని విషయాలలో ప్రభుత్వ ప్రమేయం వుండకూడదని కూడా వ్యాఖ్యానించవచ్చును. రాజ్యనియంత్రణ లేకుండా వ్యక్తినిరాటంకంగా హక్కులను అనుభవించగల్గాలి. వాస్తవంలో వ్యక్తి తన హక్కులను అనుభవించటం ద్వారానే నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించ వీలున్నది.

ఈ బ్రిటిష్ అనుభవంవల్ల రూపొందిన "హక్కుల సిద్ధాంతం" వల్ల ఆస్తి హక్కు, పౌరస్వతంత్ర్యాలు, అరెస్టు చేయబడిన హక్కులు ప్రాప్తించాయి. అయితే ఇవన్నీ ఒకరాత్రిలో సాధించబడిన విషయాలు కావు. సార్వజనీన వయోజన ఓటింగ్ హక్కు ఇంగ్లండులో 20 శతాబ్దపు ఆరంభం దాకా ప్రసాదించబడలేదు. 17వ శతాబ్దంలోని స్వాతంత్ర్య భావాలు, ప్రజాదరణ పొందటంవల్లనే రాజకీయ ప్రజాస్వామ్యం బలపడి 19, 20 శతాబ్దాలలో ఎక్కువమందికి ఓటింగ్ హక్కు లభింపజేసింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

1. రాజుల 'దైవహక్కుల' సిద్ధాంతానికి సంబంధించి కింద పేర్కొన్న వాటిలో ఏది సరియైనదో సూచించండి.

   అ. ఇది దైవ అధికారాలను సవాలు చేసే సిద్ధాంతం.

   ఆ. రాజు అధికారాలు దేవుని ద్వారా సంక్రమించాయి అని వాదించే ఒక సిద్ధాంతం.

   ఇ.'అద్వైత' అంటే దేవుడొక్కడే అనే సిద్ధాంతాన్ని ప్రచారం చేయునది.

2. కింది వాటిలో ఏది సరియైనదో సూచించండి.

   అ. 1688లో సంభవించిన గ్లోరియస్ విప్లవం అంటే 1688లో ఇంగ్లాండులో సంభవించిన విప్లవం.

   ఆ. రాజే రాజ్యాంగమనే భావనతో కూడినదే రాజ్యాంగ పరమైన రాజరికం అంటారు.

   ఇ. సహజ హక్కుల సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వ్యక్తి జాన్‌లాక్.

BRAOU

## 11.4 ఉదాహరణ - 18వ శతాబ్దంలోని విప్లవాలు

తరువాత సంవత్సరాలలో హక్కుల సిద్ధాంతం యూరోపుఖండంలోని ఇతర ప్రాంతాలకు కూడా వ్యాప్తి చెందింది. 1786లో జరిగిన ఫ్రెంచి విప్లవాన్ని 1688లో ఇంగ్లండులో జరిగిన మహావిప్లవంకన్న ప్రాధాన్యమైనదిగా భావించవచ్చు. ఫ్రెంచివిప్లవంపై హక్కుల సిద్ధాంత ప్రభావం చాలావుంది. అయితే ఫ్రెంచి విప్లవానికి కారణాలు వేరే ఉన్నాయి. హక్కుల సిద్ధాంతం ప్రధామైన ప్రోత్సాహం కలిగివుంది. అమెరికన్, ఫ్రెంచి విప్లవాల కారణాలు, ప్రభావాలను మరొక భాగంలో విపులంగా చర్చిద్దాం. ప్రస్తుతానికి మనం ఉదారవాద వ్యాప్తితో అమెరికన్ ఫ్రెంచి విప్లవాలకు గల సంబంధాలను పరిశీలిద్దాం. అమెరికన్ ఫ్రెంచి విప్లవాలకు ప్రధాన ప్రేరణలైన వ్యక్తి స్వేచ్ఛా, నిరంకుశాధికారానికి ప్రజాప్రతిఘటనల పోలికలను 17వ శతాబ్దంలోని బ్రిటిష్ అనుభవాలతో పోల్చవచ్చును. ఉత్తర అమెరికా ఖండంలో ఉంటున్న బ్రిటిష్ వలసలలోని ప్రజలు బ్రిటిష్‌రాజు నిరంకుశాధికారాన్ని వ్యతిరేకించడమే అమెరికన్ విప్లవం. గత శతాబ్దంలో బ్రిటిష్ పార్లమెంటు రాజు నిరంకుశాధికారాన్ని ప్రతిఘటించినట్లుగానే, అమెరికాలోని బ్రిటిష్ వలసల ప్రజలు బ్రిటిష్ పార్లమెంటు నిరంకుశాధికారాన్ని ప్రతిఘటించడం సమర్థనీయమని వాదించారు. అమెరికన్లు తమకు ప్రజా ప్రభుత్వం కావాలన్నారు. ప్రభుత్వ వ్యవహారాలలో తమకు ప్రాతినిధ్యం ఉండాలన్నారు. స్వేచ్ఛా, ఆస్తిహక్కులు వ్యక్తులనుండి విడదీయరాని

హక్కులని వాదించారు. జాన్‌లాక్ రాజకీయ తత్త్వవిచారము అమెరికన్ విప్లవ నాయకులను ప్రభావపరిచింద నటానికి ప్రజల సాక్ష్యాలు ఉన్నాయి.

విప్లవం తరువాత అమెరికన్ ప్రజలు తమ స్వతంత్ర్య ప్రభుత్వాన్ని నిర్మించుకొని రాజ్యాంగాన్ని ప్రక టించుకొన్నారు. రాజ్యాంగం వివిధ ప్రభుత్వ రంగాలకు పరిమితులను ఏర్పరచింది. అమెరికన్లు తమ రాజ్యాన్ని గణ రాజ్యంగా ప్రకటించుకొన్నారు. శాసనశాఖకు పరిమిత అధికారాలు ఇచ్చారు. రాజ్యాంగంలోని ఏ అధికారం తీసివేయలేని హక్కులను "బిల్ ఆఫ్ రైట్స్" రూపంతో ప్రకటించుకొన్నారు.

ఫ్రెంచి విప్లవంలో ఉదారవాద ప్రభావాలు ఉన్నాయి. "ఫిలాసఫెస్" అని పిలువబడిన తత్త్వవేత్తల వర్గం వారి రచనలు ఫ్రెంచి విప్లవానికి మంచి ప్రేరణను కలుగజేసాయి. వోల్టేర్, రూసో, కాండర్సెట్, డైడేరాట్ లాంటి తాత్వికులు పరిశోధనా స్వేచ్ఛను, బలపరుస్తూ, రాజు మతాధికారుల అధికారనీతి ప్రాతిపదికను ప్రశ్నిస్తూ రాజకీయాల్లో ప్రజా భాగస్వామ్యానికి గట్టి పునాదులు వేశారు. ఈ తాత్వికులు మానవ విజ్ఞానానికి సంబంధిం చిన ప్రఖ్యాత "ఎన్‌సైక్లోపేడియాను" సంకలనం చేసినందున ఎన్‌సైక్లోపేడియిస్టులుగా పిలువబడేవారు. వారి భావాలు ప్రజలను బాగా ప్రభావపరచినందున 18 శతాబ్దాన్ని వికాసయుగంగా పిలుస్తున్నారు. స్వాతంత్ర్యం, హక్కులు, హేతుబద్ధమైన పరిశోధనలు పై భావాల రూపంలో కొత్త వెలుగులు ప్రసరింపజేయటమే వికాస మని చెప్పవచ్చును. మానవ సమాజం చెడునుండి మంచికి, మంచినుండి మరింత సుఖమయ స్థితివైపుకు పురోగమిస్తుందన్న భావానికి అంగీకారం లభించింది. ఈ రకమైన వృద్ధిలో గత శతాబ్దంలో ఇంగ్లండులో జరిగిన విప్లవ ప్రభావం బాగా కన్పిస్తుంది. ఫ్రెంచి విప్లవానికి కారణాలు అనేకం. వాటిని ముందు భాగంలో చర్చిద్దాం. ఫ్రెంచిరాజుల నియంతృత్వాధికారానికి, సమాజంలోని పున్నతవర్గాలకు చెందిన మత, భూస్వామ్య వర్గా లవారి అధికార దర్పానికి వ్యతిరేకత ప్రకటించటం ప్రధానమైన ఆశయం. సామాన్యులు ముఖ్యంగా రైతులు బాగా పీడింపబడుతుండేవారు. కొత్తశక్తిగా ఆవిర్భవిస్తున్న మధ్యతరగతి వర్గాలలో కూడా అసంతృప్తి బాగా పెర గనారంభించింది. ఈ అసంతృప్తి చెందిన వర్గాలు ఆర్థిక, రాజకీయ సంస్కరణలను కోరారు. రాజు, ఉన్నత వర్గాలవారు సంస్కరణలకు వ్యతిరేకత ప్రకటించారు. ఆ సమయంలో ప్రజావెల్లువ ఉవ్వెత్తున లేచి జ్వాలై 1789లో ఫ్రెంచి విప్లవంగా మారింది. విప్లవం మేధా, భావ ప్రేరణలు మనకు "మానవ హక్కుల" ప్రకట నలో బాగా ద్యోతకమవుతాయి. అమెరికా రాజ్యాంగంలో ఆమోదించబడిన "బిల్ ఆఫ్ రైట్స్" కంటె మానవ హక్కుల ప్రకటన చాలా విప్లవాత్మకమైనది. వ్యక్తిగత హక్కులభావం ఫ్రెంచి విప్లవసూత్రాలకు ప్రాతిపదికయ న్నది చాలా ప్రధానమైన విషయం.

బ్రిటిష్ విప్లవం కన్నా ఫ్రెంచి విప్లవమే ప్రపంచ చరిత్రలో చాలా ప్రధానమైన సంఘటన. ఫ్రెంచివి ప్లవానికి ఉత్తేజం సర్వత్రా వెల్లడైంది. 17వ శతాబ్దంలోని బ్రిటిష్ విప్లవం వల్ల మధ్యతరగతి వర్గాలవారికి శక్తి వంతమైన స్థానం లభించింది. ఫ్రెంచి విప్లవం ప్రభుత్వంపై ప్రజల నియంత్రణకు దారితీసింది. 1789లో జరి గిన ఫ్రెంచి విప్లవపు రాజకీయ ఫలితాలు విజయం పొందలేకపోయాయి, కాని ఫ్రాన్సుకు బయట ప్రపంచంలో 1830, 1848లో జరిగిన విప్లవాలకు ప్రధానంగా ప్రోత్సాహం కలిగించింది. అణగద్రొక్కబడిన యూరోపు ఖండం, యావత్ ప్రపంచ ప్రజలకు ఫ్రెంచి విప్లవం కొత్త ఆశలను చిగురింపజేసింది. ఒక ప్రముఖ చరిత్రకారుడు ఇలా అన్నాడు. "వ్యవసాయం, లోహ పరిజ్ఞానం, లిపి, నగరాలు ఆవిష్కరింపబడిన నాటినుండి జరగని పెద్ద మార్పులకు 1789, 1848 మధ్య జరిగిన విప్లవాలు ప్రధాన కారణాలు". 1917లో జరిగిన రష్యన్ విప్లవానికి కూడా ఫ్రెంచి విప్లవమే ప్రధానమైన వుత్తేజం కలిగించిందని చెప్పటంలో అతిశయోక్తిలేదు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. 17వ శతాబ్దంలో జరిగిన ఫ్రెంచి - ఇంగ్లాండు విప్లవాల మధ్యగల వ్యత్యాసాలను వివరించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

BRAOU

## 11.5. 19వ శతాబ్దంలో ఉదారవాదం

వివిధ వ్యక్తుల, రాజకీయ నాయకుల, తాత్త్వికుల ప్రోత్సాహ ఫలితంగా బ్రిటన్‌లో 19వ శతాబ్దంలో సామాజిక సంబంధాలతో ఉదారవాదం బాగా వ్యాప్తి చెందింది. 19వ శతాబ్దపు ఉదారవాదులలో బెంథామ్, జాన్‌స్టూవర్టుమిల్ ప్రముఖులు. ఆడమ్‌స్మిత్ వ్యక్తిని ఆర్థిక వ్యవహారాలకు ముఖ్యమైన వానిగా చేసినట్లుగా, బెంథామ్ రాజకీయ ఉదారవాదానికి వ్యక్తిని కేంద్రంగా తయారుచేశాడు. ఆయన చెప్పిన ప్రకారం ప్రతివ్యక్తి ఒక్కడుగానే లెక్కకు వస్తాడు "సార్వజనీన వయోజన ఓటు" కావాలని వాదించాడు. ప్రభుత్వం తన విధానాలలో "ఎక్కువమంది ప్రజలకు ఎక్కువ సంతోషం" కలుగచేసేటట్లు చేయాలని కూడా బెంథామ్ వివరించాడు. అందుకొరకు ప్రభుత్వ సామాజిక, న్యాయసంబంధ సంస్కరణలు ప్రవేశపెట్టాలన్నాడు. శాసనాల క్రోడీకరణ, న్యాయవ్యవస్థల సంస్కరణల ద్వారా ఇది సాధ్యమౌతుందన్నాడు.

జాన్ స్టూవర్టుమిల్ ఉదారవాదాన్ని బాగా సమర్థించాడు. 19వ శతాబ్దపు ఉత్తరభాగంలో మిల్ ప్రభావం బాగా కన్పిస్తుంది. ఆయన స్వాతంత్ర్యంపైన వ్రాసిన వ్యాసంలో వ్యక్తి స్వాతంత్ర్యం సంరక్షింపబడాలన్నాడు. వ్యక్తి భావప్రకటన స్వాతంత్ర్యాలకు వివిధమైన అడ్డంకులు ఉండరాదన్నాడు. తీవ్రవాద భావాలను కూడా సహించాలని భావ సంఘర్షణల ద్వారానే ఆలోచన పెరుగుతుందని వివరించాడు. మిల్ స్త్రీలకు ఓటుహక్కు కావాలని వాదించాడు. మిల్ మొదట ఉదారవాదిగా ప్రారంభించినా, చివరకు స్వేచ్ఛావ్యాపారం (లేస్సాఫేర్) సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ పోటీ స్వేచ్ఛవల్ల కలిగే అనర్థాలను, అసమానతలను తొలగించేటందుకు ప్రభుత్వం జోక్యం అవసరమని భావించాడు. శ్రామిక జనావళి భౌతిక పరిస్థితులలో మార్పులు రావాలని, అభివృద్ధి జరగాలని ఆకాంక్షించాడు.

BRAOU

19వ శతాబ్దంలో బ్రిటిష్ సమాజంలో జరిగిన వివిధ ఉదారవాద భావాల కలయికవల్ల చాలా సంస్కరణలు ప్రవేశపెట్టబడినాయి. 1832లో ప్రవేశపెట్టిన 'ఇంగ్లీషు సంస్కరణ చట్టం'ను ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చును. ఈ చట్టం ద్వారా బానిస వ్యాపారం రద్దు చేయబడింది. ఫ్యాక్టరీలలో చిన్న పిల్లలచేత పని చేయించటాన్ని నిషేధించింది. ఇదే విధమైన సంస్కరణలు 19వ శతాబ్దంలో కూడా ప్రవేశపెట్టబడినాయి. క్రమంగా ఓటు హక్కు చాలా మందికి విస్తృతం చేయబడింది. 1867 సంవత్సరం వరకు శ్రామికులకు కూడా ఓటుహక్కు లభించింది. కొంతవరకు కార్మికులు సంఘటితమై తమ యజమానులతో చర్చలు జరపటానికి శాసనపరమైన ఏర్పాటు చేయబడింది. ఈ విధంగా 19వ శతాబ్దంలో మానవతావాదం, భావప్రకటనల స్వాతంత్ర్యం, రాజకీయ ప్రజాస్వామ్య సూత్రాలకు ప్రోత్సాహం లభించింది. పెట్టుబడిదారీ విధానంలోని నికృష్ట సూత్రాలను అధిగమించుటకు సర్ విలియం బీవరిడ్జి 'సామాజిక భద్రత ప్రణాళిక'ను రూపొందించారు. ఈ సామాజిక భద్రత ప్రణాళికను 1945 - 1950 ప్రాంతంలో లేబరుపార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది.

### 11.5.1 ఉదారవాదం - జాతీయవాదం

జాతీయవాదంపై ఉదారవాదం ప్రభావంగాని, లేక ఉదారవాదంపై జాతీయవాద ప్రభావంగాని ఈ యుగంలో జరిగిన మార్పులకు ప్రధానకారణాలు. మొదటి జాతి రాజ్యాల ఆవిర్భావం 16వ శతాబ్దంలో ప్రారంభమైందని మనం ఇంతకుముందు తెలుసుకొన్నాం. ఒకే జాతికి చెందినప్రజలు ప్రభుత్వాన్ని తామే నియంత్రించాలని పట్టుబట్టారు. 19వ శతాబ్దంలో యూరోపు ఖండంలో జాతీయవాదలు సామ్రాజ్యచక్రవర్తులు తమను పరిపాలించటాన్ని ఎదిరించారు. ఫలితంగా రాజులు ప్రజలకు రాజకీయహక్కులు ప్రసాదించవలసి వచ్చింది. కొత్తగా ఏర్పడిన జాతిరాజ్యాలైన జర్మనీ, ఇటలీలు కూడా ఉదారవాదుల ప్రోత్సాహంవల్లనే రూపు సంతరిం

చుకోగల్గాయి. ఉదారవాద ప్రభావం జాతీయశక్తులకు మంచిబలాన్ని చేకూర్చింది   విధంగా ఉదారవాదం, జాతీయవాదం పరస్పరం ప్రభావ పరుచుకొన్నాయి.

## 11.5.2 ఉదారవాదం - పెట్టుబడిదారీ విధానం

పెట్టుబడిదారీ విధానం ఒక ఆర్థిక వ్యవస్థ. పెట్టుబడిదారీ విధానంలోనే బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవం సంభవించింది. యూరోపు, అమెరికాలలో పెట్టుబడిదారీ విధానంవల్ల "పెట్టుబడి" ప్రధానమైన పాత్రను నిర్వహించింది. పెట్టుబడి, వనరులు, మరింత పెట్టుబడిని సంపాదించుటకై వినియోగించ ప్రారంభించారు. ఉత్పత్తి శక్తులమీద ప్రయివేటు యాజమాన్యం, లాభార్జన పెట్టుబడిదారీ విధానాంశాలు. వ్యక్తి ప్రమేయం లేని ఆర్థిక సంబంధాలు, అధికస్థాయిలో ప్రత్యేక నిపుణత్వాలు పెట్టుబడిదారీ విధానపు ఇతర లక్షణాలు.

ఉదారవాదం పెట్టుబడిదారీ విధానం వృద్ధిచెందటానికి బాగా దోహదం చేసింది. వ్యక్తి స్వాతంత్ర్యం, ప్రయివేటు ఆస్తులు సంపాదించుకునే హక్కు ద్వారా పెట్టుబడిదారీ విధానానికి ప్రాతిపదిక కల్పించారు. సైద్ధాంతికంగా ఉదారవాదం బాగా తోడ్పడింది. ఆడమ్‌స్మిత్ తన గ్రంథమైన "వెల్త్ ఆఫ్ నేషన్స్"లో ఆర్థిక ఉదారవాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. చాలా తక్కువ ప్రభుత్వ నియంత్రణలో ప్రయివేటు ఆస్తిని, ఆర్థిక ప్రయోజనాల మధ్య స్వేచ్ఛాయుతమైన పోటీలను ఆయన సమర్థించాడు. ఆయన ఆర్థిక ఉదారవాదంలో ప్రతివ్యక్తి తన వ్యవహారాలలో హేతువును ఉపయోగించుకొంటూ స్వప్రయోజనాలను రక్షించుకొంటాడని ప్రభుత్వ ప్రమేయం లేకుండా చేయటంవల్ల ఎక్కువ సంతోషం కలుగటానికి వీలవుతుందని వాదించాడు. ఆర్థిక వ్యవహారాలపై నియంత్రణ, పరిమితులు విధించడం వల్ల స్వేచ్ఛాయుతమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుటకు ఆటంకం కలుగుతుందని స్మిత్ వాదించాడు. ఈ విధంగా ఆర్థిక ఉదారవాదలు లేక వ్యక్తి శ్రేయోవాదలు స్వేచ్ఛావ్యాపారం అను ఆర్థిక వ్యవస్థను ప్రతిపాదించారు. వ్యక్తులు తమ తమ ప్రయోజనాలను కాపాడుకోవటం ద్వారా సమాజం లాభం పొంది సంపన్నం కావటానికి ఉపకరిస్తుందని భావింపబడింది.

వ్యక్తి చొరవకు ప్రాధాన్యత ఇస్తూ పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించటంవల్ల ఉదారవాదం సమానత్వ సూత్రాలను పూర్తిగా విస్మరించింది. వ్యక్తులకు స్వేచ్ఛ ఉండి వారి ఆర్థిక వ్యవహారాలపై నియంత్రణ లేకపోవటం అవకాశాలు లేని వారి కన్నా, అవకాశాలు ఉన్న తెలివిగలవారు బాగా సంపన్నులు కావటానికి సహకరించింది. సైద్ధాంతికంగా ఉదారవాదం ప్రజలందరూ సంపన్నులు కావటానికి సమాన అవకాశాలు ఉండాలన్న విషయాన్ని అంగీకరించింది. సంపన్న భూస్వామి లేక పారిశ్రామిక వేత్తకు, బీద కార్మికునికి ఒకే విధమైన బేరమాడగల శక్తివుండదు. వాస్తవంలో ఉదారవాదం పెట్టుబడిదారీ విధానం రెండూ కలసి సమాజంలో అసమానతలు పెరగటానికి దోహదం చేశాయి. 19వ శతాబ్దపు ఉదారవాదంలో స్త్రీ, బాల, పురుష విభేదం లేకుండా శ్రామికులు దోపిడీకి గురి అయ్యారు. వాస్తవంలో ఈ పెట్టుబడిదారీ విధానం అసమానతలు గల రాజకీయ ఆర్థిక సమాజాన్ని తయారుచేసింది. స్వాతంత్ర్యం, సమానత్వం కోరిన ఉదారవాదానికి ఇది పెద్ద చిక్కు ప్రశ్న. ఉదారవాదం పెట్టుబడిదారీ విధానపు కొన్ని అవలక్షణాలను తొలగించటానికి ఏ విధంగా ప్రయత్నం చేసింది ఈ క్రింది విభాగంలో చర్చిద్దాం.

BRAOU

## 11.5.3 ఉదారవాదం - సాంప్రదాయవాదం

ఉదారవాదం, సాంప్రదాయవాదం రెండూ పరస్పర వ్యతిరేకాలు. సాంప్రదాయ వాదం పాత వ్యవస్థకు చిహ్నాలైన రాజరికం, శ్రేష్ఠవర్గం, చర్చి వ్యవస్థలను సమర్థిస్తుంది. ఈ వ్యవస్థలన్ని సుదీర్ఘకాల వ్యవధిలో పరివర్తనం చెందినందున అతి సహజంగానే వ్యవస్థలో అంతర్భాగమయ్యాయని వాదిస్తారు. ఉదారవాదం పాత వ్యవస్థ అధికారాన్ని, నియంతృత్వాన్ని వ్యతిరేకిస్తుంది.

రాజకీయంగా పౌరుడు అధికారానికి మూలమన్నట్లుగా ఆర్థికరంగంలో వాడకందారుడు ప్రధానమని ఉదారవాదం భావిస్తుంది. అయితే పెట్టుబడిదారీ విధానంలో వాడకందారుకన్న ఉత్పత్తిదారులే మార్కెట్లను, వస్తువుల ధరలను నిర్ణయిస్తుంటారు. ఉదారవాదలు ఆర్థిక శక్తుల వ్యవహారాలలో సామాన్య పౌరుడికి న్యాయం జరిగేటట్లు ప్రభుత్వం జోక్యం కలుగచేసుకోవటాన్ని ఉదారవాదులు సమర్థించలేదు. ఈ విధంగా ఉదారవాదం ఆర్థిక సాంప్రదాయిక వాదంగా మారిపోయింది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు రాజులు శత్రువులు గనక సమాజంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవటాన్ని ఉదారవాదులు నిరసించారు. పెట్టుబడిదారీ విధానంవల్ల వచ్చిన

ఆర్థిక సమస్యలను స్వేచ్ఛాయుతమైన పోటీల ద్వారా పరిష్కరించవచ్చని వీరు భావించారు. ఈ భావాన్నే వారు 'స్వేచ్ఛావిపణి' అని అన్నారు. స్వేచ్ఛా విపణి భావాన్నే ఆడమ్‌స్మిత్ సరియైన స్వేచ్ఛా పద్ధతియని వ్యాఖ్యానించాడు.

ఉదారవాద సిద్ధాంతం సంస్కరణలను ప్రోత్సహించదని మనం తెలుసుకొన్నాం. పరిశ్రమలలో పెట్టుబడిదారుల నియంత్రణపై శ్రామిక ప్రయోజనాల నిమిత్తం అనేక శాసనాలు ప్రవేశ పెట్టబడినాయి. ప్రఖ్యాత ఉదారవాది అయిన జాన్ స్టూవర్టుమిల్ లాంటి తాత్త్వికులు పెట్టుబడిదారీ విధానాన్ని నియంత్రించాలన్నారు. కాని ఆయన కూడా ప్రయివేటు ఆస్తిని కాని, ఉత్పత్తి శక్తులను కాని జాతీయం చేయటానికి అంగీకరించ లేదు. రాజకీయాలలో ఉదారవాదులు సామాన్య ప్రజల భాగస్వామ్యాన్ని అంగీకరించారు. వారు శ్రామికులకు, స్త్రీలకు ఓటు హక్కు ఇవ్వబడాలని గట్టిగా ప్రచారం చేశారు. కాని తాత్త్వికంగా ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోవటానికి శాసనాలు ప్రవేశ పెట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకించారు.

మొత్తం మీద శ్రామిక జనులకు, నిరుద్యోగులకు ఆర్థికన్యాయం కలుగచేయటానికి ఉదారవాదులు ప్రయత్నాలు చేయలేదు. అందువల్లనే ఉదారవాదం కొంతవరకు పూర్తి జనాదరణకల భావం కాలేకపోయింది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ తెచ్చి పెట్టిన సామాజిక, ఆర్థిక కష్టాలకు, ఉదారవాద అపజయానికి వ్యతిరేకంగా యూరోపులో సామ్యవాదం కొంత ఆధిక్యతను సంపాదించుకొంది. సమాజంలోని సంపదపై సమాజానికి నియంత్రణ ఉండాలని సామ్యవాదం భావన. ఉత్పత్తులు, విభజన, ఉత్పత్తుల మార్పిడిపై సామాజిక నియంత్రణ ఉండాలని సామ్యవాదం భావిస్తుంది. ఉదారవాదులు నమ్మినట్లుగానే చాలామంది సామ్యవాదులకు రాజకీయ ప్రజాస్వామ్యంలో బాగా నమ్మకం ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రభుత్వ పరిమితుల ద్వారా నియంత్రించాలని ఉదారవాదులు భావిస్తే, సామ్యవాదులు పెట్టుబడిదారీ విధానాన్ని రద్దు చేయాలంటారు. సామ్యవాదం ఉదారవాద సిద్ధాంతాలను తోసివేయదు గాని తానే సామజిక న్యాయం చేకూర్చగలనని అంటుంది.

## 11.5.4 ఉదారవాదం - వలసవాదం

ఇంగ్లండులోని ఉదారవాద ప్రభావం ఆసియా, ఆఫ్రికా ఖండం ప్రజలపై బాగా పడింది. యూరోపియన్ రాజ్యాలు ఆసియా, ఆఫ్రికా ఖండంలోని చాలా ప్రాంతాలలో వలసలు ఏర్పరచుకొన్నారు. వలస వాదం ప్రాథమికంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని మనం తెలుసుకొన్నాం. వలస ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా యూరోపియన్ రాజ్యాలు వలస ప్రాంతాలను పాలించాయి. పెట్టుబడిదారీ విధాన ఫలితమే వలసవాదం. పశ్చిమ రాజ్యాల పెట్టుబడిదారులు తమ స్వంత లాభాలకు వలస ప్రాంతాలను ఏ విధంగా దోపిడీ చేసిందీ ముందు రాబోయే భాగాలలో మీరు తెలుసుకుంటారు. ఈ రకంగా ఉదారవాద సూత్రాల కంటే పెట్టుబడిదారీ విధానపు అవశ్యకతే చాలా శక్తివంతమైనవిగా గోచరిస్తుంది. పెట్టుబడిదారీ రాజ్యాలు తమ వలస ప్రజలకు ప్రభుత్వాంగం లాంటి ఉదారవాద సూత్రాల పట్ల ఉత్సాహం చూపక వలసల ద్వారా లాభాలు పొందుటకు దోపిడీని కొనసాగించాయి. అయినప్పటికీ పశ్చిమ రాజ్యాల వలసవాదం పరోక్షంగా వలసలలో ఉదారవాదాన్ని ప్రోత్సహించింది. పాశ్చాత్య విద్య వ్యాప్తి చెందినకొద్దీ వలస ప్రాంతాలలోని నాయకులను జాతీయతా భావాలు, నియంతృత్వాన్ని ఎదిరించే రాజకీయ స్వాతంత్ర్య భావాలు బాగా ప్రభావపరచాయి. 19వ శతాబ్దంలో యూరోపులో బాగా ప్రాచుర్యం పొందిన జాతీయతా భావం, రాజకీయ ప్రజాస్వామ్యం, 20వ శతాబ్దంలో ఆసియా, ఆఫ్రికా ఖండాలకు వ్యాపించింది. అందువల్లనే ఉదారవాద యుగం ఈ శతాబ్దంలో కూడా కొనసాగుతున్నదని చెప్పవచ్చు.

BRAOU

ఉదారవాదం ఇంతకు ముందు విధంగా ఇప్పుడు ప్రజాదరణ పొందటం లేదు. పౌర స్వాతంత్ర్యాలను సమర్థించటం ద్వారా రాజకీయ ప్రజాస్వామ్యం సమాజంలోని ఉన్నత వర్గాల వారికి న్యాయం కలుగజేసే ప్రయత్నాలకు ప్రోత్సాహం ఇచ్చింది. ఆధునిక రాజకీయాలలో సైద్ధాంతికంగా ఆచరణాత్మకంగా ఉదారవాదం ప్రధానమైన శక్తి. సామ్యవాదులు ప్రధానంగా ప్రజాస్వామ్య వాదులు, ప్రజాస్వామ్య వ్యవస్థలను పౌర స్వాతంత్ర్యాలకు అన్ని రంగాలలోను మేధా స్వేచ్ఛా ఉండాలన్న ఉదారవాద విలువలను గట్టిగా సమర్థిస్తున్నారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5**

1. సార్వజనిక ఓటు విధానం (Universal Franchise) గూర్చి వాదించిన తత్త్వవేత్త ఎవరో సూచించండి.

అ. ఆడమ్‌స్మిత్

ఆ. బెంథమ్

ఇ. సర్ విలియం బెవరిడ్జ్

2. కింద తెలిపిన వాటిలో ఏది సరియైనది కాదో సూచించండి.

అ. జాతీయవాదం అంటే ఒకదేశంలోని ఒకే ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, చరిత్ర, భాష మతానికి చెందిన ఒక జాతి ప్రజలు ప్రజాభీష్టం మేరకు ప్రభుత్వాన్ని తామె నియంత్రించాలని పట్టుపట్టడం.

ఆ. జోక్యంచేసుకోకు (Laissez Faire) అంటే ఆర్థిక కార్యక్రమాలలో రాజ్యం నిర్వహించే పాత్ర పరిమితంగా ఉండాలని వాదించే ఒక భావన.

ఇ. ఉదారవాదం, సాంప్రదాయవాదం అనే భావనలు దాదాపు ఒకే కోవకు చెందిన అంశాలు.

## 11.6 సారాంశం

ఉదారవాదం అనగా స్వేచ్ఛ. అనగా తన ఇష్టానుసారం ప్రవర్తించే మానవహక్కు. తనకు ఇష్టమైన అభిప్రాయాలు కలిగి ఉండటం, తిరుగులేని అధికారాన్ని వ్యతిరేకించటం మొదలైనవి కూడా అని అర్థం. ఇతరుల అభిప్రాయాలలోను, విషయంలోను, మతంపట్ల సమానత్వం కలిగి ఉండటం అనేది స్వేచ్ఛ హక్కులో అంతర్గతంగా ఉన్నది. ఉదారవాదం, పరిశోధనా స్వేచ్ఛ స్వాతంత్ర్య భావనల ఫలితమేనని భావించవచ్చు. స్థూలంగా 17వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు గల కాలాన్ని ఉదారవాదం వృద్ధి, పటిష్టతల శకంగా భావించవచ్చు. 19వ శతాబ్దంలో ఉదారవాదం పూర్తి పటిష్టతను సాధించింది. ఇంగ్లండ్‌లో 17వ శతాబ్దంలో వ్యక్తి స్వేచ్ఛకు గుర్తింపు లభించింది. యూరోప్, అమెరికా ఖండాలలో ఉదారవాద భావాలకు 18వ శతాబ్దంలో ప్రచారం లభించింది. వ్యక్తిగత స్వేచ్ఛ, సమన్యాయ పాలన, హేతుబద్ధంగా శాసనాలు రూపొందించుట, సవరించుట, సమాజంలో శాంతిభద్రతలు కాపాడేంత వరకే రాజ్యానికి పరిమితమైన అధికారముండుట, వయోజన ఓటు హక్కు ప్రాతిపదికగా జరిగే స్వేచ్ఛాయుత ఎన్నికల ద్వారా ప్రభుత్వమేర్పర్చుట మొదలగునవి ఉదారవాదంలో కొన్ని ప్రాతిపదికలు.

BRAOU

ఉదారవాదం ఇంతకు ముందు విధంగా ప్రజాదరణ పొందటంలేదు. ఆధునిక రాజకీయాలలో సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా ఉదారవాదం ప్రధానమైన శక్తి.

## 11.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం. 1

1. ఉదారవాద మనే పదంలో 'లిబరాలీస్', 'ఇజమ్' అను రెండు పదాలున్నాయి. లిబరాలీస్ అనే లాటిన్ పదం అర్థం స్వేచ్ఛ. ఇజం అంటే వాదన. కాబట్టి ఉదారవాదమంటే ఒకవ్యక్తి తనకు ఇష్టమైన అభిప్రాయాలను కలిగియుండటం, తిరుగులేని అధికారాన్ని వ్యతిరేకిండం, ఒకరి భావాలను మరొకరికి నిర్భయంగా వెల్లడి చేయడం, ఇతరుల అభిప్రాయాల విషయంలోను, మతంపట్ల సమానత్వం కలిగి యుండటమనేది ఉదారవాదంలో ఇమిడి ఉన్నాయి.

2. ఉదారవాద భావాలు రేకెత్తడానికి గల ప్రధాన కారణాలు:

అ. అమెరికా, ఫ్రెంచి విప్లవాలు చెలరేగడం.

ఆ. పారిశ్రామిక విప్లవం, పెట్టుబడిదారీ విధానంమూలంగా.

అభ్యాసం 2

1. 19వ శతాబ్దపు ఉదారవాదుల అభిప్రాయం ప్రకారం ఉదారవాదం (అ) వ్యక్తిస్వేచ్ఛ (ఆ) సమన్యాయం, (ఇ) హేతుబద్ధతపై ఆధారపడి చట్టాలను రూపొందించడం, సంస్కరించడం, (ఈ) సాధ్యమైనంతవరకు రాజ్యం పరిమిత అధికారాలు కలిగి యుండాలి (ఉ) సార్వజన వయోజన ఓటింగ్ పద్ధతి మేరకు ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలి.

అభ్యాసం 3

1. ఆ. రాజుల అధికారాలు దేవుని నుండి సంక్రమించాయని వాదించే సిద్ధాంతం.

2 ఆ. రాజ్యాంగవరమైన రాజరికంలో రాజు ఒక ప్రభుత్వ అంగం మాదిరే నడుచుకుంటాడు కాని సర్వాధికారిగా వ్యవహరించజాలడు.

అభ్యాసం 4

1. జవాబుకోసం 11.4 చివరి పేరా చూడండి

2. ఉదారవాదం, సాంప్రదాయవాదం అనే రెండు వాదాలు ఒకే కోవకు చెందినవి కావు. ఇందులో ఉదారవాదం వ్యక్తిహోదాకు గౌరవం ఇచ్చే స్వేచ్ఛకోసం వాదిస్తే, సాంప్రదాయవాదం అసమానతలతో కూడిన సామాజిక నిర్మాణ క్రమాన్ని సమర్థిస్తుంది.

అభ్యాసం 5

1. (ఇ) బెంథమ్

## 11.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

I. ఈ కింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. 17-19వ శతాబ్దాల మధ్య కాలంలో ఉదారవాద భావాల పెరుగుదల గూర్చి వ్రాయండి.
2. ఉదారవాదం, పెట్టుబడిదారీ విధానం, సామ్యావాదానికి మధ్యగల సంబంధాలను చర్చించండి.
3. ఉదారవాదం 17వ శతాబ్ది ఇంగ్లాండ్‌లోని విప్లవాల ఫలితమని ఎలా చెప్పగలవు?
4. 19వ శతాబ్ది యూరప్ ఉదారవాద భావాల గూర్చి వ్రాయండి.

II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. లాక్ ప్రతిపాదించిన సహజ హక్కుల సిద్ధాంతం.
2. ఆడమ్‌స్మిత్ ప్రతిపాదించిన ఆర్థిక ఉదారవాదం.
3. సాంప్రదాయ వాదానికి, ఉదారవాదానికి మధ్యగల సంబంధాన్ని వివరించండి.
4. అమెరికా విప్లవానికి ఉదారవాదం చేసిన కృషి ఎట్టిది?

- ఆచార్య ఆర్.వి.ఆర్.చంద్రశేఖర్ రావ్.

# భాగం-12: అమెరికా విప్లవం

విషయక్రమం


12.0 ఉద్దేశాలు

12.1 పరిచయం

12.2 అమెరికాలో వలసలు

12.3 విప్లవానికి గల కారణాలు

- 12.3.1 వర్తక నిషేధాలు
- 12.3.2 స్టాంపు చట్టం - అధిక పన్నుల విధింపు
- 12.3.3 తాత్వికుల బోధనలు
- 12.3.4 స్థానికుల ప్రాతినిధ్య సమస్య
- 12.3.5 బోస్టన్ తేయాకువిందు

12.4 విప్లవకాలం

- 12.4.1 స్వాతంత్ర్యప్రకటన
- 12.4.2 స్వాంతంత్రసమరం
- 12.4.3 అమెరికా రాజ్యాంగం

12.5 విప్లవ ప్రాధాన్యత

12.6 సారాంశం

12.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

12.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 12.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు కింద పేర్కొన్న అంశాలు వివరించగలుగుతారు.

- అమెరికా విప్లవ ప్రాధాన్యత
- విప్లవానికి గల కారణాలు
- విప్లవంలోని వివిధ మలుపులు, పట్టిన కాలం

## 12.1 పరిచయం

'పునరుజ్జీవనం' అనే భాగంలో అది మానవతావాదం, హేతువాదం అనే శక్తుల ఆవిర్భావానికి ఎల దోహదపడిందో తెలుసుకొన్నారు. కొత్త ఆలోచనలు, అభిప్రాయాలు జ్ఞాన విప్లవానికి దారితీసి అప్పటి నమ్మకా లపై తీవ్రదాడి జరిపాయి. వాస్తవంగా చెప్పాలంటే యూరోప్ చరిత్రలో 18వ శతాబ్దాన్ని 'వివేక యుగంగా, జ్ఞాన యుగం'గా వర్ణిస్తారు.

వాణిజ్య విస్తరణకోసం భౌగోళికప్రాంతాల అన్వేషణలు కూడా పునరుజ్జీవనం యుగంలో జరిగాయి. అయితే

ప్రాథమికంగా కొత్త మార్కెట్లను స్థాపించాలనే తపనే ఈ అన్వేషణలకు దారితీసింది. ఈ భౌగోళిక విప్లవం అనే దానికి ప్రారంభకుడు క్రిస్టోఫర్ కొలంబస్ అని చెప్పవచ్చు. ఇతడు 1492లో ఇప్పుడు అమెరికా సంయుక్త రాష్ట్రాలుగా పిలవబడుతున్న ప్రదేశాన్ని కనుగొన్నాడు. కొన్ని సంవత్సరాల తర్వాత 1513లో బాల్బొవా అనే అన్వేషకుడు ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంగా పిలవబడుతున్న సముద్రాన్ని కనుగొన్నాడు. మాజిలాన్ అనే పోర్చుగీసు దేశస్థుడు ఇంకో అన్వేషణద్వారా ద్వీపాలను కనుగొన్నాడు. వాటినే ఇప్పుడు ఫిలిప్పైన్స్ ధీవులు అంటున్నారు.

ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఈ నూతన అన్వేషణల గురించి తెలిసింది. ముఖ్యంగా వివిధ యూరోపియన్ దేశాలైన ఫ్రాన్స్, హాలండ్, స్పెయిన్, ఇంగ్లాండ్‌లు అమెరికాలో వలసలను స్థాపించుకోవడం ప్రారంభించారు. ఇవే చివరకు వారి మధ్య యుద్ధాలకు దారితీశాయి. 18వ శతాబ్దంలో ఇంగ్లాండు ఫ్రాన్స్‌ను ఓడించి, దానిని అమెరికా తూర్పు ప్రాంతానికి, కెనడాలకు పారద్రోలింది. ఇంతకు ముందే ఇది (ఇంగ్లాండ్) డచ్‌వారి నుండి నూతన నెదర్లాండ్స్ అనే ప్రాంతాన్ని స్వాధీనపరచుకొని దానిని "న్యూయార్క్"గా మార్చింది.

ఆర్థిక అవకాశాలకోసం, మత పీడననుండి విముక్తికోసం, రాజకీయ అణచివేతనుండి తప్పించుకోడం కోసం చాలామంది యూరోప్ ప్రజలు తమ తమ దేశాలను వదిలి అమెరికాలో స్థిరపడ్డారు. ఉదాహరణకు 16వ శతాబ్దంలో ఇంగ్లాండ్ ఆర్థిక క్లిష్టపరిస్థితితోబాటు నిరుద్యోగం, పంటల నాశనంవంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొన్నది. స్టూవర్టు రాజులు దైవాంశ సంభూతులమని భావించి, పార్లమెంటు అనుమతి లేనిదే చట్టాలు చెయ్యడం ఆరంభించడంతో 17వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తి పరిస్థితి మరింత విషమించింది. ఫలితంగా రాజుకు పార్లమెంటుకు మధ్య "పౌరయుద్ధం" అనే ప్రచండ సంఘర్షణ చెలరేగింది. అందు మూలంగాఎంతోమంది ఆంగ్లేయులు తమ దేశం వదిలి అన్ని రకాల స్వేచ్ఛలు అనుభవించడానికి, ఆర్థికంగానూ, ఇతరత్రా సుఖప్రదమైన జీవనానికై కొత్త ప్రపంచానికి తరలివెళ్లారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం I**

BRAOU

(1) కింద పేర్కొన్న వారిలో 1492లో అమెరికా దేశాన్ని కనుగొన్న వ్యక్తి ఎవరు?

(అ) చార్లెస్ డార్విన్

(ఆ) వాస్కోడిగామా

(ఇ) ఫాహియాన్

(ఈ) క్రిస్టోఫర్ కొలంబస్

## 12.2 అమెరికాలో వలసలు

1622లో"మేఫ్లవర్' అనే ఓడలో యూరోపునుంచి బయలుదేరిన వారితో కూడా కలిపి యూరప్ ప్రాంత స్థిర నివాసులు అమెరికాకు తండోపతండాలుగా తరలివెళ్లారు. అతి త్వరలోనే పదమూడు వలస ప్రాంతాలు- న్యూహాంప్‌షైర్, మెసాచుసెట్స్, రోడ్ ఐలాండ్, కనెక్టికట్, న్యూయార్క్, న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, డెలావేర్, మేరీలాండ్, వర్జీనియా, నార్తుకరోలినా, సౌత్‌కరోలినా, జార్జియా-స్థాపించబడ్డాయి. అంతకుముందే స్థిరపడిన వారిలో అధిక సంఖ్యాకులు రైతులు, కావునసే అమెరికా ఆర్థికాభివృద్ధి, జాతి పరిణామంలో వ్యవసాయ రంగం ఒక అతిముఖ్యమైన అంశంగా ఉండేది. అయితే భౌగోళిక పరిస్థితులు వలస ప్రాంత ప్రజల జీవన సరళిని కొంతవరకు ప్రభావితం చేశాయి. ఉదాహరణకు దక్షిణ అమెరికా సమశీతోష్ణ పరిస్థితులు సాగుభూమి రైతులకు అనువుగా ఉండేవి. నీటి శక్తితో నడిచే రంపపు మిల్లులు, ధాన్యం మిల్లులు స్థాపించారు. కలప దండిగా లభ్యమవడంతో నౌకా నిర్మాణం ప్రోత్సాహకరంగా ఉండేది. ఉన్ని, తోలు వంటి చిన్న పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. ఆఫ్రికానుండి తేబడిన బానిసలతో పొగాకు, పత్తి మొదలగు పంటలు పండించారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) 'మే పుష్పం' (May Flower) అంటే ఏమిటి?

(అ) మే నెలలో వికసించే పువ్వు

(ఆ) యూరోపు ప్రయాణీకులను అమెరికాకు తీసుకొచ్చిన నౌక పేరు.

(ఇ) యూరోపియన్లను అమెరికాకు తెచ్చిన రైలుబండి పేరు.

## 12.3 విప్లవానికి గల కారణాలు

వలస ప్రజలు తమ వ్యవహారాలు పరిష్కరించడానికి నెమ్మదిగా బ్రిటిష్ దేశవ్యవస్థలు అక్కడ ప్రవేశపెట్టడం మొదలు పెట్టారు. నిర్ణీత అర్హత కలిగిన ఓటర్లతో సభ్యులను ఎన్నుకొని అసెంబ్లీని ఏర్పాటు చేశారు. స్థానిక వవ్యవహారాలకు సంబంధించి ఆ అసెంబ్లీలు చట్టాలు చేస్తూండేవి. వీటికి పన్నులు విధించే అధికారం కూడా ఉంది. అయితే ఇవి అన్నీ వారి మాతృదేశమైన ఇంగ్లాండ్ అజమాయిషీలో ఉండేవి.

మత స్వాతంత్ర్యం గురించి వలస ప్రాంతాలకు కొంతమంది తరలివెళ్లారని ఇంతకుముందే పేర్కొన్నాం. అయితే యూరప్ నుంచి వచ్చిన ప్రజలు ఆయా దేశాల చర్చి వ్యవస్థలను నెలకొల్పారు. ఈ చర్చి వ్యవస్థ ఆలోచన మొట్ట మొదటగా వలస వచ్చిన వారిదే. దానితోపాటు పాత ప్రపంచ మత సంఘర్షణలు, విరోధాలు కొత్తవలస ప్రాంతాలలోకి దిగుమతి చేయబడ్డాయి. మత స్వేచ్ఛకోసం వచ్చిన వారు ఎల్లప్పుడు వారి "స్వేచ్ఛ" గురించి ఆలోచన చేసేవారు. అయితే వలస అమెరికలో మత స్వేచ్ఛను నాటి దాని వేళ్లు గట్టిపరచడంలో రోజర్ విలియమ్స్, లారు బాల్టిమోర్, విలియం పెన్ గట్టి కృషిచేశారు. వారి కృషి ఫలితంగా మత సహనం, విద్యా స్వేచ్ఛ, ఆలోచనా స్వేచ్ఛలకు గట్టి పునాదులు పడ్డాయి. 1600-1700 సంవత్సరముల మధ్య యూరప్‌లో నేర్చుకోవడానికి, ఆలోచించడానికి, సంభాషించడానికి, ప్రచురించడానికి ఆంక్షలు ఉండేవన్న సంగతి జ్ఞాపకం ఉంచుకోవాలి. మొదట్లో విద్యార్జన కొద్దిమందికే ఉండేది. అసలు స్కూళ్లు, కాలేజీలవంటి విద్యాసంస్థలు కూడా తక్కువే. ధనవంతులైన పట్టణవాసులు తమ పిల్లలకు ప్రైవేటు ఉపాధ్యాయుల ద్వారా విద్య నేర్పించేవారు. క్రమేపి వలస ప్రజలు తమ పిల్లకు చదువు సంధ్యలు నేర్పించాలనే అభిప్రాయం మొదలై దానితోపాటు బ్రిటిష్ దేశంలో ఉన్నటువంటి విద్యా పద్ధతులకు భిన్నంగా ఉండేట్టు విద్యా వ్యవస్థను నెలకొల్పాలనే ప్రతిపాదన వచ్చింది. విద్యను అందరికీ అందుబాటులోను, వారి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఉండేటట్టు చెయ్యాలనే తీవ్ర కోరిక ఏర్పడి స్కూళ్లు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు స్థాపించడానికి ప్రోత్సహించింది. 1636 సంవత్సరం నుంచి 1769 సంవత్సరం వరకు సుమారు 9 విశ్వవిద్యాలయాలు నెలకొల్పబడ్డాయి. వాటిలోచెప్పుకోదగ్గవి హార్వర్డ్, యేల్, పెన్సిల్వేనియా, కొలంబియా విశ్వవిద్యాలయాలు. విద్యావకాశాలు మెరుగుపరచడానికి విద్యపై మతాచార్యుల మార్పుచెందిన దృక్పథంకూడా కొంత తోడైంది. బైబిల్ చదివితే ఇంకా ఎక్కువ మంది ప్రజలకు దైవభీతి కలుగుతుందని మతాచార్యులు భావించారు. అందుచేత వారుకూడా విద్యాలయాలునెలకొల్పడాన్ని ప్రతిఘటించలేదు.

పదమూడు వలస ప్రాంతాలలో అసెంబ్లీలు నెలకొల్పారని ఇంతకుముందే చెప్పాం. అయితే క్రమేపి వలస ప్రాంత స్థిరవాసులు వారి రాజకీయ, మత, విద్యావ్యవస్థలను నడుపుటలో ఎక్కువ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కావాలని కోరడం మొదలు పెట్టారు. ఈ వ్యవస్థలని నడపడంలో అనుభవం సంపాదించడంవల్ల ప్రాతినిధ్య ప్రభుత్వ వ్యవస్థకు గట్టి వేళ్లూనుకున్నాయని చెప్పాలి. అసెంబ్లీలలో ప్రాతినిధ్యం కొందరికే ఉండేది. ఎందువల్లనంటే కొంత నిర్ణీతమైన ఆస్తి ఉన్నవారికే ఓటుహక్కు ఉండేది. అసెంబ్లీకి పోటీ చెయ్యడానికి ఇంకెన్నో అర్హతలు కావలసివుండేవి. దానివల్ల సామాన్యప్రజానీకానికి శాసనసభలకు పోటీ చెయ్యడానికి వీలుండేది కాదు. దీనితోసామాన్య ప్రజలలో అసంతృప్తి బయలుదేరింది. వారు రాజకీయాధికారం కొంతమంది చేతుల్లో ఉండటాన్ని నిరసించారు. ఈ నిరసననే హింసకు, అశాంతికి దారితీసింది. ప్రభుత్వంలో ఎక్కువ ప్రాతినిధ్యం కోసం పోరాటం అనేది వలస ప్రాంతాలలో జరిగే సంఘర్షణలలో ఒకటి. ఎందువల్లంటే వలసలను పరిపాలించడానికి చక్రవర్తిచే నియమించిన గవర్నర్లు వలసప్రాంతాల ప్రయోజనాలకు నష్టంగా మాతృదేశ ప్రయోజనాలు

BRAOU

లేదా తమ స్వప్రయోజనాలకు తమ అధికారం వినియోగించారు.

ఇంగ్లాండు నుంచి వచ్చిన లెక్కలేనంత బద్ధకస్తులకు, తెలివి తక్కువ వారికి అతి ఎక్కువ జీతభత్యాలు ఇచ్చి పోషించడంలోని ఓచిత్యాన్ని వలస ప్రజలు ప్రశ్నించారు. కొత్త పన్నుల విధింపునకు సంబంధించిన ప్రతి పాదనలన్నింటిని ప్రతిఘటించసాగారు. మాతృదేశంలోనున్న పార్లమెంటు ఉదాహరణగా తీసుకుంటూ వలస శాసన సభలు పాలనా వ్యవస్థపై అజమాయిషీకి వారి హక్కు ఉందంటూ ఒక అభిప్రాయానికి రావడం మొదలు పెట్టారు.

బ్రిటిష్ వారి వలస విధానాల పట్ల వలస ప్రజల నిరసన, అక్కడి రాజకీయ మార్పులను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా సంక్షోభాలకు దారితీసి చివరికి 1775లో యుద్ధానికి దారితీసింది.

## 12.3.1 వర్తక నిషేధాలు

ఆర్థిక విషయాలలో బ్రిటిష్ వారి వలస విధానం అమెరికా విప్లవం ప్రజ్వరిల్లడానికి ముఖ్యకారణం. ఇంగ్లాండ్ ఆర్థిక విధానాలు అమెరికా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడలేదు. వాస్తవంగా చెప్పాలంటే బ్రిటిష్ పార్లమెంటువారికి చెందిన నౌకలద్వారా అమెరికాతో వర్తక సంబంధాలను కొనసాగించాలని ఆదేశించారు. అంటే అమెరికన్లు వర్తకానికి తప్పనిసరిగా బ్రిటిష్ నౌకలపైననే ఆధారపడాలన్న మాట. అంతేకాకుండా అమెరికాలో తయారైన వస్తువులను, పండించిన ధాన్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యడానికికూడా కొన్ని నిషేధాలు విధించింది. ఉదాహరణకు పొగాకు, ప్రత్తి, పంచదార మొదలైనవి ఇంగ్లాండ్‌లోకే ఎగుమతి చెయ్యాలనే అజ్ఞలు ఇచ్చారు. వలస ప్రజలకు కావలసిన వస్తువులను దిగుమతి చేసుకుందాం అంటే అతి ఎక్కువ దిగుమతి సుంకాలను విధించేవారు. ఇనుమువంటి వాటి తయారీకోసం వలసవాసులు కర్మాగారాలు స్థాపించకూడదు. బట్టలు మొదలైనవి ఇంగ్లాండ్ నుంచే దిగుమతి చేసుకోవాలి. ఈ విధంగా పారిశ్రామిక ప్రగతికూడా నిషేధింపబడింది. ఇవన్నీ కాకుండా స్థిరపడిన ప్రజల సంచారంపైకూడా ఆంక్షలు విధించి ఇంగ్లాండ్ ప్రభుత్వం ప్రజలలో ఆగ్రహం కల్గించింది. ఉదాహరణకు కొత్త ప్రాంతాలలో ప్రజలు పశ్చిమదిక్కు వెళ్లకుండా ఆంక్షలు విధించబడ్డాయి.

## 12.3.2 స్టాంపు చట్టం - అధిక పన్నుల భారం

ఆర్థిక ఇబ్బందులవల్ల, నాలుగు పెద్ద యుద్ధాలు జరగడంవల్ల ఇటువంటివిధానం అనుసరించడం బ్రిటిష్ ప్రభుత్వానికి తప్పలేదని కొందరు వాదిస్తారు. రాజ్యాన్ని నడపడానికి అవసరమైన నిధుల సేకరణకు మాతృదేశం అన్ని రకాల పన్నులను విధించడానికి పూనుకుంది. 1765లో బ్రిటిష్ పార్లమెంటు అమెరికలో అన్ని రకాల వ్యాపార కార్యకలాపాలపై 'స్టాంపుపన్ను' విధిస్తూ ఒక చట్టం ఆమోదించింది. ఈ చట్టం అమలు అమెరికా స్థిరవాసులకు తీవ్ర ఆగ్రహం కలిగించింది. వారు బ్రిటిష్‌వారి వస్తువులను బహిష్కరించడం ప్రారంభించారు. వలస అమెరికాలో ఎన్నో ప్రాంతాలలో హింసాత్మక సంఘటనలు జరిగాయి. అధికారులు ప్రజలు హేళనకు గురి అయ్యారు. ఎంతోమంది పన్ను విధించే అధికారులు వధించబడ్డారు. తమకు ప్రాతినిధ్యం లేని పార్లమెంటుకు తమపై పన్నులు విధించే అధికారం లేదంటూ వాదించారు. పన్నులవల్ల ఆర్జించిన ధనాన్ని తమ శ్రేయస్సుకోసం ఖర్చు చేయకుండా సామ్రాజ్యవాదులు తమ ప్రయోజనాల కొరకే వాడుకుంటున్నారనే అభిప్రాయం వారిలో నాటుకుపోయింది.

ఈ విధంగా పశ్చిమ ప్రాంతంవంక పోకూడదనే ఆజ్ఞాపత్రం, పంచదార చట్టం, పన్నులను కాగితపు కరెన్సీ ద్వారాగాక బంగారపు, వెండి నాణేలలోనే విధిగా చెల్లించాలన్న నిబంధన చేసిన కరెన్సీ చట్టం, మొదలైన చట్టాలు వలసవాసులకు ఆగ్రహం కలిగించాయి. వీటన్నింటి కంటే 1765 స్టాంపు చట్టంపై ద్యోతకమైన వలస వాసుల ఆగ్రహం బ్రిటిష్ పార్లమెంటుకు దిగ్భ్రమ కలిగించింది. తమ ప్రతినిధులచే తమ అసెంబ్లీలో చట్టం అయి విధించబడిన పన్నుల చట్టాలు తప్ప బ్రిటిష్ పార్లమెంట్ చేసిన శాసనాలు చెల్లనేరవని వలస శాసనసభలు తీర్మానించాయి. ప్రజాభిప్రాయానికి తలవొగ్గుతూ బ్రిటిష్ పార్లమెంటు స్టాంపు చట్టాన్ని రద్దుచేసింది. కాని వలస అమెరికాలో నివసిస్తున్న ప్రజలపై పూర్తి అధికారాలు ఉన్నాయని వారు దానికి లోబడాలన్న విషయాన్ని ఉద్ఘాటించడానికి 1776లో "డిక్లరేటరీ" చట్టాని ఆమోదించింది.

## 12.3.3 తాత్వికుల బోధనలు

వలస ప్రజలు తమ స్వతంత్ర పోరాటంలో చాలా మటుకు 17వ శతాబ్దపు ఆంగ్లేయ తాత్వికులచే ఉత్తే
జితులయ్యారు. లాక్, హారింగ్టన్, మిల్టన్ మొదలైన తాత్వికులు మానవులకు కొన్ని ప్రాథమిక హక్కులున్నా
యని వాటిని అధిగమించడానికి ఏ ప్రభుత్వానికీ హక్కులేదని అభిప్రాయపడ్డారు. అమెరికన్ తాత్విక చింత
నాపరులలో ఒకరైన థామస్ జెఫర్సన్ కూడా ఫ్రెంచి తాత్వికుల వల్ల ప్రభావితుడయ్యాడు. జెఫర్సన్ వలస
వాదుల తిరుగుబాటు హక్కును ఉద్ఘాటించాడు. గొప్ప ఉపన్యాసకుడు, బహుగ్రంథ రచయితైన థామస్ పెయిన్
అనునతడు ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్ ప్రజలకు తమ రాజకీయ హక్కులకై పోరాడమని అనేక వ్యాసాల
రూపంలో వారిని ఉత్తేజితులను చేశాడు. "కామన్ సెన్స్" (సాధారణ పరిజ్ఞానం, ఇంగితజ్ఞానం) అనే కరప
త్రంలో "ఈ ఖండం ఎంతో కాలం విదేశీ అధికారం క్రింద నలిగి ఉండాలనుకోవడం అనౌచిత్యం, అవివే
కం......... ఒక ఖండం ఒక ద్వీపం చేత ఎల్లకాలం పరిపాలింపబడటం అన్నది అసంగత విషయం" అని
వ్రాశాడు.

## 12.3.4 స్థానికుల ప్రాతినిధ్య సమస్య

పదమూడు వలస ప్రాంతాలలో ఒకటైన మెసాచుసెట్స్ నేతలు తమ వలసవాసుల ఉమ్మడి సమ
స్యల పరిష్కారంకోసం ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. వారు "ప్రాతినిధ్యం లేనిదే పన్నులు కట్టేది లేదన్న"
నినాదాన్ని లేవదేశారు. బ్రిటిష్ పార్లమెంట్‌లో వారికి ప్రాతినిధ్యం లేనందువల్ల పన్నులు కట్టే ప్రసక్తిలేదని
దీని ద్వారా వారు స్పష్టంచేశారు. ఇది కాకుండా బ్రిటిష్‌వారి వద్ద నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులను
బహిష్కరిస్తామని బెదిరించారు. స్టాంపు చట్టాన్ని రద్దుచేసినా కాగితం, గాజు, రంగులమీద పన్నులు బ్రిటిష్
వారు కొనసాగించారు. దీనికి నిరసనగా బ్రిటన్ నుండి దిగుమతి చేసుకుంటున్న వస్తువులను సగానికి సగం
తగ్గించేశారు. దానికి సమాధానంగా పన్నులు వేసే అధికారం తమకు ఉందని చెప్పడానికి తేయాకు మీద
తప్ప మిగతా సరుకుల మీద బ్రిటిష్ ప్రభుత్వం పన్నులను విరమించుకుంది.

## 12.3.5 బోస్టన్ తేయాకు విందు

BRAOU

తేయాకుమీద పన్ను గొడవకు దారితీసింది. 1773లో ఆంగ్లేయ నౌకల నుంచి తేయాకును దింపడానికి
ఎంతోమంది వలసవాసులు నిరాకరించారు. బోస్టన్ గవర్నర్ ఒక నౌకనుంచి తేయాకు దించమని ఆజ్ఞాపిస్తే,
వలసవాసులు ఆ తేయాకువున్న బంగీలను సముద్రంలో పడవేశారు. ఈ చర్యనే చరిత్రకారులు "బోస్టన్
తేనీరు విందు" (Boston tea party) అని అంటారు. బ్రిటిష్ ప్రభుత్వం బోస్టన్ నౌకాశ్రయాన్ని మూసివే
యడం ద్వారా వలస వాసులను ఇంకా ఆగ్రహపరిచింది. ఈ విధంగా 1763 నుండి 1775ల మధ్య మాతృ
దేశం, వలస ప్రాంతాల మధ్య విభేదాలు బహిర్గతమై వాటి మధ్య అవగాహనకు ముప్పు వాటిల్లింది. అయితే
1775లో ఈ భేదాభిప్రాయాలు పరిష్కరించుకోడానికి సమయం మించిపోలేదు. దీనికి ఉదాహరణగా 1774లో
జరిగిన వలసవాసుల సమావేశాన్ని పేర్కొనాలి. పదమూడు వలస ప్రాంత ప్రతినిధులు ఫిలడెల్ఫియా అనే
చోట సమావేశం అయ్యారు. దాన్నే మొదటి ఫిలడెల్ఫియా ఖండ కాంగ్రెస్ (The first Continental Con-
gress of Philadelphia) అంటారు. ఈ సమావేశం ఇంగ్లాండ్ చక్రవర్తిని ఒక విజ్ఞాపనలో వలస ప్రాంతాలలో
వర్తక వాణిజ్య పరిశ్రమలపై విధించిన ఆంక్షలను సడలించమని, తమ ఆమోదం లేనిదే కొత్త పన్నులు విధిం
చవద్దని కోరారు. అయితే ఇంగ్లాండ్ చక్రవర్తి ఈ చర్యను తిరుగుబాటుగా పరిగణించి, వలస వాసుల తిరుగుబా
టును అణచవలసిందిగా ఉత్తర్వులు జారీచేశాడు. వలసవాసులు తమ భద్రతకోసం స్థానికుల సహకారంతో
ఆయుధాలు చేపట్టవలసి వచ్చింది. 1775లో వలసవాసులు మొదటిసారి బ్రిటిష్ దళాలను మెసాచుసెట్స్‌లో
లెక్సింగ్టన్ అనే ప్రాంతంలో ఎదుర్కొన్నారు.

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

---

(1) అమెరికా విప్లవానికి గల ప్రధాన కారణాలను పేర్కొనండి.

............................................................................................................................

............................................................................................................................

## 12.4 విప్లవకాలం

అమెరికా స్వాతంత్ర్య సమరంలోని ప్రధాన ఘట్టాలను మనం ఇప్పుడు వివరంగా చర్చించుకుందాం. అందులో ప్రధానమైనవి కింద వివరించాం.

### 12.4.1 స్వాతంత్ర్య ప్రకటన

పరిస్థితులలో క్రమేపి మార్పు వచ్చింది. మాతృదేశం అయిన బ్రిటన్ నుంచి విడిపోదాం అనే భావన బలపడింది. 1776 జూలై 4న రెండవ ఖండ సమావేశం స్వాతంత్ర్య ప్రకటన తీర్మానాన్ని ఆమోదించింది. థామస్‌జెఫర్‌సన్, బెంజమిన్‌ఫ్రాంక్లిన్, జాన్ ఆడమ్స్ సూచించిన మార్పులతో ఈ తీర్మానాన్ని తయారుచేశారు. జాన్‌లాక్ 1690లో రచించిన Two Treatises of Civil Government; 1589, 1690, 1692లలో రచించిన Letters Concerning Toleration; జార్జిమాసన్ 1776లో రచించిన 'Virginia Declaration of Independence' అనే గ్రంథాల నుంచి కొన్ని విషయాలు ఈ స్వాతంత్ర ప్రకటన రచనకు ఉపకరించాయి. మనుషులందరూ సమానంగానే సృష్టించబడ్డారని, సృష్టికర్త ఈ ప్రజలకు విడదీయరాని కొన్ని హక్కులు కల్పించాడని; ఈ హక్కులలో స్వేచ్ఛ, ఆనందంగా జీవించే హక్కు ఉన్నాయని, ప్రజలే అధికారానికి అంతిమ వారసులని, వారికి కావలసిన ప్రభుత్వం వారే ఏర్పాటు చేసుకొనే అధికారం వారికి ఉందంటూ స్వతంత్ర ప్రకటన ఉద్ఘాటించింది. బ్రిటిష్ ప్రభుత్వపు అమెరికన్ వలసల అణచివేతను గర్హిస్తూ ఈ ప్రకటన ఈ సంయుక్త వలసలు స్వతంత్రం అవడం వారి హక్కని పేర్కొంది. ఇప్పటివరకు అంటే స్వాతంత్ర ప్రకటన వెలువడేంతవరకు వలసవాసులు ఆంగ్లేయుల మాదిరిగా తమ హక్కులకై పోరాటం జరిపారు. ప్రకటన తరువాత వారు స్వాతంత్రదేశం స్థాపన వారి హక్కని పోరాటం మొదలు పెట్టారు. చరిత్ర పుటలలో పేర్కొనవలసిన ఒక ప్రకటనగా అమెరికా స్వాతంత్ర ప్రకటనను పేర్కొంటారు. ఇందులో ఉన్న భావాలు సుమారు రెండు వందల సంవత్సరాల వరకు ప్రపంచ ప్రజలను ఉత్తేజపరిచింది.

BRAOU

### 12.4.2 స్వాతంత్ర్య సమరం

1776లో వలసవాసులు స్వతంత్ర పోరాట సమస్యను గురించి సుదీర్ఘంగా చర్చిస్తుంటే, జార్జివాషింగ్టన్ తన ఆధీనంలో ఉన్న సైన్యాన్ని బోస్టన్ నగరానికి తరలించి అక్కడ నుంచి న్యూయార్క్ ప్రక్కకు పయనమయ్యారు. ఈ లోపున బ్రిటిష్ అధికారులు అమెరికా సేనలను దక్షిణ, ఉత్తర, పశ్చిమ దిశలనించి చుట్టుముట్టే ఆలోచనతో ఒక పథకాన్ని స్థిరంచేశారు. దాన్నిప్రకారం దక్షిణ ప్రాంతం నుంచి ముట్టడించడానికి కెనడాకు ఒక సైనిక దళాన్ని పంపించారు. ఈ పథకంలో భాగంగా దక్షిణ దిశగా పంపబడిన బ్రిటిష్ సైనిక బృందాన్ని అమెరికన్లు ఎదుర్కొని ఓడించారు. "శిక్షణలేని అమెరికన్ సైన్యం పూర్తిగా శిక్షణ పొందిన బ్రిటిష్ సైనిక బృందాలను ఓడించడం" అనేది వలసవాసుల ఆత్మస్థైర్యాన్ని పెంచింది. తదనంతరం ఫ్రెంచివారు, స్థిరవాసులకు సహాయం చేద్దామని నిశ్చయించుకొని సైన్యాలను పంపించారు. ఈ విధంగా ఫ్రెంచివారు వారి పాత శత్రువైన బ్రిటన్ మీద పగతీర్చు కోవడానికి అవకాశం కూడా లభించింది.

బ్రిటిష్ దేశంలో వివిధ రకాలైన సమస్యలు ఉత్పన్నమయ్యాయి. పార్లమెంటులోను, ఇతరచోట్ల, అనేక నాయకులు తమ దేశం వలసవాసులతో యుద్ధాన్ని వ్యతిరేకించడం ప్రారంభించారు. ఐర్లాండు ద్వీపవాసుల

తిరుగుబాటు కూడా బ్రిటిష్ వారికొక సమస్యగా పరిణమించింది. ఇదిగాక తన వలస విధానాన్ని పలువురు విమర్శించారు. బ్రిటిష్ సేనల కమాండర్ కార్న్‌వాలిస్ (తరువాత భారతదేశం గవర్నర్ జనరల్‌గా నియమింపబడ్డాడు) లొంగి పోవడంతో చివరకు బ్రిటిష్ వారికి స్థిరనివాసులకు యుద్ధం అంతమైంది.

### 12.4.3 అమెరికా రాజ్యాంగం

స్వాతంత్ర్య యుద్ధం మొదలయ్యే నాటికి 13 వలస ప్రాంతాలు వారి వారి రాజ్యాంగాలతో, సరిహద్దులతో, కస్టమ్స్ సుంకాల విధానాలతో, ఆర్థిక వ్యవహారాలతో వేరువేరుగా ఉండేవి. వారు ఒక శత్రువును ఉమ్మడిగా ఎదుర్కోవడానికి చేతులు కలిపారు. అందువల్ల వాటిని ఐక్యం చెయ్యడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. వలస ప్రభుత్వాల స్థానే ప్రాతినిధ్య ప్రభుత్వ స్థాపనకు ప్రయత్నాలు ప్రారంభమైనాయి. ఒక యూనియన్‌లో సభ్యునిగా 1781లో వలసవాదులు ఒక జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు నిశ్చయించారు. 1789లో రాజ్యాంగం తయారికి ఫిలడెల్ఫియాలో ఒక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశం ఒక రిపబ్లిక్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి నిశ్చయించింది. అమెరికా రాజ్యాంగం కేంద్ర, రాష్ట్రాలకు అధికారాల పంపిణీతో ఒక "ఫెడరల్ ప్రభుత్వ పద్ధతి"ని ప్రవేశపెట్టింది. థామస్ జెఫర్‌సన్ అతని సహచరుల కృషివల్ల ఒక "హక్కుల చట్టాన్ని" (Bill of Rights) కూడా అమెరికా రాజ్యాంగంలో పొందుపరచబడింది. వాటిలో ముఖ్యమైనవి "వాక్స్వాతంత్ర్యం, ముద్రించే/రచించే హక్కు, మతహక్కులు, చట్టం ప్రకారం న్యాయం". ఈ రాజ్యాంగం అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి దారితీసింది. ఈ రాజ్యాంగం చరిత్రలో మొదటి రిపబ్లికన్ రాజ్యాంగం అని ఇక్కడ మనం గుర్తించుకోవాలి.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదా తయారుకు సంబంధించిన మూడు ఆధారాలను తెలిపి, ఈ ముసాయిదా తయారు చేసిన ప్రముఖ వ్యక్తి పేరు ఈ కింది ఇచ్చిన స్థలంలో పేర్కొనండి.

BRAOU

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

---

### 12.5 విప్లవ ప్రాధాన్యత

స్వాతంత్ర్య ప్రకటనా పత్రం మిగతా దేశాలను అత్యంత ప్రభావితం చేసింది. ఇదేకాకుండా అమెరికా విప్లవం ఫ్రాన్స్ ఇతర యూరోపియన్ దేశాల విప్లవ వీరులను ఉత్తేజపరిచింది. అమెరికా సేనలకు మద్దతునిచ్చి వారి ప్రక్క నిలిచిపోరాడిన ఫ్రెంచి జనరల్ లిఫాయెట్ అమెరికా విప్లవం తరువాత జరిగిన ఫ్రెంచి విప్లవంలో ప్రముఖ పాత్ర నిర్వహించాడు. థామస్ పెయిన్ అనే తత్త్వవేత్త కూడా ఫ్రెంచి విప్లవంలో పాలుపంచుకున్నాడు. స్పెయిన్, పోర్చుగల్ దేశాల ఆధీనంలోయున్న మధ్యదక్షిణ మధ్యఅమెరికా, ప్రాంత వలసవాసులు కూడా అమెరికా విప్లవం ఫలితంగా ఉత్తేజితులై తిరుగుబాటు చేశారు.

ముందు చెప్పినట్లు రిపబ్లిక్‌ను ఏర్పాటు చేయడం అమెరికా విప్లవం యొక్క చెప్పుకోదగ్గ విజయం. అయితే అమెరికా రిపబ్లిక్ నిక్కచ్చిగా ప్రజాస్వామ్యం అని చెప్పలేం అని కొందరు విమర్శకులు వాదిస్తారు. పరిమిత ఓటుహక్కు, బానిసత్వం, మహిళలకు ఓటుహక్కు లేకపోవడం అనేవి దీనికి ఉదాహరణలుగా వారు చెప్తారు. కొన్ని ఎన్నికల చట్టాలు కూడా పేదవారిపట్ల వివక్షణ చూపించేవి. కాని ఈ పరిమితులను అధిగమించి వ్యక్తి స్వేచ్ఛా సమాజాన్ని వారు స్థాపించగలిగారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5

(1) అమెరికా విప్లవంలో విప్లవ కారుల పక్షాన నిలిచి, ఫ్రెంచి విప్లవంలో ప్రధాన పాత్ర వహించిన వ్యక్తి పేరు సూచించండి.

(అ) థామస్ జఫర్సన్

(ఆ) లిఫాయట్

(ఇ) జాన్ ఆడమ్స్

## 12.6 సారాంశం

క్రిస్టోఫర్ కొలంబస్ 1492లో అమెరికాను కనుగొన్నాడు. ఈ అన్వేషణ గురించి తెలిసిన వివిధ యూరోపియన్ దేశాలు అమెరికాలో వలసలను స్థాపించుకోవడం ప్రారంభించాయి. ఇదే చివరకు వారి మధ్య యుద్ధాలకు దారితీసింది. ఇంగ్లాండ్ వారందరినీ ఓడించి తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాని వలస ప్రజలు ప్రభుత్వం యెడల సంతోషం కలిగి లేరు. బ్రిటీష్ వారి వలస విధానాల పట్ల ప్రజల నిరసన, అక్కడ రాజకీయ మార్పులను బ్రిటీష్ ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా సంక్షోభాలకు దారితీసి చివరకు 1775లో యుద్ధానికి దారితీసింది. వలస ప్రజలు తమ స్వంత పోరాటంలో చాలా మటుకు 17వ శతాబ్దపు ఆంగ్లేయ తాత్వికులైన లాక్, హారింగ్టన్, మిల్టన్ మొదలైన వారి బోధనల వలన ఉత్తేజితులయ్యారు. బ్రిటీష్ ప్రభుత్వం వలస ప్రజలపై చాలా పన్నులు విధించింది. కాని, తేయాకు మీద విధించిన పన్ను గొడవకు దారితీసింది. వలస వాసులు నౌక నుంచి తేయాకును దించకుండా తేయాకున్న బంగీలను సముద్రంలో పడేశారు. బ్రిటీష్ ప్రభుత్వం ఆ చర్యకు కోపగించి బోస్టన్ నౌకాశ్రయాన్ని మూసివేయడం ద్వారా వలస వాసులు ఇంకా ఆగ్రహించారు. వలస ప్రాంతాల మధ్య విభేదాలు బహిర్గతమై వాటి మధ్య అవగాహనకు ముప్పు వాటిల్లింది. మాతృదేశం అయిన బ్రిటన్ నుంచి విడిపోదాం అనే భావన బలపడింది. 1776లో స్వాతంత్ర్య ప్రకటన తర్వాత వారు స్వతంత్ర దేశానికై పోరాడారు. ఫ్రెంచి, స్పెయిన్, హాలండ్ ప్రభుత్వాలు అమెరికాకు తమ మద్దతును ప్రకటించాయి. బ్రిటన్‌లో పార్లమెంటు నాయకులు వలస ప్రజలతో యుద్ధాన్ని వ్యతిరేకించారు. చాలామంది దాని వలస విధానాన్ని వ్యతిరేకించారు. చివరగా1781లో యుద్ధం ముగిసింది. రెండు సంవత్సరాల తరువాత, అనగా 1783లో బ్రిటన్ అమెరికా స్వాతంత్ర్యాన్ని గుర్తించింది. అమెరికా తన స్వంత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంది. అది 1789లో అమలులోకి వచ్చింది. అమెరికా విప్లవం ఫ్రాన్స్‌లో, యూరోప్‌లోని ఇతర ప్రాంతాలలోని విప్లవాలను ఉత్తేజపరిచింది. రిపబ్లిక్‌ను ఏర్పాటు చేయడం అమెరికా విప్లవం యొక్క చెప్పుకోదగ్గ విజయం.

## 12.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) (ఈ) క్రిస్టోఫర్ కొలంబస్



BRAOU

అభ్యాసం 2

(1) (అ) అది యూరోపియన్లను అమెరికాకు తెచ్చిన నౌక.

అభ్యాసం 3

(1) అమెరికా విప్లవానికి ప్రధాన కారణాలు:

(అ) స్టాంపు చట్టంవల్ల అమెరికా వాసులపై పన్నుల భారం అధికారం కావడం,

(ఆ) వలసలపై వర్తక నిషేధాలు విధించడం.

(ఇ) 17వ శతాబ్దంలోని తాత్వికుల బోధనల ప్రభావం,

(ఈ) పార్లమెంటులో స్థానికులకు ప్రాతినిధ్యము లేకపోవడము.

(ఉ) బోస్టన్ తేనీటి విందు (1773)

అభ్యాసం 4

(1) స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదా తయారుకు గల ప్రధాన ఆధారాలు:

(అ) జాన్‌లాక్ రచించిన రెండు గ్రంథాలు. అవి: 1. 'టూ ట్రీటీస్ ఆఫ్ సివిల్ గవర్నమెంట్', 2. 'లెటర్స్‌కన్సర్నింగ్ టాలరేషన్'. (3) జార్జి మాసన్ రచించిన "Virginia Declaration of Rights."

(ఆ) స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదాను తయారుచేసిన వ్యక్తి థామస్ జఫర్సన్.

అభ్యాసం 5

(1) (ఆ) లిఫాయెట్.

BRAOU

## 12.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. అమెరికా విప్లవం తొలిదశను వివరించండి.
2. అమెరికా విప్లవానికి దారితీసిన ప్రధాన ఘట్టాలను సంక్షిప్తంగా వ్రాయండి.
3. అమెరికా స్వాతంత్ర్య సమరానికి కారణాలను తెలపండి.
4. అమెరికా విప్లవ ప్రాధాన్యతను సంక్షిప్తంగా పేర్కొనండి.

II. ఈ కింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. స్వాతంత్ర్య ప్రకటనగూర్చి వ్రాయండి.
2. ఫిలడెల్ఫియా సమావేశం ప్రాధాన్యత ఎట్టిది.
3. అమెరికా రాజ్యాంగం ప్రాధాన్యత వివరించండి.
4. బోస్టన్ తేనీటి విందు గూర్చి వ్రాయండి.

- డా. ఐ.రామబ్రహ్మం.

# భాగం - 13: ఫ్రెంచి విప్లవం

విషయక్రమం


13.0 ఉద్దేశాలు

13.1 పరిచయం

13.2 ప్రాచీన రాజ్యం

13.3 ఫ్రెంచి విప్లవానికి కారణాలు

13.3.1 సామాజిక, మతపరమైన

13.3.2 పాలనాపరమైన

13.3.3 ఆర్థిక

13.4 విప్లవం చెలరేగటం, పట్టిన కాలం

13.5 ఫలితాలు

13.6 సారాంశం

13.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

13.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 13.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- ఫ్రెంచి విప్లవ ప్రాధాన్యతను వివరించగలుగుతారు.
- ఆ విప్లవానికి గల కారణాలను గుర్తించగలుగుతారు.
- ఆ విప్లవ కాలాన్ని వివరించగలుగుతారు.

## 13.1 పరిచయం

ఆధునిక ప్రపంచ చరిత్రలో ఫ్రెంచి విప్లవమొక ప్రముఖఘటన. అది ఫ్రాన్సుకే కాక, యావత్తు మానవాళికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం అనే భావాలు అందించింది. ఫ్యూడలిజం క్షీణతకూ, జాతీయతాతత్వానికీ, సామాజిక సమానతా భావానికీ కూడా ఆ విప్లవమే మూలమనవచ్చు. అది ప్రత్యేక సౌకర్యాలన్నిటినీ ధ్వంసంచేసి, ఫ్యూడల్ ప్రభువుల న్యాయస్థానాలను రద్దుచేసి, హక్కుల సమానత్వాన్ని ప్రకటించింది. శాసన సభ, జాతీయ సదస్సు, డైరెక్టరీ అనే విప్లవసంస్థలు రాచరికం స్థానంలో ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడడానికి వీలుకల్పించాయి.

ఫ్రెంచి విప్లవ ప్రారంభంతో "యూరప్ చరిత్ర ఒకే జాతి చరిత్రలో, ఒకే ఘటన చరిత్రలో, ఒకే మనిషి చరిత్రలో లీనమౌతుంది; ఆ జాతి ఫ్రాన్స్, ఆ ఘటన ఫ్రెంచి విప్లవం, ఆ మనిషి నెపోలియన్" ఆ విప్లవం మానవ చరిత్ర మీద గొప్ప ప్రభావం కలిగించింది. అది "ప్రత్యేక సౌకర్యాలుగల వర్గాల మీద ఒక జాతి నడిపిన సామూహిక ఉద్యమం" అని నెపోలియన్ అన్నాడు. పాత వ్యవస్థలో బాధితులైన జనసమూహాలు సమానత్వంలాంటి కొత్త సూత్రాల మీద సమాజపునర్నిర్మాణం జరగాలని డిమాండు చేశారు. అది తుపాకుల యుద్ధం మాత్రమేకాదు, భావాల యుద్ధం కూడా.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం1

(1) 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' అనే భావాల పుట్టుకకు దోహదం చేసిన విప్లవం ఏది?

(అ) అమెరికా విప్లవం

(ఆ) రష్యా విప్లవం

ఇ) ఫ్రెంచి విప్లవం

## 13.2 ప్రాచీన రాజ్యం

18వ శతాబ్దపు ఫ్రెంచి సమాజంలో యూరప్‌లోని దేశాల మాదిరే ఖచ్చితమైన వర్గభేదాలుండేవి. దేశంలో మూడు వర్గాలు, లేదా మూడు అంతస్తులు ఉండేవి - ప్రభువుల వర్గమూ, మత గురువుల వర్గమూ, సామాన్య జనవర్గం - ప్రభు వర్గానికీ, మత వర్గానికీ వేటాడడం, చేపలు పట్టడం, తుపాకులు ఉపయోగించడం లాంటి , ప్రత్యేక సౌకర్యాలన్నీ ఉండేవి.వాళ్లకు రైతుల భూముల మీద కౌలు వసూలుచేసే హక్కు ఉండేది. సైన్యంలో నిర్బంధంగా సేవచేసే బాధ్యత వాళ్లకు లేదు. వాళ్లకు విద్య పొందే అవకాశమూ విద్యమీద అదుపూ ఉండేది. ముద్రణ యంత్రాలు వాళ్ల ఆధీనంలో ఉండేవి. ఫ్యూడల్ దాస్యమూ, వ్యావసాయిక వెనుకబాటుతనమూ, నిర్బంధ సైనిక సేవా, భారమైన పన్నులూ, వెట్టి చాకిరీ - ఇవి మూడవ అంతస్తుకు చెందిన జనాల ప్రముఖ లక్షణాలు.

ప్రభుత్వం అసమర్థంగానూ, నిరంకుశంగానూ ఉండేది. అధిక సౌకర్యాలు గల వాళ్లకు పన్ను మినహాయింపులూ, లంచగొండితనమూ, రాజస్థానంలోని ఆడంబర ఖర్చులూ - వీటి మూలంగా సామాన్యుల మీద పన్నుల భారం పెరిగింది. విపరీతమైన అసమానతలూ, సామాన్య జనాల దౌర్భాగ్యమూ, నిరంకుశ, లంచగొండి ప్రభుత్వమూ ఫ్రెంచి విప్లవానికి పూర్వం ఫ్రాన్స్‌లోని సామాజిక వ్యవస్థ యొక్క లక్షణాలు. "రాజ్యమంటే నేనే" అన్న పదునాల్గవ లూయి చక్రవర్తి మాట ఆనాటి రాజకీయాల స్వభావాన్ని వెల్లడిస్తుంది. సున్నితమైన మేధావులు ఈ పరిస్థితిని భరించలేకపోయారు. "సామాజిక అసమానతలను" మాంటెస్క్యూ (1689-1755), వోల్టేర్ (1694-1778), రూసో (1712-1778) లాంటి తత్త్వవేత్తలు ఖండించినారు. నిరంకుశ ప్రభుత్వాన్ని అదుపు చేయడానికి అధికారాల విభజన జరగాలని మాంటెస్క్యూ వాదించాడు. వోల్టేర్ చర్చి వ్యవస్థలోని దురాచారాలను ఖండించి, రాజ్యాంగబద్ధ రాచరికం ఉండాలని కోరాడు. "మానవుడు పుట్టుకతో స్వతంత్రుడు, కాని సర్వత్రా సంకెళ్లలో ఉన్నాడు" అనే ప్రకటనతో రూసో ఆనాటి క్రూర పరిపాలనను ఖండించి, "తిరిగి ప్రకృతి వరకు పోదాం" అనే నినాదం లేవనెత్తినాడు. తాత్వికులు వెల్లడించిన ఈ భావాలు ఫ్రెంచి విప్లవానికి పూర్వం ఉన్న ప్రభుత్వ సంస్థల గురించి, ఫ్రెంచి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాయి. ఇవి మానవత్వంలోని సహజశక్తులను విడుదల చేశాయి. ఈ తత్వశాస్త్రాల మూలతత్వమే విప్లవంయొక్క మూల తత్వమనే మాట సమంజసమైంది. కనుక, విప్లవ బీజాలు కొద్దిమంది దుష్టుల కుత్సితమైన కుట్రలో భాగమేననీ, పాత వ్యవస్థ యొక్క స్వభావంలోనే ఉన్నాయనీ గుర్తించాలి. విప్లవంముందు మనుషుల మనస్సుల్లో జరిగి, తరువాత ఆచరణలో అనువదింపబడింది.

BRAOU

అలాంటి సామాజిక పీడన పరిస్థితులు యూరప్, ఇతర ప్రాంతాలలో కూడా ఉన్నప్పటికీ, విప్లవం ఫ్రాన్సులోనే ఎందుకు జరిగిందంటే, అక్కడ ఉన్న కొన్ని వస్తుగత పరిస్థితుల మూలంగానే, ఫ్రాన్సులో ఫ్యూడల్ దాస్యం వేగంగా అంతరిస్తూ ఉండింది. ఇతర దేశాలలోకంటే, ఎక్కువగా ఫ్రెంచి రైతాంగం మేలైన పరిస్థితుల కోసం ఆశించే స్థితిలో ఉండినారు. ప్రపంచంలోని ఇతర భాగాలలో గల విప్లవ భావాలను ఫ్రెంచి ప్రజలు గమనించారు. వాళ్లు అమెరికన్ విప్లవంచేత ఉత్తేజితులైనారు. బ్రిటిష్ సంస్థలను మెచ్చుకున్నారు. ఈ కారణాలవల్ల ఇతర దేశాల్లోకంటే ముందు ఫ్రాన్సులో విప్లవం వచ్చింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) 18వ శతాబ్దం ఫ్రెంచి సమాజం మూడు అంతస్థులు లేదా వర్గాలుగా చీలియుండేవి. నాటి ఫ్రెంచి సమాజానికి దర్పణం పట్టే ఆ వర్గాలు/ అంతస్తులను సూచించండి.

(అ) ప్రభువులు, మతగురువులు, సామాన్య జనం

(ఆ) చక్రవర్తి, భూస్వాములు, వ్యవసాయదారులు

(ఇ) క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు

(2) "స్వేచ్ఛగా జన్మించిన మానవుడు సర్వత్రా సంకెళ్లతో జీవిస్తున్నాడు" అని ఎవరన్నారు.

(అ) మాంటెస్క్యూ

(ఆ) రూసో

(ఇ) వాల్టైర్

## 13.3 ఫ్రెంచి విప్లవానికి కారణాలు

ఫ్రెంచి విప్లవం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో సామాజిక, పరిపాలనాత్మక, మత, తాత్విక, ఆర్థిక కారణాలు ఉన్నాయి. వాటిని గూర్చి కొంచెం వివరంగా తెలుసుకుందాం.

### 13.3.1 సామాజిక, మతపరమైన

పైన చెప్పినట్లు సామాజిక రంగంలో 1789 నాటి విప్లవం నియంతృత్వం మీద కంటే ఎక్కువగా అసమానతల మీద జరిగిన తిరుగుబాటు, ఫ్రాన్సులోని మొత్తం 2 కోట్ల 40 లక్షల జనాభాలో 1,50,000 మంది ప్రభువర్గానికి చెందిన వాళ్లు, 1,30,000 మంది మతగురువులూ సౌకర్యాలు, హక్కులూ అన్నీ వాళ్లకే ఉండేవి. తక్కిన జనం యే సౌకర్యాలూ లేని వర్గాలు. వాళ్ల జీవన పరిస్థితులు దుర్భరంగా ఉండేవి. ప్రభువులు యుద్ధాలు చేస్తారు, మత గురువులు ప్రార్థనలు చేస్తారు, ప్రజలు పన్నులు చెల్లిస్తారు అనేది ఆనాడు వాడుకలో ఉండిన నానుడి. సామాన్యుని మీద పన్నుల భారం అధికంగా ఉండేది. అతను ప్రభుత్వానికే కాక, ప్రభువులకూ, చర్చికీ కూడా అమితమైన పన్నులు చెల్లించేవాడు. ఫ్రాన్సులో నూటికి తొంభై మంది ఆకలితో చస్తారు, తక్కిన పదిమంది అజీర్ణంతో చస్తారు అనే ఆనాటి లోకోక్తి అతిశయోక్తి కాదు.

### 13.3.2 పాలనా పరమైన

పరిపాలన కూడా అలాగే అస్తవ్యస్తంగా ఉండేది. పరిపాలనాంగాలకూ, న్యాయస్థానాలకూ ఖచ్చితమైన విభజన లేకుండా, రెండింటికీ కొన్ని రంగాలలో అధికారాలుండేవి. న్యాయవ్యవస్థ గందరగోళంగా తయారైంది. క్రూరంగా కూడా ఉండేది. అందువల్ల 'న్యాయస్థానం జాతికి వల్లకాడు' అనే వాళ్లు. 14వ లూయీ రాజు యుద్ధాలకొరకూ, భవనాలకొరకూ మితిమీరిన డబ్బు వ్యయంచేశాడు. 15వ లూయీ కాలంలో న్యాయస్థానాలు గందరగోళానికీ, అపవాదులకూ, అన్యాయానికీ, పేరుకెక్కినాయి. 16వ లూయీ రాజు (1774-1793) అసమర్థుడు. అయినా అతనికి మంచివాడనే పేరు ఉండేది. కానీ, మేరీ అంటనెట్ అనే భార్య ప్రభావానికీ, ఆస్థాన ప్రభువుల ప్రభావానికీ లోబడిన అసమర్థపాలకుడు అతను. విప్లవం కేవలం తాత్వికుల ఉద్బోధ వల్ల జరుగలేదు. సామాజిక జీవన పరిస్థితులవల్లా, ప్రభుత్వ చర్యల వల్లా జరిగింది.

### 13.3.3 ఆర్థిక

ఫ్రెంచి విప్లవ ప్రారంభానికి తక్షణ కారణం ప్రభుత్వ ఆర్థికస్థితి. వివిధ యూరోపియన్ యుద్ధాలలోనూ చివరిగా అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలోనూ పాల్గొనడంవల్ల ఫ్రెంచి ప్రభుత్వం దివాళాతీసే స్థితిని సమీపించింది. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక స్థితిని సరిదిద్దడానికి అనేక ప్రభుత్వాధికార్లు పలు సంస్కరణలు చేశారు.

BRAOU

కాని అవేవీ ఫలించలేదు. ఖజానా యొక్క ఈ దుస్థితిని ఫ్రెంచి విప్లవానికి ప్రధాన కారణాలలో ఒకటిగా పరి
గణింపబడుతున్నది. అందువల్ల ఫ్రెంచి విప్లవానికి ఖజానా సమస్యలు మూలమనవచ్చును.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) ఫ్రెంచి విప్లవం ప్రబలడానికి గల అతి ప్రధాన కారణం ఏది?

(అ) రాజకీయమైనది

(ఆ) ఆర్థికమైనది

(ఇ) సామాజికమైనది

## 13.4 విప్లవం చెలరేగటం, పట్టిన కాలం

ఆర్థిక సంస్కరణలను చర్చించడానికి, పరిష్కారమార్గాలు సూచించడానికి 1787 ఫిబ్రవరిలో ప్రము
ఖుల (ప్రభువుల, మత గురువుల) సభ జరిగింది. కానీ పన్నులు విధించే పథకాలు చర్చించడానికి వాళ్లు
నిరాకరించారు. కొత్త పన్నులు విధిస్తూ రాజు అనేక ఉత్తర్వులు జారీచేశాడు. ఆర్థిక ఉత్తర్వులను పార్లమెంటు
ఆమోదించలేదు. రాజు పార్లమెంటును రద్దు చేసినాడు. అల్లర్లు ప్రారంభమైనాయి. చాలామంది, యెక్కువగా
మధ్య తరగతివాళ్లు, రాజుకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పాల్గొన్నారు. న్యాయమూర్తులను అరెస్టు చేయడా
నికి సైనికులు నిరాకరించారు. ఎస్టేట్స్ జనరల్ (మూడు అంతస్తులతోనూ ఏర్పడిన శాసనసభ)ను సమావే
శపరచాలని జనం డిమాండు చేశారు. దానికి రాజు అంగీకరించి, మూడవ అంతస్తుకు కూడా ప్రాతినిధ్యం
ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. ఆ ఒప్పందం ప్రకారం ఆ శాసనసభలో మూడవ అంతస్తుకు చెందిన ప్రతినిధులు
600 మంది, తక్కిన రెండు అంతస్తులకు చెందిన ప్రతినిధులు 600 మంది ఉన్నారు. మూడవ అంతస్తు
ప్రతినిధులలో కొద్ది మంది మాత్రమే కింది వర్గాల వాళ్లు, తక్కిన అందరూ మధ్య తరగతులకు చెందిన
వాళ్లు, వాళ్లు విద్యావంతులు, ధనికులు, బ్రిటిష్ సంస్థలనూ, అమెరికా స్వాతంత్ర్య యుద్ధాన్ని అభిమానిం
చేవాళ్లు. వాళ్లు తమ అధికారాల గురించి, స్థాయిని గురించి కూడా ఆందోళన చేశారు. వాళ్లు సమానత్వం
కోరారు. పన్నులలోనూ, ప్రజలకు లభించే మన్ననలోనూ భేదాలు ఉండకూడదన్నారు. మూడవ అంతస్తుకు
చెందిన సభ్యులు ప్రభుత్వంలోను, సమాజంలోనూ మౌలికమైన, హేతుబద్ధమైన సంస్కరణలు జరగాలనే ప్రగాఢ
వాంఛను వ్యక్తంచేశారు.

BRAOU

ఎస్టేట్స్ జనరల్ 1789 మే 5వ తేదీన వర్సైల్స్‌లో సమావేశమైంది. 16వ లూయీ కొత్త పన్ను
లను ఆమోదించాలని కోరాడు కానీ, కొత్త రాజ్యాంగం కావాలన్న డిమాండ్ గురించి ప్రస్తావించలేదు. మరు
దినం పోలింగు విధానం గురించి మూడు అంతస్తుల మధ్య వివాదం ఉత్పన్నమైంది. మొదటి రెండు అంత
స్తులూ విడిగా సమావేశం కావాలని నిర్ణయించుకున్నాయి. రాజూ, అతని మంత్రులూ అవలంబించిన నిష్క్రియా
విధానమూ, పోలింగు పద్ధతిమీద తగువూ ఒక నెలపాటు కొనసాగింది. 1789 జూన్ 17న మూడవ అంతస్తు
తానే జాతీయ సభ (నేషనల్ అసెంబ్లీ) అని ప్రకటించి, విప్లవానికి నాంది వాచకం పలికింది. జూన్ 20న
మూడవ అంతస్తు సభ్యులు ఒక టెన్నిస్‌కోర్టులో సమావేశమై దేశంయొక్క రాజ్యాంగం తయారయ్యే దాకా
అవసరమైనప్పుడల్లా సమావేశం కావాలని నిర్ణయించారు. రాజు విధించే పన్నులను ఆమోదించే హక్కు
మూడవ అంతస్తుకు ఉందని ఇరవై మూడవ రాజ్య సమావేశం గుర్తించింది. మూడు అంతస్తులూ ఒకే సంస్థగా
సమావేశం కావాలని రాజు ఆజ్ఞాపించాడు. 1789 జూలై 9న ఎస్టేట్స్ జనరల్ తానే రాజ్యాంగ సభ అని
ప్రకటించింది. 1789 జూలై 11న సామాన్య జనాలకు ఎంతో ప్రీతిపాత్రుడైన నెక్కర్ అనే ఆర్థిక మంత్రిని
రాజు డిస్మిస్ చేశాడు. అతని విధానాలు ప్రజలకు అనుకూలమైనవని ఎంచి, అతన్ని మంత్రి పదవి నుండి
తొలగించాలని ప్రభువులు ఆందోళన చేసి కృతార్థులైనారు. నెకర్ పదవీచ్యుతిని ఆమోదించజాలని ఫారిస్
ప్రజలు పాత వ్యవస్థకు సంకేతాలైనా బాస్టిల్ కోటమీదా, ఆ కోటలోని జైలుమీదా దాడిచేశారు. బాస్టిల్ పతనం
దేశంలో స్వేచ్ఛకు విజయంగా పరిగణింపబడింది. జాతీయ ప్రభుత్వం పునర్నిర్మింపబడింది. 1789 అక్టోబర్‌లో

పారిస్ స్త్రీలు బ్రెడ్డు కావాలని డిమాండు చేస్తూ వర్సేల్స్‌కు ఊరేగింపు నడిపారు. 1789కీ, 1791కీ మధ్య ఈ ఉద్రిక్త వాతావరణంలో రాజ్యాంగ సభ రాజ్యాంగం తయారుచేసింది.

జాతీయ రాజ్యాంగ సభ ఉద్రిక్తతల మధ్య పనిచేస్తూ, పలు ముఖ్యమైన నిర్ణయాలుచేసింది. వాటిలో చాలా ముఖ్యమైనది "మానవ హక్కుల ప్రకటన". దానిలో అమెరికా, ఇంగ్లండుల రాజ్యాంగ నియమాలు చేర్చబడినాయి. ఆలోచననూ, అభిప్రాయాన్నీ స్వేచ్ఛగా వెల్లడించే హక్కు అందరికీ ఇవ్వబడింది. సర్వజనుల ఇచ్ఛకూ ప్రతీక అయినట్టి శాసనావళి అందరికీ సమానంగా వర్తించాలని ప్రకటింపబడింది. సార్వభౌమత్వం జాతికి ఉంటుంది. ప్రభుత్వ ఆదాయ వ్యయాలమీద ప్రజల అదుపు ఉండాలి. పాత వ్యవస్థలోని అసమానతలను వ్యతిరేకించిన ఆ ప్రకటన ఆధునిక కాలపు వేదంగా పరిగణింపబడింది. అది కొత్త రాజ్యాంగానికి ప్రాతిపదికగా ఉపకరించింది.

జాతీయ సభ చేసిన మరొక గొప్ప కృషి యేమిటంటే, ఫ్యూడలిజంనూ, వర్గ హక్కులనూ రద్దుచేయటం. జాతీయ సభకు "ఫ్రెంచి స్వేచ్ఛా పునరుద్ధారకుడు" అనే పేరు వచ్చింది. రాజూ, ఉన్నత వర్గాలూ తమ అధిక హక్కులనూ, ప్రత్యేక సౌకర్యాలనూ విసర్జించేటట్లు నిర్బంధించడం జరిగింది. హేతు విరుద్ధమైనవి, దోపిడీకి అనుకూలమైనవీ అయిన ఫ్యూడల్ శాసనాలు రద్దు చేయబడినాయి. చర్చి వ్యవస్థ యొక్క ఆస్తి స్వాధీనం చేసుకోబడింది. దాని నిర్మాణంలో అనేక సంస్కరణలు చేయబడినాయి. చర్చి అధికారులకు ఎన్నికలు జరిగేటట్లూ, వాళ్ల ఖర్చు ప్రభుత్వం భరించేటట్లు ఏర్పాట్లు జరిగాయి. 1790 జూలైలో మతాధికారుల సివిల్ రాజ్యాంగం శాసనం గావడం విప్లవంలోని మరొక ముఖ్యమైన ఘటనగా పరిగణింపబడింది.

పరిపాలనా రంగంలో కూడా విప్లవం అనేక మార్పులు తెచ్చింది. దేశాన్ని డిపార్టుమెంటులుగాను, కాంటన్‌లుగానూ, కమ్యూన్‌లుగానూ విభజించి దేశమంతటికీ ఒకే శాసన వ్యవస్థను విధించారు. ప్రభుత్వ ఆర్థిక సమస్యను పరిష్కరించడానికి ఆసిగ్నేట్‌లనే కాగితం నోట్లు జారీచేయబడినాయి. స్వాధీనం చేసుకోబడిన చర్చి ఆస్తి ఆ నోట్లకు హామీగా చూపబడింది.

జాతీయ సభ చేసిన పనుల్లోకెల్లా అత్యంత ముఖ్యమైనది దేశానికి లిఖిత రాజ్యాంగాన్ని తయారుచేయడం. ఆ రాజ్యాంగం వంశానుగతమైన రాజును నిలిపి ఉంచింది గానీ, ఆ రాజు దైవానుగ్రహం వల్లకాక దేశ రాజ్యాంగంవల్ల ఫ్రాన్సుకు రాజు అని ప్రకటించింది. అది రాజును రాజ్యాంగానికి లోబరచి, శాసనసభ అధికారాలనూ, ప్రభుత్వ అధికారాలనూ, న్యాయాధిపతుల అధికారాలనూ విడదీసింది.

BRAOU

శాసనాలు చేసే అధికారం శాసనసభకు ఇవ్వబడింది. అది పన్నులు చెల్లించే పౌరులచే ఎన్నుకోబడే సంస్థ. శాసనాలు స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం అనే సూత్రాల ఆధారంతో సమాజాభివృద్ధికి దోహదం చేయాలని నొక్కి చెప్పబడింది.

రాజ్యాంగం తయారీ పనిపూర్తి అయిన తర్వాత 1791 సెప్టెంబర్ 30న జాతీయ సభ తన్ను తాను రద్దుచేసుకుంది. 1791 అక్టోబర్ మొదటి తేదీ నుంచి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త రాజ్యాంగం ప్రకారం అధికారం లేకుండా కేవలం గౌరవార్థపు రాజ్యాధినేతగా ఉండే స్థితికి 16వ లూయీ సమాధానపడలేదు. దేశంనుండి పారిపోవడానికి కూడా అతను ప్రయత్నించాడు. శాసనసభ చేసిన అనేక చర్యలను - మత గురువులందరూ మతాధికారుల సివిల్ రాజ్యాంగం ప్రకారం ప్రమాణ స్వీకారం చేయాలనడమూ, ఫ్రాన్సును వదలి విదేశలాలో నివసించే వాళ్లు తిరిగి రావచ్చుననడమూ మొదలైన చర్యలను - రాజు వ్యతిరేకించాడు. దీనికి నిరసనగా అనేక ఆందోళనలు జరిగాయి. విప్లవం అనేక దశలగుండా సాగింది. లోపలి నుండి తిరుగుబాట్లనూ, బయటనుండి ప్రమాదాలనూ యెదుర్కొంది. ఈ ప్రక్రియలో 1793 జనవరి 21న రాజును ఉరితీశారు. చాలా మంది ప్రభువులూ, విప్లవ వ్యతిరేకులూ మరణశిక్షకు గురి అయ్యారు. జాతీయ సభ రద్దు చేయబడింది. ఫ్రాన్సు రిపబ్లిక్కుగా ప్రకటింపబడింది.

జాతీయ శాసనాల క్రోడీకరణ, బీదలకు సహాయం, వ్యవసాయంలో మెరుగుదల, విద్యా వ్యవస్థను సంస్కరించడం మొదలైనవి జాతీయ సదస్సుకు చెందిన రిపబ్లిక్ సాధించిన విజయాలు. అంతిమంగా అది రెండు సభలు గల కొత్త రాజ్యాంగాన్ని తయారు చేసింది. కింది సభలో 500 మంది సభ్యులూ, ప్రాచీనుల సభ (Council of Ancients)లో 250 మంది సభ్యులూ ఉంటారు. పరిపాలనాధికారం డైరెక్టరీ చేతుల్లో ఉంటుంది. శాసనసభ చేత ఎన్నుకోబడే అయిదుగురు డైరెక్టర్లతో డైరెక్టరీ యేర్పడుతుంది. 1795 అక్టోబర్ 26న జాతీయ సదస్సు రద్దు అయినప్పుడు కొత్త రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.

డైరెక్టరీ నాలుగేండ్లు అధికారంలో ఉంది. కానీ అది బొత్తిగా ప్రజాభిమానం పొందని అసమర్థ ప్రభుత్వం. సేనాధిపతులకు సంపూర్ణాధికారాలు ఉండేవి. కుట్రలూ, పన్నాగాలూ నిత్యకృత్యాలైనాయి. ద్రవ్యోల్బణం వల్లా, అసిగ్నేట్ల విలువ తరగడం వల్లా ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడింది. లంచగొండితనం విచ్చలవిడిగా సాగింది. పరాయి రాజ్యాలు ముఖ్యంగా ఆస్ట్రియా, ఇంగ్లండూ ఫ్రాన్సు మీదికి యుద్ధానికి సిద్ధమైనాయి. ఈ కాలంలో "నెపోలియన్ బోనపార్టే" అనే సేనాధిపతి అసాధారణమైన నాయక లక్షణాలు ప్రదర్శించి, ఇటలీలోనూ, ఆస్ట్రియాలోనూ జరిగిన యుద్ధాలలో ఘన విజయాలు సాధించాడు. ఆబీసీజెన్, తలెగ్రాండ్ అనే వాళ్లతో కలిసి నెపోలియన్ 1799 నవంబర్ 9న డైరెక్టరేటును కూలదోసి, కాన్సులేట్ ప్రభుత్వాన్ని స్థాపించాడు. కాన్సులేట్ ప్రభుత్వం 1799 నుంచి 1804 వరకు పనిచేసింది. నెపోలియన్ ప్రథమ కాన్సల్ అయి, తరువాత యావజ్జీవ ప్రథమ కాన్సల్ అయినాడు. 1804లో అతను ఫ్రాన్సుకు చక్రవర్తి అయి, 1815లో వాటర్లూ యుద్ధంలో ఓడిపోయేంత వరకు పాలించాడు.

కాన్సులేట్ దశలో నెపోలియన్ పలు సంస్కరణలు ప్రవేశపెట్టినాడు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, విద్యా వ్యవస్థలో సంస్కరణలు, ప్రజోపయోగ నిర్మాణాలు మొదలగు కళలు, సివిల్, క్రిమినల్ రంగాలలో క్రోడీకరింపబడిన శాసనాలను 'కోడ్ నెపోలియన్' సంస్కరణలలో పేర్కొనతగినవి. వాణిజ్య రంగంలో కూడా శాసనావళి తయారు చేయబడింది. కానీ, నెపోలియన్ కూలదోయబడిందాకా అతని కాలంలో యుద్ధాలు జరిగాయి.

ఇంగ్లండుతో సహా యూరోప్ ఖండాన్ని జయించాలనే నెపోలియన్ ఆశలు యూరోపియన్ రాజ్యాలను రెండవ కూటమి (1798-1801) రూపంలోను, మూడవ కూటమి (1805) రూపంలోనూ, నాల్గవ కూటమి (1813) రూపంలోనూ ఏకం చేసినాయి. స్పెయిన్, ఆస్ట్రియా, ప్రష్యా, రష్యాలపై చేసిన దండయాత్రలవల్ల అతని మీద అందిరకీ ఆగ్రహం కలిగింది. బెర్లిన్ ఉత్తర్వుద్వారా అతను ఏర్పరచిన యూరపియన్ వ్యవస్థలు ప్రతికూల భావాలను సృష్టించి, యూరప్ అంతా అతనికి వ్యతిరేకమయ్యేటట్లు చేశాయి. 1808కి 1814కూ మధ్య జరిగిన ద్వీపకల్ప యుద్ధమూ, 1815లో వాటర్లూ యుద్ధంలో నెపోలియన్ ఓటమి ఫ్రెంచి విప్లవాన్ని ముగించినాయి. గెలిచిన మిత్ర రాజ్యాలు వియన్నాలో 'వియన్నా మహాసభ' అనే పేరుతో సమావేశమైనాయి. నెపోలియన్ అస్తవ్యస్తం గావించిన యూరప్ ఖండ పటాన్ని కొత్త రూపంలో దిద్దటానికి ఆ మహాసభ ప్రయత్నించింది. విప్లవోద్యమాలను నిరుత్సాహపరచడం ద్వారా యూరప్‌లో శాశ్వత శాంతిని నెలకొల్పే ఉద్దేశంతో అది ఫ్రాన్సు చుట్టూ కొన్ని దేశాల వలయాన్ని సృష్టించడానికి ప్రయత్నించింది.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

---

(1) నెకర్ తొలగింపు బాస్టిల్ క్షీణతకు ఎలా దోహదం చేసింది? మీ జవాబు కింద ఇచ్చిన స్థలంలో వ్రాయండి.

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

BRAOU

(2) క్రిందివాటిలో ఏది సరైనది కాదో సూచించండి.

(అ) ఫ్రెంచి విప్లవం తరువాత పాలననంతయు "డిపార్టుమెంటులు", క్యాంటన్లు, కమ్యూన్‌లు'గా విభజించబడింది.

(ఆ) 1804-1810 కాలం 'కోడ్ నెపోలియన్'గా పిలవబడుతుంది.

(ఇ) 1815 వాటర్లూ యుద్ధంలో నెపోలియన్ విజయం సాధించాడు.

## 13.5 ఫలితాలు

స్థూలంగా ఫ్రెంచి విప్లవంలో మూడు స్పష్టమైన దశలు ఉన్నాయి. మొదటిది రాచరికం మీద జరిగిన పోరాటదశ. యెస్టేట్స్ జనరల్ జాతీయ రాజ్యాంగ సభగా మారడంతో ఆ దశ అంతమైంది. రెండవ దశలో సంస్కరణల కొరకు పోరాటాలు జరిగాయి. నెపోలియన్ 1799లో డైరెక్టరీ కూలదోయడంతో అది ముగిసింది. మూడవ దశ నెపోలియన్ అధికారంలో ఉండిన దశ. 1815లో వాటర్లూ యుద్ధంలో అతని ఓటమితో అది సమాప్తం చెందింది.

ఫ్రెంచి విప్లవం ఒక స్థానిక సంఘటనగా మనం పేర్కొనకూడదు. దానికి అంతర్జాతీయ ప్రాముఖ్యం ఉంది. దాని ప్రాముఖ్యాన్ని తక్షణ ఫలితాల దృష్ట్యానూ, దీర్ఘకాలిక ఫలితాల దృష్ట్యా కూడా గ్రహించాలి. పాత వ్యవస్థ పునాదులను ధ్వంసం చేయడం దాని తక్షణ ఫలితం. దాని దీర్ఘకాలిక ప్రభావం ఏమిటంటే స్వేచ్ఛ, సమానత్వం, సహోదరత్వం అనే కొత్త విలువల ఆవిర్భావం. ఇవి తదనంతర కాలంలో ప్రపంచమంతటా విప్లవ పోరాటాలకు ఉత్తేజం ఇచ్చినాయి. ఫ్యూడలిజంనూ, ఫ్యూడల్ దాస్యాన్నీ ధ్వంసం చేయడమూ, "మానవ హక్కుల ప్రకటన" రూపంలో మానవ హక్కులనూ, పౌర హక్కులనూ ప్రకటించడమూ, జాతీయ తత్వం అభివృద్ధి చెందడమూ - ఇవి ప్రపంచ చరిత్రకు ఫ్రెంచి విప్లవం చేసిన ముఖ్యమైన ఉపకారాలలో కొన్ని. ఫ్రాన్స్ మానవజాతి స్వేచ్ఛకొరకు వాదించే వక్త అయింది. చర్చి ఆస్తులను స్వాధీనం పరచుకోవడం ద్వారా అది ఆస్తి పవిత్రమైనదనే భావాన్ని భంగపరచి, సోషలిస్టు ఆశయాల ఆవిర్భావానికి ఒరవడి పెట్టింది. అన్నిటినీమించి అది ఫ్రాన్సులోనే కాక, ప్రపంచమంతటా ఉదారవాద రాజకీయ ప్రజాతంత్ర సంస్థలను సృష్టించింది. విప్లవ కాలంలో నిరంకుశత్వ లక్షణాలూ, నియంతృత్వ లక్షణాలూ, బీభత్స రాజ్యమూ ఉండినప్పటికీ స్వేచ్ఛ, ప్రజాతంత్ర భావాల అభివృద్ధికి విప్లవం చేసిన దోహం మూలంగా ఆ ప్రతికూల లక్షణాల ప్రభావం తగ్గిపోయింది. సమస్త ప్రజల స్వేచ్ఛ, చట్టంయెదుట సమానత్వమూ, మానవ హక్కులూ, సమాజంలో ప్రత్యేక సౌకర్యాల రద్దు, ప్రజాతంత్ర సంస్థల వృద్ధికి తోడ్పడినాయి. ఈ సంస్థలు ఇరవయ్యవ శతాబ్దంలో ఆధునిక నాగరికతకూ, మానవాళి పురోగతికీ మూల స్తంభాలుగా పరిగణింపబడుతున్నాయి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5

(1) ఫ్రెంచి విప్లవ ప్రధాన విజయాలను పేర్కొనండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 13.6 సారాంశం

ఫ్రెంచి విప్లవం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో సామాజిక, పరిపాలనాత్మక, మత, తాత్విక, ఆర్థిక కారణాలు వున్నాయి. ఫ్రెంచి సమాజంలో మూడు వర్గాలుండేవి. అవి - ప్రభువుల వర్గం, మత గురువుల వర్గం, మూడవ అంతస్తు అనే సామాన్య జనం. మొదటి రెండు వర్గాలు ప్రత్యేక సౌకర్యాలు కలిగి ఉండే, ఆఖరి వర్గం వాటికి నోచుకోలేదు. ప్రత్యేక సౌకర్యాలు లేని వర్గపు ప్రజల స్థితి దయనీయంగా ఉండేది. మితిమీరిన అసమానతలుండెడివి.

పాలనా అసమర్థంగా ఉండేది. ప్రభుత్వం అసమర్థంగానూ, నిరంకుశంగానూ ఉండేది. పాలకులకు ప్రజలతో సన్నిహితత్వం లోపించింది. న్యాయస్థానం జాతికి వల్లకాడు అనే వాళ్లు.

ఫ్రెంచి ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఏమంత సంతోషించదగ్గ స్థితిలో లేదు. వివిధ యుద్ధాలలో పాల్గొనడం వలన ఫ్రెంచి ప్రభుత్వం దివాలా తీసే స్థితిని సమీపించింది.

స్థూలంగా ఫ్రెంచి విప్లవంలో మూడు దశలున్నవి. మొదటిది రాచరికం మీద జరిగిన పోరాటదశ. రెండవ దశలో సంస్కరణల కొరకు పోరాటాలు జరిగినవి. మూడవదశ నెపోలియన్ అధికారంలో ఉన్నదశ.

పాత వ్యవస్థ పునాదులను ధ్వంసం చేయడం దాని తక్షణ ఫలితం. అది స్వేచ్ఛ, సమానత్వం, సహోదరత్వం అనే కొత్త విలువలను ప్రపంచ మానవాళికందించింది. ఫ్యూడల్ దాస్యాన్ని ధ్వంసంచేయడం, జాతీయ తత్వం అభివృద్ధి చెందడం, సామాజిక సమానత్వం కలిగించడం - ఇవి ఫ్రెంచి విప్లవం చేసిన ముఖ్యమైన ఉపకారాలలో కొన్ని.

## 13.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

BRAOU

అభ్యాసం 1

(1) ఫ్రెంచి విప్లవం

అభ్యాసం 2

(1) (అ) ప్రభువులు, మతగురువులు, సామాన్యప్రజలు

(2) (ఆ) రూసో

అభ్యాసం 3

(1) ఆర్థికపరమైనవి

అభ్యాసం 4

(1) నెకర్ అంటే ఆర్థిక మంత్రి. అతని ఆర్థిక విధానాలు ప్రజల విశ్వాసాన్ని చూరగొని, అతను ప్రజల మనిషిగా పేరుపొందాడు. ఇది ప్రభువర్గానికి ఇష్టంలేదు. అందుకు వారు నెకర్‌ను తొలగించారు. ఇది సహించని ప్రజలు బాస్టిల్ కోటను ముట్టడించి నాశనం చేశారు.

అభ్యాసం 5

(1) ఫ్రెంచి విప్లవం ప్రధాన విషయాలు ఏవనగా:

(అ) ఇది ప్రాచీన రాజరిక పునాదులను కూల్చివేసింది.

(ఆ) స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలపై ఆధారపడిన నూతన సమాజ స్థాపనకు ఇది దోహదం చేసింది.

(ఇ) ప్రభువర్గాన్ని, భూస్వామ్య విధానాన్ని ఇది నాశనం చేసింది.

(ఈ) ఇది పౌర హక్కులకు, ప్రజాస్వామ్య సంస్థల ఆవిర్భావానికి దోహదం చేసింది.

## 13.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి

1. ఫ్రెంచి విప్లవంలోని వివిధ దశలను సంక్షిప్తంగా చర్చించండి.
2. ఫ్రెంచి విప్లవం వల్ల కలిగిన ఫలితాలను పేర్కొనండి.
3. జాతీయ రాజ్యాంగ సభ సాధించిన విజయాలను తెలపండి.
4. ఫ్రెంచి విప్లవానికి గల కారణాలను పేర్కొనండి.

II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ఫ్రెంచి విప్లవానికి అతిముఖ్య కారణాలు.
2. ఫ్రెంచి విప్లవంలో డైరెక్టరీ పాత్ర వివరించండి.
3. ప్రాచీన ఫ్రెంచి రాజరికంలో ప్రజల స్థితిగతులను వివరించండి.
4. ఫ్రెంచి విప్లవంలో నెపోలియన్ బోనపార్టి పాత్ర ఎట్టిది?

BRAOU

- ఆచార్య వై. వైకుంఠం.

# భాగం-14: పారిశ్రామిక విప్లవం: పెట్టుబడిదారీ విధానం

విషయక్రమం


14.0 ఉద్దేశాలు

14.1 పరిచయం

14.2 ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవం

14.3 పారిశ్రామిక విప్లవం ప్రభావాలు

14.3.1 సామాజిక

14.3.2 రాజకీయ

14.3.3 ఆర్థిక

14.4 పెట్టుబడిదారీ విధానం

14.4.1 లక్షణాలు

14.5 పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిలో దశలు

14.6 సారాంశం

14.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

14.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 14.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- పారిశ్రామిక విప్లవం అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించగలుగుతారు.
- పారిశ్రామిక విప్లవానికి దోహదం చేసిన పరిస్థితులను వివరించగలుగుతారు.
- పెట్టుబడిదారీ విధానపు ప్రధాన లక్షణాలను గుర్తించగలుగుతారు.
- పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిలోని వివిధ దశలను గుర్తించగలుగుతారు.

## 14.1 పరిచయం

మానవాళి చరిత్రలో పారిశ్రామిక విప్లవమొక ప్రధాన ఘట్టం, మానవ నాగరికత ప్రారంభమయ్యాక జరిగిన మార్పులలో పారిశ్రామిక విప్లవం అత్యంత ప్రధానమైన మార్పు. ఇతర విప్లవాలవలె పారిశ్రామిక విప్లవం ఒక్కసారి జరిగింది కాదు. హింసాత్మకమైనది అంతకంటే కాదు. ఫ్రెంచి విప్లవం, ఆ తరువాత జరి గిన రష్యా విప్లవం రక్తపాతంతో కూడుకొన్నదై కొద్ది సంవత్సరాలలోనే పూర్తికావించబడ్డాయి. ఫ్రెంచి విప్లవంలో వలె, వీటి ఫలితాలు తాత్కాలికంగానైనా తిరోగమన మార్గాన్ని అనుసరించాయన్న విషయం మనం గమనించాల్సి ఉంది.

తక్కువ ఉత్పత్తి గలిగి చేతివృత్తుల ప్రాతిపదికపైగల కుటీర పరిశ్రమల పద్ధతినుండి, శక్తిచే నడిచే యంత్రాల సాయంతో విస్తృత ఉత్పత్తులుచేసే ఫ్యాక్టరీ పద్ధతికి పోవటాన్ని పారిశ్రామిక విప్లవంగా నిర్వచించ

వచ్చు. పారిశ్రామిక విప్లవానికి ముందు చేతి వృత్తులవారు తమ ఇండ్లలోనే పరిమితంగా వృత్తులు చేసేవారు. యంత్రాలు ఉపయోగింపబడేవికావు. ఉత్పత్తిలో ఆవిరిశక్తిగాని, విద్యుచ్ఛక్తిగాని ఉపయోగించెడివారు కాదు. కొత్త పద్ధతిలో వస్తువుల ఉత్పత్తి ఫ్యాక్టరీలలో జరిగేది. ఫ్యాక్టరీలో అనేక మందిని వినియోగించి యంత్రాల సహాయంతో అపరిమిత సంఖ్యలో వస్తువుల ఉత్పత్తి సాధించబడేది. ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు స్వంత ఆస్తి అంటూ ఏదీ ఉండేదికాదు. తాము చేసిన శ్రమకు ప్రతిఫలంగా కార్మికులు జీతాలు తీసుకొనేవారు. ఫ్యాక్టరీ యజమానులకు లాభాలు సంపాదించటమే ధ్యేయంగా ఉండేది. శాస్త్రీయ పద్ధతిలో ఉత్పత్తి వ్యవస్థీకరింపబడేది.

ఇలాంటి మార్పులు ఆకస్మికంగాగాని హింసాత్మకంగాగాని సంభవించలేదన్న విషయం మనం గ్రహించాలి. మార్పులన్నీ ఒక్కరోజులో వచ్చినవికావు. కొత్త యంత్రాలు, వాటిని నడిపే శక్తి ఆధారాలు కనిపెట్టడం అనేక దశాబ్దాలపాటు సాగింది. కొత్త యంత్రాలు, ఇంధన శక్తి పరిశ్రమల రంగంలో ప్రవేశపెట్టటం ఇప్పటికీ కొనసాగుతుంది. ఈ కృషికి పరిసమాప్తి అంటూ ఏదీలేదు. కొన్ని ప్రధానమైన మార్పులు జరిగాకనే పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందని ప్రజలు గ్రహించగల్గారు. 18వ శతాబ్దపు మధ్యభాగం నుండి 19వ శతాబ్దపు మధ్యభాగం వరకు దాదాపు వంద సంవత్సరాల కాలంలో పారిశ్రామిక విప్లవం జరిగిందని చరిత్రకారులందరూ అంగీకరిస్తున్నారు. 'విప్లవం పూర్తి అయ్యేవరకు గ్రామాలలో ఉన్న కుటీర పరిశ్రమల స్థానంలో పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు అవతరించాయి. పెద్ద ఎత్తున ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. కొత్తగా పారిశ్రామిక పట్టణాలు వృద్ధి చెందాయి. జనాభా వృద్ధి, నగరీకరణం ఏకకాలంలో సాగాయి.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

---

(1) పారిశ్రామిక విప్లవం అంటే ఏమిటో నిర్వచించండి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

BRAOU

## 14.2. ఇంగ్లాండ్‌లో పారిశ్రామిక విప్లవం

మొదట పశ్చిమ యూరోపులో ఆ తరువాత ఉత్తర అమెరికాలో మార్పులు సంభవించాయి. అయితే ఈ విషయంలో అగ్రగామి దేశం ఇంగ్లాండు. ఇంగ్లాండులోని ఈ మార్పులు రావటానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు దోహదం చేశాయి. ఆసియా, ఆఫ్రికా, అమెరికా ఖండాలలో జరిపిన వ్యాపారాలవల్ల బ్రిటిష్ వర్తకులు బాగా లాభాలను గడించారు. కొత్త ఫ్యాక్టరీలను స్థాపించే విషయంలో ఈ లాభాలు బాగా అందివచ్చాయి. పారిశ్రామిక ముడి పదార్థాల సేకరణకు, పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకాలకు, బ్రిటిష్ వారి వాణిజ్య సంబంధాలు, వలస ప్రాంతాలు బాగా ఉపయోగపడ్డాయి. ఉదాహరణకు భారతదేశంలో దూది లభించేది. బ్రిటన్‌లో పటిష్టమైన ఫైనాన్షియల్, బ్యాంకింగ్ సౌకర్యాలు బాగా పెరిగాయి. విస్తారమైన సహజ సంపద కూడా బ్రిటన్‌కు ఉంది. బొగ్గు, ఇనుము విస్తారంగా అందుబాటులో ఉండటంవల్ల ఇతర దేశాలకన్నా ఎక్కువగా బ్రిటన్ లాభం పొందింది. మార్పులకు అనుగుణమైన సామాజిక, రాజకీయ వాతావరణం గూడా బ్రిటన్‌లో నెలకొని ఉంది.

యూరోపియన్ రాజ్యాలన్నిటిలోకి మొట్టమొదటగా బ్రిటన్‌లో ఫ్యూడలిజం క్షీణించ ప్రారంభించింది. **ఫలితంగా** ఫ్యూడల్ దాస్యం రద్దయిపోయింది. విమోచన పొందిన ఫ్యూడల్ దాసులు భూమిలేని వారైనందున, **కొత్తగా** ఏర్పడ్డ ఫ్యాక్టరీలో కూలీలుగా పనిచేయటానికి లభ్యమయ్యారు. 1688 నాటి విప్లవం, రాజు అధికారాలకు పరి మితి విధించి, ప్రజలకు వ్యక్తిగత స్వేచ్ఛనిచ్చింది. ఆనాటి మత ఉద్యమాలు మితవ్యయాన్ని; పవిత్రతలను విస్తారంగా ప్రబోధించాయి. ఉత్సాహవంతులైన పారిశ్రామిక వాణిజ్య వేత్తలు పొదుపును పాటిస్తూ, లాభాలను విలాసాలకు వృథా చేయకుండా, కొత్త పరిశ్రమల స్థాపనకు వినియోగించసాగారు. సమృద్ధిగా డబ్బు, సిద్ధంగా ఉన్న మార్కెట్లు, చౌకగా లభ్యమయ్యే కార్మిక శక్తి, స్వేచ్ఛాయుతమైన సుస్థిర రాజకీయ పరిస్థితులు బ్రిటన్‌కు ఉండటం చాలా అదృష్టమైన విషయం. ఈ కారణాల ఫలితంగా 19వ శతాబ్దం మధ్యకాలంలో బ్రిటన్‌కు ప్రపం చపు కార్ఖానా (Workshop of the World) అన్న గుర్తింపు లభించింది. తరువాత ఫ్రాన్సు, జర్మనీ, **ఉత్తర** అమెరికాలలో కూడా పారిశ్రామికీకరణ ప్రారంభించబడింది. 19వ శతాబ్దాంతానికి ఈ దేశాలు పూర్తి పారిశ్రా మికీకరణాన్ని సాధించాయి.

ఒక పరిశ్రమ తరువాత మరొక పరిశ్రమలో యంత్రాలు ప్రవేశపెట్టబడి పారిశ్రామికీకరణానికి తోడ్ప డటం చాలా ఆసక్తిదాయకమైన విషయం. యంత్రాలు యాదృచ్ఛికంగా కనుగొనబడినవి కావు. వివిధ రకాలైన యంత్రాలను ఉపయోగించటంలో బహిర్గతమైన లోపాలను గమనించి వాటికంటే మేలైనవి తయారు చేసి నారు. కొన్ని సందర్భాలలో వివిధ యంత్రాలను ఒక చోట కూర్చటం ద్వారా కొత్త యంత్రాలు రూపొందించటం జరిగింది. పారిశ్రామిక విప్లవ ప్రగతిని యంత్రాలకు ఉపయోగించిన శక్తిననుసరించి రెండు దశలుగా **విభ** జించి పరిశీలించవచ్చు. 18వ శతాబ్దాంతం వరకు యంత్రాలకు నీటిశక్తి వినియోగింపబడేది. ఈ దశలో **పరి** శ్రమలన్నీ నీటి వసతులున్న నదీతీరంలోనో, కాలువ ప్రక్కనో స్థాపించబడ్డాయి. నీటి వనరులు ఇంకిపోయి నప్పుడు పరిశ్రమలను ఇతర స్థలాలకు తరలించేవారు. అందువల్లనే ఈదశలో పరిశ్రమలవృద్ధి చాలా నెమ్మ దిగా సాగిపోయింది. ఆవిరి యంత్రం కనిపెట్టడంతో రెండవదశ ఆరంభమైంది. పారిశ్రామిక విప్లవంలో **ఆవి** రియంత్రాన్ని సృష్టించడం అన్నిటికన్నా ప్రధాన విషయంగా భావింపబడుతున్నది. ఈ సృష్టివల్ల పారిశ్రామికీ కరణ స్వభావమే మారిపోయింది. బొగ్గుద్వారా లభించే ఆవిరిశక్తి మరింత విశ్వసనీయంగా ఉండేది. ముడిప దార్థాలు లభించే చోట్లకు దగ్గరగా కాని మార్కెట్లకు దగ్గరగా కాని పరిశ్రమలను స్థాపించేవారు. బొగ్గు సరఫ రాలు సరిపోయినంతగా ఉన్నంతకాలం ఇంకా పెద్ద యంత్రాలను ప్రవేశపెట్టుటకు కూడా సాధ్యమైంది. **ఆవి** రిశక్తి రవాణా సౌకర్యాల సాధనాలో విప్లవాత్మకమైన మార్పులను ప్రవేశపెట్టింది. మామూలు పడవలకు బదు లుగా ఆవిరిశక్తితో నడవగల మరపడవలు ప్రవేశపెట్టబడ్డాయి. గుర్రాల బండ్ల బదులు ఆవిరితో నడిచే రైళ్లు ప్రవేశ పెట్టబడ్డాయి.

ఒక పరిశ్రమలోని సృజన (Invention) మరో పరిశ్రమలోని సృజనలకు దారితీసింది. 'అవసరం సృజనకు తల్లి లాంటిది.' ఈ దశలో జరిగిన నూతన కల్పనల వివరణలలో ఈ విషయమే తేటతెల్లమవు తుంది. మొట్టమొదట, వస్త్ర పరిశ్రమలో నూతన కల్పనలు ప్రవేశపెట్టబడ్డాయి. గతంలో బ్రిటన్, భారతదేశం నుండి వస్త్రాలను దిగుమతి చేసుకొనేది. బ్రిటిష్ వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించే ఉద్దేశంతో దేశంలోకి దిగు మతులు నిషేధించటం జరిగింది. వస్త్ర పరిశ్రమకు సదా నూలు కొరత ఉంటుండేది. 1770లో జేమ్స్ హార్ గ్రీవ్స్ స్పిన్నింగ్ జెన్నిని సృష్టించాడు. ఫలితంగా అధిక పరిమాణంలో, వేగంగా నూలు వడకటం సాధ్యప డింది. ఈ యంత్రాన్ని చేతితో తిప్పేవారు. రిచర్డు ఆర్క్‌రైట్ నీటితో నడిచే రోటర్ స్పిన్నింగ్ ఫ్రేమును కనుక్కొన్నాడు. దీనినే వాటర్ ఫ్రేం అని పిలిచేవారు. అయితే నూలు వడకటంలో అనుకున్న వేగం సాధిం చబడలేదు. నేతకు అవసరమైనంత నూలు అందించలేక పోయింది. శామ్యూల్ క్రాంప్టన్ స్పిన్నింగ్ జెన్నీని వాటర్ ఫ్రేం యంత్రాలనూ రెండింటిని కలిపి మ్యూల్ యంత్రాన్ని ప్రవేశపెట్టాడు. నూలు వడకటంలో అభి వృద్ధి సాధించబడింది. 1830 సంవత్సరం నాటికి నేత నేయడంలోను, నూలు వడకడంలోను ఆవిరిశక్తిని ఉప యోగించారు. వస్త్ర పరిశ్రమ యాంత్రీకరణం చేయబడటంతో, ప్రపంచ వస్త్ర ఉత్పత్తులలో మూడింట రెండు వంతులు యాంత్రికంగా జరిగాయి.

కొత్త కొత్త యంత్రాలు ప్రవేశపెట్టడంతో ఇనుప లోహానికి గిరాకి పెరిగింది. ఆరంభంలో కట్టె బొగ్గుతో ఇనుప ఖనిజాన్ని కరిగించేవారు. దీనివల్ల కట్టెబొగ్గు కొరకు అరణ్యాలు నరికివేయడం ప్రారంభమైంది. ఇంధ నపు కరవు ఏర్పడింది. ఫలితంగా కట్టెబొగ్గు స్థానంలో రాక్షసి బొగ్గు ఉపయోగించసాగారు. రాక్షసి బొగ్గును

BRAOU

లోతైన గనుల నుండి వెలుపలికి తీసే సందర్భంలో నీరు రావడం సమస్య ఎదురైంది. ఇందుకు పరిష్కార మార్గంగా జేమ్సువాట్ 1767లో ఆవిరి ఇంజన్‌ను సృష్టించాడు. గనుల నుండి పంపులతో నీరు తోడి పోయండలో ఆవిరి ఇంజన్‌ను ఉపయోగించసాగారు. ఆ తరువాత ఆవిరి ఇంజనును ఇతర పరిశ్రమలలోను ఉపయోగించడం ప్రారంభించారు.

కొత్త పరిశ్రమల స్థాపనవల్ల, ముడి పదార్థాలను చేరవేసేటందుకూ, తయారైన వస్తువులను మార్కెట్లలోకి పంపటానికీ రవాణా సౌకర్యాలు వృద్ధిచేయాల్సి వచ్చింది. మాంచెస్టరు లాంటి నగరాలను బొగ్గుగనులతో కలుపుతూ సాహసవంతులైన వ్యాపారవేత్తలు కాలువలు తవ్వించారు. కాలువల నిర్మాణానికి తోడుగా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టబడింది. ప్రభుత్వ సహాయం లేకుండానే వాణిజ్య వర్గాలు రవాణా సౌకర్యాల నిమిత్తం బ్రిటన్‌లో రోడ్లను నిర్మించారు. ఇతర పారిశ్రామిక దేశాల్లో కూడా ఇదే విధంగా రోడ్ల నిర్మాణం జరిగింది. 1825లో జార్జ్ స్టీవెన్‌సన్ ఆవిరితో నడిచే రైలు బండ్ల (Steam locomotive)ను ప్రవేశ పెట్టటంతో బ్రిటన్‌లోను ఇతర దేశాలలోను, రవాణా సౌకర్యాలలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. చౌకగా, వేగంగా రవాణా చేయగల సౌకర్యాలు సాధించబడ్డాయి. వీటి ఫలితంగా పారిశ్రామికీకరణకు మరింత ప్రోత్సాహం లభించింది. రైలు మార్గాల నిర్మాణాల సంరంభం ప్రారంభం కావడంతో ఇనుము, ఇతర లోహాల అవసరం పెరిగింది. 1830 సంవత్సరం నాటికి బ్రిటన్ ప్రపంచపు కార్ఖానాగా రూపుదిద్దుకొంది. ఇతర దేశాలలో కూడా పరిశ్రమలలో యంత్రాలను ఉపయోగించడం ప్రారంభించారు. 1850లో ప్రభుత్వాల సహాయంతో జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో రైలు మార్గాల నిర్మాణం చేపట్టబడింది. రైలు మార్గాల నిర్మాణం వల్ల పారిశ్రామికాభివృద్ధి త్వరితగతిన విస్తృతమైంది.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

**(1)** పారిశ్రామిక రంగంలో ఇంగ్లాండ్ ప్రపంచపు కార్ఖానాగా వృద్ధి చెందడానికి దోహదం చేసిన కారణాలు వివరించండి.

BRAOU

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

(2) కింది వాటిని జతపరచండి:

(అ) జేమ్స్ హర్‌గ్రీవ్స్ ( ) (1) స్టీమ్ లోకోమోటివ్

(ఆ) రిచార్డ్ ఆర్క్‌రైట్ ( ) (2) స్పిన్నింగ్ జెన్నీ

(ఇ) సామ్యూల్ క్రాంటన్ ( ) (3) స్టీమ్ ఇంజన్

(ఈ) జేమ్స్ వాట్ ( ) (4) రోలర్ స్పిన్నింగ్ ఫ్రేమ్

(ఉ) జార్జ్ స్టీవెన్‌సన్ ( ) (5) మ్యూల్

## 14.3 పారిశ్రామిక విప్లవం ప్రభావాలు

పైన చర్చించబడిన మార్పులవల్ల పశ్చిమ యూరోపు, అమెరికాలలో కుటీర పరిశ్రమల ఉత్పత్తు

స్థానంలో ఫ్యాక్టరీ పద్ధతి ప్రవేశించింది. ఆ దేశాలలో సమాజాలు పూర్తిగా మారిపోయాయి. పారిశ్రామిక విప్లవంవల్ల సంభవించిన ఫలితాలను కొన్నింటిని ఇప్పుడు మనం పరిశీలిద్దాం. పూర్వకాలపు వ్యవసాయిక సమాజాలు పారిశ్రామిక సమాజాలుగా పరివర్తనం చెందాయి. ఆయాదేశాల ఆర్థిక జీవనంలో యంత్రాలు కీలకమైన పాత్రను నిర్వహించసాగాయి. ఇదివరకెన్నడూ లేనంతగా వస్తువుల ఉత్పత్తులు పెరిగాయి. వస్తువులు పెద్ద ఎత్తున ఉత్పత్తి కావటంవల్ల సామాన్యులకు కూడా అవి చౌకగా లభించసాగాయి. యంత్రాలను, నూలు వస్త్రాలను ఎగుమతి చేయడం ద్వారా బ్రిటన్ చక్కెర, టీ, ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోసాగింది. దానితో ప్రజల జీవన ప్రమాణం పెరిగింది.

## 14.3.1 సామాజిక

యంత్రాలు విరివిగా ఉపయోగింపబడటంవల్ల నిరుద్యోగం ప్రబలలేదు. యదార్థానికి ఆయా దేశాలలో జనాభా బాగా వృద్ధి చెందింది. వస్తువుల ఉత్పత్తులు అధికం కావడంవల్ల వినియోగం కూడా బాగా వృద్ధిచెందింది. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి, మరణాల రేటు తగ్గింది. అదే సమయంలో కార్మికులలో క్రమశిక్షణ పెరిగి నియమనిబంధనలు పాటించసాగారు. కార్మికులు యంత్రాలతో ముడిపెట్టబడి, ఫ్యాక్టరీ వ్యవస్థపై ఆధారపడవలసి వచ్చింది. ఆరంభంలో కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరచటానికి కార్మికులు సంఘాలుగా ఏర్పడటాన్ని ప్రోత్సహించలేదు. చిన్న పిల్లలతో కూడా ఎక్కువ పని గంటలు పనిచేయించుకోసాగారు. 19వ శతాబ్దాంతానికి గాని ప్రభుత్వాలు కార్మికుల వేతనాలను, పని గంటలను క్రమబద్ధం చేయపూనుకోలేదు. "జోక్యం చేసుకోవద్దు" అన్న విధానం స్థానంలో సంస్కరణ విధానం ప్రారంభించబడింది. శ్రామిక వర్గాల వారి స్థితిగతుల మెరుగుపరచే ఉద్దేశంతో బ్రిటన్‌లో అనేక ఉద్యమాలు ప్రారంభించబడినాయి. ఫలితంగా బ్రిటిష్ పార్లమెంటు అనేక సంస్కరణలను ఆమోదించింది. కార్మికవర్గ ప్రయోజనాల నిమిత్తం కొత్త రాజకీయ పార్టీలు అవతరించాయి.

ఫ్యాక్టరీ ఉత్పత్తి విధానం నగరీకరణానికి దారితీసింది. కొత్తగా బర్మింగ్‌హాం, లాంక్‌షైర్‌లాంటి పారిశ్రామిక పట్టణాలు వెలిశాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధిని వెతుక్కుంటూ పట్టణాలకు చేరుకోవడం ఆరంభమైంది. పట్టణాలలో గృహవసతి కొరత, అనారోగ్యకరమైన జీవన పరిస్థితులు, ఒత్తిడి అధికమయ్యాయి. దాదాపు యాభై శాతం జనాభా పట్టణాలలో నివసించసాగారు.

BRAOU

## 14.3.2 రాజకీయ

పారిశ్రామిక విప్లవంవల్ల ఏర్పడిన రాజకీయ ప్రభావాలు ప్రతిదేశంలోను ఒకే రీతిగా సంభవించలేదు. బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవం ప్రజాస్వామ్యానికి దారితీసింది. అమెరికాలో మొదట రక్షణ విధానం తరువాత జోక్యం కలుగజేసుకోకూడదన్న విధానాలు అవలంభించబడ్డాయి. పారిశ్రామిక విప్లవం వల్ల జర్మనీలో మొదటి ప్రపంచ యుద్ధానికి అనుకూలమైన పరిస్థితి ఏర్పడింది. జపాను వలసల అన్వేషణ ప్రారంభించింది. అందువల్ల అన్ని దేశాలలోను రాజకీయ పరిణామాలు ఒకే తీరుగా లేవు. కొన్ని రాజ్యాలు ప్రజాస్వామ్య మార్గాన్ని అనుసరించాయి. మరికొన్ని నియంతృత్వాన్ని ఆదరించాయి.

## 14.3.3 ఆర్థిక

సమాజంలో కార్మికులు, పెట్టుబడిదారులనే విభజన అధికం కాసాగింది. ఉత్పత్తి సాధనాలను కలిగివున్న పెట్టుబడిదారులు లాభార్జన నిమిత్తం పాటుపడసాగారు. ఏవిధమైన ఆస్తిపాస్తులూలేని కార్మికులకు వేతనాలే ప్రధాన జీవనాధారాలయ్యాయి. మార్కెట్లలో సంక్షోభం ఏర్పడి, వస్తువులకు గిరాకి తగ్గిన సందర్భాలలో నిరుద్యోగం ప్రబలి, కార్మికులు కష్టనష్టాలకు గురికావాల్సి వచ్చేది. అప్పుడప్పుడు ఏర్పడుతున్న సంక్షోభాలు, అస్థిరత్వం పారిశ్రామిక సమాజాలకు కొత్త సమస్యలుగా తలెత్తాయి.

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

---

(1) పారిశ్రామిక విప్లవంవల్ల కలిగిన రాజకీయ ప్రభావాలను వర్ణించండి.

## 14.4 పెట్టుబడిదారీ విధానం

పెట్టుబడిదారులు, లేక వ్యాపారసంస్థలు తమ సంపదద్వారా యంత్రాలను ముడిసరకులను కొని, కార్మికులను వినియోగించటం ద్వారా వస్తువులను ఉత్పత్తిచేసి మార్కెట్లలో అమ్మటాన్ని పెట్టుబడిదారీ విధానంగా నిర్వచించవచ్చు. ఈ విధానంలో పెట్టుబడిదారులు, కార్మికులు అన్న రెండు సామాజిక వర్గాలున్నాయి. ఉత్పత్తి సాధనాలైన యంత్రాలపైన పెట్టుబడిదారులు యాజమాన్యం కలిగి, వస్తువుల ఉత్పత్తిలో కార్మికులను వినియోగించుకుంటారు. వస్తువుల ఉత్పత్తి వాడకం కొరకుకాక, లాభాల దృష్టితో అమ్మకాలకు పెట్టుబడిదారులు వినియోగిస్తారు. ధనాన్ని లాభార్జన కొరకు, అంటే మరింత ధనం సంపాయించడానికి వినియోగిస్తారు. డబ్బు ప్రోగుచేయడమే, అంటే ఉన్న డబ్బుకు మరింత డబ్బును చేర్చడమే పెట్టుబడిదారుని ప్రేరణ. ఇదే పెట్టుబడిదారీ తత్వం. లాభార్జనలు సంపదను పెంచుతాయి. యాంత్రిక శక్తి ద్వారా భారీ పరిమాణంలో వస్తువులు ఉత్పత్తి చేయబడుతాయి.

BRAOU

కార్మికులకు ఏ విధమైన ఉత్పత్తి సాధనాలూ ఉండవు. శ్రమశక్తిని విక్రయించటం ద్వారా కార్మికులు జీవనం సాగిస్తుంటారు. వారిని కార్మికులని, కూలివారని పిలుస్తుంటారు. పెట్టుబడిదారీ విధానపు లక్షణాలు పరస్పరం సంబంధం లేనటువంటివికావు. అవి విడదీయరాని భాగాలు. ఈ ముఖ్య లక్షణాల కలయికే పెట్టుబడిదారీ విధానమని హబ్సన్ వివరించాడు.

### 14.4.1 లక్షణాలు

హాబ్సన్ ప్రకారం పెట్టుబడిదారీ విధానం ముఖ్య లక్షణాలు ఏమంటే: (1) ఉత్పత్తులు ఉత్పత్తిదారుని వినియోగానికి ఉద్దేశింపబడినవికావు. ఉత్పత్తులు లాభార్జనకు, డబ్బు మిగిలించుకోటానికి ఉద్దేశింపబడుతాయి. (2) ఆస్తిపాస్తులులేని కార్మికవర్గం ఉంటుంది. వేతనాల కొరకు కార్మికులు తమ శ్రమశక్తిని అమ్ముకొంటారు. పెట్టుబడిదారులు వేతనాలను చెల్లించి, కార్మికుల ద్వారా యంత్రాలను ఉపయోగించి, వస్తువును ఉత్పత్తిచేయించి స్వేచ్ఛగా మార్కెట్లలో అమ్ముకుంటారు. కార్మికుడికి వేతనం మాత్రమే లభిస్తుంది. వస్తువుల ఉత్పత్తిమీదకానీ, అమ్మకాల మీదకాని కార్మికునికి ఏ విధమైన అదుపూ ఉండదు. (3) స్థిర మూలధనమైన యంత్రాలు, ఫ్యాక్టరీలు ఉత్పత్తుల కొరకు వినియోగించబడతాయి. కార్మికులను యంత్రాలతో పాటుగా ఉపయోగిస్తారు. యంత్రాలు, పరికరాలు లేకుండా ఆధునిక పెట్టుబడిదారీ విధానాన్ని మనం ఊహించలేం. (4) ఉత్పత్తులు పెద్ద పరిమాణంలో ఉంటాయి. ఉత్పత్తులు అమ్మకానికి మాత్రమే ఉద్దేశించబడుతాయి. పెట్టుబడిదారీ విధానంలో మార్కెట్లుకూడా అత్యంతావశ్యకమైన భాగాలు. (5) సంపదను ఉపయోగించి, లాభాలు ఆర్జించి మరింత సంపదను పొందటమే పెట్టుబడిదారీ తత్వం. రాజులు, భూస్వాములు సంపదను విలాసాలకు వినియోగించినట్టుగా పెట్టుబడిదారుడు భోగలాలసతకు ధనాన్ని వినియోగించడు. సంపదను పోగుచేసి, మరింత సంపద పెంపుకు వినియోగించుకుంటాడు. ముందు చెప్పినట్లు పెట్టుబడిదారీ విధానమనగా పైన వివరించిన దానిలో ఏ ఒక్కటి కాదు. అన్ని సంఘటితమైతేనే పెట్టుబడిదారీ విధానమవుతుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) పెట్టుబడిదారీ విధానం ప్రధాన లక్షణాలను సంక్షిప్తంగా పేర్కొనండి.

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

## 14.5 పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి క్రమంలో దశలు

BRAOU

కొత్త యంత్రాలవల్లనే పెట్టుబడిదారీ విధానం ఆవిర్భవించిందన్న [illegible] ప్రాథమిక [illegible], పెట్టుబడిదారీ విధానం రెండూ, యూరోప్ ఖండంలో [illegible] వంటివి పెట్టుబడిదారీ విధానం కూడా ఒక్క [illegible] శతాబ్దాలకు పైగా విస్తరించివుంది. దాని వృద్ధిని [illegible] పెట్టుబడి ఏ విధంగా ఏర్పడింది మరియు [illegible] నూతన యంత్రాలు, పరిశ్రమలు ఏ విధంగా అభివృద్ధి [illegible]

వ్యాపార ప్రయాణాలు, భూస్వాములు [illegible] ఉన్నారు. ఆరంభంలో రాజులు భూస్వాములు [illegible] అధికమయ్యాక, డబ్బు సంపాదన [illegible] కోసాలను ప్రత్యేకంగా వినియోగించుకునేవారు. [illegible] చేశారు. ఆ విధంగా చేసిన [illegible] ఖండంలో ప్రత్యేకం అధిక వడ్డీలు రాబట్టుటకు [illegible] వినియోగించుకొనుటకు ప్రోత్సహించు [illegible] రాజులు యుద్ధాలకు, [illegible] దానికి అప్పులు తీసుకునేవారు. విదేశాల్లో ముఖ్యంగా [illegible] వినియోగించేవారు. వలస వ్యాపారంలోను, వలస ప్రాంతాల [illegible] గింది. ఆ విధంగా ఆవిర్భవించిన మూలధనం ప్రోగుపడింది. [illegible] చేయుటం ద్వారానే యూరోప్ ఖండంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి [illegible]

వ్యాపారం క్షీణించాక, వ్యవసాయరంగంలో సంపాదించిన [illegible] 15వ శతాబ్దంలో బ్రిటన్‌లోను, ఇతర యూరోపియన్ దేశాలలోను [illegible]

కాలంలో కంచెవేసే విధానం అవలంభించటంవల్ల యజమానులందరూ తమతమ భూములకు హద్దులను నిర్ణయించి కంచె వేసుకోవటం ప్రారంభించారు. ఫలితంగా భూములు కలవారు తమ యజమాన్యపు భూములపై శ్రద్ధకనబరచసాగారు. కంచె వేయడం ద్వారా భూ యాజమాన్యం స్థిరీకరించబడింది. లాభాల కొరకు వ్యవసాయం చేయటం ప్రారంభమైంది. నూతన వ్యవసాయ పద్ధతులు అనుసరింపబడటం వల్ల కౌలుదార్లు, భూస్వాములు, చిన్న భూకామందులు గ్రామలలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. వారు రిక్తహస్తాలతో ఉపాధి అన్వేషణలో గ్రామాలను వదలి నగరాలకు వలస వెళ్లారు. అందువల్ల పెట్టుబడిదారులు నూతన యంత్రాలతో ఫ్యాక్టరీలను స్థాపించేటప్పుడు శ్రామిక విప్లవంవల్ల జరిగిన యంత్రాల సృష్టిలేకుండా అపరిమిత మూలధనం, ప్రపంచ వ్యాప్త మార్కెట్లు, ఉపాధిని అన్వేషిస్తున్న అపారజనవాహిని పెట్టుబడిదారీ విధానం ఆవిర్భావానికి దోహదం చేయలేకపోయేవి. డబ్బుగలవారు నూతన యంత్రాలతో మూలధనం పెట్టుబడిగా పెట్టి శ్రామికుల వినియోగించి అమ్మకానికి వస్తువులను ఉత్పత్తి చేయడానికి యంత్రాలు వీలుకలిగించాయి. ఈ విధంగా యూరోపు ఖండంలో ఆధునిక పెట్టుబడిదారీ విధానం ఆవిర్భవించింది.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5

---

(1) పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందడంలోని వివిధ దశలను వివరించండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

BRAOU

## 14.6 సారాంశం

పైన వివరించిన విషయాలను క్లుప్తంగామళ్లీ పేర్కొందాం. పారిశ్రామిక విప్లవం అంటే చేతులతోచేసే చిన్న తరహా కుటీర పరిశ్రమల పద్ధతి నుండి, శక్తితో నడిచే యంత్రాలసాయంతో భారీగా ఉత్పత్తులు సాధించే ఫ్యాక్టరీల పద్ధతికి మారటం అని అర్థం. భారీగా మూలధనాన్ని సేకరించటం, వేతనాల కొరకు పనిచేసే కార్మికులను వినియోగించడం పారిశ్రామిక విప్లవంలో ఉన్నాయి. అది 18వ శతాబ్దపు మధ్యభాగం నుంచి 19వ శతాబ్దపు మధ్యభాగందాకా, ప్రధానంగా పశ్చిమ యూరోప్, అమెరికాలలో సంభవించింది. ఈ దేశాలన్నింటిలోను ఉత్పత్తులవృద్ధి, యాంత్రికశక్తి వినియోగం, జనాభాభివృద్ధి కలిసి వచ్చాయి. అనుకూలమైన రాజకీయ, సామాజిక పరిస్థితులు, సహజ వనరులు ఉండటంవల్ల యంత్రాల ఆవిష్కరణల విషయంలో బ్రిటన్ ముందంజ వేయగల్గింది. మొదటిదశలో యంత్రాలు నీటిశక్తితో నడిచేవి. ఆవిరిశక్తితో నడిచే యంత్రాలు అవిష్కరింపబడటంతో పారిశ్రామిక ప్రగతి బాగాసాగింది. మొదట కొత్త యంత్రాలు వస్త్రపరిశ్రమలోను, నూలు పరిశ్రమలోను ప్రవేశించాయి. ఆ తరువాత ఇనుము పరిశ్రమలో, చివరకు రవాణా, ఇంజనీరింగ్ పరిశ్రమల్లో కూడా యంత్రశక్తిని వాడటం ప్రారంభించారు. ఆవిరిశక్తితో నడిచే రైలు ఇంజన్‌లవల్ల సమాజాల స్వరూపమే మారిపోయింది.

అన్ని రంగాలలోను పారిశ్రామిక విప్లవం బాగా ప్రభావం కలిగించింది. కుటీర పరిశ్రమల పద్ధతి స్థానంలో ఫ్యాక్టరీ పద్ధతి ఉత్పత్తులు ప్రవేశించాయి. ఈ ఉత్పత్తి అపారంగా పెరిగింది. కొత్తగా ఫ్యాక్టరీలు స్థాపించిన ప్రదేశాలలో పట్టణాలు వృద్ధిచెందాయి. కార్మికులు, పెట్టుబడిదారులనే రెండు సామాజిక వర్గాలు అవతరించాయి. బాలకార్మికులతోసహా, కార్మికులందరినీ పీడించి ఎక్కువ పనిచేయించుకోవటంవల్ల ట్రేడ్ యూనియన్లు స్థాపిం చబడి, కొత్త రాజకీయ ఉద్యమాలు తలెత్తాయి. వివిధ రాజ్యాలు కొన్ని ప్రజాస్వామ్యాన్ని, మరికొన్ని నియం తృత్వాన్ని ఆదరించాయి. ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని రాజ్యాలు యూరోపియన్ రాజ్యాలకు ముడిపదార్థాలను సరఫరాచేసే ప్రాంతాలుగాను, పారిశ్రామిక ఉత్పత్తులకు మార్కెట్లుగాను మారిపోయాయి. చౌకగా లభిస్తున్న ఫ్యాక్టరీల ఉత్పత్తుల పోటీవల్ల కొన్ని దేశాలలో స్వదేశీ పరిశ్రమలు క్షీణించాయి. వలసల సంపాదన కొరకు పారిశ్రామిక రాజ్యాల మధ్య యుద్ధాలు చెలరేగాయి. పారిశ్రామిక విప్లవం వల్ల ఒక్క యూరోపియన్ రాజ్యాల లోనేగాక వాటితో సంబంధంగల ఆసియా, ఆఫ్రికా ఖండాల లోని రాజ్యాలలో కూడా ప్రధానమైన మార్పులు! సంభవించాయి. యూరోపియన్ సమాజాలు పారిశ్రామికీకరణం వల్ల సంపన్నంకాగా ఆసియా, ఆఫ్రికా ఖండా లలోని (భారతదేశం లాంటి) రాజ్యాలు బీదరికం పాలయ్యాయి. ఆ దేశాలలో స్వదేశీ పరిశ్రమలు మూతప డ్డాయి. పారిశ్రామిక దేశాలకు ముడి పదార్థాలందించే వలసల స్థితికి ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు చేరుకు న్నాయి.

ఆధునిక పెట్టుబడిదారీ విధానం వివిధ దశలలో వృద్ధి చెందింది. కౌలుదార్లు చెల్లించిన కౌలు రూపంలో మిగులుధనం ఏర్పడింది. ద్రవ్యవినియోగం వృద్ధికావటంవల్ల పొదుపు సంప్రదాయం పెరిగి వడ్డీలకు అప్పులిచ్చే పద్ధతి ఆరంభమైంది. ఈ దశలోగల పెట్టుబడిదారీ విధానాన్ని "ద్రవ్య పెట్టుబడిదారీ విధానమని" పిలుస్తు న్నారు. ఆసియా, ఆఫ్రికా, అమెరికా ఖండాలకు సముద్ర మార్గాలు ఏర్పడి వ్యాపారం వృద్ధి చెందాక విదేశీ వర్తకానికి ద్రవ్యం వినియోగింపబడుతుండేది. వలసల సంపాదనకూడా సంపన్నత్వానికి మార్గాన్ని సులభం చేసింది. ఈ దశలో దీన్ని "వర్తక పెట్టుబడిదారీ విధానమని" వ్యవహరిస్తున్నారు. ఈ రెండు దశలలోను, ద్రవ్యాన్ని వడ్డీ వ్యాపారంద్వారా, వర్తక వాణిజ్యాల ద్వారా మరింతగా సంపన్నత కొనమే వినియోగించారు. ఆదశలో కార్మిక శక్తి కొనుగోలుకు ద్రవ్యం వినియోగించబడలేదు. వస్తువుల ఉత్పత్తికి అవసరమైన యంత్రా లకు కూడా ధనం వినియోగించబడలేదు. మూలధనం, శ్రమశక్తి లభించేదేగాని ఉపయోగించుకోవటానికి యంత్రా లుండేవి కావు. పారిశ్రామిక విప్లవం వల్ల వస్తువుల ఉత్పత్తిలో యంత్రాల ప్రవేశంతో పెట్టుబడిదారీ విధానం మూడవ దశకు చేరుకుంది. వస్తువుల ఉత్పత్తిలో మూలధనం వినియోగించి తయారుకాబడిన వస్తువులను మార్కెట్లలో అమ్మడంద్వారా విపరీతమైన లాభాలు గడించవచ్చని పెట్టుబడిదారులు తెలుసుకున్నారు. ఈ దశలో పెట్టుబడిదారులు వడ్డీల ద్వారా కాని, వర్తకంలో వినియోగించటం ద్వారాగాని లాభాలను సంపాదించలేదు. వస్తు వుల ఉత్పత్తిని చేపట్టి, వాటిని మార్కెట్లలో అమ్మటంద్వారా విపరీతమైన లాభాలను గడించగల్గారు. ఇందులో వారు యంత్రాలను, శ్రామిక శక్తిని వినియోగించుకొన్నారు. ఆర్జించిన లాభాలను పొదుపుచేసి, తిరిగి యంత్రా లను, శ్రమశక్తిని సంపాదించటానికి వినియోగించి, ఉత్పత్తులు సాధించి, మార్కెట్లలో అమ్మి తిరిగి లాభాలు పొందసాగారు. ఈ విధమైన పెట్టుబడిదారీ విధానాన్ని "పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం" అని పిలుస్తు న్నారు. పెట్టుబడిదారీ విధానం ద్రవ్య పెట్టుబడిదారీ దశలో ఆరంభమై, వర్తక పెట్టుబడిదారీ దశద్వారా 19వ శతాబ్దంలో పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం దశకు చేరుకొంది.

BRAOU

## 14.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

**అభ్యాసం 1**

(1) తక్కువ ఉత్పత్తి కలిగి చేతివృత్తుల ప్రాతిపదికపైగల కుటీర పరిశ్రమల పద్ధతినుండి, **శక్తిచే నడిచే** యంత్రాల సాయంతో విస్తృత ఉత్పత్తులు చేసే ఫ్యాక్టరీ పద్ధతికి పోవటాన్ని పారిశ్రామిక విప్లవంగా **నిర్వచించవచ్చు.**

[illegible]

BRAOU

[illegible]

# భాగం-15: వలసవాదం - సామ్రాజ్యవాదం

విషయక్రమం


15.0 ఉద్దేశాలు

15.1 పరిచయం

15.2 వలసవాదం - వివిధ దశలు

15.2.1 వర్తక, వ్యాపారదశ

15.2.2 పారిశ్రామిక దశ

15.2.3 పారిశ్రామిక మూలధన దశ

15.3 సామ్రాజ్యవాదం: ప్రపంచ విభజనకు ప్రయత్నాలు

15.4 సామ్రాజ్యవాద క్షీణత

15.5 సారాంశం

15.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

15.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 15.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు క్రింది విషయాలు తెలుసుకోగలుగుతారు:

- వలసవాదం ప్రధాన లక్షణాలు
- వలసవాదం వివిధ దశలు
- వలసవాదం, సామ్రాజ్యవాదం మధ్యగలభేదం

## 15.1 పరిచయం

ఒక దేశం మరొక దేశాన్ని జయించి, ఆక్రమించి రాజకీయంగా స్వాధీనపరచుకొని దోపిడీకి గురి చేయడం వలసవాదం అంటారు. ఇది 'వలస' అనే పదం నుండి ఉత్పన్నమైంది. వలసలు రెండు విధాలుగా ఉంటున్నాయి. జనాభా తక్కువగా ఉన్న కొత్త భూభాగంలో ఇతర ప్రాంతాల ప్రజలు చేరి స్థిరనివాసాలు ఏర్పరుచుకోవడాన్ని వలసగా భావిస్తున్నారు. ప్రాచీన కాలంలో క్రీ.పూ. అయిదవ శతాబ్దంలో ఇటలీ, సిసిలీలలో గ్రీకులు వలసలు ఏర్పాటు చేసుకోవడం మనకు సుపరిచితమైన విషయం. ఈ అర్థంలో చూస్తే జనవాసం తక్కువగా ఉన్న ఆస్ట్రేలియాలో తెల్లవారు స్థిరనివాసాలు కల్పించుకోవడం కూడా వలస క్రిందకే వస్తుంది. స్థానిక ప్రజలు ఉన్న ప్రాంతాలను, మరొక దేశానికి చెందిన వారు జయించి, స్వాధీనపరచుకొని, పాలించడాన్ని మరొకరకమైన వలసగా పేర్కొనవచ్చును. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా ఖండాలలో యూరోపియన్లు ఏర్పరచుకొన్న వలస ఇందుకు ఉదాహరణలు.

ఇంతకు ముందు భాగాలలో మనం పారిశ్రామిక విప్లవం, పెట్టుబడిదారీ వ్యవస్థ వృద్ధిక్రమాన్ని పరిశీలించాం. ఈ భాగంలో మనం మొదట యూరోపియన్లు, తరువాత జపానువారి చేత విస్తరింపబడిన వలస వాదం, సామ్రాజ్య వాదం ఏవిధంగా ప్రారంభించబడి విస్తరణ చెందాయో పరిశీలిద్దాం. ఈ వలస వాదం ప్రధానంగా 15వ శతాబ్దం నుండి ప్రారంభమైంది. అయితే యూరోప్ ఖండంలో పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థ

ఏర్పాటుకు వలసవాదం ఏ విధంగా సహాయపడిందో మనం పరిశీలిద్దాం. వలసవాదం వృద్ధి చెందకపోయినట్లయితే 18, 19 శతాబ్దాలలో యూరోపు ఖండంలో త్వరితగతిన పారిశ్రామికీకరణ సాధ్యపడకపోయేది.

విదేశ ప్రాంతాలను ఆక్రమించుకోవటం, ఆర్థిక సాంస్కృతిక పెత్తనం సాగిస్తూ, వారి ప్రయోజనాలకు విరుద్ధంగా వలసవాద రాజ్యాల ప్రయోజనాల సంప్రాప్తికి ఆర్థిక దోపిడీని సాగించటం వలసవాదపు ప్రధాన లక్షణాలు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

(1) వలసవాదం ప్రధాన లక్షణాలను జాబితా వేయండి!

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

## 15.2 వలసవాదం - వివిధ దశలు

BRAOU

కింద పేర్కొన్న అంశాలు వలసవాదంలోని వివిధ దశలు. ఇప్పుడు వాటి గురించి వివరంగా తెలుసుకుందాం.

### 15.2.1 వర్తక, వ్యాపార దశ

అమెరికా కరిబియన్ దీవులను స్పెయిన్, పోర్చుగీసు వారు జయించటాన్ని వలసవాదపు మొట్టమొదటి ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. క్రీ.శ. 1493లో క్రిస్టోఫర్ కొలంబస్ అమెరికాను కనుక్కోవటం వల్ల ఇది సాధ్యపడింది. 16వ శతాబ్దంలో స్పెయిన్, మెక్సికో, పెరూ ప్రదేశాలను ఆక్రమించింది. మెక్సికో 1521లో జయింపబడింది. ఆ రోజులలో అత్యున్నత నౌకాయాన సాంకేతిక పరిజ్ఞానం బాగా ఉన్నందువల్ల స్పెయిన్, పోర్చుగల్ దేశాలు అతికొద్ది కాలంలోనే ప్రధాన వలస రాజ్యాలుగా ఆవిర్భవించాయి. నౌకాయాన సాంకేతిక పరిజ్ఞానం వలసవాద ఆవిర్భావానికి దారితీసింది. సముద్ర సంబంధ దేశాలు యాత్రలను ప్రోత్సహించి కొత్త ప్రదేశాలు కనుక్కోవడంలో బాగా సహాయపడ్డాయి.

ఆదిలో ఉష్ణదేశాల ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, ఆభరణాలు, విలువైన రాళ్లు, లోహాలకొరకు వలసలు ఏర్పరచుకోవడం ఆరంభమైంది. లాటిన్ అమెరికా నుండి స్పెయిన్ దోచుకొని వచ్చిన అపార రజిత, స్వర్ణ నిధులను, విలువైన రాళ్లను, ఆభరణాలను చూసి ఆకర్షింపబడిన యూరోపియన్ దేశాల వారు తమ తమ వలస ప్రాంతాలను ఏర్పరచుకోవటం ప్రారంభించారు.

స్పెయిన్, పోర్చుగల్ దేశాలు అనుసరించిన మార్గాన్ని బ్రిటన్, ఫ్రాన్స్, హాలండ్ దేశాలు అనుసరించాయి. వలస ప్రాంతాల సంస్థాపనార్థం సముద్ర ప్రయాణాలు సాగించారు. కొత్త ప్రాంతాలను కనుక్కోవటం, కొత్త కొత్త వస్తువులను మార్కెట్లలో ప్రవేశపెట్టడం, కొత్తగా యూరోపు ఖండంలో అవతరించిన వర్తక వాణిజ్య వర్గాల వారికి లాభసాటి వ్యాపారంగా పరిణమించింది. వస్తువులను చౌకగా కొనుక్కొనివచ్చి ఎక్కువ ధరలకు అమ్మి వ్యాపారస్తులు విపరీతమైన లాభాలను గడించసాగారు. 16వ శతాబ్దపు మధ్యకాలం వరకు యూరోపు ఖండంలో నూతనంగా వ్యాపార వర్గమొకటి అవతరించింది. ఆనాటికి ప్రజల వర్గంగా ఉన్న ఫ్యూడల్ భూస్వాముల కంటే ఎక్కువగా నూతన వ్యాపార వర్గం రాజకీయ, ఆర్థిక ప్రాధాన్యం సంతరించుకొంది. యూరోపు

ఖండంలో వర్తక వాణిజ్యాలు అభివృద్ధి చెందినందున వ్యాపార వర్గాలు ఆవిర్భవించి వ్యాపార వాదానికి దోహదం చేశాయి. విదేశీ వర్తక వాణిజ్యాలపైననే దేశ సంపద ఆధారపడి ఉండటం వ్యాపారవాద ప్రధాన లక్షణం. వ్యాపారవాదులు వెండి, బంగారం, విలువైన రాళ్ల నిల్వలను మాత్రమే దేశ సంపదగా భావించేవారు.

ఈ యుగంలో యూరోపియన్ రాజ్యాలు నౌకాయానానికి మంచి ప్రాముఖ్యతనిచ్చి ప్రోత్సహించాయి. 16వ శతాబ్దపు మధ్యకాలం నుండి 17వ శతాబ్దాంతం వరకు గల యుగాన్ని వ్యాపారవాద యుగంగాను, వలసల సంస్థాపనా యుగంగాను భావించవచ్చును.

వెస్టిండీస్, అమెరికాలను జయించాక అపార సిరిసంపదలకు మార్గం లభించిందని యూరోపియన్లు సంబరపడ్డారు. ఆ ప్రదేశాలలోని సహజ సంపదను వెలికితీసి, అనుభవించటానికి అపారశక్తి అవసరమైంది. ఫలితంగా వలస వాదం బానిస వర్తకమనే మరొక కొత్త లక్షణాన్ని సంతరించుకొంది. ఏనాడూ సాగుచేయని వెస్టిండీస్ భూములను సాగుచేయుటకు చౌకగా లభించే శ్రామికశక్తిని వెతకటం ప్రారంభించారు. ఆఫ్రికా ఖండపు బానిసలను చౌకగా లభించే శ్రామిక శక్తిగా యూరోపియనులు ఉపయోగించుకున్నారు. 16వ శతాబ్దపు ఆరంభం నుండి 18వ శతాబ్దాంతం వరకు దాదాపు 10 కోట్ల ఆఫ్రికన్ ప్రజలను స్వస్థానములనుండి యూరోపియనులు నౌకలలో తరలించుకొని వెళ్లి బానిసలుగా మార్చి అతిహీనమైన జీవన పరిస్థితులతో వారిచేత వూడిగం చేయించుకున్నారు. బానిస వ్యాపారం వలసవాదంతో అంతర్లీనమైన లక్షణం. వలసవాద పురోభివృద్ధికి బానిస వ్యాపారం బాగా దోహదపడింది.

వ్యాపారంవాదం, వాణిజ్య, పెట్టుబడిదారీ వర్గం వలసవాదాన్ని ప్రధానంగా ప్రోత్సహించాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలో లభ్యమయ్యే ఉత్పత్తి కారకాలపై ఆధిపత్యం సంపాదించుకోవాలన్న కాంక్ష యూరోపియన్ రాజ్యాలను ఆ ప్రాంతాలపై ఆధిపత్యం చేపట్టటానికి ప్రోత్సహించింది. 17వ శతాబ్దపుమధ్యకాలానికి అనగా స్పెయిన్, మెక్సికోను జయించిన 150 సంవత్సరాల తరువాత, బ్రిటన్ యూరోపు ఖండంలో ప్రబలమైన నౌకాయాన రాజ్యాలలో మొట్టమొదటి స్థానాన్ని ఆక్రమించగలిగింది. ఈ మధ్యగల 150 సంవత్సరాలలో స్పెయిన్, పోర్చుగల్ దేశాలు లాటిన్ అమెరికా నుండి అపారమైన స్వర్ణ సంపదలను తరలిచుకొన్నాయి. ప్రపంచంలోని వివిధ ఓడరేవులకు బ్రిటిష్ నౌకల ప్రయాణాలు ప్రారంభించాయి. అన్నిటికన్నా మిన్నగా బ్రిటిష్ వారు బానిస వ్యాపారంపై గుత్తాధిపత్యాన్ని సాధించగలిగారు. 1650, 1651 సంవత్సరాలలో నౌకాయాన శాసనాలను అమలుచేయటం ద్వారా బ్రిటన్ అతిశక్తివంతమైన నౌకాయాన రాజ్యంగా ఆవిర్భవించింది. ఈ శాసనాలు వలసల వ్యాపారాన్ని బ్రిటిష్ నౌకలకే పరిమితం చేశాయి. బ్రిటిష్ ఏర్పాటు చేసిన వలసలన్నీ బ్రిటిష్ పార్లమెంటు అధికార పరిధిలోకి తేబడ్డాయి. వ్యాపార వర్గాల ప్రయోజనాలను కాపాడే కృషిలో బ్రిటిష్ పార్లమెంటు కీలకమైన పాత్రను నిర్వహించింది. స్వదేశం నుండి- రాజు, పార్లమెంటు నుండి- ప్రోత్సాహమే లేకపోతే బ్రిటిష్ వర్తకులు ఇతర యూరోపియన్ వర్తకుల పోటీకి తట్టుకోలేక పోయేవారు. బ్రిటన్‌లో రాజు, పార్లమెంటు ఇచ్చిన ప్రోత్సాహాల ఉదాహరణనే ఇతర యూరోపియన్ రాజ్యాలవారు అనుసరించారు. అన్ని యూరోపియన్ రాజ్యాల వర్తకులకు తమ తమ ప్రభుత్వాలనుండి ప్రోత్సాహ సహకారాలు లభించాయి.

BRAOU

ఈ విధానాలవల్ల వాణిజ్య పెట్టుబడివర్గాల వలన విధానాలతో వలసవాద రాజ్యాలు మమేకమయ్యాయి. వలసవాదం ప్రభుత్వాల అధికార విధానంగా మారిపోయింది. వర్తకుల వాణిజ్య వ్యవహారాల్లో యూరోపియన్ ప్రభుత్వాలు జోక్యం చేసుకోవటం ప్రారంభించాయి. ఈ విషయంలో భారతదేశ పరిస్థితిని మనం ఉదాహరణగా పేర్కొనవచ్చు. బ్రిటిష్ వారు మొదట భారతదేశంలో వర్తకులుగా ప్రవేశించారు. క్రీ.శ. 1600 సంవత్సరంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ స్థాపించబడింది. భారతదేశంలో లభించే సుగంధ ద్రవ్యాలు, నూలు వస్త్రాలు, లోహాలను చౌకగా కొని యూరోపియన్ మార్కెట్లలో లాభాలకు అమ్మవచ్చన్న వ్యాపార ప్రయోజనం కొరకు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ స్థాపించబడింది. 1657వ సంవత్సరంలో క్రాంవెల్ బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి పోటీ వర్తకుల నుండి రక్షణ కలిగిస్తూ, ఆర్థిక స్థోమతను కలుగజేసే విధంగా చార్టరును జారీచేశాడు. 1661 సంవత్సరంలో క్రైస్తవేతరులతో యుద్ధం చేయటానికి, పన్నులు వసూలు చేయటానికి అవసరమైన అధికారాలు ఆ కంపెనీకి ఇవ్వబడ్డాయి. తరువాత శతాబ్దంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ బ్రిటిష్ ప్రభుత్వ సహాయంతో భారతదేశంలోని చాలా ప్రాంతాలపై ప్రభుత్వాధికారాన్ని సంపాదించగలిగింది. వ్యాపార నిమిత్తం భారతదేశం వచ్చిన బ్రిటిష్ వర్తకులు రాజకీయాధికారాన్ని పొంది స్థిరపడిపోయారు. ఈ విధంగా బ్రిటిష్‌వారు వలసపై తమ ఆధిపత్యాన్ని ఏర్పరచుకున్నారు.

బానిస వ్యాపారంవల్ల చెల్లింపుల విషయం క్లిష్టమైన పద్ధతిగా మారటాన్ని వలసవాదపు మరొక లక్షణంగా మనం భావించాలి. బానిసలను కొనుగోలు చేయటానికి యూరోపియన్లు తమ ఉత్పత్తులను ఆఫ్రికాలో అమ్మటం జరిగింది. ఆఫ్రికాలో కొన్న బానిసలను అమెరికా, వెస్టిండీస్ ప్రాంతాలకు తీసికొని వెళ్లి అక్కడి తోటలలో పనిచేయటానికి ఉపయోగించేవారు. ఈ తోటలలో బానిసలచేత పండించబడిన చెరకు, పొగాకు, ప్రత్తి, రబ్బరు, టీ, కాఫీ, కోకోలను యూరోపియన్ మార్కెట్లలో అమ్మేవారు.

ఈ పద్ధతిలో సాగిన వ్యాపారంవల్ల ప్రతి దశలోనూ యూరోపియనులు విపరీతమైన లాభాలను ఆర్జించసాగారు. ఆఫ్రికా ఖండంలో తమ ఉత్పత్తులను అమ్మకం, బానిసలతో ఇతర వలస ప్రాంతాలలో పనిచేయించటం, తద్వారా లభించిన ఉత్పత్తులను యూరోపు ఖండంలో అమ్మటం ఈ అన్నిటినీ ఓడలలో అటూ ఇటూ తరలించటం జరిగిన ప్రతిసారి లాభాలు పొందసాగారు. 18వ శతాబ్దంలో ఒక్క బానిస వ్యాపారం ద్వారా మాత్రమే బ్రిటిష్ వర్తకులు 100 నుండి 120 మిలియన్ పౌండ్ల లాభాలను సంపాదించుకొన్నారు. ఈ విధానంవల్ల యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలు బాగా లాభపడ్డాయి. యూరోపియన్ ఉత్పత్తులకు గిరాకి లభించటం వల్ల వలస ప్రాంతాలనుండి చౌకగా కొత్త వస్తువులను సంపాదించసాగారు. ఆఫ్రికా ఖండంలో ఆర్థిక వ్యవస్థలు బలహీనపడ్డాయి. ఆఫ్రికాలోగల అంగబలం, బానిస వ్యాపారంవల్ల వారు కూడా నష్టపోయారు. ఆ ప్రాంతాలలో ఆర్థిక వ్యవస్థలు ఒకే రకమైన పంట పండించే స్థితికి దిగజారాయి. వారి జీవనం ఒకే పంటపై ఆధారపడవలసిన స్థితికి చేరింది. ఈ పరిస్థితుల పర్యవసానం వల్లనే మనం ఈనాడు "చెరకు ద్వీపాలు, అరటి రిపబ్లిక్కులు" అన్న పేర్లు వినవలసి వస్తున్నది. దేశమంతటా ఒకే రకమైన పంటను పండించనారంభించాయి. ఫలితంగా ఈ దేశాలలోని ప్రజల జీవనాధార పరిస్థితులు దిగజారి పోవటమే గాక వారు పండించిన పంట ధరలలో ఏమాత్రం హెచ్చుతగ్గులు వచ్చినా ఆర్థిక పరిస్థితులు తల్లక్రిందులు కావటం మొదలైంది.

ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రాంతంలో ఏ విధమైన అభివృద్ధి జరుగలేదు. కొంత అభివృద్ధి చెందిన భారతదేశం లాంటి ప్రాంతాలలో కూడా వలస వాదం వ్యాపారవాదం దేశీయ పరిశ్రమలనూ, చేతివృత్తులనూ ధ్వంసంచేయగలిగాయి. మిల్లులలో తయారుకాబడిన నూలు వస్త్రాలు చౌకగా లభించటం వల్ల భారతదేశపు చేనేత పరిశ్రమ బాగా దెబ్బతిన్నది. ఫలితంగా పరిశ్రమలు అంతరించిపోయే పరిస్థితి ఏర్పడింది. బ్రిటిష్ వర్తకులు సరుకులను ప్యాక్ చేసేటందుకు జనపనార గోనెసంచులు కావలసి వచ్చినవి. అందువల్ల బ్రిటిష్ వర్తకులు భారతదేశంలో జనపనారపంటను ప్రోత్సహించారు. ఆహార పదార్థాలను పండిస్తున్న చాలా మంది రైతులు తమ భూములను జనపనార పంటకు వినియోగించనారంభించారు. ఫలితంగా ఆహార పదార్థాల దిగుబడి తగ్గిపోయి దేశం అనేకసార్లు కరువు పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చింది. వలసవాదంవల్ల వలసవాద రాజ్యాల ఆర్థిక పరిస్థితి అభివృద్ధిచెందింది. వలసల ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయి అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. ఇక్కడ మనం ఒక ముఖ్య విషయాన్ని గమనించాల్సి ఉంది. 15వ శతాబ్దంలో లాటిన్ అమెరికాను స్పెయిన్ వారు జయించకముందు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రజల జీవన పరిస్థితులలో పెద్ద హెచ్చు తగ్గులు లేవు. యదార్థంలో యూరోపు ఖండంలోని చాలా ప్రాంతాలలోని ప్రజల జీవన పరిస్థితికన్నా ఆసియా ప్రజల జీవన పరిస్థితులు మెరుగుగా ఉండేవి. అయినప్పటికీ 19వ శతాబ్దంలోనూ, 20వ శతాబ్దారంభంలోనూ రెండు ఖండాల ప్రజల జీవన పరిస్థితులలో విపరీతమైన విభేదాలు వచ్చాయి. ఆసియా ఖండంకన్నాయూరోపు ఖండం బాగా అభివృద్ధి చెందింది. సమానత్వంలేని వ్యాపార పద్ధతిని యూరోపియన్లు బలవంతంగా వలసలలో ప్రవేశపెట్టడమే ఇందుకు ప్రధాన కారణంగా మనం గ్రహించాం. ఈ విధమైన భిన్నత్వాలు 19, 20 శతాబ్దాలలో ఇంకా పెరిగాయి. పారిశ్రామిక విప్లవం తరువాత వలస వాదం కొత్తరూపాన్ని సంతరించుకొంది.

18వ శతాబ్దపు మధ్యకాలం నాటికి స్పెయిన్, పోర్చుగల్, బ్రిటన్, హాలెండ్, ఫ్రాన్సు దేశాలు ప్రధాన వలసవాద రాజ్యాలుగా ఆవిర్భవించాయి. స్పెయిన్ దక్షిణ అమెరికాలో; పోర్చుగల్ ఆఫ్రికా, దక్షిణ అమెరికాలో; బ్రిటన్ వెస్టిండీస్, ఆసియా ఖండంలో; హాలెండు ఆగ్నేయాసియాలో; ఫ్రాన్సు ఆసియా, ఆఫ్రికా ఖండాలలో ప్రధానంగా వలస ప్రాంతాలను ఏర్పాటు చేసుకొన్నాయి. ఈ రాజ్యాలన్నీ ఒకేసారి గాకుండా, వివిధ సమయాలలో వలసలను సంపాదించుకొన్నాయి. అయితే 18వ శతాబ్దపు మధ్యకాలంనాటికి ప్రపంచంలోని ప్రధానమైన పెద్ద భూభాగాలన్నింటినీ యూరోపియన్ రాజ్యాలు తమ ఆధిపత్యంలోకి తెచ్చుకొన్నాయి. ప్రతి ప్రాంతంలోను వలసలు ఒకే రీతితో ఏర్పాటు చేయబడలేదు. వలసవాద రాజ్యాలు వివిధ కాలాలలో, వివిధ స్థాయిలలో శక్తివంతమైన రాజ్యాలుగా ఉండేవి. 16వ శతాబ్దారంభంలో స్పెయిన్, పోర్చుగల్ దేశాలు ప్రధాన వలసవాద

BRAOU

రాజ్యాలుగా ఉన్నవన్న సంగతి మనమిదివరకే తెలుసుకొన్నాం. ఆ తరువాత నౌక నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానంలో సాధించిన అత్యున్నత ప్రగతి ఆధారంగా దూరతీరాలలో ఉన్న ఆసియాఖండ మార్కెట్లకు సముద్ర మార్గాలు ఏర్పరచుకొన్న హాలండ్ ప్రధాన వలసవాద రాజ్యస్థానమాక్రమించింది. 18వ శతాబ్దాంతానికి బ్రిటన్ తక్కిన యూరోపియన్ రాజ్యాలన్నింటినీ అధిగమించి ప్రపంచంలో అతిశక్తివంతమైన రాజ్యంగా అవతరించింది. 18వ శతాబ్దంలో సాధించబడిన పారిశ్రామిక విప్లవం, ఫ్రాన్సుతో జరిపిన ఏడు సంవత్సరాల యుద్ధంలో ఘన విజయం యూరోపు ఖండంలో ఆర్థికంగా, రాజకీయంగా బ్రిటన్ శక్తివంతమైన రాజ్యంగా అవతరించుటకు తోడ్పడ్డాయి. స్పెయిన్‌కు వలసలు ఎక్కువగానే ఉన్నప్పటికీ సముద్రాంతర వర్తకంపైన, ప్రత్యేకంగా బానిస వ్యాపారంపై గల గుత్తాధిపత్యం వలన వలసల నుండి బ్రిటన్ ఎక్కువ ప్రయోజనాలను పొందగలిగింది. 1757 సంవత్సరం నాటికి బ్రిటన్ భారతదేశంపై ఆధిపత్యాన్ని నెలకొల్పుకుంది. ప్లాసీ యుద్ధంలో లభించిన విజయం వల్ల బ్రిటిష్ వారికి బెంగాల్‌పై ఆధిపత్యం లభించిది. ఆ తరువాత అమెరికా స్వాతంత్ర్య ప్రకటన, అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో బ్రిటన్ పొందిన అపజయం కొంతవరకు బ్రిటిష్ వలస ప్రాంతాల విస్తరణకు అవరోధం కలిగించాయి. 18వ శతాబ్దపు మధ్యకాలం నుంచి బ్రిటన్ ఇతర యూరోపియన్ వలస ప్రాంతాలపై కూడా ఆధిపత్యం సంపాదించుటకు ప్రయత్నాలు ప్రారంభించింది. కొత్త, కొత్త ప్రాంతాలలో వలసలుఏర్పాటు చేయటమేగాక, బ్రిటన్, ఇతర వలస రాజ్యాల అధీనంలోని ప్రాంతాలలో ఆధిపత్యం సంపాదించుకుంటూ స్వామ్రాజ్యాన్ని విస్తరించుకోగలిగింది.

### 15.2.2 పారిశ్రామిక దశ

18వ శతాబ్దపు చివరి రోజుల నుండి వలసవాదంలో ప్రధానమైన మార్పులు సంభవించాయి. 1757 సంవత్సరంలో బ్రిటిష్‌వారు బెంగాల్‌ను తమ ఆధిపత్యంలోకి తెచ్చుకున్నాక, అమెరికా స్వాతంత్ర్య యుద్ధం తరువాత భారతదేశం బ్రిటిష్ స్వామ్రాజ్యంలో కీలకమైన స్థానాన్ని ఆక్రమించిది. అప్పటిదాకా నూలు వస్త్రాలు తయారుచేసే బ్రిటిష్ మిల్లులకు అమెరికా నుండి దూది సప్లయి జరిగేది. ఆ తరువాత భారతదేశం బ్రిటిష్ మిల్లులకు దూది సప్లయి చేయనారంభించింది. ఆ రోజుల్లో భారతదేశంలో చాలా సంపన్నమైన చేనేత పరిశ్రమ వర్థిల్లుతుండటంవల్ల వివిధ రకాలైన వట్టు, నూలు, ఉన్ని బట్టలు విరివిగా లభిస్తుండేవి. భారతదేశాన్ని బ్రిటిష్ వారు వలస ప్రాంతంగా మార్చటంతో ముడి సరుకులు బ్రిటన్‌కు నౌకలలో రవాణాకావటం ప్రారంభమైంది. అయితే ఈ వ్యాపారం వల్ల కలిగే లాభాలు వాస్తవమైన ఉత్పత్తిదారులకు చేరకపోయేవి. ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు మధ్య దళారులు పెరిగి అంతరాలు అధికమయ్యాయి. వీరి మధ్య వర్తకుల దళారీలు, వడ్డీ వ్యాపారస్తులు, భూస్వాములు చేరి పైకి కనిపించని విధంగా లాభాలను మింగేవారు. నూలు మిల్లులు ఉత్పత్తిచేసిన బ్రిటిష్ వస్త్రాల అమ్మకం భారతదేశంలో ప్రారంభంకాడంతో స్థానికమైన పరిశ్రమ బాగా నష్టపోయింది. భారతదేశం నుంచి తరలించుకొని వెళ్లిన దూదిని బాగుపరచి నూలు వస్త్రాలను తయారుచేసి తిరిగి భారతదేశ మార్కెట్లలో అమ్మేవారు. మిల్లులు తయారుచేసిన నూలు బట్టలు చౌకగా లభిస్తున్నందువల్ల స్థానికంగా ఉన్న చేనేత వస్త్రాలకు గిరాకి తగ్గింది. ఫలితంగా చేనేత పరిశ్రమకు తీరని నష్టం వాటిల్లి ఉత్పత్తులు బాగా తగ్గిపోయాయి. చేనేత పరిశ్రమ మీద ఆధారపడ్డ వారంతా ఉపాధికోల్పోయి వ్యవసాయ రంగంలో కార్మికులుగా మారిపోయారు.

బ్రిటిష్ ఉత్పత్తిదారుల నుండి ఎదుర్కొన్న అన్యాయపు పోటీవల్ల భారతీయ చేనేత ఉత్పత్తులవారు చేతి పరిశ్రమలవారు బాగా నష్టపోవటంతో ఆర్థిక వ్యవస్థ బలహీనమై పరిశ్రమలన్నీ అంతరించిపోయాయి. 18, 19వ శతాబ్దాలలో భారతదేశంలో వ్యవసాయేతర రంగాలలో పనిచేస్తున్న వారి శాతం 48 నుండి 20కి తగ్గిపోయిందని అంచనా వేయబడింది. ప్రపంచమంతటా వలసవాదపు ప్రభావం ఈ విధంగానే ఉంది. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలు ఇంకా ఎక్కువగా వలస పీడనకు గురి అయ్యాయి. ఈ విషయంలో ఇరవై శతాబ్దపు అనుభవం మరొక విధంగా ఉన్నది. వలసవాదం స్థానంలో స్వామ్రాజ్యవాదం క్రమంగా రాసాగింది.

ఈ విధానంవల్ల యూరోపు ఖండంలో పారిశ్రామిక ఉత్పత్తులు బాగా అభివృద్ధి చెందింది. ఇదే సమయంలో వలస ప్రాంతాలలో ఉత్పత్తి రంగం అభివృద్ధిచెందకుండా ఆటంకపరచబడింది. ఇంతేకాక వలస ప్రాంతాలలో అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిపోయింది. 19వ శతాబ్దం మధ్య కాలంనాటికి వలసవాదం అంతర్జాతీయ శ్రమ విభజనను సాధించింది. కాని ఈ విధానంవల్ల వలస ప్రాంతాలకు ఏట్టి ప్రయోజనాలు కలుగలేదు. వలస రాజ్యాలవారికి ఇష్టమైన ఉత్పత్తులనే వలస ప్రాంతాలు సమకూర్చాయి. అంతర్జాతీయ శ్రమ విభజనతో అభివృద్ధి

BRAOU

చెందిన యూరోపియన్ దేశాలు, వలస ప్రాంతాలకు వ్యావసాయిక ముడిపదార్థాల ఉత్పత్తికి, చౌకగా లభ్యమయ్యే కార్మిక శక్తికొరకు, పారిశ్రామిక దేశాలకు ఖనిజాలను ఎగుమతి చేయుటకు, పారిశ్రామిక ఉత్పత్తులను అమ్ముకోవటానికి స్థానికంగా పోటీలేని మార్కెట్లుగాను వినియోగించుకొన్నాయి. ఫలితంగా వలసలు ప్రాథమిక వస్తువుల సరఫరా కేంద్రాలుగా మారాయి. ఇందుకు ప్రతిగా యూరోపు ఖండంలో వృద్ధిచెందిన పట్టణ ఆర్థిక వ్యవస్థలు పారిశ్రామిక రాజ్యాల ఆవిర్భావానికి ప్రోత్సాహాన్నిచ్చాయి.

అదేకాలంలో కొన్ని పారిశ్రామిక సంస్థలు పోటీపడి ఇతర పారిశ్రామిక సంస్థలను కొనివేసి పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థల రూపాన్ని ఏర్పరచుకొన్నాయి. పారిశ్రామిక రంగంలో పోటీ పరిస్థితులకు తట్టుకోలేని సంస్థలు మూతబడవల్సి వచ్చింది. వీటన్నింటి ఫలితంగా పరిశ్రామిక రంగంలో పెద్ద పారిశ్రామిక వ్యవస్థలు ఆవిర్భవించాయి. కొన్ని పారిశ్రామిక సంస్థలు ఇతర సంస్థలను కొనివేయటంతో సంస్థల పరిమాణం బాగా పెరిగింది. మరికొన్ని పారిశ్రామిక సంస్థలు తమ ఉత్పత్తుల రంగాన్ని విస్తృతపరచటం వల్ల కూడా పెద్ద వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందాయి. ఫలితంగా వ్యాపార సంస్థల పరిమాణం పెరిగి పెట్టుబడిదారీ విధానంలో గుత్తాధిపత్యం స్థానం సంపాదించుకొన్నది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడిదారీ దశ నుండి గుత్త పెట్టుబడిదారీ విధానానికి మార్పు చెందింది. పారిశ్రామిక రంగాన్ని కొద్ది సంఖ్యలో ఉన్న పెద్ద వ్యాపార సంస్థలు ప్రభావ పరచటం ఆరంభమైంది.

### 15.2.3 పారిశ్రామిక మూలధన దశ

19వ శతాబ్దంలో పారిశ్రామికాభివృద్ధికి కావాల్సిన మూలధన విషయంలో బ్యాంకులు కీలకమైన పాత్రను నిర్వహించసాగాయి.

ద్రవ్య పెట్టుబడి వృద్ధి చెందటంలో బ్రిటన్‌లోని చాలా మంది ద్రవ్య పెట్టుబడిదారులు కొత్త ప్రాంతాలలో మూలధనాన్ని పెట్టుబడి పెట్టడానికి సిద్ధమయ్యారు. 19వ శతాబ్దం వరకు బ్రిటన్‌లోని మార్కెట్లు పూర్తిగా వినియోగించుకోబడ్డాయి. ద్రవ్య పెట్టుబడిదారులు కొత్త మార్గాలను అన్వేషించసాగరు. 19వ శతాబ్దం నుండి 20వ శతాబ్దపు తొలి సంవత్సరాలలో బ్రిటిష్ పెట్టుబడిదారుల మూలధనం వలస ప్రాంతాలలో ప్రవేశించటం ఆరంభమైంది. ఫలితంగా బ్రిటిష్ బ్యాంకులు, పెట్టుబడిదారులు, భారతదేశంలో మూలధనం పెట్టుబడి పెట్టనారంభించారు. బ్రిటన్‌లో మూలధనం వినియోగించడం లాభసాటిగా లేకపోయింది. బ్రిటిష్ కార్మికులు ఎక్కువ వేతనాలను అడగటం మొదలుపెట్టారు. బ్రిటిష్ మార్కెట్టు విస్తరించకపోవటంవల్ల పోటీదారులు ఎక్కువయ్యారు. ఈ కారణాలన్నింటివల్ల విజయవంతులైన పెట్టుబడిదారులు వలస ప్రాంతాలలో ద్రవ్యాన్ని వినియోగించనారంభించారు. దీనితో వలస వాదంలో కొత్తశకం ఆరంభమైంది. వస్తువుల ఎగుమతితో వలస సంబంధం కలిగివుండడాన్ని మనమిప్పటికే గ్రహించాం. మూలధనం వలసలకు ఎగుమతి కావడాన్ని సామ్రాజ్యవాదంగా మనం పరిశీలిద్దాం.

సామ్రాజ్యవాద దేశాలు వలసలలో విదేశీ పెట్టుబడులను అనగా మూలధనాన్ని ఎగుమతి చేయడాన్ని ప్రోత్సహించటం సామ్రాజ్యవాద ప్రధాన లక్షణం. 1870వ సంవత్సరంలో బ్రిటన్‌కు చెందిన విదేశీ పెట్టుబడులు (మూలధనం ఎగుమతి) 1000 మిలియన్ల పౌండ్లు ఉండగా, 1913వ సంవత్సరానికి 4000 మిలియన్ల పౌండ్లకు పెరిగింది. ప్రఖ్యాత చరిత్రకారుడు ప్రొఫెసర్ కెయిన్ క్రాస్ అంచనాలలో బ్రిటన్ వలస ప్రాంతాలకు ఎగుమతి చేసిన మూలధనం 2-4 బిలియన్ పౌండ్లు కాగా, ఈ పెట్టుబడులవల్ల 4-2 బిలియన్ పౌండ్లు ఆదాయం సంపాదించుకొంది. అనగా బ్రిటన్ తన పెట్టుబడులకు రెండురెట్ల ఆదాయాన్ని వలసల నుండి సంపాదించుకొంది. గతంలో వలస ప్రాంతాలలో జరిగిన దోపిడీ మూలంగా వచ్చిన సంపదనే వలస ప్రాంతాలలో పెట్టుబడిగా వినియోగించబడింది. వలస ప్రాంతాల ఆర్థిక వ్యవస్థను దోపిడీకి గురిచేసే విధానం అవలంబించుటవల్లనే పెట్టుబడులకు అమితంగా లాభాలు చేకూరాయి. ఇందుకు భారతదేశంలో బ్రిటిష్ పెట్టుబడులను ఉదాహరణగా పరిశీలిద్దాం. బ్రిటిష్ వ్యాపారస్తులు భారతదేశం వచ్చి ఇక్కడి ఉత్పత్తులను చౌకగాకొని, తమ వస్తువులను అధిక ధరలకు అమ్మి తద్వారా లభించిన లాభాలను పెట్టుబడులకు మూలధనంగా వినియోగించారు. ఈ వర్తకులే తమ పెట్టుబడులను, కార్మికుల శ్రమనుదోచే విధంగా భారతీయ పరిశ్రమలో మూలధనంగా వినియోగించారు.

వలస రాజ్యాలనుండి మూలధనం ఎగుమతిచేయటం వల్లనే వలసలలో పారిశ్రామికీకరణ ప్రారంభమైంది.

BRAOU

భారతదేశంలో పరిశ్రమల వృద్ధి 19వ శతాబ్దపు చివరిభాగం నుండి ఆరంభమై 20వ శతాబ్దంలో కూడా కొన సాగింది. అయితే భారతదేశంలో స్థాపించబడిన పరిశ్రమలన్నీ విదేశీ పెట్టుబడిదారులవన్న విషయం మనం గుర్తుంచుకోవాలి. ఈ పరిశ్రమలలో విదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగింపబడి, విదేశీ మార్కెట్లకు అవస రమైన ఉత్పత్తులకే నిర్దేశింపబడ్డాయి. బ్రిటన్‌లో జరిగిన పారిశ్రామికీకరణవల్ల బ్రిటీష్ వారికి లాభం చేకూ రినట్లుగా భారతదేశంలోని పారిశ్రామికీకరణం వల్ల భారతీయులకు లాభం కలుగలేదు. బ్రిటన్‌లోవలె మన దేశంలోని పారిశ్రామిక విప్లవం సంభవించలేదు. మనదేశంలో దేశీయ సాంకేతిక పరిజ్ఞానం ప్రోత్సహించబడ లేదు. బ్రిటిష్ వ్యాపారస్థులకు చౌకగా కార్మిక శక్తి లభింపచేయటమే భారతదేశానికి మిగిలిపోయింది. బ్రిటిష్ కార్మికులకు చెల్లించిన వేతనంకన్నా తక్కువ వేతనం భారతీయ కార్మికులకు చెల్లింపబడుతుండేది. భారతదే శంలో ముడి పదార్థాలు కూడా చౌకగా లభిస్తుండేవి. ఈ విధంగా లభ్యమైన లాభాలన్నింటినీ, భారతీయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చెందనీయకుండా వ్యాపారస్తులు బ్రిటన్ చేరవేసుకున్నారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) వ్యాపారవాదం వలసల ఆక్రమణలకుఎలా దోహదం చేశాయో వివరించండి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

(2) 'చెరకు ద్వీపాలు, అరటి రిపబ్లిక్కులు' అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 15.3 సామ్రాజ్యవాదం: ప్రపంచ పునర్విభజనకు ప్రయత్నాలు

బ్రిటన్ వలస ప్రాంతాలకు మూలధనాన్ని ఎగుమతిచేస్తున్న విధానాన్ని ఇతర యూరోపియన్ పెట్టుబ డిదారీ రాజ్యాలు కూడా తమ వలసలలో అనుకరించాయి. కొత్తగా పారిశ్రామిక దేశాలుగా ఆవిర్భవించిన జర్మనీ, జపానులు వలస ప్రాంతాలవల్ల లభ్యమయ్యే లాభాలను బాగా అవగాహన చేసుకొన్నాయి. జర్మనీ, జపాను దేశా లకు పాత వలస వాదంలో భాగస్వామ్యం లేదు. 15 17శతాబ్దాలలో జర్మనీ, జపాను దేశాలు ప్రధానమైన

BRAOU

వలస రాజ్యాలు కావు. కాని 19వ శతాబ్దపు చివరి భాగంలో అవి బ్రిటన్, ఫ్రాన్సులతో పోటీ చేయాలంటే తమకు కూడా వలస ప్రాంతాలు ఉండాలన్న విషయాన్ని బాగా తెలుసుకున్నాయి. అవి కూడా వలస ప్రాంతాల ఏర్పాటుకు పోటీపడ్డాయి. ఫలితంగా యూరోపియన్ రాజ్యాలు, జపాను ప్రపంచంలో స్వేచ్ఛగా మనుగడ సాగిస్తున్న భౌగోళిక ప్రాంతాలను తమ అధిపత్యంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించాయి. 20వ శతాబ్దారంభం నాటికి యూరోపియయన్ రాజ్యాలు, జపాను ప్రపంచాన్నంతటినీ తమ మధ్య విభజించుకున్నాయి. ఆగ్నేయాసియా నుండి, లాటిన్ అమెరికా వరకు గల విశాల ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని భూభాగాలన్నీ వలస ఆధిపత్యంలోకి తేబడ్డాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ఉపయోగింపబడని అపార సహజసంపద అమితంగా ఉన్నప్పటికీ, దక్షిణ అమెరికా, చైనాలలో వలస ప్రయోజనాలను పొందటానికి తాపత్రయపడింది. 19వ శతాబ్దపు చివరలో వలస సంస్థాపనను ప్రారంభించిన జపాను కొరియా, చైనా, ఆగ్నేయాసియా రాజ్యాలలో వలసలను ఏర్పాటు చేసుకొంది.

సోవియట్ రష్యా నాయకుడు లెనిన్ సామ్రాజ్యవాదాన్ని సవివరంగా విశ్లేషించాడు. ఆయన పెట్టుబడిదారీ విధాన ఫలితమే సామ్రాజ్యవాదమని వివరించాడు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ రాజ్యాల మధ్య ప్రపంచం విభాగించబడటంతో సామ్రాజ్యవాదం ఆగదు. వలసలు ఎక్కువగా ఏర్పాటు చేసుకోవాలని ఆరాటపడుతున్న రాజ్యాల మధ్య పునర్విభజన కొరకు ప్రయత్నాలు కూడా జరుగుతాయి. ప్రపంచంలో లభ్యమయ్యే వలస ప్రాంతాలన్నింటి ఆక్రమణ జరిగాక, వలస ప్రాంతాల ఏర్పాటులో ఆలస్యంగా ప్రవేశించిన జర్మనీలాంటి దేశం తనకు కూడా భాగం కావాలని కోరుకుంది. జర్మనీ రాజకీయంగా, ఆర్థికంగా, సైనికంగా వృద్ధి చెంది బ్రిటన్‌నుకూడాఅధిగమించింది. బ్రిటిష్ వలస ప్రాంతాలను జయించటానికి ప్రయత్నిస్తుందని లెనిన్ వ్యాఖ్యానించాడు. ప్రపంచంలో వలసల పునర్విభజన కోసం పోరాటం ఒక నాటితో ఆగిపోయేదికాదు. సామ్రాజ్యవాద దేశాలు ఎప్పుడునూ యుద్ధం చేస్తూనే ఉంటాయి.

పైన వివరించిన విధంగా వ్యాఖ్యానిస్తూ లెనిన్ మొదటి ప్రపంచ యుద్ధాన్ని సామ్రాజ్యవాద దేశాల మధ్య జరిగిన యుద్ధంగా వర్ణించాడు. ప్రపంచాన్ని తమ మధ్య పునర్విభజించుటకు సామ్రాజ్యవాద దేశాలు ప్రారంభించిన యుద్ధమే మొదటి ప్రపంచ యుద్ధం. బ్రిటన్‌కంటే ఆలస్యంగా పారిశ్రామికీకరణ జరిగిన జర్మనీ, జపాను దేశాలు ఆర్థికంగా బలహీనంగా ఉండి వలస ప్రాంతాలను సంపాదించుకొన్న యూరోపియన్ రాజ్యాలను ఎదిరించ ప్రారంభించాయి. రెండవ ప్రపంచ యుద్ధం కూడా సామ్రాజ్యవాద దేశాల మధ్య జరిగిన యుద్ధమే. 16వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం మధ్యదాకా సాగిన వలసవాదంతో యూరోపియన్ రాజ్యాలు ప్రపంచాన్ని వలస ప్రాంతాలుగా మార్చివేశాయి. 19వ శతాబ్దపు మధ్యభాగం నుండి 20వ శతాబ్దంలోకి కొనసాగిన సామ్రాజ్యవాదంలో అభివృద్ధి చెందిన దేశాలు కొత్త మార్కెట్ల కొరకూ, చౌకగా లభించే కార్మిక శక్తికొరకూ, పెట్టుబడులకు అవకాశాల కొరకు చేసే నిత్య అన్వేషణలో ప్రపంచ పునర్విభజన ఇమిడి ఉంది.

BRAOU

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) సామ్రాజ్యవాదం అంటే ఏమిటి?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 15.4 సామ్రాజ్యవాదం క్షీణత

వలసవాదం, సామ్రాజ్యవాదం ఇతర రూపాలను కూడా ధరిస్తాయి. మనం ఇంతవరకు ఆర్థిక విషయాలకే ప్రాముఖ్యం ఇచ్చాం. వస్తువులు, పెట్టుబడుల ఎగుమతులు, చౌక కార్మిక శక్తి, లాభాలు మొదలైన విషయాలనే చర్చించాం. కాని వలసవాద, సామ్రాజ్యవాద రాజ్యాలు మూడవ ప్రపంచ ప్రజల మనోభావాలపై, సంస్కృతులపై, జీవన విధానాలపై ప్రబలమైన ప్రభావాన్ని కలుగజేశాయి. జాతి విచకణా విధానం వలసవాదపు ప్రధాన ఆయుధం. ఆఫ్రికాకు చెందిన నల్లవారు, ఆసియా ఖండపు గోధుమ రంగువారు, చైనా పసుపు రంగువారు తెల్లవారికంటే తక్కువ వారన్న అపవాదును యూరోపియన్లు ప్రచారం చేశారు. తెల్లవారు ఈనాటికీ దక్షిణాఫ్రికాలో వర్ణ విచక్షతను పాటిస్తూనే ఉన్నారు. దక్షిణాఫ్రికాలో తెల్లవారు ప్రథమ శ్రేణి పౌరులుగాను, నల్లవారు ద్వితీయ శ్రేణి పౌరులుగాను పరిగణింపబడుతున్నారు. తమ ప్రయోజనాలకు విఘాతము కలిగినప్పుడు సామ్రాజ్యవాద దేశాలు మూడవ ప్రపంచ రాజ్యాలలో సైనిక జోక్యం చేసుకోవడం కొత్త విషయంకాదు. సామ్రాజ్యవాదమే మరొక ప్రపంచ యుద్ధానికి కూడా కారణం కావచ్చు. మూడవ ప్రపంచ రాజ్యాలలో ప్రజల జాగృతి, విమోచనోద్యమాలు సామ్రాజ్యవాదాన్ని అడ్డుకోగలవు. రానున్న దశాబ్దాలలో మూడు ప్రపంచ రాజ్యాలు తమ స్వాతంత్ర్యతను పటిష్టం చేసుకొని, స్వతంత్ర దేశాలుగా మనుగడ సాగించే ఆశయాన్ని ప్రకటిస్తాయి. ప్రజల జీవన పరిస్థితులు మెరుగుదలకు తమకు అనుకూలమైన వ్యూహాన్ని రచించుకుంటాయి. ఈ విధానంవల్ల సామ్రాజ్యవాదం ప్రధాన మార్పులకు గురై, ప్రపంచ వ్యాప్తంగా దాని ప్రభావం క్షీణిస్తుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) సామ్రాజ్య వాదాన్ని అడ్డుకోగల ఒకే ఒక అంశం ఏది?

(అ) విమోచనోద్యమాలు, ప్రజల జాగృతి

(ఆ) పెట్టుబడి ధారీ విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా

(ఇ) వలసవాదం ద్వారా

BRAOU

## అభ్యాసం 15.5 సారాంశం

వలసవాదం 'వలస' అనే పదం నుండి ఉత్పన్నమైంది. స్థానిక ప్రజలున్న ప్రాంతాలను, మరొక దేశానికి చెందిన వారు జయించి, స్వాధీన పరచుకొని, పాలించడాన్ని వలసగా పేర్కొనవచ్చు. ఈ వలసవాదం ప్రధానంగా 15వ శతాబ్దం నుండి ప్రారంభమైంది. విదేశీ ప్రాంతాలను ఆక్రమించుకోవటం, ఆర్థిక, సాంస్కృతిక పెత్తనం సాగిస్తూ, వారి ప్రయోజనాలకు విరుద్ధంగా వలస వాద రాజ్యాల ప్రయోజనాల సంప్రాప్తికి ఆర్థిక దోపిడిని సాగించటం వలసవాదపు ప్రధాన లక్షణాలు.

నౌకాయాన సాంకేతిక పరిజ్ఞానం వలసవాద ఆవిర్భావానికి దారితీసింది. సముద్ర సంబంధ దేశాలు యాత్రలను ప్రోత్సహించి కొత్త ప్రదేశాలు కనుక్కోవడంలో బాగా సహాయపడ్డాయి. స్పెయిన్, పోర్చుగల్, ఇంగ్లాండ్, హాలండ్, ఫ్రాన్స్ వలసవాద దేశాలలో కొన్ని. ఆదిలో ఉష్ణ దేశాల ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, ఆభరణాలు, వలసలు ఏర్పర్చుకోవటం మొదలైంది. ఇది వాణిజ్య పెట్టుబడిదారీ వర్గమనే కొత్త వర్గానికి దారితీసింది. వర్తకుల వాణిజ్య వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవటం వలసవాదం మరొక లక్షణం.

ద్రవ్య పెట్టుబడి వృద్ధి చెందటంలో ద్రవ్య పెట్టుబడిదారులు కొత్త ప్రాంతాలలో మూలధనాన్ని పెట్టుబడి పెట్టడానికి సిద్ధమయ్యారు. మూలధనం స్వంత దేశాలలో వినియోగించటం లాభసాటిగా లేకపోయింది. మూలధనం వలసలకు ఎగుమతి కావడాన్ని సామ్రాజ్య వాదంగా పేర్కొంటాం. సామ్రాజ్యవాద దేశాలు వలసలలో విదేశీ పెట్టుబడులను అనగా మూలధనాన్ని ఎగుమతి చేయడాన్ని ప్రోత్సహించటం సామ్రాజ్యవాద ప్రధాన

లక్షణం. వలస రాజ్యాల నుండి మూలధనం ఎగుమతి చేయటం వల్లనే వలసలలో పారిశ్రామికీకరణం ప్రారంభమైంది. ఈ పరిశ్రమలో విదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగింపబడి, విదేశీ మార్కెట్లకు అవసరమైన ఉత్పత్తులకే నిర్దేశింపబడ్డాయి. వలసలుండుట వలన కలిగే ప్రయోజనాలు గ్రహించిన ఇతర దేశాలు వలసల కోసం పరుగులు పెట్టడం ఆరంభించి, ఎక్కడ ఖాళీ ప్రదేశం దొరికితే అక్కడ ఆక్రమించుకోవటం ప్రారంభించారు. వలసవాదం, సామ్రాజ్యవాదం మూడవ ప్రపంచ ప్రజల మనోభావాలపై, సంస్కృతులపై, జీవన విధానాలపై ప్రబలమైన ప్రభావాన్ని కలుగజేశాయి.

## 15.6 మీ అవగాహనను పరీక్షించుకోండి: జవాబులు

అభ్యాసం 1

(1) వలసవాద ముఖ్య లక్షణాలు:

(అ) ఇతరుల భూమిని ఆక్రమించుకొనుట,

(ఆ) స్థానిక ప్రజలపై పెత్తనం చెలాయించుట.

(ఇ) వలసవాద దేశం ప్రయోజనానికి స్థానిక ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయుట, వారి ఆస్తులను కొల్లగొట్టుట.

అభ్యాసం - 2

(1) జవాబునకై 15.2.1 చదవండి.

(2) వెస్ట్ ఇండీస్ మరియు లాటిన్ అమెరికా ఒకే పంటను పండించమని ఒత్తిడి చేయబడ్డవి. అనగా తమ జీవనాధారానికి ఒకే ఒక పంటపై ఆధారపడుట. ఈ రకమైన వ్యవసాయాన్ని 'అరటి రిపబ్లిక్'లని, 'చక్కెర దీవులని' అంటారు.

BRAOU

అభ్యాసం 3

(1) ఒక దేశం మరొక దేశాన్ని జయించి, ఆక్రమించుకొని, రాజకీయంగా అణచివేసి, ఆర్థికంగా దోచుకొనే విధానాన్ని సామ్రాజ్య వాదమంటారు.

అభ్యాసం 4

(1) (అ)

## 15.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. వ్యాపార దశలోని వలస విధానం అభివృద్ధి చెందటాన్ని వర్ణించండి.
2. పారిశ్రామిక దశలోని వలసవాద లక్షణాలను, వలసలపై పారిశ్రామికీకరణ ప్రభావాన్ని చర్చించండి.
3. వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి మధ్యగల వ్యత్యాసాన్ని వివరించండి.
4. ఆర్థిక పెట్టుబడి అంటే ఏమిటి? సామ్రాజ్యవాదానికి అది ఎలా దోహదం చేసింది.

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. వలసవాద లక్షణాలు
2. వ్యాపార వాదానికి ప్రాతిపదికలు
3. వలసవాదం అంటే ఏమిటి?
4. వ్యాపారవాదం అర్థం వివరించండి.

- ఆచార్య సంజయ్ బారు.

# భాగం-16: ప్రజాస్వామిక సామ్యవాదం

విషయ క్రమం


16.0 ఉద్దేశాలు

16.1 పరిచయం

16.2 పెట్టుబడిదారీ విధానంలోని లోపాలు

16.3 ప్రజాస్వామిక సామ్యవాదం

16.3.1 కొన్ని నిర్వచనాలు

16.3.2 ప్రధాన లక్షణాలు

16.3.3 పద్ధతి

16.4 ప్రజాస్వామిక సామ్యవాదానికి వ్యతిరేక వాదనలు

16.5 భారతదేశంలో ప్రజాస్వామిక సామ్యవాదం

16.6 సారాంశం

16.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

16.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 16.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు ఈ కింది అంశాలు వివరించగలుగుతారు.

- ప్రజాస్వామిక సామ్యవాదం పుట్టుక, పరిణామం.
- ప్రజాస్వామిక సామ్యవాదం ముఖ్య లక్షణాలు.

## 16.1 పరిచయం

19వ శతాబ్దపు ఉత్తరార్థ భాగంలో ప్రజాస్వామిక సామ్యవాదం ఆవిర్భవించింది. పారిశ్రామిక విప్లవ ఫలితాలు ప్రజాస్వామిక సామ్యవాదానికి ప్రధాన కారణాలు. ఈ దశలోనే రాజ్యం గురించిన భావాలలో మార్పులు రావటం ఆరంభమైంది. వ్యక్తివాదంపై ఎక్కువగా ఆధారపడిన స్వేచ్ఛావాదం (Laisez faire) యూరోపియన్ సమాజాలలో సంభవిస్తున్న సామాజిక ఆర్థిక మార్పులకు అనుగుణంగా ఉండలేకపోయింది. ఈ సందర్భంలో సామ్యవాదం, సమిష్టివాదం, వృత్తి సంఘ సామ్యవాదం, ఫేబియనిజం లాంటి సిద్ధాంతాలు ఆవిర్భవించి, రాజ్యా కార్యక్రమాలలో సంక్షేమ కార్యక్రమాల ప్రాముఖ్యతను పెంచాయి. అందువల్లనే ప్రజాస్వామిక సామ్యవాదం ఉదారవాదానికీ, కమ్యూనిజంకూ మధ్యే మార్గంగా భావించబడిందని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు, సామాజిక బహుత్వ స్వభావాలు గల పాశ్చాత్యదేశాల ప్రజాస్వామ్య సిద్ధాంతపు పరిధిలోనే సామ్యవాదం సాధించవచ్చని ప్రజాస్వామిక సామ్యవాదం నమ్ముతుంది. ఫలితంగా రాజ్య వ్యవహారాలలో, సంక్షేమ కార్యక్రమాల్లో గుణాత్మకమైన మార్పులు వచ్చాయి. పారిశ్రామిక విప్లవం తరువాత ఏర్పడిన పరిస్థితులలో నూతనంగా ఆవిర్భవించిన సామాజిక, ఆర్థిక శక్తులు రాజ్యాస్వభావాన్నీ, పాత్రనూ మార్చివేశాయి.

సామ్యవాదం చాలా పురాతనమైన సిద్ధాంతమని, ప్లేటో వ్రాసిన "రిపబ్లిక్" గ్రంథంలో అది వివరించబడి ఉందని అలెగ్జాండర్ గ్రే వివరించాడు. ప్లేటో గ్రంథంలో ఆస్తిపాస్తులులేని పాలకవర్గం గురించి వివరించబడి ఉంది. యజమానులకు ఆస్తిలేక పోయినట్లయితే వారు సమాజ శ్రేయస్సుకు పాటుపడతారని భావించబడింది.

ప్లేటో "కమ్యూనిజం" సైద్ధాంతికపరమైనదేగాని ఆచరణ సాధ్యంకాదన్న విషయం మనం గుర్తించాలి. ప్లేటో కమ్యూనిజం సమాజంలోని సభ్యులందరికీ వర్తించకుండా కేవలం పాలకవర్గానికి మాత్రమే నిర్దేశించబడింది. మధ్యయుగాల కాలంలో సంపన్నతకూ, వడ్డీ వ్యాపారానికి, వాణిజ్య వ్యవహారాలకూ సర్వత్రా విముఖత వెల్లడి అయింది. సామ్యవాదంలో సామాజిక అసమానతపట్ల వ్యతిరేకత ఉంది. సామాజిక అసమానతలకు వ్యతిరేకత వెల్లడించకుండా ఏ ఉద్యమంకూడా సామ్యవాద ఉద్యమం కాజాలదు. సామాజిక అసమానతలపట్ల వ్యతిరేకత పాశ్చాత్య నాగరికత ఆవిర్భవించిన నాటినుంచి ఉంటున్నది. గ్రీకు, క్రైస్తవ తత్త్వవిచారం, సంపన్నత మంచి జీవనానికి ప్రాతిపదికలపై థామస్‌మోర్ ఆదర్శ సమాజ నిర్మాణాన్ని "యుటోపియా" గ్రంథంలో చిత్రించాడు. చరిత్రలో చాలా కాలంనుంచి సామ్యవాదం ఏదో ఒక రకమైన రూపంలో ఉంటూనే ఉంది.

ఆధునిక కాలంలో హేతువాద ఆలోచనలు రేకెత్తిన నాటినుంచి సామ్యవాదం నూతన రూపందాల్చింది. సంపద ఉత్పత్తికి తోడ్పడుతున్న శ్రామికులపై జరుగుతున్న దోపిడికీ వ్యతిరేకంగా, సామాజిక ఆర్థిక న్యాయం చేకూర్చటానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అనేక అవలక్షణాలున్న పారిశ్రామిక విప్లవం సామ్యవాద తత్త్వవేత్తలలో విప్లవ బీజాలను నాటింది. బ్రిటిష్ పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి మేధా విప్లవం రెండూ కలిసి సామ్యవాద ఆలోచనలకు పునాదులను వేశాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

(1) కింద సూచించిన వాటిలో ఏది సరైనది కాదో గుర్తించండి.

(అ) ప్రజాస్వామిక సామ్యవాదం ఉదారవాదానికి, కమ్యూనిజానికి మధ్యేయ మార్గం.

(ఆ) ప్లాటో వివరించిన 'కమ్యూనిజం' అనే భావన సమాజంలోని అందరికీ వర్తిస్తుంది.

(ఇ) బ్రిటన్‌లోని పారిశ్రామిక విప్లవం, ఫ్రాన్సులోని వైజ్ఞానిక విప్లవం రెండూ సామ్యవాద ఆలోచనా ధోరణి ఆవిర్భావానికి దోహదంచేశాయి.

BRAOU

## 16.2 పెట్టుబడిదారీ విధానంలోని లోపాలు

స్వేచ్ఛావాదం (Laissez faire) వల్ల పారిశ్రామిక దేశాలలో కార్మికులు అనేక కష్టనష్టాలకు గురిఅయ్యారు. స్వేచ్ఛావాద సైద్ధాంతికులు పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానాన్ని అంతంలేని సంపన్నత పెరిగే దశగా తలచారు. పెట్టుబడిదారీ విధానంవల్ల ఏర్పడ్డ సంక్లిష్ట ఆర్థిక పరిస్థితులను వ్యక్తివాదం పరిష్కరించలేకపోయింది. పోటీల స్వేచ్ఛ ఉన్నందువల్ల గుత్తాధిపత్యం వృద్ధిచెందింది. గుత్తాధిపత్యాలు చిన్నతరహా పారిశ్రామికులకు, వాడకందార్లకు పీడగా పరిణమించాయి. నియంత్రణలేని పెట్టుబడిదారీ విధానం ప్రజాశ్రేయస్సుకు ప్రమాదకారిగా పరిణమించింది. ఎక్కువ లాభాలకొరకు ప్రజాశ్రేయస్సు బలిపశువుగా తయారైంది. ప్రణాళికా బద్ధతలేని ఉత్పత్తివల్ల ఆదాయాలలోనూ, నిరుద్యోగస్థాయిలోనూ స్థిరత్వం లోపించసాగింది. సమాన విభజనలేని సంపదవల్ల ఆదాయాలలో భేదాలు అపారంగా పెరిగి; సమాజాలలో ఉద్రిక్తతలకు దారితీశాయి. దారిద్ర్యం ఎక్కువ అవటంవల్ల ఉన్నవారికీ లేనివారికీ మధ్య అవిశ్వాసం అధికం కాసాగింది. ఫలితంగా కార్మికులు సమ్మెలు చేయటం, యజమానులు లాకౌటు ప్రకటించటం ఆనవాయితీ అయింది. ఫలితంగా పారిశ్రామిక సమాజాలలో సామాజిక వైరుధ్యాలు పెరిగి బహిరంగ సంఘర్షణలకు దారితీశాయి. ఈ విధమైన పరిస్థితులలో ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థపై నియంత్రణను అమలుచేయలేకపోతే, ధనిక వర్గాన్నే సమర్థించినట్టుగా భావించాల్సి ఉంటుందని పలువురు మేధావులు అభిప్రాయపడ్డారు. అట్టి పరిస్థితులలో సామాజిక ఐక్యతకు ప్రాతిపదిక ఉండదు.

19వ శతాబ్దపు ఆరంభ సంవత్సరాలలోనే సామ్యవాదం అన్న పదం వాడటం ప్రారంభమైంది. పెట్టుబడిదారీ వర్గానికి చెందిన జ్ఞానశీలి, పరోపకారీ అయిన రాబర్టు ఓవెన్ 'సోషలిజం,' 'సోషలిస్టు' అనే పదాలను మొదటిసారిగా వాడాడు. ఆయనతో పాటుగా సర్‌థామస్ మోర్, సెయింట్ సైమన్, ఛార్లెస్ ఫోరియర్, ఆర్.హెచ్.టానీ, జి.డి.హెచ్.కోల్, క్లెమెంట్ అట్లీ ఆధునిక ప్రజాస్వామిక స్వామ్యవాదానికీ నాయకులుగా పరిగణింపబడుతున్నారు.

పారిశ్రామిక విప్లవం మొదట సంభవించిన బ్రిటన్‌లో స్వామ్యవాద భావన ఒక రూపందాల్చుకొన్నది. ఉదారవాద రాజకీయ సంస్థలకు బ్రిటన్‌లో మంచి ప్రోత్సాహం లభించింది. చాలాకాలం బానిస వ్యాపారం సాగించిన బ్రిటన్‌లో ప్రజాస్వామిక సామ్యవాదం ఆవిర్భవించటం విచిత్రమైన విషయం. బ్రిటీష్ పెట్టుబడిదా రుడైన రాబర్టు ఓవెన్ ప్రజాస్వామిక సామ్యవాద భావానికి సృష్టికర్తకావడం మరొక విచిత్రమైన విషయం.

స్వేచ్ఛావాద సిద్ధాంతంపై చెలరేగిన విపరీత విమర్శల ప్రభావంవల్ల, ప్రభుత్వమే ప్రజల జీవన పరి స్థితులు మెరుగుపరచుటకు, సమాజంలో సామాజిక, ఆర్థిక న్యాయాన్ని స్థాపించుటకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చింది. 1929లో తలెత్తిన ఆర్థిక సంక్షోభంవల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలన్నీ తల క్రిందులయ్యాయి. నియంత్రణలు లేని పెట్టుబడిదారీ విధానంవల్ల కలిగే నష్టాలను ప్రభుత్వాలు తెలుసుకోవటం ప్రారంభించాయి. ఆర్థిక పునరావాసానికి ప్రభుత్వాలు నిర్దయాత్మకమైన చర్యలను ప్రారంభించాయి. ప్రభుత్వ జోక్యం, ప్రభుత్వ నియంత్రణ గత్యంతరంలేని విషయాలయ్యాయి. ఉత్పత్తిదారుల, శ్రామికుల, వాడకందార్ల ప్రయోజనాలను కాపాడటంలో స్వేచ్ఛావాదం విఫలమైనందు వల్లనే ఆధునిక సామ్యవాదం లేక ప్రజాస్వామిక స్వామ్యవాదం ఆవిర్భవించింది.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

---

(1) పెట్టుబడిదారీ వ్యవస్థలోని లోపాలను జాబితా వేయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

BRAOU

## 16.3 ప్రజాస్వామిక సామ్యవాదం

సామ్యవాద మనగా ఏమిటో మనం ముందు తెలుసుకుందాం. విభిన్న నిర్వచనాలు ప్రశస్తిలో ఉన్నందు వల్ల సామ్యవాదం బహుముఖమైన సిద్ధాంతంగా భావించవచ్చు. "సామ్యవాదం ఒక టోపీవంటిది. ఎవరుపడితే వారు ధరించటంతో అది దాని అసలు రూపం కోల్పోయింది" అని సి.ఇ.యం.జోడ్ ఉన్నమాట ఉన్నట్లు చెప్పాడు. సామ్యవాదాన్ని వ్యాఖ్యానించిన ప్రతి రచయిత తలా ఒక రకంగా నిర్వచించారు. ప్రతి రచయితా సామ్యవాదపు ఒకానొక లక్షణాన్ని వివరించ ప్రయత్నించారు. లాభాలు పంచుకునే కార్మికులు, యజమానుల సంబంధాల దగ్గరనుంచి వ్యక్తి శ్రేయస్సుకు రాజ్యమే పాటుపడాలన్న దృక్పథం వరకు భిన్నమైన ఆదర్శాలను వ్యక్తీకరించడం జరిగింది. వివిధ నిర్వచనాలను పరిశీలించినప్పుడు సిద్ధాంతాల నిర్దిష్టత లోపించినట్లుగా కన్పిస్తుంది.

### 16.3.1 కొన్ని నిర్వచనాలు

**(A)** ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికాలో ఈ విధంగా నిర్వచింపబడింది. "కేంద్రీయ ప్రజాస్వామ్య ప్రభుత్వంచే ఇప్పుడున్న దానికంటే మేలుగా సంపద ఉత్పత్తినీ, పంపకాన్ని సాధించటమే సామ్యవాదమంటారు."

(B) "సామ్యవాదంలో నాల్గు విషయాలు అంతర్లీనంగా ఉన్నాయి. అవి వర్గ విభేదాలు లేకుండా ఉండే సర్వమానవ సౌభ్రాతృత్వం; బీద, ధనిక భేదాలు ఎక్కువగా లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండగల్గిన సామాజిక వ్యవస్థ; ఉత్పత్తి సాధనాలమీద సాముదాయక యజమాన్యం; శక్తికొలది ఒకరికొకరు సహాయపడగల పౌర విధులు" అని జి.డి.హెచ్.కోల్ వ్యాఖ్యానించాడు.

(C) సామాజిక శాస్త్రాల ఎన్‌సైక్లోపీడియాలో ఈ విధంగా నిర్వచింపబడింది. "వ్యక్తివాదానికి వ్యతిరేకమైనది సామ్యవాదం. సామాజికాభివృద్ధి భావననూ ప్రజాసంక్షేమ సిద్ధాంతాన్నీ, ఊహా స్వర్గ వ్యవస్థనూ నిర్దేశించుటకు విస్తృతంగా సామ్యవాదపదం వాడబడుతున్నది".

పైనిర్వచనాలను విశ్లేషిస్తే వ్యక్తివాదానికి విరుద్ధమైనదే సామ్యవాదమని తెలుస్తున్నది. ఉత్పత్తి సాధనాల మీద సమాజ నియంత్రణ లేక ప్రభుత్వ నియంత్రణ ఉండాలని నిర్దేశిస్తున్నాయి. నియంత్రణలేని ప్రైవేటు పెట్టుబడిదారీ విధానంలో కంటే, ప్రభుత్వ నియంత్రణలోనే వ్యక్తిగత స్వేచ్ఛకు ఎక్కువ అవకాశాలుంటాయని సామ్యవాద తత్త్వవేత్తలు వాదిస్తుంటారు. వారు ప్రభుత్వ కార్యక్రమాల విస్తరణను కోరుతుంటారు. ఆర్థిక వ్యవస్థలపైననే గాక, వివిధ ఆర్థిక వర్గాలు, కార్పొరేషన్లు, కార్మిక సంఘాలు, సహకార సంస్థలపైగూడా ప్రభుత్వ నియంత్రణ ఉండాలంటారు.

### 16.3.2 ముఖ్య లక్షణాలు

(1) వ్యక్తుల సామాజిక జీవనంపై ప్రజాస్వామిక సామ్యవాదం ఎక్కువ ఆసక్తిని కనబరుస్తుంది. వ్యక్తిగతమైన ప్రయోజనాలకన్నా సామాజిక ప్రయోజనాలకే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తుంది. సమాజం ద్వారా మాత్రమే వ్యక్తి అత్యున్నతమైన స్వేచ్ఛనూ, అభివృద్ధినీ సాధించగలడు. ఉత్పత్తి రంగం సమాజానికి అవసరమైన ఉత్పత్తులనే సాధిస్తుంది. సామ్యవాద రాజ్యంలో లాభార్జనలకన్నా, సమాజ శ్రేయస్సుకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

(2) లాభార్జన ప్రాతిపదికగా ఉన్న పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించటమే ప్రజాస్వామిక సామ్యవాదపు ప్రధాన లక్ష్యం. పెట్టుబడిదారీ విధానంవల్ల ఉన్నవారికీ, లేనివారికీ మధ్య అగాధం బాగా పెరిగింది. ఈ విధానంలో అన్యాయానికీ, వ్యర్థంకావడానికీ ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. సమాజపు అవసరాలతో నిమిత్తం లేకుండా ఉత్పత్తి సాధించబడుతున్నది. అందువల్ల సమాజ అవసరాల దృష్ట్యా ఉత్పత్తి సామాజిక న్యాయం దృష్ట్యా పంపకాన్నీ సామ్యవాదం వ్యవస్థీకరిస్తుంది.

(3) సమాజ వ్యతిరేకమైన పోటీ రూపాలను అంతంచేయటానికి ప్రజాస్వామిక సామ్యవాదం కృషిచేస్తుంది. పెట్టుబడిదారీ విధానంలోని పోటీలు, మితిమీరిన ఖర్చులకు, దుర్వ్యయానికి దారితీస్తాయి. ఆదాయాలలో అధిక భేదాలుండటంవల్ల ధనిక, బీద వర్గాలమధ్య న్యాయమైన బేరం ఉండదు. ప్రజాస్వామిక సామ్యవాదం పోటీని తొలగించి, దాని స్థానంలో సహకారాన్ని పెంపొందిస్తుంది.

(4) ఆర్థిక సమానత్వ సాధన ప్రజాస్వామిక సామ్యవాదపు పవిత్ర ఆశయం. పెట్టుబడిదారీవిధానంవల్ల సంపద కేంద్రీకరింపబడుతుంది. అది శ్రామికులకు శ్రేయోదాయకమైన విషయంకాదు. ధనిక, బీద వర్గాల మధ్యగల భేదాన్ని తగ్గించటానికి ప్రజాస్వామిక సామ్యవాదం ఆస్తుల విభజన చేపడుతుంది.

(5) ఉత్పత్తి సాధనాలమీద సామాజిక నియంత్రణ నెలకొల్పటం ప్రజాస్వామిక సామ్యవాదపు ముఖ్య ఉద్దేశం. ప్రైవేటు సంస్థలను జాతీయం చేయటంద్వారా దోపిడీని అరికడుతుంది. ప్రైవేటు వ్యవస్థల స్థానంలో సమాజ శ్రేయస్సుకు సమిష్టి యాజమాన్యం, నియంత్రణ నెలకొల్పుతుంది. ప్రధానమైన ఉత్పత్తి అంశాలన్నీ ప్రభుత్వాధికారంకింద ఉంటాయి. భూమి తదితరమైన ఉత్పత్తి సాధనాలు వ్యక్తి శ్రేయస్సుకుకాక, సమిష్టి ప్రజా సంక్షేమానికి ఉపయోగపడాలన్నదే సామ్యవాదం ప్రధాన లక్ష్యం.

### 16.3.3 పద్ధతి

మార్క్సిస్టు సిద్ధాంతానికి భిన్నంగా ప్రజాస్వామిక సామ్యవాదులు పరిణామాత్మక పద్ధతిద్వారా సామ్యవాదం సాధించవచ్చని నమ్ముతారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పద్ధతులు సామ్యవాద సాధనకు తోడ్పడతాయని వారి విశ్వాసం. సమాజం మారుతుంటుందని, సంస్కరణల ద్వారా మార్పును సాధించవచ్చనే వీరి భావన.

BRAOU

రాజ్యంలేకుండా చేయడంకంటే సామాజిక మార్పులకు రాజ్యాంగమును ఉపయోగించవచ్చునని వాదిస్తారు. ప్రజాస్వామిక సామ్యవాదులు మార్క్సిస్టుల తీవ్రవాద పద్ధతులకు వ్యతిరేకమైన పంథాను అనుసరిస్తుంటారన్న సంగతి విదితమౌతున్నది.

ప్రజాస్వామిక సామ్యవాదులు రాజ్యాన్ని పీడనకు ఉపయోగపడే సాధనంగా భావించటంలేదు. వారి దృష్టిలో రాజ్యం ప్రజల ప్రతినిధి, ప్రజల ధర్మకర్త, సర్వసమగ్రంగా ఉండకపోయినా విశ్వసనీయంగా ఉండేట్లు ప్రస్తుత రాజ్యాన్ని మార్చవచ్చని వీరు వాదిస్తారు. అవకాశాల పంపకంలోను, యంత్రాంగపు వృద్ధిలోనూ ప్రధానమైన మార్పులు రావాలని వీరు ఆశిస్తున్నారు. ప్రజలు తమ అధికారాలను ఉపయోగించగల్గినట్లయితే ప్రభుత్వాన్ని బాధ్యురాలిగా చేయటమేగాక, ఉత్పత్తి సాధనాలపై నియంత్రణనుకూడా అధికం చేయవచ్చని భావిస్తుంటారు. రాజ్యం నిశ్చయాత్మకమైన పాత్రను నిర్వహించటం ద్వారా సమాజంలో సమానత్వం నెలకొల్పవచ్చని కూడా వీరు వాదిస్తుంటారు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) సామ్యవాదం టోపీతో ఎందుకు పోల్చబడింది?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

(2) ప్రజాస్వామిక సామ్యవాదం ముఖ్య లక్షణాలను పేర్కొనండి.

BRAOU

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

(3) ప్రజాస్వామిక సామ్యవాదుల ప్రకారం సామ్యవాదం ఎలా సాధించవచ్చు.

(అ) పరిణామాత్మక (సంస్కరణల పద్ధతి) ద్వారా.

(ఆ) విప్లవ పద్ధతుల ద్వారా.

## 16.4 ప్రజాస్వామిక సామ్యవాదానికి వ్యతిరేక వాదనలు

సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రజాస్వామిక సామ్యవాదం సరిఅయిన పరిష్కారమార్గం కాదని విమర్శించేవారు కూడా ఉన్నారు. వారి వాదం ఈ కింది విధంగా ఉంది. అది: (1) ప్రజాస్వామిక సామ్యవాదం

పెట్టుబడిదారీ విధానంలోని లోపాలను నిర్మూలించలేదు. పెట్టుబడిదారీ విధాన స్థానాన్ని కేంద్రీకృతమైన ఉద్యోగి బృందం ఆక్రమిస్తుంది. చివరకు ఇది అధికార వాదానికి దారితీస్తుంది. (2) ప్రజాస్వామిక సామ్యవాదంలో శ్రామికునికి తన పని పరిస్థితులపై నిర్ణయం తగ్గిస్తుంది. (3) ఉత్పత్తి సాధనాల మీద ప్రభుత్వ యాజమాన్యం నెలకొల్పటం వల్ల ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానానికి, గుత్తాధిపత్యానికి దారి ఏర్పడుతుంది. కనుక అది మంచి విషయం కాదు.

## 16.5 భారతదేశంలో ప్రజాస్వామిక సామ్యవాదం

భారత రాజ్యాంగపు పీఠికలోనే సామ్యవాద సూత్రాలు నిర్దేశించబడి ఉన్నాయి. పంచవర్ష ప్రణాళికల ముసాయిదా లక్ష్యాల ప్రాధాన్యం పదేపదే ఉద్ఘాటించబడింది. సమాజంలోని బడుగు వర్గాల వారి సంక్షేమానికి అనేక పథకాలు రూపొందించటం వల్ల ప్రభుత్వ యంత్రాంగం బాగా విస్తృతం చెందింది. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా దేశాభివృద్ధికి సామ్యవాద మార్గం చేపట్టరాదన్న అభిప్రాయం వెలిబుచ్చలేని స్థితికి చేరుకున్నాయి.

స్వాతంత్ర్యానంతరం దేశాభివృద్ధికి దోహదపడే అనేక పథకాలు ప్రారంభించబడ్డాయి. ప్రణాళికలు, భూసంస్కరణల శాసనాలు, ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడులు, ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వ అజమాయిషీ, పేదరికం నిర్మూలన పథకాలు ఇందుకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. వాగ్దానాలకు, వాస్తవ పరిస్థితులగకు మధ్యగల భేదాన్ని ప్రభుత్వ ప్రకటనలు, నివేదికలు బాగా వ్యక్తం చేస్తున్నాయి. సామాజిక ఆర్థిక వ్యవస్థలపై వివిధ పథకాల ప్రభావం చాలాకొద్దిగా ఉంది. ప్రభుత్వం చేపట్టిన సామ్యవాద చర్యలు సమాజ ప్రాతిపదిక నిర్మాణాన్ని మార్చగలవన్న విషయం భారతదేశం నిరూపించవలసి ఉన్నది.

పశ్చిమ రాజ్యాల ప్రజాస్వామ్య ఆదర్శాలకు, సామ్యవాదానికి రాజీ జరిగినప్పటికీ, అనుభవరీత్యా ప్రజాస్వామిక సామ్యవాదం, సామ్యవాద లక్ష్యాలను సాధించగలదన్న విషయం నిర్ధారింపబడుటకు వేచి చూడాల్సి ఉంది. ఈ విధమైన పద్ధతులు అనుసరించిన దేశాల అనుభవాన్ని బట్టి పైప్రశ్న ఉదయిస్తుంది. సంపూర్ణమైన సమగ్ర సామాజిక, ఆర్థిక మార్పులకు ప్రజాస్వామిక సామ్యవాద పద్ధతి ఉపయోగపడగలదన్న విషయం ఇంకా పరిశీలింపబడాల్సి ఉంది. పెట్టుబడిదారీ విధానం వృద్ధి చెందినందువల్ల ఉత్పత్తి శక్తులు పెరిగినప్పటికీ, మానవ సంబంధాలకుగానీ, సంపద పంపకంలో న్యాయానికిగాని స్థానం లేకుండా పోయింది. అలాంటి పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామిక సామ్యవాద సిద్ధాంతం ఆవిర్భవించింది.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలేవి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 16.6. సారాంశం

19వ శతాబ్దపు ఉత్తరార్థ భాగంలో ప్రజాస్వామిక సామ్యవాదం ఆవిర్భవించింది. పారిశ్రామిక విప్లవ ఫలితాలు ప్రజాస్వామిక సామ్యవాదానికి ప్రధాన కారణాలు. ప్రజాస్వామిక సామ్యవాదం ఉదారవాదానికి, కమ్యూనిజంకూ మధ్యే మార్గంగా ఉద్దేశింపబడిందని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు, సామాజిక బహుత్వ స్వభావాలు గల పాశ్చాత్యదేశాల ప్రజాస్వామ్య సిద్ధాంతపు పరిధిలోనే సామ్యవాదం సాధించవచ్చని ప్రజాస్వామిక సామ్యవాదం నమ్ముతుంది. చరిత్రలో చాలాకాలం నుంచి సామ్యవాదం ఏదో ఒకరకమైన రూపంలో ఉంటూనే ఉంది. ఆధునిక కాలంలో హేతువాద ఆలోచనలు మొలకెత్తిన నాటినుంచి సామ్యవాదం నూతన రూపం దాల్చింది. బ్రిటీష్ పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి మేధా విప్లవం రెండూ కలిసి సామ్యవాద ఆలోచనలకు పునాదులను వేశాయి. 19వ శతాబ్దపు ఆరంభ సంవత్సరాలలోనే సామ్యవాదం అన్న పదం వాడటం ప్రారంభమైంది. రాబర్ట్ ఓవెన్ సోషలిజం, సోషలిస్టు అనే పదాలను మొదటిసారిగా వాడాడు.

వ్యక్తి వాదానికి విరుద్ధమైనదే సామ్యవాదం. ఉత్పత్తి సాధనాల మీద సమాజనియంత్రణ లేక ప్రభుత్వ నియంత్రణ ఉండాలని సామ్యవాదం నిర్దేశిస్తుంది.

ప్రజాస్వామిక సామ్యవాద లక్షణాలేవనగా (1) వ్యక్తుల సామాజిక జీవనంపై ప్రజాస్వామిక సామ్యవాదం ఎక్కువ ఆసక్తిని కనబరుస్తుంది. (2) పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించుటకై ప్రయత్నిస్తుంది. (3) సమాజ వ్యతిరేకమైన పోటీ రూపాలను అంతం చేయటానికి కృషి చేస్తుంది. (4) ఆర్థిక సమానత్వ సాధన. (5) ఉత్పత్తి సాధనాల మీద సామాజిక నియంత్రణ.

ప్రజాస్వామిక సామ్యవాదులు పరిణామాత్మక పద్ధతి (సంస్కరణల) ద్వారా సామ్యవాదం సాధించవచ్చని నమ్ముతారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పద్ధతులు సామ్యవాద సాధనకు తోడ్పడతాయని వారి విశ్వాసం. **రాజ్యం** నిశ్చయాత్మకమైన పాత్రను నిర్వహించటం ద్వారా సమాజంలో సమానత్వం నెలకొల్పవచ్చని వీరు వాదిస్తుంటారు.

సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రజాస్వామిక సామ్యవాదం సరైన పరిష్కార మార్గం కాదని విమర్శించే వారు కూడా ఉన్నారు. అది కేవలం పెట్టుబడిదారీ విధానంలోని లోపాలను నిర్మూలిస్తుందని, పెట్టుబడిదారీ విధానాన్ని కేంద్రీకృతమైన ఉద్యోగి బృందం ఆక్రమిస్తుందని వారు వాదిస్తారు. శ్రామికుని ఉత్సాహాన్ని చంపుతుందని కూడా అంటారు.

భారత రాజ్యాంగపు పీఠికలోనే సామ్యవాద సూత్రాలు నిర్దేశింపబడి ఉన్నాయి. ప్రణాళికలు, భూసంస్కరణల శాసనాలు, ప్రభుత్వరంగంలోని సంస్థలలో పెట్టుబడులు మొదలగునవి ప్రభుత్వం చేపట్టిన సామ్యవాద చర్యలలో కొన్ని. ప్రజాస్వామిక సామ్యవాదం, సామ్యవాద లక్ష్యాలను సాధించగలదన్న విషయం నిర్ధారింపబడుటకు వేచి చూడాల్సుంది.

BRAOU

## 16.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) ప్లేటో వివరించిన కమ్యూనిజం కేవలం పాలక వర్గానికి మాత్రమే వర్తిస్తుంది.

అభ్యాసం 2

1. పెట్టుబడిదారీ విధానంలోని లోపాలు ఏవనగా:
   (అ) స్వేచ్ఛాయుత పోటీ గుత్తాధిపత్య సంస్థల ఏర్పాటుకు దోహదం చేస్తుంది. ఇది చిన్నతరహా ఉత్పత్తి దారులకూ, వినియోగదారులకు భంగపాటు చర్య.
   (ఆ) పెట్టుబడిదారీ విధానం ప్రధాన లక్ష్యం గరిష్ఠ లాభాలను ఆర్జించడమే అయినందున సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, లక్ష్యాలు నిలిచిపోయే ప్రమాదముంది.

(ఇ) సంపద అసమాన పంపిణి వల్ల సమాజంలో అల్లకల్లోలాలు బయలుదేరుతాయి.

(ఈ) ప్రణాళికా బద్ధంకాని ఉత్పత్తి జరిగి ఆదాయ, ఉద్యోగితలలో అస్థిరత్వానికి (ఎగుడు, దిగుడు లకు) దోహదం చేస్తుంది.

(1) జవాబుకోసం 16.3 చూడండి

(2) ప్రజాస్వామిక సామ్యవాదం ప్రధాన లక్షణాలు ఏవనగా:

(అ) వ్యష్టి ప్రయోజనం కన్నా సంఘ ప్రయోజనం ముఖ్యం

(ఆ) పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలిస్తుంది. సామాజిక అవసరాలు, పంపిణి మేరకు ఉత్పత్తి జరుగుతుంది.

(ఇ) అక్రమ పోటీని తొలగించి, పోటీస్థానంలో సహకారాన్ని నెలకొల్పుతుంది.

(ఈ) ఆర్థిక సమానత్వాన్ని సాధించడానికై సంపద పంపిణి సమానత ఉండేటట్లు చూస్తుంది.

(ఉ) ఉత్పత్తి సాధనాలపై ప్రజల నియంత్రణకు పాటుపడుతుంది.

(3) పరిణామాత్మక (సంస్కరణల) పద్ధతులద్వారా

అభ్యాసం 4

(1) జవాబుకోసం 16.5 చూడండి

## 16.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I ఈ కింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ప్రజాస్వామిక సామ్యవాద పుట్టుక, పరిణామాల గూర్చి చర్చించండి.
2. పెట్టుబడిదారీ విధానపు దుష్ప్రభావాలను తెలపండి.
3. ప్రజాస్వామిక సామ్యవాదం ప్రధాన లక్షణాలను గూర్చి వ్రాయండి.
4. భారతదేశంలోని ప్రజాస్వామ్య సామ్యవాదం గూర్చి సంక్షిప్తంగా తెలపండి.

II ఈ కింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. పెట్టుబడిదారీ విధానంపై సామ్యవాదం విమర్శ.
2. ప్రజాస్వామిక సామ్యవాదం పద్ధతులు.
3. ప్రజాస్వామిక సామ్యవాదాన్ని నిర్వచించండి.
4. 'జోక్యం చేసుకోకు' లేదా స్వేచ్ఛావాదం (Laissez - faire) అంటే ఏమిటి?

- ఆచార్య జి. హరగోపాల్

BRAOU

# భాగం - 17: మార్క్సిజం

విషయక్రమం

17.0 ఉద్దేశాలు
17.1 పరిచయం
17.2 మార్క్సిస్టు దృక్పథం - చారిత్రిక భౌతికవాదం
17.3 మార్క్సిజంలోని కొన్ని ప్రధాన భావాలు
17.3.1 శ్రమ, మిగులు విలువ సృష్టి
17.3.2 ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు
17.3.3 పునాది, ఉపరితలం
17.3.4 వర్గపోరాటం, సామాజిక పరివర్తన
17.3.5 శ్రామిక నియంతృత్వం
17.3.6 రాజ్యరహిత, వర్గరహిత సమాజం
17.3.7 సామ్రాజ్యవాదం
17.4 సారాంశం
17.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
17.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 17.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు కింది అంశాలు వివరించగలుగుతారు.

- మార్క్సిజంలోని ప్రధాన భావనలు
- మార్క్సిస్టు దృక్పథంలోని మౌలిక భావం

## 17.1. పరిచయం

కారల్‌మార్క్స్ రూపొందించిన తత్వశాస్త్రం మార్క్సిజంగా పిలుబడుతున్నది. కారల్‌మార్క్స్ 1818 సంవత్సరంలో జర్మనీలో జన్మించాడు. జెనివా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పుచ్చుకున్నాక ఆనాటి విప్లవ రాజకీయాలవైపు మొగ్గాడు. విస్తృతంగా గ్రంథ రచనలు చేశాడు. ఆయన వ్రాసిన గ్రంథాలలో, 'దాస్ కాపిటల్', 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో' 'క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ' 'పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ' ప్రముఖంగా పేర్కొనదగినవి. త్వరత్వరగా మారుతున్న సమకాలీన సమాజపు స్వభావం వల్ల మార్క్స్ బాగా ప్రభావితుడై నాడు. ఇతర తత్త్వవేత్తలవలె మార్క్స్ తాత్త్విక చింతనతో సంతృప్తిపడలేదు. సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు కలుగచేసే ప్రయత్నాలలో క్రియాశీలిగా పాల్గొన్నాడు. ఇప్పటిదాకా తత్త్వవేత్తలు ప్రపంచాన్ని వ్యాఖ్యా నిస్తున్నారు, కాని దాన్ని మార్చటం ఎలా అన్నదే అసలు విషయమని మార్క్స్ ప్రకటించాడు. ఆయన రచనలు ప్రపంచంలోని అన్ని ప్రాంతాల ప్రజలను ప్రభావపరిచాయి. మార్క్స్‌వలె ప్రపంచాన్ని ప్రభావ పరచిన ప్రతిభావంతుడైన తత్త్వవేత్త యింతకు ముందు జన్మించలేదని భావించబడుతున్నది.

మార్క్సిజం సామాజిక సమస్యలను చారిత్రిక, సమగ్ర దృక్పథంతో పరిశీలిస్తుంది. మార్క్సిజం అనేక

ప్రాథమిక ప్రశ్నలు లేవనెత్తి సామాజిక అభివృద్ధి నియమాలను వివరించ ప్రయత్నించింది. ఇతర తత్త్వవిచారాలవలెగాక, మార్క్సిజం నిస్సందేహంగా ప్రపంచాన్ని ప్రభావపరచటమేగాక చరిత్ర గమనాన్ని కూడా ప్రభావపరిచింది. మార్క్సిజం సజీవ భావజాలంగా మాత్రమేగాక, మారుతున్న ప్రపంచాన్ని విశ్లేషించే శాస్త్రీయ పద్ధతులలో పరిశీలించారు. కాని మార్క్స్ మానవ సమాజాన్ని దాని వృద్ధిక్రమాన్ని గతితార్కిక పద్ధతిలో విశ్లేషించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేశాడు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. కార్ల్ మార్క్స్ రచించిన ప్రధాన గ్రంథాల పేర్లు వ్రాయండి
   అ. ..............................................................................
   ఆ. ..............................................................................
   ఇ. ..............................................................................
   ఈ. ..............................................................................

## 17.2 మార్క్సిస్టు దృక్పథం : చారిత్రిక భౌతికవాదం

గతితార్కిక భౌతికవాదం మీద ఆధారపడిన చారిత్రిక దృష్టి మార్క్సిజం ప్రధాన లక్షణం. మానవ సమాజాన్ని అవగాహన చేసుకొనుటలో మార్క్సిస్టు దృక్పథాన్ని అనుసరించుటకు ముందు మార్క్సిజం భావనను (సిద్ధాంతం) గూర్చి తెలుసుకోవడం అత్యంతావసరము. ఈ సిద్ధాంతంలోని అంతర్గత విషయాలు మూడు. అవి (1) చారిత్రక భావం, (2) గతితార్కిక భావం, (3) భౌతికవాదం.

BRAOU

గతితార్కికవాదం విడదీయరాని రెండు విరుద్ధశక్తుల నిరంతర పరస్పర చర్యల శాస్త్రీయ సూత్రం మీద ఆధారపడియుంటుంది. ప్రకృతి, మానవ సమాజం, మానవ ఆలోచనల అభివృద్ధికి సంబంధించిన సాధారణ నియమాల శాస్త్రమే గతితార్కికం. ఇందులో పదార్థంలోని అంతర్గత వృద్ధినిబట్టి పరిణామం జరుగుతూ ఉంటుంది. పరిసరాలు దోహదం చేయవచ్చు, చేయకపోవచ్చు కాని పదార్థం పుట్టుకకు దాని పరిణామానికి మాత్రం కారణం కావు. దాని స్వభావ సిద్ధమైన లక్ష్యాన్ని చేరుమార్గం నుండి అది నివారించజాలదు. పదార్థం చలనమనే రూపంలో ఉంటుంది. అనగా చలనం లేకుండా పదార్థం ఉండజాలదు. గతితార్కిక ప్రక్రియలో విరుద్ధభావాల చర్యలమధ్య రాజీకుదరడమే గాక నిరంతర చర్యలతో సమన్వయం సాధించబడుతుంది. గతితార్కిక భౌతికవాదంలో పదార్థం క్రియాశీలకమైనది. అంతర్గత స్వభావపు ఆవశ్యకతలవల్ల మార్పులు సంభవిస్తుంటాయి. భౌతికవిషయాలను మార్చగలశక్తి అంతర్గతంగా వాటిలోనే ఉంటుంది. పదార్థం స్వయంచలనశక్తిని, స్వయం నిర్ణయశక్తినీ కలిగియుంటుంది. పదార్థజన్యమైన విశ్వం స్వయం సమృద్ధితో, స్వయం సృజనాత్మకత, స్వయం శాశ్వతం కలిగివుంటుంది. సంక్షిప్తంగా గతితార్కిక భౌతికవాదం తన వాదానికి ప్రాతిపదికగా నాలుగు అంశాలను ప్రతిపాదిస్తుంది. అవి (1) పదార్థంలోని చలనం అనేది వైరుధ్యాల ఉనికి మూలంగా జరుగుతుంది. (2) పదార్థం నిశ్చలమైన చలనం కలిగి యుంటుంది. (3) అది తనకు తానే పరివర్తన చెందుతుంది. (4) ఇది స్వయం చలనం, స్వయం సమృద్ధి కలిగి యుంటుంది. ఇక్కడ మనం ఆటం (పరమాణువు)ను ఉదాహరణకు తీసుకుంటే ఈ విషయం ఇంకా బోధపడుతుంది. పరమాణువు (ఆటం)లో ప్రోటాన్ అనే ధన విద్యుత్ కణము, ఎలక్ట్రాను అనే ఋణ విద్యుత్ కణాలు ఉంటాయి. అవి న్యూట్రాన్ అనే తటస్థ విద్యుత్కణముతో - ఇందులో ఎలక్ట్రాను, ప్రోటానులు రెండూ మిళితమై యుండవచ్చు - సంబంధమేర్పరచబడి యుంటాయి. ఈ ఎలక్ట్రాన్, ప్రోటాన్‌ల మధ్యయున్న ఎడతెగని సంబంధమే, పదార్థంలో పరివర్తనను చెందించు చలనాన్ని ఉత్పత్తి చేస్తుంది (గమనానికి దోహదం చేస్తుంటాయి).

మానవ సామాజిక చరిత్రకు ఈ గతితార్కిక సూత్రాన్ని అనువర్తింప జేసినందున మానవచరిత్ర విశ్లేషణకు గతితార్కిక పద్ధతిని ఉపయోగించటంవల్ల దానిని గతితార్కిక చారిత్రికాంశంగా పిలుస్తున్నారు. బానిస వ్యవస్థలో యజమానులకూ, బానిసలకూ మధ్యగల సంబంధాలలో ఘర్షణలు ప్రబలటంవల్ల కొత్తసంబంధాలు కలిగిన ఫ్యూడల్ వ్యవస్థ ఏర్పాటైందని గతితార్కిక పద్ధతి వివరిస్తున్నది. ఫ్యూడల్ సమాజంలో భూస్వామి, సేవకులు ఉండేవారు. ఫ్యూడల్ సమాజాలలో సంభవించిన తిరుగుబాట్ల వల్ల పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భవించింది. పెట్టుబడిదారీ వ్యవస్థలో కొత్త మానవ సంబంధాలు ఏర్పాటు అయ్యాయి. ఈ పరిస్థితులలో పెట్టుబడిదారీ వ్యవస్థలలోని వైరుధ్యాలవల్ల సమాజం సామ్యవాద పద్ధతికి మార్పు చెందుతుందని మార్క్సిజం భావిస్తుంది. వివిధ దశలలోని వైరుధ్యాలు నూతన సమాజావిర్భావానికి ఎలా దోహదం చేశాయనేది ఇది తెలియజేస్తుంది. సమగ్రత లేని చరిత్రలోని ప్రతిదశ దాని వినాశనానికి దారితీసే విష బీజాలను తనతోపాటే తీసుకెళ్తుందని ఇది భావిస్తుంది. సమాజ పరిస్థితులే వైరుధ్యాలకు దారితీస్తాయి. వైరుధ్యాల ఘర్షణవల్ల సమన్వయ పూర్వకమైన నూతన పరిస్థితులు ఏర్పడుతాయి. అంతటితో చరిత్ర గమనం నిలిచిపోదు. మళ్లీ వైరుధ్యాలు ప్రబలి ఘర్షణకు దారితీసి నూతనయుగం అవతరిస్తుంది. ఈ వైరుధ్యాల ఘర్షణ వర్గరహిత సమాజం నిర్మింపబడేదాకా సాగుతూనే ఉంటుంది.

"భౌతికవాదం" అనే పదం 'పదార్థం' 'భౌతిక ప్రగతి' ప్రాముఖ్యాన్ని తెలియజేస్తుంది. మారుతున్న మానవమనుగడ భౌతికాధారానికి మానవచరిత్రలో మార్పులకుగల కారణాన్ని మార్క్సిజం వివరిస్తుంది. మానవ మనుగడకు ఆధారమైన భౌతిక పరిస్థితులలోని మార్పులే చరిత్రలో జరిగే మార్పులకు ప్రధాన కారణాలుగా మార్క్సిజం భావిస్తుంది. మనిషి జీవించటానికి తినటం అవసరమన్న సూత్రంతో పరిశీలన ప్రారంభమౌతుంది. ప్రకృతి నుండి కావలసినది ఉత్పత్తి చేయటం సాధించిన విజయంపైనసే మానవమనుగడ ఆధారపడి ఉంది. కనుక మానవుల కార్యక్రమాలన్నింటిలోను ఉత్పత్తి చాలా ప్రధానమైన విషయం. ఏకాంతంగా ఉన్న మానవుడు ఏదీ సాధించలేడు. తోటివారి సహకారంతో మానవుడు సమస్తమూ సాధించగలడు. మానవ జీవనావసర వస్తువుల సేకరణ నిమిత్తమై సమాజం ఏర్పడింది. ప్రకృతిలో మానవుడు మనుగడకోసం సాగిస్తున్న నిరంతర పోరాటం భౌతికాభివృద్ధికి దారితీసి, వారి మధ్య కొత్తసంబంధాలను ఏర్పరుస్తుంది.

BRAOU

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

---

1. కింద తెలిపిన వాటిలో మార్క్సిజానికి ప్రాతిపదికలు ఏవో సూచించండి.

    (అ) సామాజిక, చారిత్రిక, భౌతికవాదం

    (ఆ) గతితార్కిక, భౌగోళిక, భౌతికవాదం

    (ఇ) చారిత్రిక, గతితార్కిక, భౌతికవాదం

2. గతితార్కికం అంటే ఏమిటి?

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

(3) క్రింద తెలిపిన వాటిలో ఏది సరియైనది కాదో సూచించండి.

    (అ) గతితార్కిక భౌతికవాదంలో పదార్థం క్రియాశీలమైనది కాదు.

    (ఆ) భౌతికవాదం అను పదం పదార్థం, భౌతిక ప్రగతి అను అంశాలను సూచిస్తుంది.

(ఇ) మార్క్స్ ప్రకారం పెట్టుబడిదారీ విధానం దాని క్షీణతకు సంబంధించిన బీజాలను తనతోపాటే వెంటబెట్టుకొస్తుంది.

## 17.3 మార్క్సిజం ప్రధాన భావనలు

కార్ల్‌మార్క్స్ ప్రవచించిన సిద్ధాంతం మార్క్సిజంలోని భావనలలో ప్రధానమైనవి: (1) శ్రామికుల స్థానం, మిగులు విలువ సృష్టి, (2) ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు, (3) పునాది, ఉపరితలం, (4) వర్గపోరాటం, సమాజ పరివర్తన, (5) శ్రామిక నియంతృత్వం, (6) రాజ్యరహిత, వర్గరహిత సమాజం, (7) సామ్రాజ్యవాదం. వీటిని గూర్చి ఇప్పుడు విపులంగా చర్చిద్దాం.

### 17.3.1 అదనపు విలువ సృష్టిలో శ్రామికుల పాత్ర

శ్రమలేకుండా భౌతికాభివృద్ధి సాధ్యంకాదు కనుక మానవశ్రమ భౌతికాభివృద్ధికి ప్రధానకారణంగా మార్క్సిస్టులు భావించారు. ప్రకృతితో మానవుని శ్రమతో కూడుకున్న పోరాటంలో అతను పరిణమించడమే గాక ప్రకృతి శక్తులపై అత్యధిక నియంత్రణను కలిగియున్నాడని మార్క్స్‌వాదన. ఇతర ప్రాణులవలెగాక, తన ఊహాశక్తి, అనుభవం ద్వారా ప్రకృతి సూత్రాలను అవగాహన చేసుకొని దాని పరిజ్ఞానం ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందునట్లు మలచుకొను ప్రాణులలో మానవుడొక్కడే అని చెప్పవచ్చు. ఈ కారణాల వల్లనే ఊహాత్మక శక్తిగల మానవశ్రమ అద్వితీయమైనదిగా ఉంటూ, సమస్త అభివృద్ధికి ప్రాతిపదికగా వివరించాడు. సాలెపురుగు గూడు అల్లటంలోను, తేనెటీగ తేనెపట్టును నిర్మించడంలోను కొంత నైపుణ్యతను కనబరుస్తాయి. ఈ రెండు పనులకు మానవుని ఇంజనీరింగ్ నైపుణ్యంతో పోల్చనైనది. కాని సాలెపురుగు, తేనెటీగ యాంత్రికంగా పనులు నిర్వర్తిస్తాయి. ఇందుకు విరుద్ధంగా మానవుడు తన మనస్సులో ఒక పథకం వేసుకొని, దానిని అనుసరించి కార్యక్రమమును నిర్వహించగలడు. కనుకనే సామాన్య మానవుడు తేనెటీగ, సాలెపురుగుల కన్నా ఉన్నతమైనవాడు.

మార్క్సిస్టు విశ్లేషణలలో ప్రధానమైన ఆర్థిక అంశం అదనపు విలువ సిద్ధాంతం. ప్రతివస్తువు యొక్క విలువ ఆ వస్తువు తయారీలో వినియోగింపబడిన శ్రామిక శక్తినిబట్టి నిర్ణయించబడుతుందని చెప్పబడింది. మరొక విధంగా చెప్పాలంటే వస్తువ విలువను సృష్టించేది శ్రమే. ముడిపదార్థాలను శ్రమ వినియోగకరమైన వస్తువులుగా తయారుచేస్తుంది. ముడిపదార్థంగా ఉన్న కలపకు మానవశ్రమను వినియోగించటం ద్వారా కుర్చీలుగాను, బల్లలుగాను మార్చవచ్చును. కలప ఉపయోగకరమైన వస్తువుగా మార్చబడినప్పుడు కలపకు అదనపు విలువ చేకూరుతుంది. దోపిడీ సంబంధాలు పెరిగినచోట శ్రామికుడు ఉత్పత్తి చేసిన విలువకన్నా తక్కువ పారితోషికం అతనికి ఇవ్వబడుతుంది. శ్రామికునికి ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ఉండదు. ఈ అదనపు విలువయే మూలధనంగా మారుతుంది. అదనపు విలువ దోపిడీయే సమాజంలోని అన్ని రకాల దోపిడీ సంబంధాలకు ప్రాతిపదికగా ఉంటుంది.

### 17.3.2 ఉత్పత్తి శక్తులు : ఉత్పత్తి సంబంధాలు

చరిత్ర వ్యాఖ్యానంలో మార్క్సిస్టులకు భౌతిక ప్రగతి మానవ సమాజ పరిణామానికి కేంద్రంగా ఉంటుంది. మానవుల మత, సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక భావాలలో వ్యవస్థలలోని మార్పులు పరిణామాత్మకంగా ఉంటాయని మార్క్స్ భావన. వ్యవస్థలు, భావాలు నిత్యం మారుతుంటాయనీ అందువల్ల చర్యలు సర్వదా మారుతుంటాయని భావించాడు. సమాజంలోని మార్పులకు ప్రధాన కారణం భౌతిక పరిస్థితులే. అందువల్ల మానవచరిత్ర భౌతక ప్రాతిపదిక కలిగియుంది. జీవిత ప్రధానమైన భౌతిక పరిస్థితులలో సజీవమైన ఉత్పాదక శక్తులు, నిర్జీవమైన ఉత్పాదక శక్తులు ముఖ్యమైనవి. సజీవ ఉత్పాదక శక్తులలో శ్రామికులు, ఇన్వెంటరు, ఇంజనీర్లు ఉండగా, నిర్జీవ ఉత్పాదక శక్తులలో భూమి, ముడిపదార్థం, పరికరాలు ఉన్నాయి. వీటన్నింటిలో శరీర మానసిక సంబంధ పనివారలు అతి ప్రాముఖ్యం గలవారు. ఉత్పత్తి శక్తుల తరువాతి ప్రాముఖ్యం ఉత్పత్తి పరిస్థితులకు చెందుతుంది. వీటిలో రాజ్యస్వభావం, శాసనాలు, సామాజిక వర్గాలు చేరియున్నాయి. రాజకీయ, శాసన, సామాజిక వ్యవస్థలపైననూ, మత, నైతిక, తాత్విక పద్ధతులపైనను ఉత్పత్తి పరిస్థితులు నిశ్చయాత్మక ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ఉత్పత్తి శక్తులు ప్రకృతిద్వారా లభించిన కానుకలు కాగా, ఉత్పత్తి

BRAOU

పరిస్థితులు మానవులచే ఏర్పాటు చేయబడ్డాయి. ఉత్పత్తి శక్తులు ప్రకృతిద్వారా లభించిన కానుకలు కాగా, ఉత్పత్తి పరిస్థితులు మానవులచే ఏర్పాటు చేయబడ్డాయి. ఉత్పత్తి శక్తులలో ఏ విధమైన పరివ్యాప్తిగాని, లేదా వృద్ధిగాని జరిగితే అవి పాత శాసనాలను, వ్యవస్థలను, భావాలను పనికిరానివిగా చేస్తాయి. ఫలితంగా సమాజంలో అసంతృప్తి పెరిగి సమాజం విప్లవదశలో ప్రవేశిస్తుంది. నూతన ఉత్పత్తి శక్తులకు అనుగుణంగా మారేటందుకు సామాజిక వ్యవస్థలో పోరాటం మొదలవుతుంది. సమాజంలోని వివిధ వర్గాలవారి సంబంధాలలో సర్దుబాట్లు జరుగుతాయి. కొత్తభావాలు, వ్యవస్థలు ఆవిర్భవిస్తాయి. ఉత్పత్తిశక్తులకూ, ఉత్పత్తి సంబంధాలకూ మధ్య కలిగిన వైషమ్యం వైరుధ్యాలతో కూడిన పాత సామాజిక వ్యవస్థ స్థానంలో ఉత్పత్తి పరిస్థితులకు అనువైన కొత్త సామాజిక వ్యవస్థ ఏర్పడేవరకు వర్గపోరాటాలకు దారితీస్తుంది. అందువలన మానవ సమాజపు చారిత్రికాభివృద్ధి అనేది ఇప్పటివరకు ఉత్పత్తి శక్తుల సమగ్రతకూ దారితీసిన గతి తార్కిక ప్రగతియే యని చెప్పాల్సి ఉంటుంది.

## 17.3.3 పునాది, ఉపరితల నిర్మాణం

ఆర్థిక శక్తులవల్లా, వాటి అభివృద్ధివల్లా కలిగిన ఫలితాలే సామాజిక, రాజకీయ, సైద్ధాంతిక వ్యవస్థల వృద్ధిగా మార్క్సిజం భావిస్తున్నది. ఆర్థిక శక్తులను 'పునాది'గాను, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక సైద్ధాంతిక జీవితం పునాదిపై నిర్మించబడిన 'ఉపరితల' నిర్మాణంగాను మార్క్సిస్టులు వర్ణిస్తున్నారు. మానవ మనుగడకు అవసరమైన భౌతిక వస్తువుల ఉత్పత్తి విధానాలు సామాజిక, రాజకీయ మేధా జీవితాన్ని నిర్దేశిస్తున్నాయని మార్క్స్ భావించాడు. మానవ చైతన్యం వారి ఉనికిని నిర్ణయించదు. దానికి విరుద్ధంగా వారి సామాజిక ఉనికి అనేది వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది. ఒకానొక అభివృద్ధి దశలో సమాజంలోని భౌతిక, ఉత్పత్తి శక్తులు అంతవరకే నెలకొనియున్న ఉత్పత్తి సంబంధాలతో ఘర్షణకు పూనుకొంటాయి. ఉత్పత్తి శక్తులకు అభివృద్ధి సాధనాలుగా ఉండిన ఆ సంబంధాలు వాటికి సంకెళ్ళుగా మారుతాయి. ఫలితంగా సమాజంలో గుణాత్మకమైన మార్పు సంభవిస్తుంది. ఆర్థిక పునాదులలో వచ్చిన మార్పులవల్ల మొత్తం ఉపరితల నిర్మాణంలో కూడా మార్పులు జరుగుతాయి. ఆర్థికంగా ప్రాధాన్యంగల వర్గాలు సమాజంలోని కళలు, మతం, తత్త్వవిచారం శాసనాలు, సామాజిక రాజకీయ వ్యవస్థలను తమ ప్రయోజనాల నిమిత్తం ఉపయోగించుకుంటారు. వర్గాధిపత్యం మారే కొద్దీ అది ఆచరించే విలువలు కూడా మారుతాయి. ఈ చర్చద్వారా మనం ఉత్పత్తి విధానం సామాజిక వ్యవస్థకు ముఖ్య పునాదివంటిదని ముగించవచ్చు. ఇది ఉత్పత్తి, ఉత్పత్తి అయ్యే వస్తువుల పంపిణీ, సామాజిక వ్యవస్థకు ప్రాతిపదికలు. ఈ భావన ప్రకారం సామాజిక మార్పులకు రాజకీయ విప్లవాలకు ప్రధాన కారణాలు అన్నియు కూడా ఉత్పత్తి విధానంలోని మార్పుల మూలంగానే జరుగుతాయి.

## 17.3.4 వర్గపోరాటం - సామాజిక మార్పులు

జీవనచరిత్రలో దోపిడిచేస్తున్న వారికి, దోపిడికి గురౌతున్న వారికి మధ్యగల వైషమ్యాలవల్ల వర్గపోరాటాలు కొనసాగుతున్నాయి. అందువల్లనే మానవ చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్ర అని మార్క్స్ వ్యాఖ్యానించాడు. విరుద్ధ వైషమ్యాలను గతితార్కిక ప్రక్రియ ద్వారానే పరిష్కరించవచ్చనే దానిపై వర్గపోరాటాల స్వభావం ఆధారపడియుంది. మానవ జీవితానికి భౌతిక ఆధారమైన ఉత్పత్తి విధానాలలో మార్పులు సంభవించినప్పుడు వర్గవైషమ్యాలు తీవ్రతరమౌతుంటాయి. ఉత్పత్తి శక్తులు నూతన ఉన్నత స్థితికి చేరుకొన్నప్పుడు ఉత్పత్తి సంబంధాలలో మార్పులు రాకుండా ఉండడానికి వీలులేదు. నూతన భౌతిక పరిస్థితులవల్ల పాత సంబంధాలు విచ్ఛిన్నమై కొత్తసంబంధాలు ఏర్పడుతాయి. ఈ ప్రక్రియనే గతంలో మార్పు ప్రక్రియను నిర్ణయించింది. ఈ విధమైన మార్పుల ద్వారా మానవ సమాజాలు ఆదిమ కమ్యూనిజం నుండి బానిస సమాజంలోకి మారి, ఫ్యూడలిజంద్వారా పెట్టుబడిదారీ విధానానికి మార్గమేర్పరచాయి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అంతర్గతమైన వైరుధ్యాలవల్ల విచ్ఛిన్నమై, సామ్యవాద ఆవిర్భావానికి దోహదం చేస్తుంది. సామ్యవాదం కమ్యూనిజం అవతరణకు మార్గమేర్పరుస్తున్న వివిధ చారిత్రక దశలలోని గుణాత్మక విభేదాలను పరిశీలిద్దాం.

బానిస సమాజంలోని యజమాని భూమి, పరికరాలు, శ్రామికులపై యాజమాన్యం కలిగి ఉన్నాడు. శ్రామికుడు ఒక వస్తువు లేదా పరికరంగా ఎంచబడి యజమాని ఆధిపత్యం క్రింద ఉండేవాడు. మరో మాటలో చెప్పాలంటే యజమాని బానిసల శ్రమపైననేగాక వారి జీవితాలపైన, భార్యాబిడ్డలపైన కూడా పూర్తిగా నియంత్రణ కలిగి యుండేవాడు. భౌతిక పరిస్థితులలో మార్పులు కలుగటం మూలంగా ఈ విధమైన దోపిడి

BRAOU

సంబంధాలు కొనసాగలేక పోయాయి. బానిసలు తిరుగబడ్డారు. దాని ఫలితంగా ఫ్యూడలిజం ఆవిర్భావానికి దారి తీసింది.

ఫ్యూడల్ సమాజంలో కూడా ఉత్పత్తి సంబంధాలు శ్రామిక శక్తిని దోపిడి చేసేవిగానే ఉండేవి. బానిస సమాజంలో వలెగాక ఫ్యూడల్ సమాజంలో కార్మికులపై నియంత్రణ కొంత తక్కువగా ఉంటుండేది. కార్మికులకు కొంత భద్రత కల్పించబడింది. భూస్వామికి, శ్రామికునికి మధ్య నెలకొన్న సంబంధాలలో మతభావాలు ప్రవేశించి మరింతగా గట్టిపరిచాయి. దోపిడీ స్వరూపంలో మార్పు వచ్చింది. భౌతిక నిర్బంధం బదులు సైద్ధాంతికపరమైన నిరంకుశత్వం స్థానం పొందింది.

యూరోపు ఖండంలోను, ఇతర ప్రాంతాలలోను సంభవించిన విప్లవాలవల్లనూ, మానవుడు సాధించిన ప్రగతివల్లనూ ఫ్యూడల్ సంబంధాలు విచ్ఛిన్నమై, పెట్టుబడిదారీ విధానం ఆవిర్భవించింది. పెట్టుబడిదారీ విధానం వల్ల ఉత్పత్తులు అత్యున్నత దశకు చేరుకొని భౌతిక అభివృద్ధికి దారితీసినాయి. పెట్టుబడిదారీ విధానంకూడా శ్రమ దోపిడీపైననే ఆధారపడి ఉంది. అయితే బానిస, ఫ్యూడల్ సమాజాలలోవలెగాక, పెట్టుబడిదారీ విధానంలో శ్రామికుడికీ మార్కెట్టులో శ్రమ అమ్ముకునే స్వేచ్ఛ ఎక్కువగా లభిస్తుంది. పెట్టుబడిదారీ విధానం శ్రామికుడిని ఫ్యూడల్ బంధాలనుండి విముక్తుడిని చేస్తుందిగానీ, అతన్ని మార్కెట్‌లో అమ్మకపు సరుకుగా మార్చింది. భౌతిక సంపద పెరిగినప్పటికీ శ్రామికులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలలో ఉన్న వైరుధ్యాలవల్ల కార్మికులు విప్లవాల ద్వారా సామ్యవాద వ్యవస్థ స్థాపనకు నడుం బిగిస్తారు.

మార్క్సిస్టుల భావనలో సామ్యవాద దశయందు శత్రు వైరుధ్యాలు తొలగిపోయి శ్రామికునికి శ్రమ పైననేగాక ఉత్పత్తి సాధనాలపై కూడా యాజమాన్యం లభిస్తుంది. ఉత్పత్తి సాధనాలపై సాముదాయిక యాజమాన్యం వుండడంవల్ల సామ్యవాద సమాజాలను చరిత్రలోని యితర సమాజాలకన్నా భిన్నమైనవిగా గుర్తించవచ్చును.

ఉత్పత్తి సంబంధాలను అమలులో వుంచడానికి దోపిడీవర్గాలు పటిష్ఠమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్మించటమేగాక హింసనుకూడా వ్యవస్థీకరించాయని సామాజిక వ్యవస్థలను విశ్లేషిస్తూ మార్క్స్ వ్యాఖ్యానించాడు. చరిత్రలో మార్పులు జరిగిన ప్రతి దశలోను పాలకవర్గాలు శ్రామికవర్గాన్ని అణచటానికి, మనుష్యుల మధ్య నూతన సంబంధాలు స్థానం కల్పించుకోకుండా నిరోధించడానికి హింసనూ, నిర్బంధ విధానాన్ని చేపట్టాయి. ఈ దశలోనే శ్రామిక వర్గాలు పోరాటాలు సాగించి వ్యక్తి గౌరవాన్ని విలువుకోటానికి ప్రతిహింసనూ కూడా అనుసరించాయి. సమాజాలు మార్పు చెందటంలో హింస ఏ విధంగా ప్రాధాన్యం సంతరించుకుందో ఈ విశ్లేషణ ద్వారా మార్క్స్ వివరించాడు. శ్రామిక వర్గాలు నిరంతరం పోరాటాలు జరుపుటద్వారా మాత్రమే వారిని, వారి పరిసరాల గూర్చిన నూతన చైతన్యాన్ని ఏర్పరచుకుంటారని మార్క్స్ భావిస్తాడు.

BRAOU

## 17.3.5 శ్రామిక నియంతృత్వం

సామ్యవాద దశలో వర్గపోరాటంద్వారా కార్మికవర్గం ప్రభుత్వాధికారాన్ని చేజిక్కించుకుంటుంది. ఉత్పత్తి సాధనాలపై సమిష్టి యాజమాన్యం నెలకొల్పుటకు శ్రామికులు రాజకీయాధిపత్యాన్ని ఉపయోగిస్తారు. ఈ దశలో శ్రామికవర్గ నియంతృత్వ స్థాపన మొదటి చర్య. శ్రామికవర్గ నియంతృత్వంద్వారా అన్నివర్గభేదాలను రద్దుపరిచి స్వేచ్ఛా సమానత్వాల ప్రాతిపదికమీద నూతన సమాజాన్ని నిర్మిస్తారు. అయితే అంతిమ లక్ష్యం వర్గరహిత సమాజస్థాపన కాని శ్రామిక నియంతృత్వంకాదు. రాజ్య వ్యవస్థ వున్నంతకాలం ఈ లక్ష్యం చేరుకోవటం సాధ్యపడదు. రాజ్య వ్యవస్థ ఎప్పుడూ కూడా వర్గ పాలనకు సాధనంగా ఉంటుంది.

## 17.3.6 రాజ్యరహిత, వర్గ రహిత సమాజం

సమాజంలో వర్గవైరుధ్యాలులేకుండా సమిష్టిగా అందరి సంక్షేమంకోసం పాటుపడటానికి సిద్ధపడ్డప్పుడు, శ్రామికవర్గం కూడా చివరకు వర్గంగా తమ అధిక్యతను రద్దుపరుస్తుంది. అదే విధంగా ఎప్పుడైతే అభివృద్ధి దశలో వర్గ భేదాలు నమసిపోయి, సమస్త ఉత్పత్తి సాధనాలన్నియు సమస్త ప్రజానీకం ఆధిపత్యంలో ఉన్నప్పుడు రాజ్యం దాని లక్ష్యాన్ని కోల్పోయి, ఇన్ని రోజులు అది పెంచిపోషించిన దోపిడిదారులు ప్రస్తుతం లేనందున అది క్షీణిస్తుంది. ప్రతి ఒక్కరూ తమ శక్తి కొలది శ్రమిస్తూ, అవసరమున్నంత వరకే స్వీకరించే సిద్ధాంతంపై ఆధారపడిన వర్గరహిత సమాజం అవతరిస్తుంది. ఈ విధంగా వర్గ రహిత రాజ్య రహిత సమాజ స్థాపన జరుగుతుందని మార్క్సిజం భావిస్తుంది.

## 17.3.7 సామ్రాజ్యవాదం

సైద్ధాంతికంగాను , ఆచరణలోను మార్క్సిజం స్థిర స్వభావాన్ని సంతరించుకోలేదు. వివిధ తాత్త్వికులు, ఆచరణవాదులు ఈ సిద్ధాంతాన్ని వృద్ధిపరిచారు. పెట్టుబడిదారీ సమాజం, సామ్యవాద సమాజంగా మారుతున్న ప్రక్రియలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో సాధించబడిన అభివృద్ధివల్ల పోరాట పంథాలో మార్పులు అవసరమయ్యాయి. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలమధ్య దూరం అంతరించింది. అపరిమిత సైనిక శక్తితో అగ్రరాజ్యాలు రాజకీయ రంగంలో ప్రవేశించాయి. ఈ కారణాలవల్ల ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతవేత్త అయిన లెనిన్ మార్క్సిస్టు సిద్ధాంతానికి మరోదృక్కోణంగా సామ్రాజ్యవాద సిద్ధాంతం ప్రతిపాదించాడు. ఆయన రచించిన "సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ అనే గ్రంథంలో సామ్రాజ్యవాద సిద్ధాంతాన్ని వివరంగా విశ్లేషించాడు. ఇందులో దోపిడి వర్గాలు, దోపిడి చేయబడుతున్న వర్గాలమధ్య ఏర్పడ్డ వైషమ్యాలు ఏ విధంగా జాతి సరిహద్దులు దాటి ప్రపంచవ్యాప్త స్థాయికి చేరుకుంటాయో వివరించబడింది. బాగా అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందని దేశాలను దోపిడి చేస్తుంటాయి. సామ్రాజ్యవాదం విరాట్ స్వరూపంగా అవతరిస్తుంది. అభివృద్ధి చెందని దేశాలలో చౌకగా లభ్యమయ్యే ముడిపదార్థాలనూ, శ్రామికశక్తినీ సంపన్న దేశాలు దోపిడిచేస్తాయి. సుముఖంగా లేని వ్యాపార సమతౌల్యాలవల్ల సామ్రాజ్యవాదం తన అధిక్యతకు విఘాతం కలిగినప్పుడల్లా సైనికంగా యితర ప్రాంతాలలో జోక్యం కలుగజేసుకుంటుంది. పోటీపడుతున్న దేశాలు తమ ఆధిక్యతల నిరూపణకు యుద్ధాలుకూడా చేస్తాయి. మానవ చరిత్రలో కొత్త రకమైన వైరుధ్యాలు ప్రవేశిస్తాయి. కావున సామ్యవాద దశకు చేరుకునే ముందు దేశాలమధ్య వైరుధ్యాలు పరిష్కరించబడాలి. (మిగతా వివరాలు 'వలసవాదం, సామ్రాజ్యవాదం' భాగంలో చర్చించబడ్డాయి.)

---

మీ అవగాహనను పరీక్షించుకోండి    అభ్యాసం-3

---

(1) ఉత్పత్తి శక్తులకు, ఉత్పత్తి సంబంధాలకుమధ్య సదవగాహన లేకుంటే ఏమౌతుంది.

BRAOU

(2) శ్రామిక నియంతృత్వం అంటే ఏమిటి.

(3) కింద పేర్కొన్న వాటిలో మార్క్సిజం చివరి సంవాదం (అంతిమ లక్ష్యం) (final synthesis) ఏది.

(అ) శ్రామిక నియంతృత్వ స్థాపన.

(ఆ) ఒకేపార్టీ పాలనను స్థాపించుట.

(ఇ) రాజ్యరహిత, వర్గరహిత సమాజ స్థాపన.

## 17.4 సారాంశం

వివిధ దశలలో సామాజిక సంబంధాలు శ్రమ, కార్మికులు, వారి పరికరాలమీద ఆధారపడి ఉంటాయన్నదే పైన వివరించిన విశ్లేషణయొక్క సారాంశం. శ్రామికుడు పరికరాలను ఉపయోగిస్తూ శ్రమించి ప్రకృతిని తన నియంత్రణలోనికి తెచ్చుకుంటాడు. ఉత్పత్తి సాధనాలమీద ఉన్న యాజమాన్యం పద్ధతినిబట్టి సమాజ స్వభావం నిర్ణయించబడుతుంది. ఉత్పత్తి సాధనాలమీద యాజమాన్యంగల వర్గం శ్రామికులచేత ఉత్పత్తికాబడిన అదనపు విలువను స్వాధీనం చేసుకుంటుంది. ఉత్పత్తి సాధనాలమీద యాజమాన్యం కలవారికీ, కార్మికులకు మధ్య ఏర్పడే సంబంధాలే ఉత్పత్తి సంబంధాలు ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు కలిసి ఆర్థిక వ్యవస్థగా ఏర్పడుతాయి.

ఉత్పత్తి విధానం, ఉత్పత్తి సంబంధాలను మార్క్సిజం మానవ సమాజానికి, అభివృద్ధికి ప్రాతిపదికగా భావిస్తుంది. దోపిడివిధానపు ఉత్పత్తి సంబంధాలకు రక్షణకల్పించే నిమిత్తం సంక్లిష్టమైన సామాజిక, రాజకీయ, శాసన, మత వ్యవస్థలు, విలువలు నిర్ణయింపబడ్డాయి. ఈ విలువలు, వ్యవస్థల నిర్మాణాలే సమాజ ఉపరితల నిర్మాణం. ఉత్పత్తి అధికమై భౌతిక పరిస్థితులలో మార్పులు సంభవించినప్పుడు ఉత్పత్తి సంబంధాలు అదే రూపంలో కొనసాగవు. వర్గపోరాటాలవల్ల ఉత్పత్తి సంబంధాలలో మార్పులు వచ్చినప్పుడు వాటి రక్షణకు ఏర్పడిన ఉపరితల నిర్మాణంలో తీవ్రమైన మార్పులు జరుగుతాయి.

BRAOU

భౌతిక పరిస్థితులే సమాజంలో మార్పులు రావడానికి ప్రధాన కారణంగా మార్క్సిజం వివరిస్తుంది. ఫలితంగా మానవ జీవితంలోని అన్ని రంగాలలోనూ పలుమార్పులు సంభవిస్తాయి. బానిస సమాజంనుండి ఫ్యూడలిజం, ఫ్యూడలిజంనుండి పెట్టుబడిదారీ విధానం, పెట్టుబడిదారీ విధానంనుండి సామ్యవాదానికి మార్పులు జరగడం ఉత్పత్తి పద్ధతులలోనూ, ఉత్పత్తి సంబంధాలలోనూ మార్పులు వచ్చినందు వల్లనే.

ఈ చారిత్రక పరిణామంలో దోపిడివల్ల కోల్పోయిన విలువలను మానవ సమాజం తిరిగి పునరుద్ధరిస్తుందని మార్క్సిస్టులు విశ్వసిస్తున్నారు. మానవుడు పరాధీనుడైనందువల్లనే బాధలు, కష్టాలు అనుభవించాల్సి వచ్చింది. శ్రామికవర్గం తమ శ్రమకు యజమానులైనప్పుడు సమాజంలో వైరుధ్యాలు అంతరించి మానవతా స్వభావం పునరుద్ధరింపబడుతుంది. అంతవరకు దోపిడీవర్గాలకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతూనే ఉంటుంది. మానవ సమాజం ప్రపంచ వ్యాప్తమైన సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగాకూడా పోరాటం కొనసాగిస్తుంటుంది.

ఇప్పుడు ప్రపంచం రెండు కూటములుగా విభజింపబడి ఉంది. మార్క్సిస్టు విధానాన్ని అవలంభించే దేశాలు ఒక కూటమిగాను, దాన్ని వ్యతిరేకించే వారు మరొక కూటమిగాను ఏర్పడ్డారు. ఈ అభిప్రాయాలు అతిశయోక్తులుగా కనపడినా దాంట్లో యదార్థం ఉంది. ప్రపంచంలోని మూడవవంతు దేశాలపై మార్క్సిస్టు సిద్ధాంత ప్రభావం ఉన్నది. అంతకంటే ఎక్కువభాగం దేశాలపై దాని పరోక్ష ప్రభావం ఉన్నది. సామాజికావృద్ధి సూత్రాలను సమగ్రంగా పరిశీలించటం మార్క్సిజం ప్రత్యేక లక్షణం. న్యూటన్, గెలీలియో, డార్విన్‌లు ప్రకృతి స్వభావాన్ని పరిశీలించారు. మార్క్స్ మానవ సమాజాల సామాజిక అభివృద్ధి సూత్రాలను మనకు అందించాడు. సమకాలీన ప్రపంచం మార్క్సిజాన్ని అంగీకరించకపోయినా దాని ప్రభావంనుండి తప్పించుకోలేదు. దాని తాత్విక, క్రియాత్మక శక్తిని ఉపేక్షించడం అసలే సాధ్యం కాదు.

## 17.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) కార్ల్‌మార్క్స్ రచించిన ప్రధాన రచనలు:

(అ) Das Capital

(ఆ) The Communist Manifesto

(ఇ) Critique of Political Economy

(ఈ) Poverty of Philosophy

(ఉ) Theories of Surplus value

అభ్యాసం 2

(1) (ఇ) చారిత్రిక, గతితార్కిక భౌతికవాదం

(2) ప్రకృతి, మానవ సమాజం, మానవ ఆలోచనల అభివృద్ధికి సంబంధించిన సాధారణ నియమాల శాస్త్రమే గతితార్కికవాదం.

(3) (ఇ) గతితార్కిక భౌతికవాదంలో పదార్థం క్రియాశీలకంగా ఉంటుంది.

అభ్యాసం 3

(1) మార్క్స్ ప్రకారం ఉత్పత్తి శక్తులకు, ఉత్పత్తి సంబంధాలకు మధ్య సుహృద్భావంలేకుంటే అది ప్రయోజనాల సంఘర్షణకు దారితీసి, నూతన ఉత్పత్తి సంబంధాలకు, పని పరిస్థితులకు దోహదంచేసే విధంగా వర్గ పోరాటాలకు దోహదం చేస్తుందని భావించాడు.

(2) శ్రామిక నియంతృత్వం అంటే ఉత్పత్తి సంబంధాలపై శ్రామికుల పూర్తి నియంత్రణ కలిగి యుండటం.

(3) (ఇ) రాజ్యరహిత, వర్గరహిత సమాజ స్థాపన.

BRAOU

## 17.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. పునాది ఉపరితల నిర్మాణం మధ్యగల సంబంధాన్ని వివరించండి.
2. వర్గరహిత సమాజ స్థాపనకు వర్గపోరాటం ఎలా దోహదం చేస్తుందో వివరించండి.
3. చారిత్రక భౌతికవాదం భావనను వివరించండి.
4. మార్క్స్ విశ్లేషించిన సామాజిక అభివృద్ధిలోని వివిధ దశలను వివరించండి.

II. ఈ కింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. అదనపు విలువ సిద్ధాంతం.
2. గతితార్కికం అంటే ఏమిటి.
3. శ్రామిక నియంతృత్వం అంటే ఏమిటి.
4. రాజ్యం అంతరించిపోవుట అంటే ఏమిటి.

- ఆచార్య జి.హరగోపాల్

# భాగం-18: రష్యా విప్లవం

విషయక్రమం

18.0 ఉద్దేశాలు
18.1 పరిచయం
18.2 విప్లవం పూర్వం రష్యా
18.2.1 19వ శతాబ్దం చివరలో రష్యా
18.2.2 1905 విప్లవం
18.2.3 మొదటి ప్రపంచ యుద్ధంలో రష్యా
18.3 అక్టోబర్ విప్లవం
18.4 విప్లవం సంఘటిత పరచబడటం
18.4.1 స్టేట్ కాపిటలిజం
18.4.2 యుద్ధ కమ్యూనిజం
18.4.3 నూతన ఆర్థిక విధానం
18.4.4 ప్రణాళికా బద్ధమైన ఆర్థికాభివృద్ధి
18.5 సారాంశం
18.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
18.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 18.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు క్రింది అంశాలు విశదీకరించగలుగుతారు:

- రష్యాలో విప్లవ పరిస్థితులకు కారణాలు.
- 1917 అక్టోబర్ విప్లవానికి దోహదం చేసిన సంఘటనలు.
- విప్లవ పరిస్థితిని సంఘటిత పరచడానికి చేపట్టిన ప్రయత్నాలు.

## 18.1 పరిచయం

సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కుల సమాఖ్యగా పిలవబడుతున్న రష్యా ప్రపంచంలో పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటి. ఆధునిక పారిశ్రామిక, వ్యవసాయ, రక్షణ రంగాలలో నేడు రష్యా ప్రబలమైన శాస్త్రవిజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞానాల శక్తిగా అవతరించింది. వంద సంవత్సరాల క్రితం రష్యా యూరోపియన్ దేశాలలో వెనుకబడ్డ దేశం. మూలధనానికి, సాంకేతిక పరిజ్ఞానానికి అది పశ్చిమ యూరోపియన్ దేశాలపై ఆధారపడి ఉండేది. రష్యా ప్రగతి పథంలో అక్టోబరు మహా విప్లవమొక మలుపు. విప్లవంవల్ల సోవియట్ రష్యాలో నూతన సామాజిక ఆర్థిక వ్యవస్థ ఆవిర్భవించింది. రష్యాలో విప్లవం అకస్మాత్తుగా సంభవించలేదు. జారు చక్రవర్తుల నిరంకుశ పాలనలో పీడింపబడి అణచబడ్డ కార్మిక, కర్షకులు దీర్ఘకాలం సాగించిన పోరాటాల ఫలితమే అక్టోబరు మహావిప్లవం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

(1) విప్లవ పూర్వపు రష్యాలోని పాలకులెవరో సూచించండి.

(అ) జారు చక్రవర్తులు.

(ఆ) నరోద్నిక్కులు.

(ఇ) మెన్షివిక్కులు.

## 18.2 విప్లవం పూర్వపు రష్యా

19వ శతాబ్దపు మధ్యకాలం వరకు రష్యా ప్రధానంగా వ్యావసాయిక దేశంగానే ఉండేది. ఎక్కువ మంది ప్రజలు గ్రామాల్లో నివసించేవారు. ప్రజల జీవనోపాధి వ్యవసాయ కార్యక్రమాల మీద ఆధారపడి ఉండేది. ఆ కాలంలో రష్యాలో పరిశ్రమలు కూడా నెలకొల్పబడ్డాయి. కాని యూరోపు, బ్రిటన్‌లలో వలె పారిశ్రామికీకరణ జరుగలేదు. విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రష్యాలో పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. పరిశ్రమలను స్థాపించిన యజమానులు కూడా విదేశాలవారే.

### 18.2.1 19వ శతాబ్దం చివరలో రష్యా

రష్యా పారిశ్రామిక రంగంలోని బలహీనతలు క్రిమియాయుద్ధం (1853-56)లో బహిర్గతమయ్యాయి. ఆర్థిక, సాంకేతిక రంగాలలో బలహీనంగా ఉన్న రష్యాను పారిశ్రామికంగా వృద్ధి చెందిన బ్రిటన్, ఫ్రాన్సులు క్రిమియా యుద్ధంలో ఓడించాయి. 1855లో జరిగిన పారిస్ ఒప్పందంతో యుద్ధం పరిసమాప్తి చెందింది. కాని ఒప్పందం ద్వారా రష్యాపై కఠినమైన షరతులు విధింపబడ్డాయి. యుద్ధంలో రష్యా ఓడిపోవడంవల్ల జారు చక్రవర్తుల అధికారం బలహీనమైపోయింది. హీనాతిహీనమైన సామాజిక, ఆర్థిక పరిస్థితులలో జీవనం సాగిస్తున్న కర్షక వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తివల్ల తన అధికారానికి ముప్పువాటిల్లుతుందని జారు చక్రవర్తి భయపడటం జరిగింది. అందువల్ల జారు రెండవ అలెగ్జాండరు దేశంలో ఫ్యూడల్‌దాస్య విధానం (Serfdom) నిర్మూలించుటకు 1861లో కర్షక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. అట్టడుగున ఉన్న కర్షకులు మేల్కొని విమోచనం చెందేదాకా ఉండడంకంటే ముందే ప్రభుత్వం వారి విమోచనానికి ప్రయత్నించటం తెలివిగల పనిగా జారు తెలుసుకున్నాడు. కర్షకులని దాస్యపు సంకెళ్లనుండి విమోచనం చేయటమే 1861 కర్షక సంస్కరణల ప్రధాన లక్ష్యం. సెర్ఫ్‌డమ్‌వల్ల రష్యన్ కర్షకులు హీనమైన జీవన పరిస్థితులలో నివశించే వాళ్లు. 19వ శతాబ్దపు ఏడు, ఎనిమిదవ దశాబ్దాలలో రష్యా సమాజంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టడం జరిగింది.

BRAOU

కర్షకులను సంతృప్తిపరచుటకు సంస్కరణలు ప్రవేశపెట్టినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో భూమి లేని పేదలు ఎక్కువగా ఉంటున్నందువల్ల తరచుగా హింసాత్మక తిరుగుబాటులు సంభవిస్తుండేవి. భూస్వాములకు రైతులు వ్రాసి ఇచ్చే కౌలు పత్రాలపై సంతకాలు చేయకుండా కర్షకులు తిరుగబడుతుండేవారు. 1870లో కారల్ మార్క్స్‌తోపాటు ప్రవాసంలో ఉంటున్న విప్లవకారులు కొందరు అంతర్జాతీయ కార్మిక సంఘానికి చెందిన రష్యన్ విభాగాన్ని జెనీవా నగరంలో ఏర్పాటుచేశారు. దీనినే ప్రథమ ఇంటర్నేషనల్‌లని పిలుస్తుంటారు. ఈ విధంగా ప్రపంచంలో సోషలిజం స్థాపించుటకు మొదటి ఇంటర్నేషనల్ మార్క్స్‌చే స్థాపించబడింది.

19వ శతాబ్దంలోని ఎనిమిది, తొమ్మిది, పది దశాబ్దాలలో నరోద్నిక్కులు (Narodniks) రష్యాలో ప్రధాన విప్లవకారులుగా పరిగణింపబడేవారు. వారు రష్యాలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందలేదని భావించేవారు. అందువల్ల రష్యాలో ఫ్యూడలిజం నుండి సోషలిజం ఏర్పడాలని వారు వాదించేవారు. నరోద్నిక్కులు కర్షక విప్లవ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. నిరంకుశ వాదులకు వ్యతిరేకంగా వ్యక్తిగత టెర్రరిస్టు పద్ధతులు అవలంభించబడాలని అన్నారు. నిరంకుశ వాదులను రూపుమాపి రష్యాలో సోషలిస్టు వ్యవస్థ స్థాపించగలమని వారు భావించారు. రష్యాలో స్థాపించాలనుకున్న సోషలిస్టు వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలలో గల సమిష్టి ఆస్తిని పోలివుంటుంది.

లెనిన్ తన అనుచరులతో కలిసి రష్యన్ సోషల్-డెమొక్రాటిక్ వర్కర్స్ పార్టీ (RSDWP)ని స్థాపించాడు. శ్రామిక వర్గాలను సమీకరించటానికి ఈ పార్టీ పూనుకొంది. అదే సమయంలో విప్లవానికి ఏ విధమైన విధానం అవలంభించాలన్న చర్చ జరుగుతుండేది. వారి చర్చలలో అవలంభించవలసిన విధానం గురించి భిన్నాభిప్రాయం ప్రదర్శితమౌతుండేది. నరోద్నిక్కులకు వ్యతిరేకంగా లెనిన్, అతని అనుచరులు కర్షక వర్గంగ్రాక, కార్మిక వర్గమే రష్యాలో ప్రధానమైన విప్లవశక్తియని భావిస్తుండేవారు. కార్మికుల ద్వారా సోషలిస్టు విప్లవాన్ని నిర్మించవచ్చని భావిస్తుండేవారు.

1903 జూలై, ఆగష్టు నెలలో జరిగిన రష్యన్ సోషల్ డెమొక్రాటిక్ వర్కర్స్ పార్టీ రెండుగా- కాంగ్రెసు పార్టీ సభ్యులందరూ రెండు వర్గాలుగా- విడిపోయారు. ఒక వర్గానికి లెనిన్ నాయకత్వం వహించాడు. క్రమశిక్షణతో వ్యవహరించగల శిక్షణ పొందిన విప్లవకారులుగల కార్మికవర్గ పార్టీ మాత్రమే విప్లవానికి నాయకత్వం వహించగలదని వీరు వాదించేవారు. రష్యాలో ఫ్యూడల్ వ్యవస్థ నుండి నేరుగా సోషలిస్టు వ్యవస్థను నిర్మించ వచ్చని, ఈ మార్పు విప్లవం ద్వారా తప్ప ఇతర మార్గాల ద్వారా సాధ్యపడదని నమ్మేవారు. ఇందుకు వ్యతిరేకంగా మరో వర్గం వారు దేశంలో పెట్టుబడిదారీ విధానం ప్రజాస్వామ్యం స్థాపింపబడిన తరువాతనే సోషలిస్టు విప్లవం సాధ్యపడుతుందని విశ్వసించేవారు. ఫ్యూడలిజం నుండి పెట్టుబడిదారీ విధానం ద్వారా నెమ్మదిగా సోషలిజం స్థాపించవచ్చని వాదించేవారు. లెనిన్ నాయకత్వంలోని మొదటి వర్గాన్ని బోల్షివిక్కులని పిలిచేవారు. రెండవ వర్గం ప్లెఖనోవ్, మార్తోవ్ నాయకత్వంలో మెన్షివిక్కులుగా పిలువబడుతుండేవారు.

## 18.2.2 1905 విప్లవం

1905 సంవత్సరంలో జరిగిన మొదటి రష్యా విప్లవం సందర్భంగా బోల్షివిక్కుల, మెన్షివిక్కుల మధ్య గల విభేదాలు బహిర్గతమయ్యాయి. 1904లో జరిగిన రష్యా, జపాను యుద్ధంలో రష్యా ఓటమి చెందటంతో 1905 విప్లవానికి నాంది జరిగింది. జపాన్ సైన్యాలు పోర్టు అర్థర్‌ను ముట్టడించి, తిరుగులేని విధంగా రష్యన్ సైన్యాలను ఓడించాయి. లెనిన్ రష్యా ఓటమిని మరొక దృక్కోణం నుంచి విశ్లేషించాడు. రష్యా ఓటమి, నిరంకుశ జారు చక్రవర్తి ఓటమిగా వర్ణించాడు. ఓటమితో రష్యా ప్రజలు జారు చక్రవర్తిని తొలగించాలన్న దృఢ నిశ్చయానికి చేరుకున్నారని వ్యాఖ్యానించాడు. రష్యా - జపాను యుద్ధంలో ఓటమి రష్యాకు లభించటంతో రష్యాలో అశాంతి ప్రబలింది. 1905 సంవత్సరంలో సెంట్ పీటర్స్‌బర్గ్‌లో పెద్ద సమ్మె ప్రారంభింపబడింది. సమ్మెచేస్తున్న శ్రామికులు 9 జనవరి ఆదివారంనుండి వారు శీతాకాల భవనానికి శాంతియుతంగా ఊరేగింపుగా వెళ్లి తమ కోర్కెల పత్రాన్ని సమర్పించుటకు నిశ్చయించుకొన్నారు. కాని అధికారులు సమ్మె చేస్తున్న వారికి గట్టిగా గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశంతో, ముందుగా వేసుకొన్న ప్రణాళిక ప్రకారం వేలాది కార్మికులను భార్యా పిల్లలతో సహా మారణ హోమానికి బలిచేశారు. ఆ రోజున జరిగిన దారుణ మారణ హోమం మూలంగా ఆ రోజు 'రక్తసిక్త రవివారం' (Bloody Sunday)గా పిలువబడుతున్నది. బ్లడీ సన్‌డే (రక్తసిక్తరవివారపు) వార్తలు రష్యాయందంతటా ప్రాకిపోయినవి. కార్మిక, కర్షక వర్గాలు అసంఖ్యాకంగా ఉద్యమాలను చేపట్టాయి.

1905 విప్లవం ఫలితంగా రష్యాలో ప్రధానంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీవర్గం ఆవిర్భవించింది. వ్యవసాయ రంగంలో అవతరించిన పెట్టుబడిదారీ విధానాన్ని అభివృద్ధిపరచుటకు ప్రధాని స్టోలిపిన్ అనేక వ్యవసాయ సంస్కరణలను దేశంలో ప్రవేశపెట్టాడు. 1906 స్టోలిపిన్ అనేక వ్యవసాయ సంస్కరణలు మీర్ పద్ధతిని సాంప్రదాయకంగా గ్రామ సాముదాయిక యాజమాన్య పద్ధతిని బలహీనపరచి ప్రైవేటు యాజమాన్యాన్ని ప్రోత్సహించుటకు ఉద్దేశింపబడ్డాయి. ప్రభుత్వం ఉత్సాహవంతులైన రైతులను తమ భూములకు కంచెలను వేసుకోవలసిందిగా ప్రోత్సహించింది. నూతన వ్యవసాయ పరికరాలు కొనటాన్ని పశుగణాభివృద్ధిని బాగా ప్రోత్సహించింది. దేశంలో నెలకొనివున్న అసమానతల నిర్మూలనకు భూమిలేని రైతుల సంక్షేమానికి చేపట్టవలసిన సంస్కరణను స్టోలిపిన్ కొంతవరకు మాత్రమే ప్రయత్నించాడు, కాని రష్యన్ సమాజంలో ప్రవేశించిన విప్లవ వెల్లువను నివారించలేకపోయాడు.

## 18.2.3 మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో రష్యా

1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావటం రష్యా విప్లవమార్గంలో ప్రధానఘట్టం. రష్యన్ పార్లమెంటు (డ్యూమా)లోని బొల్షివిక్ పార్టీ సభ్యులు తప్ప సోషల్ రెవల్యూషనరీలతో సహా అందరూ యుద్ధాన్ని

BRAOU

సమర్థించారు. రష్యా యుద్ధంలో ప్రవేశించడాన్ని బోల్షివిక్కులు విమర్శించారు. యుద్ధం చేయటానికి అవసరమైన శక్తిసామర్థ్యాలు రష్యాకులేవని, పరిమితంగావున్న వనరులను యుద్ధానికి మరలింపరాదని బోల్షివిక్కులు ప్రకటించారు. మొదటి ప్రపంచ యుద్ధాన్ని రష్యాలో అంతర్యుద్ధంగా మార్చాలని లెనిన్ వాదించాడు. జారు చక్రవర్తుల పతనానికి సోషలిజం సంస్థాపనకు బోల్షివిక్కులు పోరాడాలని లెనిన్ ప్రబోధించాడు.

జారు చక్రవర్తికి యుద్ధం చెయ్యాలని గట్టి పట్టుదల ఉన్నప్పటికీ, సైనికులు యుద్ధంలో వీరోచితంగా పోరాడినప్పటికీ రష్యా యుద్ధంలో తన శక్తిని నిరూపించుకోలేకపోయింది. పారిశ్రామిక ప్రగతి కుంటుపడటం, అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితి, యుద్ధానికి సైనిక దళాలు తగిన సన్నాహాలు చేయకపోవడంవల్ల రష్యా యుద్ధంలో ఎలాంటి ప్రభావాన్ని కలుగజేయలేకపోయింది. ఆర్థిక బలహీనతలను, యుద్ధంలో సైన్యం విజయం సాధించలేని పరిస్థితులను రష్యన్ శ్రామికవర్గం బాగా ఉపయోగించుకుంది. ప్రజలు జారు చక్రవర్తి నిరుపయోగపాలనతో విసుగుచెందారు. 1915లో రష్యాలోని పలు పారిశ్రామిక కేంద్రాలలో సమ్మెలు జరిగాయి. సైనిక, నావికా వర్గాల వారు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలతోపాటు తిరుగుబాటులు కూడా లేవదీశారు.

1916వ సంవత్సరం యుద్ధంలో రష్యన్ సైన్యం కొన్ని విజయాలను సాధించినప్పటికీ దేశంలోని పరిస్థితులలో మార్పేమీ రాలేదు. అస్తవ్యస్తమౌతున్న ఆర్థిక పరిస్థితులపట్ల విసుగుచెందిన జనం సమ్మెలు కొనసాగించారు. 1917 సంవత్సరం ఆరంభంలో వరుసగా అనేక సమ్మెలు జరిగాయి. సుమారు 6,70,000 మంది కార్మికులు రష్యాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన సమ్మెలలో పాల్గొన్నారు.

అనేక సంవత్సరాల ప్రవాస జీవితం తరువాత 1917 ఏప్రిల్ నెలలో లెనిన్ జర్మనీనుండి రష్యా చేరుకున్నాడు. సీలువేయబడిన రైలు పెట్టెలో లెనిన్ పెట్రొగ్రాడ్ పట్టణం చేరుకున్నాడు. ఆయనకు బోల్షివిక్ పార్టీ సభ్యులు స్వాగతం పలికారు. ఆనాటి రష్యా స్థితిగతులను గురించి లెనిన్ తన అభిప్రాయాలను "ఏప్రిల్ థీసిస్"లో వివరించాడు. ప్రధానంగా అవి ఇలా ఉన్నాయి. (1) మొదటి ప్రపంచ యుద్ధంలో రష్యా పాల్గొనటం మానాలి. మొదటి ప్రపంచ యుద్ధాన్ని సామ్రాజ్యవాద యుద్ధంగా లెనిన్ వర్ణించాడు. సామ్రాజ్యవాదులు ప్రపంచాన్ని విభజించడానికీ, పునర్విభజించటానికి యుద్ధం చేస్తున్నారన్నాడు. రష్యా యుద్ధం నుండి వైదొలగాలని ప్రతిపాదించాడు. రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడితే తప్ప యుద్ధంనుండి వైదొలగటం సాధ్యపడదని కూడా వివరించాడు. (2) జారు చక్రవర్తిని అధికారంనుండి తొలగించి, తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచిన మార్చి విప్లవాన్ని బూర్జువా విప్లవమని లెనిన్ వ్యాఖ్యానించాడు. రాజరికపు వ్యవస్థ నుండి పెట్టుబడిదారీ వర్గానికి అధికారం బదలాయింపు మాత్రమే జరిగిందన్నాడు. శ్రామికవర్గ ప్రజలు, బోల్షివిక్ పార్టీ పెట్టుబడిదారీ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం సాగించి శ్రామిక రాజ్యం స్థాపించాలని ప్రబోధించాడు. సోషలిస్టు విప్లవం కొరకు పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నాడు. (3) తాత్కాలిక ప్రభుత్వానికి బోల్షివిక్కులు మద్దతును ఉపసంహరించి, అది చెబుతున్న అబద్ధపు వాగ్దానాలను బహిర్గతం చెయ్యాలన్నాడు. (4) సోషలిస్టు విప్లవం ద్వారా విప్లవ ప్రభుత్వం స్థాపించటమే ప్రజల సమస్యలకు పరిష్కారమార్గమని బోల్షివిక్కులు వివరించాలని లెనిన్ నిర్దేశించాడు. లెనిన్ తన ఏప్రిల్ థీసిస్ ద్వారా "అధికారమంతా సోవియట్లకే" అన్న నినాదాన్ని ప్రారంభించాడు.

BRAOU

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

---

(1) క్రిమియం యుద్ధంలో రష్యా ఓడిపోవటానికి కారణాలు సూచించండి.

(అ) వ్యవసాయ వెనుకబాటుతనం.

(ఆ) పారిశ్రామిక వెనుకబాటుతనం.

(ఇ) సైనిక బలంలోపం.

(2) 1861లో చేసిన కర్షక సంస్కరణల ప్రధాన లక్ష్యం ఏమిటి.

(అ) బానిసత్వం నుండి బానిసలను విడుదలచేయడం.

(ఆ) భూసంస్కరణలు.

(ఇ) కర్షకుల (వ్యవసాయదారు) పని పరిస్థితులను మెరుగుపరుచుట.

(3) మెన్షివిక్కులకు, బోల్షివిక్కులకు మధ్యగల భేదం ఎట్టిది.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

(4) రక్తసిక్త రవివారం (Bloody Sunday) అంటే ఏమిటి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

BRAOU

## 18.3 అక్టోబరు మహావిప్లవం

బోల్షివిక్ పార్టీ శ్రామికులను, సైనికులను సమీకరించి 20,000 మందితో ఎర్రసైన్యాన్ని నిర్మించింది. 1917 అక్టోబరు 15వ తేదీన ట్రాట్స్కీ నాయకత్వంలో పెట్రోగ్రాడ్ సోవియట్ దేశ విప్లవ సైనిక కమిటీ ఏర్పాటు చేయబడింది. అక్టోబర్ 17వ తేదీన లెనిన్ వెంటనే అధికారం హస్తగతం చేసుకోవాలని బోల్షివిక్కులకు ప్రబోధించాడు. 1917 అక్టోబర్ 25వ తేదీన "పెట్రోగ్రాడ్ దినం"గా నిర్ణయించి ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి బోల్షివిక్ పార్టీ విప్లవ సైనిక కమిటీ నిర్ణయించింది. కెరన్‌స్కీ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం బోల్షివిక్కుల ప్రయత్నాలను వమ్ముచేయటానికి పటిష్టమైన సైనికదళాన్ని పెట్రోగ్రాడ్‌లో మోహరించింది. అనేక మంది బోల్షివిక్కు నాయకులు అరెస్టు చేయబడ్డారు. బోల్షివిక్ పత్రికలు ప్రచురింపబడుకుండా నిలిపివేయబడ్డాయి.

ఎన్ని ప్రయత్నాలు చేసినా జరుగనున్న దానిని ప్రభుత్వం నిలుపుదల చేయలేకపోయింది. అక్టోబర్ 25వ తేదీన ఉదయం 6 గంటలకల్లా పెట్రోగ్రాడ్ నగరమంతా విప్లవ సైనిక కమిటీ ఆధ్వర్యంలోకి వచ్చింది. లెనిన్ రేడియోద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడాడు. "రాజ్యాధికారం పెట్రోగ్రాడ్ శ్రామికుల సోవియట్ చేతుల్లోకి వచ్చింది" సైనిక స్థావరానికీ, శ్రామికులకు నాయకత్వం వహిస్తున్న పెట్రోగ్రాడ్ విప్లవ సైనిక కమిటీలో సైనిక ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించబడింది. "ప్రజాస్వామిక శాంతి కావాలన్న కోరిక, భూస్వామ్య పద్ధతి రద్దు, ఉత్పత్తి మీద శ్రామికవర్గ ఆధిపత్యం, సోవియట్ల అధికార నిర్వహణ మొదలైన పోరాట లక్ష్యాలు నెరవేర్చబడ్డాయి.

అక్టోబర్ మహా విప్లవంద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి వెంటనే పూనుకొంది. మొదటగా ప్రపంచశాంతి, భూమి సమస్యల గురించి రెండు డిక్రీలు అమలుచేయబడ్డాయి. ఆ తరువాత కొద్ది నెలలకు ఉత్పత్తిని నిర్ణయించే విషయంలోనూ, పర్యవేక్షణలోనూ, ఫ్యాక్టరీలలోని కార్మికుల కౌన్సిళ్లకు అధికారం ఇస్తూ, డిక్రీ జారీచేయబడింది. చక్కెర, నూనె, అగ్గిపెట్టెలు, కాఫీలాంటి పరిశ్రమలన్నీ జాతీయం చేయబడ్డాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) పెట్రొగ్రాడ్ దినం ఎప్పుడు జరుపుకుంటారు.
- (అ) ఫిబ్రవరి 27, 1917.
- (ఆ) నవంబర్ 7, 1917.
- (ఇ) అక్టోబర్ 25, 1917.

## 18.4 విప్లవం సంఘటిత పరచబడటం

విప్లవ రష్యాను సంఘటితపరచడానికి రష్యా ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకుంది. ఇందులో ప్రధానమైన వాటిని ఇప్పుడు చర్చించుకుందాం.

### 18.4.1 స్టేట్ కాపిటలిజం

అక్టోబర్ 1917 నుండి 1918 సంవత్సరం మధ్యవరకు గల దశను సంధిదశగా పేర్కొనవచ్చును. ఈ దశలో కొన్ని పరిశ్రమలు జాతీయం చేయబడ్డాయి. మిగిలివున్న పరిశ్రమలపై ప్రభుత్వం పర్యవేక్షణాధికారాన్ని చేపట్టింది. ఈ దశను స్టేట్ కాపిటలిజమ్ దశగా వ్యవహరిస్తున్నారు. చాలా రంగాలలో ప్రైవేటు పెట్టుబడులు అనుమతించబడ్డాయి. కాని ప్రైవేటు పెట్టుబడులపై ప్రభుత్వ పర్యవేక్షణ, నియంత్రణ ఉంటుండేది. కార్మికులు నియంత్రణ డిక్రీని వ్యాఖ్యానించుకొని అన్వయించుకోవటంలో కొన్ని సందర్భాలలో సమస్యలు ఉత్పన్నమయ్యాయి. చాలా సందర్భాలలో కార్మికులు కొన్నాళ్లు మొత్తం ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలకు విరుద్ధంగాను, తమ ప్రయోజనాలకు అనుకూలంగాను ఫ్యాక్టరీలు నిర్వహించసాగారు. చాలా పరిశ్రమలలో సాంకేతిక నిపుణులు పనిచేయ నిరాకరించారు. కొన్ని సందర్భాలలో వారిని పనిచేయనివ్వలేదు. ఇవన్నీ లెనిన్ దృష్టిని ఆకర్షించాక, ఆయన వీటిని ఖండించి, స్టేట్ కాపిటలిజమ్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజంకు పరివర్తన చెందే దశలో స్టేట్ కాపిటలిజమ్ మహత్తరమైన ముందడుగుగా లెనిన్ వర్ణించాడు. స్టేట్ కాపిటలిజమ్‌లో పెట్టుబడిదారీ విధానం, సోషలిజం రెండూ కలిసివున్నాయి. ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్వహించటంలో అవసరమైన శిక్షణలేనంత కాలం, సోషలిస్టులు కానప్పటికీ నిపుణులైన వారిని వినియోగించుకోవలసి ఉంటుందని లెనిన్ ప్రబోధించాడు. కాలక్రమంలో కార్మికులు ఫ్యాక్టరీలను నిర్వహించగల నైపుణ్యం సంపాదిస్తారు. కాని అంతవరకు సోషలిస్టులు కాని వారి సాంకేతిక నైపుణ్యంతో పరిశ్రమలు నిర్వహించబడాలన్నాడు.

BRAOU

ఇతర యూరోపియన్ రాజ్యాల మద్దతులో విప్లవ వ్యతిరేక శక్తులు సోవియట్ ప్రభుత్వాన్ని కూలదోసే ఉద్దేశంతో అంతర్యుద్ధం ప్రారంభించటంతో 1918 వేసవి కాలంలో అన్ని రకాలైన ప్రయోగాత్మక ప్రయత్నాలు నిలిపివేయబడ్డాయి. యూరోపియన్ రాజ్యాల తెల్లసైన్యాన్నీ జారు మద్దతుదార్లనూ సోవియట్ ఎర్రసైన్యం ఎదుర్కొన్నప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థకు విద్రోహం కల్పించే ప్రయత్నాలు జరిగాయి. సోవియట్ ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉత్పత్తి రంగాన్ని విచ్ఛిన్నం చేయసంకల్పించారు. సోవియట్ ప్రభుత్వం నిపుణులకూ, చిన్న వ్యాపారస్తులకూ ఇచ్చిన స్వేచ్ఛను వాళ్లు దుర్వినియోగం చేయసాగారు.

### 18.4.2 యుద్ధ కమ్యూనిజం

ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే ప్రయత్నాల అణచివేతకు, ఉత్పత్తిని తీవ్రతరం చేయుటకు అంతర్యుద్ధాన్ని అణచివేయుటకు సోవియట్లు 1918 జూన్ 28వ తేదీన సార్వత్రిక జాతీయకరణ శాసనాన్ని అమలుచేశారు. ప్రైవేటు పెట్టుబడిదారులు విప్లవానికి విద్రోహం తలపెట్టకుంటా ఉండేనిమిత్తం సోవియట్ ప్రభుత్వం జాతీయకరణను బాగా ప్రోత్సహించింది. ఫలితంగా తరువాత కాలంలో ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెంది స్వయం సమృద్ధికి దారితీసింది. ఈ దశను యుద్ధకాల కమ్యూనిజం దశగా వ్యవహరిస్తున్నారు. యుద్ధకాల కమ్యూనిజమ్ దశలో మార్కెట్ల ప్రసక్తి లేకుండా కేంద్ర ప్రభుత్వమే అధికారాన్ని కేంద్రీకరించుకొంది. సోవియట్

ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడులకూ, వ్యాపారానికీ స్థానం కల్పించకుండా నేరుగా కేంద్రీకృతమైన ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థ ఏర్పరచబడాలని నిశ్చయించుకుంది.

ప్రభుత్వానికి ఆర్థిక వ్యవస్థను నిర్వహించుటకు, నియంత్రించుటకు అవసరమైన అనుభవం సంప్రాప్తి కాక మునుపే విస్తృతమైన సోవియట్ ఆర్థిక వ్యవస్థ కేంద్రీకృతం చేయబడింది. నిర్బంధంగా వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, ప్రైవేటు వ్యాపారంపై నిషేధం, పరిశ్రమల జాతీయకరణం అన్న మూడు లక్షణాలను యుద్ధ కాలపు కమ్యూనిజమ్ కలిగి ఉండేది. వీటన్నిటి ఫలితంగా ఆర్థికరంగంలో అస్థిరత్వం స్థానం పొందింది. ఈ చర్యలను వ్యతిరేకించినవారు అసంతృప్తి చెందసాగారు. రైతులు, వ్యాపార వర్గాలు, చిన్న వ్యాపారస్తులు అసంతృప్తిని విస్తృతపరచటానికి చేసిన ప్రయత్నాలను జారుచక్రవర్తి అనుచరవర్గం తమకు అనుకూలంగా ఉపయోగించుకోసాగారు.

## 18.4.3 నూతన ఆర్థిక విధానం

తప్పులను గ్రహించిన లెనిన్ యుద్ధకాలపు కమ్యూనిజాన్ని నిలుపుదల చేయించాడు. యుద్ధం, యుద్ధ నష్టాల ఫలితంగా యుద్ధకాల కమ్యూనిజం తప్పనిసరిగా అనుసరించవలసి వచ్చిందని లెనిన్ వివరించాడు. అది శ్రామికవర్గ ప్రయోజనాలకు అనుకూలంగా లేదు. యుద్ధకాలపు కమ్యూనిస్టు విధానాన్ని నిలిపివేశాక 1921 మార్చి నెలలో 'నూతన ఆర్థిక విధానం' అనుసరించుటకు సోవియట్ రష్యా నిశ్చయించుకొన్నది. విప్లవం తరువాత వెంటనే, శ్రామికవర్గం నూతన ఆర్థిక ప్రణాళికా విధానాన్ని చేపట్టవలసి ఉండేదని కూడా లెనిన్ అన్నారు. యుద్ధానంతరం రష్యాలో నెలకొనివున్న సామాజిక ఆర్థిక వ్యవస్థల యదార్థతల ప్రాతిపదికగా నూతన ఆర్థిక విధానం రూపొందింపబడింది. బహుళ నిర్మాణాత్మకంగా ఉన్న సమాజమే సామాజిక ఆర్థిక వ్యవస్థల యదార్థత, రష్యాలో ప్రైవేటు ఆస్తి, చిన్న వ్యాపారస్తులు కూడా ఉండేవారు. వీటన్నిటినీ రద్దుపరచనంతవరకు మధ్యే మార్గం అనుసరించటం మంచిదని సోవియట్లు భావించారు. ఈ మధ్యేమార్గాన్ని సోషలిజం, పెట్టుబడిదారీ విధానాల సహజీవనంగా వర్ణించటం జరిగింది.

## 18.4.4 ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి

1921 ఫిబ్రవరిలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికల రచన కొరకు ఒక ప్రణాళికా సంఘం ఏర్పాటుచేయబడింది. సోషలిస్టు సమాజ స్థాపనలో నూతన ఆర్థిక విధానం తిరోగమనమైనప్పటికీ అవశ్యకమైనదిగా భావించబడింది. సోషలిస్టు సమాజాన్ని గట్టి పునాదులపై నిర్మించటానికి రైతులతోనూ, పెట్టుబడిదారీ వర్గం లోని ఒక వర్గంవారితోనూ రాజీపడటం అవసరమని భావించారు. నూతన ఆర్థిక విధానం సంధిదశకు సంబంధించింది. పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి సోషలిస్టు వ్యవస్థకు మార్పు జరుగుతున్న సంధి దశలో కార్మికులు, కర్షకుల మధ్య సమైక్యత సాధనకే ఆ విధానం అనుసరించబడింది.

BRAOU

1921 మార్చి నుండి 1926-27లలో మొదటి పంచవర్ష ప్రణాళిక రూపం దాల్చేవరకు నూతన ఆర్థిక విధానం అనుసరించబడింది. ఈ సంవత్సరాలలోనే వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సోవియట్ ఆర్థిక వ్యవస్థ అనేక సమస్యలను ఎదుర్కొని పరిష్కరించాల్సి వచ్చింది. వ్యవసాయం, పరిశ్రమల మధ్య సరైన సంబంధాలను ఏర్పరచటం ప్రధానమైన సమస్యలలో ఒకటిగా పేర్కొనవచ్చు. యుద్ధకాలపు కమ్యూనిజమ్ రోజుల్లో మిగులు వ్యవసాయ ఉత్పత్తులను సేకరించే సమస్యను తెలుసుకొన్నాం. మిగులు వ్యవసాయ ఉత్పత్తుల సేకరణలో కర్షకుల సహకారం పొందుట సోవియట్ విధాన నిర్ణేతలకు ప్రధాన సమస్యగా పరిణమించింది. ప్రయోగాత్మకంగా అనేక విధానాలు చేపట్టబడినాయి. చిట్టచివరకు వ్యవసాయ రంగంలో సమిష్టి విధానం ప్రవేశపెట్టడమే సోషలిస్టు సమాజ స్థాపనకు ఉత్తమ మార్గమని నిర్ణయించబడింది. భూమి ప్రజలందరి సొత్తుగా భావింపబడి ప్రైవేటు వ్యక్తులకు భూయాజమాన్యం లేకుండా చేయబడింది. కర్షకులందరి సమిష్టి యాజమాన్య నిర్వహణలో ఉండే సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను సోవియట్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ యాజమాన్యంలో ఉండే ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. రైతుల వ్యక్తిగత యాజమాన్యంలో ఉండే వ్యవసాయ క్షేత్రాల స్థానంలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటువల్ల కొంత హింస, మరికొంత వ్యర్థం చోటుచేసుకొన్నాయి. ఈ సమిష్టి వ్యవసాయ క్షేత్రాల విధానాన్ని వ్యతిరేకించిన చాలామంది భూస్వాములు, కులక్కు (ధనిక రైతులు) తమ వ్యవసాయ పరికరాలను, పశుగణాలను నష్టపరిచేటంత స్థితికి దిగజారిపోయారు. ఈ విధానం అవలంబింపబడటం వల్ల గ్రామీణ ప్రాంతాలలో సోవియట్ ప్రభుత్వం కమ్యూనిస్టులు, భూస్వాములతో తీవ్ర పోరాటాలు చేయవలసి వచ్చింది. స్టాలిన్ నాయకత్వంలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాల విధానం అమలుపరచటంవల్లనే రష్యా ప్రణాళికాబద్ధమైన పారిశ్రామికీకరణాన్ని సాధించగల్గింది.

లెనిన్ చివరి రోజుల్లో పారిశ్రామికీకరణకు, విద్యుద్దీకరణకు సమగ్రమైన ప్రణాళిక రూపొందించబడింది (లెనిన్ 1924 ఏప్రిల్‌లో మరణించాడు). సోషలిజంలో ప్రణాళికల అవసరాన్ని లెనిన్ ఎల్లప్పుడూ గుర్తించేవాడు. ఏ విధమైన ప్రణాళికలు లేకుండా పెట్టుబడులు ముందు దేనికి అవసరమో నిర్ణయించుకోకుండా పెట్టుబడిదారీ విధానంలో ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందింది. కాని సోషలిజం ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు లేకుండా సాధించబడజాలదు.

1927 నుండి సోవియట్ రష్యా పంచవర్ష ప్రణాళికలను అమలుపరచనారంభించింది. ప్రణాళికలకు శాసనబద్ధమైన అధికారం సమకూర్చబడింది. ఫ్యాక్టరీలు వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే కార్మిక, కర్షకులందరూ శాసన బద్ధంగా రూపొందించబడిన ప్రణాళికలను అమలుచేయాల్సి వచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభమయ్యే నాటికి ఇలాంటి పట్టుదలతో కూడిన ప్రణాళికా విధానాలద్వారానే సోవియట్ రష్యా ప్రపంచంలో ఒక ప్రధానమైన పారిశ్రామిక దేశంగా ఆవిర్భవించింది.

రష్యా అతి కొద్ది కాలంలో ప్రగతి మార్గాన ఎంతదూరం ప్రయాణం చేసిందో వివరించాం. వెనుకబడిన దేశంగా ఉన్న రష్యా వంద సంవత్సరాల కాలంలో వ్యావసాయిక వ్యవస్థనుండి ఆధునిక పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. రష్యన్లు సాధించిన అక్టోబరు మహా విప్లవం మానవ చరిత్రలో ఒక ప్రముఖ ఘటన. ప్రణాళికాబద్ధమైన ప్రగతి సాధించటంలో సోషలిస్టు విధానాలు ఎంత శక్తిమంతమైనవో రష్యన్ సమాజం మొదటి సారిగా నిరూపించింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) స్టేట్ కాపిటలిజం అంటే ఏమిటి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

BRAOU

(2) క్రింది వాటిలో ఏది సరైనదికాదో వివరించండి.

(అ) GOSPLAN (గోస్‌ప్లాన్) అంటే రష్యా ప్రణాళికా సంఘం.

(ఆ) రష్యాలో పంచవర్ష ప్రణాళికలు 1927 నుండి ప్రారంభమైనాయి.

(ఇ) జారు చక్రవర్తులకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజల ప్రధాన డిమాండు ఆహారం.

## 18.5 సారాంశం

19వ శతాబ్దపు మధ్యకాలంవరకు రష్యా ప్రధానంగా వ్యావసాయిక దేశంగానే ఉండేది. అది క్రిమియా యుద్ధం (185-356)లో ఓడిపోయింది. యుద్ధంలో రష్యా ఓడిపోవడంవలన జారు చక్రవర్తుల అధికారం బలహీనమైపోయింది. జారు రెండవ అలెగ్జాండర్ 1861లో కర్షక సంస్కరణలను ప్రవేశ పెట్టాడు. తన అధికారాన్ని కాపాడుకోవడానికి, హీనాతి హీనమైన సామాజిక, ఆర్థిక పరిస్థితులలో జీవనం సాగిస్తున్న కర్షక వర్గానికి విమోచనం కలిగించడానికి అతనీ పనిని చేపట్టాడు. కాని, గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని పేదలు ఎక్కువగా ఉంటున్నందువలన తరచుగా హింసాత్మక తిరుగుబాటులు సంభవిస్తుండేవి.

19వ శతాబ్దంలోని ఎనిమిది, తొమ్మిది, పది శతాబ్దాలలో నరోద్నిక్కులు రష్యాలో ప్రధాన విప్లవకారులుగా పరిగణింపబడేవారు. వారు కర్షక విప్లవ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. జార్ చక్రవర్తుల నిరంకుశాన్ని కర్షక వర్గం రూపుమాపి సోషలిస్టు వ్యవస్థను స్థాపించగలదని వాదించారు.

మరో ప్రక్క లెనిన్ తన అనుచరులతో కలిసి రష్యన్ వర్కర్స్ పార్టీ స్థాపనలో నిమగ్నమై ఉన్నాడు. కర్షక వర్గంకాక, కార్మికవర్గమే రష్యాలో ప్రధానమైన విప్లవశక్తియని భావించారు. 1903లో రష్యన్ సోషల్-డెమోక్రాటిక్ వర్కర్స్ పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఒక వర్గానికి లెనిన్ నాయకత్వం వహించాడు. అతను కార్మిక వర్గ పార్టీ మాత్రమే విప్లవానికి నాయకత్వం వహించగలదని వాదించాడు. ఈ వర్గాన్ని బోల్షివిక్కులని పిలిచే వారు. రెండవ వర్గం ప్లెఖనోవ్, మార్టోవ్ నాయకత్వంలో మెన్షివిక్కులుగా పిలువబడుతుండేవారు. వారు నెమ్మదిగా సోషలిజం స్థాపించవచ్చని వాదించేవారు.

1905 సంవత్సరంలో బోల్షివిక్కుల, మెన్షివిక్కుల మధ్యగల విభేదాలు బహిర్గతమయ్యాయి. లెనిన్ రష్యా ఓటమి జారు చక్రవర్తి ఓటమిగా, ప్రజల విజయంగా వర్ణించాడు. 1905లో రష్యాలో అశాంతి ప్రబలింది. పెద్ద సమ్మె ప్రారంభించబడింది. సమ్మెచేస్తున్న కార్మికుల ఊరేగింపును అపార్థం చేసుకున్న అధికారులు వేలాది కార్మికులను మారణ హోమానికి బలిచేశారు. 1905 విప్లవం ఫలితంగా రష్యాలో ప్రధానంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ వర్గం ఆవిర్భవించింది.

అనేక సంవత్సరాల ప్రవాస జీవితం తరువాత 1917 ఏప్రిల్‌లో లెనిన్ జర్మనీనుండి రష్యా చేరుకున్నాడు. ఆనాటి రష్యా స్థితిగతుల గురించి లెనిన్ తన అభిప్రాయాలను "ఏప్రిల్ థీసిస్"లో వివరించాడు. సోషలిస్టు విప్లవంద్వారా విప్లవ ప్రభుత్వం స్థాపించటమే ప్రజల సమస్యలకు పరిష్కారమార్గమని బోల్షివిక్కులు వివరించాలని లెనిన్ నిర్దేశించాడు.

బోల్షివిక్ పార్టీ శ్రామికులను, సైనికులను సమీకరించి 20,000 మందితో 'ఎర్రసైన్యాన్ని' నిర్మించింది. 1917 అక్టోబర్‌లో విప్లవ సైనిక కమిటీ ఏర్పాటు చేయబడింది. ఎన్ని ప్రయత్నాలుచేసినా పెట్రోగాడ్ నగరమంతా విప్లవసైనిక కమిటీ ఆధ్వర్యంలోకి వచ్చింది. అక్టోబర్ మహావిప్లవంద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి వెంటనే పూనుకుంది.

BRAOU

## 18.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

(1) (అ) జారుచక్రవర్తులు.

అభ్యాసం 2

(1) (అ) పారిశ్రామిక వెనుకబాటుతనం.

(2) (అ) బానిసత్వం నుండి బానిసలను విముక్తిచేయడం.

(3) మెన్షివిక్కులు రష్యా పోరాటంలో పాల్గొన్న అల్పసంఖ్యాకవర్గం. వీరు భూస్వామ్యవాదం నుండి పెట్టుబడిదారీ విధానం నుండి సామ్యవాదానికి మార్పు జరగాలని అంటే వీరి ప్రకారం మార్పు పరిణామాత్మకంగా జరగాలనీ కాంక్షించారు. వీరు ఫ్రాన్స్, జర్మనీలో నెలకొన్న ప్రభుత్వం తరహా పార్టీ వ్యవస్థలుండాలని (ఎన్నికల ద్వారా ఎన్నుకోబడే ప్రభుత్వాలు) వాదించారు.

బోల్షివిక్కులు - వీరు అధిక సంఖ్యాక ప్రజా అండ కలిగిన పార్టీ - వీరు భూస్వామ్యవాదం నుండి సామ్యవాదానికి జరిగే మార్పు విప్లవం ద్వారా రావాలని వాదించారు. అలాగే ప్రజాస్వామిక హక్కులులేని, పార్లమెంటులేని రాజ్యంలో పార్లమెంటరీ తరహాలో పార్టీ వ్యవస్థను నెలకొల్పడంవల్ల ఎలాంటి మార్పు జరగదని, దీనివల్ల ఫలితం శూన్యమని వీరి వాదన.

(4) ఈ సంఘటన జనవరి 9, 1905లో సెంట్ పీటర్స్ బర్గ్‌లో సంభవించింది. ఆ రోజున వందలాది కార్మికులు శీతకాల భవనం అనబడే జారుచక్రవర్తి భవనానికి శాంతియుత ప్రదర్శన జరిపారు. (కొన్ని డిమాండ్ల చార్టర్‌ను అధికారులకు అందజేయడానికి), అయితే ఒక పథకం ప్రకారం అధికారులు కార్మికులను, వారి భార్యా పిల్లలను ఘోరంగా వధించారు. దీన్నే చరిత్రకారులు రక్తసిక్త రవివారం అంటారు.

అభ్యాసం 3

(1) (ఇ) అక్టోబర్ 25, 1917.

అభ్యాసం 4

(1) జవాబుకోసం 18.4.1 చూడండి.

(2) GOSPLAN అంటే రష్యా (సోవియట్ రష్యా) ప్రణాళికా సంఘం.

## 18.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. రష్యా విప్లవానికి దారితీసిన ప్రధాన ఘట్టాలను వివరించండి.
2. రష్యాలోని విప్లవ పరిస్థితికి గల కారణాలను పేర్కొనండి.
3. యుద్ధ కమ్యూనిజం ప్రవేశపెట్టబడి, తరువాత అది ఎందుకు ఎత్తివేయబడింది.
4. అక్టోబర్ విప్లవం తరువాత రష్యా ఆర్థిక వ్యవస్థ ఎటువంటి మార్పులకు లోనయిందో తెలపండి.

II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. స్టేట్ కాపిటలిజం అంటే ఏమిటి.
2. ఏప్రిల్ థీసిస్ అంటే ఏమిటి.
3. GOSPLAN ప్రయత్నాల గూర్చి వ్రాయండి.
4. నూతన ఆర్థిక విధానం అంటే ఏమిటో వివరించండి.

- డా. సంజయ్‌బారు.

BRAOU

# భాగం19: మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు

విషయక్రమం

19.0 ఉద్దేశాలు

19.1 పరిచయం

19.2 మొదటి ప్రపంచ యుద్ధం

19.2.1 కారణాలు

19.2.2 ఫలితాలు

19.3 రెండవ ప్రపంచ యుద్ధం

19.3.1 కారణాలు

19.3.2 ఫలితాలు

19.4 సారాంశం

19.5 మీ అవగాహనను పరీక్షించుకోండి జవాబులు

19.6 మాదిరి పరీక్ష ప్రశ్నలు

## 19.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు క్రింది విషయాలు వివరించగలరు.

- మొదటి, రెండవ ప్రపంచ యుద్ధానికిగల కారణాలు, ఫలితాలు.
- రెండు ప్రపంచ యుద్ధాలవల్ల కలిగిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రభావాలు.

BRAOU

## 19.1 పరిచయం

మానవ చరిత్రలో యద్ధాలవల్ల ప్రధానమైన రాజకీయ మార్పులు సంభవించాయి. చరిత్రకారులు ప్రాచీన, ఆధునిక కాలాలలోని యుద్ధాలను సవివరంగా వర్ణించారు. కొన్ని యుద్ధాలకు ఆసక్తిదాయకమైన పేర్లు కూడా పెట్టారు. 20వ శతాబ్దంలో రెండు ప్రపంచయుద్ధాలు జరిగాయి. వాటిని ఎందుకు ప్రపంచయుద్ధాలన్నారంటే అన్ని ఖండాలకు చెందిన దేశాలు ఇందులో పాల్గొన్నాయి. మొదటి ప్రపంచయుద్ధానికి పూర్వం ఏ యుద్ధంలోనూ సంభవించనంతటి పరిమాణంలో ఆస్తి నష్టం, జననష్టం పెద్ద రాజ్యాలు పాల్గొనడం ఈ రెండు ప్రపంచ యుద్ధాలలోనూ జరిగింది. మధ్యయుగాలనాడు జరిగిన యుద్ధాలలో పాల్గొనే వాళ్ళు, వేడుక చూసే వాళ్ళు అనే రెండు వర్గాలు వుండేవి. కాని రెండు ప్రపంచ యుద్ధాలలో పాల్గొను వారు, వేడుక చూసేవారన్న భేదము లేదు. ఇరవయ్యో శతాబ్దంలో యుద్ధనౌకలు యుద్ధ విమానాలు ఆవిర్భావంతో యుద్ధ స్వరూప స్వభావాలు మారిపోయాయి. రెండవ ప్రపంచయుద్ధ అనుభవం వల్ల భూమి, ఆకాశము, సముద్రము మూడు రంగాలుకూడా యుద్ధ ప్రాధాన్యం సంపాదించుకున్నాయి. ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొననివారు, యుద్ధ జయాపజయాలలో ఆసక్తిలేనివారు కూడా యుద్ధ ప్రభావానికి లోనయ్యారు. అందువల్లనే 1914 సంవత్సరానికి ముందు పెద్ద, దీర్ఘ యుద్ధాలు జరిగినప్పటికీ వానిలో దేనినికూడా ప్రపంచ యుద్ధమని పిలువటంలేదు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. ఇరవైయవ శతాబ్దంలో సంభవించిన రెండు పెద్ద యుద్ధాలను ప్రపంచ యుద్ధాలని ఎందుకంటున్నారు.

## 19.2 మొదటి ప్రపంచ యుద్ధం

19వ శతాబ్దం నుండి సంభవించిన వివిధ సంఘటనలు 1914లో ప్రారంభమైన మొదటి ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారణాలు. మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసిన వివిధ కారణాలను మనం ఇప్పుడు వివరంగా చర్చించుకుందాం.

### 19.2.1 కారణాలు

19వ శతాబ్దం ఫ్రెంచి విప్లవయుగ వారసత్వాన్ని సంప్రదాయాలను సంతరించుకొంది. బూజుపట్టిన జాతీయ వాదమూ, తమ భూభాగాలను తిరిగి పొందాలనే వాదమూ యూరోపు ఖండానికి విప్లవ ఫ్రాన్సు ఇచ్చిన పదికట్టు మాటలు. యూరోపియన్ రాజ్యాల మధ్య పెరిగిన విరుద్ధ ప్రయోజనాలను, సంప్రదింపులు, రాజీప్రయత్నాలద్వారా పరిష్కరించే ప్రయత్నాలలో కొత్త దౌత్యవర్గం ఆవిర్భవించింది. ఆనాటి అంతర్జాతీయ సంబంధాలు దౌత్యవర్గాలచే రూపొందించబడింది. అత్యాశపరులైన రాజులు, దౌత్యవేత్తలు సమావేశ చర్చలలో పరస్పరం కలహించుకోసాగారు. వారి మధ్య పోటీల తీవ్రత తీవ్రస్థాయిని అందుకొంది. వలసవాద రాజ్యాల విషయంలో ఈ పోటీలు సముద్రాంతర ప్రాంతాలకు విస్తరించి, దూరప్రదేశాలలో తమ స్పర్థలను పరిష్కరించుకో ప్రయత్నించారు. యూరోపియన్ రాజ్యాలే ప్రపంచ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఉండినప్పటికీ ప్రపంచ వ్యవహారాల్లో అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రముఖ రాజ్యంగా ఆవిర్భవించింది. 1823 సంవత్సరంలో "మన్రో సిద్ధాంతము" ద్వారా అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యూరోపియన్ రాజ్యాల వలస విస్తరణలో అమెరికా ఖండాలు చేర్పబడకూడదని హెచ్చరిక చేసింది.

BRAOU

1870 సంవత్సరంలో జరిగిన ఫ్రాంకో, ప్రష్యన్ యుద్ధంలో ప్రష్యా విజయం పొంది ఒక మహత్తర శక్తిగా ఆవిర్భవించటంతో బలాబలాల విషమస్థితి. బిస్మార్క్‌చే అవమానించబడిన ఫ్రాన్సు, జర్మనీమీద ప్రతీకారం తీర్చుకోవాలనీ, ఇనుప ఖనిజం విస్తారంగల అల్సేస్ లోరేన్ ప్రాంతాన్ని తిరిగి సంపాదించుకోవాలని ప్రయత్నించింది. పోగొట్టుకొన్న ప్రాంతాలను తిరిగి చేపట్టటానికి ఫ్రాన్సు ప్రయత్నిస్తుండగా జర్మనీ కొత్త ఆశలను పెంచుకొంది. 1870-1914 మధ్యకాలంలో జర్మనీ జనాభా 41 నుండి 67 మిలియన్ల సంఖ్యను చేరుకొంది. జర్మనీలో పారిశ్రామికాభివృద్ధి తీవ్రగతిని కొనసాగింది. జర్మనీ విదేశీ వ్యాపారం మూడింతలు పెరిగింది. జర్మన్ పరిపాలకులకు వలస సామ్రాజ్యం ఏర్పరచుకోవాలన్న కాంక్ష జనించింది. ఫలితంగా జర్మనీ, సమీప, మధ్య ప్రాచ్య ప్రాంతాలలో తన ప్రాధాన్యం విస్తరింప ప్రయత్నాలు చేసింది. బ్రిటన్, జర్మనీల మధ్యకూడా స్పర్థలు బాగా పెరగనారంభించాయి. వాణిజ్య రంగంలో జర్మనీ బ్రిటన్ పోటీచేయసాగింది. జర్మనీ సాధించిన పారిశ్రామిక ప్రగతిపట్ల బ్రిటన్ అసూయచెందింది. జర్మనీలో తయారైన వస్తువుకు మార్కెట్లో బ్రిటిష్ వస్తువులకంటే ఎక్కువ గిరాకీ పెరగటం ఆరంభమైంది. ఇందుకు తోడుగా బ్రిటన్, జర్మనీల మధ్య నౌకా బలాల పోటీ బాగా వృద్ధిచెందింది. జర్మనీ తన సైనిక శక్తిని బాగా పెంచుకొన్నది. తమ దేశంలోని లోపాలన్నింటికీ యుద్ధమే సరైన ఔషధమన్న వాదానికి జర్మనీ పాలకులు తలవొగ్గారు.

మరొక శక్తివంతమైన యూరోపియన్ రాజ్యమైన ఇటలీ, ఆస్ట్రియా వృద్ధుకున్న ప్రాంతాలపై మమకారం పెంచుకొంది. అడ్రియాటిక్ సముద్ర ప్రాంతంలో ఆధిపత్యానికి ఆశపడింది. జాతీయవాదానికి జాతీయ ఏకీకరణకూ అడ్డుగా నిలచిన ఆస్ట్రియా-హంగేరీ సామ్రాజ్యమే సమస్యలన్నింటికీ మూలకారణమైంది. జర్మన్లతోనూ, మగ్యార్లతోనూ కలిసి ఏర్పడిన ఆస్ట్రియా - హంగేరీ సామ్రాజ్యపు "ద్వంద్వ రాజరికం" (Dual Monarchy) పోల్స్, జెక్కులు, స్లోవాకులు, దక్షిణ స్లావులు, ఇటాలియన్లపై కూడా ఆధిపత్యం కలిగి ఉండేది. అంతర్గతంగా ఏర్పడ్డ సంక్లిష్ట పరిస్థితుల ప్రభావంవల్ల ఆస్ట్రియా-హంగేరీ ద్వంద్వ రాజరికం బలహీనమై విచ్ఛిత్తి కొరకు ఎదురుచూడసాగింది. రష్యా సామ్రాజ్యంవలె, టర్కీ సామ్రాజ్యంకూడా దుష్టపాలనకు పేరుకెక్కింది. బాల్కన్ రాజ్యాల పరిస్థితులుకూడా సంక్లిష్టతను సంతరించుకొన్నాయి. మాసిడోనియాపై ఆధిపత్యానికి గ్రీకులు, సెర్బులు, బల్గేరియనులు పోటీపడసాగారు. జాతీయరాజ్యాల పెరుగుదలవల్ల బాల్కన్ రాజ్యాల మధ్య అనుమానాలు రగిలి, పరిస్థితి ప్రమాద స్థితికి చేరుకుంది. బాల్కన్ రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలే మొదటి ప్రపంచ యుద్ధానికి బీజాలు నాటాయని కొందరి అభిప్రాయం. సైనికీకరణము, సైనిక ఒప్పందాల విధానం అవలంబింపబడటంవల్ల యూరోప్ ఖండంలో ఏర్పడ్డ సైనిక వాతావరణానికి, ఫ్రాన్సు, జర్మనీ, ఆస్ట్రియా, రష్యా రాజ్యాలే ప్రధానంగా బాధ్యులు. ఆస్ట్రియా, ఇటలీల మధ్య సాంప్రదాయకమైన ద్వేషమున్నప్పటికీ ఆస్ట్రియా, జర్మనీ, ఇటలీ దేశాలతో త్రిపక్ష కూటమి (Triple Allianc) ఏర్పడింది. బ్రిటన్, ఫ్రాన్సులు 1904లో స్నేహ కూటమి (Entente cordial)గా ఒప్పందం ఏర్పరచుకొన్నాయి. ఫ్రాన్సు, రష్యాలు కూడా ఒప్పందం కుదుర్చుకొన్నాయి. సెర్బియాకు బోస్నియా సహాయం అందించటంవల్ల పరిస్థితులు విషమించాయి. ఆస్ట్రియా-హంగేరీ బోస్నియాను కబళించటాన్ని సెర్బియా ప్రతిఘటించింది. రష్యా సెర్బియాకు సహాయమందించింది. ఫలితంగా రాజకీయ పరిస్థితులు విషమించి యూరోపు ఖండంలో యుద్ధ మేఘచ్ఛాయలు అలుముకొన్నాయి.

1911 నుండి 1914 సంవత్సరం వరకు జరిగిన సంఘటనలు మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభానికి దోహదంచేశాయి. 1911లో ఇటలీ టర్కీపై యుద్ధం ప్రకటించి ట్రిపోలీ, డార్డనిలీస్ ద్వీపాలను గెలుచుకొన్నది. బల్గేరియా, సెర్బియా, గ్రీసు దేశాలు బాల్కన్ ప్రాంతంలోని ప్రదేశాలను కబళించుటకు టర్కీతో యుద్ధంచేశాయి. సెర్బియా ఆశపడుతున్న ప్రదేశాన్ని బల్గేరియా ఎక్కువగా మాసిడోనియా ప్రాంతాన్ని ఆక్రమించినందువల్ల బాల్కన్ యుద్ధాలు ఆరంభమయ్యాయి. 1912లో జరిగిన మొదటి బాల్కన్ యుద్ధం, 1913లో జరిగిన రెండవ బాల్కన్ యుద్ధాలలో సెర్బియా, రుమేనియా, గ్రీసు, టర్కీ, దేశాలు బల్గేరియాను ఓడించాయి. సెర్బియా గొంతెమ్మ కోరికలను రష్యా బలపరిచింది. సెర్బియా ఎత్తులను చిత్తుచేయ ఆస్ట్రియా సంసిద్ధమైంది. మూడవ బాల్కన్ యుద్ధం అందరికీ వినాశకారి అయింది. ఫలితంగా ఆస్ట్రియాకు ఆగ్రహం, సెర్బియాకు నిస్పృహ, రష్యాకు అవమానం కలిగింది. యూరోపు ఖండంలో నెలకొని ఉన్న శాంతి "సాయుధ శాంతి"గా వర్ణించబడింది. 1914 జూన్ 28వ తేదీన ఆస్ట్రియాకు చెందిన ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్‌ను, సెర్బియన్ రహస్య సంస్థ సభ్యుడొకడు హత్యచేయటంతో మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభమైంది. 1914 జూలై 28వ తేదీన ఆస్ట్రియా హంగేరీ సెర్బియా మీద యుద్ధం ప్రకటించింది. ఆ యుద్ధంలో యూరోపు ఖండంలోని పెద్ద రాజ్యాలన్నీ పాల్గొనటంతో మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభమైంది. 1882లో చేసుకొన్న త్రిపక్ష కూటమికి చెందిన కేంద్ర రాజ్యాలలో ఇటలీ ఉన్నప్పటికీ 1915, మే నెలలో బ్రిటన్, ఫ్రాన్సు, రష్యాలవైపు యుద్ధంలో ప్రవేశించింది. బల్గేరియా కేంద్ర రాజ్యాల పక్షాన యుద్ధంలో ప్రవేశించింది. బ్రిటన్‌తో ఉన్న సంధి ఒప్పందంవల్ల జపాను, బ్రిటన్ పక్షాన యుద్ధంలో చేరింది. కాని యదార్థంలో జర్మనీల ఆధీనంలో ఉన్న పసిఫిక్ సముద్ర దీవులు, చైనా ప్రదేశాలపై ఆధిపత్యం సంపాదించాలన్న కోరిక జపానుకు ఉండటంవల్లనే యుద్ధంలో పాల్గొంది. విప్లవం రావటంవల్ల యుద్ధం జరుగుతుండగానే రష్యా యుద్ధంనుండి వైదొలగింది. ఇదే సమయంలో 1917లో అమెరికా సంయుక్త రాష్ట్రాలు మిత్రదేశాల పక్షాన యుద్ధంలో ప్రవేశించింది. యదార్థంలో యుద్ధ ఆరంభకాలం నుండి అమెరికా మిత్రరాజ్యాలకు సహాయమందిస్తూనే ఉన్నది. ప్రజాస్వామ్యానికి భద్రత కల్పించాలన్న ప్రకటనలతో అమెరికా యుద్ధ ప్రవేశం చేసింది.

1918 జనవరిలో, అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ ప్రకటించిన "పద్నాలుగు సూత్రాలు" యుద్ధానంతరం శాంతి మార్గదర్శక సూత్రాలయ్యాయి. ఆ సూత్రాలే నానా జాతి సమితి నియమావళికి మూలమయ్యాయి. తూర్పురంగంలో జర్మనీ గణనీయమైన విజయాలను సాధించినప్పటికీ, మిత్రరాజ్యాల పక్షాన అమెరికా చేరటంతో కేంద్ర రాజ్యాలు ఓడిపోక తప్పలేదు. జర్మనీ, ఆస్ట్రియా సామ్రాజ్యాలు పతనమయ్యాయి.

BRAOU

1918 నవంబరు 11వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. మొదటి ప్రపంచ యుద్ధపు ఘోరాలను హతుల, క్షతుల సంఖ్యనుబట్టి కొంతవరకూ మాత్రమే అంచనా వేయవచ్చును. దాదాపు కోటి మంది ప్రజలు మరణించారు. అంతకు రెండు రెట్లమంది క్షతగాత్రులయ్యారు. మొత్తంమీద యుద్ధం నాలుగు సంవత్సరాలు కొనసాగి, యూరోపు నంతటను, ప్రపంచలోని కొన్ని ప్రాంతాలలోను ప్రజలు విపరీత కష్టనష్టా లకు గురయ్యారు. మొదటి ప్రపంచ యుద్ధం ఖర్చు 27 కోట్ల డాలర్లుగా అంచనా వేయబడింది. మళ్లీ యుద్ధం వద్దన్న నినాదం యూరోపు ఖండము నందంతటా మారుమ్రోగినప్పటికీ, యుద్ధం ప్రజల మనస్సులను ఎంతగా ప్రభావితం చేసిందో అంచనా వేయుడం సాధ్యంకాదు.

## 19.2.2 ఫలితాలు

మొదటి ప్రపంచ యుద్ధంవలన ప్రధానంగా ఈ క్రింద పేర్కొన్న ఫలితాలు సంభవించాయి.

(1) మొదటి ప్రపంచ యుద్ధంవలన జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీ, టర్కీ, రష్యా సామ్రాజ్యాలు అంత గించిపోయాయి. ఐదువందల సంవత్సరాలపాటు పాలించిన హోహెన్ జోల్లెరన్ వంశస్థులు, ఆరువందల సంవత్స రాలు పాలించిన హాబ్స్‌బర్గు వంశస్థులు చరిత్రలో కలసిపోయారు. రోమనోవ్, ఆటోమన్ వంశీకులకు కూడా అదే గతి పట్టింది.

(2) ఉడ్రోవిల్సన్ ప్రతిపాదించిన జాతీయ స్వయం నిర్ణయాధికారానికి, ప్రజాస్వామ్య వ్యవస్థలకు విస్తృ తమైన గుర్తింపు లభించింది. చెకొస్లోవేకియా, హంగేరీ రాజ్యాలు ఈ పద్ధతులపై ఏర్పడటం క్రొత్త ప్రపంచపు లక్షణం.

(3) ఇదే కాలంలో కొన్ని రాజ్యాలలో ప్రజాస్వామ్య సూత్రాలపట్ల నమ్మకం సడలినందువల్ల, ప్రజా స్వామ్య వ్యవస్థలు బలహీనమై నిరంకుశ శక్తులు ప్రజల ఆదరణ పొందనారంభించాయి.

(4) ఉడ్రోవిల్సన్ రహస్య చర్చలకు, రహస్య దౌత్యనీతికి స్వస్తి పలకాలని వక్కాణించినప్పటికీ రాజ్యాలు మళ్లీ రహస్య దౌత్యనీతిని అవలంభించసాగాయి. ఫలితంగా దేశాలమధ్య ఆర్థిక, వ్యాపార సంబంధమైన మన స్పర్థలు ఆవిర్భవించటం ప్రారంభమైంది. రాజ్యాలమధ్య సంబంధాలలో అసూయా ద్వేషాలు స్థానం పొందనా రంభించాయి. అయితే అంతర్జాతీయ అవగాహన, సహకారాల ఆవశ్యకతను ప్రపంచ రాజ్యాలు గుర్తించాయి. దేశాలమధ్య ఉత్పన్నమయ్యే వివాదాలను సామరస్యంగా శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న అభిలాష బాగా వృద్ధిచెందింది. ప్రప్రథమంగా ప్రపంచ రాజ్యాల వ్యవస్థగా అవతరించిన నానాజాతి సమితిపై సభ్యదేశాలు ఆశలు పెంచుకున్నాయి.

(5) యుద్ధంవల్ల ఆర్థిక వ్యవస్థ ప్రబలంగా ప్రభావితం చెందినందున, అమెరికా సంయుక్త రాష్ట్రాలు అధిక లాభాలను పొందింది. యుద్ధానికి ముందు రుణగ్రస్త రాజ్యంగావున్న అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యుద్ధానంతరం రుణదాత స్థితికి చేరుకుంది. యుద్ధ సమయంలో బ్రిటిష్ ఫ్రెంచివారులు అమ్మిన అమెరికన్ బాండ్లను, స్టాకులను అమెరికా వారు కొనుక్కొన్నారు. యుద్ధానంతరం యూరోపియన్ రాజ్యాలకు అప్పులు సమకూర్చగల సంపన్న స్థాయిని అమెరికా సంతరించుకొంది.

వర్సైల్స్ శాంతి సంధి ఏ విధంగా పరిశీలించిన విషాదాంతపు ఒప్పందమే. మొదటి ప్రపంచ యుద్ధాన్ని యుద్ధం నివారించే యుద్ధంగా వర్ణించారు. వర్సైల్స్ శాంతి సంధిని, శాంతిని అంతంచేసే శాంతిగా కూడా వర్ణిం చవచ్చు. గెలిచిన రాజ్యాలు ఓడిపోయిన రాజ్యాలతో అయిదు ఒప్పందాలను ఏర్పాటుచేసుకున్నాయి. (జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీ, బల్గేరియా, టర్కీ) ఈ అయిదు సంధులు సమిష్టిగా వర్సైల్స్ ఒప్పందాలని పిలువబడు చున్నాయి. పరిష్కరించబడిన సమస్యలకంటే ఎక్కువ సమస్యలు వర్సైల్స్ ఒప్పందం లేవనెత్తింది. చాలా మంది ఈ ఒప్పందాన్ని "విధించబడిన సంధి," "ఆజ్ఞాపించబడిన ఒప్పందం," "ఏకపక్ష ఒప్పందంగా" విమర్శించారు. మార్షల్ ఫాక్ ఈ సంధిని "శాంతి ఒడంబడికకాదు, యుద్ధ విరమణ మాత్రమే"నని వ్యాఖ్యానించాడు. జర్మ నీపై కక్ష తీర్చుకోవాలనుకున్న ఫ్రాన్సు ప్రోద్బలంతో అవమానకరమైన యుద్ధ నేర నిబంధనలను ఒప్పందంలో చేర్చడం జరిగింది. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభించుటకు దానివల్ల సంభవించిన ప్రభావాలకు జర్మనీ బాధ్యురాలుగా నిర్ణయించబడింది. సైనికంగా, రాజకీయంగా, సామాజికంగా, భౌగోళికంగా జర్మనీ స్థితిని కించ పరచుటకు ఉద్దేశింపబడిన నిబంధనలవల్ల జర్మనీలో ప్రతికూలత ఏర్పడింది. ఒక విధంగా వర్సైల్స్ ఒప్పందమే రెండు ప్రపంచ యుద్ధ బీజాలను నాటిందని చెప్పవచ్చు. ఒప్పందంద్వారా జర్మనీ బలహీనపరచబడింది. అలా

BRAOU

బలహీనపరచబడటంవల్ల జర్మనీలో నూతన శక్తులు ఆవిర్భవించి, ఒప్పందాన్ని, ఒప్పందం కుదిర్చిన వారినీ నాశనం చేయాలని దీక్షబూనారు. లంగ్‌సాం వర్సైల్స్ ఒప్పందంపై ఈ విధంగా వ్యాఖ్యానించాడు. "అస్థిరమైన రాజీలతో ఒప్పందం నిండివుంది. ఆదర్శవాదం అక్కడక్కడా పేర్కొనబడినా యదార్థంలో ఒప్పందం నిండా భౌతికవాదానికే ప్రాముఖ్యం ఇవ్వబడింది. రానున్న యుద్ధానికి బీజాలు ఈ ఒప్పందంలోనే నాటబడ్డాయి. పాత గాయాలను మార్పడంలో కొత్తగాయాలు ఏర్పడ్డాయి."

ఫలితంగా మొదటి ప్రపంచ యుద్ధంవల్ల అన్ని రంగాలలోను తీవ్రమైన మార్పులు సంభవించాయి. రాజకీయంగా పాత సామ్రాజ్యాలు అంతరించగా, వాటి స్థానంలో ప్రజాస్వామ్య భావాల ప్రాతిపదికపై నూతన రాజ్యాలు ఆవిర్భవించాయి. యూరోపు ఖండ రాజకీయపటం కొత్తరూపం ధరించింది. ఆర్థికరంగంలోను, భావాలలోను, సంస్థలలోను ప్రముఖమైన మార్పులు సంభవించాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు అప్పుపెట్టే రాజ్యంగా రూపుసంతరించుకొంది. వివిధ దేశాలతో ఋణ సంబంధాలను ఏర్పరచుకోవటంవల్ల కొత్త ఆర్థిక వ్యవస్థతోబాటు కొత్త అంతర్జాతీయ సంబంధాలు వృద్ధి అయ్యాయి. అంతర్జాతీయ సంబంధాలలో వాణిజ్య వ్యవహారాలపట్ల ప్రత్యేక శ్రద్ధ పెరగనారంభించింది. సమాజంలోని కొన్ని వర్గాలవారికీ, స్త్రీలకూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కావాలన్న ఉద్యమాలు ప్రజామోదం పొందసాగాయి. యువజనోద్యమాలవల్ల కొన్ని సమాజాలలో అశాంతి ప్రబలనారంభించింది. ప్రపంచంలోని వివిధ భాగాలలో యువజన వర్గాలు ప్రగతి, స్వాతంత్ర్యాలపట్ల నూతన భావాలు వ్యక్తీకరించసాగాయి. కొత్త ప్రపంచంలో ఒక రకమైన శాంతి నెలకొల్పబడింది. నానాజాతి సమితి ఆవిర్భావంతో కొత్త ప్రపంచ వ్యవస్థపట్ల ప్రజల ఆసక్తి, ఆశాభావాలు పెరిగాయి. నూతన వ్యవస్థ రాజ్యాలమధ్య వివాదాలను శాంతియుతంగా పరిష్కరించగలదని భావించారు. యుద్ధానికి కారణమైన శక్తులను తుదముట్టించాలన్న దీక్ష వాటిని నిర్మూలించలేకపోయింది. ఫలితంగా రహస్య దౌత్యనీతి, అనుమానాలు, ఆయుధాల పోటీలు, రాజ్యాల మధ్య స్పర్థలు ప్రపంచమందంతటా ఆవరించి, ప్రమాదకర స్థితులకు దారితీసి, రెండవ ప్రపంచ యుద్ధానికి దోహదం చేశాయి.

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

---

BRAOU

(1) మొదటి ప్రపంచ యుద్ధానికి గల కారణాలను సంక్షిప్తంగా వివరించండి

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

(2) వెర్సైల్స్ శాంతి సంధులను శాంతిని అంతం చేయు శాంతి సంధులని ఎందుకు వర్ణించబడ్డాయి

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

(3) మొదటి ప్రపంచ యుద్ధం వల్ల లాభపడిన ఒకే ఒక దేశం ఏదో సూచించండి.

(అ) రష్యా

(ఆ) బ్రిటన్

(ఇ) అమెరికా

## 19.3 రెండవ ప్రపంచ యుద్ధం

రెండవ ప్రపంచయుద్ధ బీజాలు వర్సైల్స్ ఒప్పందంలోనే నాటబడినాయన్న విషయం మనం ఇదివరకే గ్రహించాం. మొదటి ప్రపంచ యుద్ధంలో గెలిచిన రాజ్యాలు ఓడిన రాజ్యాలపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకొన్నాయి. ఒప్పందం ప్రకారం జర్మనీ నిరాయుధీకరణను పాటించాలని పట్టుబట్టాయి. తక్కిన రాజ్యాలు కూడా నిరాయుధీరకణను అమలుచేస్తామన్నాయే కాని ఆచరణలో పెట్టలేదు. జర్మనీపైననూ, ఓడిపోయిన రాజ్యాలపైననూ మాత్రమే బలవంతంగా నిరాయుధీకరణను అమలుజరిపారు. ఇతర రాజ్యాలు తమ సైనిక వ్యయాన్ని పెంచుతూపోయాయి. ఫలితంగా యూరోపు ఖండంలో రాజ్యాలమధ్య అసమతౌల్యం ఏర్పడింది. వర్సైల్స్ ఒప్పందంలోని అనేక అంశాలు గెలిచిన రాజ్యాలకు లాభంకలిగే విధంగాను, ఓడిన రాజ్యాలకు నష్టం కలిగించే రీతిలోను ఉన్నాయి.

### 19.3.1 కారణాలు

ప్రపంచ శాంతి పరిరక్షణకు స్థాపించబడిన నానాజాతి సమితిలో అనేకమైన లోపాలు ఉండటంవల్ల పటిష్ఠంగా పనిచేయలేకపోయింది. ప్రఖ్యాత అంతర్జాతీయ సంబంధాల రచయిత హాన్స్‌మార్గంథో నానాజాతి సమితిలోని లోపాలను రాజ్యాంగ సంబంధమైనవిగాను, నిర్మాణాత్మకమైనవిగాను, రాజకీయమైనవనిగాను వర్ణించాడు. ఆరంభదశలో నానాజాతి సమితి సమర్థవంతంగా పనిచేసినప్పటికీ పెద్ద రాజ్యాల ప్రభావాలకు తట్టుకోలేకపోయింది. అందువల్లనే నానాజాతి సమితి "చిన్న రాజ్యాల వ్యవహారాల్లో శక్తివంతమైనదిగాను, పెద్ద రాజ్యాల వ్యవహారాల్లో బలహీనమైనది"గాను వర్ణించబడింది. ముఖ్యంగా 1931,1935 సంవత్సరాలలో ఏర్పడ్డ మంచూరియా, అబిసీనియా సంక్లిష్ట పరిస్థితులలో సమితి బలహీనతలు ప్రదర్శితమయ్యాయి. జర్మనీ, ఇటలీలలో నాజిజం, ఫాసిజం అనే రెండు ప్రధాన సామాజిక ఆర్థిక సిద్ధాంతాల ఆవిర్భావంవల్ల పరిస్థితి మరింతగా విషమించింది. ఇటలీ నియంత ముస్సోలినీకి విస్తరణ వాదంలో బాగా నమ్మకం ఉండటంవల్ల 1935లో అంతర్జాతీయ అవగాహనకు విరుద్ధంగా అబిసీనియాపై దురాక్రమణ చేశాడు. జర్మనీలో హిట్లర్ చాలా త్వరితగతిన ప్రాముఖ్యం పొంది అధికారపీఠం అధిష్ఠించాడు. జర్మనీలో హిట్లర్‌చే స్థాపించబడిన మూడవ సామ్రాజ్యం (Third Reich) యూరోపియన్ రాజకీయరంగంలో సంచలనం కలిగించింది. హిట్లర్ వర్సైల్స్ ఒప్పందాన్ని నాశనం చేయ ప్రతినబూనాడు. ఆ ఒప్పందాన్ని బలపరిచే వారిపై కూడా శతృత్వం పెంచుకున్నాడు. వర్సైల్స్ ఒప్పందంలోని షరతులను ఏ ప్రమాదానికి లోనుగాకుండానే ఉల్లంఘించిన హిట్లర్‌ను సంతృప్తిపరచి తమవైపు తిప్పుకుందామని బ్రిటన్, ఫ్రాన్సులు ప్రయత్నించాయి. ఒప్పందానికి విరుద్ధంగా హిట్లర్ జర్మనీలో సైనిక సమీకరణను చేపట్టాడు. నానాజాతి సమితివ్యవస్థకు మూల స్తంభాలైన బ్రిటన్, ఫ్రాన్సులు హిట్లర్ విధానాలను ఖండించలేకపోయాయి. 1935లో హిట్లర్ బ్రిటన్‌తో నౌకా ఒప్పందంపై సంతకంచేసి 1936 మార్చి నెలలో రైన్‌లాండ్ ప్రాంతాన్ని ఆక్రమించాడు. 1938 మార్చిలో కారణంలేకుండానే ఆస్ట్రియాను కబళించటంతో ప్రపంచం దిగ్భ్రాంతి చెందింది. బ్రిటిష్ ప్రధానమంత్రి ప్రేరణతో జర్మనీని సంతృప్తిపరిచే విధానంలోభాగంగా మ్యూనిక్ ఒప్పందంపై బ్రిటన్, ఫ్రాన్సులు సంతకాలు చేయటంతో హిట్లర్ పథకాలకు అడ్డులేకుండా పోయింది. చెకోస్లోవేకియా, మరి ఇతర ప్రాంతాలపై దురాక్రమణలు చేశాడు. హిట్లర్ ప్రపంచ శాంతికి విద్రోహకారి అయ్యాడు. బ్రిటన్ మనుగడకే హిట్లర్ శత్రువుగా మారినందున, పోలెండ్‌పై జర్మనీ దండయాత్ర చేసినచో సహించబోమని బ్రిటన్ హెచ్చరిక చేసింది. 1939 సెప్టెంబర్‌లో హిట్లర్ పోలెండ్‌పై దురాక్రమణ చేయడంతో బ్రిటన్ జర్మనీపై

BRAOU

యుద్ధం ప్రకటించింది. చరిత్రకారుడొకరు వ్యాఖ్యానించినట్లుగా హిట్లర్ చర్యలతో పెక్కసం చెందిన బ్రిటన్ సహనాన్ని కోల్పోయింది.

అంతకు ముందే 1937 సంవత్సరంలో ఇటలీ, జర్మనీ, జపాను దేశాలు రాజ్యకూటమిగా ఏర్పడ్డాయి. దీనినే రోమ్, బెర్లిన్, టోక్యో అక్షరాజ్య కూటమి అని పిలుస్తుంటారు. తమ మధ్య ప్రపంచాన్ని పునర్విభజించుటకు హిట్లర్ ఈ వ్యూహాన్ని రూపొందించాడు. అక్షరాజ్యాలలోని ప్రతి రాజ్యము ప్రపంచంలోని ఒక భాగాన్ని నిర్దేశించుకొని దురాక్రమణచేసి జయించ నిశ్చయించుకున్నాయి. అబిసీనియాను జయించిన ముస్సోలినీ ఆశలు మరింతగా వృద్ధిచెందాయి. ప్రపంచంలో ఇటలీని అతి ప్రధాన రాజ్యంగా ప్రతిష్ఠించాలని ముస్సోలినీ భావించాడు. పసిఫిక్ సముద్ర ప్రాంతాలపై జపాను ఆశలు పెంచుకుంది. పసిఫిక్ సముద్ర ప్రాంతంలో జపాన్ ఆశలకు అమెరికా సంయుక్త రాష్ట్రాలు అడ్డుగా నిలిచాయి.

పాశ్చాత్య దేశాలు సోవియట్ రష్యాను నమ్మనందున, రష్యా జర్మనీతో సఖ్యత పెంచుకొని 1939లో రష్యా జర్మనీ ఒప్పందం ఏర్పరచుకొంది. దీనిని ఉక్కు ఒడంబడిక అని పిలిచేవారు. సోవియట్ రష్యాను సభ్యత్వం నుండి వెలివేయడం నానాజాతి సమితి చేసిన చిట్టచివరి అనాలోచిత చర్య. ప్రపంచంలో యుద్ధ ఉద్రిక్తత పెరిగింది. మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వము 1913లో ప్రపంచంలో సైనిక వ్యయం 3 మిలియన్ల డాలర్లు ఉండగా, రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు అది మూడింతలుగా పెరిగింది. అమెరికాకు ఏకాకి విధానంలో నమ్మకం ఉన్నప్పటికీ జపాను ఉద్దేశాలను పరికిస్తూనే ఉంది. చివరకు 1941లో పెర్ల్ హార్బరుపై బాంబులదాడి జరిగాక అమెరికా మిత్ర రాజ్యాలకు మద్దతుగా రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రవేశించింది.

1936-39 సంవత్సరాల మధ్య జరిగిన స్పానిష్ అంతర్యుద్ధం గురించి మనం ఇచ్చట ప్రస్తావించవలసి ఉంది. పెద్ద రాజ్యాల మధ్య జరగనున్న రెండవ ప్రపంచయుద్ధానికి స్పానిష్ అంతర్యుద్ధం రిహార్సలు లాంటిది. 1913 నుండి జరిగిన సంఘటనలన్నీ యుద్ధ ప్రజ్వలనకే దారితీశాయి. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు వలే, దౌత్యవేత్తల పన్నాగాలూ, రాజకీయ మోసాలు రెండవ ప్రపంచ యుద్ధానికి తమవంతు పాత్రలను నిర్వహించాయి. చిట్టచివరకు సెప్టెంబరు 3, 1939న రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. మొదటి ప్రపంచ యుద్ధం కంటే రెండవ ప్రపంచ యుద్ధం ఎక్కువకాలం సాగి ఎక్కువ వినాశకారి అయింది. దాదాపు అయిదు సంవత్సరాల పాటు యుద్ధం కొనసాగింది. యుద్ధంలో 3.5 నుండి 6 కోట్ల ప్రజల వరకు మరణించారు. అంతకంటే ఎక్కువ మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. కొత్తగా కనిపెట్టబడిన పెన్సిలిన్ ఔషధం వేలాది ప్రజల ప్రాణాలను రక్షించింది. హిరోషిమా, నాగసాకీలపై అటంబాంబులు వేయటంతో యుద్ధం పరిసమాప్తి అయింది. యుద్ధంవల్ల ప్రపంచంలో 1000 బిలియన్ల డాలర్లకుపైగా నష్టం సంభవించింది. మొదటి ప్రపంచ యుద్ధం కన్నా రెండవ ప్రపంచ యుద్ధంలో ఆస్తినష్టం, జననష్టం ఎక్కువగానే సంభవించింది.

BRAOU

### 19.3.2 ఫలితాలు

రాజకీయంగా ప్రపంచంలో గొప్ప మార్పులు వచ్చాయి. యుద్ధానికి ముందు ఏడు పెద్ద రాజ్యాలుగా గణతకెక్కిన అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ, జపాను, సోవియట్ రష్యాలు యుద్ధంలో పాల్గొన్నాయి. యుద్ధానంతరం అమెరికా, రష్యాలే రెండు పెద్ద రాజ్యాలుగా మిగిలాయి. ఈ రెండు తప్ప మిగతా రాజ్యాలన్నీ అగ్రరాజ్యాల స్థాయిని కోల్పోయాయి. రెండవ ప్రపంచ యుద్ధ ఫలితంగా ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైంది. సోవియట్ రష్యా, అమెరికాల మధ్య స్పర్థ పెరిగింది. ప్రపంచ రాజకీయాలు ద్విధ్రువ రాజకీయాల స్వరూపాన్ని సంతరించుకున్నాయి. అమెరికా పాశ్చాత్య పెట్టుబడి రాజ్యాలకూ, సోవియట్ రష్యా సోషలిస్టు రాజ్యాలకూ నాయకత్వం వహించాయి. ఈ రెండు అగ్రరాజ్యాల కూటముల మధ్య ఏర్పడ్డ పోటీవల్ల, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత రెండు దశాబ్దాలపాటు, ప్రపంచ రాజకీయాలు ప్రభావితమయ్యాయి.

యుద్ధం వలన అలసిపోయిన బ్రిటన్ తదితర వలసవాద రాజ్యాలు క్రమంగా వలసలకు స్వాతంత్ర్య ప్రదానం చేయనంగీకరించాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్య ప్రాచ్యంలోని వలసలు విమోచనం పొందటం కొత్త ప్రపంచపు ప్రధాన లక్షణం. ప్రపంచ రాజకీయాలలో కొత్తశక్తి ఉద్భవించింది. భారత దేశం, ఈజిప్టు, యుగోస్లావియా దేశాల నాయకత్వంలో అలీనోద్యమం ప్రారంభమైంది. అలీనోద్యమం ప్రపంచ రాజకీయాలలో నూతన దృక్కోణాన్ని ప్రవేశపెట్టింది. ఆసియా ఖండ రాజ్యాలు, ఆఫ్రికా తదితర ప్రాంతాల రాజ్యాలకు మార్గదర్శకాలయ్యాయి. బ్రెట్టన్ ఉడ్స్ ఒప్పందం ఆధారంగా కొత్త ద్రవ్య వ్యవస్థ ఆవిర్భవించింది.

రూజ్‌వెల్ట్, చర్చిల్, స్టాలిన్‌ల సమైక్య కృషి ఫలితంగా 25 అక్టోబర్, 1945వ తేదీన ఐక్యరాజ్య సమితి అవతరించింది. కొత్త, పాత రాజ్యాలన్నీ ప్రపంచశాంతి సహకారాలకు అంకితమయ్యాయి. నానాజాతి సమితి సంస్థకు భిన్నమైన పద్ధతిలో ఐక్యరాజ్యసమితి వ్యవస్థ ఏర్పడింది. మానవ, సామాజిక, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో సహకార కృషి ప్రాతిపదికగా ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయబడింది. నూతన ప్రపంచ వ్యవస్థకు స్వాతంత్ర్యం, సమానత్వం ప్రాథమిక ధ్యేయాలు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచంలోని వివిధ రంగాలలో బ్రహ్మాండమైన మార్పులు సంభవించాయి. నిరంకుశత్వాన్నీ, నియంతృత్వాన్నీ ప్రజలు అసహ్యించుకోసాగారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వాలు ప్రజల పొగడ్తలను పొందనారంభించాయి. శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం కొత్త లాభాలనూ, అలాగే విపత్తులనూ మానవాళికి అందించసాగాయి. ఔషధాల రంగంలో కలిగిన నూతన కల్పనలవల్ల ప్రాణాంతకాలుగా పరిణమించిన రోగాలను అంతమొందించ సాధ్యమయింది. ఆయుధాలు సమకూర్చుకోవడానికి పోటీపడటం మానివేయకపోతే మృత్యువు, సర్వనాశనం తప్పదని కొత్తగా కనిపెట్టబడిన ఆయుధాలు హెచ్చరిస్తున్నాయి. చిన్న, పెద్ద రాజ్యాలు ప్రమాదకరమైన నూతన ఆయుధాలు సమకూర్చుకోవటంలో, ఉత్పత్తి చేయటంలోను పోటీపడటంతో ప్రపంచంలో సైనిక వ్యయం వృద్ధి చెందనారంభించింది.

అగ్రరాజ్యాలు తమతమ కూటముల సభ్య రాజ్యాలకు ఆర్థిక సహాయం, సైనిక సహాయం అందించసాగాయి. ఉభయ కూటములలోను, మిత్రరాజ్యాలు ఆర్థిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోసాగాయి. మానవ మనుగడకు ప్రమాదకారిగా మారిన ఫాసిస్టు, నాజీ శక్తులను రెండవ ప్రపంచ యుద్ధం అంతమొందించింది. కాని యుద్ధంవల్ల నాశనం కాబడిన శక్తులకంటే ఎక్కువ ప్రమాదకరమైన నూతన శక్తులు అవతరించాయి. మూడవ ప్రపంచ యుద్ధమే వస్తే భూగోళంపై మానవులతో సహా సమస్త జీవరాశి సర్వనాశనమవుతుందన్న నగ్నసత్యాన్ని ప్రపంచ ప్రజలు గుర్తించారు. అయితే మూడవ ప్రపంచయుద్ధ ప్రమాదం అవగాహన చేసుకున్నంతగా దాని నిరోధానికి ప్రయత్నాలు చేయబడటంలేదు.

---

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

---

(1) 'ఫాసిజం,' 'నాజిజం' అనే భావాలను వివరించండి.

(అ) ఫాసిజం ........................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

(ఆ) నాజిజం ........................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

(2) మూనిచ్ ఒడంబడిక అంటే ఏమిటి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

BRAOU

(3) హిరోషిమా, నాగసాకీలకు రెండవ ప్రపంచ యుద్ధంతో యున్న సంబంధం ఎట్టిది.

(4) రెండవ ప్రపంచ యుద్ధం ఫలితాలు వివరించండి.

BRAOU

(ఈ భాగంలో అడిగిన ప్రశ్నలన్నింటికీ దీని చివరలో జవాబులు పొందుపరచబడ్డాయి)

## 19.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం - 1

(1) పెద్ద ఎత్తున నష్టం, అన్ని రాజ్యాలు పాల్గొనడం, భూమి, ఆకాశం, సముద్రం - మూడు రంగాలుకూడా యుద్ధంలో పాల్గొనడం, ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనని వారు కూడా నష్టపోవడం - లనే విషయాలు ఈ 'యుద్ధాన్ని' ప్రపంచ యుద్ధంగా పేర్కొనడానికి గల కారణాలుగా చెప్పుకోవచ్చు.

అభ్యాసం - 2

1. మొదటి ప్రపంచ యుద్ధం జరగడానికి ఈ క్రిందివి కారణాలుగా పేర్కొనబడినవి.

(అ) జాతీయవాదం

(ఆ) సామ్రాజ్యవాదం

(ఇ) సైనికవాదం

(ఈ) అంతర్జాతీయ అరాచకం

(ఉ) దౌత్య ఒడంబడికలు

2. మొదటి ప్రపంచ యుద్ధానంతరం గెలిచిన రాజ్యాలు ఓడిన రాజ్యాలతో అయిదు ఒప్పందాలను ఏర్పాటు చేసుకున్నాయి. ఓడిన రాజ్యాలు - జర్మనీ, బల్గేరియా, ఆస్ట్రియా, హంగేరి, టర్కీ. ఈ అయిదు ఒప్పందాలన్నింటినీ కలిపి "వర్సైల్ సంధి" అంటారు. 'వర్సైల్' అనేది ప్యారిస్‌లో ఒక శివారు ప్రాంతం. గెలిచిన రాజ్యాలు ఒప్పందంలోని విషయాలను తామే వ్రాసి ఓడిన రాజ్యాలపై రుద్దారు. అందుకని అది పరిష్కరింపబడిన సమస్యలకంటే ఎక్కువ సమస్యలను లేవనెత్తింది. అందు వలన ఈ సంధిని శాంతిని అంతంచేసే శాంతిగా పర్ణించారు.

3 (ఇ) అమెరికా

అభ్యాసం - 3

1. ఫాసిజం అనే పదం ఇటలీ భాషలోనిది. దాన్ని మొదట బెనిటో ముస్సోలిని వాడాడు. అది ప్రజాస్వామిక సామ్యవాదానికి వ్యతిరేకి మరియు నియంతృత్వ స్థాపనకు ప్రయత్నిస్తుంది.
2. ఫాసిజానికి జర్మనీ భాషలో మారు పదమే నాజీయిజం. నాజీయిజం అనే పదం 'నేషనల్ సోష లిస్టు జర్మన్ వర్కర్స్ పార్టీ' అనే పార్టీ పేరునుంచి తీసుకోబడింది. ఈ పార్టీని హిట్లర్ 1921లో స్థాపించాడు. అది క్రూరత్వాన్ని నమ్ముతుంది.
3. మ్యూనిక్ అనేది జర్మనీలో ఒక ప్రాంతం. మ్యూనిక్ ఒప్పందం జర్మనీ, ఫ్రాన్స్ మరియు బ్రిటన్ మధ్యకుదిరింది. పాశ్చాత్య దేశాలు ఫాసిజాన్ని బుజ్జగించడానికి చేసిన ఆఖరి చర్య.
4. హిరోషిమా, నాగసాకి జపాన్‌లోని రెండు పట్టణాలు. మొట్టమొదటి సారిగా, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో, వాటిపైన ఆటమ్‌బాంబ్ (అణుబాంబు) వేయబడింది. హిరోషిమా మీద ఆగస్టు 7, 1945లో, నాగసాకి మీద ఆగస్టు 9, 1945లో బాంబ్ వేయబడింది. ఈ రెండు నగరాలు అమెరికా వేసిన బాంబువలన సర్వనాశనమయ్యాయి.
5. రెండవ ప్రపంచ యుద్ధ ముఖ్య ఫలితాలు:

(అ) మూడవ ప్రపంచ దేశాలు ఆవిర్భవించడం,

(ఆ) అమెరికా, రష్యాలు అగ్ర రాజ్యాలుగా అవతరించుట

(ఇ) ఐక్యరాజ్య సమితి పుట్టుక

(ఈ) అగ్రరాజ్యాల మధ్య కలహం

(ఉ) అణు ఆయుధాల పోటీ.

BRAOU

## 19.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. మొదటి ప్రపంచ యుద్ధానికి గల కారణాలను పేర్కొనండి
2. రెండవ ప్రపంచ యుద్ధ కారణాలను, పర్యవసానాలను గూర్చి రాయండి
3. వెర్సైల్స్ ఒడంబడికలోని షరతులను విమర్శనాత్మకంగా పరిశీలించండి
4. మొదటి ప్రపంచ యుద్ధం ఆర్థిక, రాజకీయ, సామాజిక పర్యవసానాలు ఎట్టివి

II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. నానాజాతి సమితి వైఫల్యాల గురించి పేర్కొనండి
2. సంతృప్తిపరిచే విధానం అంటే ఏమిటి
3. మొదటి ప్రపంచ యుద్ధ ఫలితాలు వివరించండి
4. హిరోషిమా, నాగసాకీలకు రెండవ ప్రపంచ యుద్ధంతో గల సంబంధం ఎట్టిది

- ఆచార్య ఏ.ప్రసన్న కుమార్

# భాగం - 20 : ఐక్యరాజ్యసమితి

విషయక్రమం

20.0 ఉద్దేశాలు
20.1 పరిచయం
20.2 ఐక్యరాజ్యసమితి స్థాపన
20.2.1 అట్లాంటిక్ చార్టర్
20.2.2 డంబర్టన్ ఓక్స్ సమావేశం
20.2.3 శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం, ఐక్యరాజ్యసమితి చార్టర్
20.3 ఐక్యరాజ్యసమితి ప్రధానాంగాలు
20.3.1 జనరల్ అసెంబ్లీ
20.3.2 భద్రతా సంఘం
20.3.3 ఆర్థిక, సాంఘిక సంఘం
20.3.4 ధర్మకర్తృత్వ సంఘం
20.3.5 అంతర్జాతీయ న్యాయస్థానం
20.3.6 సమితి సచివాలయం
20.4 విజయాలు, సమస్యలు
20.5 సారాంశం
20.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
20.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 20.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత ఈ కింది అంశాలు వివరించగలుగుతారు.

- ఐక్యరాజ్య సమితి స్థాపనలోని ప్రధాన దశలు.
- ఐక్యరాజ్య సమితి ప్రధానాంగాల అధికారాలు, విధులు.
- ఐక్యరాజ్యసమితి ముందున్న ప్రధాన సమస్యలు.

## 20.1 పరిచయం

ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణకు ఏర్పాటు చేయబడిన నానాజాతి సమితి రెండవ ప్రపంచ యుద్ధ మేఘాలు అలుముకుంటుండగానే విచ్ఛిన్నమైంది. 1935 నాటి అబిసీనియా సంక్షోభంతో నానాజాతి సమితి చావుదెబ్బతింది. ఇటలీ నియంత ముస్సోలిని సమితి అంగీకారంతో కానీ, అంగీకారం లేకుండాగాని, సమితిని వ్యతిరేకించైనా అబిసీనియాను తీసుకుంటానని బహిరంగంగా ప్రకటించుకున్నాడు. నానాజాతి సమితి వైఫల్యానికి మొదటిదెబ్బ 1931 నాటి మంచూరియా సంక్షోభం. 1935 నాటికి నానాజాతి సమితి నామమాత్రంగానే మిగిలింది. హిట్లర్ సమితిపట్ల ఏహ్యాభావం ప్రదర్శించాడు. జర్మనీ, జపాన్ దేశాలు సమితి సభ్యత్వంనుండి

విరమించుకున్నాయి. సోవియట్ రష్యా సమితిపట్ల సంతృప్తికనబరచలేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఆది నుండి సమితిలో సభ్యత్వం స్వీకరించలేదు. నానాజాతి సమితి మూల స్తంభాలైన బ్రిటన్, ఫ్రాన్సులు సంతృప్తిపరిచే విధానాన్ని అవలంభించటంతో దీని క్షీణత ప్రారంభమైంది. రెండవ ప్రపంచయుద్ధ ప్రారంభంతో నానాజాతి సమితి జీవచ్ఛవమైపోయింది. రెండవ ప్రపంచ యుద్ధ పరిసమాప్తి తరువాత నానాజాతి సమితికి లాంఛనంగా అంత్యక్రియలు జరుపబడ్డాయి. అగ్రనాయకత్రయమైన రూజ్వెల్టు, చర్చిల్, స్టాలిన్ ప్రపంచ శాంతి పరిరక్షకులుగా నూతన అంతర్జాతీయ వ్యవస్థను రూపొందించుటకు పరస్పరం అంగీకరించారు. వారు, వారి మిత్ర రాజ్యాలు అనేక కారణాలవల్ల నానాజాతి సమితి పునర్నిర్మాణానికి విముఖత కనబర్చారు. నానాజాతి సమితి అపజయాలతో ముడిపడి ఉండటంవల్ల, గతంలో సంబంధం లేకుండా కొత్తగా ప్రారంభించటం మంచిదని భావించారు. నానాజాతి సమితిలో సభ్యత్వం లేనందువల్ల దాని పునరుద్ధరణపట్ల స్వదేశంలో వ్యతిరేకత వస్తుందని అమెరికా భయపడింది. సోవియట్ రష్యా 1939లో బహిష్కరింపబడినందున సమితి పునర్నిర్మాణం పట్ల విముఖత చూపింది. అంతేగాక నానాజాతి సమితికన్నా అనేక విధాలుగా కొత్తగా ఉండే వ్యవస్థ అభివృద్ధి చేయబడాలని చాలా రాజ్యాలు కాంక్షించాయి. మారిన ప్రపంచ పరిస్థితులకనుగుణంగా క్రియాత్మకమైన వ్యవస్థ అవసరాన్ని అన్ని దేశాలు గుర్తించాయి.

పూర్వపు నానాజాతి సమితి లక్ష్యాలూ, కొత్తగా వెలసిన ఐక్యరాజ్య సమితి లక్ష్యాలూ ఒకటేనన్న విషయం ఇక్కడ మనం గ్రహించాల్సి ఉంది. కొద్ది మార్పుచేర్పులతో నానాజాతి సమితి వ్యవస్థా నిర్మాణాన్నే ఐక్యరాజ్య సమితికి ఇవ్వబడింది. నానాజాతి సమితి కొత్త వ్యవస్థకు ప్రేరణను ప్రాతిపదికను కల్పించింది. శాంతి భద్రతల పరిరక్షణలో అపజయాలెన్ని ఉన్నా నానాజాతి సమితి అంతర్జాతీయ వ్యవస్థగా తన అవసరాన్నీ, ఆవశ్యకతను నిరూపించుకొంది. నానాజాతి సమతి ఛాయలు కొన్ని వున్నా, ఐక్యరాజ్య సమితి నూతన వ్యవస్థగానే రూపొందించబడింది. రెండింటికి కొన్ని ప్రధానమైన భేదాలు ఉన్నాయి.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

BRAOU

మీ జవాబులు సూచించిన స్థలంలో వ్రాయండి.

ప్రశ్నలన్నింటికీ ఈ భాగం చివరన జవాబులు ఇచ్చాం. పోల్చుకోండి.

(1) 'సంతృప్తిపరిచే విధానం' (Policy of Appeasement) అంటే ఏమిటి.

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

---

## 20.2 ఐక్యరాజ్య సమితి స్థాపన

రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించి, అంతర్జాతీయ అవగాహన, శాంతిని పెంపొందించడంలో నానాజాతి సమితి వైఫల్యం చెందటంతో దానికి ప్రత్యామ్నాయంగా శాంతిని నెలకొల్పే అంతర్జాతీయ సంస్థను ఏర్పాటు చేయడానికి నాయకత్రయం ప్రయత్నాలు మొదలెట్టారు. ఇందుకోసం వీరు చేసిన ప్రయత్నాలు కింద వివరంగా చర్చించబడ్డాయి.

### 20.2.1 అట్లాంటిక్ చార్టర్

అట్లాంటిక్ ఛార్టరు ప్రకటన నూతన అంతర్జాతీయ వ్యవస్థా పరిణామంలో మొదటి ప్రధాన ఘట్టంగా

భావింపబడుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజుల్లో అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టు, బ్రిటీష్ ప్రధానమంత్రి చర్చిల్ మొదటిసారిగా న్యూఫౌండ్‌లాండ్ కోస్తాకు దగ్గరగా అట్లాంటిక్ సముద్రంలో ఓడలపై కలుసుకున్నారు. 14 ఆగస్టు, 1941 నాటి వారి ప్రకటన అట్లాంటిక్ ఛార్టరుగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రకటనలో చాలా ప్రధానమైన అంశాలు చేర్చబడ్డాయి. ప్రజలకు స్వయం నిర్ణయాధికారపు హక్కు, ఆర్థిక రంగాలలో దేశాల మధ్య సహకారం సముద్రాలపై స్వేచ్ఛాయానం, అంతర్జాతీయ భద్రతకు శాశ్వత వ్యవస్థా నిర్మాణం మొదలైన ప్రధానాంశాలని అట్లాంటిక్ ఛార్టర్‌లో ప్రస్తావించబడ్డాయి. దీని తరువాత 1 జనవరి, 1942 ఐక్యరాజ్యసమితి ప్రకటన అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పాటులో మరో ప్రధానమైన ఘట్టం. ఈ ప్రకటనపైన అమెరికా, బ్రిటన్, రష్యా, చైనా, భారతదేశాలతోపాటుగా మొత్తం 26 దేశాలు సంతకాలు చేశాయి. వీరంతా అట్లాంటిక్ చార్టరును అంగీకరిస్తూ శత్రువును ఓడించటంలో సమైక్యంగా నడుచుకోవటానికి ప్రతిజ్ఞ తీసుకొన్నారు. అప్పటినుంచి నిర్దేశిత సమయాలలో విదేశాంగ మంత్రులూ, రాజ్యాధినేతలూ సమావేశాలు జరుపుతూ యుద్ధ విజయానికీ, ఐక్యరాజ్యసమితి వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొన్నారు. 28 నవంబరు నుండి 1వ డిసెంబరు దాకా అగ్రనాయకత్రయం రూజ్వెల్ట్, చర్చిల్, స్టాలిన్ టెహరాన్‌లో జరిపిన సమావేశాలలో యుద్ధ విజయానికి సమైక్యతను పునరుద్ఘాటించారు. జూలై 1944లో అమెరికాలోని బ్రెట్టన్ వుడ్స్‌లో 44 దేశాల ప్రతినిధులు సమావేశమై అంతర్జాతీయ పునర్నిర్మాణ బ్యాంకును, అంతర్జాతీయ ద్రవ్యనిధిని స్థాపించుటకు అంగీకరించాయి. ఆ విధంగా ఐక్యరాజ్యసమితి ఆవిర్భావానికి పదిహేను నెలలు ముందుగా ప్రపంచ బ్యాంకు అవతరించింది.

## 20.2.2 డంబర్టన్ ఓక్స్ సమావేశం

1944 ఆగస్టు 21 నుండి అక్టోబరు 7 వరకు వాషింగ్టన్ నగరంలోని డంబార్టన్ ఓక్స్ భవనంలో జరిగిన సమావేశాలలో ఐక్యరాజ్య సమితి నిర్మాణం విపులంగా చర్చించబడింది. ఇక్కడనే సోవియట్ రష్యా బ్రిటన్, చైనా, అమెరికాలు అంతర్జాతీయ శాంతి భద్రతలకు వ్యవస్థను ఏర్పరచుటకు ముసాయిదా ప్రణాళికను తయారుచేశారు. సుప్రసిద్ధమైన ఈ సమావేశంలోనే అగ్రరాజ్యాల మధ్య ధ్యేయాల విషయంలో స్పర్థలు బహిర్గతమయ్యాయి. అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణకన్నా మించిన విధులతో ఐక్యరాజ్యసమితి ఏర్పరచటం సోవియట్ రష్యాకు ఇష్టంలేదు. అమెరికా బ్రిటన్‌ల కృషి ఫలితంగా సోవియట్ రష్యా తన వైఖరిని మార్చుకొన్నది. ఐక్యరాజ్య సమితిలో పెద్ద రాజ్యాలకు ప్రాముఖ్యమైన పాత్ర ఉండాలని సోవియట్ రష్యా కోరింది. చివరకు సామాజిక ఆర్థిక రంగాలలో సహకారానికి అధికమైన ప్రాముఖ్యత ఇవ్వటానికి అంగీకరించారు. నానాజాతి సమితిలోని లోపాలు ఐక్యరాజ్యసమితిలో స్థానం పొందకుండా కట్టుదిట్టాలు చేశారు. నూతన వ్యవస్థలోని పెద్ద రాజ్యాల ప్రాబల్యాన్ని ఉపయోగించాలనే ఉద్దేశంతోనే భద్రతామండలి రూపొందించబడింది. అగ్రనాయకత్రయం యాల్టాలో జరిపిన సమావేశంలో ప్రపంచ శాంతి పరిరక్షణకు ఏర్పరచనున్న విశ్వవ్యవస్థను అంగీకరించుటకు చివరి సమావేశ స్థలాన్ని, తేదీలను నిర్ణయించారు. యాల్టా సమావేశంలోనే అగ్రనాయకత్రయం వోటింగ్ విధానాలు, భద్రతా మండలి స్వరూపం చర్చించి అంగీకారానికి వచ్చారు.

## 20.2.3 శాన్ ఫ్రాన్సిస్కో సమావేశం, ఐక్యరాజ్య సమితి చార్టర్

ఐక్యరాజ్య సమితి వ్యవస్థకు తుది స్వరూపం ఇవ్వటానికి ఏప్రిల్ 25, 1945 నుండి శాన్‌ఫ్రాన్సిస్కోలో సమావేశం ఏర్పాటు చేయబడింది. అత్యంత ప్రాముఖ్యంగల ఈ సమావేశానికి యాభై దేశాలు తమ ప్రతినిధులను పంపాయి. ఈ సమావేశంలో అగ్రనాయకత్రయం పాల్గొనకపోవటం గమనార్హం. ఈ సమావేశ ప్రారంభానికి రెండు వారాలాముందు అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టు మరణించాడు. చర్చిల్, స్టాలిన్‌లు ఉద్యమంలో పాల్గొనలేదు. సమావేశం ఐక్యరాజ్య సమితి చార్టరును ఆమోదించటంలో విజయవంతమైంది. జూన్ 26న సమితి చార్టరును ఆమోదించే కార్యక్రమం పూర్తిచేయబడింది. ఐక్యరాజ్య సమితి ఛార్టరును ఆమోదించటం ప్రతినిధులకు సులభమైన విషయంకాదు. చిన్న దేశాలవారు పెద్ద దేశాల ప్రాధాన్యం తగ్గించాలనుకున్నాయి. ప్రధానంగా భద్రతా మండలిలో పెద్ద రాజ్యాలకు గల నిషేధనాత్మక అధికారాలు తగ్గించాలనుకున్నారు. జనరల్ అసెంబ్లీ అధికారాలను విస్తృతం చేయాలనుకున్నారు. ఐక్యరాజ్యసమితి విధులుసామాజిక ఆర్థిక రంగాలకు కూడ విస్తరింపబడాలని వాదించారు. డంబార్టన్ ఓక్స్ ప్రతిపాదనలలో అంగీకరించిన కొన్ని విషయాలను మార్పించటంలో చిన్న దేశాలు విజయం పొందాయి. జనరల్ అసెంబ్లీ అధికారాలు విస్తృతపరచబడినాయి. ఐక్యరాజ్య



BRAOU

సమితి ఛార్టరుపై 50 దేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు. 23 అక్టోబరు, 1945 నాటికి అయిదు అగ్ర రాజ్యాలు ఛార్టరు ఆమోదాన్ని ధృవీకరించాయి. అందువల్లనే అక్టోబరు 24వ తేదీని ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా పరిగణింపబడుతున్నది.

19 అధ్యాయాలు, 111 అధికరణాలు (Articles) 800కు పైగా పదాలతో ఐక్యరాజ్యసమితి ఛార్టరు రూపొందించబడింది. నానాజాతి సమితి ఒప్పందంకన్నా ఐక్యరాజ్య సమితి ఛార్టరు చాలా విధాలుగా అభివృద్ధి పరచబడిన పత్రంగా అంగీకరింపబడింది. అయితే ఇందులో లోపాలు లేకపోలేదు. నికోలస్ ఈ విధంగా అన్నారు. "అసమగ్రమైన నిర్మాణానికి అసమగ్రమైన ప్రణాళిక ఐక్యరాజ్యసమితి ఛార్టరు. ఛార్టరు పీఠికలో అంతర్జాతీయ వ్యవస్థ ప్రధాన ఉద్దేశాలు, లక్ష్యాలు వివరింపబడ్డాయి. ఒకే తరంలో ప్రపంచ ప్రజలను అనేక కష్టనష్టాలకు గురిచేసిన యుద్ధ ప్రమాదం నుండి ముందు తరాల వారిని రక్షించేందుకు, ప్రాథమిక మానవ హక్కులను కాపాడేందుకు, స్త్రీ, పురుషులకు చిన్న పెద్ద రాజ్యాలకు సమానత్వం కల్పించేటందుకు సమితి కృషిచేస్తుందని వివరించబడింది. ప్రపంచ ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధిపరచి, సహనము, శాంతి పెంపొందించే అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడటం సమితి ప్రధాన లక్ష్యాలుగా పేర్కొనబడ్డాయి. ప్రపంచ శాంతితోపాటు సామాజిక, ఆర్థిక లక్ష్యాలను గూడా నిర్దేశించటంవల్ల సమితి ఛార్టరు చాలా ఆశాపూరితమైనదిగా పేర్కొనవచ్చును."

ఐక్యరాజ్య సమితి కొన్ని నమ్మకాల ప్రాతిపదికమీద నిర్మించబడింది.అవి (1) పెద్ద రాజ్యాలు ప్రపంచ శాంతికి భంగకరమైనవిగా వ్యవహరించినవని భావింపబడింది. (2) సమస్యల పరిష్కారంలోను, అవగాహనలోను పెద్ద రాజ్యాలు ఏకగ్రీవంగా వ్యవహరిస్తాయని అనుకున్నారు. (3) ప్రపంచ శాంతికి భంగంకలిగే ఎటువంటి ప్రమాదాన్ని కూడా పెద్ద రాజ్యాలు సమైక్య శక్తితో నివారించగలవనుకున్నారు. సభ్యరాజ్యాల సమాన సార్వభౌమత్వ ప్రాతిపదికమీద ఐక్యరాజ్య సమితి నిర్మించబడింది.

---

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

---

BRAOU

(1) అట్లాంటిక్ చార్టర్ ప్రాధాన్యతను వివరించండి

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

(2) 'సాంయుక్తత్రయం' అంటే ఎవరో సూచించండి

(అ) లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్.

(ఆ) రూజ్వెల్ట్, చర్చిల్, స్టాలిన్.

(ఇ) హిట్లర్, ముస్సోలిని, మావో

(3) యాల్టా సమావేశం ప్రాధాన్యతను వివరించండి

..........................................................................................

..........................................................................................

(4) ఐక్యరాజ్య సమితి స్థాపించిన సంవత్సరం ఏది.

(అ) అక్టోబర్ 20, 1945

(ఆ) అక్టోబర్ 22, 1945

(ఇ) అక్టోబర్ 24, 1945

(5) ఐక్యరాజ్యసమితి ముఖ్య ఉద్దేశం ఏమిటి?

## 20.3 ఐక్యరాజ్యసమితి - ప్రధానాంగాలు

సమితిలో ఆరు ప్రధానాంగాలు, ఇతర ఏజెన్సీలు, ఉపాంగాలు ఉన్నాయి. ప్రధానాంగాలు: (1) జనరల్ అసెంబ్లీ, (2) భద్రతా మండలి, (3) ఆర్థిక, సాంఘిక సంఘం, (4) ధర్మకర్తృత్వ సంఘం, (5) అంతర్జాతీయ న్యాయస్థానం, (6) ప్రధాన కార్యాలయం.

BRAOU

### 20.3.1 జనరల్ అసెంబ్లీ (సాధారణ సభ)

ప్రతి దేశానికి ఒక్కటే వోటు ప్రాతిపదికమీద, సమితిలో సభ్యత్వమున్న అన్ని దేశాల ప్రతినిధులతో జనరల్ అసెంబ్లీ ఏర్పరచబడింది. సభ్యదేశాలు అయిదుగురు ప్రతినిధులను పంపవచ్చును. సమితి ఛార్టరు లోని నాల్గవ అధ్యాయంలో జనరల్ అసెంబ్లీ అధికారాలు, విధులు వివరించబడ్డాయి. ఏ దేశమైనా సమితిలో సభ్యత్వాన్ని స్వీకరించవచ్చును. సభ్యత్వం స్వీకరించే దేశం ప్రతిపాదనను భద్రతా మండలి సిఫారసుపైన జనరల్ అసెంబ్లీ అంగీకరిస్తుంది. భద్రతా మండలిలోని శాశ్వత సభ్యుల అంగీకారం లేకుండా ఏ దేశము కూడా సభ్యత్వం పొందజాలదు. ప్రధానమైన అన్ని విషయాలపైన హాజరైన సభ్యులలోనూ, ఓటుచేసే సభ్యులలోనూ మూడింట రెండు వంతుల మెజారిటీతో జనరల్ అసెంబ్లీలో నిర్ణయయాలు ఆమోదించబడుతాయి. ఇతర విషయాలలో మామూలుగా సాధారణ మెజారిటీతో నిర్ణయాలు అంగీకరించబడతాయి.

సమితి ఛార్టరులో ఉన్న అన్ని విషయాలను జనరల్ అసెంబ్లీ చర్చించి తగు సిఫారసులు చేయవచ్చును. దానికి దర్యాప్తు, పర్యవేక్షణాధికారాలు ఉన్నాయి. శాంతిభద్రతలకు సంబంధించిన ఏ అంతర్జాతీయ విషయంపైనైనా అధ్యయనాలు చేయించి సమస్యలను చర్చించు అధికారం అసెంబ్లీకి ఉన్నది. విస్తృతమైన పరిధి ఉన్నందున జనరల్ అసెంబ్లీ 'ప్రపంచ పార్లమెంటు', 'ప్రపంచ శాసనసభ' అని వ్యవహరించటం జరుగుతున్నది. తరచుగా జనరల్ అసెంబ్లీని 'ప్రపంచ పట్టణ సమావేశం'గా వర్ణిస్తుంటారు. సమస్యలను చర్చించటమేకాని, ఎన్నిక, పరిపాలక, ఆదాయ వ్యయపట్టిక పరిశీలనలు, దాని విధులు కమిటీల ద్వారా నిర్వహింపబడుతూ ఇతర అంగాలకు విధానాల నిర్ణయంలో అనువైన సలహాలను అందిస్తుంటుంది. సాధారణ కమిటీగాక జనరల్ అసెంబ్లీకి ఏడు ప్రధానమైన కమిటీలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై పద్నాలుగు వారాలపాటు కొనసాగుతాయి. భద్రతా సంఘం సిఫారసుపై అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశాలు జరుపుకోవచ్చును. ప్రతి సంవత్సరం అసెంబ్లీ అధ్యక్షుని ఎన్నుకొంటుంది. భద్రతా

సంఘపు శాశ్వత సభ్యులెవర్నీ అసెంబ్లీ అధ్యక్షుడుగా ఎన్నుకోరాదన్న సంప్రదాయం పాటించబడుతున్నది.

శాంతికి భగం కల్గించే పరిస్థితులను, సంఘర్షణలను గురించి చర్చించే అధికారాలు అసెంబ్లీకి లేవు. ఈ విషయంలో బాధ్యతలన్నీ భద్రతా సంఘానికే అప్పజెప్పబడ్డాయి. అయితే ఇలాంటి విషయాలను జనరల్ అసెంబ్లీలో చర్చించవచ్చుగాని నిర్ణయాలు తీసుకొనే వీలులేదు. ఇలాంటి విషయాలలో భద్రతా సంఘమే నిర్ణయించవలసి ఉంటుంది. ఇరవై నాల్గు గంటలలో భద్రతా సంఘం నిర్ణయాలు తీసుకొనలేక పోయినట్లయితే "శాంతి కొరకు ఐక్యత" తీర్మానం ప్రాతిపదికగా జనరల్ అసెంబ్లీ సమావేశమై నిర్ణయాలు తీసుకోవచ్చును. ఐనా, శాంతిభద్రతల పరిరక్షణా బాధ్యతలు భద్రతా సంఘానికే అప్పజెప్పబడ్డాయి. సమితిలో సభ్యరాజ్యాల సంఖ్య పెరిగి మూడవ ప్రపంచ రాజ్యాలు అసెంబ్లీలో ప్రధానమైన ప్రభావశక్తిగా ఆవిర్భవించినప్పటి నుంచి అసెంబ్లీ ప్రాధాన్యం పెరిగింది.

## 20.3.2 భద్రతా మండలి

భద్రతా మండలిలో పదిమంది "తాత్కాలిక" సభ్యులు అయిదుగురు "శాశ్వత" సభ్యులు ఉంటారు. తాత్కాలిక సభ్యులను రెండు సంవత్సరాల కొరకు జనరల్ అసెంబ్లీ ఎన్నుకుంటుంది. తాత్కాలిక సభ్యులు ప్రపంచ ప్రధాన భౌగోళిక ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నుకోబడుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్వహిస్తున్న పాత్రను బట్టి కూడా సభ్యులు ఎన్నిక కాబడుతారు. ఐక్యరాజ్య సమితి చార్టరు ద్వారా భద్రతా మండలికి విస్తృతమైన అధికారాలు సంక్రమించాయి. మండలి విధులను, అధికారాలను నాల్గు భాగాలుగా విభజించవచ్చు. అవి: (1) అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణ; (2) ఆయుధీకరణను అదుపు చేయటానికి పథకాలను తయారుచేయటం; (3) ధర్మకర్తృత్వ ప్రాంతాలపై ధర్మకర్తృత్వ బాధ్యతలు; (4) సంస్థకు సంబంధించిన విధి నిర్వహణ - సభ్యత్వం సిఫారసు; సభ్యుల తొలగింపులు అంతర్జాతీయ న్యాయస్థానపు న్యాయమూర్తుల ఎన్నిక, మొదలగునవి. విధినిర్వహణకు భద్రతా మండలి సర్వదా సన్నద్ధంగా ఉండాల్సి ఉంది. కార్యనిర్వాహక బాధ్యతలను నిర్వహిస్తున్నందున మండలికి "ప్రపంచ మంత్రివర్గంగా" వ్యవహరిస్తుంటారు. యదార్థంగా శాంతికి భంగం కలిగినప్పుడు లేక శాంతికి భంగం కలిగే ప్రమాదం సంభవించినప్పుడు, దురాక్రమణ జరిగినప్పుడు మాత్రమే మండలి చేసే నిర్ణయాలు అమలులోకి వస్తాయి. దేశాల మధ్య ఉత్పన్నమయ్యే వివాదాలను శాంతియుత పద్ధతులైన సంప్రదింపులు, మధ్యవర్తిత్వంద్వారా పరిష్కారం కుదుర్చుటకు మండలి ప్రయత్నిస్తుంది. శాంతికి భంగం కలిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యేదాకా భద్రతా మండలి వేచి చూడనక్కర లేదు. శాంతికి భంగం కలిగిస్తాయనుకున్న ఏ సంఘటనలైన మండలి చర్చించవచ్చు. శాంతియుత పరిష్కారానికి చార్టరులో నిర్దేశించిన పద్ధతులనే కాక ఇతర విధములైన పద్ధతులను కూడా అనుసరించవచ్చు. అంటే సమస్యల పరిష్కార విషయంలో చార్టరు భద్రతా మండలికి విచక్షణాధికారాన్ని కూడా నిర్దేశించింది. శాంతికి ప్రమాదం సంభవించినప్పుడుకాని, శాంతికి భంగం కలిగించే సంఘటనల సందర్భంలోకాని మండలి సంఘర్షణలను నిలిపి వేయవలసిందిగా కోరవచ్చును. దురాక్రమణ జరిగిన ప్రాంతంనుండి సైనికులను వెనక్కు తీసి కొని వెళ్లవలసిందిగా కూడా కోరవచ్చును. పరిస్థితుల పరిశీలనకు విచారణా సంఘాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చును, ఆంక్షలు విధించవచ్చును. అవసరమైనప్పుడు సైనిక దళాలను కూడా వినియోగించవచ్చును. కాని ఆచరణలో భద్రతామండలి తన అధికారాలను వినియోగించుకోవటంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. తీర్మానాలను శాశ్వత సభ్యులతో సహా తొమ్మిది మంది అంగీకరించాల్సి ఉంది. ప్రధాన సమస్యలపై అగ్రరాజ్యాల మధ్య విభేదాలు ఉన్నందువల్ల మండలి చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తున్నది. "వీటో" అనే పదం చార్టరులో ఎక్కడ వాడబడలేదు. కాని పెద్ద రాజ్యాలు వ్యష్టిగా భద్రతా మండలి వీటో ఉపయోగించుకొనే వీలు కల్పించబడింది. ఫలితంగా వీటోను ఐక్యరాజ్య సమితి బలహీనతగా భావింపబడుతున్నది. అయితే, తలకు మించిన బాధ్యతలను నెత్తిన వేసుకోకుండా ఉండేందుకు భద్రతా మండలికి వీటో రక్షణ కవచంగా కూడా ఉపయోగపడుతున్నది. ఐక్యరాజ్య సమితికి స్థాయి సైన్యం లేనందువల్ల దురాక్రమణ జరిపిన రాజ్యంపై సైనిక చర్యలు జరిపే అవకాశం లేదు. పెద్ద రాజ్యాలమధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడ్డప్పుడు, సున్నితమైన రాజకీయ వ్యవహారాల్లోంచి బయటపడటానికి పెద్ద రాజ్యాలకు వీటో అధికారం ఉపయోగపడుతుంది. అయితే వీటో పునాదిగా పెద్ద రాజ్యాలు ఐక్యరాజ్య సమితిని నిర్మించాయనికూడా వ్యాఖ్యానించ బడుచున్నది. వీటో అధికారం ఉండటంవల్ల భద్రతా మండలి శక్తిహీనమైందని విమర్శిస్తున్నారు. 1947 ఇండోనేషియా, 1969లో కాంగో

BRAOU

సమస్యలను పరిష్కరించటంలో భద్రతా మండలి విజయం సాధించింది. కాని బెర్లిన్ సంక్షోభం, మధ్యప్రాచ్య సంక్షోభం, వియత్నాం యుద్ధంలాంటి పెద్ద యుద్ధాలు నివారించటంలో మండలి ఘోరంగా విఫలమైంది. ప్రచ్ఛన్న యుద్ధ రాజకీయాలు భద్రత మండలి పాత్రను తీవ్రంగా కుంటుపరచాయి.

## 20.3.3 ఆర్థిక, సాంఘిక సంఘం

అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక రంగాలలో సహకారం పెంపొందించేటందుకు ఈ సంఘం ఏర్పాటు చేయబడింది. సాంస్కృతిక, విద్యా, వైజ్ఞానిక, వైద్య, ఆరోగ్య వ్యవహారాలలో ఈ సంఘం క్రియాశీలక పాత్రను నిర్వహిస్తున్నది. ఈ సంఘంలో మూడేళ్ల కొరకు ఎన్నుకోబడే 27గురు సభ్యులు ఉంటారు. ప్రతి సంవత్సరం తొమ్మిది మంది సభ్యులు ఎన్నుకోబడతారు. న్యూయార్క్, జెనీవా నగరాలలో సంవత్సరానికి రెండుసార్లు ఈ సంఘ సమావేశాలు జరుగుతాయి. ఆర్థిక సాంఘిక సంఘం, విధానాలు నిర్ణయిస్తూ సమన్వయాధికారాలు కలిగిన కేంద్ర వ్యవస్థ. ఐక్యరాజ్య సమితికి చెందిన వివిధ ఏజెన్సీలు, సంఘాల కార్యక్రమాల మధ్య సమన్వయం చేస్తుంది. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలకు సలహా సంప్రదింపులను అందజేస్తుంది. ఈ సంఘం ఆధ్వర్యంలో ప్రాంతీయ కమిటీలు, కార్యనిర్వహణ కమిటీలు కార్యక్రమాలను అమలుచేస్తుంటాయి. గణాంక కమీషన్, సాంఘికాభివృద్ధి కమీషన్, మహిళా ప్రతిపత్తి కమీషన్; జనాభా కమీషన్, మానవ హక్కుల సంఘం మొదలైనవన్నీ ఈ కోవకు చెందినవే ఆర్థిక సాంఘిక సంఘానికి నాల్గు ప్రాంతీయ ఉపసంఘాలు ఉన్నాయి. ఆసియా, పసిఫిక్ ప్రాంతాలకు ఒకటి, యూరప్, లాటిన్ అమెరికా, ఆఫ్రికాలకు ఒక్కొక్కటి. సంఘం అధ్యయనాలను ప్రోత్సహించి, ఆర్థిక, సాంస్కృతిక సామాజిక, విద్యా వైద్యరంగాలలో నివేదికలను తయారుచేస్తుంది. ఆయా రంగాలకు తగు సిఫారసులు చేస్తూ సలహాలనిస్తుంది. సంఘం పరిధిలో గల విషయాలపై సమితి జనరల్ అసెంబ్లీకి నివేదికలను సమర్పిస్తుంది. అవసరమైన సమాచారాన్ని అందించి, కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్సహించటం సంఘపు ప్రధాన విధులు. వివిధ సమస్యలపై అధ్యయనాలను జరిపి నివేదికలను ప్రకటిస్తుంది. తద్వారా రాజ్యాలమధ్య వివాదాలు తగ్గించటానికి ప్రయత్నిస్తుంది. అంతర్జాతీయ సమావేశాలు ఏర్పాటు చేయటం ద్వారా రాజ్యాలమధ్య ఏర్పడ్డ వివాదాల పరిష్కారానికి వేదికను సిద్ధ పరుస్తుంది. సమితి ప్రత్యేక ఏజెన్సీలైన ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ ఆహారసంస్థ, అంతర్జాతీయ కార్మికుల సంఘం మొదలైన వాటితో ఆర్థిక సామాజిక సంఘం కలిసి పనిచేస్తుంది.

BRAOU

## 20.3.4 ధర్మకర్తృత్వ సంఘం

మానవ వ్యవహారాల్లో అంతర్జాతీయ సంబంధాల్లో ఆవిర్భవించిన నూతన ఆలోచనల సాఫల్యత కొరకు ధర్మకర్తృత్వ సంఘం ఏర్పాటుచేయబడింది. నానాజాతి సమితి ఆధ్వర్యంలోవున్న ప్రాంతాలను నిర్వహించుటకు కూడా ఈ సంఘం స్థాపించబడింది. వలసల విమోచనం విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్మాతలు ఎక్కువ సానుభూతిని ప్రదర్శించారు. వలస పద్ధతి నిర్మూలనం ధర్మకర్తృత్వ సంఘపులక్ష్యంగా ఛార్టరులో నిర్దేశింపబడి ఉన్నది. మొత్తం పదకొండు ప్రాంతాలను ధర్మకర్తృత్వ సంఘానికి అప్పగించబడ్డాయి. ఈ ఏడు ప్రాంతాలలో స్వపరిపాలన ఏర్పాటుచేసే బాధ్యతలను ఏడు రాజ్యాలకు అప్పగించటం జరిగింది. తరువాత సంవత్సరాలలో కొన్ని దీవులలో తప్ప మిగతా ప్రాంతాలన్నింటిలోను స్వతంత్రం పొందాయి. దక్షిణాఫ్రికా ప్రభుత్వం నైరుతి ఆఫ్రికా ప్రాంతాన్ని ధర్మకర్తృత్వ సంఘానికి అప్పగించటానికి అంగీకరించలేదు. జనరల్ అసెంబ్లీ ఆదేశాల మేరకు ధర్మకర్తృత్వ సంఘం కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. ప్రధాన విషయంలో జనరల్ అసెంబ్లీ విధాన నిర్ణయాలను రూపొందిస్తుంది. ఈ సంఘంలో (1) ధర్మకర్తృత్వ ప్రాంతాలను పాలించే దేశాలు; (2) ధర్మకర్తృత్వ ప్రాంతాలను పాలించకుండా ఉన్న భద్రతా మండలి శాశ్వత సభ్యులు; (3) మొదటి రెండు రకాల సభ్యుల మధ్య సమానత్వం సాధించుటకు జనరల్ అసెంబ్లీచే ఎన్నుకోబడే సభ్యులు ఉంటారు. ప్రతి సభ్య రాజ్యానికి ఒకే ఓటు ఉంటుంది. సాధారణ మెజారిటీతో నిర్ణయాలు అంగీకరింపబడుతాయి. పాలించే దేశాల నుండి ధర్మకర్తృత్వ ప్రాంతాల పరిస్థితులపై నివేదికలను స్వీకరించి చర్చిస్తుంది. ధర్మకర్తృత్వ ప్రాంతాల ప్రజలనుండి అర్జీలు స్వీకరించి అధ్యయనాలను చేయిస్తుంది. ఆ ప్రాంతాలలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా సంబంధమైన విషయాలలో ప్రశ్నావళుల ద్వారా పరిస్థితుల అవగాహనకు నివేదికలు తయారు చేయించి సంఘం ప్రకటిస్తుంది. ధర్మకర్తృత్వ ప్రదేశాలను పాలించే దేశాలకు శాసన నిర్మాణ, కార్యనిర్వహణ, న్యాయ సంబంధమైన అధికారాలుంటాయి. కాని పాలించే దేశాలపై పాలక దేశాలకు సార్వభౌమత్వ అధికారం ఉండేది.

శాంతి భద్రతల రక్షణకు, మంచి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి, విద్యాభివృద్ధి, మత స్వేచ్ఛ వగైరాలకు పాలక దేశాలకు అధికారాలుంటాయి. దుర్నాక్రమణ ఉద్దేశాలతో ధర్మకర్తృత్వ ప్రాంతాలలో సైనిక కేంద్రాలు ఏర్పాటుచేసే అధికారం పాలక దేశాలకు లేవు.

## 20.15 అంతర్జాతీయ న్యాయ స్థానం

అంతర్జాతీయ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రధాన న్యాయ విభాగం. ఛార్టరుచేత అంగీకరింపబడిన శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానం చట్టం ప్రాతిపదికగా ఈ న్యాయస్థానం కార్యకలాపాలు సాగిస్తుంది. ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలన్నీ అంతర్జాతీయ న్యాయస్థానం సభ్యులే. సమితి ఛార్టరులోని 94వ అధికరణం ప్రకారం సభ్యదేశాలు తాము కక్షిదారులుగా ఉన్న కేసులో ఇవ్వబడిన న్యాయస్థానపు తీర్పును అంగీకరించాల్సి ఉంది. నానాజాతి సమితిచే ఏర్పాటుచేయబడిన శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానానికి ఈ అంతర్జాతీయ న్యాయస్థానం వారసురాలు. ఈ న్యాయస్థానంలో వివిధ దేశాలకు చెందిన 15 మంది న్యాయమూర్తులు ఉంటారు. న్యాయశాస్త్ర అర్హతలననుసరించి జనరల్ అసెంబ్లీ, భద్రతా మండలి కలిసి సంయుక్తంగా న్యాయమూర్తులను ఎన్నికచేస్తారు. ఎన్నికైన న్యాయమూర్తులు తొమ్మిది సంవత్సరాలు పదవిలో ఉంటారు. న్యాయస్థానపు కోరం తొమ్మిది మంది న్యాయమూర్తులుగా నిర్దేశింపబడింది. అంతర్జాతీయ న్యాయస్థానానికి రెండురకాలైన అధికార పరిధులు ఉంటాయి. ఒకటి స్వచ్ఛందంగా దేశాలు అంగీకరించే పరిధి. రెండవది తప్పనిసరిగా దేశాలు అంగీకరించవలసినది. దేశాల మధ్య జరిగిన ఒప్పందాల విషయంలో ఏర్పడే వివాదాల తీర్పుకు సభ్యులు న్యాయస్థానపు పరిధికి స్వచ్ఛందంగా అంగీకరించవచ్చు. ఒప్పందాల వ్యాఖ్యానాలు, అంతర్జాతీయ న్యాయవ్యవహారాలు, బాధ్యతలు, నేరం చేసినట్లు రుజువైన దేశం చెల్లించవలసిన పరిహారాల విషయంలో న్యాయస్థానపు పరిధిని సభ్యరాజ్యాలు తప్పనిసరిగా అంగీకరించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ న్యాయస్థానానికి సలహా ఇచ్చే పరిధి కూడా ఏర్పాటు చేయబడింది. జనరల్ అసెంబ్లీ, భద్రతా మండలి, ఇతర అంగాలు, ఉపాంగాలు, కోరినప్పుడు అంతర్జాతీయ న్యాయస్థానం సలహాల నిస్తుంటుంది. అంతర్జాతీయ న్యాయస్థానపు తీర్పులపై అప్పీలులేదు. న్యాయస్థానపు తీర్పు కక్షిదారులంతా తప్పనిసరిగా అంగీకరించాల్సిందే. ప్రత్యేక సందర్భాలలో మధ్యవర్తులను నియమించే అధికారం కూడా న్యాయస్థానానికి ఉన్నది. అయితే కక్షిదారులైన రాజ్యాలు న్యాయస్థానపు తీర్పును అమలుచేయని సందర్భాలలో చర్యతీసుకోవడానికి న్యాయస్థానానికి శక్తిలేదు.

BRAOU

## 20.16 సమితి సచివాలయం

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి, అతని సిబ్బంది సమితి సచివాలయంగా వ్యవహరింపబడుతున్నారు. భద్రతా సంఘము సిఫారసుపై జనరల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిని ఎన్నుకొంటుంది. వివాదాస్పదం కాని వ్యక్తిని కాని, లేక అగ్రరాజ్యాలకు గాకుండా ఇతర దేశాలకు చెందిన ఉన్నతోద్యోగిని కార్యదర్శిగా ఎన్నుకోబడుతున్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్నికకు భద్రతా సంఘ శాశ్వత సభ్యుల ఏకగ్రీవ అంగీకారం తప్పనిసరిగా కావలెను. ఈ సచివాలయానికి కార్యనిర్వాహక, పాలనా సంబంధమైన రెండు రకాల విధులు ఉన్నాయి. సమితి కార్యకలాపాలపై ప్రధాన కార్యదర్శి ప్రతి సంవత్సరం జనరల్ అసెంబ్లీకి నివేదిక సమర్పించాల్సి ఉంది. తన అభిప్రాయంలో అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణకు భంగం కలిగించే ఏ విషయమైనా కార్యదర్శి భద్రతా మండలికి నివేదించవచ్చు. ప్రధాన కార్యదర్శి పదవీకాలం అయిదు సంవత్సరాలు. తిరిగి ఎన్నుకోబడటానికి కూడా కార్యదర్శి అర్హుడు. ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోని 14 కార్యాలయాలలో 12,000 మంది ఉద్యోగస్థులు పనిచేస్తున్నారు. ప్రధాన కార్యదర్శి ప్రపంచ ప్రజల ప్రతినిధిగా వ్యవహరింపబడుతున్నాడు. సమితి ప్రధానాంగాలు నిర్దేశించిన విధులను కూడా ప్రధాన కార్యదర్శి నిర్వహిస్తుంటాడు. జనరల్ అసెంబ్లీ, భద్రతా మండలికి నివేదికల ద్వారా సమాచారాన్ని, సలహాలను అందిస్తుంటాడు.

ఐక్యరాజ్య సమితి వివిధ అంగాలు, ఉపాంగాలు, ఏజెన్సీలద్వారా, తన కార్యకలాపాలను నిర్వర్తిస్తుంటుంది. ఇవి వివిధ రంగాలకు సంబంధించినవై ఉంటాయి. అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘం, యూనిసెఫ్‌లను ఉదాహరణలుగా పేర్కొనవచ్చును. ఐక్యరాజ్య సమితి ఛార్టరును జనరల్ అసెంబ్లీ సభ్యులలో మూడింట రెండువంతుల మంది అంగీకరించి, సభ్యరాజ్యాలలో మూడింట రెండువంతులు తమ తమ రాజ్యాంగ విధానం ప్రకారం ధృవీకరించినప్పుడు మాత్రమే సవరించబడుతుంది. భద్రతా మండలిలోని శాశ్వత సభ్యులందరూ కూడా ఛార్టరు సవరణను అంగీకరించవలసి ఉంటుంది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

(1) ఐక్యరాజ్య సమితి ప్రధానాంగాల పేర్లను తెలపండి

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

(2) కింద తెలిపిన వాటిలో ఏది సరైనది కాదో సూచించండి.

(అ) ఎలాంటి పరిమితులు లేకుండా ఏ దేశం అయినా ఐక్యరాజ్య సమితిలో సభ్యునిగా చేరవచ్చు.

(ఆ) ఐక్యరాజ్య సమితి అధ్యక్షుని పదవికాలం ఒక సంవత్సరం.

(ఇ) భద్రతా సంఘంలో 15 మంది సభ్యులు మాత్రమే వుంటారు.

(3) 'వీటో' అంటే ఏమిటి.

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

BRAOU

(4) అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తుల పదవికాలం ఎంతో సూచించండి

(అ) 10 సంవత్సరాలు

(ఆ) 9 సంవత్సరాలు

(ఇ) 6 సంవత్సరాలు

## 20.4 విజయాలు - సమస్యలు

ఐక్యరాజ్య సమితి ఏర్పడి ఇప్పటివరకు కొనసాగటమే ఒక విజయంగా పేర్కొనవచ్చు. సమితి రెండు రకాలైన కార్యక్రమాలను నిర్వర్తిస్తుంది. శాంతి పరిరక్షణ, శాంతికై కృషి ఈ రెండు ప్రధానమైన కార్యక్రమాలే. ఐక్యరాజ్య సమితి కొన్ని విజయాలను సాధించింది. ప్రతి సంక్షోభాన్ని ఐక్యరాజ్యసమితి నివారించి పరిష్కరించ లేకపోయినప్పటికీ, వివాదాలున్న రాజ్యాలను చర్చా వేదిక వద్దకు రప్పించి ఉద్రిక్తతలను సడలింపజేయడంలో ఇది కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది. కొరియా యుద్ధ సమస్య పరిష్కారంలో ఐక్యరాజ్య సమితి కీలకమైన పాత్రను నిర్వహించింది. 1956 నాటి మధ్య ప్రాచ్య సంక్షోభంలో ఈజిప్టు నుండి 1953లో లెబనాన్, జోర్డాన్‌ల నుండి దురాక్రమణ సైన్యాలను ఖాళీ చేయించటంలోను సమితి నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించింది.

కాంగో సమస్య పరిష్కారాన్ని సమితి నిర్వహించిన కార్యక్రమాల్లో విధిగా చెప్పుకోవలసి ఉన్నది. భద్రతా మండలి తీర్మానానికి అనుగుణంగా 1967లో ఈజిప్టులోని ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయెల్ సైన్యాలను ఖాళీచేయించింది. 1956లో హంగేరిలో సోవియట్ రష్యా జోక్యం చేసుకోవటాన్ని సమితి ఖండించింది. దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి విద్వేష విధానాన్ని కూడ సమితి తీవ్రంగా ఖండిస్తున్నది. రోడీషియాకు వ్యతిరేకంగా ఆంక్షలను విధించింది. ఛార్టర్‌లో అంగీకరించబడిన సూత్రాలను అతిక్రమించే సందర్భాలలో ఐక్యరాజ్యసమితి పోలీసు విధులను నిర్వర్తిస్తూ హెచ్చరికలు చేస్తున్నది. ఆఫ్రికన్ రాజ్యాల విమోచనంలో సమితి ప్రశంసనీయమైన పాత్రను నిర్వహించింది. సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో సమితిసాధించిన విజయాలు చాలా ప్రశంసనీయమైనవి. 30 డిసెంబరు 1948వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల ప్రకటనను అంగీకరించింది. ఆచరణలో అమలుచేయబడకపోయినా ప్రపంచ మానవ హక్కుల ప్రకటనని అందరూ అంగీకరించారు. అనారోగ్యం, రోగాలు, దారిద్ర్యం, వెనుకబడినతనం నిర్మూలనకు కృషిచేస్తున్న దేశాలకు ఐక్యరాజ్య సమితి నిర్మాణాత్మకమైన సహాయాన్నందిస్తోంది. సమితి అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తున్నది. సమితి కార్యకలాపాలపై ప్రచ్ఛన్న యుద్ధం ప్రభావం బాగా ఉంది. అగ్రరాజ్యాల మధ్య పెరుగుతున్న పోటీలు ఐక్య రాజ్య సమితి లక్ష్యాల సాధనలో అడ్డువస్తున్నాయి. ఇటీవలి కాలంలో సంపన్న, బీదదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఆయుధ పోటీ ప్రపంచ శాంతి పరిరక్షణకు ప్రమాదకరంగా పరిణమించింది. సిద్ధాంతరీత్యా శాంతిని కోరుతున్న రాజ్యాలు బిలియన్ల కొద్దీ ధనాన్ని సైనిక వ్యవహారాలకు వ్యయం చేస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి బడ్జెటు చాలా చిన్నది. అగ్రరాజ్యాల సహాయం లేనందున లక్ష్యాలు సాధించే స్థోమత సమితికి లేదు.

జనాభావృద్ధి - ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జనాభా ప్రపంచ వ్యవస్థకు ప్రధాన సవాలుగా తయారైంది. వెనుకబడినతనం, ఆయుధీకరణపై వ్యయం, పారిశ్రామికీకరణంవల్ల పెరుగుతున్న కాలుష్యం, హింసా ప్రవృత్తి సమితికి ప్రధాన సమస్యలుగా ఎదురు నిలుస్తున్నాయి. విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినకొద్దీ, ఎదురౌతున్న సమస్యల పరిష్కారానికి సమితి సిద్ధం కావాల్సివుంది. సమితికి ప్రత్యామ్నాయం మరొకటి లేదు. మానవాళి మనుగడకు, మంచి జీవితానికి, ఐక్యరాజ్య సమితి పాత్ర ఎంతో ఉంది.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) ఐక్యరాజ్య సమితి సాధించిన విజయాలను తెలపండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 20.5 సారాంశం

ఐక్యరాజ్య సమితి ఏర్పాటుకు అగ్రనాయకత్రయమైన రూజ్వెల్టు, చర్చిల్, స్టాలిన్ ముఖ్యకారకులు. చాలా రాజ్యాలు నానాజాతి సమితికన్నా అనేక విధాలుగా కొత్తగా ఉండే వ్యవస్థ అభివృద్ధి చేయబడాలని కాంక్షించాయి. కొద్ది మార్పులు చేర్పులతో నానాజాతి సమితి వ్యవస్థా నిర్మాణాన్నే ఐక్యరాజ్య సమితికి ఇవ్వబడింది.

ఐక్యరాజ్య సమితి వ్యవస్థకు తుది రూపం ఇవ్వటానికి శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన సమావేశానికి యాభై దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశం ఐక్యరాజ్య సమితి ఛార్టర్‌ను అక్టోబర్ 24, 1945న ఆమోదించింది. అందుకని అక్టోబర్ 24ను 'ఐక్యరాజ్య సమితి దినం'గా జరుపుకుంటారు. 19 అధ్యాయాలు, 111

అధికరణాలు (Articles), 800కు పైగా పదాలతో ఐక్యరాజ్య సమితి ఛార్టర్ రూపొందించబడింది. ఈ అంత ర్జాతీయ సంస్థ ప్రధాన లక్ష్యాలు ఈ విధంగా ఉన్నవి: యుద్ధ ప్రమాదం నుండి ముందు తరాల వారిని రక్షిం చుట ప్రాథమిక మానవ హక్కులను కాపాడుట, స్త్రీ, పురుషులకు సమానత్వం కలిగించుట వగైరా, వగైరాలు.

ఐక్యరాజ్య సమితిలో ఆరు ప్రధానాంగాలు, ఇతర ఏజెన్సీలు, ఉపాంగాలు ఉన్నాయి. ఐక్యరాజ్య సమితి నలభై సంవత్సరాలపైబడే ఉంటుంది. ఇప్పటివరకు కొనసాగటమే ఒక విజయం. వివాదాలున్న రాజ్యాలను చర్చావేదిక వద్దకు రప్పించి, ఉద్రిక్తతలను సడలింపజేయడంలో ఇది కీలకమైన పాత్రను నిర్వహిస్తున్నది. చార్టర్‌లో అంగీకరించబడిన సూత్రాలను అతిక్రమించే సందర్భాలలో ఐక్యరాజ్య సమితి పోలీసు విధులను నిర్వర్తిస్తూ హెచ్చరికలు చేస్తున్నది. సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో సమితి సాధించిన విజయాలు చాలా ప్రశంసనీయమైనవి. అనారోగ్యం, రోగాలు, దారిద్ర్యం, వెనుకబడిన తనం నిర్మూలనకు కృషిచేస్తున్న దేశా లకు సమితి నిర్మాణాత్మకమైన సహాయాన్నందిస్తుంది.

సమితి అనేక సమస్యలనెదుర్కొంటుంది. ప్రచ్ఛన్న యుద్ధ రాజకీయాలు, అగ్రరాజ్యాలమధ్య ఘర్షణ, ఆయుధ పోటీ వగైరా అందులో కొన్ని.

జనాభావృద్ధి, వెనుకబడినతనం, ఆయుధీకరణపై వ్యయం, హింసా ప్రవృత్తి, పారిశ్రామీకరణం వలన పెరుగుతున్న కాలుష్యం సమితికి ప్రధాన సమస్యలుగా ఎదురవుతున్నాయి. ఏదివేమైనా, సమితికి ప్రత్యా మ్నాయం మరొకటి లేదు.

## 20.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం - 1

(1) 'సంతృప్తిపరిచే విధానం' అనగా దౌర్జన్యానికి పూనుకునే దేశాన్ని బుజ్జగించి, ఇతర దేశాన్ని చిన్నబు చ్చుట. ఉదాహరణకు పాశ్చాత్య దేశాలు ముఖ్యంగా బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాలు హిట్లర్, ముస్సోలిని కోరికలను ప్రశ్నించకుండా అంగీకరించారు. ఫాసిస్టు ఆక్రమణను రష్యా వైపు మళ్లిం చడం వీరి ఉద్దేశం.

BRAOU

అభ్యాసం - 2

(1) జవాబుకై 20.2.1 లోని మొదటి ఏడు పంక్తులు చదవండి.

(2) (ఆ)

(3) అగ్రనాయకత్రయం యాల్టాలో ఫిబ్రవరి 1945లో జరిపిన సమావేశంలో ప్రపంచ శాంతి పరిర క్షణకు ఏర్పరచనున్న వ్యవస్థను అంగీకరించుటకు చివరి సమావేశ స్థలాన్ని, తేదీలను నిర్ణయిం చారు. అదే సమావేశంలో వోటింగ్ విధానాలు, భద్రతా మండలి స్వరూపం చర్చించి అంగీకారా నికి వచ్చారు.

(4) (ఇ) 24 అక్టోబర్, 1945.

(5) ఐక్యరాజ్యసమిత లక్ష్యాలు:

(అ) మానవజాతిని యుద్ధంనుండి కాపాడుట.

(ఆ) ప్రాథమిక మానవ హక్కులను పునరుద్ఘాటించుట.

(ఇ) వ్యక్తి హోదాను, విలువను పరిరక్షించుట.

(ఈ) స్త్రీ, పురుషులకు, చిన్న, పెద్ద రాజ్యాలకు సమానత్వం కల్పించుట.

(ఉ) ప్రపంచ ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచి, సహనం, శాంతి పెంపొందించుట.

(ఊ) అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడుట.

అభ్యాసం - 3

(1) ఐక్యరాజ్య సమితి ముఖ్యాంగాలు:

(అ) జనరల్ అసెంబ్లీ

(ఆ) భద్రతా మండలి

(ఇ) ఆర్థిక, సాంఘిక సంఘం.

(ఈ) ధర్మకర్తృత్వ సంఘం

(ఉ) అంతర్జాతీయ న్యాయస్థానం

(ఊ) సమితి సచివాలయం.

(2) (అ)

(3) 'వీటో' అనేది శాశ్వత సభ్యులకు ఇవ్వబడిన ప్రత్యేక హక్కు. ఏదైనా ఒక విషయంపై శాశ్వత సభ్యులలో ఏ ఒక్కరుకూడా వ్యతిరేకించినా నిర్ణయం తీసుకోవడానికి వీల్లేదు.

(4) (ఆ) తొమ్మిది సంవత్సరాలు.

అభ్యాసం - 4

కొరియా యుద్ధసమస్య పరిష్కారంలో ఐక్యరాజ్య సమితి కీలకమైన పాత్రను నిర్వహించింది. దురాక్రమణ సైన్యాలను ఈజిప్టునుండి 1956లో, లెబనాన్ మరియు జోర్డాన్‌ల నుంచి 1958లో ఖాళీ చేయించగలిగింది. కాంగో సమస్య పరిష్కారంలో అది నిర్వహించిన పాత్ర మననీయం.

BRAOU

## 20.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. ఐక్యరాజ్య సమితి పరిణామంలోని వివిధ దశలను గూర్చి వివరించండి
2. జనరల్ అసెంబ్లీ అధికారాలను, విధులను చర్చించండి
3. ఐక్యరాజ్య సమితి చార్టరులోని ప్రధాన లక్షణాలను వివరించండి
4. ఐక్యరాజ్య సమితి ముందున్న ప్రధాన సవాళ్లను పేర్కొనండి

II. కింది వాటికి 10 పంక్తులలో జవాబు రాయండి.

1. అంతర్జాతీయ న్యాయస్థానం పరిధి ఏమిటి.
2. ఆర్థిక, సాంఘిక సంఘం విధులు తెలపండి.
3. భద్రతా సంఘం విధులు వివరించండి.
4. డంబర్టన్ ఓక్స్ సమావేశ ప్రాధాన్యత ఎట్టిది.

- ఆచార్య ఎ. ప్రసన్నకుమార్.

# భాగం-21: ప్రపంచ శాంతి సమస్యలు

విషయక్రమం

21.0 ఉద్దేశాలు

21.1 పరిచయం

21.2 ప్రచ్ఛన్న యుద్ధం

21.2.1 వ్యతిరేక కూటముల ఏర్పాటు

21.2.2 దేతాంత్ దశ

21.3 ఆయుధ పోటీ

21.4 ప్రాంతీయవాదం

21.5 ఉత్తర-దక్షిణ సంవాదం

21.6 అంతర్జాతీయ హింస

21.7 ఐక్య రాజ్య సమితి బలహీనతలు

21.8 మానవ హక్కుల ఉల్లంఘన

21.9 సారాంశం

21.10 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

21.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 21.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు కింది విషయాలు వివరించగలుగుతారు:

- ప్రపంచ శాంతికి ముప్పు కలిగించే సమస్యలు
- దేశాల మధ్య ఉద్రిక్తతల సడలింపుకు చేసే ప్రయత్నాలు

## 21.1 పరిచయం

రెండు ప్రపంచ యుద్ధాలు జరిగి లక్షలాది ప్రజలు అపరిమిత కష్టాల పాలైనప్పటికి ప్రపంచ శాంతి పరిరక్షణకు మానవాళి దీక్ష ధ్రుఢపడలేదు. రెండు ప్రపంచ యుద్ధాల తరువాత "మళ్ళీ యుద్ధం వద్దు". అన్న భావం యూరోపు ఖండమంతటా ప్రదర్శితమైంది. ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గం యుద్ధం కాదన్న సంగతి మానవాళి గుర్తించింది. బెట్రండ్ రస్సెల్ లాంటి ప్రసిద్ధ తత్వవేత్తలు మూడవ ప్రపంచ యుద్ధమే సంభవిస్తే భూగోళంపై జీవరాశి అంతరించి పోతుందని హెచ్చరించారు. మానవాళి మనుగడకు సుస్థిర ప్రపంచశాంతి చాలా ఆవశ్యకమైన విషయం అయినప్పటికీ ప్రపంచ శాంతి స్థాపన నిమిత్తం జరుగుతున్న ప్రయత్నాలన్నీ బలహీనంగాను, వ్యతిరేకాత్మకంగాను వున్నాయి. పెద్ద దేశాల నాయకులు తమకూ, తమ మిత్ర రాజ్యాలకూ సైనిక ఆయుధగారాలు నిర్మిస్తున్నారు కానీ, ధైర్యాన్ని విజ్ఞతను ప్రపంచశాంతి ప్రయత్నాలలో ప్రదర్శించలేక పోతున్నారు. యుద్ధం కొరకు మనం బ్రహ్మాండ నాయకులు గాను, శాంతికి ఎదుగు బొదుగు లేని మరుగుజ్జాలులాగ ప్రయత్నిస్తున్నామని ఒక నాయకుడు వ్యాఖ్యానించాడు. రెండవ ప్రపంచ యుద్ధం అయినప్పటి నుంచి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో దాదాపు వందకుపైగా యుద్ధాలు జరిగాయి. ఈ

యుద్ధాలలో లక్షలాది అమాయక ప్రజలు మృత్యువాత పడ్డారు. బిలియన్లకొద్దీ ధనం వ్యయం చేయబడింది. కొన్ని బీద దేశాలు యుద్ధాలలో మునగటం ఆత్మహత్యాదృశ విషయమైపోయింది. చిన్న బీద దేశాల వెనుక కొన్ని పెద్ద దేశాలు చేరి యుద్ధం ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రోత్సాహపరిచాయి. గత మూడు దశాబ్దాల కాలంలో ప్రపంచం అనేకసార్లు యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొంది. మూడవ ప్రపంచ యుద్ధ ప్రమాదం కొద్దిలో తప్పిపోయింది. సమీప భవిష్యత్తులో ప్రపంచానికి యుద్ధ ప్రమాదం సంభవించదన్న విశ్వాసం సన్నగిల్లింది. అందువల్ల ప్రపంచ శాంతికి ఎదురౌతున్న ప్రధాన సమస్యలను గురించిన చర్చ చాల ఆవశ్యక విషయం.

## 21.2 ప్రచ్ఛన్న యుద్ధం

మొదటగా, ప్రపంచ శాంతికి ప్రచ్ఛన్న యుద్ధం ప్రధానమైన అవరోధమన్న విషయం మనం గ్రహించాలి. రెండవ ప్రపంచ యుద్ధం ముగుస్తున్న రోజులలోనే అమెరికా సంయుక్త రాష్ట్రాలకూ, సోవియట్ రష్యాకూ మధ్య ఆవిర్భవించిన పోటీ ప్రచన్న యుద్ధానికి దారితీసింది. 1947లో పాశ్చాత్య రాజ్యాలకూ సోవియట్ రష్యాకూ మధ్య సంబంధాలు చెడిపోవటంతో ప్రచ్ఛన్న యుద్ధం ఆరంభమైంది. ఒకదాని నొకటి బలహీన పరచటానికి ప్రయత్నించే రెండు రాజ్యాల మధ్య గల ఉద్రిక్తతే ప్రచ్ఛన్న యుద్ధం. ప్రచ్ఛన్న యుద్ధం, యుద్ధం కంటె భిన్నమైనది. అది దౌత్య, రాజకీయ, ఆర్థిక, మానసిక రంగాలలో పోరాటం సాగిస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసినాక జరిగిన అనేక సంఘటనలే ప్రచ్ఛన్న యుద్ధానికి ప్రధాన కారణాలు. ఆయుధ రంగంలో సోవియట్ రష్యాపై ఆధిక్యం అమెరికాకు ఆటంబాంబు వల్ల యేర్పడింది. అమెరికా అమలుపరచిన ట్రూమన్ ప్రణాళిక, మార్షల్ పథకాలు సోవియట్ రష్యాకు ఆగ్రహాన్ని కలుగజేశాయి. బెర్లిన్ దిగ్బంధనం వల్ల ప్రపంచంలో అమెరికా, రష్యా సైనిక కూటములు ఏర్పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితిని "ద్విధ్రువ రాజకీయంగా" వర్ణించబడుతున్నాయి. అంటే ప్రపంచం పాశ్చాత్య రాజ్యాల కూటమి, కమ్యూనిస్టు రాజ్యాల కూటమి అనే రెండు ధ్రువములుగా ఏర్పడ్డాయి. తరువాత సంవత్సరాలలో ప్రచ్ఛన్న యుద్ధం రెండు అగ్రరాజ్యాల మధ్య ఏర్పడ్డ విభేదాలను మరింత ఉధృతపరిచింది.

BRAOU

### 21.2.1 వ్యతిరేక కూటముల ఏర్పాటు

నాటో, సీటో, సెంటో, వార్సా ఒప్పందాల వల్ల ప్రపంచం రెండు వ్యతిరేక కూటములుగా విభజింపబడింది. ఉభయ కూటములు తమ సైనిక శక్తిని విస్తరించుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించటంతో పరిస్థితి మరింత విషమించింది. ఈ శతాబ్దపు యాభైల ఆరంభంలో హైడ్రోజన్ బాంబు తయారు చేయబడి పరీక్షింపబడింది. అణ్వస్త్రాల సముపార్జనలో అమెరికాతో సోవియట్ రష్యా పోటీకి దిగింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ కమ్యూనిస్టు వ్యతిరేక విధానానికి రూపకల్పన చేశాడు. ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోను అమెరికా తన ప్రాబల్యాన్ని విస్తృతపరచసాగింది. 1948లో ఇజ్రాయిల్ దేశం ఏర్పడడంతో మధ్య ప్రాచ్యంలో అరబ్ దేశాల భద్రతకు ముప్పు ఏర్పడింది. ఆరవ దశకంలో సోవియట్ రష్యా మధ్య ప్రాచ్య రాజకీయాలలో ప్రవేశం కల్పించుకొన్నది. పాలస్తీనా ప్రజలకు స్వస్థానం లేకుండా చేయబడటం వల్లనూ ఇజ్రాయిల్ అనుసరిస్తున్న దురాక్రమణ రాజకీయాలను అమెరికా ఇతర పశ్చిమ రాజ్యాలు ప్రోత్సహిస్తున్నందు వల్ల మధ్య ప్రాచ్యం ప్రపంచంలోని ప్రమాదభరిత ప్రాంతాలలో ఒకటిగా మారింది. 1948 నుండి యీనాటి వరకు మధ్య ప్రపంచ శాంతి సమస్యలలో ప్రాచ్య సంక్షోభం కొరకరాని కొయ్యగా తయారైంది. మధ్య ప్రాచ్యంలో లభిస్తున్న పెట్రోలుకై పెద్ద రాజ్యాలన్ని ఆసక్తి కనబరుస్తున్నాయి. మధ్య ప్రాచ్యం ప్రపంచ యుద్ధ వ్యూహాలలో కీలక స్థానం ఆక్రమిస్తున్నది. కొనసాగుతున్న హింసాత్మక సంఘర్షణలతోపాటు అరబ్ రాజ్యాలు నాలుగుసార్లు యుద్ధంలో పాల్గొన్నాయి. ప్రపంచ శాంతి పరిరక్షణకు మధ్య ప్రాచ్యం ప్రధాన ప్రతిబంధకంగా వుంది. పదిహేను సంవత్సరాలకు పైగా కొనసాగిన వియత్నాం యుద్ధం తరువాత ప్రపంచ ప్రజల దృష్టి మధ్య ప్రాచ్యం వైపు మళ్ళింది.

### 21.2.2 దేతాంత్ దశ

1963 నుండి 1978 మధ్య గల దశ 'దెతాంత్ (detente) దశగా' వర్ణించబడుతున్నది. దెతాంత్

అనగా వుద్రిక్తత సడలింపు అని అర్థం. ఈ దశలో రెండు అగ్రరాజ్యాల మధ్య జరిగిన కొన్ని సంఘటనల వల్ల ఉద్రిక్తత సడలటం జరిగింది. 1962 నాటి క్యూబా క్షిపణుల సంక్షోభం తరువాత అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలు అణ్వస్త్రాల పరీక్షలపై నిషేధం విధించుకొనుటకు అంగీకరించాయి. వుద్రిక్తల సడలింపులో యిది ప్రధానమైన చర్యగా భావింపబడుతున్నది. అనేకమైన యితర రాజ్యాలు కూడా అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆ తరువాత 1968లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం జరిగింది. మాస్కో, వాషింగ్టన్ నగరాల మధ్య తరువాత లండన్, మాస్కోల మధ్య హాట్‌లైన్‌లు యేర్పాటయ్యాయి. వియత్నాం యుద్ధం నుండి అమెరికా నెమ్మదిగా వుపసంహరించుకొని చైనా ఐక్య రాజ్య సమితిలో స్థానం స్వీకరించింది. చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడిన నాటి నుండి ఐక్య రాజ్యసమితిలో స్థానం స్వీకరించటాన్ని అమెరికా వ్యతిరేకిస్తూ వచ్చింది. చైనా సమితిలో స్థానం స్వీకరించటానికి అమెరికా అంగీకరించటం ప్రధానమైన సంఘటన. ఆ తరువాత అమెరికా, రష్యాలు కీలక అణ్వస్త్రాల పరిమితి ఒప్పందంపై సంతకాలు చేయటం మరో ప్రధానమైన సంఘటన. దీని తరువాత రెండవ కీలక అణ్వస్త్రాల పరిమితి ఒప్పదంపై రెండు అగ్ర రాజ్యాలు సంతకాలు చేయవలసి ఉంది. కాని ఆ ఒప్పందం పేరు కీలక అణ్వస్త్రాల తగ్గింపు చర్యలుగా మార్చబడింది. ప్రచ్ఛన్న యుద్ధం తిరిగి ప్రజ్వరిల్లటంతో రెండవ కీలక అణ్వస్త్రాల చర్చలు ఫలప్రదం కాలేకపోయాయి. ప్రచ్ఛన్న యుద్ధపు మొదటి దశలోని వుద్రిక్తల సడలింపుకు దోహదం చేసిన దెతాంత్ అంతరించింది. మళ్ళీ రెండవసారి ప్రచ్ఛన్న యుద్ధం ఆరంభమైంది. 1978 సంవత్సరంలో అమెరికా, ఇరాన్ దేశాల సంబంధాలలో విషమ పరిస్థితి ఏర్పడటం, సోవియట్ రష్యా ఆఫ్ఘనిస్తాన్‌లో సైనిక జోక్యం కలుగజేసుకోవడంతో రెండవసారి ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభించబడింది. ఇందుకు ఆఫ్ఘనిస్తాన్, మధ్య ప్రాచ్యపు సంక్షోభాలను కారణాలుగా చెప్పవచ్చును. దెతాంత్ ఏర్పడక ముందు అమెరికా, సోవియట్ రష్యా సంబంధాలలో వున్న పరిస్థితికంటే విషమ పరిస్థితికి చేరుకొన్నాయి. మొదటి రెండవ ప్రచ్ఛన్న యుద్ధాలు ప్రపంచ శాంతికి అవరోధాలుగా పరిణమించాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 1

BRAOU

1. కింది వాటిలో ఏది సరియైనది కాదో సూచించండి
   అ) ప్రచ్ఛన్న యుద్ధం అంటే చల్లని ప్రదేశాలలో జరిగే యుద్ధం
   ఆ) 'దెతాంత్' అంటే ఉద్రిక్తతల సడలింపు
   ఇ) 'హాట్ లైన్' అంటే ప్రసార సంబంధాలు (communication link) ఏర్పరచుట
2. కింద ఇచ్చిన సంక్షిప్త పదాలను విడదీయండి.
   అ) NATO
   ఆ) SEATO
   ఇ) CENTO

## 21.3 ఆయుధ పోటీ

ప్రపంచ శాంతి ఎదుర్కొంటున్న సమస్యలలో ఆయుధాల పోటీ మరొకటి. వివిధ దేశాలలో ఆయుధాల సేకరణ నిమిత్తం విపరీతంగా వ్యయం చేస్తున్నారు. ఫలితంగా ప్రపంచ రాజ్యాల సైనిక వ్యయం 700 బిలియన్ల డాలర్లకు పెరిగింది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు యీ వ్యయం మూడు బిలియన్ల డాలర్లుగా వుండేది. రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం సైనిక వ్యయం 10 మిలియన్ల డాలర్లుగా వుండేది. ఇప్పుడు శాంతి పరిస్థితులలో సైనిక వ్యయం 700 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. ఇందులో దాదాపు 550 బిలియన్ల డాలర్ల సైనిక వ్యయాన్ని అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు వ్యయపరుస్తున్నాయి. 1984 సంవత్సరంలో అమెరికా ఒక్కటే సైనిక వ్యయం నిమిత్తం 300 బిలియన్ల డాలర్లను ఖర్చు చేసింది. సోవియట్ రష్యా

సైనిక వ్యయం కూడా యిదే పరిమాణంలో వుంది. ఈ రాజ్యాలు అత్యంత ప్రమాదకారులై, ప్రపంచాన్ని సర్వ నాశనం చేయగల అణ్వాస్త్ర క్షిపణులను సమకూర్చుకున్నాయి. వ్యతిరేక కూటములను భయపెట్టి నిరుత్సాహప రచాలన్న పేరుతో రెండు అగ్ర రాజ్యాలు ప్రపంచం సర్వ నాశనమయ్యే పరిస్థితికి తీసికొని వచ్చాయి. ఫలి తంగా ప్రపంచ శాంతికి ఆటంకం ఏర్పడి మానవాళి మనుగడ ప్రశ్నార్థకమై పోయింది. రెండు రాజ్యాలు ప్రపంచవ్యాప్తంగా సైనిక కేంద్రాలను ఏర్పరచుకొన్నాయి. ప్రస్తుతం యూరోపు ఖండం క్షిపణుల కేంద్రంగా మార్చబడింది. అణ్వాయుధాల సేకరణలో ఆధిక్యం సంపాదించాలన్న కోరికతో ప్రమాదకరమైన ఆయుధాలను సేకరించటం జరుగుతున్నది. ఆయుధీకరణ వల్ల ప్రపంచమే ప్రమాద స్థితితో పడిపోయింది. భారీగా వ్యయం చేయలేని దేశాలు కూడా భద్రత లేదన్న నెపంతో భారీగా సైనిక వ్యయాలు చేస్తున్నాయి. అలాంటి దేశాలు సైనిక వ్యయాన్ని పెంచటం ఆత్మహత్యాసదృశ్యంగా మారుతున్నది. అస్థిర రాజకీయ వ్యవస్థలున్న దేశాలు అణు యుద్ధాల సేకరణను చేపట్టడం ప్రమాదకరంగా పరిణమించింది. ప్రపంచం మొత్తం మీద సైనిక సంబం ధమైన పరిశోధనల నిమిత్తం ప్రతి సంవత్సరం 30 బిలియన్ల డాలర్లు ఖర్చు పెట్టబడుతున్నది. వైద్య పరిశో ధనల నిమిత్తం ప్రపంచ రాజ్యాలు కేవలం అయిదు బిలియన్ల డాలర్లు మాత్రమే ఖర్చు చేస్తున్నాయి. సైనిక వ్యయంలో కొంత భాగం తగ్గించి సామాజిక ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను మళ్లించితే మానవాళి సుఖ శాంతు లను, సౌఖ్య జీవనాన్ని ప్రసాదించవచ్చు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 2

(1) రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సైనిక వ్యయం పరిస్థితి ఎలా ఉందో సూచించండి.

అ) పెరిగింది

ఆ) తగ్గింది

ఇ) నిశ్చలంగా ఉంది

(2) ఆయుధ పోటీ అంటే?

అ) ఆయుధాలతో పరుగిడటం

ఆ) ఆయుధాలు, ఇతర యుద్ధ పరికరాలపై అధికంగా వ్యయం చేయడం

ఇ) ఆయుధాల కోసం పోటీ పడటం

BRAOU

## 21.4 ప్రాంతీయ వాదం

ప్రపంచ రాజకీయాలలో ప్రాంతీయ వాదం ప్రబలటం ప్రపంచ శాంతికి మరో సమస్యగా మారింది. సభలలో సదస్సులలో, చర్చలలో మాత్రమే అంతర్జాతీయ వాదం వినిపిస్తోంది. కాని ఆచరణలో రాజ్యాలు ప్రాంతీయవాదాన్నే అనుసరిస్తున్నాయి. ప్రాంతీయ ఒప్పందాలలో ప్రమాదకరమైన సిద్ధాంతాలను, భావాలను, సంకుచిత లక్ష్యాలను దేశాలు ప్రబోధిస్తున్నాయి. ప్రాంతీయవాదం వల్ల విరుద్ధ ప్రాంతాల మధ్య హింసాయుత సంఘటనలు ప్రజ్వరిల్లే అవకాశాలున్నందువల్ల శాంతికి భంగకరంగా తయారైంది. ప్రాంతీయవాదం ప్రపంచా నికి కొత్తదికాదు. సైనిక కూటాలు ఏర్పడడంతో ప్రచ్ఛన్న యుద్ధ ప్రారంభ దశలోనే ప్రాంతీయ వాదం ఆవి ర్భవించింది. ఐక్యరాజ్య సమితి ఏర్పడ్డ నాటి నుంచి అంతర్జాతీయ సహకారానికి కృషి జరుగుతున్నా ప్రాంతీ యవాదం అదుపు చేయబడలేదు.

## 21.5 ఉత్తర-దక్షిణ సంవాదం

సంపన్న, బీద దేశాల మధ్య అగాధం రోజు రోజుకు మరింతగా విస్తృతమౌతుండటం కూడా ప్రపంచ శాంతికి సమస్యగా తయారైంది. ప్రపంచంలో దాదాపు నాల్గింట మూడు వంతుల జనాభా భూగోళపు దక్షిణ ప్రాంతంలో వున్నప్పటికీ సంపదలో ముప్పాతిక వుత్తర ప్రాంతంలోనే కేంద్రీకరింపబడి వుంది. భూగోళపు దక్షిణ

ప్రాంతంలో సంపన్నమైన ఆస్ట్రేలియా వున్నప్పటికీ, దక్షిణ ప్రాంతాలు బీద దేశాలుగాను, ఉత్తర ప్రాంతాలు సంపన్న దేశాలుగాను, వర్ణింపబడుతున్నవి. 1964 నుండి నూతన అంతర్జాతీయ ఆర్థిక క్రమం (New Internationl Economic Order) ఏర్పాటుకు వుద్యమం ప్రారంభమైంది. బీద దేశాలు సంపన్న దేశాల ఐశ్వర్యంలో భాగం కావాలంటున్నాయి. అయితే సంపన్నదేశాలు తమ స్థూల జాతీయ వుత్పత్తిలో 0.7 శాతము బీద దేశాలకు అందించటానికి అంగీకరించినా, సాలీనా 0.3 మాత్రమే అందిస్తున్నాయి. కేవలం అనుకున్న దానిలో సగం మాత్రమే అందించగలుగుతున్నారు. ఫలితంగా ప్రపంచంలో వుత్తర దక్షిణ దేశాలన్న విభజన ఏర్పడింది. దక్షిణ భూగోళంలోని బీద దేశాల సంఖ్య 120కి పైగా వుంది. జనాభావృద్ధిలో బీదరికం పెరుగుతున్నందు వల్ల కూడా ప్రపంచ శాంతికి అడ్డంకులు అధికమౌతున్నాయి. బీదరికంతో పాటు, రోగాలు, మురికివాడల పెరుగుదల కూడా సమస్యలుగా తయారవుతున్నాయి. జనాభివృద్ధిని అదుపులో పెట్టలేకపోవడం కూడా ప్రపంచశాంతి పరిరక్షణకు సమస్యగా మారుతోంది.

### మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 3

(1) ఉత్తర-దక్షిణ సంవాదం అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

BRAOU

## 21.6 అంతర్జాతీయ హింస

ప్రపంచ రాజకీయాలలో హింస నూతన పరిణామం సంతరించుకుంది. వివిధ స్థాయిలలో హింసకు ప్రాధాన్యత పెరగటం ప్రపంచశాంతికి భంగకరంగా పరిణమిస్తున్నది. టెర్రరిస్టులు నగరాలలోనూ, రైళ్ళలోను, విమానాలలోను, గ్రామాలలోను ప్రజలను భయభ్రాంతులను చేస్తున్న విధానం ప్రపంచ శాంతికి అవరోధంగా తయారవుతున్నది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోను స్థావరాలు వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వున్న స్థావరాల నుండి టెర్రరిస్టులు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నందు వల్ల ప్రపంచం బాగ ప్రభావితమౌతున్నది. టెర్రరిస్టులు ప్రమాదకరమైన ఆయుధాలు సమకూర్చుకొని ప్రపంచ శాంతికి విరోధులుగా మారుతున్నారు. రానున్న దశాబ్దాలలో టెర్రరిస్టులు అతి ప్రమాదకరమైన అణ్వాయుధాలు సంపాదించుకొని సర్వనాశనం చేయటానికి వుద్యమించగలరన్న భయం సర్వత్రా వ్యాపించి వుంది.

## 21.7 ఐక్యరాజ్య సమితి బలహీనతలు

ఐక్యరాజ్య సమితిలోని బలహీనతలు కూడా ప్రపంచ శాంతికి ప్రధాన సమస్యలైనాయి. పూర్వపు నానా జాతి సమితి వలెనె ఐక్యరాజ్యసమితి కూడా పెద్ద రాజ్యాల విషయంలో కఠినంగా వ్యవహరించటం లేదు. పెద్ద రాజ్యాల సంబంధం వున్న సమస్యల పరిష్కారంలో సమితి అసమర్థత వెల్లడైంది. అంతర్జాతీయ శాంతి పరిరక్షణకు ఏర్పరచిన భద్రతా సంఘం చాలా సందర్భాలలో పవిత్ర తీర్మానాల ఆమోదానికే పరిమితం కాబడింది.

శాశ్వత సభ్యుల మధ్య ఏర్పడ్డ పోటీలవల్ల భద్రతా సంఘం కొన్ని సందర్భాలలో తీర్మానాలను కూడా ఆమోదించలేకపోతున్నది. ప్రపంచ ఉద్రిక్తతల సడలింపుకు తీసుకున్న చర్యలలో విజయం పొందలేక పోతున్నది. కానీ ఐక్యరాజ్య సమితిని రద్దు చేయాలనడం సమంజసమైన విషయం కాదు. దానికి ప్రత్యామ్నాయం మరొకటి ఏదీ లేదు. ఐక్య రాజ్య సమితి శక్తివంతంగా వుండాలన్నా ధ్యేయానికి, సమితి పట్ల పెద్ద రాజ్యాలు ప్రదర్శిస్తున్న వైఖరికి ఎక్కడా పొంతన లేదు. ఐక్యరాజ్య సమితి బడ్జెటు ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. ప్రపంచ సైనిక వ్యయంలో సమితి బడ్జెట్ కేవలం ఏడు వందల భాగమేనన్న విషయం మనం గ్రహించాల్సి వుంది. అమెరికా సూపరు మార్కెట్లలో కుక్క పిల్లలకు, పిల్లి పిల్లలకు కావల్సిన ఆహార నిల్వల వ్యయంలో సమితి బడ్జెటు కేవలం మూడవ వంతు మాత్రమేనని ఒక రచయిత ఛలోక్తిగా వ్యాఖ్యానించాడు. మరో ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో సమితి విజయం పొందకపోవచ్చుననే భయం ప్రపంచ ప్రజలలో పెరుగుతున్నది.

## 21.8 మానవ హక్కుల ఉల్లంఘన

ప్రపంచంలోని అన్ని దేశాలలోను మానవ హక్కులు ఏ విధంగా హరించబడుతున్నవో మనం తెలుసుకోవాల్సి వుంది. ప్రపంచ ప్రజలందరి సుఖ శాంతుల కొరకు మానవ హక్కుల ప్రకటన రూపొందించబడింది. కాని చాలా దేశాలు ఆచరణలో మానవ హక్కులను అమలుపరచటం లేదు. సూత్రరీత్యా మానవ హక్కులు అంగీకరింపబడినప్పటికీ యదార్థంలో అమలు జరగటం లేదు. దక్షిణాఫ్రికాలో నిరాటంకంగా కొనసాగుతున్న శ్వేత జాతీయుల వర్ణ విచక్షణా విధానాన్ని మనం ఉదాహరణగా స్వీకరించవచ్చు. మైనారిటీలుగా వున్న శ్వేత జాతీయులు దక్షిణాఫ్రికాలో పరిపాలన సాగిస్తున్నందువల్ల యీనాటికీ నల్లవారు సమానులుగా పరిగణింపబడటం లేదు. చాలా దేశాలలో ప్రజలు దోచుకోబడుతున్నారు. మానవ హక్కుల ఉల్లంఘన యిలాగే కొనసాగుతూ వుంటే ప్రపంచ శాంతి పరిరక్షణ కష్టంగా పరిణమిస్తుంది. ప్రభుత్వాలు మానవహక్కులను గౌరవించలేక పోయినట్లయితే ప్రపంచంలో సుఖశాంతులు మృగ్యమైపోతాయి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

(1) అంతర్జాతీయ హింస అంటే ఏమిటి

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(2) ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో ఐక్య రాజ్య సమితి బలహీనతలకు గల కారణాలు పేర్కొనండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(3) మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఉదాహరణను పేర్కొనండి.

అ) దక్షిణ ఆఫ్రికా

ఆ) భారతదేశం

ఇ) ఆఫ్ఘనిస్తాన్

## 21.9 సారాంశం

అంతర్జాతీయ రాజకీయ రంగంలో నీతి గణనీయంగా క్షీణించిపోతున్నది. విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానాల వృద్ధి వల్ల మానవాళికి మహోపకారం జరిగింది. కాని మానవుడు తన స్వభావంలో ఏ విధమైన ప్రగతిని ప్రదర్శించలేకపోతున్నాడు. ప్రకృతిని జయించిన మానవుడు తన స్వభావాన్ని మార్చుకోలేకపోతున్నాడు. రెండు ప్రపంచ యుద్ధాలకు మూల కారణాలైన రహస్య దౌత్యనీతి, కపటం యిప్పటికీ కొనసాగుతూ వున్నాయి. అవి నూతన రూపాలలో ప్రత్యక్షమౌతున్నాయి. రాజ్యాలు ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నాయి. విశ్వ మానవ సౌభ్రాతృత్వం, సర్వమానవ సమైక్యత ప్రబోధించబడుతున్నప్పటికీ రాజ్యాల మధ్య విశ్వాసం పెరగటం లేదు. అంతర్జాతీయ వ్యవహారాలలో సిద్ధాంతాలకు ఆచరణలకు మధ్య అగాధం పెరుగుతున్నది. శాంతి సౌభాగ్యాల వృద్ధికి కొద్ది దేశాలు మాత్రమే చిత్తశుద్ధితో ప్రయత్నాలు జరపుతున్నాయి. ఆధునిక మానవుడు తాను సాధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతిద్వంద్వుల ఓటమికి వినియోగిస్తున్నాడు, కాని సర్వ మానవ కళ్యాణానికి వినియోగించలేకపోతున్నాడు.

ప్రపంచ శాంతి సమస్యలు అనేక విధాలుగా వుంటున్నాయి. కొన్ని అంతర్జాతీయమైనవి, మరికొన్ని దేశీయమైనవి. ప్రపంచంలోని రాజ్యాలకు కోరిక లేకుండా శాంతి సాధింపబడజాలదు. ప్రజల కృషి సహకారాలు ప్రజలు శాంతి స్థాపనకు కృషి చేయాల్సి వుంటుంది. సుస్థిర శాంతి బీజాలు మారుమూల గ్రామాలలో, పట్టణాలలో, నగరాలలో నాటబడాలి. ప్రజలు ఎక్కడ వున్నా ప్రపంచ శాంతి పరిరక్షణ కృషిలో అప్రమత్తులుగా వుండాలి. ప్రపంచ శాంతి పరిరక్షించబడాలంటే, మితిమీరిన జాతి గర్వం, మూఢమత దురభిమానం, సామాజిక దోపిడీ, ఆర్థికంగా వెనుకబడి వుండటం తొలగించబడాలి.

BRAOU

## 21.10 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

అభ్యాసం - 1

(1) ఒకదానికొకటి బలహీన పరచటానికి ప్రయత్నించే రెండు రాజ్యాల మధ్య గల ఉద్రిక్తతే ప్రచ్ఛన్న యుద్ధం.

(2) అ) NATO-నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (రష్యా వ్యతిరేక కూటమి)

ఆ) SEATO-సౌత్-ఈస్ట్ ఏషియా ట్రీటీ ఆర్గనైజేషన్

ఇ) CENTO సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్

అభ్యాసం - 2

(1) (అ) పెరిగింది

(2) (అ) మరియు (ఆ)

అభ్యాసం - 3

(1) జవాబునకై 21.5 చదవండి

అభ్యాసం - 4

(1) జవాబునకై 21.6 చదవండి

(2) జవాబునకై 21.7 చదవండి

(3) అ) దక్షిణాఫ్రికా

## 21.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. ప్రచ్ఛన్న యుద్ధం అంటే ఏమిటి? ప్రపంచ శాంతికది ఎలా హాని కలుగజేసింది.
2. ఆయుధ పోటీకి గల కారణాలను, పర్యావసానాలను వివరించండి.
3. దెతాంత్ అంటే ఏమిటి? దాని ఫలితాలేమిటి.
4. ప్రపంచ ఆర్థిక క్రమం స్వభావం ఎట్టిది.

II. కింది వాటిక 10 పంక్తులలో జవాబు రాయండి.

1. నూతన ప్రచ్ఛన్న యుద్ధానికి కారణాలు తెలపండి.
2. మానవ హక్కుల ఉల్లంఘన ఎలా జరుగుతుంది.
3. అంతర్జాతీయ హింస అంటే ఏమిటి.
4. దక్షిణ-ఉత్తర సంవాదం అంటే ఏమిటి.

BRAOU

ఆచార్య ఎ. ప్రసన్న కుమార్

# BOOKS CONSULTED & SUGGESTED READING


| *Author* | *Title of the Book* |
|---|---|
| Gordon Childe | Man Makes Himself<br>New Light on the Most Ancient East<br>What Happened in History |
| Jacquetta Hawkes | History of Mankind |
| Clare G&S Piggot | Prehistoric Societies |
| Renfrew C. | Before Civilisation |
| Ericvon Doon | The Story of Civilisation |
| Alleghin R. | The Birth of Indian Civilisation |
| Romila Thapar | A History of India Vol.I |
| D D Kosambi | The Culture & Civilisation of India<br>A Historical Outline |
| Hawkes & Wooly | History of Mankind Vols.1&2 |
| Nilakanta Sastri & Srinivasa Chari- | Advanced History of India |
| C J H Hayes | A Social, Political & Cultural History of Europe |
| Vinacke | History of the Far East |
| Wiedhoff B | Introduction to Chinese History |
| Iswari Prasad | A Short History of Muslim Rule in India<br>Medieval India |
| A R Pandey | Early Medieval India |
| Hook | Cambridge Encyclopaedia of China |
| Arjun Der(Ed.) | The Story of Civilisation NCERT |
| Brinton & Wolf | Civilisation in the West |


BRAOU

| | |
|---|---|
| Southgate | A Textbook of Modern Europe |
| Clouth & Rapp | European Economic History |
| Ferguson, W | The Renaissance |
| Brinton, C. | The Shaping of the Modern Mind |
| Hobhouse LT | Liberalism |
| Curtil & Todd | Rise of American Nation |
| Goodwin | The French Revolution |
| Lipson,E | Europe in 19th and 20th Centuries |
| Lekchman & Van Loon | Captialism for Beginners |
| Ragdoff, Harvey | Imperialism from the Colonial Age to the Presen |
| Nehru, Jawaharlal | Glimpses of world History |
| Gay, Alexander | Socialist Traditions: Moses to Return |
| Wilson Edmund | To the Finland Station |
| Ebenstein William | Todays Isms |
| Evans and Smith | Marx for Beginners |
| MacLellan David | The Thought of Karl Marx |
| Carew Hunt | Theory and Practice of Communism<br>Russian Revolution |
| Dhar, SN | International Relations Since 1919 |
| Palmer & Perhins | International Relations |
| Castro, Fidel | The World Economic and Social Crisis |
| UN, Newyork | Everyman's United Nations |

BRAOU

# సమాజ విజ్ఞానం: మౌలికాంశాలు

## పాఠ్య ప్రణాళిక

### ఖండం 1 పూర్వ యుగం

భాగం 1. ఆదిమ మానవుడు
భాగం 2. సమాజ ఆవిర్భావం
భాగం 3. సంస్కృతి, నాగరికతల ప్రారంభదశ
భాగం 4. ప్రాచీన నాగరికతలు: విశిష్టత
భాగం 5. నూతన నాగరికత ఆవిర్భావం
భాగం 6. నూతన నాగరికత ప్రధాన లక్షణాలు
భాగం 7. ప్రాచీన నాగరికతలు: భారతదేశం
భాగం 8. మధ్యయుగాలకు పరివర్తన
భాగం 9. మధ్యయుగాల ప్రధాన లక్షణాలు

### ఖండం 2 ఆధునిక యుగ ఆవిర్భావం

భాగం 10. సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణలు
భాగం 11. ఉదారవాద యుగం
భాగం 12. అమెరికా విప్లవం
భాగం 13. ఫ్రెంచి విప్లవం
భాగం 14. పారిశ్రామిక విప్లవం: పెట్టుబడిదారీ విధానం
భాగం 15. వలసవాదం, సామ్రాజ్యవాదం
భాగం 16. ప్రజాస్వామిక సామ్యవాదం
భాగం 17. మార్క్సిజం
భాగం 18. రష్యన్ విప్లవం
భాగం 19. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు
భాగం 20. ఐక్యరాజ్య సమితి
భాగం 21. ప్రపంచ శాంతి సమస్యలు

BRAOU

### ఖండం 3 మూడవ ప్రపంచం

భాగం 22. మూడవ ప్రపంచ ప్రజలంటే ఎవరు
భాగం 23. చైనా విప్లవం
భాగం 24. భారత స్వాతంత్ర్య సంగ్రామం
భాగం 25. భారతదేశ భౌగోళిక లక్షణాలు
భాగం 26. భారతదేశ ఆర్థిక లక్షణాలు
భాగం 27. భారతదేశ సాంఘిక లక్షణాలు
భాగం 28. భారతదేశ రాజకీయ లక్షణాలు
భాగం 29. భారతదేశంలో ప్రణాళికలు
భాగం 30. భారతదేశ అభివృద్ధి సమస్యలు

# MODEL EXAMINATION PAPER

## FACULTY OF SOCIAL SCIENCE

### I Year (3 Yr.D.C.) B.A., B.Com., B.Sc., Examination

(Common to all the Under-Graduate Courses)

### SOCIAL SCIENCE - Paper-IV

### A Foundation Course

Time: 3 Hours] [Max. Marks: 100

### Part-A 15X4=60

Note: Answer any four of the following in about 30 lines

ఈ కింది వాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానం రాయండి.

Each question carries **15** marks.

ఒక్కొక్క ప్రశ్నకు **15** మార్కులు.

I. What are the major Neolithic developments in agriculture? Discuss their importance to social change.

నవీన శిలాయుగంలో వ్యవసాయంలో జరిగిన అభివృద్ధి ఎట్టిది? సామాజిక మార్పులో దాని ప్రాముఖ్యతను చర్చించుము.

II. Give a brief account of the impact of the widespread use of copper and bronze on the socio-economic life of man in the pre-modern period.

ఆధునిక యుగానికి పూర్వం రాగి మరియు కంచు విరివిగా ఉపయోగించడం వలన సంభవించిన సామాజిక, ఆర్థిక ప్రభావాలను గూర్చి క్లుప్తముగా వ్రాయుము.

III. Describe the feudal system in Europe and Asia during the middle Ages.

మధ్య యుగాల్లో ఐరోపా, ఆసియా ఖండాల్లోని భూస్వామ్య విధానాన్ని వర్ణించుము.

IV. Briefly examine the economic, political and social effects of Industrial Revolution.

పారిశ్రామిక విప్లవం కారణంగా వచ్చిన ఆర్థిక, రాజకీయ, సాంఘిక పరిణామాలను క్లుప్తముగా పరిశీలించుము.

V. How does class war ultimately lead to the establishment of a classless society?

వర్గపోరాటం, వర్గరహిత సమాజానికెట్లు దారితీయునో వివరించుము.

VI. What were the causes and consequences of the Second World War?

రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసిన కారణాలను, యుద్ధపర్యవసానాలను గూర్చి తెలుపుము.

VII. Discuss the achievements of United Nations Organisation in political and economic spheres.

రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఐక్యరాజ్యసమితి సాధించిన విజయాలను చర్చించుము.

VIII. Bring out the importance of scientific and secular values in the process of 'development'?

'అభివృద్ధి' క్రమంలో శాస్త్రీయ, లౌకిక విలువలకు గల ప్రాముఖ్యాన్ని వివరించండి.

(Turn Over)



BRAOU

## Part - B 8X5=40

Note: Answer any five questions in about 15 lines

ఈ కింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

Each question carries **8** marks.

ప్రతి ప్రశ్నకు **8** మార్కులు

IX. Trace the early history of the use of iron in India and China.

భారతదేశంలో, చైనాలో ఇనుము వాడకానికి సంబంధించిన తొలి చారిత్రక అంశాలను వివరించండి.

X. What is religious Reformation? Briefly mention the causes for the rise of protestant movement.

మత సంస్కరణోద్యమ మనగా నేమి? ప్రొటెస్టెంట్ ఉద్యమం ఆవిర్భవించడానికి కారణాలేమిటి?

XI. Briefly mention the results of the American war of independence?

అమెరికా స్వాతంత్ర్య యుద్ధ ఫలితాలను క్లుప్తముగా తెలుపుము.

XII. Bring out the distinction between colonialism and imperialism?

వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి మధ్యగల తేడాను వివరించుము.

XIII. Briefly explain the concept of historical materialism?

చారిత్రక భౌతికవాదాన్ని గూర్చి క్లుప్తముగా వివరించుము.

BRAOU

XIV. Critically examine the provisions of the treaty of Versailles?

వర్సైల్స్ సంధి షరతులను విమర్శనాత్మకముగా పరిశీలించుము.

XV. Discuss the powers and functions of the Security Council?

భద్రతా సమితి అధికారాలను, విధులను చర్చించుము.

XVI. What are the possible solutions for the problems of the third world countries?

మూడవ ప్రపంచ దేశాల సమస్యలకు సాధ్యమైన పరిష్కార మార్గాలను సూచింపుము.

XVII. What is the influence of geographical factors on Indian agriculture?

భారతీయ వ్యవసాయ రంగంపై, భౌగోళిక పరిస్థితుల ప్రభావాన్ని వివరించుము.

XVIII. "Growth of population is an obstacle to development". Discuss?

"జనాభా పెరుగుదల అభివృద్ధికి ఆటంకం". చర్చించుము.

# DR. B. R. AMBEDKAR OPEN UNIVERSITY

## Undergraduate Course - I Year

Subject: Social Science - A Foundation Course

## Assignment-I

Note:

1. Do not copy the answer directly from any of the books.
2. As far as possible, try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source, give the correct reference.
4. Use your own foolscap pages for writing the assignment.
5. Leave sufficient margin for the comments of the evaluator.
6. Completion of this assignment normally should not take more than an **hour's time**

BRAOU

## PART-A

Q.I. Answer the following in about 30 lines.
కింది ప్రశ్నకు 30 పంక్తులలో జవాబు రాయండి.

1. Describe the various stages in the evolution of man.
మానవ పుట్టుక పరిణామంలోని వివిధ దశలను గూర్చి వివరించండి.

## PART-B

I. Answer the following Questions in about 15 lines each.
కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.

(1) Explain the origin of Society.
సమాజ ఆవిర్భావం గూర్చి వివరించండి.

(2) State the Characteristic features of new Civilization.
నూతన నాగరికత మౌళిక లక్షణాలను గూర్చి వివరించండి.

BRAOU

# DR. B. R. AMBEDKAR OPEN UNIVERSITY

## Undergraduate Course - I Year

Subject: Social Science-A Foundation Course

## ASSIGNMENT-II

Note:

1. Do not copy the Answer directly from any of the books.

2. As far as possible try to answer the questions independently in your own words.

3) If it is necessary to quote from any source, give the correct reference.

) Use your own foolscap pages for writing the assignment.

Leave sufficient margin for the comments of the evaluators.

ompletion of this assignment normally should not take more than an hour's time.

BRAOU

## PART-A

Answer the following question in about 30 lines.
కింది ప్రశ్నకు 30 పంక్తులలో జవాబు రాయండి.

State the reasons and effects of French Revolution.
ఫ్రెంచి విప్లవానికి గల కారణాలను, దాని ప్రభావాలను వివరించండి.

II. Answer the following Questions in about 15 lines each.
కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.

(1) What according to Marx is withering away of state.
మార్క్స్ ప్రకారం 'రాజ్యం అంతరించిపోవడం' అంటే ఏమిటి.

(2) What are the problems of world peace.
ప్రపంచ శాంతి సాధనలోగల సమస్యలెట్టివి.

BRAOU

# సమాజ విజ్ఞానం

## మౌలిక అంశాలు

## ఖండం : 3

## మూడవ ప్రపంచం

BRAOU

డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

1995

## రచయితల బృందం

ఆచార్య పి. రామయ్య (చైర్మన్)
ఆచార్య ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు (సంపాదకులు)
ఆచార్య వి. ఎస్. ప్రసాద్ (సహ సంపాదకులు)
ఆచార్య వి. ఎల్. ఎస్. ప్రకాశరావు
ఆచార్య కె. రంగారావు
ఆచార్య ఎ. ప్రసన్న కుమార్
ఆచార్య జి. హరగోపాల్
ఆచార్య వై. వైకుంఠం
ఆచార్య తిప్పారెడ్డి
ఆచార్య కె. సుబ్రమణ్యం
డా. (శ్రీమతి) ఆలోకా పరాషర్ సేన్
డా. సంజయ బారు
శ్రీ. యస్. సుధాకర్ రెడ్డి
డా. ఐ. రామబ్రహ్మం
డా. పి. నర్సయ్య (కోర్సు సమన్వయకర్త)
శ్రీ. సి. వెంకటయ్య (కోర్సు సమన్వయకర్త)


BRAOU

## ముఖ చిత్రం

చంద్ర


డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు

పరిష్కృత ప్రచురణ, ద్వితీయ ముద్రణ 1985, తృతీయ ముద్రణ 1986, చతుర్థ ము
పంచమ పరిష్కృత ప్రచురణ 1989. 1991. 1993 1995



© 1985 డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని
ఏ భాగం అయినా ఉపయోగించుకోదలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి


ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళికలో భాగం.
పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరిలో ఉన్నాయి.


ఇతర వివరాలకు : డైరెక్టరు, (అకాడమిక్) డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక వి

ముద్రణ : మహాలక్ష్మీ గ్రాఫిక్స్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్ – 73. ✆ 293772

# అధ్యయన లక్ష్యాలు

మానవ సమాజ పరిణామంతో చుట్టూగల పరిసరాల ప్రభావం, యుగ యుగాలుగా ఎలా మార్పులు, చెందుతూ వస్తుందో దానిలోనున్న ప్రధాన ధోరణులను విద్యార్థులకు పరిచయం చెయ్యడమే సమాజ విజ్ఞానం, విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర మౌలిక పాఠ్యాంశాల ముఖ్య ధ్యేయం. ఈ బోధనా ప్రయత్నానికి ప్రధాన కారణం ఇప్పటి ఉన్నత విద్యలో సమగ్రమైన మానవ చరిత్రకు తగిన ప్రాముఖ్యం లేకపోవడమే. అయితే మానవ చరిత్రకు ప్రాముఖ్యం గల పాఠ్యాంశాలు విద్యార్థులకు ఉపయుక్తం, ఉత్తేజకరమని ప్రతిచోట గుర్తించారు. ఈ రకమైన పాఠ్యాంశ బోధన మానవ చరిత్ర క్రమం పట్ల స్పృహను, మానవుడు సాధించిన విజయాల ప్రాముఖ్యం పట్ల చైతన్యాన్ని కల్గిస్తుంది. విశ్వవిద్యాలయాల విరాళ సంఘం దాదాపు ఈ పాఠ్యాంశాలు రూపొందించిన మార్గంలో మౌలిక అంశాలను ఉన్నత విద్యలో చేర్చాలని సూచించింది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ రెండు పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించడం అవసరమని భావించింది.

అధ్యయనం వీలుగా ఉండడం కోసం రెండు పాఠ్యాంశాలను వేరువేరుగా రూపొందించినా, ఈ రెండూ కూడా విజ్ఞాన రంగంలో విడదీయరాని అంతర్భాగాలని గ్రహించాలి. ఉదాహరణకు సమాజ విజ్ఞానం-మౌలికాంశాలలో సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక పరిణామాలను తెలిపే సమాజాభివృద్ధి చేరి ఉంటుంది. శాస్త్ర విజ్ఞానం సాంకేతిక పరిజ్ఞానం మౌలిక అంశాలలో మానవుని చుట్టూ ఉండే భౌతిక ప్రపంచం పరిణామాన్ని గూర్చి, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం కల్గించిన మార్పుల గురించి తెలుసుకుంటాం.మానవుని వైజ్ఞానిక,ఆర్థిక, సాంఘిక చరిత్ర మానవుల ఆలోచనలు, నమ్మకాలు, కృషి తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచంపై చూపిన ప్రభావం యొక్క ఫలితమే అని తెలుసుకుంటారు. మరో విధంగా చెప్పాలంటే శాస్త్ర, సాంకేతిక రంగాలలో పరిణామాలు, మానవ చరిత్ర మానవ జాతి పురోగతిలో అంతర్భాగాలే. కాబట్టి ఈ రెండు పాఠ్యాంశాలు మానవుడు, ప్రపంచం అనే ఒకే విషయం గురించి తెలిపేవిగా భావించాలి.

ఈ సంపుటిలో సమాజ విధానానికి సంబంధించిన విభాగం ఈ క్రింది ఆశయాలను సాధించడానికి కృషి చేస్తుంది.

1. మానవ చరిత్రలో యుగయుగాలుగా సంభవించిన ప్రధాన పరిణామాలను ముఖ్యంగా సాంఘిక పరిస్థితులు, నమ్మకాలు, ఆలోచనలు, రాజకీయ మార్పుల గూర్చి విద్యార్థికి అవగాహన కలుగచేయడం. మరో విధంగా చెప్పాలంటే ప్రపంచ చరిత్రలో ప్రధాన చారిత్రక మార్పులను గురించి విద్యార్థులలో చైతన్యం కలుగచేయడమే.

2. మానవ చరిత్రలో జరిగిన మార్పుల స్వభావాన్ని విద్యార్థి అర్థం చేసుకొనేటట్లు చేయటం, చారిత్రక మార్పులకు దారితీసిన పరిస్థితులను గురించి విద్యార్థి ఆలోచించేటట్లు చేయడం, ఈ సందర్భంలో మానవుని ఆలోచనలు పనులు అతని చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచంపై కల్గచేసిన ప్రభావాన్ని విద్యార్థి దృష్టికి తేవడానికి కూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది.

3. నేటి కాలంలో ప్రపంచంలో ముఖ్యంగా భారతదేశం వంటి దేశాలున్న మూడవ ప్రపంచంలో కలుగుతున్న పరిణామాలు వివరంగా విశదీకరించడంతోపాటు మూడవ ప్రపంచంపై ఆధునిక పరిణామాలు కలుగచేస్తున్న ప్రభావాన్ని వాటి పరిమితులను విద్యార్థి దృష్టికి తేవడానికి కృషి జరిగింది.

ఈ కోర్సులో మూడు ఖండాలున్నాయి. మొదటిదానిలో ఆధునిక కాలానికి ముందు సంభవించిన ప్రధాన సంఘటనలను గురించి చర్చించడం జరిగింది. భూమిపై మానవుడు ఉద్భవించడం సమాజం ప్రారంభం కావడాన్ని గురించిన చర్చతో ఈ కోర్సు మొదలవుతుంది. ఈ ఖండంలోని ఇతర భాగాలలో తొలి నాగరికతలు, ప్రాచీన నాగరికతలు, మధ్యయుగ సమాజాల గురించి చర్చించబడింది. ఆధునిక కాలంలో మానవ సమాజం వైజ్ఞానికంగాను, భౌతికంగాను పొందిన మార్పుల గురించి రెండవ ఖండంలో చర్చిస్తాం.నేటి ప్రపంచాన్ని సరిగా అర్థం చేసుకోవాలంటే ఆధునిక చరిత్రపట్ల పూర్తి అవగాహన అవసరం. ఆధునిక ప్రపంచం ఆవిర్భావానికి కారణభూతమైన యూరప్ మీద దృష్టి కేంద్రీకరించబడుతుంది. తృతీయ ప్రపంచంగా పిలువబడే ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితిని మూడవ ఖండంలో విశదీకరించడం జరిగింది. ఈ ఖండంలోనే భారతదేశాన్ని గురించి ప్రత్యేకంగా వివరించడం జరిగింది.

BRAOU

# విషయసూచిక


| భాగం | పేరు | పేజి |
|---|---|---|
| 22 | మూడవ ప్రపంచ ప్రజలంటె ఎవరు | 2 – 7 |
| 23 | చైనా విప్లవం | 8 – 15 |
| 24 | భారత స్వాతంత్ర్య సంగ్రామం | 16 – 23 |
| 25 | భారతదేశ భౌగోళిక లక్షణాలు | 24 – 32 |
| 26 | భారతదేశ ఆర్థిక లక్షణాలు | 33 – 47 |
| 27 | భారతదేశ సామాజిక లక్షణాలు | 48 – 55 |
| 28 | భారతదేశ రాజకీయ లక్షణాలు | 56 – 63 |
| 29 | భారతదేశంలో ప్రణాళికా రచన | 64 – 74 |
| 30 | భారతదేశ అభివృద్ధి సమస్యలు | 75 – 80 |


BRAOU

BRAOU

# ఖండం – 3

## మూడవ ప్రపంచం

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఆఫ్రికా, ఆసియా ఖండాలకు చెందిన అనేక దేశాలు వలసవాదం, సామ్రాజ్యవాదం నుండి విముక్తి చెందాయి. అప్పటి నుండి ఈ దేశాల సమస్యలపై, అభివృద్ధి ప్రయత్నాలపై దృష్టి కేంద్రీకరించబడింది. అభివృద్ధి చెందుతున్న (వర్ధమాన) దేశాలైన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలను 'మూడవ ప్రపంచం' గా పిలుస్తున్నారు.

భారత దేశ పరిస్థితిని దృష్టిలో యుంచుకొని మూడవ ప్రపంచ దేశాల స్థితిగతులను చర్చించడమే ఈ ఖండం ప్రధానాశయం. ఈ ఖండంలో తొమ్మిది భాగాలు (22-30 వరకు) కలవు. ఇందులోని మొదటి భాగం (22) లో మూడవ ప్రపంచ దేశాల స్వభావం, భౌగోళిక, సామాజిక అంశాల వర్ణనతో ఈ ఖండం మొదలవుతుంది. తరువాత రెండు భాగాలలో (భాగం 23, 24) చైనా, భారత దేశాలలో సంభవించిన ప్రధాన ఘటనలు వివరించబడ్డాయి. చైనా భారతదేశాలలో ప్రపంచ మొత్తం జనాభాలోనే సగానికి పైగా ప్రజలున్నారు. కావున ప్రపంచంలోనే వీటికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. అలాగే ఇతరదేశాలతో చైనా విప్లవ క్రమం, భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలను పోలిస్తే ఇవి ఇతర దేశాల స్వాతంత్ర్య విముక్తి పోరాటాలను ఎంతగానో ప్రభావపరిచాయి. ఈ అంశాలన్ని కూడా ఇందులో వివరించబడ్డాయి. ఈ ఖండంలోని 25,26,27,28 భాగాలు భారత దేశ భౌగోళిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ లక్షణాల గూర్చి వివరించడానికి ఉద్దేశించబడ్డాయి. ఇందులోని చివరి రెండు భాగాలు (29,30) భారత దేశ అభివృద్ధి అనుభవాన్ని వివరించడానికి ఉద్దేశించబడ్డాయి.

మానవ పరిణామ క్రమం, మూడవ ప్రపంచ దేశాలలో సమకాలీన అభివృద్ధి సమస్యలను దృష్టిలో యుంచుకొని తను నివసిస్తున్న సమాజాన్ని విద్యార్థి అర్థం చేసుకోవడానికి ఈ ఖండం ఉపకరిస్తుందని ఆశిస్తాం.

BRAOU

## భాగం – 22 : మూడవ ప్రపంచ ప్రజలంటె ఎవరు

### విషయ క్రమం

22.0 ఉద్దేశాలు
22.1 పరిచయం
22.2 మూడవ ప్రపంచం
    22.2.1 లాటిన్ అమెరికా
    22.2.2 ఆఫ్రిక
    22.2.3 ఆసియా
22.3 మూడవ ప్రపంచ దేశాల పేదరికానికి కారణాలు
22.4 సారాంశం
22.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - మాదిరి జవాబులు
22.6 మాదిరి పరీక్ష ప్రశ్నలు

### 22.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- మూడవ ప్రపంచం అనే భావనను నిర్వచించగలుగుతారు.
- మూడవ ప్రపంచ దేశాల పరిస్థితులు, సమస్యలను వివరించగలుగుతారు
- మూడవ ప్రపంచ దేశాలలో పేదరికానికి గల ప్రధాన కారణాలను గుర్తించగలుగుతారు.

BRAOU

### 22.1 పరిచయం

మూడవ ప్రపంచం అనే మాట ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆవిర్భవించింది. వలసవాద అంతం ఫలితంగా విమోచన చెందిన రాజ్యాలు మూడవ ప్రపంచ దేశాలౌతాయి. ఈ రాజ్యాలు ఎంతో కాలం వలస రాజ్యాధికారుల నిరంకుశాధికారానికి, దుష్పరిపాలనకు గురయ్యాయి. (వివరాలకు వలసవాదం భాగం చూడండి). ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని చాలా భూభాగాలను వలస రాజ్యాధికారులు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఇరవయ్యో శతాబ్దంలో ఈ ఖండాలలోని ప్రజలు స్వాతంత్ర్య విమోచనం కోసం ఎన్నో పోరాటాలు జరిపారు. ఈ దేశాలనే మూడవ ప్రపంచంగా పిలుస్తున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థగల దేశాలను మొదటి ప్రపంచంగాను, (ఉదాహరణకు అమెరికా, యూరోపియన్ దేశాలు), సామ్యవాద దేశాలను రెండవ ప్రపంచంగాను (ఉదా: రష్యా, యుగోస్లావియ) ఇవిగాక మిగిలిన దేశాలన్నింటిని మూడవ ప్రపంచ దేశాలుగా వ్యవహరిస్తారు.

అయితే వీటిని అభివృద్ధి చెందుతున్న దేశాలుగా, వెనుకబడిన దేశాలుగా, తక్కువ అభివృద్ధి చెందిన దేశాలుగా కొందరు వ్యవహరిస్తారు. మూడవ ప్రపంచ దేశాలు కొన్ని ఉమ్మడి లక్షణాలు కలిగి వున్నాయి. అభివృద్ధి చెందిన అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు మూడవ ప్రపంచ దేశాలకు చాలా భేదాలున్నాయి. అదేవిధంగా సోషలిస్టు దేశాలకు మూడవ ప్రపంచ దేశాలకు కూడా కొన్ని తేడాలున్నాయి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 1

(1) ప్రపంచంలోని కొన్ని దేశాలు మూడవ ప్రపంచ దేశాలుగా ఎందుకు పిలువబడుతున్నాయి?
జవాబు క్రింద ఇచ్చిన స్థలంలో వ్రాయండి.
మీ జవాబు సరియైనదో కాదో ఈ భాగం చివరన ఇచ్చిన జవాబుతో సరిపోల్చుకోండి.

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 22.2 మూడవ ప్రపంచం

ప్రపంచ బ్యాంక్ తన అభివృద్ధి నివేదికలో సుమారు 72 దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పేర్కొంది. ఈ నివేదికలో ప్రపంచంలో 800 మిలియన్ల ప్రజలు పేదరికంలో జీవిస్తున్నారని తెల్పింది. ఈ ప్రజలకు చాలినంత ఆహారం, వసతి, ఆరోగ్య, విద్యా సదుపాయాలు లేక జీవితపు అంచులలో మనుగడ సాగిస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలలో అభివృద్ధి లేకపోగా, కొంతమంది జీవన ప్రమాణస్థాయి క్షీణించింది. జీవన ప్రమాణస్థాయి పెంచి శీఘ్రంగా ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఎదురయ్యే సమస్యల గురించి ఈ నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సాంప్రదాయాలు, సాంఘిక కట్టుడులు ఈ దేశాల అభివృద్ధికి ఆటంకాలుగా ఈ నివేదిక పేర్కొంది. ఈ సమస్యల పై మిగతా ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతం అవడానికి ప్రపంచ బ్యాంక్ పరిశీలనలు ఎంతో తోడ్పడ్డాయి. ఇప్పుడు మనం ఒక్కొక్క ఖండంలోనున్న దేశాల స్థితిగతుల గురించి చర్చిద్దాం.

### 22.2.1 లాటిన్ అమెరికా

పదహారవ శతాబ్దాంతానికి లాటిన్ అమెరికా దేశాలు యూరప్ దేశాలకి (ముఖ్యంగా స్పెయిన్, పోర్చుగల్) వలసలయ్యాయి. 19వ శతాబ్దానికల్లా ఎన్నో పోరాటాలు జరిపి ఈ దేశాల ప్రజలకి విముక్తి లభించి స్వతంత్రమయ్యాయి. వీటి ఆర్థిక వ్యవస్థలో బహురూపకత వుంది. ఈ దేశాలలో శ్రామికశక్తి పూర్తిగా వినియోగింపబడేది కాదు. ఉత్పత్తి పద్ధతులలో కూడా చాలా పాత పద్ధతులను అవలంబించేవి. అయితే ఆసియా, ఆఫ్రికా ఖండాల దేశాలకు లాటిన్ అమెరికాలోని దేశాలకు కొంత భేదం ఉంది. ఈ భేదం లాటిన్ అమెరికా దేశాలు ముందు స్వాతంత్ర్యము కావచ్చు. ముఖ్యంగా ఆర్థికాభివృద్ధిలో, ఈ భేదం స్పష్టంగా కనిపిస్తుంది. లాటిన్ అమెరికా దేశాల ఆర్థిక వ్యవస్థలలో కొంతవరకు సామిప్యత చూస్తాం. పుత్పాదక శక్తిలో కూడా ఆఫ్రికా, ఆసియా దేశాలకంటె వాటి పరిస్థితి మెరుగుగావుంది.

ఉత్పత్తి సాధనాలపై అధిపత్యం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో వుంటుంది. ఏ వ్యవస్థలోనైతే లాభార్జనే ప్రైవేటు వ్యక్తుల ముఖ్యలక్ష్యంగా ఉంటుందో ఆ వ్యవస్థల్లో వనరులు సరిసమానంగా పంపిణీ అవక ఆర్థిక రంగంలో తీవ్ర అసమానతలు కనబడతాయి. 1929-30 సంవత్సరాలలో సంభవించిన ప్రపంచం ఆర్థికమాంద్యం వలన ఈ దేశాలలో అనేక మార్పులు జరిగాయి. ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలు ఛిన్నాభిన్నమయ్యాయి. ఈ సంక్షోభంనుంచి బయటపడటానికి ఎన్నో సంవత్సరాలు పట్టింది. 1977వ సంవత్సరానికి ఈ దేశాలు వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని క్రింది పట్టిక ద్వారా తెలుసుకుందాం.

BRAOU

**పట్టిక – 1**

**తలసరి ఆదాయం, పంపిణీల సూచిక**

**లాటిన్ అమెరికా : ఎన్నిక చేయబడిన దేశాలు**

| దేశం | తలసరి ఆదాయం 1977 (డాలర్లు) | కుటుంబ ఆదాయవాటా (1970 ఆధారంగా) అడుగునున్న 40 శాతం కుటుంబాలు | ఉన్నత కుటుంబాలు 20 శాతం | వయోజన విద్య శాతం 1975 | పుట్టినపుడు ఆశించదగిన ఆయుర్దాయం 1977 |
|---|---|---|---|---|---|
| బ్రెజిల్ | 1,360 | 7 | 67 | 76 | 62 |
| మెక్సికో | 1,120 | 10 | 54 | 76 | 65 |
| అర్జెంటినా | 1,730 | 14 | 50 | 93 | 71 |
| కొలంబియా | 720 | అలభ్యం | అలభ్యం | 81 | 62 |
| పెరూ | 840 | 7 | 61 | 72 | 56 |
| వెనిజ్వెలా | 2,260 | 10 | 54 | 82 | 66 |
| చిలీ | 1,160 | 13 | 51 | 88 | 67 |
| క్యూబా | 910 | అలభ్యం | అలభ్యం | 96 | 72 |

ఆధారం : ప్రపంచ అభివృద్ధి నివేదిక 1979, ప్రపంచ బ్యాంక్ ప్రచురణ.

పై పట్టికనుబట్టి కొన్ని దేశాల మధ్య ఆర్థిక అసమానతలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలుస్తుంది. అయితే అక్షరాస్యత, ఆయుర్దాయం (Life expectancy) ఈ రెండూ విషయాలలో లాటిన్ అమెరికా దేశాలు తృతీయ ప్రపంచంలోని మిగతా దేశాలతో పోలిస్తే చెప్పుకోతగ్గ ప్రగతిని సాధించాయి. ఇప్పుడు ఆఫ్రికాలోని దేశాల స్థితిగతులు తెలుసుకుందాం.

### 22.2.2. ఆఫ్రికా

ఈ ఖండంలో ఉష్ణమండలప్రాంత దేశాలు ద్వంద్వ ఆర్థిక లక్షణాలు కలిగిఉంటాయి. అంటే ఒక పక్క వెనుకబడిన గ్రామీణ రంగం, ఇంకోపక్క విదేశీ అంతక్షేత్రాలవలె ఆధునికరంగం ఉంటాయి. ఆసియా, లాటిన్ అమెరికా, అరబ్ దేశాలతో పోల్చిచూస్తే ఆఫ్రికా దేశాలలో పైనచెప్పిన ద్వంద్వ ఆర్థిక స్థితి కొట్టొచ్చినట్లు కనబడుతుంది. విదేశీ పెట్టుబడుల మీద ఆధారపడడం ఆఫ్రికాదేశాల ఆర్థిక వ్యవస్థల ఇంకొక లక్షణం. అతి తక్కువ ఆర్థిక పెరుగుదల రేటును బట్టి మనకు ఈ దేశాల బలహీన ఆర్థిక వ్యవస్థ లక్షణం తెలుస్తుంది. ఎక్కువమంది ప్రజలకు వ్యవసాయమే జీవనోపాధి కనుక వ్యవసాయోత్పత్తులలో 40% నుండి 90% వరకు వారి జీవనోపాధికే సరిపోయేది. అందువలన జాతీయ ఉత్పత్తిలో అధికభాగం మార్కెట్‌తో సంబంధం లేకుండా పోతుంది. ఇదేకాక దేశంలో ఉత్పత్తయిన వస్తువులలో 20 నుండి 60 శాతం వరకు ఎగుమతి చేయబడతాయి. దేశంలో అంతర్గతంగా కావలసిన వస్తువులు దిగుమతి చేసుకోబడతాయి. ఈ దేశాలలో వస్తువులకున్న గిరాకీకి, ఉత్పత్తి వ్యవస్థకీ మధ్య తీవ్ర అసమానతలు కనబడతాయి. ఆ విధంగా ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎగుమతి ఉన్ముఖమైన వుత్పత్తి విధానంతోను దేశంలోనున్న గిరాకీని తట్టుకోడానికి దిగుమతులతోను ఒక విచిత్ర లక్షణం కలిగివుంటాయి.

36 దేశాల స్థూల జాతీయ వుత్పత్తిలో వాటి పరిశ్రమ రంగాలయొక్క వాటాని పరిశీలిస్తే ఇంకో విషయం తెలుస్తుంది. పరిశ్రమ రంగాల వాటా ఆయా దేశాల స్థూల జాతీయ వుత్పత్తిలో 11 శాతం మాత్రమే. ఆఫ్రికా దేశాలలో పరిశ్రమరంగం ఎంత వెనుకబడివుందో దీనినిబట్టి తెలుస్తుంది. అయితే లాటిన్ అమెరికా, ఆసియా దేశాల స్థూలజాతీయ వుత్పత్తులతో వాటి తయారీ పరిశ్రమల వాటాశాతం చాలా తక్కువ. 1970 మొదలులో ఆఫ్రికాలో వారి పారిశ్రామికాభివృద్ధి మిగతా వర్ధమాన దేశాలకంటె వెనుక బడివుంది.

BRAOU

సంగ్రహంగా చెప్పాలంటే కనిష్ఠ విద్యాస్థాయి, నైపుణ్యంలేని మానవ వనరులు, లోపభూయిష్ఠమైన సాంకేతిక నిర్వహణ, పరిశోధనా అసమర్థతలు ఆఫ్రికా దేశాలు వెనుకబడినతనానికి కారణాలు. ఇతర వర్ధమాన దేశాలకంటే వీటి ఆర్థికాభివృద్ధి అతి తక్కువ స్థాయిలో వుందని చెప్పవచ్చు. ఈ దేశాలు వలస పాలన నుంచి వెనుకబడిన తనాన్ని వారసత్వంగా తెచ్చుకున్నాయి. కొంత పట్టణీకరణ సాధించినా, జనాభాకు వనరులకు సమతౌల్యం లేకపోవడం ఆఫ్రికా దేశాల ఇంకొక లక్షణం.

ఈ క్రింది పట్టికలో సహారాకు దక్షిణానవున్న ఆఫ్రికాదేశాల వివరాలు కొన్ని పొందుపరచబడ్డాయి

సహారా ఆఫ్రికా - కొన్ని అభివృద్ధి సూచికలు (అమెరికా డాలర్లలో)

| | తక్కువ ఆదాయపు వర్ధమాన దేశాలు | | మధ్య ఆదాయపు వర్ధమాన దేశాలు | |
|---|---|---|---|---|
| | ఆఫ్రికా | ఇతర | ఆఫ్రికా | ఇతర |
| వ్యక్తుల ఆదాయం (1976) | 145 | 155 | 390 | 990 |
| స్థూల జాతీయ ఉత్పత్తిలో వ్యవసాయవాటా 1976లో శాతం | 41 | 47 | 28 | 18 |
| పట్టణ ప్రాంత జనాభా, 1975 (శాతం) | 11 | 18 | 24 | 47 |
| ఎగుమతులలో యంత్ర ఉత్పత్తుల వాటా 1975 (శాతం) | 5 | 14 | 5 | 24 |
| ఆశించదగిన ఆయుస్సు, 1975 | 41 | 45 | 44 | 61 |
| మొత్తం జనన రేటు, 1975 | 6.3 | 6.2 | 6.5 | 5.8 |
| ప్రాథమిక పాఠశాలకు హాజరవుతున్న పిల్లల శాతం (1975) | 53 | 51 | 79 | 103 |
| వయోజన విద్య రేటు, 1974 | 23 | 22 | 15 | 72 |

ఆధారం : ప్రపంచ అభివృద్ధి సూచికలు, ప్రపంచ అభివృద్ధి నివేదిక, 1978 ప్రపంచ బ్యాంక్.

ఇప్పుడు ఆసియా ఖండంలో ప్రజల స్థితిగతుల గురించి తెలుసుకుందాం.

## 22.2.3. ఆసియా

ఇప్పటి వరకు జరిగిన అధ్యయనాలలో ఆసియా ఖండం కూడా పేదరికం, నిరుద్యోగం, వనరులు పూర్తిగా వినియోగించుకోలేక పోవడం మొదలైన సమస్యలతో సతమతమవుతుందని ప్రపంచ బ్యాంక్ తన నివేదికలో పేర్కొంది. మొత్తం 100 కోట్ల ప్రజలలో సుమారుగా సగంమంది దుర్భర దారిద్ర్యంలో మనుగడ సాగిస్తున్నారని పేర్కొంది. మూడింట రెండువంతుల బీద ప్రజలు భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో నివసిస్తున్నారు. ఈ దేశాల ప్రజలకు వ్యవసాయమే ప్రాథమికోపాధి కల్పిస్తుంది.

వ్యవసాయ రంగంమీద ఈ దేశాలు ఎంతగా ఆధారపడి ఉన్నాయో ఈ క్రింది పట్టిక ద్వారా తెలుస్తుంది.

| దేశాలు | గ్రామప్రాంతాలలో నివసించేవారి శాతం (1975) | జాతీయోత్పత్తిలో వ్యవసాయోత్పత్తి శాతం (1976) |
|---|---|---|
| బంగ్లాదేశ్ | 91 | 59 |
| బర్మా | 78 | 47 |
| భారతదేశం | 78 | 47 |
| ఇండోనేషియా | 81 | 29 |
| పాకిస్తాన్ | 73 | 32 |
| వియత్నాం | 83 | అలభ్యం |

ఆధారం : ప్రపంచ అభివృద్ధి నివేదిక, ప్రపంచ బ్యాంక్, 1978.

BRAOU

ఈ దేశాలలో గత రెండు దశాబ్దాలుగా త్వరితంగా అభివృద్ధి జరగటంలేదు. పారిశ్రామిక పెరుగుదల రేటు కూడా ఆశాజనకంగా లేదు. దీని వల్ల వుద్యోగావకాశాలు పరిమితంగానే వున్నాయి. నిరుద్యోగం ప్రబలంగా వుండడంవల్ల ఆదాయాలలో పెరుగుదల లేదు. జనాభా పెరుగుదల సమస్యలను మరింత జటిలం చేస్తోంది.

### మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

(1) మూడవ ప్రపంచ దేశాల సామాన్య లక్షణాలు ఎట్టివో వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 22.3 మూడవ ప్రపంచ దేశాల పేదరికానికి కారణాలేమిటి?

ఇప్పటివరకు చర్చించిన దాని ప్రకారం మూడవ ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు, అతితక్కువ ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారణం పేదరికం, నిరుద్యోగం, ప్రాంతీయ అసమానతలు, ఆదాయ అసమానతలు, వనరులు పూర్తిగా వినియోగించుకోలేక పోవడం మొదలైనవి. వెనుకబాటు తనానికి కారణాలు తెలుసుకుంటే యీ దేశాలు సమిష్టిగా తమ సమస్యలను యెదుర్కొనవచ్చు. ఆ కారణాలలో ముఖ్యమైనవి ఏవనగా:

## (i) వలసవాదం, సామ్రాజ్యవాదం

ముందు చెప్పినట్లు ఈ దేశాలు వలస వాదం వల్ల చాలా కాలం ఇబ్బందులకు గురి అయ్యాయి. వలస రాజ్యాలు ఈ దేశాలలో ఆర్థికాభివృద్ధికి గట్టి చర్యలు తీసుకోకుండా వీరి సంపదలను దోచుకున్నారు. అంతేకాకుండా ఈ దేశాలలో దోచిన సంపదలతో తమ ఆర్థిక వ్యవస్థలను పటిష్ట పరచుకున్నారు. అయితే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత దోపిడీ కాబడిన దేశాలు ఒక్కొక్కటి స్వతంత్ర్యం అవుతూవచ్చి సత్వరం తమ దేశాభివృద్ధికి చర్యలు తీసుకోదలచాయి. కాని ఆర్థికాభివృద్ధి అంత త్వరగా తీసుకురావడం కష్టమేకదా. గత 30, 40 సంవత్సరాలుగా కొన్ని దేశాల అనుభవం ఈ విషయంలో ఆశాజనకంగా లేదు. ముఖ్యంగా దీనికి కారణం పేదరికం, తక్కువ అభివృద్ధి రేటు, ఇవికాక వేరే ఎన్నో కారణాలు వున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆధిపత్యం కోసం యుద్ధాలలో ఈ దేశాలను పావులుగా వాడుకుంటున్నాయి. ఈ దేశాలలో దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కాలేదు. వాణిజ్య షరతులు వీరికెప్పుడూ అనుకూలంగా లేవు. బహుళ జాతీయ కార్పొరేషన్ల సముదాయాలు ఈదేశాల అభివృద్ధికి నిరోధకాలవుతున్నాయి. వలస వాదం కొత్త పద్ధతుల ద్వారా అమలు చేయబడుతుంది. ఈ కొత్త వలస వాదం, సామ్రాజ్య వాదం ఈ దేశాల అభివృద్ధికి ఆటంకాలుగా వున్నాయి.

## (ii) సాంప్రదాయక సాంఘిక వ్యవస్థ

వలస రాజ్యాధి నేతలు ఈ దేశాల సాంఘిక వ్యవస్థలను ఆధునీకరించకుండా వుంచి పరిపాలించారు. ఆరోపిత విలువలు (Ascriptive Values), ఆదిమ విధేయతలు(Primodial Loyalties), వెనుకచూపు ఈ దేశాల సాంఘిక వ్యవస్థల లక్షణాలు. ఇటువంటి లక్షణాలు అభివృద్ధి నిరోధకాలు. స్వాతంత్ర్యం పొందిన తరువాత వచ్చిన రాజకీయ వ్యవస్థ కూడా వాటిని నిర్మూలించడానికి కృషి చేయలేదు. ఇంకా చెప్పాలంటే ఈ లక్షణాలను పూర్వ సంప్రదాయం పేరిట పదిల పరచటానికి ప్రయత్నాలు చేశారు.

## (iii) రాజకీయ వ్యవస్థలు

BRAOU

అభివృద్ధి చెందిన దేశాలను అనుకరించి ఈ దేశాలు తమ రాజకీయ వ్యవస్థలను స్థాపించాయి. అయితే ఆ రాజకీయ వ్యవస్థలు ఇక్కడ స్థాపించడంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను ముందుగా ఊహించినట్లు కనబడదు. దీనితో కొందరు స్వప్రయోజనపరులు పరిస్థితులను తమకు అనుకూలంగా మరల్చుకొని దోపిడీ జరుపుతున్నారు. పేద ప్రజల ఆశలు కూడా పెరుగుతున్నాయి. వారిలో చైతన్యం వస్తోంది. విదేశాల నుండి దిగుమతి చేసుకోబడ్డ రాజకీయ సంస్థలు ఇక్కడ గట్టి పునాదులేర్పరచుకోలేక పోయాయి. రాజకీయ అస్థిరత్వం తృతీయ ప్రపంచ దేశాలలో ప్రబలంగా వుంది. పెరుగుతున్న ప్రజల వాంఛనలనుతీర్చే రాజకీయ సంస్థల ఆవిర్భావం ఇంకా జరగాల్సి వుంది. ప్రజలు వివిధ సంస్థలలో పాల్గొనే పద్ధతి ఇంకా అలవడలేదు. సమాజం సంఘటితంగానే వుంది. ఈ దేశాల రాజకీయ సంస్థల స్వభావం వాటి సమాజాలని విడతీయలేని సంక్షోభంలో పడవేశాయి.

## (iv) అభివృద్ధి వ్యూహాలలో లోపాలు

రాజకీయ సంస్థల వల అభివృద్ధి చెందడానికి, పేదరికం, నిరుద్యోగం, అసమానతల వంటి సమస్యల పరిష్కారానికై అవలంబించిన వ్యూహాలు, పద్ధతులు కూడా పై దేశాలనుండి దిగుమతి చేసుకోబడినవే. అందువల్ల ఎన్నో అభివృద్ధి పథకాల వల్ల వ్యతిరేక ఫలితాలు కలుగుతున్నాయి. పాశ్చాత్య నిపుణులు కూడా వారి అభివృద్ధి నమూనాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు పనికిరావని అభిప్రాయాలు వ్యక్త పరుస్తున్నారు.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

(1) అభివృద్ధి చెందుతున్న దేశాల వెనుకబాటు తనానికి, పేదరికానికి గల కారణాలను పేర్కొనండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 22.4. సారాంశం

మూడవ ప్రపంచ దేశాల ప్రజలు ఎన్నో వుమ్మడి సమస్యలను ఎదుర్కొంటున్నారు. రాజకీయ, సాంఘిక రంగాలలో ఈ దేశాలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. పనరుల గురించిగాని మరే ఇతర సలహా సంప్రదింపులకు కాని వారు అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడడంకంటే వీరిలో వీరు సహకారం చేసుకొన్నట్లయితే ఎంతో మేలు జరుగుతుంది. దీనివలన సామ్రాజ్యవాదులకు వీరిపై ఆధిపత్యం చెలాయించడానికి వీలుకలుగదు.

ఈ దేశాలలో పేదరికం అల్లకల్లోలాలు కలిగించే స్థితికి చేరుకుంది. నేడు జరుగుతున్న పోరాటాలు, వుద్యమాలు ప్రజలలో పెరుగుతున్న అశాంతికి సూచికలు. తృతీయ ప్రపంచ దేశాలలో సంభవించే పరిస్థితులు భావి ప్రపంచ చరిత్రను రూపుదిద్దుతాయి.

## 22.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

**అభ్యాసం 1**

(1) వలస ఆధిపత్యం నుండి విముక్తిపొంది, దాదాపు ఒకే రకమైన లక్షణాలు కలిగియున్న, తక్కువగా అభివృద్ధి చెందిన దేశాలను మూడవ ప్రపంచ దేశాలని పిలవబడుతున్నాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని అధిక శాతం దేశాలు మూడవ ప్రపంచ దేశాలు అని పిలుస్తున్నారు.

**అభ్యాసం 2**

(1) మూడవ ప్రపంచ దేశాల సామాన్యలక్షణాలు ఏవనగా:
- (అ) తక్కువ జీవన ప్రమాణం
- (ఆ) తక్కువ స్థాయి తలసరి ఆదాయం
- (ఇ) తక్కువ స్థాయి అక్షరాస్యత
- (ఈ) నిరపేక్షమైన పేదరికం
- (ఉ) వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ
- (ఊ) తక్కువ వృద్ధి రేటు
- (ఋ) సామాజిక, ఆర్థిక అసమానతలు
- (ౠ) అధిక జనాభా

BRAOU

**అభ్యాసం 3**

(1) మూడవ ప్రపంచ దేశాలలో పేదరికానికి గల ప్రధాన కారణాలు:
- (అ) వలసవాదం, సామ్రాజ్యవాదం,
- (ఆ) సాంప్రదాయ సామాజిక వ్యవస్థ
- (ఇ) అరువుతెచ్చుకున్న రాజకీయ సంస్థలు
- (ఈ) దేశకాల పరిస్థితులకు అనుకూలంకాని అభివృద్ధి వ్యూహాలు.

## 22.6. మాదిరి పరీక్ష ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. ఆసియా, లాటిన్ అమెరికాల పరిస్థితులను, సమస్యలను గూర్చి చర్చించండి.
2. మూడవ ప్రపంచ దేశాల వెనుక బాటుతనానికి గల కారణాలను పేర్కొనండి.
3. మొదటి, రెండు, మూడవ ప్రపంచాల మధ్యగల భేదాన్ని వివరించండి.
4. మూడవ ప్రపంచ దేశాలలోని సామాజిక నిర్మాణం ఆయాదేశాల ప్రగతికి ఎలా అవరోధాన్ని కలుగజేస్తుంది
5. మూడవ ప్రపంచ దేశాల సమస్యలను పరిష్కరించుటకు నీవిచ్చే సలహాలు ఏమిటి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో లఘు వ్యాఖ్యలు వ్రాయండి.**

1. మూడవ ప్రపంచ దేశాలలోని రాజకీయ వ్యవస్థలు.
2. మూడవ ప్రపంచదేశాల ఆర్థిక సమస్యలు.
3. మూడవ ప్రపంచ ప్రజలంటే ఎవరు?
4. సాంప్రదాయ సామాజిక నిర్మాణం అభివృద్ధికి ఎలా ప్రతిబంధకము.

— ఆచార్య బి. [illegible]గోపాల్

# భాగం – 23 : చైనా విప్లవం

## విషయక్రమం

23.0 ఉద్దేశాలు
23.1 పరిచయం
23.2 మూడు మహా పర్వతాలు
23.3 విప్లవానికి దారితీసిన సంఘటనలు
  23.3.1 తైపింగ్ తిరుగుబాటు
  23.3.2 బాక్సర్ విప్లవం
  23.3.3 1911 విప్లవం
  23.3.4 కొమింతాంగ్ పార్టీ స్థాపన
  23.3.5 దీర్ఘ యాత్ర
  23.3.6 యానాన్ దశ
  23.3.7 విప్లవం విజయవంతమగుట
23.4. చైనా విప్లవ గుణపాఠాలు
23.5 సారాంశం
23.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - మాదిరి జవాబులు
23.7 మాదిరి పరీక్ష ప్రశ్నలు

BRAOU

## 23.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- చైనా విప్లవం ప్రధాన లక్షణాలను గుర్తించి, దాని ప్రాధాన్యతను వివరించగలుగుతారు.
- విప్లవకాలానికి ముందు చైనాలో నెలకొనియున్న పరిస్థితులను అంచనా వేయగలుగుతారు.
- చైనా విప్లవానికి దారితీసిన సంఘటనలు వివరించగలుగుతారు.

## 23.1 పరిచయం

ఫ్రెంచి, బొల్షివిక్కు విప్లవాలవలె చైనా విప్లవానికి కూడా చరిత్రలో గణనీయమైన ప్రాధాన్యం వుంది. యధార్థంలో చైనా విప్లవం ప్రపంచ శక్తి సమతౌల్యంలో మార్పు కలుగజేసింది. పూర్వపు వలస సమాజాల ప్రజలలో నూతన చైతన్యాన్ని కలుగజేసింది. చైనాపై దురాక్రమణ జరిపిన జపాను సైన్యాలను ఎదుర్కొంటున్న చైనా విమోచనా సైన్యానికి, చైనా కమ్యూనిస్టు పార్టీకి సహాయపడేందుకు 1930ల చివరి రోజుల్లో భారతీయులు డా.కోట్నిస్ నాయకత్వంలో వైద్య దళాన్ని పంపిన సంగతి మనం జ్ఞాపకం చేసుకోవలసివుంది. 1949కు పూర్వం, తరువాత 1949లో చైనా విప్లవం ద్వారా పూర్తి విమోచన సాధించినప్పుడు కూడా భారతీయులు ఆసక్తిని కనబర్చారు. చైనా విప్లవం భారతీయుల్లో గొప్ప చైతన్యాన్ని కలుగజేసింది.

చైనా విప్లవం అనేకమైన ప్రధాన స్వభావాలను సంతరించుకొంది. చైనా విప్లవం వలస వాదానికి వ్యతిరేకంగా జరిగిన మొట్టమొదటి ప్రముఖ విమోచనోద్యమం. అది సామ్రాజ్యవాదం, వలసవాదం, ఫ్యూడలిజంలకు వ్యతిరేకంగా రైతాంగం తలపడి విజయం పొందిన విప్లవం. ప్రాచ్య ప్రపంచంలో సంభవించిన ఈ విప్లవంవల్ల పూర్వపు వలస సమాజాలు, అనగా ప్రాచ్య రాజ్యాలు ప్రపంచంలో బలవత్తరమైన నూతన శక్తిగా ఆవిర్భవించినాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 1

(1) ఈ క్రింది వాటిలో చైనా విప్లవంలో పాల్గొన్న వారు ఏరంగానికి చెందిన వారో సూచించండి
   (అ) పారిశ్రామిక కార్మికులు
   (ఆ) వ్యవసాయదారులు (రైతులు)
   (ఇ) మేధావులు

## 23.2 మూడు మహా పర్వతాలు

చైనాలో విప్లవం ఎలా సంభవించింది? విప్లవంవల్ల చైనా ప్రజలు ఏమి సాధించారు? అందువల్ల ఏ విధమైన ప్రభావాలు కలిగాయన్న విషయాన్ని మనం పూర్తిగా అవగాహన చేసుకోవల్సివుంది. చైనా విప్లవం గురించి చెప్పాలంటే, చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు ఏ ఏ భావాలను ఏ విధంగా అందించిందో అవగాహన చేసుకోవాలి. చైనా ప్రజలు మూడు పర్వతాలలో పుట్టారని, ఆ బరువుని చైనా ప్రజలు మోయలేకుండా వున్నారని చైనా కమ్యూనిస్టు పార్టీ వివరిస్తుండేది. 1949 అక్టోబరు ఒకటవ తేదీన చైనా ప్రజారిపబ్లిక్ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ మావో, చైనా ప్రజలు తమ తలమీద వున్న మూడు పర్వతాల బరువును వదలించివేసి స్వతంత్రులయ్యారన్నాడు. అయితే ఈ మూడు మహా పర్వతాలు ఏమిటి అన్న విషయం మనం తెలుసుకోవాల్సి వున్నది. ఆ మూడు; (1) సామ్రాజ్యవాదం (2) ప్యూడలిజం (3) దళారీ పెట్టుబడిదారీ వ్యవస్థ. యధార్థంలో చైనా ఒకే ఒక్క సామ్రాజ్యవాద దేశం ఆధీనంలో లేదు. అనేక సామ్రాజ్యవాద దేశాలు చైనాపై పెత్తనం చేశాయి. 1838, 1839 సంవత్సరాల నాటి నల్లమందు యుద్ధకాలం నుండి సామ్రాజ్యవాదులు చైనాను లొంగదీసుకొన్నారు. అప్పటినుండి ఒక్క ఇంగ్లీషువారేగాక, ఫ్రాన్సు, ఇటలీ, జర్మనీ, జపాన్ దేశాలు కూడా చైనాపై వలస దోపిడీని నిరాటంకంగా కొనసాగించాయి. అసమాన ఒప్పందాల ద్వారా చైనా తనకుగల ఆర్థిక రాజకీయ హక్కులను సామ్రాజ్యవాద దేశాలకు ధారాదత్తం చేయవలసి వచ్చింది. సామ్రాజ్యవాద దేశాలు కాంటన్, షాంఘై రేవు పట్టణాలలో చాలా ప్రాదేశిక సౌకర్యాలను పొందాయి. ఈ ప్రాంతాలలో సామ్రాజ్యవాద దేశాలకు చిట్టచివరి కోటలు వుండేవి. ఇటువంటి విధమైన స్థితి చాలా కాలంవరకు కొనసాగింది. సామ్రాజ్యవాద దేశాలు వలస ప్రజలను దోపిడీ చేయడానికి అనుసరించిన పద్ధతులను వుదాహరణగా నల్లమందు యుద్ధాలను పేర్కొనవచ్చును. వాణిజ్య ప్రయోజనాల నిమిత్తం చైనాను లొంగదీసుకోడానికి ప్రయత్నించిన మొట్ట మొదటి రాజ్యం బ్రిటన్. బ్రిటిష్‌వారు చైనాను పెద్ద మార్కెట్టుగా భావించారు. 19వ శతబ్ది ఆరంభంలో చైనా ఇంగ్లండుకు సిల్కు, టీ, పింగాణీ, నూలు వస్త్రాలు యితర పారిశ్రామిక సరుకులు ఎగుమతి చేస్తుండేది. చైనాలోని ఫ్యూడల్ భూస్వాములు బ్రిటిష్ వస్తువుల కొనుగోలు విషయంలో ఆసక్తి చూపలేదు. ఈ విధమైన వ్యాపారంలో బ్రిటన్‌కు లాభం లేకపోయింది. పూర్వం చైనాలో నల్లమందును పండించేవారు. కాని 1729లో చైనాను పాలించిన చివరి రాజవంశానికి చెందిన మంచూ చక్రవర్తులు నల్లమందు అమ్మకాన్ని, వాడకాన్ని నిషేధించారు. ఇప్పుడు బ్రిటిష్‌వారు స్వలాభాలకోరకు మళ్ళీ నల్లమందును చైనాలో ప్రవేశపెట్టారు. అనతికాలంలోనే దేశంలోని చాలమంది నల్లమందు వ్యసనానికి బానిసలైపోయారు. వస్తువుల ఎగుమతివల్ల చైనాకు లభించిన ధనం నల్లమందు దిగుమతికి సరిపోని స్థితికి నల్లమందు వ్యాపారం చేరుకుంది. అమెరికా, బ్రిటిష్ వర్తకులు నల్లమందు వ్యాపారం చేయటంద్వారా కుబేరులు కాగల్గారు. 1830ల చివరి రోజుల్లో నల్లమందు వ్యాపారానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోడానికి చైనా ప్రభుత్వం సిద్ధమైంది. వ్యాపార ప్రయోజనాల పరిరక్షణ నిమిత్తం బ్రిటన్ చైనాపై యుద్ధం ప్రకటించింది. ఆ యుద్ధలో చైనా ఓడింపబడి అవమానాలపాలు చేయబడ్డది. అవమానకరమైన ఒప్పందంపై చైనా సంతకంచేయాల్సి వచ్చింది. బ్రిటిష్‌వారు చేసిన యుద్ధానికి నష్టపరిహారంగా చైనా చాలా పెద్ద మొత్తం చెల్లించడమేగాక హాంకాంగ్ రేవు పట్టణాన్ని బ్రిటన్‌కు యిచ్చివేయాల్సి వచ్చింది.

చైనీయుల నెత్తిపైనున్న రెండవ మహాపర్వతం ఫ్యూడలిజం. చైనాలో భూకామందులు, భూస్వాములు పరిపాలన వ్యవస్థలో భాగస్వాములు కూడా. వారు వుద్యోగి బృందంలో సభ్యులుగా దేశ పరిపాలనయందు పాల్గొనేవారు. ఇరవైయవ శతాబ్దంలో కూడా చైనా భూస్వామ్య, వుద్యోగిస్వామ్యం దేశం అధికార భవనపు పై అంతస్థులో స్థానిక అధికారులతో కొలువబడే చక్రవర్తి ఉండేవాడు. స్థానిక అధికారులు పీడితప్రజానీకం నుంచి ధాన్యరూపంలో పన్నులు వసూలుచేసేవారు. అధికార భవనపు అట్టడుగు అంతస్థులో రైతులు వుండేవారు. రైతులను భూస్వాములు, అధికారులు ఇద్దరూ పీడించేవారు. అందువల్లనే, చైనాలో యూరోపియన్ అర్థంలోని ఫ్యూడలిజంగాక అర్థభూస్వామ్య వ్యవస్థ అవరించి వుండేది. 19వ శతాబ్దంలో చైనాలో అనేక క్షామాలు

BRAOU

సంభవించాయి. 20వ శతాబ్దంలో కూడా 1920లలోను, 1930ల ఆరంభంలోను చైనాలో సంభవించిన క్షామాలను గురించి నానాజాతి సమితి కమిషన్ ఒక పెద్ద నివేదికను సమర్పించింది. ఇవేగాక చైనీయులపై మూడవ మహాపర్వతం కూడా వున్నది. అదే దళారి పెట్టుబడిదారీ వ్యవస్థ - అనగా విదేశ సామ్రాజ్యవాదులు ఏజెంట్లుగా వ్యవహరించే వర్తకులు, పెట్టుబడిదార్ల వ్యవస్థ. వాళ్ళు వర్తక రూపంలో విదేశీయులతో సహకరించేవాళ్ళు. అందువల్లనే చైనాలో జాతీయ పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి జరగలేదు. ఈ విదేశీయులతో ఇలా సహకరించే వాళ్ళను దళారీ పెట్టుబడిదార్లు అంటారు. అనాటి చైనా సామ్రాజ్యవాదం, ఫ్యూడలిజం, దళారీ పెట్టుబడిదారీ వ్యవస్థలచే పీడింపబడుతూ వుండేది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

(1) చైనా పేదరికానికి దోహదంచేసిన మూడు మహా పర్వతాలు ఏమిటో పేర్కొనండి

(అ) ..............................................

(ఆ) ..............................................

(ఇ) ..............................................

## 23.3 విప్లవానికి దారితీసిన సంఘటనలు

సామ్రాజ్యవాదానికి, జాతీయవాదానికీ మధ్య ఫ్యూడలిజంకూ చైనా ప్రజలకు మధ్య, దళారీ బూర్జువాలకూ జాతీయ శక్తులకూ మధ్య వైరుధ్యాలు ఏర్పడటం వల్ల వివిధ శక్తులు వుద్భవించి, చివరకు చైనాలో విప్లవానికి దోహదపడ్డాయి. చైనాలో విప్లవం క్రమంగా ఒక దశనుండి మరొక దశకు సుదీర్ఘ ప్రయాణం సాగించింది.

BRAOU

### 23.3.1 తైపింగ్ తిరుగుబాటు

యధార్థంలో 1850 సంవత్సరంలో జరిగిన తిరుగుబాటును మొదటి ప్రజా తిరుగుబాటుగా భావించవచ్చు. రైతులు, వివిధ వృత్తులవారు దక్షిణ చైనాలో ఎదురు తిరిగి ఆయుధాలు చేబూని సొంత ప్రభుత్వాన్ని ఏర్పరచుకొన్నారు. ఈ తిరుగుబాటునే తైపింగ్ తిరుగుబాటుగా వ్యవహరిస్తున్నారు. తైపింగ్ విప్లవకారులు మంచూ చక్రవర్తుల పన్నుల విధానాన్ని రద్దుపరచారు. ఆనాటి భూమి వ్యవస్థను, రాజకీయ అధికారాన్ని రద్దుచేసి పదమూడు సంవత్సరాలపాటు అధికారం నిర్వహించారు. కాని తైపింగ్ విప్లవానికి ప్రజామోదం పొందిన ప్రగతిశీలమైన సిద్ధాంతమేదీ లేకపోయింది. 1860లలో తైపింగ్ విప్లవం సులభంగా అణచివేయబడింది. దేశంలో నెలకొన్న ప్రజా వ్యతిరేకతను అదనుగా తీసికొని సామ్రాజ్యవాద శక్తులు చైనాలో మరింతగా తమ కార్యకలాపాలను వృద్ధిచేశారు. చైనాను ఎన్నడూ ఎవ్వరూ జయించలేకపోయినా, 19వ శతాబ్దం అంతానికి అది సామ్రాజ్యవాద దేశాల అర్ధవలస ప్రాంతంగా మారిపోయింది. ఒప్పందపు రేవు పట్టణాలు, కస్టమ్స్ సుంకాలు, పోస్టలు వ్యవస్థ, నౌకాయానం, రైళ్ళు, టెలిగ్రాఫ్ వ్యవస్థలపై విదేశీయులు పెత్తనం చేస్తుండేవారు. విదేశీయులపై చైనా ప్రభుత్వపు న్యాయస్థానాలకు ఎట్టి అధికారం లేకుండేది. దేశంలోని నదులలో విదేశీ యుద్ధపడవలు గస్తీ తిరుగుతుండేవి. బ్యాంకులు, యుద్ధఅపరాధ సుంకాలు, అప్పులద్వారా విదేశీ శక్తులు చైనాపై పెత్తనం సాగిస్తుండేవారు.

### 23.3.2 బాక్సర్ విప్లవం

1895 తరువాత చైనాలో లభ్యమవుతున్న చౌకశ్రామిక శక్తిని, ముడిపదార్థలను వినియోగించుకొని పరిశ్రమలు స్థాపించటం ద్వారా విదేశీయులు చైనాను "ప్రభావ ప్రాంతాలు" గా విభజించుకున్నారు. పరిస్థితులు బాగా విషమించినందున 1900 సంవత్సరంలో చైనాలో మరో పెద్ద తిరుగుబాటు చెలరేగింది. సామ్రాజ్యవాద వ్యతిరేకతతో బాక్సర్ విప్లవం ప్రారంభమైంది. ఉత్తర చైనాలో ముఖ్యంగా పెకింగ్ నగరం పరిసరాల ప్రజలు గుంపులుగా చేరి విదేశీ వస్తువులను సేకరించి తగుల బెట్టారు. 'బాక్సరులు' చైనానుండి విదేశీయులు వైదొలగి వెళ్ళిపోవాలన్న నినాదం చేపట్టారు. బాక్సర్లంటే రైతాంగ రహస్య విప్లవ సంస్థవారు. విదేశీయులపట్ల ముఖ్యంగా క్రైస్తవ మిషనరీలపట్ల తీవ్ర విరోధ భావన్ని ప్రదర్శించారు. కాని దేశంలోని విదేశీ శక్తులన్నీ ఏకమై ఆ తిరుగుబాటును

అణచివేశాయి. తరువాత కాలంలో మావో ఈ విప్లవాన్ని గురించి మాట్లాడుతూ యిలా అన్నారు. "చైనాలో అంతపెద్ద ఎత్తున సాగిన రైతుల తిరుగుబాటు, రైతుల యుద్ధానికి ప్రపంచ చరిత్రలో మరెక్కడా సామ్యంలేదు." ఈ రైతాంగ తిరుగుబాటు యుద్ధాలే చైనా చారిత్రక పరిణామానికి యథార్థ చోదక శక్తులు. కాని రైతాంగ విప్లవాలు విజయం పొందలేదు. విప్లవం జరుగుతున్న ప్రతిసారి, ఆ తరువాత భూస్వాములు, ఉన్నతవర్గాలు రాజవంశ మార్పిడికి మాత్రమే రైతులను వుపయోగించుకొన్నారు.

## 23.3.3 1911 విప్లవం

1911వ సంవత్సరంలో చైనాలో మరో పెద్ద విప్లవం చెలరేగింది. దేశంలోని సైన్యం, ప్రజలు, లౌకికశక్తులు మంచూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమైక్యమై మంచూ వంశీకుల పాలనకు స్వస్తి పలికారు. దీనినే '1911 సంవత్సరపు విప్లవంగా' పిలుస్తున్నారు. యథార్థంలో యిది సామాజిక విప్లవం కాదు. రాజకీయ రూపంలో మాత్రమే మార్పులు సంభవించాయి. అయినప్పటికి 1911 విప్లవం చైనా చరిత్రలో ప్రముఖమైన ఘట్టం.

## 23.3.4 కొమింటాంగ్ పార్టీ స్థాపన

1911 విప్లవం వల్ల దేశంలో అనేక శక్తులు ఆవిర్భవించాయి. అలాంటి శక్తులలో జాతీయతావాదం ప్రముఖమైనది. ఈ భావం చైనాలో మొట్ట మొదటి రాజకీయ పార్టీగా ఆవిర్భవించిన కొమింటాంగ్ పార్టీ స్థాపనకు దారితీసింది. 1912లో డాక్టర్ సన్‌యట్‌సెన్ నాయకత్వంలో ఈపార్టీ స్థాపించబడింది. 'కొమింటాంగ్' అనగా జాతీయ ప్రజల పార్టీయని అర్థం. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత వర్సైల్స్ ఒడంబడిక ద్వారా జర్మనీకి చైనాలో గల హక్కులను జపాన్‌కు మార్పిడి చేసినప్పుడు దేశంలో తీవ్ర వ్యతిరేకత ప్రదర్శితమైంది. ఇందులో భాగంగా పెకింగ్ నగరంలో 1919 మే 4వ తేదిన బ్రహ్మాండమైన విద్యార్థి ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనవల్ల దేశ ప్రజల్లో చైతన్యం పెల్లుబికింది. దీనినే మే 4 వుద్యమమని పిలవటం పరిపాటి అయింది. దీనిలో విద్యార్థులతో పాటు ఇతర నగరాలలో కార్మికులు కూడా చేరారు. మే నాలుగు వుద్యమంలో సామ్రాజ్యవాద వ్యతిరేకతతో పాటుగా సాంస్కృతిక పునరుజ్జీవన భావాలు కూడా ప్రదర్శితమయ్యాయి.

BRAOU

1921వ సంవత్సరంలో వివిధ మార్క్సిస్టు వర్గాలు సమైక్యం కావడంతో చైనా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది. ఇది గొప్ప చారిత్రక సంఘటన. ఈ సంఘటన చైనాలో జరిగిన అనేక మార్పులకు మూలకారణమైంది. ఈ కాలంలో కొమింటాంగ్ పార్టీ చైనా కమ్యూనిస్టు పార్టీలు చైనాను సమైక్యపరచటమే ప్రధానధ్యేయంగా పెట్టుకొన్నాయి. అందువల్లనే 1924వ సంవత్సరంలో సన్‌యట్‌సెన్ నాయకత్వంలో రెండు పార్టీలు కలిసి ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఈ ఐక్య సంఘటన ప్రభుత్వం చైనాను సమైక్యపరచుటకు అనేక చర్యలను ప్రారంభించింది. చాలా వరకు ఆ చర్యలు సత్ఫలితాలను యిచ్చాయి. కాని 1925వ సంవత్సరంలో సన్‌యట్‌సెన్ ఆకస్మాత్తుగా మరణించటంవల్ల రాజకీయ రంగంలో కొంత శూన్యం ఏర్పడింది. సన్‌యట్‌సెన్ తరువాత నాయకత్వం చేపట్టిన చాంగ్‌కైషేక్ తన అధికారాన్ని దృఢపరచుకోవటానికి మాత్రమే ఎక్కువ ప్రయత్నాలు చేశాడు. సమైక్యత కొరకు చేసిన కృషికంటే ఎక్కువగా కమ్యూనిస్టుల ప్రభావాన్ని అరికట్టుటకు ప్రయత్నాలు చేశాడు. ఫలితంగా 1927 సంవత్సరంలో కొమింటాంగ్-కమ్యూనిస్టు పార్టీలమధ్య పెద్ద ఘర్షణ ఉత్పన్నమైంది. చాంగ్‌కైషేక్ ప్రభుత్వం కమ్యూనిస్టుల నిర్మూలనకు వుత్తరువులు జారిచేసింది. చాలా మంది కమ్యూనిస్టు నాయకులు వధింపబడ్డారు. మరికొంతమంది నాయకులు హునాన్‌గాన్సి సరిహద్దులలోని పర్వతాలకు వెళ్ళారు. దీనితో చైనా విప్లవంలో నూతనదశ ఆరంభమయ్యింది.

## 23.3.5 దీర్ఘ యాత్ర

యునైటెడ్ ఫ్రంట్‌లో చేరిన చైనా కమ్యూనిస్టు పార్టీకి, స్టాలిన్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మార్గదర్శకత్వం వహిస్తుండేది. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ చైనా కమ్యూనిస్టు పార్టీని చైనాలోని నగరాలలోని శ్రామికుల సోవియట్లను ఏర్పాటుచేసి జాతీయ విప్లవం ప్రారంభించాల్సిందిగా కోరింది. కాని మావో, అతని నాయకత్వంలోని వర్గం, రైతాంగాన్ని వ్యవస్థీకరించటం ద్వారా మాత్రమే విప్లవోద్యమంలో కొంత ప్రగతి సాధించగలమని భావించారు. 1927వ సంవత్సరం చైనా విప్లవంలో నూతన దశకు సంకేతంగా నిలుస్తున్నది. ఈ దశలోనే చైనా కమ్యూనిస్టు పార్టీ అనేకమైన తీవ్రవాద సంస్కరణలను ప్రవేశపెట్టింది. సంపన్న రైతుల, భూస్వాముల భూములను బీదవారికపంచిపెట్టింది. అయితే చైనా రైతాంగం ఆనాటి తీవ్రవాద సంస్కరణలకు

సిద్ధంగా లేదు. అందుకు అనువైన సైనిక వ్యూహంకూడా వాళ్ళకు లేదు. ఫలితంగా కొమింటాంగ్ ప్రభుత్వం కమ్యూనిస్టుల మీద దాడి ప్రారంభించింది. కాంటన్ నగరంలో కమ్యూనిస్టులు కొనసాగటం కష్టమైపోయింది. అందువల్ల వారు తిరోగమించారు. ఈతిరోగమనమే ప్రధాన రాజకీయ వుద్యమంగా మారింది. 1934లో సాగిన తిరోగమన యాత్రను చరిత్రకారులు 'దీర్ఘయాత్ర' (Long March)గా పేర్కొంటున్నారు. మంచూరియాలో స్థానం చేజిక్కించుకొని, చైనా భూభాగాలను ఆక్రమించప్రయత్నిస్తున్న జపాను సామ్రాజ్యవాద శక్తిని ఎదుర్కొనుటకు ఐక్యసంఘటన యేర్పడాలని దీర్ఘయాత్రలో కమ్యూనిస్టులు ప్రచారం చేసినారు. ఈ వుద్యమం ద్వారా కమ్యూనిస్టులు చైనా ప్రజల అభిమానం చూరగొన్నారు.

## 23.3.6 యానాన్ దశ

1937లో సామ్రాజ్యవాద జపానును ప్రధాన శత్రువుగా పరిగణిస్తూ, దురాక్రమణను నిరోధించుటకు కొమింటాంగ్ పార్టీతో మరొక ఐక్యసంఘటన స్థాపనకు కమ్యూనిస్టులు సంభాషణ కొనసాగించారు. ఈ ఐక్యసంఘటన వ్యూహంవల్ల కొత్త రాజకీయ, ఆర్థిక, సైనిక అవకాశాలు యేర్పడేవి కాని ఐక్యసంఘటన ఏర్పాటుకు కొమింటాంగ్ పార్టీ అంగీకరించలేదు. అయితే కొమింటాంగ్ పార్టీలోని కొందరికి యిది యిష్టంగానే వున్నది. చాంగ్‌కైషేక్ సేనలలో ఒకడు చాంగ్‌కైషేక్‌ను బందీగాచేసి ఐక్యసంఘటన ఏర్పాటును అంగీకరించేటట్లు నిర్బంధించాడు. అయినా చాంగ్‌కైసేక్ పూర్తిగా ఐక్యసంఘటన ఏర్పాటును అంగీకరించలేదు. అందువల్ల కమ్యూనిస్టులకు, కొమింటాంగ్ పార్టీకి మధ్య పరిపూర్ణమైన ఐక్యసంఘటన ఏర్పాటు ఫలప్రదంకాలేదు. వారిమధ్య దృఢతరం కానటువంటి ఒప్పందం ఒకటి కుదిరింది. కాని చైనా విప్లవంలో ఈ దశ (1937 - 1949 సంవత్సరాల మధ్యకాలం) చాల ఫలప్రదమైనకాలం. చైనా కమ్యూనిస్టు పార్టీ ఈ దశను 'యానాన్ దశ' అని వర్ణిస్తుంటుంది. ఇక్కడే చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రజాయుద్ధ పంథాను అవలంబించింది. ప్రజల ఆదరాభిమానాలతో గెరిల్లా యుద్ధం, సంచార యుద్ధ, వృత్తి యుద్ధతంత్రాల సమ్మిళితమే ప్రజాయుద్ధపంథా. దీనినుండే 'ప్రజలనుండి ప్రజలవద్దకు' అనే ప్రజామార్గం ఆవిర్భవించింది. చైనా కమ్యూనిస్టు పార్టీ విప్లవ నిర్మాణ సూత్రాలను ఏర్పరచుకొంది. ప్రత్యామ్నాయమైన రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక విధానాలను కూడా నిర్దేశించింది. విప్లవ విజయానికి మావో అయిదు సూత్రాలను నిర్దేశించాడు. అవి (1) ప్రజల మద్దతు (2) సంస్థా నిర్మాణం (3) బలమైన గెరిల్లా సైన్యం (4) సైనిక పరమైన ఎత్తులకు అనుకూలమైన ప్రాంతం (5) ఆర్థికస్వావలంబన. చైనా విప్లవం ప్రసాదించిన ప్రధాన విషయమే యానాన్ కమ్యూనిస్టు వుద్యమము.

BRAOU

## 23.3.7 విప్లవం విజయవంతమగుట

ద్వితీయ ప్రపంచ సంగ్రామం చివరి రోజుల్లో కాల్పుల విరమణ జరిగాక కమ్యూనిస్టులు చైనాలో బలవత్తరమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించారు. కలవరపడ్డ కొమింటాంగ్ పార్టీ కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోరాటం సలుప తలపెట్టింది. ఫలితంగా దేశంలో అంతర్యుద్ధం ప్రారంభమైంది. ఈ అంతర్యుద్ధంలో అపార జనాదరణతో కమ్యూనిస్టులు విజయం సాధించారు. విప్లవాన్ని గురించి వ్రాస్తూ మావో చైనా విప్లవం మూడు తాంత్రిక శక్తులవల్ల విజయం పొందిందని క్లుప్తీకరించారు. ఆ మూడు తాంత్రిక శక్తులు, (1) ఐక్య సంఘటన (2) చైనా కమ్యూనిస్టు పార్టీ, (3) సైన్యం. ఐక్యసంఘటనవల్ల శత్రువుకు వ్యతిరేకంగా అధిక సంఖ్యలో ప్రజలు సమైక్యపరచబడ్డారు. ఈ సమైక్యతలో రైతులు, శ్రామికులు, పెట్టీ బూర్జువాలు భాగస్వాములు. ముఖ్యమైన శత్రువర్గాలైన సామ్రాజ్యవాదం, ఫ్యూడలిజం, దళారీ బూర్జువాలకు వ్యతిరేకంగా ప్రజలు సమైక్యపరచబడ్డారు. ఈ సమైక్యతలో రైతాంగం ప్రధానశక్తి. అదే సమయంలో శ్రామికులు ప్రధానవర్గంగా ఏర్పడ్డారు. ఈ విప్లవ సారాంశమే వ్యావసాయిక విప్లవం. ఈ వ్యవసాయిక విప్లవంద్వారా కమ్యూనిస్టులు రాజకీయ అధికారాన్ని పొందారు. దీని కారణంగానే కమ్యూనిస్టేతర శక్తులు కూడా కమ్యూనిస్టు పార్టీతో సహకరించాయి. దేశభక్తిగల విభిన్న భావాల మేధావులుకూడా కమ్యూనిస్టు పార్టీతో సహకరించటంవల్ల అది విజయవంతం కాగల్గింది. ఇక రెండవ తాంత్రిక శక్తి అయిన కమ్యూనిస్టు పార్టీ యత్నదోష పద్ధతిలోను, యానాన్ అనుభవంతోను నూతన నిర్మాణాత్మక సూత్రాలను సైద్ధాంతిక సూత్రాలను సంతరించుకొన్నది. ఆదేసమయంలో మూడవ తాంత్రిక శక్తిగా ప్రజాసైన్యం విప్లవంలో బహుజనాదరణను పొందింది. ప్రజాసైన్యం లేకుండా విజయాలు సాధించబడేవి కావని మావో వ్యాఖ్యానించారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

(1) చైనా విప్లవ చరిత్రలోని ప్రధాన ఘట్టాలను పేర్కొనండి.

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

(2) మావో ప్రకారం విప్లవ విజయానికి కావలసిన పరిస్థితులను వివరించండి.

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

## 23.4 చైనా విప్లవ గుణపాఠాలు

చైనా విప్లవంవల్ల మనం కొన్ని ముఖ్యమైన పాఠాలను గ్రహించవచ్చును. మొదటిది, రైతాంగం మహా విప్లవశక్తిగా నిరూపించుకుంది. ఇరవైవ శతబ్దంలో రాజకీయ వ్యవస్థానిర్మాణం వల్లనూ, అభివృద్ధిచెందిన సమాచార సాధనాలవల్లనూ, నూతన పద్ధతులతో రైతులను, శ్రామికులను సమైక్యపరచటం ద్వారా యిది సాధ్యమైంది. రెండవది , ప్రజా యుద్ధ పంథాను అనుసరించే ప్రజా సైన్యం బృహత్తరమైన రాజకీయ వ్యూహంలో భాగం అయింది. అది పూర్తిగా సైనిక వ్యూహంకాదు. పూర్తిగా గెరిల్లాయుద్ధంకూడా కాదు. అది రాజకీయ సైనిక సంస్కృతిక విధానాల మహత్తర సమ్మేళనం. గెరిల్లా యుద్ధం, సంచార యుద్ధం వృత్తి నైపుణ్య లక్షణాలు గల్గి సర్వదా జనాదరణ కల్గిన మహత్తర వ్యూహం. మూడవది , విప్లవం అకస్మాత్తుగా పెల్లుబికిన వుప్పెన కాదు. అది దీర్ఘకాలిక సమరం, ఒక సుదీర్ఘ ప్రక్రియ. ఒక దశ నుండి మరొక దశకు చేరుకొనేది. సత్వర విజయాలు విప్లవ లక్ష్యాలు కావు. విప్లవాన్ని ఒక ప్రక్రియగా అర్థంచేసుకోవాలి. చివరగా , వలస స్థితిలో చైనాలో విప్లవం ప్రారంభంఅయింది. సామ్రాజ్యవాదం, ఫ్యూడలిజం నిర్మూలనకు అది జాతీయ విమోచనోద్యంగా సాగింది. చైనా విప్లవం రాజకీయ విధానాలలో స్థానిక పరిస్థితులకనుగుణంగా చాలా నూతన ఎత్తుగడలనూ, వ్యూహాలనూ అనుసరించవచ్చున్న విషయం వెల్లడిచేసింది. ఈ విషయాలన్నింటిలోనూ చైనా విప్లవం బోల్షివిక్ విప్లవానికి విభిన్నమైనది. స్థానిక పరిస్థితులకనుగుణంగా ప్రతి విప్లవం తనకు అనుకూలమైన రాజకీయ సైనిక వ్యూహాలను అనుసరించాలన్న విషయం కూడా నిర్ణయించబడింది. స్వయం పరిపాలను ఏర్పరచుకొని పరిస్థితులను అవగాహన చేసుకొన్నాకనే చైనా విప్లవంలో విజయం సాధించగల్గారు. సమకాలీన యుగంలో ప్రపంచ చరిత్ర ప్రసాదించిన మహత్తర వారసత్వంలో చైనా విప్లవం ఒకటిగా చిరస్థాయిగా నిలిచిపోయింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 4

1) చైనా విప్లవ అనుభవాన్ని వివరించండి

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

BRAOU

## 23.5 సారాంశం

సామ్రాజ్యవాదం, వలసవాదం, భూస్వామ్యవాదాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిపి విజయంపొందిన చైనా విప్లవం రైతాంగం నడిపిన పోరాటం. విప్లవంలో విజయం పొంది అక్టోబర్ 1, 1949న చైనా ప్రజారిపబ్లిక్‌గా అవతరించింది.

1850 సంవత్సరంలో జరిగిన తిరుగుబాటును మొదటి ప్రజా తిరుగుబాటుగా భావించవచ్చు. ఈ తిరుగుబాటును 'తైపింగ్' తిరుగుబాటుగా వ్యవహరిస్తున్నారు. ఇది పదమూడు సంవత్సరాల పాటు కొనసాగింది. ఇందులో రైతులు, వివిధ వృత్తులవారు పాల్గొన్నారు.

1900లో చైనాలో మరో పెద్ద తిరుగుబాటు చెలరేగింది. దీనినే 'బాక్సర్' తిరుగుబాటని కూడా అంటారు. బాక్సర్లంటే రైతాంగ రహస్య విప్లవ సంస్థవారు. విదేశీయులపట్ల తీవ్ర విరోధాన్ని ప్రదర్శించారు. కాని దేశంలోని విదేశీ శక్తులన్నీ ఏకమై ఆ తిరుగుబాటును అణచి వేశాయి.

1911వ సంవత్సరంలో చైనాలో మరో పెద్ద విప్లవం చెలరేగింది. దీనినే 1911 సంవత్సరపు విప్లవంగా పిలుస్తున్నారు. దేశంలోని సైన్యం, ప్రజలు, లౌకిక శక్తులు 'మంచూ' ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమైక్యమై మంచూపాలనను వ్యతిరేకించారు.

1912లో డాక్టర్ సన్‌యట్‌సేన్ నాయకత్వంలో కొమిటాంగ్ పార్టీ స్థాపించబడింది.

1919 మేలో బ్రహ్మాండమైన విద్యార్థి ప్రదర్శన పెకింగ్‌లో జరిగింది. ఈ ప్రదర్శన వల్ల దేశ ప్రజలలో చైతన్యం పెల్లుబికింది. దీనినే మే 4 ఉద్యమమని పిలవటం పరిపాటి.

1921 వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది. ఇది చైనా సమైక్యతకు పోరాటానికై ఆవిర్భవించింది. 1924వ సంవత్సరంలో సన్‌యట్‌సేన్ నాయకత్వంలో రెండు పార్టీలు కలిసి ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాయి. కాని, 1925 సంవత్సరంలో సన్‌యట్‌సేన్ అకస్మాత్తుగా మరణించటం వలన రాజకీయ రంగంలో కొంత శూన్యం ఏర్పడింది. సన్‌యట్‌సేన్ తర్వాత నాయకత్వం చేపట్టిన చాంగ్‌కైషేక్ తన అధికారాన్ని దృఢ పరచుకోవటానికే ఎక్కువ ప్రయత్నాలు చేసాడు. ఫలితంగా కొమిటాంగ్, కమ్యూనిస్టు పార్టీల మధ్య పెద్ద ఘర్షణ ఉత్పన్నమైంది. చాంగ్‌కైషేక్ ప్రభుత్వం కమ్యూనిస్టుల నిర్మూలనకు ఉత్తర్వులు జారీచేసింది.

చైనా కమ్యూనిస్టు పార్టీకి స్టాలిన్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మార్గదర్శకత్వం వహిస్తుండేది. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ చైనా కమ్యూనిస్టు పార్టీని చైనాలోని నగరాలలో శ్రామికుల సోవియట్లను ఏర్పాటు చేసి జాతీయ విప్లవం ప్రారంభించాల్సిందిగా కోరింది. కాని, మావో, అతని నాయకత్వంలోని వర్గం, రైతాంగాన్ని వ్యవస్థీకరించుట ద్వారా మాత్రమే విప్లవోద్యమంలో ప్రగతి సాధించగలమని భావించింది. ఐతే, చైనా రైతాంగం ఆనాటి తీవ్రవాద సంస్కరణలకు సిద్ధంగా లేదు. అందుకు అనువైన సైనిక వ్యూహం కూడా వాళ్ళకు లేదు. అందువల్ల వారు తిరోగమించారు. 1934లో సాగిన ఈ తిరోగమన యాత్రను 'దీర్ఘయాత్ర' గా పేర్కొంటారు.

1937-1949 మధ్య కాలాన్ని యానాన్ దశ అంటారు. ఇక్కడే చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రజాపంథాను అవలంబించింది. గెరిల్లా యుద్ధం, సంచార యుద్ధం, వృత్తి యుద్ధ తంత్రాల సమ్మేళనమే ప్రజాయుద్ధ పంథా. దీని నుండే 'ప్రజలనుండి ప్రజలవద్దకు' అనే ప్రజా మార్గం ఆవిర్భవించింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం చివరి రోజుల్లో కాల్పుల విరమణ జరిగాక కమ్యూనిస్టులు బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించారు. కలవరపడ్డ కొమింటాంగ్ పార్టీ కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోరాటం సలుప తలపెట్టింది. కమ్యూనిస్టులు విజయం సాధించారు. ఐక్య సంఘటన, చైనా కమ్యూనిస్టు పార్టీ, సైన్యం ద్వారా ఈ విజయం సాధ్యమైంది.

చైనా విప్లవం వల్ల మనం నేర్చుకొనే పాఠాలు : ఒకటి, రైతాంగం మహా విప్లవశక్తిగా నిరూపించుకుంది. ప్రజా సైన్యం ప్రజా యుద్ధ పంథాను అనుసరించింది. అదొక దీర్ఘకాలిక సమరం. ముఖ్యమైన పాఠమేమిటంటే, విప్లవం రాజకీయ విధానాలను స్థానిక పరిస్థితుల కనుగుణంగా రూపొందించుకోవాలి.

[ఈ పాఠం ఆచార్య మనోరంజన్ మొహంతి ఆడియో పాఠం ఆధారంగా రచింపబడింది]

BRAOU

## 23.6 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

**అభ్యాసం 1**

(1) (ఆ) రైతాంగం

**అభ్యాసం 2**

(1) (అ) సామ్రాజ్యవాదం, (ఆ) వలసవాదం, (ఇ) భూస్వామ్యవాదం

**అభ్యాసం 3**

(1) చైనా విప్లవంలోని ప్రధాన ఘట్టాలు : (అ) తైపింగ్ తిరుగుబాటు (ఆ) బాక్సర్ విప్లవం, (ఇ) 1911 విప్లవం, (ఈ) కొమింతాంగ్ పార్టీస్థాపన (ఉ) దీర్ఘయాత్ర, (ఊ) యానాన్ కాలం, (ఋ) విప్లవ విజయం

(2) మావో ప్రకారం విప్లవ విజయానికి కావలసిన ముఖ్యాంశాలు నాలుగు. అవి : (అ) ప్రజల మద్దతు, (ఆ) పార్టీ వ్యవస్థ, (ఇ) బలమైన గెరిల్లా సైన్యం, (ఈ) సైనిక దళానికి అనుకూలమైన ప్రాంతం, (ఉ) ఆర్థిక స్వయం సమృద్ధి

**అభ్యాసం 4**

(1) మీజవాబుకు 23.4 చూడండి.

## 23.7 మాదిరి పరీక్ష ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి**

1. 1949 వరకు గల కొమింటాంగ్, కమ్యూనిస్టు పార్టీ సంబంధాలను వివరించి, చివరిగా కమ్యూనిస్టు పార్టీ ఎలా విజయం పొందిదో తెలపండి ?
2. చైనా విప్లవం నుండి మనమెటువంటి గుణ పాఠాలు నేర్చుకోగలము?
3. మొత్తం మందు యుద్ధాలకు గల కారణాలను పేర్కొనండి?
4. చైనా కమ్యూనిస్టు ఉద్యమ మూడు ప్రధాన ఆయుధాలెట్టివి? అవి విప్లవం విజయవంతమవుటకెలా దోహదం చేశాయి?

**II. కిందివాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి**

1. చైనా ఫ్యూడల్ వ్యవస్థ స్వభావం.
2. యానాన్ కమ్యూనిస్టు ఉద్యమ ప్రాధ్యాత.
3. దీర్ఘ యాత్ర గూర్చి వ్రాయండి.
4. బాక్సర్ విప్లవ ప్రాధన్యత ఎట్టిది.

– ఆచార్య వి.యస్. ప్రసాద్

BRAOU

# భాగం–24 : భారత స్వాతంత్ర్య సంగ్రామం

## విషయక్రమం

24.0 ఉద్దేశాలు
24.1 పరిచయం
24.2 స్వాతంత్ర్య సమరంలోని ప్రధాన ఘట్టాలు
 24.2.1 మొదటి దశ 1857–1885
 24.2.2 రెండవ దశ 1885–1905
 24.2.3 మూడవ దశ 1905–1920
 24.2.4 నాలుగవ దశ 1920–1947
24.3 స్వాతంత్ర్యోద్యమ గుణపాఠాలు
24.4 సారాంశం
24.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు
24.6 మాదిరి పరీక్ష ప్రశ్నలు

## 24.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- భారత స్వాతంత్ర్యోద్యమ విశిష్ట లక్షణాలను గుర్తించ గలుగుతారు.
- స్వాతంత్ర్య సమరంలోని ప్రధాన ఘట్టాలను వివరించగలుగుతారు.

BRAOU

## 24.1 పరిచయం

భారతదేశ చరిత్రలో మన స్వాతంత్ర్య పోరాటాన్ని ఒక ముఖ్యమైన ఉత్తేజపూరితమైన ఘట్టంగా పేర్కొనవచ్చు. స్వాతంత్ర్య పోరాట అధ్యయనం విద్యార్థులలో ఒక నూతన ఉత్తేజాన్ని కలుగజేస్తుంది. హుమాయూన్-కబీర్ అను చరిత్రకారుని అభిప్రాయంలో "భారత స్వాతంత్ర్యసమరం మానవ చరిత్రలో ఒక గొప్ప రమణీయమైన, మనోహరమైన అధ్యయన విషయం. భావి తరాలవారు స్వాతంత్ర్య సమరం నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు."

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో గమనించదగ్గ కొన్ని విషయాలేమిటంటే అమెరికా, ఇటలీ, జర్మనీ దేశాల స్వాతంత్ర్య పోరాటాలవలె కాకుండా, అహింసా పద్ధతుల ద్వారా స్వాతంత్ర్యం సాధించడం. ఇది ఒక రాజకీయ పోరాటమే గాకుండా, సాంఘిక, ఆర్థిక పోరాటం అని కూడ కొంత వరకు చెప్పవచ్చు. ఎన్నో సాంఘిక, ఆర్థిక సంస్కరణోద్యమములు స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా జరిగాయి. ఒక విధంగా చెప్పాలంటే మనదేశ స్వాతంత్ర్య పోరాటం సమాజ పునర్నిర్మాణ పోరాటమని చెప్పవచ్చు.

భారత జాతీయ వుద్యమం ఒక ప్రజా వుద్యమం. పురాతన మధ్య యుగాలలో భారతదేశంలో విదేశీయుల పాలన స్థాపించబడినప్పుడు ఆ కాలాలలో పరిపాలనకు వ్యతిరేకంగా దేశంలోని స్వదేశీరాజులు వుద్యమాన్ని నడిపారు. వుదాహరణకు పురాతన కాలంలో చంద్రగుప్త మౌర్యుడు గ్రీకులను పంజాబు నుండి తరిమి వేశాడు. మధ్యయుగాలలో మహారాష్ట్ర నాయకుడు శివాజీ మొగలులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య వుద్యమాన్ని నిర్వహించాడు. కాని అవి ప్రజావుద్యమాలు కావు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కొనసాగిన స్వాతంత్ర్య వుద్యమం, నిజమైన ప్రజా వుద్యమం. దానిలో దేశంలోని వివిధ ప్రాంతాలకు, కులాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

భారత జాతీయ ఉద్యమానికి అధ్యాత్మిక రూపం ఉన్నదని చెప్పవచ్చు. బాలగంగాధర్ తిలక్, గాంధీ ఈ ఉద్యమాన్ని నైతిక పద్ధతులలో నిర్వహించారు. తారాచంద్ మాటల్లో చెప్పాలంటే "భారత స్వాతంత్ర్య సమరం ఒక నైతిక సమరం".

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 1

(1) భారతదేశ స్వాతంత్ర్య సమరం ఇతర దేశాల స్వాతంత్ర్య పోరాటాలతో ఎలా భేదం కలిగియుంది.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 24.2 స్వాతంత్ర్య సమరంలోని ప్రధాన ఘట్టాలు

భారత జాతీయ ఉద్యమం విస్తారమైన చరిత్ర కలిగి వుంది. ఈ ఉద్యమం 1857 నుండి 1947 వరకు దాదాపు ఒక శతాబ్ద కాలం జరిగింది. ఈ ఉద్యమ చరిత్రను ఈ క్రింది దశలుగా విభజించవచ్చు.

1. 1857 నుండి 1885 వరకు
2. 1885 నుండి 1905 వరకు
3. 1905 నుండి 1920 వరకు
4. 1920 నుండి 1947 వరకు

BRAOU

### 24.2.1 మొదటి దశ (1857–1885)

మొదటి దశలో (1857 నుండి 1885 వరకు) బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతదేశంలో మొదటి పెద్ద పోరాటం సంభవించింది. 1857 లో జరిగిన సంఘటనలు కేవలం 'సిపాయి తిరుగుబాటుకు' మాత్రమే పరిమితం కావు. వాస్తవానికి అవి భారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన గొప్ప తిరుగుబాటు అని చెప్పవచ్చు. 1857–1885 కు మధ్య కాలంలో భారత దేశంలో ఆంగ్ల విద్యా విధానం ప్రవేశపెట్టబడడం, 1876లో సురేంద్రనాథ్ బెనర్జీ స్థాపించిన "ఇండియన్ అసోసియేషన్" వంటి కొన్ని సంస్థల ఏర్పాటు దేశంలో జాతీయతా భావం పెరుగుదలకు తోడ్పడ్డాయి. ఆ కాలంలోనే 'బ్రహ్మ సమాజం', 'ఆర్యసమాజం' కార్యకలాపాలు కూడ భారతీయులలో జాతీయభావం పెంపొందడానికి సహాయ పడ్డాయి."

### 24.2.2 రెండవ దశ (1885–1905)

స్వాతంత్ర్యోద్యమంలో రెండో దశ 1885 లో పదవీ విరమణ చేసిన బ్రిటీష్ ఐ.సి.యస్ అధికారి ఎ.ఒ.హ్యూమ్ (A.O.Hume) భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించడంతో ప్రారంభమైంది. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు భారత జాతీయ ఉద్యమ చరిత్రలో ఒక కొత్త మలుపును తీసుకొచ్చింది. మన దేశంలో రాజకీయ కార్యకలాపాలన్నింటికి అది కేంద్రస్థానమైంది. చాలా కాలం వరకు భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రే భారత జాతీయ ఉద్యమ చరిత్రగా సాగింది.

కాంగ్రెస్ ఏర్పడిన ప్రారంభ దశలో (1885 నుండి 1905) అది 'మితవాదుల' సంస్థగా మాత్రమే ఉండేది. ఆ సమయంలో ఆ సంస్థకు పరిమితమైన ఆశయాలు మాత్రమే ఉండేవి. కాంగ్రెస్ కొన్ని పరిపాలనకు సంబంధించిన రాజ్యాంగ పరమైన సంస్కరణలను కోరింది. తన ఆశయాల సాధనకు శాంతియుతమైన రాజ్యాంగ బద్ధమైన పద్ధతులను అనుసరించింది. ఆ రోజుల్లో కాంగ్రెస్ అనుసరించిన ముఖ్య పద్ధతులు వేదికలు, విజ్ఞప్తులు, నిరసనలు ప్రధానమైనవిగా ఉండేవి. కాంగ్రెస్ సంస్థ విమర్శకులు ప్రారంభదశలో ఈ సంస్థను "బిచ్చగాళ్ళ సంఘం"గా ఉండేదని విమర్శించారు.

## 24.2.3 మూడవ దశ (1905–1920)

1905 సంవత్సరం నుండి కాంగ్రెస్‌పై ఆధిపత్యం సంపాదించడానికి అతివాదులు ప్రయత్నించారు. 1907వ సంవత్సరంలో సూరత్‌లో కాంగ్రెస్ మహాసభ జరిగినప్పుడు మితవాదులకు, అతివాదులకు బహిరంగ సంఘర్షణ జరిగి, అతివాదులు సంస్థ నుంచి విడిపోయారు. అది కాంగ్రెస్ మొట్ట మొదటి చీలిక. కాని 1916లో కాంగ్రెస్‌లో తిరిగి ఐక్యత ఏర్పడింది. ఆ రోజులలో అతివాద నాయకులలో బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్, లాలాలజపతిరాయ్ ప్రముఖులు. మితవాదులలో గోపాలకృష్ణ గోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీ, దాదాభాయినౌరోజీ ముఖ్య నాయకులు.

### (1) వందేమాతరం ఉద్యమం

బెంగాల్ రాష్ట్ర విభజనకు నిరసనగా 1905లో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమం భారత దేశమంతటా జాతీయ ఉద్యమంగా పెంపొందింది. స్వరాజ్యం, స్వదేశీవస్తువుల ప్రోత్సాహం, విదేశీ వస్తువుల బహిష్కరణ ప్రధాన ఆశయాలుగా రూపొందాయి. ఆ ఉద్యమ కాలంలో బ్రిటిష్ వస్తువుల, విద్యాసంస్థల బహిష్కరణ భారతీయులు అమలు చేశారు. స్వదేశీ పరిశ్రమల అభివృద్ధికి జాతీయ వాదులు కృషి చేశారు. ఆ కాలంలో బంకించంద్ర చటర్జీ రాసిన 'వందేమాతరం' పాట ప్రజలలో చాల ప్రచారం పొందింది. దేశమును ప్రేమించటానికి వందేమాతరం ప్రజలకు మంత్రమయింది. అరబిందో, బిపిన్ చంద్రపాల్ దేశభక్తిని ఒక మతం స్థాయికి పెంపొందించ గల్గారు. మాతృదేశాన్ని భారతమాతరూపంలో పూజించమని వారు ప్రజలకు ఉద్బోధించారు.

వందేమాతరం ఉద్యమకాలంలోనే విప్లవకారులు కూడా తమ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. ఆ కాలంలో బెంగాల్ "అనుశీలన్ సమితి" మహారాష్ట్రలో "అభినవ భారత్" అతి ప్రధాన విప్లవ సంస్థలుగా పేరు పొందాయి. కుదిరాంబోస్, ప్రఫుల్లచాకీ 1908 ఏప్రిల్ 30వ తేదీన కింగ్స్‌ఫర్డ్ అనే జిల్లా మేజిస్ట్రేటును చంపడానికి ప్రయత్నించారు. కాని ఈ ప్రయత్నంలో శ్రీమతి కెనడీ, కుమారి కెనడీ అనే ఇరువురు స్త్రీలు మాత్రమే చంపబడ్డారు. ఈ కాలంలో మహారాష్ట్రకు చెందిన గణేష్ సావర్కార్, దామోదర్ సావర్కార్ ప్రముఖ విప్లవకారులుగా పేరుపొందారు. మద్రాస్ రాష్ట్రంలో వంచి అయ్యర్ 1911 జూన్ 17వ తేదీన తిన్నవెల్లి కలెక్టర్ యాష్ అనే ఆంగ్లేయుణ్ని తుపాకితో కాల్చి చంపాడు. విప్లవకారుల ధైర్యసాహసాలు, వీరోచిత చర్యలు అనేకమంది ప్రజలు స్వాతంత్ర్యవుద్యమంలో చురుకుగా పాల్గొనడానికి ప్రోత్సాహాన్నిచ్చాయి. లార్డ్ హార్డింగ్ భారత దేశపు వైస్రాయిగావున్న సమయంలో 1911లో బెంగాల్ విభజన రద్దు చేయబడింది. ఆ సంవత్సరం ఐదవ జార్జి భారతదేశం పర్యటించి ఢిల్లీలో జరిగిన దర్బారులో బెంగాల్ విభజన రద్దును ప్రకటించాడు. ఈ రద్దు వందేమాతరం వుద్యమానికి ఘన విజయం. 1909లో ప్రవేశ పెట్టబడిన మింటో-మార్లె సంస్కరణలు కూడ వందేమాతరం వుద్యమ పరిణామమే. "కేసరి" "మరాటా" పత్రికలలో చేసిన రచనలకు తిలక్ 1908లో ఆరు సంవత్సరాల కారాగార శిక్ష పొంది బర్మాలోని మాండలే కారాగారానికి పంపబడ్డాడు.

BRAOU

### (ii) హోమ్‌రూల్ ఉద్యమం

భారత స్వాతంత్ర్య సమరంలో హోమ్‌రూల్ ఉద్యమం మరొక ప్రధాన సంఘటన. అనిబిసెంట్, తిలక్ నాయకత్వాలలో రెండు వేర్వేరు హోమ్‌రూల్ సమాజాలు ఏర్పాడ్డాయి. ఈ ఉద్యమం 1916 నుండి 1918 వరకు జరిగింది. ఇది ప్రధానంగా పట్టణ వాసులయిన మధ్యతరగతి ప్రజల ఉద్యమం. వార్తాపత్రికలు, కరపత్రాల ద్వారా ఈ ఉద్యమ ప్రచారం జరిగింది. హోమ్‌రూల్ ఉద్యమానికి అనిబిసెంట్ స్థాపించిన "న్యూఇండియా" పత్రిక, తిలక్ నిర్వహించిన "కేసరి" "మరాటా" పత్రికలు ప్రధాన ప్రచార సాధనాలు. ఐర్లండ్‌కు చెందిన అనిబిసెంట్ 1897లో భారతదేశానికి వచ్చినప్పటినుండి దేశాన్ని తన రెండవమాతృదేశంగా ఎంచుకుని, 'హోమ్‌రూల్' ఉద్యమ కాలంలో జాతీయ ఉద్యమానికి గణనీయమైన సేవ చేసింది. హోమ్‌రూల్ గురించి ఆమె చేసిన ఉపన్యాసాలు రచనలు వేలాది భారతీయులను ఉత్తేజ పరిచాయి. ఆమె మాటలలో "ఆత్మ గౌరవంగల ఏ వ్యక్తి తన దేశంలోనే పరదేశీయుడుగా నివసించడానికి ఇష్టపడడు" బ్రిటిష్ ప్రభుత్వం పత్రికలపై సెన్సార్ షిప్ విధించుటం ద్వారా, నాయకులను నిర్బంధించడం ద్వారా ఈ ఉద్యమాన్ని అణచి వేసింది. 1919లో ప్రవేశ పెట్టబడిన మాంటేగ్, చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు హోమ్‌రూల్ ఫలితమే అని చెప్పవచ్చు.

### (iii) జలియన్ వాల బాగ్ దురంతం

పంజాబులోని 'జలియన్‌వాలాబాగ్' వద్ద 1919 ఏప్రిల్ 13వ తేదీన జరిగిన మారణకాండ మన స్వాతంత్ర్య సమరంలో గొప్ప మలుపును కలిగించింది. జనరల్ డయ్యర్ ఆజ్ఞలపై అమాయకులైన ప్రజలపై జరిపిన కాల్పులలో

1000 మందికి పైగా మరణించడం, 3000 మందికిపైగా గాయపడడం జరిగింది. దీని ఫలితంగా మన దేశ ప్రజలలో బ్రిటిష్ ప్రభుత్వం పట్ల ద్వేషం పెరిగింది. అప్పటి వరకు బ్రిటిష్ ప్రభుత్వం పట్ల మితవాద విమర్శకుడుగా వున్న గాంధీజీ బ్రిటిష్ ప్రభుత్వం పట్ల తీవ్ర విమర్శకుడుగా మారటం జరిగింది. జలియన్ వాలాబాగ్ సంఘటన సహాయ నిరాకరణ ఉద్యమానికి దారితీసింది. జలియన్ వాలాబాగ్ మృతవీరుల సంస్మరణ స్వాతంత్రోద్యమంలో భాగమై ప్రతి సంవత్సరం ఏప్రిల్ 6 నుండి 13 వరకు జాతీయ సప్తాహంగా నిర్వహించారు.

## 24.2.4 నాలుగవ దశ (1920–1947)

గాంధి శకంగా పేరొంది 1920 నుండి 1947 వరకు కొనసాగిన స్వాతంత్రోద్యమం, సహాయనిరాకరణ ఉద్యమంతో ప్రారంభమైంది. ఈ వుద్యమం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడపటమే కాక దేశ ప్రజలకు లాభదాయకమైన కార్యక్రమాలు కూడ చేపట్టింది.

### (i) సహాయ నిరాకరణోద్యమం

ఈ ఉద్యమ కాలంలో బ్రిటిష్ వారి పాఠశాలలు, కళాశాలలు, బ్రిటన్‌లో తయారయిన వస్తువులు, వారి న్యాయస్థానాల బహిష్కరణను ప్రోత్సహించబడింది. అదే సమయంలో అస్పృశ్యత నివారణ, మద్యపాన నిషేధం, ఖాదీ పరిశ్రమ ప్రోత్సాహం, జాతీయ పాఠశాలలు, కళాశాలల స్థాపన మొదలైన నిర్మాణాత్మక కార్యక్రమాలు సహాయ నిరాకరణోద్యమంలో ఖ్యాతి గడించాయి. ఈ ఉద్యమంలో గాంధీజీ దేశానికి ఏకైక నాయకుడుగా ప్రజలు గుర్తించారు. ఈ ఉద్యమ కాలంలోనే దేశంలో కొన్ని ప్రాంతాలలో ప్రజలు పన్నులు చెల్లించడానికి నిరాకరించడం కూడా జరిగింది. గాంధీజీ గుజరాత్‌లోని బర్డోలివద్ద సత్యాగ్రహ వుద్యమం నిర్వహించాలని తలపెట్టాడు. కాని బొంబాయి నగరంలో దౌర్జన్యకాండ చెలరేగడంతో బర్డోలి సత్యాగ్రహాన్ని ఆయన విరమించారు. గాంధీజీ అహింసా విధానంలో గొప్ప నమ్మకం కల్గి వుండేవాడు. ఉత్తరప్రదేశ్‌లోని చౌరిచౌర గ్రామం వద్ద 1922 ఫిబ్రవరి 4వ తేదీన దౌర్జన్యం చెలరేగినప్పుడు ఆయన అందుకు నిరసనగా దేశమంతట సహాయనిరాకరణ వుద్యమాన్ని నిలుపు చేశాడు. ఆ గ్రామంలో పోలీసు స్టేషన్ ప్రజలచే తగులబెట్టబడగా, 22మంది పోలీసులు అందులో సజీవంగా దహనమైనారు. అహమదాబాద్ జడ్జీ 1922 మార్చి 10వ తేదీన గాంధీజీకి ఆరు సంవత్సరాల కారాగార శిక్ష విధించాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించడానికి గాంధీజీ కారాగార శిక్షను అనుభవించడానికి ఇదే ప్రారంభం.

సహాయ నిరాకరణోద్యమం తరువాత 1928 వరకు రాజకీయ రంగంలో స్తబ్దత ఏర్పడింది. కాని ఆ సంవత్సరంలో సైమన్ కమీషన్ బహిష్కరణతో స్వాతంత్ర్య వుద్యమం తిరిగి ప్రారంభమైంది. పూర్తిగా తెల్లవాళ్ళే సభ్యులున్న సైమన్ కమీషన్ 1928 ఫిబ్రవరి 3వ తేదీన బొంబాయి నగరానికి వచ్చినప్పుడు దేశం అంతటా "హర్తాల్" జరిగింది. ఈ కమీషన్ పర్యటించిన అన్ని ప్రదేశాలలోనూ "సైమన్ వెనక్కిపో" (Simon go back) అని నినాదాలు ఎదుర్కోవలసి వచ్చింది. లాహోర్ నగరంలో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా ప్రదర్శించిన ప్రజలపై పోలీసులు జరిపిన లాఠీచార్జీలో లాలాలజపతిరాయ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఒక నెల తర్వాత ఆ గాయాలతో ఆయన మరణించాడు.

### (ii) లాహోర్ సమావేశం

లాహోర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన 1929లో జరిగిన భారత జాతీయ కంగ్రెస్ మహాసభలో దేశానికి "పూర్ణ స్వరాజ్యం" కావాలని తీర్మానం చేశారు. అదే సమావేశంలో ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని దేశ స్వాతంత్ర్య దినంగా జరపాలని తీర్మానించారు. 1930 నుండి ప్రతి సంవత్సరం జనవరి 26 స్వాతంత్ర్యదినంగా ప్రజలు జరిపారు. ఈ విధంగా ప్రశస్తి పొందిన జనవరి 26, స్వతంత్ర భారతదేశపు నూతన రాజ్యాంగానికి ప్రారంభదినంగా ప్రకటించింది.

### (iii) ఉప్పు సత్యాగ్రహం

దేశ స్వాతంత్ర సమరంలో మరొక ప్రధాన ఘట్టమైన ఉప్పుసత్యాగ్రహం 1930 మార్చి 12వ తేదీన ప్రారంభమైంది. ఆ రోజున గాంధీజీ 77 మంది అనుచరులతో ఉప్పుపన్నుకు చెందిన చట్టాన్ని వుల్లంఘించడానికి సబర్మతి ఆశ్రమం నుండి యాత్ర ప్రారంభించా ఆయన 241 మైళ్ళు పాదయాత్ర చేసి, ఏప్రిల్ 5వ తేదీన

BRAOU

'దండి' చేరుకున్నారు. ఈ 'దండి యాత్ర' దేశప్రజలలో గొప్ప సంచలనాన్ని సృష్టించింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో వేల సంఖ్యలో పురుషులు, స్త్రీలు ఉప్పుపన్ను చట్టాన్ని ఉల్లంఘించి, లాఠీదెబ్బలకు గురై కారాగార శిక్షలు అనుభవించారు. ఈ ఉద్యమంలో అనేకమంది స్త్రీలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## (iv) క్విట్ ఇండియా ఉద్యమం

మన స్వాతంత్ర్య సమరంలో ఆఖరి దశ 1942 ఆగస్టు 8వ తేదీన క్విట్ ఇండియా ఉద్యమంతో ప్రారంభమైంది. ఈ ఉద్యమాన్ని హచిన్స్ అనే చరిత్రకారుడు "అప్పటికప్పుడు పుట్టుకొచ్చిన విప్లవంగా" అభివర్ణించాడు. భారత స్వాతంత్ర్య సమరం క్విట్ ఇండియా ఉద్యమంతో పతాకస్థాయికి చేరుకొంది. దేశంలో అనేక ప్రాంతాలలో హింసాయుత సంఘటనలు జరిగాయి. అనేక చోట్ల రైల్వేలు, తంతి తపాల శాఖలు ప్రజల ఆగ్రహానికి గురి అయ్యాయి. సోషలిస్ట్ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రముఖ పాత్ర నిర్వహించాడు. క్విట్ ఇండియా ఉద్యమం దేశ స్వాతంత్ర్యాన్ని చేరువలోకి తెచ్చింది.

## (v) భారత జాతీయ సైన్యం

మహాత్మాగాంధీ ప్రజాఉద్యమంద్వారా భారత దేశంలో స్వాతంత్ర్యం సాధించాలని ప్రయత్నిస్తుండగా సాహస వీరుడైన సుభాష్ చంద్రబోస్ బ్రిటీష్ వారిపై సాయుధ పద్ధతులతో పోరాడి దేశ స్వాతంత్ర్యం సాధించాలని ప్రయత్నించాడు. 1941లో జైలునుండి తప్పించుకొని జర్మనీ, జపాన్ దేశాలకు వెళ్ళాడు. దేశం వెలుపల భారత సైన్యాన్ని నెలకొల్పాడు. ఆయన సమర్థ నాయకత్వంలో భారత జాతీయ సైన్యం (Indian National Army) కొన్ని చోట్ల బ్రిటీష్ సైన్యాన్ని ఓడించి భారత ప్రాంతంలోకి ప్రవేశించ గల్గింది. కాని చివరకు బ్రిటీష్ సైన్యం భారత జాతీయ సైన్యాన్ని ఓడించి అనేక మంది భారతీయులను ఖైదీలుగా చేయగలిగింది.

## (vi) స్వాతంత్ర్య సాధన

BRAOU

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఇంగ్లాండులో లేబర్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం భారత దేశాన్ని వలస రాజ్యంగా ఉంచుకోవడం అసాధ్యమని గ్రహించింది. బ్రిటీష్ ప్రధాని అట్లీ 1948 జూన్‌లోగా బ్రిటీష్ వారు భారత దేశాన్ని విడిచి పోతారని ప్రకటించాడు. ఇక్కడి ప్రభుత్వాన్ని భారతీయుల వశం చేయడానికి సన్నాహాలు చేసేందుకు 1947 మార్చిలో లార్డ్‌మౌంట్ బాటన్‌ను వైస్రాయ్‌గా పంపారు. భారత దేశం ఇండియా, పాకిస్తానులుగా విడిపోకుండా చూడాలని గాంధీ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. చివరకు భారత దేశం 1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్ర్యం పొందింది.

1947 ఆగస్టు 15వ తేదీన భారత దేశం తన తొలి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకొంది. ఎందరో దేశ భక్తుల త్యాగాలు, అసంఖ్యాక మృతవీరుల ప్రాణ త్యాగాలు ఫలించాయి. వారి స్వప్నం వాస్తవమైంది. ఆగస్టు 14 అర్ధరాత్రి జవహర్‌లాల్ నెహ్రూ తన దేశ ప్రజల మనో భావాలకు వాగ్రూపం ఇస్తూ రాజ్యాంగ పరిషత్తులో చేసిన చిరస్మరణీయ ప్రసంగంలో ఇలా అన్నాడు. "అర్ధరాత్రి గంట మోగిన క్షణాన ప్రపంచ మంతా నిద్రలో వున్నప్పుడు భారత దేశం స్వతంత్ర్యం అవుతుంది. ఒక నూతన చైతన్యంలోకి ప్రవేశిస్తుంది."

అయితే దేశం అవధుల్లేని ఆనందంలో మునగవలసిన సమయంలో బాధా విషాదాల నీలి నీడలు పరచుకొన్నాయి. ఆఖరికి స్వతంత్ర సుముహూర్తాన సైతం వర్ణనా తీతమైన పాశవిక హత్యాపూరితమైన మత కల్లోలాలకి భారత, పాకిస్తాన్ దేశాలలో వేలాది మంది బలైపోయారు. జాతీయ మహోత్సవ సమయంలో ఈ విషాదానికి ప్రతీకగా గాంధీజీ శోకమూర్తిగా మిగిలిపోయాడు. భారత ప్రజలకు సత్యం, అహింస, ప్రేమ, ధైర్యం ప్రబోధించిన గాంధీ, భారతీయ సంస్కృతిలో సర్వోత్కృష్టమైన ప్రత్యంశానికి సంకేతమయిన గాంధీ విషాదంతో కృంగి పోయాడు. అర్థంలేని మత మారణహోమం ద్వారా స్వాతంత్ర్యానికి మూల్యం చెల్లించే ఆశేష బాధిత ప్రజల్ని ఓదారుస్తూ బెంగాల్‌లో పాదయాత్ర చేశాడు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

(1) 1857 ప్రాధాన్యత ఎట్టిది?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

(2) 1885లో స్థాపించబడిన భారత జాతీయ కాంగ్రేసు సంస్థాపకుడెవరు?

(అ) యచ్. ఓ. హ్యూమ్

(ఆ) ఏ.ఓ. హ్యూమ్

(ఇ) దాదాబాయి నౌరోజి

(ఈ) మహాత్మా గాంధి

(3) వందేమాతరం ఉద్యమం ప్రధాన ఆశయాలు ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

(4) క్రింద పేర్కొన్న వాక్యాలలో ఏది సరియైనది కాదో సూచించండి.

(అ) ఇండియాలో హోమ్‌రూల్ ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి అయిన శ్రీమతి అనిబిసెంట్ ఒక బ్రిటీష్ మహిళ.

(ఆ) సహాయ నిరాకరణోద్యమం ఒక నిరసన ఉద్యమం

(ఇ) ఉప్పు సత్యాగ్రహం 'దండియాత్ర' అని కూడా పిలువ బడుతుంది.

(ఈ) లార్డ్‌మౌంట్ బాటన్ బ్రిటీష్ ఇండియా చివరి గవర్నర్-జనరల్.

## 24.3 స్వాతంత్ర్యోద్యమ గుణపాఠాలు

ఒక శతాబ్దిపాటు వీరోచితంగా పోరాడి సాధించిన స్వాతంత్ర్యం ముందు చెప్పినట్లు ఎంతో మంది త్యాగాల ఫలితం. అప్పటి ప్రపంచ పరిస్థితులు అంటే, సామ్రాజ్యాలు విచ్ఛిన్నం కావడం, స్వయం పరిపాలనకు ఎన్నో దేశాలు తమ మద్దతు ఇవ్వడంకూడా కొంత వరకు మన స్వాతంత్ర్య సాధనకు తోడ్పడ్డాయని అంగీకరించాలి.

స్వాతంత్ర్య పోరాటం గాంధీ సారధ్యంలో ముఖ్యంగా అహింసా మార్గంద్వారా నడపబడింది. ఎదురు బదురుగా కొన్ని హింసాత్మక సంఘటనలు జరిగినా మొత్తానికి అహింసా, సత్యాగ్రహం అనే నూతన ఆయుధాల ద్వారా మనం స్వాతంత్ర్యం సాధించడం ఒక మహత్తర విషయం. అయితే స్వాతంత్ర్య సాధన శాంతియుత మార్గాలలో సాధింపబడినా విప్లవకారులు దేశ స్వాతంత్ర్యం సమర చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని ఆక్రమిస్తారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోదగ్గవారు భగత్ సింగ్, సవార్కర్ సోదరులు, శివరాం రాజగురు, సుఖ్‌దేవ్ దయాల్, అల్లూరి

సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ పేరు గాంచిన విప్లవకారులు. వీరి కార్యకలాపాలు ప్రజలలో దేశాభిమానాన్ని రేకెత్తించాయి. సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ వారిపై జరిపిన యుద్ధం ప్రజలలో నూతన చైతన్యానికి దారి తీసింది.

మన స్వాతంత్ర్య పోరాటం దేశంలో వివిధ మతాల, కులాల ప్రాంతాలవారిని సమైక్యపరచడానికి తోడ్పడింది. ఈ విషయంలో స్వాతంత్ర్య పోరాటం జాతీయ పోరాటంగా చెప్పవచ్చు. బ్రిటీష్ పాలకుల "విభజించి పాలించు" అనే విధానం వల్లనే భారతదేశం రెండు ముక్కలుగా చీలిపోయిందని కొందరు చరిత్రకారులంటారు.

ఇప్పుడొచ్చే తరాలు భారత జాతీయ స్వాతంత్ర్య పోరాటం ద్వారా ఎన్నో పాఠాలు నేర్చుకొవలసి యుంటుంది. జాతీయతాభావం దేశ సమస్త ప్రజలలో సమైక్యత కల్గచేసింది. ఆర్థిక మరియు ఇతర రంగాలలో అభివృద్ధికి కూడా దోహదకారి అవుతుంది. జాతీయ లక్ష్యాలను మనం త్యాగం ద్వారా సాధించవచ్చునేది భారతజాతీయ స్వాతంత్ర్యపోరాటం ద్వారా మనం నేర్చుకోవలసిన ఇంకొకపాఠం. మహాత్మాగాంధి చెప్పినట్లు ఒక లక్ష్యాన్ని సాధించడానికి లక్ష్యం ఎంత ఉత్తమమో దాన్ని సాధించడానికి ఉపయోగించే మార్గాలు కూడా అంతే ముఖ్యం.

అలాగే దేశ సమైక్యతకు ప్రాంతీయ, కుల, మతతత్వ అభిమానాలు ఎంత ప్రమాదకరమైనవో దేశ స్వాతంత్ర్యం ద్వారా నేర్చుకోవలసిన పాఠం ఈ మతతత్వ ధోరణుల వల్ల భారతదేశం రెండుగా విడిపోయింది. దేశ ఐక్యత భద్రంగా ఉండాలంటే ఇటువంటి ధోరణులు విడనాడాలి. ఇంకొకముఖ్యమైన పాఠం ఏమిటంటే శాంతియుత సాధనాల ద్వారా విజయం సాధించగలం అన్నది. అహింస ద్వారా, సహాయ నిరాకరణోద్యమం ద్వారా మనం సాధించిన విజయం ఎంతో విశిష్టమైంది.

మన దేశ స్వాతంత్ర్య పోరాటవిజయం యితర దేశాలను (ఉదాహరణకు ఆఫ్రికా మొ॥) కూడా ఉత్తేజపరచి, అవి మనల్ని అనుసరించి, విజయం సాధించి, స్వాతంత్ర్యం పొందడానికి తోడ్పడింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

(1) భారత స్వాతంత్ర్యోద్యమ అనుభవం నుండి మనం నేర్చు కోవలసిన ప్రధానాంశాలు ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 24.4. సారాంశం

భారత స్వాతంత్ర్య ఉద్యమం చాల మట్టుకు అహింసా ఉద్యమం. అదొక రాజకీయ పోరాటమే గాకుండా, సాంఘిక, ఆర్థిక పోరాటం కూడ. అదొక ప్రజా ఉద్యమం.

దానిని నాలుగు దశలుగా విభజించవచ్చు. మొదటి దశ (1857 నుండి 1885) బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన గొప్ప తిరుగుబాటు.

రెండవ దశ (1855 నుండి 1905) ఎ.డి. హ్యూమ్ 1885లో భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించడంతో ప్రారంభమైంది. చాల కాలం వరకు భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రే భారత జాతీయ ఉద్యమ చరిత్రగా సాగింది.

1905లో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమంతో మూడవ దశ (1906–1920) ప్రారంభమవుతుంది.

BRAOU

అది బెంగాల్ రాష్ట్ర విభజనకు నిరసనగా ప్రారంభమైంది. ఈ దశలోని మరో ముఖ్యమైన ఘట్టం హోమ్ రూల్ ఉద్యమం. 'జలియన్‌వాలా బాగ్' వద్ద 1919న జరిగిన మారణకాండ మన స్వాతంత్ర్య సమరంలో గొప్ప మలుపును కలిగించింది.

1920 నుండి 1947 వరకు గల దశను గాంధీశకంగా పేర్కొంటారు. అది సహాయ నిరాకరణ ఉద్యమంతో ప్రారంభమైంది. ఈ దశలో బ్రిటిష్ వారి పాఠశాలలు, కళాశాలలు, న్యాయస్థానాల బహిష్కరణ ప్రోత్సహించబడింది.

లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభ "పూర్ణస్వరాజ్యం" కావాలని కోరింది. అదే సమావేశంలో ప్రతి సంవత్సరం జనవరి 26 స్వాతంత్ర్య దినంగా జరపాలని తీర్మానించారు.

దేశ స్వాతంత్ర్య సమరంలో మరొక ఘట్టం ఉప్పు సత్యాగ్రహం. ఉప్పు పన్నుకు చెందిన చట్టాల్ని ఉల్లంఘించడానికి గాంధీ దాన్ని నిర్వహించారు.

మన స్వాతంత్ర్య సమరంలో ఆఖరిదశ క్విట్ ఇండియా ఉద్యమం. అది దేశ స్వాతంత్ర్యాన్ని చేరువలోకి తెచ్చింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఇంగ్లాండ్‌లో అధికారంలోకి వచ్చిన లేబర్ పార్టీ ప్రభుత్వం జూన్ 1948 నకు ముందే బ్రిటిష్ వారు భారత దేశాన్ని విడిచి పెట్టి వెళ్ళిపోతారని ప్రకటించింది. చివరకు మన దేశం 1947 ఆగష్టు 15వ తేదీన స్వతంత్రం పొందింది.

భారత స్వాతంత్ర్య సమరం ప్రజల సమరం. అదొక శతాబ్ది పాటు కొనసాగింది. మన స్వాతంత్ర్య సముపార్జనకు ప్రపంచ సంఘటనలు కొంత వరకు బాధ్యత వహిస్తాయి. అది ముఖ్యంగా అహింసా ద్వారా సాగిన సమరం. మనం నేర్చుకోవాల్సిన మరో పాఠం ఏమిటంటే అది ఎంతో మంది త్యాగాల ఫలితం.

## 24.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

**అభ్యాసం 1**

(1) భారత స్వాతంత్ర్య సమర పోరాటాన్ని ఇతర దేశాల సమరపోరాటాలతో పోలిస్తే ఇది ఎన్నో విధాల ప్రాధాన్యత సంతరించుకుంది. అందులో:

అ) భారత స్వాతంత్ర్య పోరాటం అహింసా మార్గంలో కూడి ఉంది.

ఆ) ఇది ఒక రాజకీయ పోరాటమే గాక, సామాజిక, ఆర్థికోద్యమం కూడా.

ఇ) ఇది ప్రజా ఉద్యమం. ఎందుకంటే అన్ని కులాలు, మతాలు, ప్రాంతాల ప్రజలు ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

BRAOU

**అభ్యాసం 2**

(1) ఇది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతీయులు చేసిన మొదటి తిరుగుబాటు. దీన్ని సిపాయీల తిరుగుబాటు అని కూడా అంటారు.

(2) (ఆ) ఏ.ఓ. హ్యూమ్

(3) వందేమాతర ఉద్యమం ప్రధాన ఆశయాలు:

అ) స్వరాజ్యం, (ఆ) స్వదేశీ (ఇ) నిరసన

(4) లార్డ్‌మౌంట్‌బాటన్ భారతదేశ చివరి వైస్రాయ్.

## 24.6. మాదిరి పరీక్ష ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. 1985–1947 మధ్య కాలంలోని స్వాతంత్ర్యోద్యమ పోరాటాన్ని గూర్చి సంక్షిప్తంగా వర్ణించండి.
2. భారత స్వాతంత్ర్యోద్యమ పోరాటం నుండి మనం నేర్చుకునే గుణపాఠం ఏమిటి?
3. స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో మహాత్మా గాంధి నిర్వహించిన పాత్ర ఎట్టిదో వివరించండి.
4. స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో విప్లవకారులు వహించిన పాత్రను పేర్కొనండి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. వందేమాతరం ఉద్యమం లక్ష్యం ఏమిటి.
2. సహాయ నిరాకరణోద్యమ ప్రాధాన్యత ఎట్టిది.
3. క్విట్ ఇండియా ఉద్యమం ప్రాధాన్యత తెలపండి.
4. జలియన్ వాలాబాగ్ దురంతం గూర్చి వ్రాయండి.

**–ఆచార్య కె. సుబ్రమణ్యం.**

# భాగం – 25 : భారతదేశ భౌగోళిక లక్షణాలు

## విషయక్రమం


25.0 ఉద్దేశాలు
25.1 పరిచయం – ప్రదేశం, విస్తీర్ణత
25.2 మూడు ప్రధాన భౌగోళిక ప్రాంతాలు
- 25.2.1 హిమాలయ పర్వతాలు
- 25.2.2. మైదాన ప్రాంతాలు
- 25.2.3 ద్వీపకల్పం

25.3 వాతావరణం
25.4 వనరుల ప్రాంతీయ అసమానతలు, వాటి ఉపయోగం
25.5 సారాంశం
25.6 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు
25.7 మాదిరి పరీక్ష ప్రశ్నలు


## 25.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- భారత ఉపఖండం ప్రధాన భౌగోళిక లక్షణాలను గుర్తించగలుగుతారు.
- దేశ ఏకత్వంలో గల భౌతిక వైవిధ్య స్వభావాన్ని వివరించగలుగుతారు.

## 25.1 పరిచయం – ప్రదేశం, విస్తీర్ణత

BRAOU

నైసర్గిక భిన్నత్వాలలోని ఏకత్వ ప్రతీకయే భౌగోళిక స్వరూపం. సామాజిక, ఆర్థిక సాంస్కృతిక భిన్నత్వాలు, ప్రాంతాలు, అంతర్గత ప్రదేశాలు భారతదేశ భౌగోళిక స్వరూపానికి తోడుగా వున్నాయి.

భారత దేశం 8° 4' ఉత్తర అక్షాంశము నుండి 37° 6' ఉత్తర అక్షాంశము వరకు, 68° 7' తూర్పు రేఖాంశం నుండి 97°25' తూర్పు రేఖాంశాల మధ్య గల 3.2 మిలియన్ల చదరపు కిలో మీటర్ల భూభాగంలో విస్తరించి వుంది. ఉత్తర దక్షిణాల మధ్య గల నైసర్గిక దూరం సుమారు 3,200 కిలో మీటర్లకు పైగా వుంది. అలాగే తూర్పు పడమరల మధ్య దూరం 3000 కిలో మీటర్లకు పైగా వున్నది.

భారతదేశ భౌగోళిక స్వరూపం, భారతదేశపు పొరుగు రాజ్యాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను కూడా కలుపుకొని దక్షిణ మధ్య ఆసియాకు చెందిన మహా ద్వీపకల్పంగా వ్యవహరింప బడుతున్నది. ఈ ద్వీపకల్పం హిందూ మహాసముద్రంలోకి చొచ్చుకొని పోయి ఉపఖండంగా కూడా వ్యవహరింపబడుతున్నది. ఉత్తరదిక్కున ఆసియాఖండ భూభాగంలో భారత దేశం ఎత్తైన శిఖరాలు గల హిమాలయ పర్వతాలచే వేరుచేయబడి ఉన్నది. పశ్చిమ దిక్కున ఆఫ్రికా ఖండం, సౌదీ అరేబియాలతోను; తూర్పు దిక్కున బర్మా, థాయిలాండ్, మలేషియా, దేశాలు ఆస్ట్రేలియా ఖండంతో హిందూమహాసముద్రం భారత దేశాన్ని వేరు చేస్తున్నది. భారత దేశ నైసర్గిక స్వరూపం త్రిభుజాత్మకంగా వున్నది. త్రిభుజ భూమిగా హిమాలయాలు వుండి, బంగాళఖాతం, అరేబియా సముద్రాలను వేరుపరుస్తూ భారత దేశం హిందుమహా సముద్రంలోకి చొచ్చుకొని పోయినట్లుగా వున్నది. భారత ద్వీపకల్పం దక్షిణంగా హిందూమహా సముద్రంలోకి చొచ్చుకొనిపోయినట్లు వున్నందున దేశానికి దాదాపు 9040 కిలో మీటర్ల తీరరేఖలు ప్రసాదించింది. భారత దేశపు భూసరిహద్దులు తీర రేఖను మించి 15,200 కి.మీ. దూరం వరకు విస్తరించి వున్నది. సుదీర్ఘంగాను, విస్తృతంగాను పర్వత ప్రాంతాలుగా వున్న భూసరిహద్దు కనుమలున్న కొద్ది చోట్ల తప్ప మిగతా ప్రాంతంలో భారత దేశాన్ని మిగతా పొరుగు రాజ్యాల నుండి వేరు పరుస్తున్నది. దేశంలో కూడా ప్రాంతాల మధ్య దూరం విస్తారంగా వున్నందువల్ల ప్రాంతాల మధ్య భేదాలు బాగా కన్పిస్తుంటాయి. అయితే నైసర్గికమైన భేదాలే ఈ రోజుల్లో దృఢమైన ఆటంకాలుకావు. ఆధునిక శాస్త్రపరిజ్ఞానం దూరాన్ని జయించింది.

వార్తా సౌకర్యాలలోను, రవాణా సాధనాలలోను వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు దూరాన్ని కప్పించకుండా మాయం చేశాయి. భూగోళమందు భారతదేశం ఆసియా, యూరోపు, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలకు మధ్య భాగాన వున్నది. అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు చాల దగ్గరలో వున్నది. అందువల్లనే భారతదేశం వివిధ సంస్కృతులకు, వాతావరణ స్థితిగతులకు జీవనసంబంధ విషయాలకు సంయోగ కేంద్రమునందు వున్నది.

భారత దేశపు నైసర్గిక వైవిధ్యాలలోని స్వభావ పరిణామాలను అర్థం చేసుకోవటానికి అందుకు దోహదపడుతున్న ప్రధాన నైసర్గిక గుణాలను మనం పరిశీలించాల్సి వుంది. ప్రధాన నైసర్గిక లక్షణాలలో మృత్తికలు, వాతవరణం, నీటి పారుదల, పంట భూములు, చెట్లుచేమలు ముఖ్యమైనవి. ఆయా ప్రాంతాల పరిమాణ స్వరూపాలను బట్టి ప్రధాన నైసర్గిక లక్షణాలు పరస్పరం ఆధారపడి వుంటాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 1

(1) భారత దేశం దక్షిణ మధ్య ఆసియాలోని ఒక మహా ద్వీపకల్పంగా ఎందుకు భావించబడుతుంది?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 25.2 మూడు ప్రధాన భౌగోళిక ప్రాంతాలు

భారతదేశపు ప్రధాన నైసర్గిక ప్రాంతాలు మూడు : (1) హిమాలయా పర్వతాలు, (2) గంగా, సింధు, బ్రహ్మపుత్ర నదుల మైదాన ప్రాంతాలు, (3) ద్వీప కల్పపు పీఠభూమి. ఈ పీఠభూమికి యిరు ప్రక్కలా గల తీర మైదానాలు, గోదావరి, కృష్ణ, కావేరి నదులు. పైన పేర్కొనబడిన నైసర్గిక ప్రాంతాలలో కూడా స్వాభావికమైన వైవిధ్యాలు వున్నాయి. ఆ ప్రాంతాలలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక భిన్నత్వాలు కూడా స్థానం పొందాయి. ఈ నైసర్గిక ప్రాంతాల గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

BRAOU

### 25.2.1 హిమాలయ పర్వతాలు

హిమాలయ పర్వతాలు 2,500 కిలో మీటర్ల పొడవున తూర్పున బ్రహ్మపుత్ర, పశ్చిమాన సింధు నదుల మధ్య వ్యాపించివున్నాయి. హిమాలయా పర్వతాల భౌగోళిక విస్తీర్ణం 1,83,000 చదరపు కిలో మీటర్లు. వుత్తర దక్షిణాలుగా హిమాలయాల మధ్య వెడల్పు దాదాపు 160 కి.మీ. నుండి 400 కి.మీ. దాక వుంటుంది. ఈ హిమాలయ పర్వత శ్రేణుల సరాసరి ఎత్తు దక్షిణాన గల పాదగిరులవద్ద సముద్ర మట్టానికి 600 మీటర్లుగాను శివాలిక్ కొండ వరుసలు, రిడ్జిలవద్ద 6000 మీటర్లుగాను వుంటున్నది. హిమాలయా పర్వత శ్రేణులు చాలా ఎత్తైనవి కావటంవల్ల వీటి శిఖరాలు ఎల్లప్పుడూ మంచుతో కప్పబడి వుంటున్నాయి. అత్యంత ఎత్తైన లడక్ పీఠభూమి అనార్ద్ర మెట్ట ప్రాంతం. చెట్లు చేమలు లేని ప్రదేశం. ఈ పర్వత ప్రాంతాలలోనే కొన్ని ఎత్తైన శిఖరాలు వున్నాయి. వీటిలో మౌంట్ ఎవరెస్టు శిఖరం 8848 మీటర్లు, కాంచన గంగ 8598 మీటర్ల ఎత్తు వున్నాయి. హిమాచలం లేక చిన్న హిమాలయాలుగా పేర్కొన బడుతున్న పర్వతశ్రేణులు సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులో వున్నవి. ఈ ప్రాంతాలలోనే ప్రసిద్ధి గాంచిన సిమ్లా, ముస్సోరి, నైనిటాల్, మనాలి, డలౌసి లాంటి వేసవి విడిది పట్టణాలు నెలకొనివున్నాయి. హిమాలయాలలో హిమనీనాదములు, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మంచు క్షేత్రాలు కూడా వున్నాయి. మంచు క్షేత్రాలు దాదాపు 15,500 చ.కి.మీ. ప్రాంతం విస్తరించి వున్నాయి. వీటిలో పెద్దదైన గంగోత్రి హిమనీనాదం దాదాపు 24 కి.మీ. దూరం వరకు వ్యాపించి వున్నది.

ఎత్తయిన హిమాలయా పర్వతాలు, మధ్య ఆసియానుండి వచ్చే చలి, వేడి గాడ్పులకు ప్రకృతి నిర్మించిన అడ్డుగోడలవలె వున్నాయి. హిమాలయా ప్రర్వత ప్రాంతాల్లో కూడా ఎత్తు, వెడల్పులోని భేదాలను బట్టి విపరీతమైన వాతావరణ వైవిధ్యాలు నెలకొని వున్నాయి. ఎత్తులోని మార్పులకు అనుగుణంగా వాతావరణం, చెట్లు చేమల పరిస్థితులలో కూడా మార్పులున్నాయి. 12000 అడుగులకు దిగువగల పర్వత పానువులు అరణ్యాలకు

ప్రసిద్ధి కెక్కాయి. 20,000 అడుగులకు ఎత్తుగాగల ప్రదేశాలు హిమనినాదములతోను, మంచు క్షేత్రములతోను విస్తరించి వున్నాయి. ఈ రెండింటి మధ్య అనగా 20,000 అడుగులకు దిగువన 12,000 అడుగులకు ఎగువనగల ప్రాంతాలలో విస్తృతమైన పచ్చిక బయలు మైదానాలు విస్తరించి వున్నాయి. ఎత్తును బట్టి ఆయా ప్రాంతాలలో పెరుగుతున్న అడువులలోని వృక్ష సముదాయాలలో వైవిధ్యాలు వున్నాయి. 700 అడుగుల ఎత్తుదాకా ఇండియన్ సిడార్, బ్లూపైన్, వాల్నట్, విలో వృక్షాలు పెరుగుతున్నాయి. 10,500 అడుగుల ఎత్తు వరకు గల ప్రాంతాలలో కోనిఫెరస్ వృక్ష జాలం కన్పిస్తుంది. 12,500 అడుగుల ఎత్తు ప్రదేశాలలో బిర్చి ఆ తరువాత ఆల్పైన్ వృక్ష సంతతి కన్పిస్తుంటుంది. దేశంలోని అత్యున్నత ప్రమాణాలు కల కలపలో దాదాపు వాల్గివ వంతు కలప హిమాలయ పర్వత ప్రాంతాలలోనే దొరకుతున్నది.

హిమాలయ పర్వత ప్రాంతాలు కన్నులవిందైన కమనీయదృశ్యాలు. మంచుతో కప్పబడిన పర్వతశిఖరాలు, విస్తృత హిమ ప్రాంతాలు, పెద్ద పెద్ద హిమనినాదములు, జలపాతాలు, 5000 అడుగుల నుండి 16000 అడుగల దాకా వుండే లోతైన లోయలు, పర్వత సానువులు, మైదానాలు చూడముచ్చటగా వుంటాయి. సముద్రమట్టానికి 1600 మీటర్ల ఎత్తునగల చూడముచ్చటైన కాశ్మీరీలోయ కూడా హిమాలయాల ప్రాంతానికి చెందినదే.

## 25.2.2 మైదాన ప్రాంతాలు

హిమాలయ పర్వత ప్రాంతాలకు దక్షిణాన గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదుల వరప్రసాదమైన మహా మైదానమున్నది. హిమాలయాల నుంచి ప్రవహించే నదులు, ఒండ్రు మట్టిని తీసికొని వచ్చి మైదాన ప్రాంతాన్ని సంపన్నం చేస్తాయి. గంగానది దాని ఉపనదులు కలిసి మొత్తం 8047 కిలోమీటర్ల దూరం ప్రవహిస్తున్నాయి. బ్రహ్మపుత్రానది భారతదేశంలో 4000 కి.మీ. దూరం ప్రవహిస్తున్నది. ఈ మహా మైదానం 150 నుండి 300 మైళ్ళ వెడల్పుతో 1500 మైళ్ళ దూరం వరకు విస్తరించి వున్నది. ఈ మహా మైదానంలో గంగానది మైదానప్రాంతం చాల పెద్దది. ప్రజాజీవనంలో కీలకమైనపాత్రను నిర్వహిస్తున్నది. హిమాలయాలనుండి ప్రవహిస్తున్న నదులు, ద్వీపకల్పం నుండి ప్రవహిస్తున్న నదులు మైదాన ప్రాంతం గుండా ప్రవహిస్తున్నాయి. మహా మైదానం సముద్రం వైపుకు కొంత వంగినట్లుగా వుంది. మైదాన ప్రాంతంలో స్థానికమైన వైవిధ్యాలు ఆయా గ్రామీణ ప్రాంతాల జీవన విధానాలపై ప్రబల ప్రభావాన్ని కనబరుస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో జనాభా దట్టంగాను, మరికొన్ని ప్రాంతాలలో జనాభా పలుచగాను వుంటున్నది. శివాలిక్ కొండలకు దిగువనగల ప్రాంతంలో పెద్ద రేణువులు వున్న ఇసుక, గులకరాళ్ళు ఎక్కువ వడిగా ప్రవహించి నదులవల్ల నిక్షేపితమైనాయి. ఈ పర్వతపాద మైదానాన్ని 'బాబర్ భూమి' అంటారు. దీని దిగువన గల నేలలు చిత్తడిగావుండి తెరై భూములుగా పిలువబడుతున్నాయి. అడువులుకూడా విరివిగానే వున్నాయి. వరద మైదానాలకు పల్లంగా వున్న భూములను ఖాదర్ భూములని పిలుస్తున్నారు. నదీలోయలకు ఎత్తుగా వుండి భంగర్ భూములుగా కూడా పిలవబడుతాన్నాయి. ఈ మైదానంలో ప్రవహించే నదుల గట్లతో కూడిన ఎత్తయిన భూములను భంగర్‌లని, నదుల మైదానాల ప్రాంతాలను ఖాదర్ అని అంటారు. నదీ మైదాన ప్రాంతాలు పొరలు పొరలుగా వున్నాయి. పొరలు పొరలుగా వున్న భూములు వివిధ పద్ధతులద్వార చదను చేయబడుతున్నాయి. భూముల వాలును బట్టి, భూగర్భ నీటిమట్టం, నీటి పారుదల సౌకర్యం. భూసార వైవిధ్యాలు చాలా వున్నాయి. ప్రాంతీయమైన వాతావరణ స్వభావాలను బట్టి మహా మైదానాన్ని మూడు ప్రధాన ప్రాంతాలుగా వర్గీకరించవచ్చును. ఈ మూడు ప్రధాన ప్రాంతాలు : (1) తేమగల పశ్చిమ ప్రాంతం (పంజాబు మైదానం), (2) తేమగల తూర్పు ప్రాంతం (గంగ, బ్రహ్మపుత్ర నదుల డెల్టా), (3) మధ్యస్థంగా ఆర్ద్రతకల మైదాన ప్రాంతం. భూములలోని వైవిధ్యాలు, జలనిక్షేపాలు, వాతావరణ భిన్నత్వంవల్ల పంటలు, పంటలు పండించే విధానాలలో కూడా వైవిధ్యం స్థానం కల్పించుకొన్నది. దేశపు ప్రధాన వ్యవసాయిక క్షేత్రం ఈ మహా మైదాన ప్రాంతం, పంటల వుత్పత్తులు అధికంగా వుంటున్నాయి. జనాభాకూడా దట్టంగానే వున్నది.

## 25.2.3 ద్వీపకల్పం

వాయువ్య దిక్కున థార్ ప్రాంతం నుండి ఈశాన్య దిక్కున షిల్లాంగ్ ప్రాంతం వరకు ద్వీపకల్పం 2500 కి.మీ. వెడల్పున వుంది. దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి వున్నది. ద్వీపకల్పం మొత్తం వైశాల్యం దాదాపు 25 మిలియన్ల చదరపు కిలోమీటర్లు.

BRAOU

ద్వీపకల్పంలో నైసర్గిక వైవిధ్యాలు చాలా వున్నాయి. ఈ ద్వీపకల్పంలో అల్ప వర్షపాతపు థార్ ఎడారి, ఆరావళి పర్వత శ్రేణులు, విపరీత వర్షపాతపు షిల్లాంగ్ పీఠభూములు కూడా వున్నాయి. నర్మదా, తపతి, మహానది, కృష్ణ, గోదావరి, కావేరి-ద్వీపకల్పం గుండా ప్రవహిస్తున్నాయి. ఆర్ద్రతకల పశ్చిమ తూర్పు కనుమల ప్రాంతాలు, నదీతీర మైదానాలతోను, ద్వీపకల్పం నిండి వున్నది. ఇవన్నీ ద్వీపకల్పపు నైసర్గిక వైవిధ్యాలను సూచిస్తున్నాయి. ద్వీపకల్పానికి పడమర దిక్కున పశ్చిమ కనుమలు అంచులవలె లేచి వున్నాయి. పర్వత శ్రేణుల ఎత్తు తక్కువగావున్నప్పటికీ హిమాలయ పర్వత శ్రేణులను పోలి వుంటాయి. పశ్చిమ కనుమల వుత్తరం నుండి దక్షిణానికి 1200 కి.మీ. పొడవున 5 నుండి 10 కి.మీ. వెడల్పును కలిగివున్నాయి. పర్వత శ్రేణుల ఎత్తు 300 నుండి 1500 మీటర్ల దాకా వున్నది. దిగువ పర్వత సానువులలో (300-800 మీటర్ల ఎత్తుగల) ఆకులు రాల్చే అడవులు వున్నాయి. అంతకంటె ఎత్తు ఎక్కువగల ప్రదేశాలలో పచ్చని అరణ్యాలు వున్నాయి. ఎత్తు, వర్షపాతం, అనార్ద్ర పరిస్థితులలోని మార్పులు చెట్టుచేమల వృద్ధిలో తేడాలను ప్రతిబింబిస్తాయి. మైదానపు అడుగు భాగంలో, పర్వత సానువులలో వరి, సుగంధ ద్రవ్యాలు పండించబడుతున్నాయి. ఎత్తైన ప్రదేశాలు ప్రకృతి సంపదను సంతరించుకొని దట్టమైన అడవులతో నిండివున్నాయి. మధ్యస్థంగా గల భూములు కాఫీ, టీ, రబ్బరు తోటలకు వినియోగపడుతున్నాయి. ద్వీపకల్పపు తూర్పు సరిహద్దున తూర్పు కనుమలు వుత్తర దక్షిణ దిశలుగా వ్యాపించి వున్నాయి. ఇవి పశ్చిమ కనుమల కంటె చాలా తక్కువ ఎత్తులో వున్నాయి. ఎక్కువలో ఎక్కువ ఎత్తు సముద్ర మట్టానికి 900 మీటర్లకు పైగా వున్నది. ఇందులో మెట్టప్రాంతాలు, పచ్చటి అరణ్యాలు బాగా వున్నాయి. వుత్తర భాగాన గల చింతపల్లి అరకులోయ ప్రాంతాలు స్థానికంగా అయన రేఖా శీతోష్ణస్థితిని కలిగి వున్నాయి.

తూర్పు పశ్చిమ తీరాల పొడవు 9040 కి.మి. ఇంతటి సుదీర్ఘమైన తీరరేఖ ద్వీపకల్పపు నైసర్గిక వైవిధ్యాలకు మరింతగా తోడ్పడుతున్నది. తేమగల పశ్చిమ తీరప్రాంతం, తేమ ఎక్కువగా వుండే తూర్పు తీరప్రాంతం, మహానది, గోదావరి, కృష్ణ కావేరి నదుల ద్వీపకల్పంలోని భిన్నత్వాలకు నిదర్శనాలుగా నిలుస్తాయి. పశ్చిమ తీర మైదానం చాల సన్నగా వుంది. తూర్పు తీర మైదానం పశ్చిమ తీర మైదానం కంటె ఎక్కువగా విశాలంగా వున్నది.

మృత్తికలలోని భేదాలు, వాతవరణం, చెట్టు చేమలను బట్టి వివిధమైన భూములు వున్నాయి. అనార్ద్ర, ఆర్ద్ర ఎడారి భూములు, పర్వత భూములు, ఎర్రటి భూములు, నల్లరేగడి భూములు, నదీమైదానాలలోని ఒండ్రుమట్టి నేలలు తీర మైదానాలు మొదలైన అన్నిరకాల భూములు మన దేశంలో వున్నాయి. భూములలోని వైవిధ్యం పంటల దిగుబడిలో బాగా కన్పిస్తుంది.

BRAOU

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

---

(1) భారత దేశంలోని విభిన్న భౌతిక ప్రాంతాల పేర్లను వివరించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

(2) హిమాలయాలలోని వేసవి విడిది పట్టణాల పేర్లను తెలపండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................



INDIA
PHYSIOGRAPHIC REGIONS
PAKISTAN
INDIAN DESERT
GANGA
TROPIC OF CANCER
BANGLADESH
BURMA
ARABIAN SEA
BAY OF BENGAL
SRI LANKA
THE HIMALAYAS
THE PENINSULAR PLATEAU
THE GREAT PLAIN AND COASTAL PLAINS
100 0 100 300 500 KMS
70°
80°
85°
90°
95°
35°
30°
25°
20°
15°
10°N
75°E
P NRAO

## 25.3 వాతావరణం

ఉత్తర దక్షిణ, తూర్పు పడమరల నైసర్గిక వైవిధ్యాలలో వాతావరణం ఒక్కటే ఏకత్వాన్ని సూచిస్తున్నది. ఋతువులు, ఋతుపవనాలు, నదీ ప్రవాహ స్థితిగతులను, జలనిక్షేపాలను, జలవిద్యుచ్ఛక్తి స్థితిని సూచిస్తుంటాయి. నదీ ప్రవాహాలలోని నీటిలో దాదాపు 95 శాతము నీరు ఋతుపవనాలయిందు మాత్రమే ప్రవహిస్తుంటుంది. పశ్చిమాన థార్ ఎడారిలో 500 మిల్లీమీటర్లు, తూర్పున షిల్లాంగ్ పీఠభూమిలోని చిరపుంజీలో 11,400 మిల్లీమీటర్ల వర్షపాతము వుంటున్నది. నైసర్గిక ప్రాంతాల భిన్నత్వంలో ఋతుక్రమం ఒక్కటే దేశమంతటా ఒకే విధంగా వుంటున్నది. దేశంలోని ఋతువులను ఎండాకాలం, వానాకాలం, చలికాలంగా గుర్తించవచ్చును. వర్షపాతంలోని భిన్నతలకు అనుగుణంగా పంటలు ఋతువులు నెలకొని వున్నాయి. దేశంలో ఒక పంట, రెండు పంటలు, మిశ్రమ పంటలు పండించబడుతున్నాయి.

ఆధునిక వ్యవసాయంలో సంకరజాతి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, సక్రమనీటి పారుదలను వుపయోగిస్తున్న రైతులు ఋతుక్రమానికి బద్ధులైవుండుట లేదు. పంటకాలాన్ని విత్తనం వేసిన నాటినుంచి లెక్కించాల్సిందే గాని ఋతువులను బట్టి పరిగణించ వీలులేదు. నీరు పుష్కలంగా లభిస్తున్నందువల్ల, అనుకూలం కాని వాతావరణ పరిస్థితులను తట్టుకోటానికి, తమకు అనుకూలమైన కాలమందే విత్తనాలు చల్లుతారు. ఒక పంటకూ మరొక పంటకు విరామకాలం ఎక్కువగా లేకుండా సంవత్సరంలో యిదివరకటికంటె ఎక్కువ పంటలను పండిస్తున్నారు. దీని పర్యవసానంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరం పొడుగున ముమ్మరంగా పని లభిస్తున్నది. సాంప్రదాయకమైన వ్యవసాయపు పనిపాటలులేని కాలం తగ్గటమో లేక పూర్తిగా లేకుండా పోవటమో జరుగుతున్నది. ఈ విధమైన ఆధునికీకరణం వల్ల వ్యవసాయ రంగంలో పాతపద్ధతుల స్థానంలో కొత్త పద్ధతుల అవతరించాయి. పూర్వం గోదావరి జిల్లా ప్రాంతంలో వర్షాకాలపు వరికోతల తరువాత, రెండోపంట వేయటానికి మధ్యలో చిరుధాన్యాల పంటలు వేసేవారు. తరతరాలుగా వస్తున్న ఈ సాంప్రదాయిక పద్ధతికి స్వస్తిపలికి అనుకూలంగా లేని వాతవరణ పరిస్థితులను తట్టుకొనే సంకర జాతి వరివంగడాలను మొదటి పంట కోయగానే రెండవ పంటగా వేస్తున్నారు. పూర్వం గోదావరి కాలువలో నీరు వున్నప్పటికి అనుకూల వాతావరణ పరిస్థితులుంటాయని భావించిన వెంటనే రెండో పంట వేసేవారుకాదు. ఇప్పటికి నీటి పారుదల సౌకర్యాలులేని వర్షాధార ప్రాంతాలలో ఋతుక్రమాన్ని బట్టియే పంటలు వేస్తున్నారు. జల విద్యుచ్ఛక్తి వుత్పత్తి వర్షాధారాల నదుల మీద ఆధారపడి వుండటం వల్లకూడా వ్యవసాయపు పనులు ఋతుపవనాల మీదనే ఇంకా ఆధారపడవలసి వస్తున్నది. పట్టణాలకు నగరాలకు అవసరమయ్యే త్రాగే నీటికి కూడా ఋతుపవనాల మీద ఆధారపడ్డ చెరువులు, జలాశయాల మీదనే ఆధారపడవలసి వస్తున్నది.

BRAOU

చలికాలంలో విపరీతంగా మంచు కురిసే హిమాలయా ప్రాంతాలు, చలి ఎక్కువగా వుండే గంగా, సింధూ నదీ మైదానాలలో తప్ప మిగితా ప్రదేశాలలో వివిధ ఋతువులలోని ఉష్ణోగ్రతలలో పెద్దగా వైవిధ్యాలు లేవు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

(1). నైసర్గిక వైవిధ్యాలలో ఏకాత్వాన్ని సాధించే అంశం ఏది?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 25.4 వనరుల ప్రాంతీయ అసమానతలు–వాటి ఉపయోగం

ప్రాంతీయమైన నైసర్గిక వైరుధ్యాల వల్ల ఆయా ప్రాంతాలలోని వనరులు, వాటిని ఉపయోగించుకోవటంలోను భిన్నత్వం కనిపిస్తుంది. ఆహారధాన్యాలు, నూనెలు, తృణధాన్యాలు, మసాలా దినుసులు, టీ, కాఫీ, రబ్బరు తోటలు, ఫలవృక్షాల తోటలు, ఆర్ద్ర, అనార్ద్ర ప్రాంతాల అడవులు,ఆయా ప్రాంతాలలోని వృత్తికలు, వాతావరణం, భూముల సారంమీద ఆధారపడివున్నాయి. ఖనిజ వనరులైన బొగ్గు, పెట్రోలియమ్, ముడి ఇనుము, మాంగనీసు, మైకా,

ప్రాంతీయంగా అచ్చటచ్చట కేంద్రీకరింపబడి వున్నాయి. ద్వీపకల్పంలో గోదావరినది, దామోదరలోయ మధ్యగల ప్రాంతాలలో ఖనిజ సంపద విరివిగా లభ్యమవుతున్నది.

ప్రాంతీయ నైసర్గిక వైరుధ్యాలు వ్యవసాయరంగాన్ని ఎలా ప్రభావపరుస్తున్నాయో మనం ఈ క్రింది ఉదాహరణ ద్వారా గ్రహించవచ్చు. భూమధ్యరేఖ వాతావరణం కల్గి 2500 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతంకల దక్షిణ, పశ్చిమ తీరంలో వర్షాధార వ్యవసాయమే చేయబడుతున్నది. నీటి పారుదల గల వ్యవసాయం నామమాత్రంగానే వున్నది. ఒండ్రుమట్టి, ఇసుకనేలలు గల ప్రాంతాలలో కొబ్బరితోటలు, మిరియాలు, పోకచెట్లు, సగ్గుబియ్యం పంటలతో సహా సాలీన రెండుసార్లు వరిపంట పండించబడుతున్నది. పశ్చిమ కనుమల ప్రాంతంలోని లోయలు సముద్రమట్టానికి 600 - 1000 మీటర్ల ఎత్తుగల ప్రదేశాలలో సాలీన 2500 - 1250 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం వుంటున్నది. లోయ ప్రాంతాలలో వరి, పప్పుధాన్యాలు, చెరకు పంటలు పండింపబడుతున్నాయి. పర్వత సానువులు వ్యవసాయానికి అనుకూలంగా లేనందువల్ల, ఆ ప్రాంతాలలో మామిడి తోటలు, జొన్న పంట పండించబడుతున్నాయి. గంగానది డెల్టాలోని వర్ష మైదానం సాలీన 1400 మిల్లీ మీటర్ల వర్షపాతం కల్గి ప్రాంతమంతటా సల్లటి ఒండ్రుమట్టితో కప్పబడి యున్నది. లోతున నేలల్లో జనపనార విరివిగా పండిస్తున్నారు. హిమాలయాల్లోని ఎత్తైన పర్వతాల మధ్యగల పీఠభూములు సాలీన 250 మి.మీ వర్షపాతాన్ని పొందుతున్నాయి. ఈ ప్రదేశంలో శీతాకాలమందు చలి విపరీతంగా వుంటుంది. ఇచ్చట వ్యవసాయానికి నీటి పారుదల సౌకర్యం చాల అవసరం కనుక గోధుమ, బార్లీ, బంగాళదుంపల పంటలు సాలీన ఒక్కసారి పండించబడుతున్నాయి. అనార్ద్రతకల థార్ ఎడారిలోని ఇసుకభూములు వ్యవసాయరంగానికి అంతగా అనుకూలమైనవిగావు. సాలీన 200 - 300 మి.మీ వర్షపాతం మాత్రమే పొందుతున్నది. చాలా ప్రదేశాలలో నీటిపారుదల సౌకర్యంలేదు. ఈ ఎడారి ప్రాంతంలో ప్రధానమైన జీవనోపాధి పశువులు, గొర్రెలు, మేకలు, ఒంటెల పెంపకం. ఈ విధమైన వ్యవసాయ పద్ధతులలోని వైవిధ్యాలు భారతదేశంలోని వివిధ ప్రాంతాల నైసర్గిక స్వభావాలను వెల్లడిస్తున్నాయి.

ఈ రకమైన నైసర్గిక వైవిధ్యాలు, జనాభా విభజనలోను, జనజీవన విధానంలోను తమ ప్రభావాన్ని కలుగచేస్తున్నాయి. భారతదేశ జనాభాలో నగరవాసులకంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలే ఎక్కువగా వున్నారు. అందువల్లనే భారత దేశాన్ని గ్రామీణ ప్రాంతాల దేశంగా వర్ణిస్తున్నారు. మృత్తికలు, వాతావరణం, చెట్లు చేమలు, భూములు, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితి దేశంపై ప్రధాన ప్రభావాన్ని కలుగజేస్తున్నాయి. నదీ మైదాన ప్రాంతాలు, సారవంతమైన తీరమైదానాలు అధిక వర్షపాతంతో జనాభా సాంద్రత (ప్రతి చదరపు కిలో మీటరుకు 800 మందికన్నా ఎక్కువ) ఎక్కువగా కల్గి వున్నాయి. మరికొన్ని ప్రాంతాలలో జనాభా చ.కి.మీ 50 మంది కన్నా ఎక్కువలేరు. నీటిపారుదల సౌకర్యంలేని ఎడారి ప్రాంతంలోను, దట్టమైన అరణ్యాలుకల పర్వత ప్రాంతాలలోను చ.కి.మీ. 10 కంటే ఎక్కువ మంది నివసించటం లేదు. వ్యవసాయానికి బాగా అనుకూలంగా వున్న గంగానదీమైదాన ప్రాంతం, తూర్పు డెల్టాతో సహా తీరమైదానాలలో గ్రామీణ జనాభా సాంద్రత చాల ఎక్కువగా వున్నది. కొన్ని ప్రదేశాలలో చ.కి.మీ.800 మంది నుండి 1000 మంది దాకా నివసిస్తున్నారు. ఈ ప్రాంతాలను " మానవ చీమల పుట్టలు"గా వ్యవహరిస్తున్నారు. పరిశ్రమలు, నగరాలు, ప్రయాణ సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందుతుండటం వల్ల గ్రామీణ జనాభాలో మార్పులు వస్తున్నాయి. మృత్తికలు, పంట భూముల సారం అనేవి ఉత్పత్తి, గ్రామీణ జనాభా స్వరూపాలపై బాగా ప్రభావాన్ని కలుగ చేస్తున్నాయి.

గ్రామీణ, పట్టణ జనాభాలు నైసర్గిక స్వరూపంవలె విభజింపబడి వున్నాయి. జనాభాను వృత్తులను బట్టి ఆర్థికంగాను, కుల, మత, భాషలను బట్టి సామాజికంగాను విభాగించవచ్చును. జనాభా వర్గాలలోని సంచార జాతులు, ఆటవిక, తెగలు, మత్స్యకారులు సామాజికంగా విభాగింపబడి వున్నారు. ఆయా ప్రాంతాల భిన్న నైసర్గిక స్వరూపాలను బట్టి ప్రజల జీవన విధానంలోను వైవిధ్యాలు ప్రదర్శితమై యున్నాయి.

హిమాలయ ప్రాంతాల ఆర్థిక పరిస్థితికి పచ్చికబయళ్ళ జీవితమొక ప్రత్యేకత. మానవ మనుగడకు జంతుజాలము చాల అవసరం. పచ్చిక బయళ్ళలో వుండే సంచారతెగలు చలి బాగావున్న రోజుల్లో ఎత్తుప్రదేశాలనుండి తక్కువ ఎత్తుగల ప్రదేశాలకు వలస వెళ్తుంటారు. వేసవికాలం ప్రారంభంకాగానే మళ్ళీ తమతమ ఎత్తు ప్రదేశాలకు తిరిగి చేరుకుంటారు. ఎత్తైన ప్రదేశాల పచ్చికబయళ్ళ మార్గాలలో తాత్కాలిక వసతులను కల్పించు కుంటారు. ఈ విధమైన జీవన విధానాన్ని ట్రాన్స్యుమన్స్ (Transhumance) అని పిలుస్తున్నారు. భారతదేశంలో సంచార తెగలు పచ్చికబయళ్ళ ప్రాంతాలలోను, పచ్చికబయళ్ళులేని ప్రాంతాలలోను నివసిస్తున్నారు. పచ్చికబయళ్ళు వుండే తెగలవారు ఎడారి ప్రాంతంలో ఒంటెలను, ఎత్తైన హిమాలయా ప్రాంతంలో జడలబర్రెలను, ఆర్ద్ర, అనార్ద్ర ప్రాంతాలలో గొర్రెలు,మేకలు, బర్రెల పెంపకంతో కాలం గడుపుతున్నారు. పచ్చికబయళ్ళుకాని ప్రాంతాలలోని సంచారతెగలవారు వేటగాండ్రుగాను, మత్స్యకారులుగాను, వృత్తికారులుగాను జీవిస్తున్నారు.

BRAOU

గిరిజనులు పర్వతారణ్యాలలోను, మైదాన ప్రాంతాలలోను, వివిధ మతాలు, భాషలు, కులాలు కల్గి జీవనం సాగిస్తున్నారు. పర్వతారణ్యాలలో వుండు తెగలు ప్రత్యేకమైన వ్యవసాయ పద్ధతిని అనుసరిస్తున్నారు. దీనినే తూర్పుకనుమలలో "పోడు" అని, ద్వీపకల్పపు పీఠభూమిలోని మధ్య ప్రాంతపు కొండలలో "బేవార్" అని, ఈశాన్య పర్వతాలలో "జూమ్" అని వ్యవహరిస్తున్నారు. ఈ పద్ధతి వ్యవసాయంలో అడవిలో కొంతమేర చెట్లు నరికి తగులబెట్టి చదును చేసి విత్తనాలు చల్లుతుంటారు. కొన్ని సంవత్సరాల తరువాత ఈ ప్రదేశాన్ని మార్చి మరొక చోట యిదే రకమైన పద్ధతిలో వ్యవసాయం సాగిస్తుంటారు. నేల సారాన్ని బట్టి వ్యవసాయాన్ని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారుస్తుంటారు.

9040 కి.మీ. పొడవు గల తీరం వెంబడి మత్స్యకారులు వందలాది గ్రామాలలో జీవిస్తున్నారు. ఆ గ్రామీణ ప్రాంతాల జనాభాలో మత్స్యకారులు ప్రధాన భాగస్థులుగా వుండి నైసర్గిక పరిస్థితుల కనుగుణంగా జీవనం సాగిస్తుంటారు. తీరంలోని నెచ్చలనీరు గల ప్రదేశాలలోను, లోతైన సముద్ర ప్రాంతాలలోను చేపలు పట్టి జీవనం గడుపుతుంటారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి -- అభ్యాసం 4

(1) ట్రాన్స్‌హ్యూమన్స్ అంటే ఏమిటి?

(2) పోడు వ్యవసాయం అంటే ఏమిటి?

BRAOU

## 25.6 సారాంశం

1961 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం 361 మిలియన్లుగా వున్న భారతదేశ జనాభా 1981 జనాభా పరిగణనలో 685 మిలియన్లకు పెరిగింది. జనాభా పెరుగుదల దేశంలోని వనరుల మీద బాగా ప్రభావాన్ని కలుగజేస్తున్నది. మానవులకు, పరిసరాలకు మధ్యగల సమతౌల్యంలో మార్పులు సంభవిస్తున్నాయి. వ్యవసాయ పరిశ్రమల రంగాలలో అభివృద్ధి ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి ఒకే తీరున వుండుటలేదు. ప్రజల జీవన విధానంపై అభివృద్ధి ప్రభావం ఒకే తీరుగా వుండటం లేదు. వివిధ ప్రాంతాలలోని వనరుల కేంద్రీకరణ, పరిశ్రమాభివృద్ధి ఆయా ప్రాంతాల మధ్య పరస్పర ఆధారానికి ప్రజల వలసలకు కారణమవుతున్నది.

సాంకేతిక పరిజ్ఞానంతో సాధించబడిన అభివృద్ధి వల్లనూ, ఉత్పత్తి సరపరా విధానాలలో వచ్చిన మార్పులవల్లనూ నైసర్గిక ప్రభావం క్రమంగా తగ్గిపోతున్నది. అయినప్పటికి భారతదేశానికి ప్రకృతి వైపరీత్యాలైన వరదలు, కరువులు తప్పటంలేదు. నదీ మైదానాలలోను, తీర ప్రాంతాలలోను వరద ప్రమాదాలు సంభవిస్తూనే వున్నాయి. దక్కను పీఠభూమిలోని ఆర్ద్ర, అనార్ద్ర ప్రాంతాలలోను వరద ప్రమాదాలు సంభవిస్తూనే వున్నాయి. తూర్పు కోస్తా ప్రాంతం తరచు తుఫానులకు గురౌతున్నది. జనాభాలోని 80 శాతం మంది ప్రజలు సాగుకు వీలైన ఋతుపవనాల మీద ఆధారపడిన 70 శాతం భూమి మీదనే ఆధారపడి జీవిస్తున్నారు.

మూడు దశాబ్దాలుగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధించబడుతున్నప్పటికీ నైసర్గిక వైవిధ్యాల ప్రభావాలు యింకా కొనసాగుతూనే వున్నాయి. భారతీయ సమాజంవలె భారత దేశంలోని నైసర్గిక భాగాలు గూడా వర్గీకరింపబడి వున్నాయి.

## 25.7 మీ అవగాహనను పరీక్షించుకోండి – జవాబులు

అభ్యాసం 1

(1) పొరుగు రాజ్యాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను కలుపుకొని భారత దేశాన్ని దక్షిణ మధ్య ఆసియాకు చెందిన మహా ద్వీపకల్పంగా వ్యవహరింపబడుతున్నది.

అభ్యాసం 2

(1) భారతదేశ ప్రధాన భౌగోళిక ప్రాంతాలు : (అ) హిమాలయ పర్వతాలు (ఆ) నదీమైదాన ప్రాంతాలు, (ఇ) ద్వీపకల్ప పీఠభూమి

(2) సిమ్లా, ముస్సోరీ, నైనిటాల్, మనాలి, డలౌసీ అనేవి హిమాలయాలలోని ప్రధాన వేసవి విడిది ప్రదేశాలు.

అభ్యాసం 3

(1) ఉత్తర – దక్షిణ, తూర్పు–పడమరల నైసర్గిక వైవిధ్యాలలో వాతావరణం ఒక్కటే ఏకత్వాన్ని సూచిస్తుంది.

అభ్యాసం 4

(1) పచ్చిక బయళ్ళలో ఉండే సంచార తెగలు చలి భాగాఉన్న రోజులో ఎత్తు ప్రదేశాలనుండి తక్కువ ఎత్తుగల ప్రదేశాలకు, వేసనికాలం ప్రారంభం కాగానే మళ్ళి ఎత్తు ప్రదేశాలకు వెళ్తూవుంటారు. ఎత్తైన ప్రదేశాల పచ్చిక బయళ్ళ మార్గాలలో తాత్కాలిక వసతులు కల్పించుకుంటారు. ఈ విధమైన జీవన విధానాన్ని ట్రాన్స్హ్యుమన్స్ అంటారు.

(2) పర్వతారణ్యాలలో ఉండే తెగలు అడవిలో కొంతమేర చెట్లను నరికి తగులబెట్టి, చదునుచేసి విత్తనాలు చల్లుతుంటారు. కొన్నిసంవత్సరాల తరువాత ఈ ప్రాంతాన్ని మార్చి వేరే ప్రాంతంలో ఇదే రకం వ్యవసాయం చేస్తుంటారు. భూసారాన్ని బట్టి వ్యవసాయం ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి మారుస్తుంటారు. దీన్నే పోడు వ్యవసాయం అంటారు.

BRAOU

## 25.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. **ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి :**

1. భారతదేశ భౌగోళిక లక్షణాలేట్టివి
2. "భారతదేశ భౌగోళిక స్థితి ఏకత్వంలోనే భిన్నత్వాన్ని ప్రతిబింబిస్తుంది" చర్చించండి.
3. భారతదేశ వాతావరణ విశిష్ట లక్షణాలను పేర్కొనండి.
4. వ్యవసాయరంగాన్ని మనదేశ భౌగోళిక లక్షణాలు ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి.

II. **ఈ క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. పంట మార్పిడి లేదా పోడు వ్యవసాయం అంటే ఏమిటి?
2. "ట్రాన్స్ హుమన్స్" అంటే ఏమిటి?
3. భారతదేశాన్ని ద్వీపకల్పం అని ఎందుకంటారు.
4. భారతదేశ ప్రదేశం, పరిమాణాన్ని (విస్తీర్ణతను) వివరించండి.

– ఆచార్య వి.యల్.యస్.ప్రకాశ రావు

# భాగం–26 : భారత దేశ ఆర్థిక లక్షణాలు

విషయక్రమం

26.0 ఉద్దేశాలు
26.1 పరిచయం
26.2 జనాభా స్వరూపం
26.3 వ్యవసాయ లక్షణాలు
26.3.1 భూ పంపిణీ విధానం
26.3.2 వ్యవసాయ కార్మికులు
26.4 పారిశ్రామిక లక్షణాలు
26.4.1 ప్రభుత్వ రంగం
26.4.2 ప్రైవేటు రంగం
26.4.3 సంవిధానాల, పరుకుల ఎంపిక
26.4.4 చిన్న తరహా పరిశ్రమలు
26.5 విదేశీ వర్తకం లక్షణాలు
26.5.1 దిగుమతుల స్వభావం
26.6 నల్లడబ్బు – సమస్య
26.7 అభివృద్ధిలో అసమానతలు
26.8 సారాంశం
26.9 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు
26.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 26.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను గుర్తించగలుగుతారు.
- భారత దేశ ఆర్థికాభివృద్ధిలోని ప్రధాన సమస్యలను వివరించగలుగుతారు.

## 26.1 పరిచయం

ఒక దేశప్రజల సంక్షేమం ఆ దేశ ఆర్థిక లక్షణాలపైనే ఆధారపడి యుంటుంది. ఈ ఆర్థిక లక్షణాలు ఒక్కోదేశానికి ఒక్కొక్క రకంగా ఉండి, అవి చారిత్రిక స్వభావం కలిగి యుంటాయి. వాటి కొనసాగింపు లేదా మార్పు అనేది ఆయాదేశాలకు అందుబాటులో ఉన్న వనరులపై, ప్రభుత్వ విధానంపై ఆధారపడి యుంటుంది.

చారిత్రికంగా ఆలోచిస్తే, భారతదేశం వ్యవసాయకదేశం. ఈనాటికి కూడా దేశంలో అధిక సంఖ్యాక ప్రజలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడి యున్నారు. ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసినప్పటికి ఇంకా దేశం అభివృద్ధి చెందలేదు. దేశ ఆర్థికాభివృద్ధి మందకొడిగా సాగడానికి ప్రధాన కారణాలు ఏవంటే : జనాభా విస్ఫోటం, వ్యవసాయరంగంపై ఎక్కువగా ఆధారపడియుండటం, పారిశ్రామిక వెనుకబాటు, విదేశీ వ్యాపార పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, నల్లధనం, ప్రాంతీయ అసమానతలు ప్రధానమైనవి.

## 26.2 జనాభా స్వరూపం

జనాభా అనేది పెరుగుదలను నిర్ణయించే అంశాలలో ఒకటి. అది సరుకుల, సేవల ఉత్పత్తిలో వినియోగింపబడే శ్రామిక అంగబలాన్ని సమకూరుస్తుంది. ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తి చేసే సరుకుల కొరకూ, సేవల కొరకూ డిమాండును కూడా అది సృష్టిస్తుంది. ఆదాయం తక్కువగా వుండి, అదనపు శ్రామికులు లభ్యమయ్యే దేశంలో జనాభా పెరుగుదల ఆర్థిక పెరుగుదలకు అటంకం కలిగిస్తుంది. అది పెట్టుబడి యేర్పడడానికి నిధుల

లభ్యతను పరిమిత పరుస్తుంది. జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా వుంటే, పెరుగుతున్న శ్రామిక అంగబలాన్ని ఉత్పాదక ఉద్యోగాలు సమకూర్చడం కూడా కష్టమౌతుంది. జనాభాకు గల ప్రాముఖ్యం దృష్ట్యా దాని నిర్మాణాన్నీ, పెరుగుదలనూ, దాని భాగాలనూ అర్థం చేసుకోవడం అవసరం.

1921కి పూర్వం భారతదేశపు జనాభా పెరుగుదల మందకొడిగా వుండడమే కాక, చెదురు మదురుగా కూడా వుండేది. 1921 తర్వాత జనాభా స్థిరమైన వేగంతో పెరిగింది. ఆ తర్వాత అంతకంతకూ యెక్కువ వేగంతో పెరిగింది. భారతదేశపు జనాభా చరిత్రలో 1921వ సంవత్సరం "విభజన రేఖ"గా పరిగణింప బడుతున్నది. 1921కి పూర్వం జనాభా పెరుగుదల తక్కువగానూ, యెగుడు దిగుడుగానూ వుండడానికి ప్రధాన కారణం యేమిటంటే, మరణాల రేట్లు ఎక్కువగా వుండడం, దాని వల్ల జనాభా పెరుగుదలకు అవకాశం తక్కువగా ఉన్నది.

పట్టిక 1: 1891 నుండి 1981 వరకు భారతదేశపు జనాభా పెరుగుదల

| జనాభా లెక్కల సంవత్సరం | జనాభా (మిలియన్లలో) | పెరుగుదల (మిలియన్లలో) |
|---|---|---|
| 1891 | 236.7 | -- |
| 1901 | 236.3 | -0.4 |
| 1911 | 252.1 | 15.8 |
| 1921 | 251.4 | -0.7 |
| 1931 | 279.0 | 27.6 |
| 1941 | 316.7 | 37.7 |
| 1951 | 361.1 | 44.4 |
| 1961 | 439.2 | 78.1 |
| 1971* | 548.0 | 109.0 |
| 1981* | 658.0 | 132.0 |

BRAOU

మూలం : S. Chandrasekhar, India's Population : Facts, Problems and Policy
* 1971కి, 1981కి చెందిన అంకెలు జనాభా లెక్కలలోనివి.

మరణాల రేటు తగ్గినప్పుడు జననాల రేటులో అలాంటి తగ్గుదల జరుగలేదు. 1911-20లో వెయ్యికి 47గా వుండిన మరణాలరేటు 1981నాటికి వెయ్యికి 14.8కి తగ్గగా, జననాలరేటు అదే కాలంలో వెయ్యికి 48 నుండి 36కు మాత్రమే తగ్గింది. యీ రెండు రేట్ల మధ్యగల అసమానతకు ప్రధాన కారణం మరణాల రేటు హఠాత్తుగా, వేగంగా పడిపోవడం, యీ అసమానతే భారతదేశపు జనాభా విపరీతంగా పెరగడానికి కారణమైంది. మరణాల రేటు హఠాత్తుగా పడిపోవడానికి కారణం ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలలో జరిగిన అభివృద్ధి. అపారమైన సంఖ్యలో ప్రాణాలు తీసే కరువులూ, అంటువ్యాధులూ, రోగాలూ, యితర విపత్తులూ యెక్కువగా అదుపులోకి తేబడినాయి. వ్యవసాయానికి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలను అనువర్తింప జేయడంతో ఆహారపు సరఫరా డిమాండుకు తగినంతగా పెరిగింది. అంతే కాక, రవాణా సాధనాలలోనూ, ఆహార ధాన్యాలను నిలువచేసే పద్ధతులలోనూ జరిగిన పెరుగుదల మూలంగా ఆహారపు పంపకం గణనీయంగా సులభమైంది. దీని ఫలితంగా, కరువులు వచ్చే అవకాశం దాదాపు పూర్తిగా తొలగి పోయింది. వర్షాభావం వల్లనో, యేదైనా ప్రకృతి వైపరీత్యంవల్లనో యెప్పుడైనా, ఆహారపు కొరత యేర్పడినా, వెనువెంటనే యితర ప్రాంతాల నుండి ఆహారం దిగుమతి చేసుకోవచ్చు. మెరుగైన ఆరోగ్య పరిసరాల వల్లా, టీకాలూ, జీవాంతకపు మందులూ, యితర ఆధునిక ఔషధాలూ విస్తృతంగా వాడుకలోకి రావడంవల్లా కలరా, ప్లేగు, మశూచి మొదలైన అంటువ్యాధుల మూలంగా కలిగే మరణాలు ఎంతో తగ్గిపోయినాయి.

జనన, మరణాల రేట్ల పద్ధతి నుండి ఒకానొక జనాభా స్వరూపం యేర్పడుతుంది. మరణాల సంఖ్యకంటె జననాల సంఖ్య యెక్కువగా వున్నప్పుడు జనాభా వయస్సు తక్కువగా వుంటుంది. వయో నిర్మాణం యొక్క సామాజికార్థిక పర్యవసానాలు చాలా ముఖ్యమైనవి. జనాభా వయస్సు మీద వనరుల పంపకం ఆధారపడుతుంది. 14

యేండ్ల వయస్సుకు లోపల గల పిల్లలు ప్రస్తుతం మన జనాభాలో 42 శాతం మంది వున్నారు. యిది చాలా పెద్దభాగం. పిల్లల శాతం యెక్కువగా వుందంటే, అనుత్పాదక అనుభోక్తల సంఖ్య యెక్కువగా వుందని అర్థం. అనగా, పరాధీనుల భారం అమితంగా వుందని అర్థం. వివాహం, జనాభా పెరుగుదల మొదలైన అనేక కారణాలవల్ల స్త్రీ-పురుష నిష్పత్తికి సంబంధించిన సమాచారం చాలా ముఖ్యమైనది.

భారతీయ వృత్తుల నిర్మాణం యీ శతాబ్ది ప్రారంభం నుండి దాదాపు మార్పు లేకుండా వుంది. 80 యేండ్ల కాలంలో, వ్యవసాయంలో నిమగ్నమైన జనాభా శాతం కొద్దిగా తగ్గింది. పరిశ్రమలలోనూ, సేవలలోనూ నిమగ్నమైన జనాభా శాతం కొద్దిగా పెరిగింది. 1901-1921 మధ్య కాలంలో వ్యవసాయంలో నిమగ్నమైన జనాభా శాతం 71 నుండి 76కు పెరిగింది. యింగ్లండులో యంత్రాలతో తయారైన సరుకులను భారతదేశంలోని చేతివృత్తులకు పోటీగా తెచ్చిపెట్టిన బ్రిటీష్ వాణిజ్య విధానం మూలంగా యీ పెరుగుదల జరిగింది. యీ పోటీ ఫలితంగా, కుటీర పరిశ్రమలలో నిమగ్నులైన జనం తమ వృత్తులు వదిలిపెట్టి, జీవనోపాధికొరకు వ్యవసాయంవైపు మళ్ళవలసివచ్చింది. 19వ శతాబ్ది మధ్యలో ప్రవేశపెట్టబడిన పారిశ్రామికీకరణ ప్లాంటేషన్లకూ, జనుపమిల్లులకూ పరిమితమైంది. అంతేగాక యీ పరిమితమైన ఆధునిక రంగం దిగుమతి చేయబడిన యంత్రాలమీదా, సాంకేతిక విజ్ఞానం మీదా ఆధారపడింది. అందువల్ల పారిశ్రామిక అభివృద్ధి ప్రక్రియకు పరిమితమైన తిరోగమన లక్షణాలు వుండినాయి.

భారతదేశంలో శ్రామిక జనాభా సుమారు 72 శాతం మంది ప్రాథమిక రంగ మనబడే వ్యవసాయరంగంలో నిమగ్నులై వున్నారు. అంకెలలో చెప్పాలంటే, 1951లో 10 కోట్ల మందీ, 1981లో 17.1 కోట్ల మందీ వ్యవసాయంలో నిమగ్నులై వుండినారు. భూమిమీద ఆధారపడే జనాభా వేగంగా పెరగడమూ, వ్యవసాయభూమి విస్తీర్ణం తదనుగుణంగా పెరగకపోవడమూ జరిగినందువల్ల, వ్యవసాయంలో అదనపు జనాభా నిమగ్నం కావడం జరిగింది. ఉత్పత్తి ప్రక్రియ నుండి కొంతమంది శ్రామికులను తొలగించినా, ఉత్పాదితపు పరిణామం మారదు. రగ్నార్‌నర్క్‌సే అనే అర్థ శాస్త్రజ్ఞుని మాటల్లో చెప్పాలంటే 'అదనపు శ్రమయొక్క ఉపాంత ఉత్పాదకత శూన్యం'. ప్రచ్ఛన్న నిరుద్యోగం, ప్రచ్ఛన్న అర్థ నిరుద్యోగం అనబడే, యీ రకం యొక్క ప్రధాన సమస్య యేమిటంటే ప్రతివ్యక్తికీపనివున్నట్లే కనిపిస్తుంది. కాని అందరికీ తగినంత పని వుండదు.

స్వాతంత్ర్యం తర్వాత వృత్తుల నిర్మాణం దాదాపు మార్పులేకుండా వుంది. స్వరాజ్యం వచ్చిన తర్వాత కూడా, శ్రామిక జనాభాలో చాలా పెద్ద భాగానికి వ్యవసాయం ప్రముఖ ఆర్థిక కార్యకలాపంగా వుంది. (వ్యవసాయ రంగాన్ని ప్రాథమిక రంగమనీ, అవ్యవస్థీకృత రంగమనీ కూడా అంటారు). వ్యవసాయంలో నిమగ్నమైన జనాభా ఎంత యెక్కువగా వుందంటే 72.1 శాతం వుంది. వ్యవస్థీకృత రంగంలో పారిశ్రామిక రంగం (ద్వితీయ రంగం) సేవా రంగం (తృతీయ రంగం) వున్నాయి. వ్యవస్థీకృత రంగంలో ప్లాంటేషన్లూ, గనులూ, పరిశ్రమలూ, సౌకర్యాలూ, పౌర సేవలూ, వర్తకానికీ, రవాణాకూ సంబంధించిన సమస్త సంస్థలూ వున్నాయి. యీ రంగం జనాభాలో అతి స్వల్ప భాగానికి ఉపాధి సమకూరుస్తుంది. శ్రామిక అంగబలానికి యేటా కొత్తగా చేరే 50 లక్షల మందిలో అయిదున్నర లక్షల మందికి మాత్రమే అది ఉద్యోగం చూపిస్తుంది. అనగా, వ్యవస్థీకృతరంగం కొత్త శ్రామిక అంగబలంలో యేటా 11శాతాన్ని మాత్రమే స్వీకరిస్తుంది, తక్కిన 89శాతం మంది బతుకుతెరువు కొరకు వ్యవసాయం మీద ఆధారపడక తప్పడం లేదు. శ్రామిక అంగబలంలో కొత్తగా చేరేవాళ్ళలో గణనీయమైన భాగం వ్యవసాయ రంగాలలో ఉపాధిని అన్వేషిస్తుందని దీన్ని బట్టి స్పష్టమవుతుంది.

BRAOU

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి — అభ్యాసం 1

(1) క్రింద పేర్కొన్న వాటిలో భారత దేశ జనాభా పెరుగుదలకు గల ప్రధాన కారణం ఏది

   (అ) మరణాల రేటు పడిపోవడం

   (ఆ) బాల్య వివాహాలు

   (ఇ) ఉమ్మడి కుటుంబ వ్యవస్థ

---

## 26.3 వ్యవసాయ లక్షణాలు

---

భూ వ్యవస్థ అనేది వ్యవసాయం యొక్క సంస్థాగత చట్రానికి వర్తిస్తుంది. భూమిమీద స్వామ్యం యొక్క పంపకమూ, భూమి కౌలు, రూపము, రుణ సౌకర్యాలూ, యితర అంశాలూ అందుబాటులో వుండడమూ దీనిలో

చేరుతాయి. భూమిమీద స్వామ్యం ఆస్తి హక్కులకు సంబంధించింది – అనగా భూమి వ్యక్తుల ఆస్తిగా వుందా, సమాజం యొక్క ఆస్తిగా వుందా, సహకార సంఘాల ఆస్తిగా వుందా అనే విషయానికి సంబంధించి. రాజకీయ, ఆర్థిక శక్తి యొక్క కేంద్రీకరణ దృష్ట్యా భూమి స్వామ్యపు సమస్య కీలకమైనది. భూమి కౌలు అనేది కౌలుకివ్వబడిన భూమికిగాను, భూస్వామికి డబ్బు చెల్లించే నియమాలకూ, షరతులకూ సంబంధించింది. భూమిని వినియోగించు కోవడంలో వివిధ రకాల హక్కులు గల మనుషులు రెండు కోవల మధ్య వుంటారు. యిటు సొంత వ్యవసాయ దారులకూ, అటు భూమి లేని వ్యవసాయ కార్మికులకూ మధ్య. కౌలు యేర్పాట్లు వ్యవసాయ ఉత్పాదలాల వినియోగాన్ని ప్రభావితం చేస్తాయి. పొలాన్ని సాగుచేయడంలో ఎదురయ్యే అనిశ్చితత్వపు స్థాయిని కూడా అవి ప్రభావితం చేస్తాయి. ఉద్యోగాల పద్ధతి వ్యవసాయ కార్మికులకు వినియోగించు కోవడంలో ఉపయోగించే యేర్పాట్లను సూచిస్తుంది.

స్వరాజ్యం వచ్చిన తర్వాత జమిందారీ వ్యవస్థ రద్దుకు అధిక ప్రాధాన్యం యివ్వబడింది. దాన్ని తొలగించి, 'దున్నేవానికి భూమి' అనే పద్ధతిని ప్రవేశ పెట్టడం జాతీయ ఉద్యమంలో భాగమైంది. నష్ట పరిహారం చెల్లించి జమీందారీ వ్యవస్థను రద్దు చేయడానికి ప్రతి రాష్ట్రమూ సొంత శాసనాలు చేసింది.

## 26.3.1 భూ పంపిణీ విధానం

భూ కమతాల మీద గరిష్ఠ పరిమితి విధించడం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సమ సమాజాన్ని స్థాపించడానికి తీసుకున్న ముఖ్యమైన చర్యలలో ఒకటి. భూకమతాల మీద గరిష్ఠ పరిమితిని విధించడంలో కనిష్ఠ పరిమితిని నిర్ణయించడం కూడా యిమిడి వుంది. దీనిలో రెండు అంశాలు వున్నాయి. గరిష్ఠ పరిమితికి మించి యెవరికీ భూమి వుండకూడదనేది ఒక అంశం. రెండవ అంశం యేమిటంటే గరిష్ఠ పరిమితిని మించి వున్న అదనపు భూమిని స్వాధీనం చేసుకొని, దానిని చిన్న రైతులకూ, భూమిలేని శ్రామికులకూ, కనిష్ఠ పరిమితిదాకా పంచి పెట్టడం. యీ చర్యలోని రెండు లక్ష్యాలు యేమిటంటే, ఒక వైపున పెద్ద భూకామందుల భూపరిమాణాన్ని తగ్గించడమూ, మరొక వైపున చిన్న రైతుల కమతాల పరిమాణాన్ని పెంచడమూ.

వ్యవసాయ జనాభా పెరిగి, దానికి అనుగుణంగా సాగు భూమి విస్తీర్ణం పెరగక పోవడం వల్ల, సాగు కమతాల సగటు పరిమాణంలో తగ్గుదల ధోరణి యేర్పడింది (పట్టిక-2). కమతాల సగటు పరిమాణాల ధోరణులు కూడ వివిధ పరిమాణాల వర్గాలలో సమానంగా లేవు. పెద్ద పరిమాణాలకమతాల మీద విధించిన గరిష్ఠ పరిమితులు భూమకతాల పద్ధతి మీద స్వల్పంగానే అయినా కొంత ప్రభావమున్నట్లు కనిపిస్తుంది. 1954-55కూ, 1971-72కూ మధ్య పెద్ద కమతాలు గల కుటుంబాల సంఖ్య 83 లక్షలలో వుండగా, ఆ కుటుంబాలు సాగుచేసే మొత్తం విస్తీర్ణం 4 శాతం తగ్గినట్టు పట్టిక 2 ద్వారా మనకు అర్థమవుతుంది. సుమారు 267 లక్షల యెకరాల భూమి పెద్ద కమతాల నుండి చిన్న కమతాలకూ, మధ్యరకం కమతాలకూ బదిలీ అయింది. యిది గరిష్ఠ పరిమితుల మూలంగా జరిగిన ఆస్తి పంపకాల ఫలితం కావచ్చు. భూమి బదలాయింపులకు తోడుగా, అదే కాలంలో 301 లక్షల ఎకరాల భూమి అదనంగా సాగులోకి తేవడంతో చిన్న, మధ్యరకం కమతాల సగటు పరిమాణం కొద్దిగా పెరిగి, అవి బలపడినాయి. చిన్న కమతాల కుటుంబాలు యేటా 2.41 శాతం వంతున పెరిగినట్లు గమనించవచ్చు. యీ పెరుగుదల వ్యవసాయ కార్మికుల పెరుగుదల రేటులో రమారమి సగం వుంది.

## 26.3.2 వ్యవసాయ కార్మికులు

భారతదేశపు వ్యవసాయంలో అనిశ్చిత కార్మికులు యెక్కువగా వుండడానికి కారణం యేమిటంటే, ఒకవైపున కార్మికుల సరఫరా సమృద్ధిగా వుండడమూ, మరొకవైపున వ్యవసాయపు పని యేడాది పొడవునా నిరంతరాయంగా వుండక పోవడమూ.

వ్యవసాయ కార్మికుల సత్వరమైన పెరుగుదల రెండు మార్గాల ద్వారా వచ్చిన కొత్త వాళ్ళ వల్ల జరిగి వుంటుంది. ఒకటి, వ్యవసాయ కార్మికుల కుటుంబాలలో పెరిగిన జనాభాలో వ్యవసాయేతర రంగాలలో ఉద్యోగాలు దొరకని వాళ్ళు వ్యవసాయ కార్మికులైనారు. రెండు, ఉపాంత వ్యవసాయదారులలో భూమి పోగొట్టుకున్నవాళ్ళు వ్యవసాయ కార్మికులుగా దిగజారినారు. ఉపాంత వ్యవసాయదారులు వ్యవసాయ కార్మికుల కంటె అధ్వాన్నంగా వున్నట్లు పలు పరిశీలనలు వెల్లడించాయి. చిన్న కమతాలు గిట్టుబాటు కానందున ఉపాంత వ్యవసాయదారులలో కొందరు తమ పొలాలు అమ్మివేసి, వ్యవసాయ కార్మికులుగా మారినారు.

BRAOU

## పట్టిక – 2
### గ్రామీణ సాగు కమతాలు

| కమతం పరిమాణం | కుటుంబాల సంఖ్య (లక్షలలో) | | విస్తీర్ణం (లక్షల యెకరాలు) | | సగటు విస్తీర్ణం (యెకరాలు) | |
|---|---|---|---|---|---|---|
| | 1954-55 | 1971-72 | 1954-55 | 1971-72 | 1954-55 | 1971-72 |
| చిన్న (5 ఎకరాలకు లోపు) | 262 (60.0) | 395 (68.0) | 518 (15.4) | 884 (24.2) | 1.98 | 2.23 |
| మధ్యరకం (5 నుండి 10 ఎకరాల మధ్య) | 86 (17.7) | 103 (19.7) | 625 (18.6) | 827 (28.6) | 7.27 | 8.03 |
| పెద్ద (10 ఎకరాలూ, ఆ పైనా) | 89 (20.3) | 83 (14.3) | 2214 (66.0) | 1947 (53.2) | 24.87 | 23.46 |
| మొత్తం | 437 (100.0) | 581 (100.0) | 3357 (100.0) | 3658 (100.0) | 7.68 | 6.30 |

మూలం : K.N. Raj, "Peasants and Pototoes", Working paper No. 123, Centre for Development Studies, Trivandram, 1981.

BRAOU

మొట్ట మొదటి విషయం యేమిటంటే, వ్యవసాయ కార్మికులు అవ్యవస్థీకృతులు. దీనికి ప్రధాన కారణం ఉద్యోగావకాశాలు ఒక చోట లేకుండా చెల్లాచెదురుగా వుండడం. రెండవది యేమిటంటే, వ్యవసాయ కార్మికులు నిపుణతలేని వారు. మూడవది, వాళ్ళకు వలసపోయే స్వభావం వుంది. నాల్గవది, హీనమైన వేతనాల మూలంగానూ, క్రమ పద్ధతిలేని ఉద్యోగం మూలంగానూ వ్యవసాయ కార్మికుల, ముఖ్యంగా అనియత కార్మికుల, సాలుసరి ఆదాయాలూ చాలా తక్కువగా వున్నాయి.వాళ్ళకు శరీర శ్రమ తప్ప ఇతర జీవనాధారం లేదు. కూలికి పనిచేయడం ప్రధాన ఆదాయ మార్గమైనవాళ్ళు వ్యవసాయ కార్మికుల వర్గంలో చెరుతారు. వీళ్ళలో రెండు రకాలు వున్నారు– భూమి లేని వ్యవసాయ కార్మికులు, కొద్ది పాటి భూమి కలిగి, ఆ భూమి మరీ చిన్నదైనందువల్ల కూలి పనే ప్రధాన ఆదాయ మార్గమైన రైతులు. భూమిలేని వ్యవసాయ కార్మికులను మళ్ళీ రెండు వర్గాలుగా విభజించవచ్చు :
1) రైతు కుటుంబాలను అంటి పెట్టుకున్న శాశ్వత కార్మికులు, 2) అనియత కార్మికులు.

అంటి పెట్టుకున్న కార్మికుని ఒప్పందం గడువు మామూలుగా ఒక సంవత్సరం. అతని వేతనం సంవత్సరాంతంలో కొంత, మధ్యలో కంతుల రూపంలో కొంత, ప్రతి దినము భోజన రూపంలో కొంత అతనికి ముట్టుతుంది. అనియత కార్మికుని ఒప్పందం గడువు ఒక్క దినం. ఆ దినం అంతంలో అతనికి తన వేతనం ముట్టుతుంది.

బీదలు ధనికుల మీద ఆధారపడడం సార్వత్రిక, సర్వవ్యాప్తలక్షణం. యిది అన్ని రకాల గ్రామీణ బీదలకు వర్తిస్తుంది–ఉపాంత వ్యవసాయదారులకూ, చిన్న రైతులకూ, మధ్యరకం రైతులకూ, కౌలుదార్లకూ, వ్యవసాయకార్మికులకూ ధనికులకూ లేదా ఉద్యోగదాతలకూ, బీదలమీద కొంత అదుపు వుంటుంది. దీనికి కారణం పేదవారు వీరి దగ్గర ఋణం పొందడమే. ఉద్యోగదాత/ఋణదాత/భూస్వామి వద్ద కార్మికుడు అప్పు తీసుకోవడానికి కారణం యేమిటంటే, అతని కుటుంబంలో వివాహం లాంటి సందర్భం వచ్చినప్పుడు అసాధారణమైన ఖర్చు తగలడం. ఉద్యోగదాత/ఋణదాత ఉద్దేశ పూర్వకంగానే ఆ అప్పు తీర్చలేని విధంగా యేర్పాటు చేస్తాడు.

బీదవాళ్ళు 'ఋణ దాస్యం' అనే స్థితిలో తరుచుగా చిక్కుకుంటారు. మరొక విధంగా చెప్పాలంటే, ఋణం అనేది ఒక కార్మికుని ఒక ఉద్యోగదాతకు అనిర్దిష్టమైన నియమాలతో, షరతులతో అనిశ్చితమైన కాలం వరకు బంధించడానికి ఒక సాకు. యీ విధంగా వెట్టిచాకిరీ వ్యవస్థయొక్క ప్రముఖ లక్షణం యేమిటంటే, ఒక మనిషి తాను తీసుకున్న ఋణానికి హామీగా తనను గానీ, తన కుటుంబంలోని మరొక వ్యక్తిని గానీ కుదువ (తనఖా) వుంచుతాడు. ఋణం తీరినప్పుడు మాత్రమే కుదువలో వున్న మనిషికి స్వేచ్ఛ లభిస్తుంది. అంతవరకు అతను తన యజమాని కొరకు (ఋణదాత కొరకు) పనిచేస్తూ వుండాలి. అతనికి ఆదాయం వుండదు గనుక, తన విముక్తికి అవసరమైన డబ్బు కొరకు అతను తన కుటుంబంలోని మరొక వ్యక్తి మీద ఆధారపడాలి. సాధారణంగా ఆ డబ్బు దొరకదు. అందువల్ల ఆ దాస్యం నెలల తరబడి, తరచుగా ఏళ్ళతరబడి, ఒక్కోసారి జీవితాంతం సాగుతుంది. ప్రభుత్వం యీ సమస్య తీవ్రతను గుర్తించి, వెట్టి బానిసల విముక్తికీ, వాళ్ళ పునరావాసానికీ చర్య తీసుకుంది. చట్టరీత్యా దేశంలో వెట్టిచాకిరీ నిషేధింపబడింది.

వ్యవసాయ రంగంలో పంటల ఉత్పత్తికి అవసరమైన శ్రమలో అత్యధిక భాగం సొంత వ్యవసాయం చేసే రైతులూ, వాళ్ళ కుటుంబ సభ్యులూ సమకూరుస్తారు. పనులలో అత్యధికభాగం శరీర శ్రమతో జరుగుతాయి. యేడాది లోని వివిధ కాలాలలో గల పని తీవ్రత ఋతువులమీదా, శీతోష్ణ స్థితులమీదా ఆధారపడుతుంది. పని అత్యధికంగా వున్న కాలాలలో శ్రమ సరఫరాకంటె డిమాండు యెక్కువగా వుండవచ్చు. పని తక్కువగా వుండే కాలాలలో అప్పుడప్పుడు మాత్రమే కార్మికులకు పని దొరుకుతుంది. యీ రంగంలో కూలి పని చేసే కార్మికులలో తాత్కాలిక ఉద్యోగులూ, అనియత ఉద్యోగులూ వుంటారు. వాళ్ళకు యేరోజు కారోజు ప్రాతిపదికమీద పని దొరుకుతుంది. వాళ్ళు ఒకే ఋతువులో వేరువేరు యజమానుల కింద పనిచేస్తారు. కొందరు రైతులు కూడా తమ ఆదాయాలు పెంచుకోవడానికి వ్యవసాయ రంగంలో గానీ, యితరత్రా గానీ అప్పుడప్పుడు పనిచేస్తారు. మరొక వైపున, వ్యవసాయ వేతనాల మీద ఆధారపడే కొందరు కార్మికులకు చిన్న పొలాలు వుండవచ్చు. వాటి ద్వారా వాళ్ళకు అదనపు ఆదాయం వస్తుంది. వ్యవసాయ పనులు తక్కువగా వున్న ఋతువులలో వాళ్ళు ఒక్కోసారి వ్యవసాయేతర రంగాలలో తాత్కాలికమైన పనులు చేస్తారు.

వ్యవసాయ రంగంలో వేతనాలు చెల్లించే పద్ధతి చాలా మేరకు స్థానిక ఆచారాల మీద, ఆనవాయితీ మీద ఆధారపడుతుంది. అనేక సందర్భాలలో ఆర్థిక విషయాలకు ఏ పాత్రా వుండదు. వేతనాల పద్ధతి స్థానికంగా వుండే పరస్పర సంబంధాల, సేవల, వ్యవస్థల చేత ప్రభావితం చేయబడుతుంది. వేతనాలు చెల్లించే విధానం కూడా అనేక

రకాలుగా వుంటుంది. వేతనాలు పూర్తిగా డబ్బు రూపంలో గానీ, కొంత డబ్బు రూపంలోనూ, కొంత వస్తు రూపంలో గానీ చెల్లింపబడతాయి. ఒకోకసారి వేతనాలు కట్టుకూలి రూపంలో చెల్లింపబడతాయి.

వ్యవసాయ రంగంలో రోజువారీ పనిగంటలు నిర్దిష్టంగాలేవు. పని ఫలానా వేళకు మొదలు కావాలని గానీ, ఫలానా వేళకు ముగియాలని గానీ లేదు. పని దినం పొద్దు పొడిచింది మొదలుకొని పొద్దు గునికిందాకా వుండవచ్చు. దాని పొడవు వాతావరణ పరిస్థితుల మీదా, పని తొందరగా పూర్తికావలసి వుందా లేదా అనేదానిమీదా, ఒక్కొక్క కార్మికునికి లభ్యమయ్యే పని పరిమాణం మీదా ఆధారపడుతుంది.

'అమ్మకమయ్యే మిగులు' అనేది మిగులు పంటలో వాస్తవంగా అమ్మకమయ్యే భాగానికి వర్తిస్తుంది. అది వ్యవసాయం చేయని గ్రామీణ జనమూ, పట్టణ అనుభోక్తులూ కొనడానికి లభ్యమవుతుంది. యే సంవత్సరంలోనైనా అమ్మకమయ్యే మిగులు అమ్మకం కాగల మిగులుకంటే తక్కువగానూ వుండవచ్చు. దానికి సమానంగానూ వుండవచ్చు, దాని కంటె యెక్కువగా కూడానూ వుండవచ్చు. యిలా యెందుకు జరుగుతుందంటే, ధరలు పెరుగుతాయనే ఆశతో రైతులు తమ మిగులు సరుకు అంతా అమ్మకపోవచ్చు. వాళ్ళు అమ్మగల పరిమాణం కంటె వాళ్ళు వాస్తవంగా అమ్మే పరిమాణం తక్కువగా వుండవచ్చు. యీ మాట పెద్ద రైతులకు బాగా వర్తిస్తుంది. వాళ్ళకు అమ్మదగిన మిగులు ఎక్కువగా వుంటుంది, కానీ అందులో కొంతభాగాన్ని వాళ్ళు అమ్మకుండ నిలుపుకోవచ్చు.

వ్యవసాయపు ఖర్చులు నగదు రూపంలోనూ, వస్తు రూపంలోనూ చెల్లించే వేతనాలూ, వివిధ రైతుల కుటుంబాల అనుభోగపు అవసరాలూ లభ్యం కానందున, అమ్మకం కాగల మిగులును అంచనా వేయడం అంత సులభం కాదు, భారత దేశంలో అమ్మకమయ్యే మిగులును గురించి క్రింది అంచనాలు లభ్యమవుతున్నాయి.

| | |
|---|---|
| 1. ధర్మ నారాయన్ ...... | 33.4% |
| 2. మార్కెటింగ్ ఇన్స్పెక్షన్ డైరెక్టరేట్ ....... | 25.0 % |
| 3. భారత వ్యవసాయ పరిశోధన మండలి ....... | 30.0% |
| 4. ఫోర్డ్ ఫౌండేషన్ అధ్యయనాలు ...... | 25.0% |

BRAOU

సగటున ఆహార ధాన్యాలలో అమ్మకం కాగల మొత్తం ఉత్పత్తిలో మూడింట ఒక భాగం వుంటుందని అధికార వర్గాలు సాధారణంగా చెప్తాయి. బియ్యం 32%, గోధుమలు 35%, చిరుధాన్యాలు 25%. వాణిజ్య పంటల విషయంలో అమ్మకం కాగల మిగులు దాదాపు 90 శాతందాకా ఉంటుంది. దేని ధరలైనా యెక్కువగా వుంటే, నికర కొనుగోలు దారులు నష్టపడతారు, అమ్మకమయ్యే మిగులు గల రైతులు లాభపడతారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

(1) భూ పరిమితి అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

(2) వ్యవసాయ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరగడానికి గల కారణాలు ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 26.4 పారిశ్రామిక లక్షణాలు

భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని అనుసరిస్తున్నది. అంటే,ఉత్పత్తి సాధనాలు ప్రభుత్వ రంగం లోనూ,ప్రైవేటు రంగంలోనూ వున్నాయని అర్థం. దేశంలో కీలక పరిశ్రమలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ రంగంయొక్క పాత్రను 1956 పారిశ్రామిక విధానపు తీర్మానం నొక్కిచెప్పింది. ప్రభుత్వం చేతిలో యెక్కువ స్వామ్యమూ, అదుపూ వుంటే, మన రాజ్యాంగంలో చెప్పబడిన సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించడం సులభసాధ్యమౌతుందని దాని ఉద్దేశం. 1956 నాటి పారిశ్రామిక విధానపు తీర్మానం ప్రణాళికల స్థూల లక్ష్యాలను సాధించేటందుకు వీలుగా ప్రైవేటు పెట్టుబడిదార్ల కార్యకలాపాలను నియంత్రించే అధికారాన్ని ప్రభుత్వానికి యిచ్చింది.

### 26.4.1 ప్రభుత్వ రంగం

పరిశ్రమలలో కొన్ని క్షేత్రాలు ప్రభుత్వ పెట్టుబడికి కేటాయించబడినాయి. రవాణా, వార్తా సాధనలూ, విద్యుచ్ఛక్తి లాంటి అవస్థాపననూ, ఉక్కు, రసాయనాలు, యంత్ర పరికరాలు, శక్తి, పెట్రోలియం శుద్ధి, ఎరువులు, కాగితం, సిమెంటు లాంటి కీలక పరిశ్రమలనూ ప్రభుత్వ పెట్టుబడి ద్వారా నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వరంగం లక్షణాలు స్థూలంగా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో ఆర్థిక శక్తి కేంద్రీకరింపబడడాన్ని తగ్గించడం.
2) ఆర్థికాభివృద్ధి కొరకు మిగులును ఉత్పత్తి చేయడం,
3) పెరుగుతున్న జనాభాకు ఉద్యోగావకాశాలను సృష్టించడం,
4) దేశంలో సమతూకపు ప్రాంతీయ అభివృద్ధిని సాధించడం,
5) దేశంలోని అరుదైన వనరులను సమంజసంగా వినియోగించడం,
6) భారతదేశం లాంటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థగల దేశంలో ప్రైవేటు రంగానికి పూరక పాత్ర.

భారతదేశంలోని ప్రభుత్వ రంగాన్ని స్థూలంగా డిపార్టుమెంటల్ సంస్థలూ, నాన్ డిపార్టుమెంటల్ సంస్థలూ, అని విభజించవచ్చు. మొదటివి రైల్వేలు, రేవులు, తంతి తపాలాలూ మొదలైనవి. రెండవ రకంలోనివి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు. ఈ సంస్థలలో కొన్ని జాయింటు స్టాక్ కంపెనీల రూపంలోనూ, కార్పొరేషన్ల రూపంలోనూ కూడా వున్నాయి.

స్వరాజ్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగం సకల రూపాలలోనూ గణనీయంగా విస్తరించిన విషయం స్పష్టంగా తెలుస్తున్నది. ఉదాహరణకు, మొదటి ప్రణాళిక ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు దాదాపు రూ. 29 కోట్ల స్వల్ప పెట్టుబడితో 5 మాత్రమే వున్నాయి. 1971 నాటికి సంస్థల సంఖ్య 97కూ, వాటి పెట్టుబడి రూ. 4682 కోట్లకూ పెరిగినాయి. 1981 నాటికి సంస్థల సంఖ్య 168కీ, వాటి మొత్తం పెట్టుబడి రూ. 18,231 కోట్లకు పెరిగింది.

### 26.4.2 ప్రయివేటు రంగం

స్వరాజ్యం రాకముందు, రైల్వేలూ, తంతితపాలాలూ, లాంటి కొద్ది ప్రభుత్వ సంస్థలను మినహాయిస్తే ప్రైవేట్ రంగం ముఖ్యమైన పాత్ర నిర్వహించింది. దేశాన్ని దోచుకోడానికి బ్రిటీష్ వర్తకులకూ, పెట్టుబడిదార్లకూ మంచి అవకాశం కలిగించేందుకు బ్రిటీష్ ప్రభుత్వం ప్రైవేటు వాణిజ్యాన్ని ప్రోత్సహించింది. స్వరాజ్యం వచ్చిన తర్వాత, వివిధ అవస్థాపన సౌకర్యాల ద్వారా ప్రభుత్వం ప్రైవేటు రంగ అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని 1956 నాటి పారిశ్రామిక విధానపు తీర్మానం ఉద్ఘాటించింది. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడానికీ, దానికి తోడ్పడడానికీ, యల్ఐసీ, ఐడిబిఐ, ఐసిఐసిఐ, యుటిఐ లాంటి ద్రవ్య సంస్థలు ఆదుకుంటాయని కూడా ప్రకటించబడింది.

పారిశ్రామిక రంగంలో రెండు రకాల ఆర్థిక శక్తి సాంద్రీకరణ వుందని గుత్త సంస్థల దర్యాప్తు సంఘం తెలిపింది. మొదటిది సరుకు వారీ సాంద్రీకరణ, రెండవది దేశవారీ సాంద్రీకరణ.

BRAOU

దాదాపు 100 సరుకుల విషయంలో పెద్ద స్థాయిలో సాంద్రీకరణ వున్నట్లు ఆ సంఘం జరిపిన ఒక పరిశీలనలో వెల్లడైంది. పిల్లల పాలపొడి, టీ, చక్కెర, వివిధ రకాల బట్టలు, లాంతర్ల లాంటి గృహ పరికరాలు, రెఫ్రిజరేటర్లు, థర్మోఫ్లాస్కులు, అగ్గిపెట్టెలు, సిగరెట్లు,సౌందర్యసాధనాలు, వివిధరకాల మందులు, రవాణా సరుకులు మొదలైనవి ఆ సరుకులలో వున్నాయి. ఆ సరుకుల ఉత్పత్తిలో 75 శాతానికి పైగా కొద్దిమంది పెద్ద ఉత్పాదకుల అదుపులో వున్నట్లు వెల్లడైంది. సరుకువారీ సాంద్రీకరణ అంటే, ఒక సరుకుయొక్క మొత్తం ఉత్పత్తిలో పెద్దభాగం యిద్దరు ముగ్గురు ఉత్పాదకుల అదుపులో వుండడం. పెట్రోలియం పరిశ్రమలోనూ, సగం తయారైన ఉక్కు ఉత్పాదితాలలోనూ, తుత్తునాగం, రాగి, సీసం లాంటి కొన్ని ఖనిజోత్పాదితాలలోనూ చాలా యెక్కువ సాంద్రీకరణ వున్నట్లు ఆ దర్యాప్తు సంఘం కనుక్కుంది.

దేశవారీ సాంద్రీకరణ అనే రెండవ రకం సాంద్రీకరణ విషయంలో దర్యాప్తు సంఘం 2259 కంపెనీలను గురించి వివరమైన పరిశీలన జరిపింది. యే కంపెనీలలో అత్యధిక భాగం దేశంలోని 83 పెద్ద వాణిజ్య వర్గాలలో యేదో ఒక దానికి చెందినట్లు గమనించబడింది. మరొక విధంగా చెప్పాలంటే, టాటా, బిర్లాల లాంటి పెద్ద వాణిజ్య వర్గాలలో ప్రతిదానికీ దేశ వ్యాప్తంగా వున్న అనేక కంపెనీలు చెందివున్నాయి. 1951కీ, 1976కూ మధ్య గుత్త సంస్థల ఆస్తులు యెంతగా పెరిగిందీ కింది పట్టీ వెల్లడిస్తుంది.

పట్టీ – 3

**అన్నిటికంటె పెద్దవైన 10 గుత్త సంస్థల ఆస్తులు (కోట్ల రూ.)**

| సంస్థ పేరు | సంవత్సరం | | |
|---|---|---|---|
| | 1951 | 1971 | 1976 |
| 1. టాటా | 116 | 71 | 981 |
| 2. బిర్లా | 104 | 687 | 975 |
| 3. మఫత్‌లాల్ | 13 | 172 | 257 |
| 4. సింఘానియా | 29 | 113 | 241 |
| 5. థాపర్ | 15 | 137 | 202 |
| 6. ఐసిఐ | -- | 119 | 199 |
| 7. బంగూర్ | 17 | 150 | 195 |
| 8. సిందియా | 25 | 90 | 177 |
| 9. శ్రీరామ్ | 12 | 137 | 172 |
| 10. భివాండీవాలా | -- | --- | 166 |

BRAOU

మూలం : Economic & Political Weekly, Special Number, 1979 పుట : 244

పరిశ్రమలలో ఆర్థిక శక్తి సాంద్రీకరణను లాభదాయకత విస్తృతి, స్థూల లాభార్జనలు, మొత్తం ఆస్తులు కొన్ని లక్షణాలనుబట్టి కొలవవచ్చు. 1963-64కూ, 1966-67 కూ మధ్యకాలంలో దేశంలోని 20 పెద్ద పారిశ్రామిక కుటుంబాల మొత్తంఆస్తులు రూ. 1326 కోట్ల నుండి రూ. 2386కోట్లకు పెరిగినాయి. అనగా, యీ ఆస్తుల సాలుసరి పెరుగుదల 21.6%, తరువాత ఆరు సంవత్సరాలలో–అనగా 1966-67 నుండి 1972-73 నాటికి మొత్తం ఆస్తులు రూ. 2386 కోట్ల నుండి రూ. 35 కోట్లకు పెరిగాయి. అనగా, సాలుసరి పెరుగుదల రేటు 6.6%. సాలుసరి పెరుగుదల రేటు తగ్గడానికి కారణాలు పెద్ద వాణిజ్య కుటుంబాల పెరుగుదలను నిరుత్సాహపరవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలూ, ఆ కాలంలో విద్యుచ్ఛక్తి, బొగ్గూ, పారిశ్రామిక ముడి పదార్థాలు సరిగా లభ్యంకాకపోవడమూ, 1975-76లో, 20 పెద్ద పారిశ్రామిక కుటుంబాలలో టాటా, బిర్లా, మఫత్‌లాల్ కుటుంబాలకు మాత్రమే మొత్తం ఆస్తులలో దాదాపు 46.5 శాతం వుండింది.

### 26.4.3 సంవిధానాల, సరుకుల యెంపిక

యే రకం సంవిధానం యెంపిక చేయవలసింది వనరుల అభ్యతమీదా, దేశానికి యెదురయ్యే సమస్యలమీదా ఆధారపడుతుంది. భారతదేశంలో నిరుద్యోగ సమస్య చాలా పెద్దది. వీలైనంత యెక్కువమందికి ఉద్యోగాలు సమకూర్చే సాంకేతిక విజ్ఞానమే మనకు తగినది. యీ సందర్భంలో, అధికశ్రమ అవసరమైన సాంకేతిక విజ్ఞానం మనకు ఉచితమైనది. శ్రమాధిక్యపు సాంకేతిక విజ్ఞానం అవలంబించినప్పుడు అనేక సౌకర్యాలు కలుగుతాయి. శ్రమాధిక్యపు సాంకేతిక విజ్ఞానానికి భారీ పరిశ్రమలూ, విస్తృత స్థాయి పరిశ్రమలూ అనుగుణంగా వుండవు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు యెక్కువ అనుగుణంగా వుంటాయి. అనుభోగపు సరుకుల రంగం శ్రమాధిక్యపు సాంకేతిక విజ్ఞానాన్ని సులభంగా అవలంబిస్తుంది. వ్యవసాయంలోనూ, దాని సంబంధిత కార్యకలాపాలలోనూ యిది ఉపయోగించబడుతుంది. యీ సంవిధానలు ఆదాయం మరింత సమానంగా పంపకమయ్యేటట్లు కూడా చేస్తాయి. వీలైన శ్రమాధిక్యపు సంవిధానాలు ఉపయోగించబడుతాయి.

అనుభోగపు సరుకులవిస్తరణకు సాధారణంగా ప్రాముఖ్యం యివ్వబడుతుంది. దీనివల్ల అనుభోగపు సరుకుల అభ్యత పెరుగుతుంది. అనగా, ప్రజల తలసరి అనుభోగము పెరుగుతుంది. వనరులన్నీ అనుభోగపు సరుకుల ఉత్పత్తికి వినియోగింపబడితే, ఆర్థిక వ్యవస్థకు అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. పెట్టుబడి సరుకులను పెంచకుండా పెట్టుబడిని పెంచడం సాధ్యం కాదు. హ్రస్వకాలపు దృష్టితో చూసినా, పెట్టుబడి సరుకుల పరిశ్రమలను ప్రోత్సహించడం తప్పనిసరి. వ్యవసాయ సరుకులలో అమ్మకం కాదగిన మిగులు పెరగకపోతే, పెట్టుబడి సరుకుల ఉత్పత్తిని పెంచడం కష్టమవుతుంది. పెట్టుబడి సరుకుల రంగంలో పనిచేసే వాళ్ళు తమ అవసరాల కొరకు అనుభోగపు సరుకుల మీద ఆధారపడవలసి వుంటుంది. పారిశ్రామిక రంగంలోని అభివృద్ధి వేగం వ్యవసాయ రంగంలోని అమ్మకం కాదగిన మిగులుచేత నిర్ణయింపబడుతుందని అనేది అందువల్లనే.

### 26.4.4 చిన్నస్థాయి పరిశ్రమలు

BRAOU

1956 నాటి పారిశ్రామిక విధానపు తీర్మానం చిన్నస్థాయి పరిశ్రమల పాత్రను యీ విధంగా నొక్కిచెప్పింది.

1) చిన్నస్థాయి పరిశ్రమలు వెంటనే పెద్దస్థాయిలో ఉద్యోగాలు సమకూరుస్తాయి.
2) ఇతరత్రా పూర్తిగా వినియోగంలోకి రాజాలని పెట్టుబడి వనరులనూ, నైపుణ్యాలనూ ఫలవంతంగా వినియోగించుకోవడానికి అవి వీలు కలిగిస్తాయి.
3) జాతీయ ఆదాయం మరింత న్యాయంగా పంపకమయ్యేటట్లు చేసే మార్గాన్ని అవి చూపిస్తాయి.
4) అవి వివిధ ప్రాంతాల మధ్య సమతూకం గల అభివృద్ధిని కలిగిస్తాయి.
5) ప్రణాళికాబద్ధం కాని పట్టణీకరణ వల్ల కలిగే సమస్యలను పరిహరించడానికి అవి తోడ్పడతాయి.

1948, 1956 నాటి పారిశ్రామిక విధానపు తీర్మానంలో, తక్కువ పెట్టుబడితో అదనపు ఉద్యోగాలు సృష్టించే ప్రత్యేక పాత్ర చిన్నపరిశ్రమల రంగానికి ఇవ్వబడింది. రిజిస్టరయిన చిన్న స్థాయి పరిశ్రమల సంఖ్య 1950లో 16000గా వుండి 1961 నాటికి 36000కూ, 1981-82 నాటికి 5,30,000కూ పెరిగింది. యీ రంగం సరళమైన అనుభోగపు వస్తువులను ఉత్పత్తిచేసే స్థితినుండి ఎలెక్ట్రానిక్ కంట్రోల్ వ్యవస్థ, మైక్రోవేవ్ విడిభాగాలు, టెలివిజన్ సెట్లుమొదలైన ప్రౌఢమైన సరుకులు తయారుచేసే స్థితికి పురోగమించింది. చిన్న పరిశ్రమల రంగంలో మాత్రమే ఉత్పత్తి కావాలని కొన్ని సరుకులను ప్రత్యేకించే విధానాన్ని ప్రభుత్వం అనుసరించింది. 1972లో చిన్న స్థాయి పరిశ్రమలకు ప్రత్యేకింపబడిన సరుకుల సంఖ్య 177కాగా, 1983 నాటికి వాటి సంఖ్య 837 కు పెరిగింది.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

(1) ప్రభుత్వ రంగం ప్రధాన ఆశయాలు ఎట్టివి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(2) కింద పేర్కొన్న దానిలో ఏది సరియైనది కాదో సూచించండి.

(అ) ప్రభుత్వరంగం, ప్రయివేటు రంగం రెండూ కలిగి ఉండే ఆర్థిక వ్యవస్థను మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అంటారు.

(ఆ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు రెండింటికి కూడా ఉంటుంది.

(ఇ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రాధాన్యతగల, కీలక పరిశ్రమలు ప్రయివేటు రంగం అజమాయిషిలో ఉంటాయి.

## 26.5 విదేశీ వర్తకం లక్షణాలు

రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం భారత దేశం దిగుమతులకంటే యెక్కువగా ఎగుమతులు చేసేటట్లు నిర్బంధింపబడింది. జీతాలు, పింఛన్లు, రుణాలమీద వడ్డీ, భారతదేశంలోని బ్రిటిష్ పెట్టుబడిమీద డివిడెండ్లు అనే రూపాలలో భారతదేశం బ్రిటన్‌కు పెద్ద మొత్తాలు చెల్లించవలసి వుండినందున అలా జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో భారతీయులు బ్రిటన్‌కు పెద్ద పరిమాణాలలో సరుకులు ఎగుమతి చేయడం ప్రారంభించారు. బ్రిటన్ యుద్ధంలో నిమగ్నమై వుండినందున భారతదేశానికి తగిన పరిమాణాలలో సరుకులు యెగుమతి చేయలేక పోయింది. ఆ విధంగా భారతదేశ విదేశ వర్తకపు లక్షణంగా వుండిన యెక్కువ ఎగుమతులూ, తక్కువ దిగుమతులూ అనే విధానం వల్ల భారతదేశానికి అనుకూలమైన వర్తకపు శేషం యేర్పడింది.

### 26.5.1 దిగుమతుల స్వభావం

స్వరాజ్యం రాకముందు 1938-39కి 1947-48కి మధ్య కాలంలో ఎగుమతుల విలువ పెరుగుతూ వుండింది. అయితే, దిగుమతులకంటే ఎగుమతులు యెప్పుడూ యెక్కువగా వుండినట్లు పట్టీ 4 ద్వారా తెలుస్తుంది.

**పట్టిక – 4**

**1938–39కీ, 1947–48కీ మధ్య కాలంలో భారతదేశపు విదేశీ వర్తకం.**

BRAOU

| సంవత్సరం | ఎగుమతులు | దిగుమతులు | వర్తకపు శేషం |
|---|---|---|---|
| 1938-39 | 169 | 152 | +17 |
| 1945-46 | 266 | 245 | +21 |
| 1946-47 | 319 | 288 | +31 |
| 1947-48 | 403 | 389 | +14 |

ఎగుమతి అయ్యే సరుకులలో కూడా మార్పు వచ్చింది. 1938-39లో మొత్తం ఎగుమతులలో 45 శాతంగా వుండిన ముడిపదార్థాలు 1947-48 నాటికి 31 శాతానికి తగ్గినాయి. 1938-39లో 30 శాతంగా వుండిన తయారైన సరుకుల భాగం 1947-48 నాటికి 49 శాతానికి పెరిగింది.

ప్రణాళికల ప్రారంభానికి ముందు భారతదేశపు విదేశ వర్తకంలో ఎగుమతుల కంటె దిగుమతులు యెక్కువగా వుండినాయి. దిగుమతులు పెరగడానికి కారణాలు యేమిటంటే, 1) దేశ విభజన ఫలితంగా ఆహార పదార్థాలూ, జనుమూ, దూదీ లాంటి మౌలిక ముడిపదార్థాలు కొరతగా వుండడం, 2) జల విద్యుత్, తదితర ప్రాజెక్టుల కొరకు యంత్రాలూ, పరికరాలూ యెక్కువగా దిగుమతి చేసుకోవలసి రావడం.

### (I) స్వరాజ్యం తర్వాత వర్తకం :

ఎ) 1950-51లో రూ. 1250 కోట్లుగా వుండిన భారతదేశపు అంతర్జాతీయ వర్తకం యొక్క మొత్తం విలువ 1980-81 నాటికి దాదాపు రూ. 19,000 కోట్లకూ, 1982-83 నాటికి రూ. 23,194 కోట్లకూ పెరిగింది.

బి) భారత దేశపు దిగుమతుల విలువ 1951 నుండి యెడతెగకుండా పెరుగుతున్నది.

సి) ఎగుమతుల విలువ కంటె దిగుమతుల విలువ యెక్కువగా పెరిగినందున, స్వరాజ్యం వచ్చినప్పటి నుండి భారతదేశం ప్రతికూల ధరల నిష్పత్తికి గురి అవుతున్నది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 4

(1) స్వాతంత్ర్యం తరువాత కాలం నుండి భారతదేశానికి విదేశీవర్తక నియమాలు అనుకూలంగా లేవు. ఈ వాదనకు తగిన ఆధారాలు సూచించండి.

(అ) ఎగుమతుల విలువ కంటే దిగుమతుల విలువ భాగా పెరిగింది.

(ఆ) దిగుమతుల విలువ కంటే ఎగుమతుల విలువ భాగా పెరిగింది.

## 26.6 నల్లడబ్బు – సమస్య

నల్ల డబ్బును 'లెక్కల కెక్కని ఆర్థిక వ్యవస్థ' అనీ, 'చట్ట వ్యతిరేకమైన ఆర్థిక వ్యవస్థ' అనీ, గుప్త ఆర్థిక వ్యవస్థ' అనీ, 'అనుమతింపబడని ఆర్థిక వ్యవస్థ' అనీ పలురకాలుగా అన్నారు. 'సమాంతర ఆర్థిక వ్యవస్థ', అనే మాట చట్టబద్ధ రంగం యొక్క లక్ష్యాలకూ, చట్ట వ్యతిరేక రంగం యొక్క లక్ష్యాలకూ మధ్యగల ఘర్షణనునొక్కి చెప్పుతుంది. చట్ట వ్యతిరేకమైన ఆర్థిక కార్యకలాపాలు చాలా యెక్కువగా జరుగుతున్నట్లు చెపుతున్నారు. గత రెండు దశాబ్దాలలో యీ సమస్య తీవ్రమైన పరిణామాలకు చేరుకుంది. సమాంతర ఆర్థిక వ్యవస్థ మన దేశపు సాంఘిక, ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా తయారైంది. నల్ల డబ్బు అంటే యేమిటి? అది యెలా ఉత్పన్నమవుతుంది? దాని పరిమాణం యెంత? దాన్ని అరికట్టడానికి తీసుకున్న చర్యలేమిటి?

ప్రధానంగా చట్ట వ్యతిరేక పద్ధతుల ద్వారా సంపాయించబడి, కరెన్సీ నోట్ల రూపంలో వున్న డబ్బును నల్ల డబ్బుగా కొందరు పరిగణిస్తారు. చట్ట వ్యతిరేకంగా వుంచుకొన్న నోట్లు మాత్రమే కాక, బంగారు ఆభరణాలు, రత్నాలు, భవనాలూ, భూములు, ప్రభుత్వానికి చూపించేలెక్కలకెక్కని 'యితర వాణిజ్య ఆస్తులు కూడా నల్లడబ్బులో చేరుతాయని కొందరు అంటారు. నల్ల డబ్బుకూ, పన్ను ఎగవేతకూ చెందిన సమస్యను దర్యాప్తు చేయడానికి భారత ప్రభుత్వం 1970లో ప్రత్యక్ష పన్నుల దర్యాప్తు సంఘాన్ని (వాంఛూ సంఘం అనేదాన్ని) నియమించింది. ఈ సంఘం నల్లడబ్బును లెక్కలకెక్కని డబ్బు లేదా గుప్త ఆదాయం, లేదా చట్ట వ్యతిరేకమైన వ్యాపారంలో పూర్తిగా గానీ పాక్షికంగా గానీ, వినియోగింపబడే సంపద అని నిర్వచించింది. నల్ల డబ్బు ఖచ్చితంగా యెంత వున్నదీ తెలియదు కానీ, అది విస్తృతమైన పరిమాణంలో వుందనీ, వేగంగా పెరుగుతున్నదనీ అందరూ నమ్ముతున్నారు.

నల్లడబ్బుకు వివిధ జన్మ స్థానాలు వున్నాయి. కొరతలూ, కంట్రోళ్ళూ (నియంత్రణలు), నియమాలూ. ఈ కంట్రోళ్ళు సమర్థవంతంగా అమలు జరగలేదు. ప్రభుత్వానికి మంచి ఉద్దేశాలు వున్నప్పటికీ, యివి తమ లక్ష్యాలు సాధించలేక పోయినాయి. యీ కంట్రోళ్ళనూ, నియమాలనూ, వ్యాపారస్తులూ, వర్తకులూ, ప్రభుత్వోద్యోగులూ కూడా తమ తమ స్వలాభాల కొరకు ఉల్లంఘించినారు. ధరల కంట్రోళ్ళనూ పంపకం కంట్రోళ్ళనూ ఉల్లంఘించడానికి మౌలిక ప్రేరణయేమిటంటే, కంట్రోల్ ధరలకూ, మార్కెట్ ధరలకూ మధ్య పెద్ద లాభదాయకమైన భేదం వుండడం, తమకు నిర్ణయించిన కోటాల ద్వారా కంట్రోల్ సరుకుల సరఫరాలు పొందే వ్యాపారస్తులకూ, పంపిణీదార్లకూ యీ పెద్ద భేదం (కంట్రోల్ ధరలకూ వాస్తవంగా వుండే ధరలకూ మధ్యగల భేదం) మహా లాభదాయకంగానూ, ఆకర్షణీయంగానూ కనిపిస్తుంది. అందువల్ల మార్కెట్‌లో వ్యాపారస్తులు అలాంటి సరుకులలో కొంత భాగాన్ని నల్ల మార్కెట్‌లో అమ్ముతారు. కంట్రోల్ సరుకులలో అత్యధిక భాగం రకాలకు నల్ల మార్కెట్ వర్ధిల్లినట్లు తెలుస్తున్నది. అలాంటి చట్ట వ్యతిరేకమైన చర్యల ద్వారా వచ్చిన ఆదాయం నల్ల ఆదాయమౌతుంది. ఆ విధంగా, కంట్రోల్ విస్తరించే కొద్దీ నల్ల మార్కెటూ లంచగొండితనమూ పెరుగుతాయి; అవి నల్ల ఆదాయం ఉత్పత్తికి కారణమైనాయి.

నల్ల ఆదాయానికి రెండవ జన్మస్థానం ప్రత్యక్ష పన్నులలో వున్న అధిక రేట్లు. వ్యక్తిగత ఆదాయాల మీదా కంపెనీల ఆదాయాలమీదా యెంతో అధికమైన పన్ను రేట్లు వుండడం పన్ను ఎగవేతకు ఒక కారణంగా కనిపిస్తుంది. భారతదేశంలోని ప్రత్యక్షపన్నుల రేట్ల వ్యవస్థ ప్రపంచంలోని అత్యున్నత రేట్ల వ్యవస్థలలో ఒకటిగా పరిగణింపబడుతున్నది. అధిక పన్ను రేట్ల మూలంగా వ్యక్తులు తమ ఆదాయాలను తక్కువగా చూపించి, పన్ను ఎగవేయడానికి ప్రయత్నిస్తారు. పన్నుల వ్యవస్థ తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదనీ, డబ్బు సంపాయించడానికి తాము శ్రమ పడినందుకు అది తమను శిక్షిస్తున్నదనీ వాళ్ళు అనుకోవడం వల్ల యిలా జరుగుతున్నది.

యిప్పుడు ఆర్థిక వ్యవస్థ మీద నల్ల ఆదాయం యొక్క ఫలితాలను పరిశీలిద్దాం. నల్లడబ్బుకు ఆర్థిక వ్యవస్థ మీద పెద్ద ఆధికారమూ, ప్రభావమూ వున్నాయి. నల్లడబ్బు సకల రకాల క్రమశిక్షణనూ, నియంత్రణనూ ధిక్కరించి, తన సొంత బోధక శక్తితో నడుస్తున్నది. నల్ల డబ్బు ప్రభుత్వం యొక్క అభివృద్ధి కృషినీ, స్థిరీకరణ కృషినీ యీ కింది విధాలుగా భగ్నం చేస్తున్నదని అంటారు. 1) నల్ల మార్కెట్ వ్యాపారం, కల్తీ, విదేశ సరుకులను దొంగగా దిగుమతి చేయడం లాంటి వివిధ నిషిద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించడం, 2) చట్టా వ్యాపారం ద్వారానూ, సరుకులు నిలువచేయడం ద్వారానూ అత్యవసర సరుకుల కృత్రిమ కొరతను సృష్టించడం, 3) ఆదాయపు పంపకాన్ని ధనికులకు అనుకూలంగా మార్చడం, 4) అరుదైన వనరులను సామాజికంగా అవాంఛనీయమైన రంగాలకు మళ్ళించడం, 5) యీ శాసనాలను అమలు చేయవలసిన ప్రభుత్వోద్యోగులలో విస్తారమైన లంచగొండితనం వుండడం, 6) రత్నాల మీదా, ఆభరణాల మీదా, బంగారం మీదా డబ్బు పెట్టడాన్ని ప్రోత్సహించడం, యీ ఆడంబర ప్రదర్శన ఆర్థికాభివృద్ధి మీద ప్రతికూల ప్రభావం నెరవుతుంది; 7) చట్ట వ్యతిరేకమైన మార్గాల ద్వారా నిధులను భారతదేశం నుండి విదేశాలకు బదలాయించడం.

నల్లడబ్బును అరికట్టడానికి నాలుగు చర్యలు అమలులో ఉన్నాయి. అవి : 1) పన్ను ఎగవేతకు గల అవకాశాలను తొలగించడానికి శాసనాత్మకమైన, పరిపాలన నిర్వహణాత్మకమైన అనేక చర్యలు, 2) కొన్ని కరెన్సీ నోట్లకు విలువ లేకుండా చేయడం, 3) నల్లడబ్బును ఖచ్చితంగా వెల్లడించే వివిధ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 4) ప్రత్యేక బేరర్ బాండ్ల పథకం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 5

(1) 'నల్లడబ్బు' అంటే ఏమిటి?
- (అ) ఎన్నికలకు కేటాయించిన ధనం
- (ఆ) లెక్కలోకిరాని, అక్రమడబ్బు (గుప్తధనం)
- (ఇ) చెల్లని పాత రూపాయలు

## 26.7 అసంతులన అభివృద్ధి

BRAOU

భారతదేశం అవలంబించిన అభివృద్ధి వ్యూహం స్వభావంలోనే కొన్నిప్రాంతాల పట్లనే కాక, వివిధ సామాజికార్థిక వర్గాలపట్ల కూడా పక్షపాతం చూపించే గుణం వుంది. పక్షపాతపు స్వభావాన్ని, ప్రాంతీయ ప్రకృతి వనరులను బట్టి అది ఎలా పనిచేసేది అర్థం చేసుకోవచ్చు. కానీ, యీ అనుబంధాన్ని బట్టి దాన్ని వివరించలేము. అభివృద్ధి అనేది యెప్పుడూ ఒక ఘటన కాదు. అది దానంతట అదే జరగదు. వనరుల ప్రవాహాలనూ, సామాజికార్థిక వర్గ ప్రయోజనాల అంతర్గత ఉత్పత్తి సంబంధాలనూ మనం కోరినట్లు మళ్ళించడం ద్వారా అభివృద్ధి మన యిష్టానుసారం నిర్వహించబడుతుంది. యీ మొగ్గు సహజంగానే వుంది. ఆచరణలో యిది యెక్కువగా అమల్లోకి వస్తుంది. అందువల్ల, వివిధ ప్రాంతాలలో జరిగే అభివృద్ధిలో పెద్ద అసమానతలు యేర్పడతాయి. యివి రెండు విధాలుగా వ్యక్తమవుతాయి. అవి ప్రాంతాల వారీగానూ, సామాజికార్థిక వర్గాలవారీగానూ. అందువల్ల అభివృద్ధియొక్క ఫలితాలు అందరికీ సమానంగా అందుబాటులోకి రావు. ఒక్కొక్క ప్రాంతంలోనూ, వివిధ ప్రాంతాలలోనూ గల వివిధ సామాజికార్థిక వర్గాల జీవన స్థాయిలలో కొట్ట వచ్చినట్లు కనిపించే భేదాలలో ఇది మనకు కనిపిస్తుంది.

సాంప్రదాయకంగా 'అభివృద్ధి' అనేది ఉన్నత పెరుగుదల రేట్లతోనూ, తలసరి ఆదాయాలతోనూ ముడిపడి వుంటుంది. అందువల్ల 1950– 60 దశాబ్దాలలో అభివృద్ధి సమస్యల పట్ల అవలంబించిన వైఖరులలో దేశీయ ఉత్పాదితపు మొత్తం పెరుగుదల రేట్లు పెంచడానికి మాత్రమే ప్రాముఖ్యం యివ్వబడింది. సత్వర పారిశ్రామికీకరణా, నిర్మాణపు రూపాంతరీకరణా పెరుగుదల యొక్క లాభాలను 'కొద్ది కొద్దిగా కిందికి దిగే' ప్రక్రియ ద్వారా కాలక్రమేన సమాజంలోని వివిధ స్థాయిల కన్నిటికి అందజేస్తాయనే నమ్మకంవల్ల మొత్తం పెరుగుదలరేటుకు ప్రాముఖ్యం యివ్వబడింది. స్థూల జాతీయ ఉత్పాదితం ఒకానొక స్థాయిని చేరుకున్న తర్వాత మాత్రమే బీదరికాన్ని తగ్గించే సమస్యను యెదుర్కోవచ్చు అనీ, ముందు రొట్టె పరిమాణం పెరిగితే తరువాత దాన్ని సమానంగా పంచుకోవచ్చు అనీ ఊహించబడింది. ముందు ఉన్న ఆదాయాల స్థాయిని సాధిస్తే, త్వరగా లోపలికి దిగడం ద్వారా పంపకం అనేది తనకు గల చదునుచేసే ప్రభావాన్ని సులభంగా నెరపుతుందని ఊహించబడింది. అందువల్ల సత్వరమైన పెరుగుదలకు తొలి దశలలో యెక్కువ అసమానత తప్పని సరి అవసరమని సూత్రీకరించబడింది.

ఆదాయంలో హెచ్చుతగ్గుల పొదుపునూ, పెట్టుబడినీ ప్రోత్సహించి, తత్ఫలితంగా సత్వర ఆర్థికాభివృద్ధిని కలిగిస్తుందనే సూత్రం గత అనుభవాన్ని బట్టి సందేహానికి గురి అయింది. సామాన్య జనాల భౌతిక సంక్షేమం త్వరగా పెరగడానికి అవి హామీ ఇవ్వవని త్వరలోనే స్పష్టమైంది. మరొక వైపున, భారత భిన్న ప్రాంతాల మధ్యా భిన్న సామాజికార్థిక బృందాల మధ్యా అసమానతలు విస్తృతమైనా, ఒక్కోసారి అడుగున వున్న సామాజికార్థిక బృందాల జీవన స్థాయిలు గతంలో కంటె క్షీణించినాయి. పెరుగుదల యొక్క లాభాలు యెంతో మంది ప్రజలకుఅందలేదు. జనాభాలో పెద్ద శాతానికి ఆర్థిక వృద్ధితో సంబంధం లేకుండా పోయిందని క్రమక్రమంగా గుర్తింపబడింది. దీనిద్వారా సగటు స్థూల జాతీయ ఉత్పాదితం యొక్క పెరుగుదల ఆర్థిక సంక్షేమపు మెరుగుదలకు విశ్వసనీయమైన సూచిక కాదనే స్పృహ యేర్పడింది. అంతేగాక వేగంగా పెరగడంవల్ల భారతదేశంలో భారీఎత్తున నిరుద్యోగం పెరిగినట్లు కూడా గమనించబడింది.దీని ఫలితంగా,జీవన స్థాయిలూ,ప్రజలు ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొనడమూ క్షీణించినాయి. ఆర్థిక కార్యకలాపాలలో సామాన్య ప్రజలు యెక్కువగా పాల్గొనడం ద్వారా మాత్రమే వాళ్ళ కొనుగోలు శక్తి వాళ్ళ సంక్షేమ స్థాయీ పెరుగుతాయని గ్రహించబడింది.

సమతూకం గల ప్రాంతీయ అభివృద్ధి మొత్తం ఆర్థికాభివృద్ధికీ, ప్రత్యేకంగా రాజకీయ సమైక్యతకూ, జాతీయ యేకీకరణకూ ముఖ్యమైనది. సమతూకపు అభివృద్ధికి ప్రాముఖ్యం వున్నప్పటికీ, ప్రాంతీయ అసమానతా, వెనుక బడిన ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగానే వుండడమూ యింకా మనకు కనిపిస్తున్నాయి. అందువల్ల, సమతూకపు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి పంచవర్ష ప్రణాళికలకన్నిటి ప్రముఖ లక్ష్యాలలో ఒకటిగా కొనసాగుతున్నది. ప్రాంతీయ అసమానతను తగ్గించేటందుకు ప్రతి ప్రణాళికా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట చర్యలను ప్రతిపాదించింది. ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి కేంద్రస్థాయిలోనూ, స్థానిక స్థాయిలోను పలు కార్యక్రమాలు చేపట్టబడినాయి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 6

(1) ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రధాన ధ్యేయం ఏమిటి?
- (అ) సాంఘిక అసమానతలను రూపుమాపుట
- (ఆ) సంతులన ప్రాంతీయాభివృద్ధి
- (ఇ) పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడం

BRAOU

## 26.8 సారాంశం

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలు అధిక జనాభా, వ్యవసాయ ప్రాధాన్యత కలిగి ఉండటం, పారిశ్రామిక వెనుకబాటు తనం, ప్రాంతీయ అసమానతలు. భారత దేశ జనాభా ఎంత విస్తృతంగా పెరుగుతున్న దంటే ఇది అభివృద్ధి ప్రయత్నాలనన్నింటిని వమ్ము చేయుచున్నది. పెరిగే జనాభాకు సరిపడే భూమి (వ్యవసాయం కోసం) మాత్రం పెరగడం లేదు. అదేరకంగా దేశంలోని అధిక సంఖ్యాక ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయమే. వృత్తుల విషయంలో కూడా మనకు మార్పు ఎక్కువగా కనిపించడం లేదు.

పారిశ్రామిక రంగాన్ని పరిశీలిస్తే కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని అనుసరిస్తున్నది. అయినా నేటికి దేశ సంపద అంతా కొద్ది మంది బడా పారిశ్రామిక వేత్తల గుప్పిట్లలోనే కేంద్రీకృతమై ఉంది.

నల్లడబ్బు దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తుంది. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికి ఈ విషపరిణామాన్ని అరికట్టలేక పోతున్నది.

భారత ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి ప్రయత్నాలు కూడా సరియైన దృక్పథంలో లేవు. వాటి వల్ల ప్రాంతీయ అసమానతలు అదే విధంగా ప్రజల మధ్య అసమానతలు సృష్టించే విధంగా ఉన్నాయి. పంచవర్ష ప్రణాళికల ధ్యేయం సంతులన అభివృద్ధి చేయాలని ఉన్నప్పటికి ఆచరణలో వాటికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

## 26.9 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

**అభ్యాసం 1**
(1) (అ) మరణాల రేటు తగ్గడం

**అభ్యాసం 2**
(1) భూ కమతాలపై గరిష్ఠ పరిమితిని విధించి, ఆ పరిమితి కంటే మించి ఉన్న భూమిని ప్రభుత్వం కైవసం చేసుకొని భూమి లేని పేదవారికి మిగులు భూమిని పంచడమే 'భూ పరిమితి' అంటారు.

(2) వ్యవసాయ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణాలు రెండు. అవి. (అ) పెరిగే జనాభాను ఇముడ్చుకునే విధంగా వ్యవసాయేతర రంగం అభివృద్ధి చెందకపోవడం, (ఆ) అనేక కారణాల వల్ల చిన్న తరహా వ్యవసాయం లాభదాయకంగా లేనందున చిన్న, సన్న కారు రైతులు వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు.

**అభ్యాసం 3**
(1) మీ జవాబు కోసం 26.4 ను చూడండి
(2) (అ) మరియు (ఆ)

**అభ్యాసం 4**
**(1) (ఆ)**

**అభ్యాసం 5**
(1) (ఆ) లెక్కలోకి రాని (గుప్త) ధనం

**అభ్యాసం 6**
(1) (ఆ) సంతులన ప్రాంతీయాభివృద్ధి

BRAOU

## 26.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. భారతదేశ వ్యవసాయ రంగం లక్షణాలను పేర్కొనండి.
2. నల్లధనం ఏర్పడటానికి గల కారణాలను పేర్కొని, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాన్ని పేర్కొనండి.
3. "జనాభా పెరుగుదల దేశ పురోగతికి ఒక అడ్డు" చర్చించండి.
4. భారత ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వరంగ సంస్థల పాత్రను విశ్లేషించండి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. చిన్న తరహా పరిశ్రమల పాత్ర
2. జనాభా పెరుగుదల – ప్రధాన కారణాలు
3. భారతదేశంలో వ్యవసాయ కూలీల పరిస్థితిని వివరించండి.
4. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం ప్రాధాన్యతను వివరించండి.

– శ్రీ యస్. సుధాకర్ రెడ్డి.

# భాగం – 27 : భారతదేశ సామాజిక లక్షణాలు

## విషయక్రమం


27.0 ఉద్దేశాలు

27.1 పరిచయం : సమాజం, సంస్కృతి

27.2 భారత సామాజిక నిర్మాణం
   27.2.1 వర్ణం, కులం

27.3 ప్రధాన సామాజిక – సంస్కృతిక ప్రక్రియలు
   27.3.1 సంస్కృతీకరణ
   27.3.2 ఇస్లామీకరణ
   27.3.3 పాశ్చాత్యీకరణ
   27.3.4 ఆధునీకరణ

27.4 భిన్నత్వంలో ఏకత్వం

27.5 సారాంశం

27.6 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

27.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 27.0 ఉద్దేశాలు

BRAOU

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- భారతదేశ సామాజిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను గుర్తించగలుగుతారు.
- సామాజిక విశ్లేషణలోని ప్రధాన భావనలను నిర్వచించగలుగుతారు.
- సాంస్కృతీకరణ, ఇస్లామీకరణ, పాశ్చాత్యీకరణ, ఆధునీకరణ వంటి కొన్ని సామాజిక – సంస్కృతిక ప్రక్రియలను వివరించగలుగుతారు.

## 27.1 పరిచయం : సమాజం, సంస్కృతి

నిత్య జీవితంలో భాగస్వాములుగా వుండే మానవుల సమూహమే సమాజం. అలాంటి మానవుల సమూహం కలసి మెలసి శాంతియుత సహజీవనం గడపటానికి కావలసిన పరిస్థితులను ఏర్పరచుకొని ఉండాలి. సామాజిక సంబంధాల వ్యవస్థే సమాజం. సమాజం ఒక వ్యవస్థీకృత పద్ధతిగా వ్యవహరింప బడుతున్నది. సమాజంలోని వివిధ భాగాలన్నీ పరస్పర ఆధార భూతాలు. అందువల్ల ఒకరిపై మరొకరు ఆధారపడే సంబంధ బాంధవ్యాల వ్యవస్థనే సమాజమంటున్నారు.

ప్రతి సమాజం తనదంటూ ఒక ప్రత్యేక సంస్కృతిని కలిగివుంటుంది. సమాజ సభ్యులు అనుసరించే సర్వ సామాన్య జీవన విధానాన్ని మనం సంస్కృతిగా వ్యవహరించవచ్చు. భవనాలు, కట్టడాలు, పనిముట్లు, ఇతర భౌతిక వస్తువులు, నిపుణత్వం, సామాజిక సంస్థలు, ఆశయాలు, నమ్మకాలు, ఆకర్షణలు, సామాజిక విలువలు మొదలైనవన్నీ సంస్కృతిలో అంతర్భాగాలు. అంగీకరింపబడి, ఆచరణలో వున్న తాత్విక భావనలేగాక, సామూహిక జీవనం ద్వారా సాధించిన ప్రగతి కూడా సంస్కృతిలో భాగమే. సమాజంలోని సభ్యులందరూ తమ వంతు వ్యవహారాలలో అంగీకృత ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తుంటారు. ఈ ప్రవర్తనా నియమావళి కూడా సమాజ సంస్కృతిలో అంతర్భాగంగా వుంటుంది. సమాజం, సంస్కృతి రెండూ పరస్పర ఆధారభూతాలు.

భిన్న ప్రయోజనాల సాధనకు వివిధ సంస్థలు ఏర్పడటం ఆధునిక సంక్లిష్ట సమాజపు ప్రత్యేక లక్షణం. ప్రయోజనాలు వివిధ రకాలుగా వుంటాయి. అవి ఆర్థిక, మత, కుల సంబంధమైనవి కావచ్చు. సర్వ సామాన్య ప్రయోజనం కొరకు సంస్థలు ఏర్పరచబడుతాయి. ఆర్థిక సంస్థ ప్రయోజనాల సారూప్యత కొరకు ఏర్పరచబడుతుంది. ప్రజాసంక్షేమం కొరకు ఏర్పడ్డ సంస్థ ఆయా భౌగోళిక ప్రాంతాల ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుంది. ఇలాంటి

సంస్థలన్నీ సమాజంలోని నియమావళికి బద్ధులై వుండవలె. సమైక్య సంక్షేమ సాధన నిమిత్తం సమాజం నియమావళిని విలువలను ఏర్పరుస్తుంది. బహుళత్వ సమాజంలో భిన్న సంస్కృతులు, సామాజిక వర్గాలు వుంటాయి. ఆ సమాజంలోని వివిధ సామాజిక వర్గాలు మిశ్రమ సంస్కృతి వృద్ధి కావటానికి దోహదం చేస్తాయి. ఈ మిశ్రమ సంస్కృతి విలువలే విస్తృతసమాజానికి మార్గదర్శక విలువలుగా వ్యవహరిస్తుంటాయి. సమాజ సభ్యులకు సామాజిక విలువల ధారనత్వం లభిస్తుంది. ఆ సామాజిక విలువలనే రాజకీయ, విద్యా, సంస్కృతీవ్యవస్థలు సంతరించుకుంటాయి. సమాజంలోని వివిధ వ్యవస్థల ద్వారా వ్యక్తులు విస్తృత సామాజిక విలువలను అవగాహన చేసుకుంటారు. ఇతర సంస్కృతులను తమ సంస్కృతితో పోల్చిచూచే లక్షణం వివిధ వర్గాల వారి మధ్య వృద్ధిచెంది అవగాహనకు అంతరాయంగా నిలుస్తుంది. అంతర్గత వర్గ భావనలు విస్తృత సామాజ విలువలకు వ్యతిరేకంగా వుండ అగత్యం లేదు.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 1

---

(1) 'సమాజం', 'సంస్కృతి' అను పదాల అర్థాలను వివరించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

---

## 27.2 భారత సామాజిక నిర్మాణం

---

బహుజాతుల, భాషల, మతాల, కులాల సమాజం భారతదేశం. నీగ్రిటో, ప్రోటో, ఆస్ట్రలాయిడ్, మంగోలాయిడ్, మెడిటరేనియన్, పశ్చిమ బ్రాకిసెఫలిక్, నార్డిక్ జాతులవారు భారతదేశంలో వున్నారు. 1981 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 65,81,40,676 మంది జనాభా వున్నారు. ఇందులో 33,98,95,757 మంది పురుషులు 31,82,44,919 మంది స్త్రీలు. మొత్తం జనాభాలో స్త్రీ, పురుషులు 48.45, 51.55 శాతము వున్నారు. జనాభాలో 76.16 శాతము మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. అక్షరాస్యులు దేశ జనాభాలో 36.12 శాతము మంది వున్నారు.

భారతీయులలో వివిధ భాషలు మాట్లాడేవారున్నారు. దాదాపు 25 ప్రధాన భాషలు వున్నాయి. ఇవిగాక గిరిజనులు మాట్లాడే 47 భాషలు కూడా వున్నాయి. ప్రధాన భాషావర్గాలలో హిందీ (ఉర్దూ, పంజాబీ, హిందుస్తానీ), తెలుగు, మరాఠీ, తమిళం, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, ఒరియా, అస్సామీ భాషలు వున్నాయి. ఇంగ్లీషు అనుసంధాన భాషగాను, హిందీ సహాయ అనుసంధాన భాషగాను గుర్తింపబడ్డాయి. భారతదేశం ఈనాడు 25 రాష్ట్రాలుగాను, 6 కేంద్రపాలిత ప్రాంతాలుగాను వ్యవస్థీకరింపబడివుంది. దేశంలో రాష్ట్రాలు భాష, సంస్కృతుల ఆధారంగా ఏర్పాటు చేయబడ్డాయి. దేశంలోని ఐదు రాష్ట్రాలలో హిందీ మాట్లాడే ప్రజలున్నారు.

1971 జనాభా లెక్కలు భారత దేశ జనాభా, ఏడు రకాలైన మత వర్గాలుగా విభజించాయి. వీరిలో హిందువులు 45,34,36,360; ముస్లింలు 6,14,18,269; క్రైస్తవులు 1,42,25,045; శిక్కులు 1,03,78,819; బౌద్ధులు 38,21,038; జైనులు 26,04,837; ఇతరులు 22,21,038 ఉన్నారు. భారతదేశంలోని మతస్థులందరిలోను హిందువులు అత్యధికంగా ఉన్నారు. శిక్కులు, బౌద్ధులు, జైనులు విశాల భారత సమాజసంస్కృతిలో అంతర్భాగాలు. దేశ జనాభాలో 6.94 శాతము మంది గిరిజనులు. వారు అనుసరిస్తున్న మతం హిందుమతానికి చాలాదగ్గరగా వుంటుంది. ఇప్పుడు వారిలో చాలామంది హిందూ మతస్థులమని ప్రకటించుకొంటున్నారు. కాని వారిలో కొంత మంది క్రైస్తవ, ముస్లిం, మతాలను స్వీకరించారు. భారతదేశంలో వుంటున్న ముస్లింలు, క్రైస్తవులు ప్రాథమికంగా హిందూ మతం నుండి మతాంతీకరణ పొందినవారే. 1947 భారత స్వాతంత్ర్యంతో శిక్కులు, పంజాబీలు సింధీ హిందువులు పశ్చిమ పాకిస్తాను నుండి బెంగాలీ మాట్లాడే హిందువులు తూర్పు పాకిస్తాను నుండి భారతదేశంలో ప్రవేశించారు.

గిరిజనులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు. ముస్లింలు, క్రైస్తవులు, జైనులలో అత్యధిక భాగము నగరాలలోనే నివసిస్తున్నారు. పార్శీలు, యూదులు కూడా నగరవాసులే. మొత్తంమీద ప్రతి ప్రాంతంలోను,



BRAOU

ఆర్థిక రంగంలో అందునా వ్యాపారంలో అధికసంఖ్యాక మతాలవారికన్న, అల్పసంఖ్యాక మతాలవారే అధికంగా రాణిస్తున్నారు. అలాగే అధిక సంఖ్యాక మత వర్గాల ప్రజలలో కంటే, అల్ప సంఖ్యాక వర్గాల వారిలోనే అక్షరాస్యత ఎక్కువగా వుంది.

## 27.2.1 వర్ణము, కుల వ్యవస్థ

హిందూ సమాజంలో వర్ణవ్యవస్థ అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకొన్నది. హిందూ సమాజం నాలుగు విస్తృత వర్ణాలుగా విభజింపబడింది. బ్రాహ్మణులు (సాంప్రదాయకంగా పురోహితులు, విద్యావంతులు), క్షత్రియులు (పాలకులు, సైనికులు), వైశ్యులు (వాణిజ్యం), శూద్రులు (రైతులు, శ్రామికులు, సేవకులు). వీరిలో మొదటి మూడు వర్ణాలకు చెందినవారిని ద్విజులంటారు. 'ద్విజులనగా' వేదోక్తంగా ఉపనయనము చేసికొని, జంధ్యమును ధరించుటకు అర్హులైనవారని యర్థము. నేడు షెడ్యూలు కులాలుగా పరిగణింపబడుతున్న కులాలకు వర్ణ వ్యవస్థలో స్థానములేదు. ప్రతి వర్ణములోను వివిధ వర్గాలవారున్నారు. వర్ణంలోని వివిధ వర్గాలనే కులాలుగా పిలుస్తున్నారు. శూద్రవర్ణములో అనేక కులాలున్నాయి. ప్రతి భాషా ప్రాంతంలోను దాదాపు 200 పైగా కులాలవారున్నారు. కులాలలో అంతర్భాగాలుగా దాదాపు 300 పైగా చిన్న చిన్న కులాలు వున్నట్లుగా అంచనా వేయబడింది. ప్రతి చిన్న కులము స్వయం వృద్ధి స్వభావము గలదై వ్యక్తుల జీవన విధానములో ప్రభావము కలిగిస్తున్నాయి.

కులవ్యవస్థ ప్రధాన లక్షణాలు ఈ క్రింది విధంగా పేర్కొనబడుతున్నాయి : (1) కులవ్యవస్థ సమాజాన్ని చిన్న చిన్న వర్గాలుగా విభజిస్తున్నది. (2) కులవ్యవస్థలో క్రమానుగత శ్రేణికి ప్రాధ్యాత వున్నది. (3) కులవ్యవస్థ భోజన విషయంలోను, సంబంధ బంధవ్యాలలోను పరిమితులను ఏర్పరచింది. (4) ప్రభుత్వ, మత వ్యవహారాలలో కులాల మధ్య తేడాలు ఏర్పడి వివిధ కులాలవారికి ప్రత్యేక గౌరవమర్యాదలు కల్పించబడ్డాయి. (5) వృత్తులను ఎంపిక చేసుకోవటంలో కులవ్యవస్థ పరిమితులను ఏర్పరచింది. (6) వైవాహిక సంబంధాలలో కూడా కులవ్యవస్థ పరిమితులను ఏర్పరచింది. కులము, వర్గము రెండూ ఒకేవిధమైనవి కావు. ఒకే కులములో భూమి, సంపద, వున్న విభిన్న వర్గాలవారు వుండవచ్చు. అయినప్పటికీ ఒక భాషా ప్రాంతంలోగానీ లేక ప్రాంతీయ విభాగంలో గాని ఒక్కొక్క కులం ప్రాధాన్య కులంగా పరిగణింపబడుతున్నది. స్థానిక వ్యవసాయ భూములపై యాజమాన్యం, సంఖ్యాధిక్యత, స్థానిక వ్యవహారాల్లో అత్యున్నత స్థానం పొందివుండటం ప్రాధాన్యకులంగా పరిగణింపబడుటకు అర్హతలుగా భావింపబడుతున్నాయి. పైన వివరించిన అర్హతలన్నీ ప్రాధాన్యత వహించుటకు ఆవశ్యకమైన విషయాలే. ప్రాధన్య కులానికి ప్రతి విషయంలోను ఆధిక్యత వుంటుంది. తరచుగా ఒక్కొక్క గ్రామంలో ఒకటికంటె ఎక్కువ ప్రాధాన్య కులాలు వుండటం కూడా సంభవమే. ఒక్కొక్క కాలంలో ఒక్కొక్క కులం ప్రాధాన్యత కల్గివుండవచ్చు.

భారతదేశంలోని గ్రామాలలో చాలా కులాలవారు వుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో కులాల మధ్య సంబంధాలు చాలా ప్రభావవంతంగా వుంటాయి. గ్రామంలో వివిధ కులాలకు చెందినవారు వున్నప్పటికీ, ఆర్థిక వ్యవహారాలలోను, పూజాది కార్యక్రమాలలోను వారు కలిసి మెలసి సహజీవనం కొనసాగిస్తుంటారు. సర్వసామాన్యంగా రైతు కుటుంబానికి వ్యవసాయ పనుల్లో వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, చర్మకారుల సహాయం చాలా అవసరం. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎలాంటి పూజాది కార్య క్రమాల్లోనైనా, పురోహితుడు, క్షురకుడు, చాకలివారి సేవలు అవసరమవుతుంటాయి. ఈ సేవలందించే వివిధ వృత్తులవారికి ప్రతి సంవత్సరం పంట నూర్పిడుల కాలంలో వస్తురూపేణా ప్రతిఫలం అందించబడుతుంటుంది. పూజలలోను, ఆర్థిక వ్యవహారాలలోను నెలకొని వున్న పోషకుడు – ఆశ్రితుడు సంబంధం యజమాని పద్ధతిగా పిలువబడుతున్నది. ఈనాడు ఈ పద్ధతిలో అనేక మార్పులు వచ్చాయి. సాంప్రదాయకమైన గ్రామ మండలిలో గ్రామంలో ప్రధాన కులాలవారందరూ సభ్యత్వం కలిగి వుంటారు. గ్రామ మండలి అధినేతగా ప్రాధాన్య కులానికి చెందిన వారుంటారు. కాలమాన పరిస్థితులలో వచ్చిన మార్పుల వల్ల కులవ్యవస్థ రాజకీయ కార్యకలాపాల్లో కూడా ప్రాధాన్యతను సంతరించుకొన్నది. అయితే ఈనాడు గతంలోవలె కులాల మధ్య భేదభావాలు దృఢంగా లేవన్న విషయం మనం గుర్తించాలి. వృత్తుల విషయంలోను, కులాల మధ్యగల అంతరాలలోను ఉదారత్వం రోజురోజుకు ప్రబలిపోతున్నది. కులాల మధ్య సంఘర్షణలు, అగ్ర కులాలవారు హరిజనులపై చేస్తున్నఅత్యాచారాలవల్ల గ్రామీణ ప్రాంతాలలో మారుతున్న కుల ప్రాధాన్యతలు బహిర్గతమవుతున్నాయి. సాంప్రదాయకంగా వెనుకబడిన కులాలవారు, అగ్రకులాల ప్రాధన్యతను ఎదిరించటం ప్రారంభించారు.

భారతదేశంలో కులవ్యవస్థకు వ్యతిరేకంగా అనేక వుద్యమాలు ప్రారంభింపబడ్డాయి. బ్రాహ్మణ కుల ఔన్నత్యం కుల క్రమానుగత శ్రేణి పద్ధతికి వ్యతిరేకంగా బౌద్ధ, జైన మతాలు ఉద్యమాలు ప్రారంభించాయి. కుల

BRAOU

సిద్ధాంతానికి వ్యతిరేకంగా భక్తి ఉద్యమం ప్రారంభించబడింది. తమిళనాడు వైష్ణవాచార్యులు, హరిదాసులు, కర్ణాటక లింగాయతులు, గుజరాతు వల్లభాచార్యులు, అతని అనుయాయులు, బెంగాలుకు చెందిన చైతన్యుడు, ఉత్తర భారతంలో తులసీదాసు, కబీరు, రామానంద మొదలైన వారంతా భక్తి ఉద్యమంలో భాగస్వాములే.

భారతదేశంలో హిందూ మతానికి చెందని యితర మతస్థులలో కూడా కుల వ్యవస్థ గట్టిగా పాతుకొనిపోయింది. ఉత్తర ప్రదేశ్‌లో పూర్వీకులు విదేశీయులైన ముస్లింలు షరాఫా, అష్రఫ్‌లుగా పిలువబడుతున్నారు. వారు ఉన్నత వర్ణాలవారుగా చలామణీ అవుతున్నారు. హిందుమతం నుండి ముస్లిం మతానికి మారినవారు కూడా హిందూ మతంలోని కుల వ్యవస్థకు అనుగుణమైన శ్రేణిగానే పరిగణింపబడుతున్నారు. కేరళలో మోప్లా ముస్లింలు వివిధ కులాలుగా విభజింపబడి వున్నారు. శిక్కులు, సర్దారులు, వహాబిలుగా వర్గీకరింపబడి, ప్రతి వర్గం వృత్తులను బట్టి కులాలుగా పరిగణింపబడుతున్నారు. భారతీయ క్రైస్తవులు కుల వ్యవస్థ స్వభావాలన్నింటిని సంతరించుకొని వున్నారు. అయితే వారిలో హిందువులలో లాగ కుల పవిత్రత, వర్ణ సంకరం భావాలు దృఢంగా లేవు. భారత దేశంలో నివసిస్తున్న యూదులు కూడా కుల వ్యవస్థకు అతీతులుకారు. వారుకూడా తెలుపు, నలుపు, మెషురారిమ్ అనే మూడు వర్గాలుగా విభజింపబడివున్నారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

(1) భారత దేశంలో ఉన్న ప్రజలు వివిధ జాతులకు చెందిన వారు. భారతదేశంలో ఉన్న ప్రధాన జాతుల వారిని వివరించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

(2) 1981 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా ఎంత?

(అ) 66,81,40,676

(ఆ) 68,81,40,676

(ఇ) 65,81,40,676

(3) కుల వ్యవస్థ ప్రధాన లక్షణాలను వివరించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 27.3 ప్రధాన సామాజిక, సాంస్కృతిక ప్రక్రియలు

చరిత్రను వివిధ యుగాల్లో జరిగిన సాంస్కృతిక వృద్ధిని దృష్టిలో పెట్టుకొని సామాజిక శాస్త్రజ్ఞులు ప్రధాన సామాజిక సంస్కృతీక ప్రవృత్తులను గుర్తించారు. ఈ ప్రధాన ప్రవృత్తులే సంస్కృతీకరణం, ఇస్లామీకరణం, పాశ్చాత్యీకరణం, ఆధునికీకరణం.

### 27.3.1 సంస్కృతీకరణ

హిందూ సమాజంలోని కుల వ్యవస్థలో క్రమానుగతశ్రేణి ప్రధానమైనదన్న విషయం మనం యింతకు మునుపే గుర్తించాము. ఆచారాలు, హక్కులు, జీవన విధానాలలో అగ్ర కులాలు, అధమ కులాల మధ్య చాలా బేధాలున్నాయి. ప్రధానంగా అగ్ర కులాలవారు అందునా ద్విజులు తక్కిన కులాలవారికి వుదాహరణలుగా నిలిచి పోయారు. ఆఖరు కులాలకు చెందినవారు తమ స్థాయిలో ఔన్నత్యం ప్రదర్శించుకోవటానికి అగ్ర కులాల ఆచార

BRAOU

వ్యవహారాలను, కట్టుబాట్లను అనుసరించటాన్ని ప్రముఖ సామాజిక శాస్త్రజ్ఞుడు 'సంస్కృతీకరణ'గా వర్ణించాడు. హిందూ మతంలో అధమ కులాలకు చెందినవారు అగ్ర కులాల వారి వలె ప్రధానంగా ద్విజుల వలె ఆచార సాంప్రదాయాలను పాటించటం సంస్కృతీకరణంగా వ్యవహరించబడుతున్నది. అలాంటి మార్పులవల్ల కుల క్రమానుగత శ్రేణిలో సాంప్రదాయికంగా అంగీకరించబడిన వున్నత స్థానం పొందాలని అభిలాష పడుతున్నారు. ఒక కులానికి చెందిన ఒక వర్గం ఆర్థికంగా వున్నత స్థితికి చేరుకున్నప్పుడు సంస్కృతీ కరణం ద్వారా పూజాదిక కార్యక్రమాలలో తమ స్థానాన్ని మెరుగుపరచుకొంటున్నారు. పదిమిది శతబ్దాల కాల గమనంలో మైసూరుకు చెందిన లింగాయతులు సంస్కృతీకరణంద్వారా తమ జీవనవిధానాల్లో మార్పులు చేసుకున్నారు. ఇటీవలి కాలంలో సంస్కృతీకరణం విస్తరణలోను, నిర్మాణంలోనూ బాగా వృద్ధి చెందింది. కేరళలో ఇలావన్లు, దక్షిణ భారతంలో లోహకారులు, పంజాబులో రామ షురియాలు, ఉత్తర ప్రదేశ్‌లో చమరులు తమ జీవన విధానంలో సంస్కృతీకరణమును ప్రవేశ పెట్టుకొన్నారు. మత్తు పదార్థాలు సేవించడం నిషిద్ధ భోజనమును విడిచి పెట్టారు. వారు సంస్కృతీకరణము ననుసరించి పూజాధిక కార్యక్రమములు నిర్వహించుకొనసాగారు. వివాహాది కార్యక్రమాలలో, అంత్యక్రియల యందు ఉత్తరక్రియల నిర్వహణలో బ్రాహ్మణ పురోహితులను వుపయోగించుకొనసాగారు. సంస్కృతీకరణం వృద్ధిలోగాని, నిరోధములోగాని స్థానికమైన ప్రాధాన్యకులం కీలకమైన పాత్రను నిర్వహిస్తున్నది. సంస్కృతీకరణంలో విఫలము చెందిన వారే మతాంతరులైనారనవచ్చును. సంస్కృతిని అనుకరించటం సంస్కృతీకరణానికి ప్రేరణ కాదు. సామాజిక, ఆర్థిక భ్రష్టతకు ఎదురు తిరగటానికి సంస్కృతీకరణం వల్ల ప్రోత్సాహం లభించింది. సామాజిక ఆర్థిక శక్తి సాధనకు కులాల మధ్య రగులుతోన్న పోటీకి సాంస్కృతికం ముసుగే సంస్కృతీకరణ మని వ్యాఖ్యానించవచ్చు. సాంప్రదాయిక సమూజాల్లో అధికారం సామాజిక ఔన్నత్యం అగ్రకులాల వారే స్వంతం చేసుకొన్నారు. సంస్కృతీకరణము వల్ల వ్యక్తిగత చలనము కన్న సామూహిక ప్రగతికే ప్రాధాన్యత ఎక్కువగా లభిస్తుంది. సంస్కృతీకరణంవల్ల ఆయా కులాల స్థితిలో మార్పు కలుగుతుందేకాని నిర్మాణంలో మార్పులు రావు. సంస్కృతీకరణంవల్ల కుల వ్యవస్థలో ఎలాంటి మార్పులు సంభవించలేదన్న విషయం వ్యక్తమౌతున్నది.

## 27.3.2 ఇస్లామీకరణ

BRAOU

ముస్లింలు కానివారు (హిందువులు) తమ జీవన విధానాల్లో ఇస్లాం సంస్కృతిని అనుసరించటం ఇస్లామీకరణమని వ్యవహరింపబడుతున్నది. ముస్లిం పాలకుల కాలంలో వివిధ సామాజిక సాంస్కృతిక, ఆర్థిక ప్రయోజనాల నిమిత్తం బడుగుకులాల వారు ముస్లిం మతాన్ని స్వీకరించారు. ఇతర కులాలలోని వారు కుడా ముస్లిం పాలకులను ఆదర్శంగా తీసుకొని, తమ సామాజికస్థాయి పెంపు కొరకు, ఇస్లామిక్ జీవన పద్ధతులను, విలువలను అనుకరించారు. ఇస్లాం మతం స్వీకరించిన చాల మంది హిందువులు సాంప్రదాయకమైన తమ కుల వృత్తిని విడిచిపెట్టలేదు. అందువల్ల ఇస్లామీకరణం వల్ల ఆర్థిక స్థితిగతులలో మార్పులేవీ రాలేదు. ఇస్లామీకరణం వల్ల సామాజికస్థితిలో కూడా మార్పులు సంభవించలేదు.

## 27.3.3 పాశ్చాత్యీకరణ

భారతీయులు పాశ్చాత్య జీవన విధానాన్ని ఆశయాలను అలవరచుకోవడాన్ని పాశ్చాత్యీకరణంగా నిర్వచింపబడింది. పాశ్చాత్యీకరణమనగా లౌకికవాదం, హేతువాదం, అవలంబించటమని కూడా అర్థం చెప్పవచ్చును. లౌకిక హేతువాదాల విషయంలో ఇస్లామీకరణం సంస్కృతీకరణ వ్యతిరేకమన్న విషయం మనం గ్రహించాల్సి వుంది. ఆధునిక సాంకేతిక విజ్ఞాన ఫలితాలైన వార్తా పత్రికలు, రేడియో, చలన చిత్రాలు పాశ్చాత్యీకరణకు దోహదం చేసి సంస్కృతీకరణ వృద్ధికి సహాయపడ్డాయి. అగ్రకులాల వారు పాశ్చాత్యీకరణమును అవలంబించగా మధ్య తరగతికి చెందిన కులాల వారు సంస్కృతీకరణాన్ని ఆదరించారు. మరికొంత మంది క్రైస్తవ మతం పట్ల ఆకర్షణలు పెంచుకున్నారు. సంస్కృతీకరణమువలె గాక పాశ్చాత్యీకరణ వ్యక్తిగతమై కుటుంబ పరిధికి మాత్రమే పరిమితమై పోయింది. పాశ్చాత్యీకరణ ప్రభావంవల్ల భారతీయులు వివేచనశీలురై సతీసహగమనము, శిశుహత్యలు, బానిస వృత్తిలాంటి సాంఘిక దురాచారాల నిర్మూలనకు సంసిద్ధులయ్యారు.

## 27.3.4 ఆధునీకరణ

పాశ్చాత్యీకరణం వల్ల కలిగిన ఫలితమే ఆధునికీకరణము. ఆధునికీకరణం విశ్వ వ్యాప్తమై జాతి భేద రహితమైనదే సైద్ధాంతిక కట్టు బాట్లకు లొంగని నూతన సంస్కృతి, ఆధునికీకరణం వల్ల హేతువాదం స్థానం పొందుతుంది. సంకుచిత దృష్టితో గాక విశాల దృక్పధంతో సమస్యల అవగాహనకు ఆధునికీకరణం తోడ్పడుతుంది. ఆధునికీకరణం యొక్క మూలం శాస్త్రీయ విజ్ఞానంలోను ప్రాపంచిక దృష్టిలోను వుంది. మహాత్మా గాంధీ

నాయకత్వంలో జరిగిన స్వతంత్ర్య పోరాటంలో ఆధునికీకరణం నూతన రాజకీయ సంస్కృతిగా ప్రవేశించింది. 1947 సంవత్సరంలో స్వాతంత్ర్యం తరువాత వలస పద్ధతులకు స్వస్తి చెప్పబడి ఆధునికీకరణం ద్వారా ప్రాథమిక మార్పులకు నాంది పలకటం జరిగింది. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో ఆధునికీకరణం అంతర్భాగంగా వున్నది. అన్ని రకాలైన సాంస్కృతిక నిర్మాణాత్మ స్థితులకు అది వ్యాప్తిచెందింపబడింది. సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులు, భూసంస్కరణలు, గ్రామ పంచాయితీలు ఆధునికీకరణాన్ని ప్రతి గ్రామానికి లభ్యమయ్యేటట్లు చేశాయి. భారతీయ సమాజంలోను, రాజకీయ రంగంలోను సమానత్వ విలువలు అంతర్భాగాలయ్యాయి. జాతి సంబంధమైన భావాలు ఆదిమకాలపు విధేయతల ఆధునికీకరణ వ్యాప్తికి ఆవరోధాలుగా పరిణమించగలవన్న విషయాల్ని మనం విస్మరించరాదు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

(1) యం.యస్.శ్రీనివాస్ ప్రకారం సంస్కృతీకరణ అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

(2) ఇస్లామీకరణ అంటే ఏమిటి ?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 27.4 భిన్నత్వంలో ఏకత్వం

భారతీయ సమాజంలోని ప్రధాన సామాజిక సాంస్కృతిక పద్ధతులను క్లుప్తంగా మనం యింతవరకు అవగాహన చేసుకున్నాము. భారతీయ సమాజంలో భిన్నత్వం, ఏకత్వం రెండూ కలిసి వున్నాయన్న విషయం ద్యోతకమైంది. చారిత్రిక దృష్టితో పరిశీలిస్తే ఆసియా, యూరోపు ఖండముల నుండి వచ్చిన వివిధ వలస వర్గాలవారికి భారతదేశం స్థానం కల్పించింది. భారతీయ సమాజంలో శతబ్దాలుగా కలిసి వుండటం వల్ల వలస వచ్చిన ప్రతి వర్గం సంస్కృతి పరంగా అనేకమైన మార్పులకు లోనైంది. వివిధ సంస్కృతుల సంయోగాల మేలు కలియికయే భారతీయ సంస్కృతి. అయితే కుల వ్యవస్థను భారతీయ సమాజపు ప్రత్యేక లక్షణంగా మనం పేర్కొనవచ్చు. హిందూ మతంలో ప్రత్యేకంగా కన్పిస్తున్న కుల వ్యవస్థ లక్షణాలు భారతదేశంలో ప్రదర్శితమౌతున్నవి. కులం ఈనాడు ఒక్క హిందూ మతస్థులకే పరిమితంగాక, ఇతర మతాల వారైన ముస్లింలు, క్రైస్తవులలో కూడా వ్యాపితమై పోయింది.

భారతదేశంలోని హిందూమతంలో ఏకత్వ భావ సిద్ధాంతం అంతర్గతమై వుంది. భారతదేశంలో నలుమూలల హిందూ మతస్థుల పవిత్ర తీర్థయాత్రల పుణ్యక్షేత్రాలు వున్నాయి. భారతదేశం ఒక్క హిందువులకే గాక శిక్కులు, జైనులు, భౌద్ధులకు కూడా పుణ్యభూమి. ముస్లింలకు, క్రైస్తవులకు గూడా భారతదేశంలో దర్శనీయమైన పుణ్యక్షేత్రాలు వున్నాయి. ప్రతి భాషా రాష్ట్రంలోను అనేక మత వర్గాల వారున్నారు. దేశంలోని చాలా ప్రాంతాలలో కుల బాంధవ్యం ప్రాంతీయ సరిహద్దులకు పెనవేసుకొని పోయివుంది.

చారిత్రికంగా అనేకమంది ముస్లిం పరిశోధకులు హిందూ సాంప్రదాయాలను ముస్లిం మతంతో అనుసంధించటానికి ప్రయత్నాలు చేశారు. అక్బరు **దీన్–ఇ–ఇలాహి** మత స్థాపన ద్వారా హిందూ ముస్లిం సమైక్యతకు ప్రయత్నాలు చేశాడు. ఈ మతము ముస్లిం, జైన, హిందూ, జొరాష్ట్రియన్ మతాల సంయోగ మిశ్రమం. ఉపనిషత్తులలోని ఏకత్వ దైవభావమును, ముస్లిం మతాన్ని రెండింటిలోని పోలికల ప్రధాన్యతలతో దారాషికో నూతన మతస్థాపనకు ప్రయత్నం చేశాడు. ఉత్తర భారతంలో ప్రారంభమైన భక్తి వుద్యమం హిందూ–ముస్లిం సాంప్రదాయాల మేలు

కలియికకు ప్రయత్నించింది. పరస్పర సహనము, సమానత్వ విలువలను ప్రతిపాదించింది. బ్రిటీష్ వారి పాలన కాలంలో హిందువులు ముస్లింల మధ్య విభేదాలు పెరిగాయి. ముస్లిం వ్యతిరేకత హిందూ మత పునరుద్ధరణ ఉద్యమానికి దారితీసింది. హిందూమత వ్యతిరేకత ముస్లిం మత పునరుద్ధరణ కార్యక్రమానికి నాంది పలికింది. ఈ పరిణామాలే చిట్టచివరకు దేశ విభజనకు దారి తీశాయి. ఇప్పుడు భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య రాజకీయ సామాజిక వ్యవస్థగా ప్రకటింపబడింది. సాంప్రదాయ బద్ధమైన సంస్కృతీ సమ్మేళనానికి, సహనానికి, వివిధ భాషా, మతవర్గాలు యిచ్చి పుచ్చుకొనే ధోరణిలో వ్యవహరించటానికి ప్రతీక మన భారతదేశం. అందరికీ ఆమోద యోగ్యమైన రాజకీయ సంస్కృతి అభివృద్ధి చెందాల్సిన అవశ్యకత వున్నది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 4

(1) దీన్–ఇ–ఇలాహి అంటే ఏమిటి? దాన్ని ఎవరు ప్రవేశపెట్టారు ?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 27.5 సారాంశం

భారతదేశం విభిన్న జాతుల, విభిన్న భాషల, విభిన్న మతాల కలయిక గల సమాజం. ఇది వర్ణాలకు, కులాలకు పేరెన్నికగలది. భారతదేశంలోని గ్రామాలన్నియు వివిధ కులసముదాయాలే. గ్రామాలలోని ప్రజలు వివిధ కులాల వారైనప్పటికి క్రతువులు, కార్మకాండలు, సాంప్రదాయ ఆచారవ్యవహారాల పేర వారందరు ఒకే దగ్గర జీవనం గడుపుతున్నారు. కొన్ని సందర్భాలలో వివిధ కులాలవారు తమ తమ కులాలను ఇతర కులాలవారినుండి రక్షించుకొనెందుకు వివిధ సంఘాలుగా కుడా ఏర్పడటం జరుగుతుంది. అలాగే కుల వ్యవస్త విధానం కొనసాగింపుకు వ్యతిరేకంగా ఎన్నో నిరసనోద్యమాలు ప్రారంభించబడి కులాధారాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. కుల వ్యవస్థ అనేది కేవలం హిందువులలోనేగాక ఇతర మతాలలో కూడా ఉంది. మనం భారతదేశ చరిత్రను పరిశీలిస్తే దేశ సమాజిక, సంస్కృతిక ప్రక్రియ అనేక మార్పులకులోనవుతుంది. ఇందులో ప్రధానమైనవి సంస్కృతీకరణ, ఇస్లామీకరణ, పాశ్చాత్యీకరణ, ఆధునీకరణ అనేవి ప్రధానమైనవి.

భారతదేశ సామాజిక వ్యవస్త స్వభావాన్ని పరిశీలిస్తే అందులో మనకు ఏకత్వం, భిన్నత్వం రెండు గోచరిస్తాయి. భారతదేశ సామాజిక వ్యవస్థకు సుధీర్ఘ చరిత్ర ఉండటం, అలాగే విభిన్న ప్రభావాలకు లోనుకావడంవల్ల సమాజిక వ్యవస్థలో నిరంతర అంతర్ చర్య ఉంది. భారతదేశ సామాజిక వ్యవస్థకు అనేక విషయాలలోను విశిష్టమైన స్థానం ఉంది. అలాగే ఇది (సామాజిక వ్యవస్థ) పరివర్తన ప్రక్రియలో ఉంది.

## 27.6 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

**అభ్యాసం 1**

(1) మీ జవాబుకొసం 27.1 చూడండి.

**అభ్యాసం 2**

(1) భారతదేశంలో ఉన్న ప్రధాన జాతుల వారు : నిగ్రిటోస్, ప్రాటో – ఆస్ట్రలాయిడ్, మంగోలాయిడ్, మెడిటెర్రెనియన్, పశ్చిమ బ్రెసీ సెఫలన్, నార్డిన్

(2) (ఇ) 65, 81, 40, 676

(3) మీ జవాబు కోసం 27.2.1 చూడండి

**అభ్యాసం 3**

(1) ఎమ్.యస్.శ్రీనివాస్ ప్రకారం 'సంస్కృతీకరణ' అంటే సమాజంలోని తక్కువ కులం హిందువులు ఉన్నత

వర్గాల వారి ఆచారవ్యవహారాలను, కర్మకాండలను, గుర్తులను, జీవన విధానాన్ని అనుకరించడం లేదా పాటించడానికి ప్రయత్నించడం.

(2) ముస్లింలు కానివారు ముస్లింల సంస్కృతి విలువలు, జీవన పద్ధతులు పాటించడం లేదా అలవర్చుకొవడం.

**అభ్యాసం 4**

(1) దీన్-ఇ-ఇలాహి అనేది ఒక కొత్త మతం లేదా దైవ విశ్వాసం. ఇది ముస్లిం, హిందూ, జైన, జొరాస్ట్రియన్ మతాల సమ్మేళనం. దీన్ని అక్బరు చక్రవర్తి స్థాపించారు.

## 27.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పక్తులలో జవాబులు వ్రాయండి.**

1. భారతదేశ సామాజిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను వివరించండి.
2. వర్ణ, కులవ్యవస్థ ప్రధాన లక్షణాలను తెలపండి.
3. 'సమాజం', 'సంస్కృతి' అనే భావనల అర్థాలను వివరించండి.
4. 'సంస్కృతీకరణ' చెంగబాన్ని ఉదాహరణ సహితంగా వివరించండి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. పాశ్చాత్య అంటే ఏమిటి.
2. ప్రాధాన్య కులం అంటే ఏమిటో నిర్వచించండి.
3. ఇస్లామీకరణ అంటే ఏమిటి.
4. కులానికి, వర్ణానికి గల భేదమేమిటి.

BRAOU

– ఆచార్య కె.రంగారావు

# భాగం – 28 : భారతదేశ రాజకీయ లక్షణాలు

## విషయక్రమం


28.0 ఉద్దేశాలు

28.1 పరిచయం

28.2 భారత రాజ్యాంగం

28.3 ప్రధాన రాజకీయ లక్షణాలు

  28.3.1 సర్వసత్తాక రాజ్యం

  28.3.2 ప్రజాస్వామ్యం

  28.3.3 సామ్యవాదం

  28.3.4 సమాఖ్య (ఫెడరల్) వ్యవస్థ

  28.3.5 లౌకిక (మతరహిత) వ్యవస్థ

28.4 సారాంశం

28.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

28.6 మాదిరి పరీక్షాప్రశ్నలు


## 28.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- భారత రాజకీయ వ్యవస్థ ప్రధాన లక్షణాలను తెలుసుకోగలుగుతారు.
- సర్వసత్తాక, మతరహిత, ప్రజాస్వామ్యం, సమాఖ్య వంటి పదాలకు అర్థాలను, వాటి ప్రాధాన్యతను వివరించగలుగుతారు

BRAOU

## 28.1 పరిచయం

ఇరవయ్యో శతాబ్దాన్ని రాజకీయ యుగంగా అభివర్ణిస్తారు.ఒక విధంగా ఇది వాస్తవమే.ఎందుకంటె రాజకీయాలు సామాజికజీవనంలో ప్రధానపాత్ర వహిస్తున్నాయి.వీటిలో రాజ్యాధికారస్వభావం, పౌరునికి రాజ్యానికి మధ్యగల సంబంధాలు చర్చకువస్తాయి,ప్రభుత్వం ప్రజలకుచెంది ప్రజల సంక్షేమంలో రాజ్యం ప్రముఖపాత్రవహించే ప్రజాస్వామ్య సంక్షేమ సమాజంలో రాజకీయాల ప్రాధ్యానం తక్కువేమీ కాదు. రాజకీయ లక్షణాలని గూర్చి పౌరుడు తెలుసుకోవడంవల్ల తన జీవితంపై ప్రభావం కలుగజేస్తున్న శక్తుల స్వభావాన్ని అతడు అర్థంచేసుకో గలుగుతాడు. అంతేకాక పౌరుడుగా తన హక్కులను, భాధ్యతలను అర్థంచేసుకోవడానికి కూడా ఇది సహాయపడుతుంది. మనదేశంలో అన్ని వ్యవస్థలకు చట్టపరమైన ఆధారంగా ఉన్న రాజ్యాంగం మన రాజకీయ వ్యవస్థకు మూలస్థంభంగాఉంది. ఎటువంటి ప్రభుత్వం కలిగివుండాలో, రాజ్యంయొక్క. వివిధ విభాగాల మధ్య సంబంధాలు ఏ విధంగా ఉండాలో రాజ్యం యొక్క విధులేవో, పౌరుల హక్కులు, బాధ్యతలు ఏవో రాజ్యాంగమే నిర్ణయిస్తుంది. భారతదేశానికి 407 అధికరణాలు 10 షెడ్యూళ్ళు కలిగిన లిఖిత పూర్వక రాజ్యాంగం ఉన్నది. ఇది ప్రపంచ రాజ్యాంగాలలో అతి పెద్దది. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలోని ప్రభుత్వ స్థూల వ్యవస్థల స్థూల లక్షణాలనేకాక, అనేక వివరాలను కూడా యిది తెలుపుతుంది.

## 28.2 భారత రాజ్యాంగం

పరిమిత ఓటు విధానంపై ఎన్నుకోబడిన సభ్యులు, స్వదేశ సంస్థానాల ప్రతినిధులు గల రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని తయారు చేసింది. స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ పాత్ర కల్గిన నాయకులందరు రాజ్యాంగ సభలో సభ్యులుగా ఉన్నారు. దాదాపు మూడు సంవత్సరాలు కృషిచేసి వారు రూపొందించిన రాజ్యాంగం 1949 నవంబరు 26వ తేదీన చట్టరూపం దాల్చి 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది. అప్పటి నుండి జనవరి 26వ తేదీని రిపబ్లిక్ దినంగా జరుపుకుంటున్నాము. రాజ్యాంగ ప్రవేశికలో దాని మూల సిద్ధాంతాలు క్రోడీకరింపబడ్డాయి.

**ప్రవేశిక :**

"భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, మతరహిత, ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా రూపొందించడానికి కృతనిశ్చయులమై పౌరులందరకీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, భావస్వాతంత్ర్యం, వాక్స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యాలను, సమానత్వాన్ని కలిగించడానికి, పౌరులందరిలో వ్యక్తిత్వానికి, దేశస్వాతంత్ర్యానికి గౌరవం కలిగేవిధంగా సోదర భావాన్ని ప్రోత్సహించడానికి దేశ ఐక్యతను, సమగ్రతను రక్షించడానికి మా రాజ్యాంగ సభలో ఈ 1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగాన్ని ఆమోదించి చట్టబద్ధం చేస్తున్నాము."

### మీ అవగాహనను పరీక్షించుకోండి — అభ్యాసం 1

(1) భారత రాజ్యాంగం ఎప్పటినుండి అమలులోకి వచ్చిందో సూచించండి
- (అ) నవంబర్ 26, 1949
- (ఆ) జనవరి 26, 1950
- (ఇ) ఆగష్టు 15, 1947

(2) భారత రాజ్యాంగ ముసాయిదా సంఘం అధ్యక్షుడు (ఈ క్రింది వారిలో) ఎవరు
- (అ) డా॥ రాజేంద్ర ప్రసాద్
- (ఆ) డా॥ అంబేద్కర్
- (ఇ) జవహర్‌లాల్ నెహ్రూ

BRAOU

## 28.3 ప్రధాన రాజకీయ లక్షణాలు

రాజ్యాంగ నిర్మాణం జరిగిన పద్ధతులను పరిశీలిస్తే భారత రాజకీయ వ్యవస్థకు క్రింది రాజకీయ లక్షణాలు మూలాధారంగా ఉన్నాయని తెలుస్తుంది. అవి :

(1) సర్వసత్తాక రాజ్యము
(2) ప్రజాస్వామ్యము
(3) సామ్యవాద వ్యవస్థ
(4) ఫెడరల్ వ్యవస్థాత
(5) మతరహిత వ్యవస్థ

### 28.3.1 సర్వసత్తాక రాజ్యం

ఆధునిక రాజ్యానికి సర్వసత్తాక ప్రతిపత్తి-హద్దులులేని పరిపూర్ణాధికారము-అతి ముఖ్యమైన లక్షణంగా భావించబడుతున్నది. భారత రాజ్యాంగం భారతదేశాన్ని సర్వసత్తాక రాజ్యంగా ప్రకటిస్తున్నది. రెండువందల సంవత్సరాల విదేశీపాలన నుండి పొందిన విముక్తి దృష్ట్యా ఇది ప్రత్యేక ప్రాధాన్యం పొందుతున్నది. స్వాతంత్ర్య సమర కాలంలో బ్రిటీష్ ప్రభుత్వం మన దేశానికి డొమినియన్ ప్రతిపత్తి కల్పిస్తూ అనేక రాజ్యాంగ చర్యలు అమలు చేసింది. ఈ ప్రతిపత్తి వల్ల బ్రిటీష్ సామ్రాజ్యంలో మన దేశానికి పరిమిత స్వేచ్ఛ లభించింది. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం సర్వసత్తాక రాజ్యంగా రూపొందింది. అనగా జాతీయ, అంతర్జాతీయ విధానాలలో మనదేశానికి స్వేచ్ఛగా వ్యవహరించే వీలు కలిగింది. సిద్ధాంతరీత్యా సర్వసత్తాక రాజ్యం అనగా తన దేశ, విదేశీ వ్యవహారాలలో పూర్తి అధికారం గల రాజ్యం. భారత రాజ్యాంగం మన దేశానికి ఇట్టి పరిస్థితిని కలిగించింది. ప్రపంచ దేశాలలో భారతదేశం నేడు స్వేచ్ఛా

రాజ్యంగా ఉన్నది. అంతర్జాతీయ వ్యవహారాలలో తన స్వప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటూ తనకు న్యాయంగా తోచినట్లు తన విధానాలను అమలు చేయగల స్వేచ్ఛను మన దేశం కల్గి వుంది., అగ్రరాజ్యాల రాజకీయాలకు దూరంగా అలీన ఉద్యమంలో సభ్యురాలిగా ఉండడానికి భారత దేశం నిర్ణయించుకుంది.

భారతదేశంలో సార్వభౌమాధికారం వాస్తవంగా ప్రజలు కలిగి ఉన్నారు. మన దేశంలో అన్ని వ్యవస్థలకు రూపునిచ్చిన రాజ్యాంగం ప్రజలే ఏర్పాటు చేసుకున్నారని రాజ్యాంగం ప్రస్తావనలో స్పష్టపరచబడింది. కాబట్టి భారత దేశంలో సార్వభౌమాధికారం ప్రజలే కలిగి ఉన్నారని చెప్పవచ్చును. అయితే ప్రజలు రూపంలేని సముదాయంగా ఉండడంవల్ల సార్వభౌమాధికారం కేవలం భావం అయినందువల్ల ప్రజలు ఆ అధికారాన్ని స్వయంగా అమలుచేయడంలో ఇబ్బందులు కలుగుతాయి. రాజ్యాంగ, రాజకీయ పండితులు తరచుగా సార్వభౌమాధికారం ఎక్కడ ఉన్నదన్న విషయంపై చర్చిస్తూ ఉంటారు. సాధారణంగా ఈ చర్చలు రాజ్యాంగం యొక్క, పార్లమెంటు యొక్క తిరుగులేని అధికారం చుట్టూ పరిభ్రమిస్తూంటాయి. ప్రభుత్వంలోని వివిధ శాఖల యొక్క అధికారం, వాటి పాత్రను గూర్చి కూడా చర్చ జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా శాసనసభ, న్యాయ వ్యవస్థల పాత్రలు ఈ చర్చలలో ప్రాధాన్యం వహిస్తాయి. రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వంలో సార్వభౌమాధికారం అంతా ఏదో ఒక వ్యవస్థలో ఉంటుందనుకోవడం అర్థరహితం. రాచరిక వ్యవస్థలో అన్ని అధికారాలు కలిగిన రాజు లేక రాణి సార్వభౌమాధికారం కలిగి ఉన్నారని చెప్పవచ్చు. కాని ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారాలు, బాధ్యతలు రాజ్యం యొక్క వివిధ శాఖలకు అప్పగించబడతాయి. ప్రతి శాఖ తన వ్యవహారాలలో పూర్తి అధికారాలు కలిగి ఉంటుంది. అయితే సార్వభౌమాధికారం ప్రజలకే చెంది ఉంటుంది.

అంతర్జాతీయ, జాతీయ రంగాలలో రాజ్యం సార్వభౌమాధికారానికి కొన్ని పరిమితులుంటాయి. దేశాలన్ని ఒకదానితో ఒకటి సమానం అని అంగీకరించినా వాస్తవంలో కొన్ని దేశాలు మిగతావాటికంటే బలమైనవని ఒప్పుకోక తప్పదు. ప్రకృతి వనరులు అధికంగా కలిగి, అణ్వాయుధాలు కూడా ఉన్న దేశాలు స్వార్థంతో ప్రవర్తించినపుడు బలహీనమైన దేశాల సార్వభౌమాధికారానికి ముప్పు వాటిల్లచేస్తాయి. తమ అభివృద్ధి కొరకు ఇతర దేశాలపై ఎక్కువగా ఆధారపడే దేశాలు తమ సార్వభౌమాధికారాన్ని బలహీనపరుచుకుంటాయి. దేశాలన్ని పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్న నేటి ప్రపంచంలో దేశాల అభివృద్ధికి అంతర్జాతీయ సహకారం అవసరమైనప్పటికీ, బలమైన రాజ్యాలు బలహీనమైన వాటిపై ఆధిపత్యం చలాయించడం సహకారం కాజాలదు.

BRAOU

## 28.3.2 ప్రజాస్వామ్యం

భారత రాజ్యాంగం భారతదేశాన్ని ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా నిర్ద్వంద్వంగా ప్రకటించింది. దేశాధినేత ప్రజలచే ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎన్నుకోబడతాడు. పార్లమెంటు రాష్ట్ర విధానసభలకు ప్రజలు ఎన్నుకొన్న సభ్యులు అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. దేశాధినేత ప్రజలచే ప్రత్యంక్షంగా గాని పరోక్షంగా గాని ఎన్నుకోబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతి చిహ్నం.

మన రాజ్యాంగం వయోజనులందరికీ వోటు హక్కును కలుగచేస్తున్నది. 18 సంవత్సరాలు అంతకుపైబడిన ప్రజలందరూ కులం, మతం, జాతి విచక్షణ లేకుండా వోటు హక్కును కలిగి ఉన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని 5 సంవత్సరాల నిర్ణీతకాలానికి ఎన్నుకుంటారు. అధికారం పొందిన వ్యక్తులు తమ అధికారాన్ని ప్రజల వోట్ల నుండి పొందుతారు. ప్రజలు నిర్ణీత సమయాలలో తమ పరిపాలకులను స్వేచ్ఛగా ఎన్నుకొనేందుకు వారికి అవకాశం ఇవ్వాలని రాజ్యాంగం స్పష్టంగా తెలియ చేస్తున్నది. నిరక్షరాస్యులయిన ప్రజలకు దేశపాలకులను ఎన్నుకునే బాధ్యత ఇవ్వడం వాంఛనీయమేనా? అని రాజ్యాంగసభలో కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. కాని అధిక సంఖ్యాకులు ఈ అనుమానాలను త్రోసిపుచ్చారు.సాధారణ ప్రజల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యాన్ని పొందాంగనుక ఆ సాధారణ ప్రజలమీద నమ్మకం ఉంచి వారు తమ ప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛనివ్వాలని రాజ్యాంగ సభలో అధిక సంఖ్యాకులు తీర్మానించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ మొత్తం స్వేచ్ఛగా, న్యాయంగా జరిగే ఎన్నికలమీదనే ఆధారపడి ఉంటుంది. దానిని గుర్తించి రాజ్యాంగాన్ని రూపొందించిన వారు 'ఎన్నికల సంఘం' అనే స్వతంత్రమైన ఎన్నికలు జరిపే వ్యవస్థను ఏర్పాటు చేశారు. అధికారంలో ఉన్న కార్యనిర్వాహక శాఖకు లోబడకుండా రాష్ట్ర విధానసభలకు, పార్లమెంటుకు ఎన్నికలు జరిపే బాధ్యత ఎన్నికల సంఘంపై ఉన్నది

భారతదేశం పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వాన్ని కలిగి ఉన్నది. పార్లమెంట్ సభ్యులు ప్రజలచే ఎన్నుకోబడి

ప్రధానమంత్రి, ఇతర మంత్రులు కలిగిన మంత్రివర్గం లేక కార్యనిర్వాహక శాఖను అదుపు చేస్తారు. కార్యనిర్వాహక శాఖ శాసన సంస్థలో భాగంగా ఉండి, శాసన సంస్థ ఇష్టమున్నంతకాలమే పదవిలో ఉంటుంది. ప్రజలు శాసన సంస్థద్వారా కార్యనిర్వాహక శాఖపై అదుపు కలిగి ఉంటారు. ఈ రకమైన ప్రభుత్వ వ్యవస్థ ప్రజలపట్ల ప్రభుత్వంయొక్క బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజల అవసరాలకు అనుగుణంగా నడుచుకోవడాన్ని పరిరక్షిస్తుంది.

భారత రాజ్యాంగం పౌరులందరికీ కొన్ని ప్రాథమిక హక్కులను ఇస్తున్నది. ప్రజలందరికీ గౌరవనీయమైన అర్థవంతమైన అస్తిత్వానికి అత్యవసరమని భావించడంవల్ల వీటిని ప్రాథమిక హక్కులంటున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇష్టానిష్టాలకు లోనుకాకుండా ఈ హక్కులు రక్షింపబడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో అత్యధిక సంఖ్యాకులు పరిపాలన చేయడానికి, నిర్ణయాలు చేయడానికి హక్కులు కలిగి ఉన్నా, కొన్ని విషయాలను వారి అదుపులో లేకుండా చేయడం అవసరం. ప్రాథమిక హక్కులు ఈ రకమైనవే. భావస్వాతంత్ర్యం, వాక్స్వాతంత్ర్యం, చట్టం దృష్టిలో సమానత్వం, సమాన అవకాశాలు, మత స్వాతంత్ర్యం మొదలైన ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్య మూలసూత్రాలుగా భావిస్తున్నారు. ప్రాథమిక హక్కులను ఆరు రకాలుగా విభజించవచ్చు. (1) సమానత్వ హక్కు, (2) స్వేచ్ఛాహక్కు, (3) దోపిడీకి వ్యతిరేకంగా హక్కు, (4) మత స్వేచ్ఛ హక్కు (5) సాంస్కృతిక, విద్యావిషయక హక్కులు, (6) రాజ్యాంగపరంగా న్యాయానికి హక్కు. ప్రాథమిక హక్కులను అమలుచేయాలని న్యాయస్థానం ద్వారా ఏ పౌరుడైనా కోరవచ్చు. ఈ హక్కులను రక్షించే బాధ్యత న్యాయశాఖపై ఉన్నది.

ప్రజాస్వామ్య పద్ధతి ప్రభుత్వంలో మరొక ప్రధాన లక్షణమైన 'న్యాయశాఖ స్వేచ్ఛ' మన రాజ్యాంగంలో పొందుపరచారు. రాజ్యాంగ సూత్రాలను వ్యాఖ్యానించడం లోనూ వాటిని అమలు చేయడంలోను న్యాయశాఖ ప్రజాస్వామ్యంలో ప్రధాన పాత్రను కలిగి ఉంటుంది. ప్రజలకు న్యాయాన్ని కలగచేయడంలో న్యాయశాఖ కార్యనిర్వాహకశాఖకు లోబడకుండా పూర్తిస్వేచ్ఛను కలిగిఉండాలి. కార్యనిర్వాహకుడు, న్యాయనిర్ణేత ఒకే వ్యక్తిగా ఉండకూడదనే సూత్రంపై ఆధారపడి న్యాయశాఖ స్వేచ్ఛ రూపొందించారు. చట్టాలను అమలుచేసే కార్యనిర్వాహక శాఖ చర్యలు చట్ట బద్ధంగా ఉన్నాయో లేదో తెలిపే న్యాయశాఖ వేర్వేరుగా వుండాలి. ఈ సూత్రం దీర్ఘకాలం సంఘర్షణ తర్వాత రూపొందించబడ్డది. భారత రాజ్యాంగం న్యాయశాఖ స్వేచ్ఛను పరిరక్షిస్తూ ఏర్పాట్లు చేసింది. అత్యున్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు కార్యనిర్వాహక శాఖచే నియమించబడినప్పటికీ, వారి పదవీకాలం మాత్రం కార్యనిర్వాహక శాఖ అదుపులో లేదు. న్యాయమూర్తులను నియమించడంలో కూడా కార్యనిర్వాహక శాఖ కొన్ని మార్గదర్శక సూత్రాలను అనుసరించాలి. న్యాయమూర్తుల నియామకం తర్వాత వారు తమ విధి నిర్వాహణలో కార్యనిర్వాహక శాఖ అదుపుకు లోబడి వుండరు. న్యాయశాఖ స్వేచ్ఛవల్ల కార్యనిర్వాహక శాఖ అధికార దుర్వినియోగం నిరోధింపబడుతుందని ఆశించవచ్చు.

BRAOU

భారత ప్రజాస్వామ్యం వయోజన వోటు హక్కు, స్వేచ్ఛగా సక్రమంగా జరిగే ఎన్నికలు, పౌరులందరికీ ప్రాథమిక హక్కులు, ఈ హక్కులను పరిరక్షించడానికి న్యాయశాఖ స్వేచ్ఛ అనే లక్షణాలపై ఆధారపడి ఉన్నది. అంతేకాక పౌరుడు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తాడని రాజ్యాంగం ఆశిస్తున్నది. ఈ అంశాన్ని నొక్కిచెప్పడానికి పౌరుల ప్రాథమిక బాధ్యతలను రాజ్యాంగంలో చేర్చడానికి 1976లో సవరణలు చేశారు. పౌరుని ప్రాథమిక బాధ్యతలలో రాజ్యాంగం పట్ల, జాతీయ చిహ్నాలపట్ల గౌరవం, దేశ ఐక్యత, సార్వభౌమాధికారాల రక్షణ, ప్రజలలో శాస్త్రీయ ధోరణులను ప్రోత్సహించడం, సమిష్టి ఆస్తులకు రక్షణ మొదలైనవి చేరి ఉన్నాయి. పౌరులు ఈ బాధ్యతలను నిర్వర్తించేట్లు చేయడానికి రాజ్యాంగం ప్రభుత్వానికి అధికారాలనిస్తుంది.

భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, దాని అమలులో కొన్ని పరిమితులున్నాయి. డాక్టర్ అంబేద్కర్ వంటి ప్రముఖులు రాజ్యాంగంలో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య వ్యవస్థ అర్థవంతం కావాలంటే ఆర్థిక ప్రజాస్వామ్యం అనగా వనరుల న్యాయమైన పంపకం కూడా ఉండాలని స్పష్టంగా తెలియజేశారు. సాంఘిక, ఆర్థిక అసమానతలు బాగా ప్రబలి ఉన్న స్థితిలో రాజకీయ ప్రజాస్వామ్యం అలంకార ప్రాయంగానే ఉంటుంది. ఈ సందర్భంగా సామ్యవాదం ప్రాధాన్యం పొందుతుంది.

### 28.3.3 సామ్యవాదం

భారత రాజ్యాంగానికి 1976లో చేయబడిన 42వ సంస్కరణవల్ల రాజ్యాంగం ప్రవేశికలో సామ్యవాదం, మత రహిత విధానం అనే మాటలు జేర్చబడ్డాయి. ఉత్పత్తి సాధనాలపై సామాజిక అదుపు, దేశ వనరుల న్యాయ బద్ధమైన

పంపిణీ సామ్యవాదంలో ముఖ్య సూత్రాలు. మన దేశంలో ప్రజల సంక్షేమానికి ప్రజాస్వామ్య విజయానికి సామ్యవాదం అత్యవసరమని భావించబడింది. రాజ్యాంగంలోని 4వ విభాగంలో ఆదేశిక సూత్రాలున్నాయి. ఇవి సామ్యవాద సిద్ధాంతానికి అనుగుణంగా ఉన్నాయి. ఆదేశిక సూత్రాలను ప్రాథమిక హక్కులవలె న్యాయస్థానాల ద్వారా అమలు పరచడానికి వీలులేక పోయినా, ప్రభుత్వ కార్యకలాపాలకు అవి మార్గదర్శకాలుగా ఉన్నాయి. సాంఘిక ఆర్థిక ప్రజాస్వామ్యం ఏర్పాటుకు ఈ ఆదేశిక సూత్రాలు దోహదం చేస్తున్నాయి. ఈ ఆదేశిక సూత్రాలలో కొన్ని సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి వీలయిన సామాజిక వ్యవస్థ ఏర్పాటు, పనిచేయడానికి ప్రజలందరికీ అవకాశాలు, దేశం వనరుల న్యాయబద్ధమైన పంపకం, కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకృతం కాకుండా చూడడం, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థల ఏర్పాటు, బలహీన వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు, దోపిడీ నుండి బలహీన వర్గాల రక్షణ, బాలబాలికలందరకు నిర్బంధోచిత విద్య, పౌరులందరికీ ఒకే రకమైన సివిల్‌కోడ్, ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం మొదలైనవి. ఈ ఆదర్శాలను అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగ ప్రస్తావనలో సామ్యవాదం చేర్చడంవల్ల ఆదేశిక సూత్రాలలో ఈ ఆశయాలన్నింటికి బలమైన ప్రాతిపదిక ఏర్పడింది.

ఆదేశిక సూత్రాల అమలుకు ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. బలహీన వర్గాలకు సహాయపడే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారు. సంపద కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఆదాయంపై పరిమితులు విధించి చట్టాలు చేశారు. వెట్టిచాకిరి రద్దు చేశారు. అంటరానితనం చట్టవిరుద్ధంగా ప్రకటించారు. అనేక పరిశ్రమలు ప్రభుత్వ వశంలోకి తేబడ్డాయి. ఇన్ని చర్యలు తీసుకున్నా అసమానతలు తగ్గించడంలోనూ, పేదరికాన్ని పారద్రోలడంలోనూ చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు. దేశంలో సామ్యవాద సమాజం స్థాపించాలనే రాజ్యాంగ ఆశయం నెరవేరడానికి ఎంతో కృషి జరగవలసి ఉంది.

## 28.3.4 సమాఖ్య (ఫెడరల్) వ్యవస్థ

భారత రాజ్యాంగం దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా ప్రకటించింది. సమాఖ్య అనే పదం రాజ్యాంగంలో వాడక పోయినా, మనదేశం ఫెడరల్ వ్యవస్థ లక్షణాలు కలిగి వుందని చెప్పక తప్పదు. ఇతర ఫెడరల్ వ్యవస్థల్లో వలెనే రెండు స్థాయిలలో-కేంద్ర (యూనియన్) రాష్ట్ర స్థాయిలలో-ప్రభుత్వాలున్నాయి. యూనియన్ స్థాయిలో ఉన్న ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం అంటారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను, బాధ్యతలను రాజ్యాంగం స్పష్టంగా తెలియచేసింది. ప్రభుత్వ కార్యక్రమాలను కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా అనే మూడు భాగాలుగా విభజించారు. కేంద్ర జాబితాలో పేర్కొన్న విషయాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. వీటిలో దేశరక్షణ, వార్త, రవాణా సౌకర్యాలు, విదేశ వ్యవహారాలు, కరెన్సీ మొ॥ చేరి ఉన్నాయి. రాష్ట్రజాబితాలోని విషయాలకు రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహిస్తాయి. వీటిలో వ్యవసాయం, పరిశ్రమలు, శాంతి భద్రతలు మొ॥చేరి ఉన్నాయి. ఉమ్మడి జాబితాలోని విషయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కలిగి ఉంటాయి. ఈ మూడు జాబితాలలో చేర్చని విషయాలపై కేంద్రానికి అధికారం ఉంటుంది.

BRAOU

రాజ్యాంగంలో పొందుపరిచిన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాల విభజను విమర్శనాత్మకంగా పరిశీలిస్తే అనేక ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలు గోచరిస్తాయి. అమెరికా వంటి కొన్ని ఇతర ఫెడరల్ వ్యవస్థలవలె కాకుండా మూడు జాబితాలలో లేని విషయాలు కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడ్డాయి. అంతేకాక ఉమ్మడి జాబితాలోని విషయాలలో రాష్ట్రాలకంటే కేంద్ర ఆధిక్యతకు ప్రాముఖ్యత ఇవ్వబడింది. అత్యవసర పరిస్థితి కాలంలో రాష్ట్ర జాబితాలోని విషయాలపై కూడా శాసనాలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. రాజ్యాంగ సంక్షోభం ఏర్పడిన పరిస్థితులలో రాష్ట్ర పరిపాలనను కేంద్రం తీసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాల అధినేతలైన గవర్నర్లను కేంద్రమే నియమిస్తుంది. ఈ లక్షణాలవల్ల కొందరు పరిశీలకులు భారత దేశాన్ని ఏక కేంద్ర లక్షణాలు గల సమాఖ్యగా, మరి కొందరు అర్ధ సమాఖ్య వ్యవస్థగా వర్ణించారు.

ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన రాజకీయ పరిణామాల వల్ల కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయం ప్రాధాన్యంలోకి వచ్చింది. భారత దేశం వంటి విశాల దేశంలో సాంఘిక ఆర్థిక రంగాలలో నెలకొని ఉన్న అశాంతిని తొలగించి దేశ సమైక్యతను పరిరక్షించడానికి బలమైన కేంద్ర ప్రభుత్వం అత్యవసరమని కొందరి వాదన. బలమైన కేంద్ర ప్రభుత్వం వేర్పాటు ధోరణులు అదుపు చేయ గలుగుతుందని వీరి నమ్మకం. దానికి వ్యతిరేకంగా దేశంలో నెలకొని ఉన్న వైవిధ్యం కారణంగా రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు లభించాలని కొందరు వాదిస్తారు. రాజ్యాంగ కర్తలు దేశంలోని వివిధ సంస్కృతులు అభివృద్ధి చెందడానికి వీలుగానే సమాఖ్య ఏర్పాటు చేశారని వీరి వాదం.

సమాఖ్య వ్యవస్థ, కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజన గూర్చిన ఈ చర్చను మన ప్రజాస్వామ్య వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని పరిశీలించాలి. ఏ దేశంలోనైనా అన్ని స్థాయిలలో బలమైన ప్రభుత్వాలున్నప్పుడే, అవి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలమని చెప్పవచ్చు. దేశ ఐక్యతను కాపాడడానికి అవసరమైన అధికారాలు గల బలమైన కేంద్ర ప్రభుత్వం వుండాలి. అదే సమయంలో తమకివ్వబడిన రాజ్యాంగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి, తమ తమ ప్రాంతాల విభిన్న సంస్కృతులను అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా తగినన్ని అధికారాలు, వనరులు వుండాలి. తమ ప్రాంతంలోని సంస్కృతి, భాష అభివృద్ధిపరచుకోవడానికి, వివిధ రంగాలలో అభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశాలుండాలి. అయితే ప్రజాస్వామ్యం మరింత అర్థవంతం కావడానికి జిల్లా, ఆ క్రింది స్థాయిలలో కూడా అధికారాలు, బాధ్యతల వికేంద్రీకరణ జరగాలి. రాష్ట్రాలతో పోలిస్తే కేంద్రం ఎక్కువ అధికారాలు కలిగి ఉందని ఆరోపణలు చేసినట్లే క్రింది స్థాయిలతో పోలిస్తే రాష్ట్రాలు కూడా అధికారాలను కేంద్రీకృతం చేసుకున్నాయని ఆరోపించవచ్చు. కాబట్టి ఫెడరల్ వ్యవస్థ అధికారాల విభజన విషయమంతా విమర్శనాత్మకంగా పరిశీలించవలసిన అవసరం ఉంది.

## 28.3.5 మత రహిత (లౌకిక) విధానం

భారతదేశం మతరహితమైన రాజకీయ వ్యవస్థను కలిగి ఉంది. మత ప్రాతిపదికగా ఏర్పాటైన దేశాలకు యిది భిన్నమైనది. మనదేశంలో మతానికీ, రాజ్యానికీ సంబంధం లేదు. అధికారికంగా ఏ ఒక్క మతం కూడా దేశ మతంగా గుర్తింపబడలేదు. మన రాజ్యాంగం పౌరులందరికీ మత స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది. మతం ఆధారంగా పౌరుల మధ్య ప్రభుత్వం భేదాలు చూపకూడదని రాజ్యాంగం నిర్దేశించింది. ప్రజల నైతిక జీవితానికి సంక్షేమానికి భంగం కలగని విధంగా తమ తమ ఆచారాలను అనుసరించడానికి పౌరులందరికీ స్వేచ్ఛ ఉంది.

హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు మొదలైన అనేక మతాలకు చెందిన ప్రజలు నివసిస్తున్న మన దేశంలో మత రహిత విధానం మాత్రమే వారందరినీ ఐక్యంగా ఉంచగలుగుతుంది. మత రహిత విధానం, మతాలన్నీ సమాన గౌరవంతో, సమాన ఆదరణతో మనుగడ సాగించడానికి వీలు కల్పించే సరియైన విధానం దీని వలన మహత్తరమైన మన మత వారసత్వానికి ఎట్టి భంగం కలగదు. మానవునికి గౌరవాన్ని ఇస్తూ తోటి మానవుల పట్ల న్యాయంగా ప్రవర్తిస్తూ ప్రజలు జీవించడానికి, వివిధ మతాల ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలేర్పరచడానికి మత రహిత విధానం తోడ్పడుతుంది. అనేక మతాలున్న సమాజంలో ఈ విధానం మతాన్ని ఒక వ్యక్తిగత విషయంగా చేస్తుంది. ఈ విధానాన్ని సూచిస్తూ "సెక్యులర్" అనే పదం రాజ్యాంగం ప్రవేశికలో చేర్చారు.

BRAOU

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

---

(1) భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను పేర్కొనండి.

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

(2) భారత రాజ్యాంగ సమాఖ్య లక్షణాలను వివరించండి

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

(3) లౌకిక (మతరహిత) రాజ్యం అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 28.4 సారాంశం

భారత రాజకీయ వ్యవస్థ కొన్ని ఆధునిక ప్రజాస్వామ్య విలువలను కలిగి ఉంది. మన రాజ్యాంగం భారత దేశానికి సర్వసత్తాక ప్రతిపత్తిని కల్గించడం వల్ల మనదేశం ప్రపంచ దేశాలలో గౌరవస్థానాన్ని కల్గి ఉంది. అంతర్జాతీయ సమస్యలపై న్యాయబద్ధమైన పద్ధతిలో మన దేశం తన అభిప్రాయాలను ప్రకటించగలుగుతోంది. దేశంలో సార్వభౌమాధికారం ప్రజల చేతుల్లో ఉంది. ప్రజలకు ఇష్టమైన వారిని ఎన్నిక చేసుకొనే ప్రజాస్వామ్య పద్ధతి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం. మత రహిత, సామ్యవాద పద్ధతి సమాజ స్థాపనకు రాజ్యాంగం వాగ్దానం చేస్తున్నది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కలిగిన ఫెడరల్ వ్యవస్థ మన దేశంలో ఉన్నది. అయితే ఇక్కడ రాజకీయ వ్యవస్థ రాజ్యాంగం వల్లనే కాక సమాజంలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితుల మీద కూడా ఆధారపడి ఉంటుంది. అందువల్లనే కొన్ని విధానాలు సరియైన పంథాలో జరగడం లేదు. రాజ్యాంగం దేశ ప్రజల ముందుంచిన ఆదర్శవంతమైన లక్ష్యాలను సాధించడానికి అవసరమైన సాంఘిక, ఆర్థిక వాతావరణాన్ని, ప్రజల సహకారాన్ని సాధించడానికి కృషిచేయాల్సిన అవసరం ఉంది.

## 28.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

BRAOU

**అభ్యాసం 1**

(1) జనవరి 26, 1950

(2) డా॥ అంబేత్కర్

**అభ్యాసం 2**

(1) (అ) సమానత్వ హక్కు
 (ఆ) స్వేచ్ఛా హక్కు
 (ఇ) దోపిడికి వ్యతిరేకంగా హక్కు
 (ఈ) మత స్వేచ్ఛా హక్కు
 (ఉ) సాంస్కృతిక, విద్యావిషయక హక్కు
 (ఊ) రాజ్యాంగ పరిహారాల హక్కు

(2) భారతదేశ ప్రధాన సమాఖ్యరాజ్య (ఫెడరల్) లక్షణాలు :
 (అ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన
 (ఆ) రెండు ప్రభుత్వాలు
 (ఇ) లిఖిత రాజ్యాంగం
 (ఈ) స్వతంత్ర్య ప్రతిపత్తిగల న్యాయస్థానం

(3) లౌకిక (మతప్రసక్తి లేని) రాజ్యం అంటే ప్రభుత్వం దృష్టిలో అన్ని మతాలు సమానమే. ఏ మతాన్ని ప్రభుత్వాం ప్రత్యేకంగా ఆదరించ కూడదు (ఇతర మతాలకు భంగకరంగా)

## 28.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి

1. భారత రాజ్యాంగ ప్రధాన లక్షణాలను వర్ణించండి.
2. సర్వసత్తాక రాజ్యం అంటే అర్థాన్ని, ప్రాధాన్యతను చర్చించండి.
3. భారత రాజ్యాంగ సమైఖ్య లేదా ఫెడరల్ రాజ్య లక్షణాలపై వ్యాఖ్యానించండి.
4. భారత రాజ్యంగంలో పొందు పరచిన సామ్యవాద సూత్రాలను పేర్కొనండి.

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి

1. భారత రాజ్యాంగ ఏకకేంద్ర లక్షణాలు
2. భారతదేశంలో మతరహిత (లౌకిక) విధానం
3. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం అంటే ఏమిటి.
4. అర్ధ సమాఖ్య అంటే ఏమిటి?

– ఆచార్య వి.యస్.ప్రసాద్

BRAOU

# భాగం – 29 : భారతదేశంలో ప్రణాళికారచన

విషయక్రమం

29.0 ఉద్దేశాలు

29.1 పరిచయం

29.2 ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం

29.3 భారతదేశంలో ప్రణాళికా విధానం

29.3.1 తొలి ప్రయత్నాలు

29.3.2 స్వాతంత్ర్యం తరువాత

29.4 ప్రణాళికా సంఘం నిర్మాణం

29.4.1 జాతీయాభివృద్ధి మండలి

29.5 ప్రణాళికల విజయాలు, పరిమితులు

29.6 ప్రణాళికా విధానంలో సమస్యలు

29.7 సారాంశం

29.8 మీ అవగాహనను పరీక్షించుకోండి – జవాబులు

29.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 29.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి అవసరాన్ని వివరించగలుగుతారు
- భారతదేశంలోని ప్రణాళికా సంఘం నిర్మాణాన్ని వర్ణించగలుగుతారు
- ప్రణాళికా విజయాలను, పరిమితులను అంచన వేయగలుగుతారు.

## 29.1 పరిచయం

దీర్ఘకాలపు దృష్టితో ఆర్థిక నిర్ణయాలు వాటి అమలు ప్రభుత్వం ద్వారా సమన్వయ పరచడం, దేశంయొక్క మూల ఆర్థిక విషయాలయిన జాతీయ ఆదాయం ఉత్పత్తి, వినియోగము, ఉద్యోగ కల్పన, పెట్టుబడి, వేతనాలు, ఎగుమతులు, దిగుమతులు మొదలయిన వాటి విషయంలో నిర్ణయాలు తీసుకొంటూ, కొన్ని సందర్భాలలో వాటిస్థాయిని, అభివృద్ధిని అదుపుచేస్తూ, ముందుగా నిర్ణయించుకున్న అభివృద్ధి లక్ష్యాలను సాధించడమే ప్రణాళికా విధానమని వర్ణించవచ్చును. జవహర్‌లాల్ నెహ్రూ ప్రణాళికా విధానాన్ని 'దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, పరిస్థితులను పరిష్కార మార్గాలు కనుగొనే విధంగా మానవ మేధస్సును ఉపయోగించడమని' వివరించారు. వి.టి. కృష్ణమాచారి మాటలలో ప్రణాళిక విధనం అంటే దేశంలో పరిమితంగా లభిస్తున్న వనరులను కొన్ని ప్రత్యేక లక్షణాలకు కేటాయిస్తూ, ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకూ ప్రభుత్వానికి చెందిన కార్యకలాపాలను సమన్వయపరచడం.

ఈ విధంగా క్లుప్తంగా చెప్పాలంటే, ముందు నిర్ణయించుకొన్న లక్ష్యాలకు అనుగుణంగా పరిమితమైన వనరులను వివిధ రంగాలకు కేటాయించడానికి చేసే ప్రయత్నం ప్రణాళికా విధానమని చెప్పవచ్చు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 1

(1) 'ప్రణాళిక' అంటే ఏమిటో నిర్వచించండి.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## 29.2 ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం

రెండవ ప్రపంచ యుద్ధకాలం నుండి అనేక వెనుకబడిన దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను త్వరితంగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించాయి. దాదాపు ఈ దేశాలన్నీ ఆర్థికాభివృద్ధికి ప్రణాళికా విధానం అతి వాంఛనీయమైన పద్ధతని గుర్తించాయి. ప్రణాళికా విధానంలో ఇంత నమ్మకం ఏర్పడడానికి కారణాలేమిటో తెలుసుకొందాం. కేంద్రీకృతమైన జాతీయ ప్రణాళికా విధానం అభివృద్ధి సాధనలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించడానికి వ్యవస్థాపూర్వకమైన ఒకే ఒక పరిష్కార మార్గమని, దాని వల్ల ఆర్థికాభివృద్ధి త్వరితంగా, క్రమ పద్ధతిలో జరుగుతుందని గుర్తించారు. ప్రణాళికా విధానంలో ప్రధాన విషయం ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం అధికం కావడం.

1930 ప్రాంతం వరకు ఆర్థిక శాస్త్రవేత్తలు స్వేచ్ఛామార్కెటులో గట్టి నమ్మకం కలిగి ఉండేవారు. స్వేచ్ఛా మార్కెటులో ధరలు 'వస్తువుల గిరాకీ, సరఫరాల' ప్రభావంవల్ల నిర్ణయించబడతాయి. 1929-34 మధ్యకాలంలో ఏర్పడిన ప్రపంచ వ్యాప్త ఆర్థిక మాంద్యం, స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థకు స్వయం నియంత్రణ పరిస్థితులను ఎదుర్కొనే శక్తి ఉన్నదనే నమ్మకాన్ని పటాపంచలు చేసింది. ఈ ఆర్థిక మాంద్యం దాని తర్వాత జరిగిన రెండవ ప్రపంచ యుద్ధం అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలను ఛిన్నాభిన్నంచేసి, స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థపై ఆధారపడిన ఆర్థిక సిద్ధాంతాల విలువను పోగొట్టాయి. వస్తువుల గిరాకీ పడిపోవడానికి కారణాలను వివరించే కొత్త ఆర్థిక సిద్ధాంతాల కొరకు అన్వేషణ ప్రారంభం అయింది. ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన ఎగుడు, దిగుడులను క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కొందరు ప్రతిపాదించారు. అదే సమయంలో సోవియట్ రష్యాలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ సాధించిన విజయాలను చూసి చాలామంది అభివృద్ధి సాధనకు ప్రణాళికా విధానం వాంఛనీయమనే విషయాన్ని గుర్తించారు. రష్యన్ జాతీయులు ప్రణాళికా విధానం ద్వారా ఒక దేశం ఎంత త్వరితంగా అభివృద్ధి సాధించగలదో ప్రపంచానికి రుజువు చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన సమయంలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నది. వీటిలో పేదరికం, వ్యవసాయోత్పత్తిలో అస్థిరత్వం, జనాభా పెరుగుదల, ప్రజలలో నిరక్షరాస్యత, అతి తక్కువ అభివృద్ధి రేటు, దేశానికి తగిన సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడి లేకపోవడం చేరి ఉన్నాయి. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించి దేశాన్ని అభివృద్ధి పథం వైపు పురోగమింప చెయ్యడం జాతీయ నాయకులకు పెద్ద సవాలుగా నిలిచింది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రణాళికా విధానం సరి అయిన పద్ధతని చాలా మంది భావించారు. దేశంలో వనరులు అతి పరిమితంగా లభ్యంకావడం ప్రణాళికా విధానం ఆవశ్యకతను నొక్కి చెప్పింది.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

(1) ప్రపంచంలో మొదటిసారి ప్రణాళికా విధానాన్ని అనుసరించిన దేశం ఏది?

(అ) అమెరికా

(ఆ) రష్యా

(ఇ) జపాన్

(ఈ) ఇండియా

## 29.3 భారతదేశంలో ప్రణాళికా విధానం

ప్రణాళికా విధానం గూర్చి ఆలోచనలు స్వాతంత్ర్యం తరువాతనే వచ్చాయనుకోవడం సరికాదు. అంతకు ముందు కూడా స్వతంత్ర భారతదేశపు అసంఖ్యాకమైన ఆర్థిక సమస్యల పరిష్కారానికి మార్గాలను వెతికే కొన్ని ప్రయత్నాలు జరిగాయి.

### 29.3.1 తొలి ప్రయత్నాలు

దాదాభాయ్ నౌరోజీ కాలం నుండి భారతదేశంలో ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం జోక్యం అవసరమని రనడే, గోఖలే, మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటి నాయకులు అభిప్రాయపడ్డారు. 1930, 1940 లలో భారత దేశపు ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కోసం నమూనాలు తయారుచేసే అనేక ప్రయత్నాలు జరిగాయి. విశ్వేశ్వరయ్య 1934లో జాతీయ ఆదాయాన్ని రెండింతలు చేయడానికి దశవర్ష ప్రణాళిక ప్రకటించాడు.

కాంగ్రెస్ పార్టీ 1938లో నెహ్రూ అధ్యక్షతన జాతీయ ప్రణాళికా కమిటీని ఏర్పాటుచేసింది. ఆర్థిక విధానం ప్రణాళికా పద్ధతిని గూర్చిన అనేక విషయాలను ఈ కమిటీ చర్చించి, కొన్ని ప్రత్యేక విషయాలపై కొన్ని ఉప సంఘాలను నియమించింది. రెండవ ప్రపంచ యుద్ధ ప్రారంభంలో కమిటీ అధ్యక్షుడు, సభ్యుల నిర్బంధనతో దాని పనికి అంతరాయం కల్గినా ఉప సంఘాలు తయారు చేసిన నివేదిక వల్ల మనదేశంలో జాతీయ ప్రణాళికా విధాన విషయంలో పని కొనసాగించడానికి అవసరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఈ దశలో మరొక ప్రయత్నం 1944లో జి.డి. బిర్లా, జె.ఆర్.డి. టాటా మరి కొందరు పారిశ్రామిక వేత్తలు చేశారు. దీనికి 'బొంబాయి ప్రణాళిక' అని పేరు. దేశంలో ఆర్థిక ప్రణాళికా విధానం రూపొందించడానికి అభివృద్ధి సాధించడానికి అవసరమైన ఆశయాలను ప్రజల ముందు ఉంచడమే 'బొంబాయి ప్రణాళిక' లక్ష్యమని ప్రకటించారు. ప్రణాళికా బద్ధంగా ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ప్రజలలో ఆసక్తిని కల్గించింది.

స్వాతంత్ర్యానికి కొంత కాలం ముందు 1946లో కె.సి. నియోగి అధ్యక్షతన ప్రణాళికా సలహా సంఘం ఒకటి ఏర్పడింది. ఇది 1946 డిసెంబర్‌లో సమర్పించిన తన నివేదిక ద్వారా ప్రణాళికలను అమలు చేయడానికి రాజకీయాలతో సంబంధం లేని ఒక సంస్థ ఏర్పాటు చెయ్యాలని సూచించింది.

BRAOU

ఈ విధంగా స్వాతంత్ర్యానికి పూర్వమే భారతదేశ అభివృద్ధికి ప్రణాళికా విధానం పట్టుకొమ్మ కావాలనే విషయం గుర్తించడం జరిగింది.

### 29.3.2 స్వాతంత్ర్యం తరువాత

భారత దేశంలో ప్రణాళికా విధానానికి మూల పురుషుడైన నెహ్రూ సోవియట్ రష్యా ప్రణాళికా బద్ధంగా సాధించిన అభివృద్ధి వల్ల ప్రభావితుడై 1950 లో భారత ప్రభుత్వ తీర్మానం ద్వారా ప్రణాళికా సంఘం ఏర్పాటుకు కృషి చేశాడు. భారత ప్రభుత్వపు ఈ తీర్మానం రాజ్యాంగంలోని కొన్ని ఆదేశిక సూత్రాలను ఉటంకిస్తూ ఈ సూత్రాల దృష్ట్యానూ, ప్రజల జీవన స్థాయిని త్వరితంగా అభివృద్ధి పరచాలనే ప్రభుత్వపు ఆశయం దృష్ట్యానూ ప్రణాళికా సంఘాన్ని ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

1. దేశంలో లభ్యమవుతున్న వనరులనూ, సాంకేతిక నిపుణులనూ అంచనా వేసి, దేశానికి అవసరమైనంత మేరకు వీటిని అభివృద్ధి పరచడానికి మార్గాలను వెతకడం.
2. దేశ వనరులను అతి సమర్థంగా, సమతూకంగా ఉపయోగించడానికి ఒక ప్రణాళికను రూపొందించడం.
3. అత్యధిక ప్రాధాన్యత గల లక్ష్యాలను నిర్ణయించి ప్రణాళిక అమలు పరచవలసిన దశలను నిర్ణయించి ప్రతి దశ పూర్తి చేయడానికి అవసరమైన వనరులను కేటాయించడం.
4. ఆర్థికాభివృద్ధికి అవరోధం కల్గిస్తున్న విషయాలను గుర్తించి, ప్రస్తుత ఆర్థిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన పరిస్థితులను గుర్తించడం.
5. ప్రణాళికలోని ప్రతిదశ విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని నిర్ణయించడం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

(1) 1944లో రూపొందించిన బొంబాయి ప్రణాళికా లక్ష్యం ఏమిటి?

.................................................................................

.................................................................................

.................................................................................

.................................................................................

(2) భారతదేశంలో మొదటి సారిగా ప్రణాళిక సంఘం ఎప్పుడు స్థాపించారు.

(అ) 1949 (ఆ) 1950 (ఇ) 1951

(3) ప్రణాళికా సంఘం విధులను (కార్యక్రమాలను) వివరించండి.

.................................................................................

.................................................................................

.................................................................................

.................................................................................

## 29.4 ప్రణాళికా సంఘ నిర్మాణం

BRAOU

భారత ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్ని ఒక సలహా సంఘంగా రూపొందించింది. ప్రణాళికా సంఘంలో ప్రధాన మంత్రి అధ్యక్షుడుగా, ప్రణాళికల మంత్రి ఉపాధ్యక్షుడుగా, మరి ముగ్గురు పూర్తి కాలపు సభ్యులుగా ఉంటారు. వీరికి పరిపాలనా యంత్రాంగం సహాయ పడుతుంది. ప్రణాళికా సంఘం యొక్క పరిపాలన యంత్రాంగానికి కార్యదర్శి అధిపతిగా ఉంటాడు. ఆయనకు సహాయంగా నలుగురు అదనపు కార్యదర్శులు, ఏడుగురు సలహాదార్లు ఉంటారు. ప్రణాళికా సంఘం ముఖ్య విధులు ప్రణాళిక సూచనలు చేయడం, పరిశోధన, నివేదికలు తయారు చేయడం. (వీటిని సాంకేతిక విభాగాల ద్వారా నిర్వర్తిస్తుంది). రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధాలను చూడడానికి కార్యక్రమ సలహాదారు పదవిని ఏర్పాటు చేశారు. సాంకేతిక విషయాలపై సలహానివ్వడానికి అనేక సలహా సంఘాలను కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రారంభించిన వివిధ పథకాల అభివృద్ధి గూర్చి ప్రణాళికా సంఘానికి సమాచారం అందచేయడానికి కార్యక్రమ పురోగతి సంఘం ఉంది.

### 29.4.1 జాతీయ అభివృద్ధి మండలి

ప్రణాళికా సంఘం రూపొందించిన ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తారు. 1952లో నెలకొల్పబడిన జాతీయ అభివృద్ధి మండలి ప్రణాళికల రూపకల్పనలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం లభింపచేయడానికి దోహదం చేస్తుంది. దేశపు వనరులను సమతూకపు అభివృద్ధి కొరకు సమీకరించడంలో ఈ మండలి సలహా సంఘంగా పనిచేస్తుంది. జాతీయ అభివృద్ధి మండలి ప్రధాన విధులు:

1. నిర్ణీత కాలాలలో ప్రణాళికల అభివృద్ధిని సమీక్షించడం.
2. జాతీయ అభివృద్ధి దృష్ట్యా, సాంఘిక, ఆర్థిక విధానాలకు చెందిన ప్రధాన విషయాలను పరిశీలించడం.
3. ప్రణాళికల ఆశయాలను, లక్ష్యాలను సాధించడానికి సూచనలు చేయడం, ప్రణాళికల అమలులో ప్రజల సహకారం, భాగస్వామ్యం పొందేందుకు ప్రయత్నించడం, పరిపాలనా యంత్రాంగపు సామర్థ్యాన్ని పెంపొందించడం, దేశంలో అభివృద్ధి చెందని ప్రాంతాల, వర్గాల పూర్తి అభివృద్ధికి కృషి చేయడం.
4. ప్రణాళికా సంఘం తయారుచేసిన ప్రణాళికలను ఆమోదించడం.

జాతీయ అభివృద్ధి మండలిలో ప్రధాన మంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రణాళికా సంఘ సభ్యులు సభ్యులుగా వుంటారు. ఆర్థికశాఖ, ప్రణాళిక మంత్రిత్వ శాఖలకు చెందిన కేంద్ర రాష్ట్ర మంత్రులు కూడా మండలితో సంబంధం కలిగి ఉంటారు.

జాతీయ అభివృద్ధి మండలి పాత్రను అంచనా వేయటం కష్టమే అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికల విషయాలలో తమ అభిప్రాయాలను వెల్లడించడానికి ఈ మండలి ఒక వేదికగా ఉపయోగపడుతుందని చెప్పవచ్చును.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 4

---

(1) జాతీయాభివృద్ధి మండలి ప్రధాన విధులేట్టివి?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

---

## 29.5 ప్రణాళికల విజయాలు, పరిమితులు

మనం ఇంతవరకు ఏడు పంచవర్ష ప్రణాళికలను రూపొందించి అమలు చేసుకున్నాం. ఏడవ ప్రణాళిక (1985–90) ప్రస్తుతం అమలు జరుగుతోంది. ఇప్పుడు వీటి గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

### మొదటి ప్రణాళిక (1951, 1955–56)

మొదటి పంచవర్ష ప్రణాళిక ఆశయాలు: (1) రెండవ ప్రపంచ యుద్ధం వల్ల, దేశ విభజనవల్ల దెబ్బతిన్న భారత ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం, (2) ఆహార సమస్యను పరిష్కరించడం, (3) రోడ్లు నీటి పారుదల ప్రాజెక్టులు, విద్యుదుత్పాదన ప్రాజెక్టులు మొదలైన ప్రాథమిక ఆర్థిక అవసరాల కల్పన (4) రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా సాంఘిక న్యాయం విస్తృత పరిధిలో కలుగజేయడానికి చర్యలు తీసుకొనడం.

ప్రారంభంలో మొదటి ప్రణాళిక ప్రభుత్వ రంగంలో రూ. 2,069 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. వ్యవసాయ ఉత్పత్తి పెంచడానికి నీటి, పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చారు. ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో 30 శాతం కంటె ఎక్కువ ఈ రంగాలకు కేటాయించారు. అంతేకాక, వ్యవసాయోత్పత్తి పెంచడానికి, ప్రజల జీవన స్థాయిని అభివృద్ధి పరచడానికి సమాజ వికాస పథకాలు ప్రారంభించారు.

మొదటి ప్రణాళికపై ముఖ్య విమర్శలు ఆ ప్రణాళిక అతి చిన్నదిగా ఉండడం, అభివృద్ధి రేటును గూర్చి అవాస్తవమైన అంచనాలు వేయడం, పరిశ్రమలకు అతి తక్కువ కేటాయింపు, ఎంతో కాలం తర్వాత ఫలితాలనిచ్చే దీర్ఘకాలిక ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టడం ధనం సేకరణకు సంబంధించిన ఆటంకాలు మొదలైన వాటిపై కేంద్రీకృతమైంది. ఇంతకు పూర్వం ప్రణాళికా విధానంలో మనకు అనుభవం లేనందువల్ల ఆశయాలకు వాస్తవ విజయాలకు మధ్య కొంత తేడా ఏర్పడింది. అయితే వ్యవసాయ రంగంలో చెప్పుకోదగిన ప్రగతిని సాధించాం. వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకొనడమేకాక, కొన్ని సందర్భాలలో అధిగమించడం కూడా జరిగింది.

### రెండవ ప్రణాళిక (1956–57, 1960–61)

మొదటి ప్రణాళిక వలె కాకుండా రెండవ ప్రణాళిక స్థిరత్వం ఏర్పడిన వాతావరణంలో రూపొందించబడింది. ఆర్థిక వ్యవస్థను బాగా అభివృద్ధి పరచడం ఈ ప్రణాళిక మూల విధానం. 1954 లో సోషలిస్టు తరహా సామాజిక వ్యవస్థను ఆమోదించడం, 1956 లో పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకటించడం రెండవ ప్రణాళిక స్వభావాన్ని నిర్ణయించాయి.

BRAOU

ప్రధాన లక్ష్యాలు

(1) జాతీయ ఆదాయాన్ని 25 శాతం పెంచడం.
(2) కీలక, భారీ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సత్వర పారిశ్రామికీకరణ సాధించడం.
(3) ఉద్యోగ అవకాశాలను విస్తృత పరచడం,
(4) ఆదాయం, సంపదలలో అసమానత్వాలను తగ్గించడం.

ఈ ప్రణాళిక ప్రభుత్వ రంగం, రు. 4600 కోట్లు ప్రైవేట్ రూ.3100 కోట్లు పెట్టుబడి కలిగిఉన్నాయి.

ఈ ప్రణాళికా జాతీయ ఆదాయం గణనీయంగా పెరగడానికి సహాయపడింది. అయితే తలసరి ఆదాయంలో ఎక్కువ పెరుగుదల కలుగలేదు. దానికి ముఖ్య కారణం జనాభాలో పెరుగుదల. ఈ ప్రణాళిక దేశంలో ప్రణాళికా వ్యవస్థను సుస్థిరం చేసింది. ప్రభుత్వ రంగం అనేది ఏర్పడింది. సాంఘిక సేవలలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరిగింది.

రెండవ ప్రణాళిక గొప్ప ఆశయాలతో రూపొందించారు. ఈ ప్రణాళికా కాలంలో ఆర్థిక వ్యవస్థకు ధరల విషయంలోనూ, విదేశీ మారకద్రవ్యం విషయంలోను అనేక ఒడుదుడుకులు ఏర్పడ్డాయి. ప్రపంచం అంతటా నెలకొని ఉన్న ద్రవ్యోల్బణ పరిస్థితుల వల్ల యంత్రాలు, ఇతర సాధన సామాగ్రి ధరలు పెరిగి ప్రణాళిక అంచనాలను తలక్రిందులు చేశాయి.

వ్యవసాయ రంగంలో అపజయాలు కలిగాయి. నాణ్యమైన విత్తనాల వ్యాప్తిలో అభివృద్ధి కుంటుపడింది. ఎరువులు నీటి పారుదల సౌకర్యాలు తగినంతగా లభించక పోవడం, వర్షాలు సరిగా పడకపోవడం, వ్యవసాయ ఉత్పత్తి పెంపుదలకు అడ్డునిలిచాయి. మూడు భారీ ఉక్కు కర్మాగారాలు ప్రారంభించినా, అనేక అవరోధాలవల్ల వాటి ఉత్పత్తి ప్రారంభం కాలేదు.

ఈ విధంగా రెండవ ప్రణాళిక అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అయినప్పటికీ పారిశ్రామిక రంగంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరిగింద.

## మూడవ ప్రణాళిక (1961–62, 1965–66)

ఈ పంచ వర్ష ప్రణాళిక ప్రధాన ఆశయం స్వయం సమృద్ధిని సాధించడం. ఈ ప్రణాళిక ఇతర లక్ష్యాలు:
(1) జాతీయ ఆదాయం 25 శాతం పెంచడం.
(2) ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధించటం.
(3) ఉక్కు, రసాయనాలు, ఇంధనం, విద్యుచ్ఛక్తి వంటి కీలక పరిశ్రమల విస్తరణ.
(4) సమాన అవకాశాలకు వీలు కలిగిస్తూ ఆదాయం సంపదలలో అసమానత్వాలు తగ్గించడం.

ప్రణాళిక మొత్తం పెట్టుబడి రూ.10,400 కోట్లు. దీనిలో ప్రభుత్వ రంగానికి రూ.630 కోట్లు, ప్రైవేట్ రంగానికి రూ.4100 కోట్లు కేటాయించారు. రెండవ ప్రణాళికతో పోలిస్తే పెట్టుబడిలో మూడవ వంతు పెరుగుదల ఉంది.

మూడవ ప్రణాళిక దాదాపు అన్ని రంగాలలో లక్ష్యాలను సాధించలేకపోయింది. 1961-62 సంరంలో ఏర్పడిన అనావృష్టివల్ల వ్యవసాయ ఉత్పత్తి పడిపోయింది. విద్యుచ్ఛక్తి, రవాణా రంగాలలో గొప్ప లోటు ఏర్పడింది. వీటికితోడు 1962లో చైనాతోను, 1965లో పాకిస్తాన్‌తోను యుద్ధాలు జరగడంవల్ల అపారమైన నిధులు దేశ రక్షణకు మళ్ళించవలసి వచ్చింది.

ఈ ప్రణాళిక కాలంలో మొదటి నాలుగు సంవత్సరాలలో జాతీయ ఆదాయం 20 శాతం వరకు పెరిగింది. కాని ఐదవ సంవత్సరంలో 5 శాతం తగ్గింది. అనగా మొత్తం పెరుగుదల 15 శాతం మాత్రమే. ఆర్థిక వ్యవస్థలోని దాదాపు అన్ని రంగాలలో లోటు ఏర్పడింది. ఈ సమయంలో జరిగిన రెండు యుద్ధాలు మన ఆర్థిక వ్యవస్థపై పెద్ద ప్రభావాన్ని చూపాయి.

BRAOU

మూడవ ప్రణాళిక వైఫల్యంవల్ల ప్రణాళికలకు ఆట విడుపు ప్రకటించారు. పంచవర్ష ప్రణాళికల బదులు మూడు సంవత్సరాలు వార్షిక ప్రణాళికలు తయారు చేశారు. వార్షిక ప్రణాళికలలో మొత్తం పెట్టుబడి రూ.6,630 కోట్లు కావడంవల్ల అభివృద్ధికి తగిన నిధులు లభ్యం కాలేదు. 1966-67లో మరొకసారి అనావృష్టి ఏర్పడింది. ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తిలో తగ్గుదల వల్ల పారిశ్రామిక ఉత్పత్తి కూడా కుంటుపడింది. నాల్గవ ప్రణాళిక ప్రారంభించే నాటికి ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకోవడం ప్రారంభించింది.

## నాల్గవ ప్రణాళిక (1969–70, 1973–74)

ఈ ప్రణాళికలకు రెండు ప్రధాన ఆశయాలున్నాయి. అవి స్థిరత్వంతో అభివృద్ధి, స్వావలంబనను క్రమక్రమంగా సాధించడం.

నాల్గవ ప్రణాళిక మొత్తం పెట్టుబడి రూ.24,882 కోట్లు. దీనిలో ప్రభుత్వరంగానికి రూ. 15,902 కోట్లు, ప్రైవేట్ రంగానికి రూ. 8900 కోట్లు కేటాయించారు. ఈ ప్రణాళికలో సాంకేతిక పరంగా జరిగిన మార్పులను ఆధారం చేసుకొని సస్య విప్లవం సాధించడం, యంత్రాల నిర్మాణశక్తిని పూర్తిగా వినియోగించడం, నిత్యావసర వస్తువుల పరిశ్రమలను విస్తరించడం. లోటు బడ్జెట్ పరిస్థితిని పరిమితం చెయ్యడం, విదేశీ సహాయంపై తక్కువగా ఆధారపడడం, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడం సంతులితప్రాంతీయ అభివృద్ధిని సాధించడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

ఆశించిన లక్ష్యాల మేరకు నాల్గవ ప్రణాళిక కాలంలో అభివృద్ధి జరగలేదు. ఆర్థికాభివృద్ధి రేటు సంవత్సరానికి 57 శాతం ఉంటుందని ఆశించగా, వాస్తవానికి 37 శాతం మాత్రమే జరిగింది.

పారిశ్రామిక ఉత్పత్తి విషయంలో కూడా వైఫల్యమే కలిగింది. నాల్గవ ప్రణాళిక అంతకు పూర్వపు ప్రణాళికలలో సాధించిన 3.5 శాతం అభివృద్ధితో పోలిస్తే 5.5 శాతం వార్షిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొన్నది. ఈ ప్రణాళిక మొదటి 2 సంॱలలో రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. పారిశ్రామిక ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. కాని ఆ తరువాత మూడు సంవత్సరాలలో జరిగిన వివిధ విషయాల వలన ఈ ప్రణాళికలో అభివృద్ధి ప్రభావితం అయింది. ఆ సంఘటనలలో ముఖ్యమైనవి బంగ్లాదేశ్ నుండి అధిక సంఖ్యలో కాందిశీకులు మన దేశంలో ప్రవేశించడం, 1971లో జరిగిన భారత పాకిస్తాన్ యుద్ధం, వర్షాలు సరిగా పడకపోవటం, వ్యవసాయ ఉత్పత్తి తగ్గిపోవడం, వస్తువుల ధరలు పెరగడం వలన ప్రణాళిక అమలు చేసే వ్యక్తులు తమ అంచనాలను మాటి మాటికీ మార్చవలసి వచ్చింది. ఇది నాల్గవ ప్రణాళిక ప్రధాన వైఫల్యం.

BRAOU

## ఐదవ ప్రణాళిక (1974–75, 1978–79)

పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు ఐదవ ప్రణాళిక అత్యంత ప్రాధాన్యత నిచ్చింది. మొదటి ముసాయిదా ప్రకారం 5వ ప్రణాళిక మొత్తం పెట్టుబడి రూ.53,411 కోట్లు. దీనిలో రూ.37,250 కోట్లు ప్రభుత్వరంగానికి, రూ.16,161 కోట్లు ప్రైవేటు రంగానికి కేటాయించారు. అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించగలిగాం. అధిక ఫలసాయాన్నిచ్చే వంగడాల వాడకం కూడా దీనికి కొంత కారణం. విదేశీ మారకం విషయంలో దేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్న సమయంలో 1974 ఏప్రిల్‌లో 5వ ప్రణాళికను ప్రవేశ పెట్టారు. ధరల పరిస్థితి తగ్గు ముఖం పట్టింది.

ఐదవ పంచవర్ష ప్రణాళికలో నాలుగు వార్షిక ప్రణాళికలు పూర్తి అయ్యాయి. 1977లో అధికారంలోకి వచ్చిన జనతా పార్టీ 1977-78 వార్షిక ప్రణాళిక ముగింపుతో ఐదవ ప్రణాళిక అంతం చేయాలని నిశ్చయించింది. నూతన ప్రణాళికలను రూపొందించాలని కూడా నిశ్చయించింది. ఆరవ ప్రణాళికను ప్రారంభించదలచిన జనతా ప్రభుత్వం 'రోలింగ్' ప్రణాళిక అనే నూతన పద్ధతిని ప్రవేశ పెట్టింది. దీని ప్రకారం ప్రతి సంవత్సరాంతములో ప్రణాళికాభివృద్ధిని సమీక్షిస్తారు. కానీ ఆరవ ప్రణాళిక రూపొందించక ముందే జనతా ప్రభుత్వం అధికారం కోల్పోయింది. 1980లో అధికారం లోనికి వచ్చిన కాంగ్రెస్ (ఐ) జనతా ప్రభుత్వ రోలింగ్ ప్రణాళిక విధానాన్ని రద్దు చేసి, నూతన ప్రాధాన్యతలతో, కార్యక్రమాలతో క్రొత్త ప్రణాళికను ప్రారంభించింది.

## ఆరవ ప్రణాళిక (1980–81, 1984–85)

పేదరికం తొలగించడం ఆరవ ప్రణాళిక అతి ప్రధాన లక్ష్యం, దీని ఇతర ప్రధాన లక్ష్యాలు : (1) వ్యవసాయం, పరిశ్రమలలో ప్రాథమిక అవసరాలను బలీయం చేయడం, (2) ఉద్యోగ కల్పనకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అవకాశాలను ఎక్కువచేయడం, (3) గ్రామీణ పేద ప్రజలకు కనీస అవసరాల కల్పనకు ప్రాధాన్యతనివ్వడం.

ఈ ప్రణాళికలో ప్రభుత్వ రంగానికి కేటాయించిన పెట్టుబడి రూ. 97,500 కోట్లు, దేశ ఉత్పత్తులలో సంవత్సరానికి 5.2 శాతం అభివృద్ధి సాధించాలని ఈ ప్రణాళిక ఆశించింది. ఇంతకు ముందు ప్రణాళికలన్నింటి మొత్తం పెట్టుబడులన్నిటి కంటె ఆరవ ప్రణాళిక పెట్టుబడి ఎక్కువ. కాని, కొందరి విమర్శకుల దృష్టిలో ఇది పెద్ద పెట్టుబడి కాదు. ఎందుకనగా దీనిని 1979–80 నాటి ధరలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. ఆ ధరలు అంతకు ముందు ధరల కంటె ఎన్నోరెట్లు పెరిగాయి. మొట్ట మొదటి సారిగా ప్రణాళిక గ్రామీణాభివృద్ధికి సమీకృత విధానాన్ని రూపొందించింది. అయినప్పటికీ ఇంధన సంక్షోభం వలన ప్రణాళికలో ఇంధనాల అభివృద్ధికి ఎక్కువ కేటాయింపు చేసారు. ఏడవ ప్రణాళిక 1985లో ప్రారంభించారు. ఇది 1990 వరకు కొనసాగుతుంది.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 5

(1) రెండవ పంచవర్ష ప్రణాళికా ప్రాధాన్యతను వివరించండి.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

BRAOU

(2) క్రింద తెలిపిన వాక్యములలో ఏది సరియైనది కాదో సూచించండి.

(అ) 'నిరంతర ప్రణాళికా' అంటే ప్రణాళికా వల్ల సాధించిన దాన్ని ప్రతి సంవత్సరం చివరన మదింపు చేయు నిరంతర ప్రక్రియ.
(ఆ) ఆరవ పంచవర్ష ప్రణాళిక గ్రామీణాభివృద్ధికి సమగ్రమైన దృక్పథాన్ని కల్పించింది.
(ఇ) 'ప్లాన్ హాలిడే' అంటే ఒక ప్రత్యేకమైన రోజు ప్రణాళికా సంఘం పనిచేయకపోవడం.

---

## 29.6 ప్రణాళికా విధానంలో సమస్యలు

I. **ప్రణాళికలను అమలుజేసే సంస్థ స్వరూపం :** ప్రణాళికా సంఘాన్ని ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా ఏర్పాటు చేశారు. చట్టం దృష్ట్యా ఇది సలహా సంఘమైనా ఒక మంత్రి వర్గంలాగ ఈ సంఘం పనిచేస్తున్నదనే భావం ఉంది. ఈ సంఘం వ్యవస్థను పరిశీలిస్తే అది కేంద్ర ప్రభుత్వంలో ఒక భాగంగా పనిచేస్తూ అన్ని రాష్ట్రాల నమ్మకాన్ని పొందగల స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉండలేదని స్పష్టమవుతుంది.

ఇంతకు ముందు తెలిపినట్లు ప్రణాళికా సంఘం సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. ప్రణాళికల అమలులో ప్రధాన పాత్ర వహించేది రాష్ట్ర ప్రభుత్వమైనా వాటికి ప్రణాళికా సంఘంలో ప్రాతినిధ్యం లేదు. ప్రణాళికా సంఘంలో ప్రధానమంత్రి, ఇతర మంత్రులు సాన్నిహిత్యం కల్గివుంటారు కనుక కేంద్ర ప్రభుత్వానికీ, ప్రణాళికా సంఘానికి సన్నిహిత సంబంధాలు వుంటాయని భావించారు. కానీ ఫెడరల్ వ్యవస్థలో ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిలో రాష్ట్రాలకు కూడా సముచితమైన స్థానం వుండాలి. జాతీయ అభివృద్ధి మండలివల్ల ఈ అవసరం తీరుతుందని మొదట ఆశించారు. కానీ ఈ మండలి పని తీరును విమర్శనాత్మకంగా పరిశీలిస్తే, రాష్ట్రాలు తమ సాధక బాధకాలను తెలుపుకొనడానికి వేదికగా మాత్రమే ఈ మండలి ఉపయోగపడుతుందని, ప్రణాళికా రచనలో రాష్ట్రాలకు సన్నిహిత సంబంధాన్ని కలగచేయలేకపోతున్నదని తెలుస్తుంది.

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను ఒకే పార్టీ అధికారంలో ఉన్నంతకాలం వివిధ రాష్ట్రాల డిమాండ్లను రాజీధోరణిలో పరిష్కరించడం జరిగింది. కానీ కొన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వస్తున్న నేటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్రాల సంబంధాలు, ప్రణాళికా సంఘం పాత్ర విమర్శనాత్మక పరిశీలనకు గురి అవుతున్నాయి. ప్రణాళికాసంఘం యొక్క స్వభావం మనదేశంలో ఫెడరల్ వ్యవస్థను యూనిటరీ వ్యవస్థగా మారుస్తున్నదని కొందరు గట్టి విమర్శలు చేస్తున్నారు.

**II. ప్రజల భాగస్వామ్యం :** మన దేశంలో ప్రణాళికా విధానంలో మరొక ముఖ్యమైన లోపం ప్రణాళికల రూపకల్పన కేంద్రీకృతం కావడం. ఇంతకు ముందు చెప్పినట్లు ప్రణాళికలను జాతీయస్థాయిలో కొద్దిమంది నిపుణులు తయారు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రణాళికా రచనలో పాల్గొనాలని నిర్ణయించినప్పటికీ అధికారుల స్థాయిలో మాత్రమే ఇది జరుగుతున్నది. ప్రజలు, స్థానికంగా వారిచే ఎన్నుకోబడిన ప్రతినిధులు ప్రణాళికా విధానంలో భాగస్వామ్యం పొందడంలేదు. ఇటీవల కాలంలో ప్రజలు కూడ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలుగా బ్లాకు స్థాయి, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు చేయడానికి కొన్ని ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి.

**III. లక్ష్యాల వివరణలో అస్పష్టత :** భారత ప్రణాళికా విధానంలో లక్ష్యాలను గూర్చిన అస్పష్టత వుందని మరొక విమర్శ చేస్తున్నారు. ప్రతి ప్రణాళికా పత్రం ఆ ప్రణాళిక ఆశయాలను కలిగివున్నా, వాటిలో కొన్ని చాలా అస్పష్టంగా వుంటాయి. అంతేగాక ప్రణాళిక ప్రధాన ఆశయాలకు అనుగుణంగా వివిధ రంగాల వివరాలు కనిపించవు. ఇందుకు ఉదాహరణలుగా ఆరవ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణాభివృద్ధి, నిరుద్యోగాలకు సంబంధించిన ఆశయాలను పేర్కొనవచ్చును.

**IV. రాజకీయేచ్ఛ లేకపోవటం :** ప్రణాళికా రూపకల్పనతో ప్రణాళికలకు, వాటి అమలుకూ మధ్య పెద్ద అగాధం వున్నదని అందరూ గుర్తించారు. దీనికి అనేక కారణాలు వున్నాయి. అధికారంలోవున్నవారు అభివృద్ధి సాధించాలనే దృఢమైన దీక్ష కలిగి వుండక పోవడం ఇందుకు ప్రధాన కారణమని పరిశీలకుల అభిప్రాయం. సంస్థాగత మార్పులు చేయడానికి అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేటట్లు చేయడానికి రాజకీయమైన దృఢ నిశ్చయం అత్యవసరం. భూసంస్కరణలు, పట్టణ భూముల గరిష్ఠ పరిమితి, గుత్త వ్యాపార నిరోధం మొదలైన కార్యక్రమాలు సమర్థంగా అమలు కావడంలేదు. ప్రభుత్వం దృఢమైన దీక్ష కలిగి ఉంటే సమాజంలో బలమైన వర్గాల వ్యతిరేకతను కూడా ఎదుర్కొని ప్రణాళికలను అమలు చేయగలుగుతుంది. మనదేశంలో ప్రణాళిక విధానం, భవిష్యత్తు దీనిపైనే ఆధారపడి వుంది

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 6

(1) ప్రణాళికారచనలో ఉన్న ప్రధాన సమస్యలను వివరించండి.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## 29.7 సారాంశం

ఇంతవరకు మనం ఆరు పంచవర్ష ప్రణాళికల లక్ష్యాలను, విజయాలను, వాటి పరిమితులను చర్చించాం. మూడు దశాబ్దాల ప్రణాళికా విధానాల గూర్చి సంక్షిప్తంగా తెలుసుకోవడం ఉపయోగకరంగా వుంటుంది. మొదటి ప్రణాళిక వ్యవసాయాభివృద్ధికి ప్రధాన్యత నిచ్చింది. అది సక్రమమైన ప్రయత్నం. ప్రణాళిక మొత్తం మీద నిర్ణయించిన లక్ష్యాలను సాధించగలిగింది. రెండవ ప్రణాళిక పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత నిచ్చింది. అది కొంతవరకు విజయాన్ని సాధించింది. మూడవ ప్రణాళిక రెండవ ప్రణాళికాభివృద్ధి సాధనలోని వైఫల్యాలను సరిదిద్దడానికి ప్రయత్నించింది. కానీ కొంతవరకే విజయం సాధించింది. 1962లో చైనాతోను, 1965లో పాకిస్తాన్‌తోను, జరిగిన యుద్ధాల వలన అభివృద్ధి కోసం ఉద్దేశించిన నిధులను దేశ రక్షణకు మళ్ళించవలసి వచ్చింది. నాల్గవ ప్రణాళిక స్థిరత్వంతో కూడిన అభివృద్ధిని, స్వయం సమృద్ధిని ఆశయాలుగా పెట్టుకుంది. కానీ, ఎక్కువ

BRAOU

అభివృద్ధి జరగలేదు. 1971 లో కాందిశీకుల సమస్య మన అభివృద్ధి ఆశయాలన్నిటిని తలక్రిందులు చేసింది. ఐదవ ప్రణాళిక ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడం వలన దాని విజయాలు స్వల్పంగా ఉన్నాయి. మన నిధులలో చాలా భాగాన్ని విదేశీ చెల్లింపులకు మళ్ళించవలసి వచ్చింది. 1977లో ప్రభుత్వం మారింది. అప్పుడు అధికారంలోకి వచ్చిన జనతా పార్టీ "రోలింగు" ప్రణాళిక పద్ధతిని ప్రవేశ పెట్టింది. 1979లో ఆ ప్రభుత్వం అధికారం కోల్పోయింది. తిరిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ (ఐ) ఆరవ ప్రణాళికను (1980-85) రూపొందించింది. ఏడవ ప్రణాళిక (1985-90) అమలు ప్రారంభం అయింది.

భారత దేశంలో మూడు దశాబ్దాల కాలంలో ప్రణాళికా విధానం వల్ల ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు కలిగాయి. అనేక రంగాలలో మనం స్వయం సమృద్ధి దశకు చేరుకున్నాము. జనాభా పెరుగుతున్నప్పటికీ తలసరి ఆదాయంలో కొంత పెరుగుదలను సాధించగలిగాం. ఇతర విజయాలలో గణనీయమైన పారిశ్రామీకరణ, ప్రాథమికావసరాలు తీర్చే ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, ఎగుమతులలో వైవిధ్యం, స్థానిక వస్తువుల ఉపయోగం, ప్రజల ఆయుర్దాయం పెరుగుదల, విద్యారంగ విస్తరణ చేరి వున్నాయి.

అయినప్పటికీ, ఆర్థిక వ్యవస్థలో అనేక రంగాలలో ఎంతో మెరుగుదలను సాధించవలసిన అవసరం వుంది. సామ్యవాద లక్ష్యాలలో మన దృఢ నమ్మకాన్ని పదేపదే ప్రకటించినా ఇంతవరకు కోట్లాది దేశ ప్రజలకు కనీస జీవన ప్రమాణాలను కల్పించలేక పోయాము. ధనవంతుల, పేదల మధ్య తారతమ్యాం తగ్గింపుకు జరిగిన ప్రయత్నాలు వ్యతిరేకఫలితాలనే యిచ్చాయి. ఆదాయాలలో తేడాలను తగ్గించడంలోనూ, ఆస్తులలో తేడాలను తొలగించడంలోనూ మన ప్రయత్నాలు బలహీనంగా వున్నాయని ప్రణాళికా సంఘమే ప్రకటించింది. దేశపు వనరులను న్యాయ ప్రాతిపదికలో పంచడానికి ప్రయోజనకరమైన సంస్థాగత మార్పులను చేయలేక పోయాము.

ప్రణాళికా విధానం అమలుకు దాని లక్ష్యాల సాధనకు మధ్య అంతరాయం పెరుగుతున్నదని మన అనుభవం ద్వారా తెలుసుకోగలిగాం, అందువలన ప్రణాళికా విధానం అమలులో ఎదురయ్యే సమస్యలను చర్చించడం అవసరం.

BRAOU

## 29.8 మీ అవగాహనను పరీక్షించుకోండి — మాదిరి జవాబులు

**అభ్యాసం 1**

(1) ప్రణాళికా అంటే ముందుగా అనుకున్న లక్ష్యాల సాధనకు అనుగుణంగా పరిమితమైన వనరులను వివిధ రంగాలకు కేటాయించడానికి చేసే ప్రయత్నం.

**అభ్యాసం 2**

(1) రష్యా

**అభ్యాసం 3**

(1) దేశ ఆర్థిక సంక్షేమానికి, ప్రగతికి ఉద్దేశించబడి రూపొందించబడింది బొంబాయి ప్రణాళిక. దీని ప్రధాన ఆశయం ఏమంటే దేశ ఆర్థిక ప్రణాళికలకు, ఆర్థికాభివృద్ధి ఏ విధంగా సాధించాలనే అంశాలకు సంబంధించి ఒక సమగ్రమైన శ్వేత పత్రాన్ని ప్రజల ముందు ఉంచడమే.

(2) (అ) 1950

(3) జవాబుకోసం 29.3.2 చూడండి.

**అభ్యాసం 4**

(1) మీ జవాబు కోసం 29.4.1 చూడండి.

**అభ్యాసం 5**

(1) రెండవ పంచవర్ష ప్రణాళిక ద్వారా దేశ జాతీయ ఆదాయం గణనీయంగా పెరిగి ఆర్థిక వ్యవస్థ కుదుట పడింది. సామ్యవాద రీత్యా సమాజ స్థాపనకు పునాదులు వేయబడ్డాయి. ఇది పారిశ్రామిక రంగంలో 'ప్రభుత్వ రంగం' ప్రారంభం కావడానికి దోహదం చేసింది. పారిశ్రామిక రంగంలో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించబడింది.

**(2) (ఇ) ప్లాన్ హాలిడే అంటే :**

1966 లో తయారైన నాలుగవ ప్రణాళిక ముసాయిదా అమలును అనేక కారణాల వల్ల నిలిపి వేయబడింది. అదే మంటే చైనా, పాకిస్తాన్‌తో జరిగిన సంఘర్షణ, కరువు పరిస్థితి నెలకొనడం, రూపాయి విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం విషమించడం వంటి పరిస్థితుల కారణంగా నాలుగవ పంచవర్ష ప్రణాళిక అమలు స్థానంలో 'మూడు వార్షిక' ప్రణాళికలు రచించుకోవడం జరిగింది. దీన్నే 'ప్లాన్ హాలిడే' అంటారు.

**అభ్యాసం 6**

(1) ప్రణాళికా సంఘానికి శాసనాత్మక ప్రాతిపదిక లేకపోవటం, ప్రణాళిక తయారులో కేంద్రీకృత ధోరణులుండటం, అమలు చేయాలనే రాజకీయేచ్ఛ లేకపోవటం, ప్రణాళికా లక్ష్యాలలో అస్పష్టత, ప్రణాళికల అమలులో ప్రజల భాగస్వామ్యం లేకపోవడం లాంటివి ప్రణాళికా రచనలోగల ప్రధాన సమస్యలు.

## 29.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం వ్రాయండి.**

1. స్వాతంత్రం రాకముందు మనదేశంలో ప్రణాళికలను ప్రవేశ పెట్టడానికి జరిగిన ప్రయత్నాలను వివరించండి.
2. మన దేశంలో ప్రణాళికల వల్ల సాధించిన విజయాలను, వైఫల్యాలను పేర్కొనండి.
3. ప్రణాళికా సంఘం విధులను పేర్కొనండి.
4. స్వాతంత్రానంతరం అభివృద్ధి పథంలో భారతదేశ అనుభవాన్ని వివరించండి.

BRAOU

**II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానం వ్రాయండి.**

1. తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు
2. "ప్లాన్ హాలిడే" అంటే ఏమిటి?
3. ప్రణాళికా సంఘం నిర్మాణాన్ని వివరించండి.
4. బొంబాయి ప్లాన్ ఆశయం వివరించండి.

– డా॥ ఐ. రామబ్రహ్మం

# భాగం–30 : భారతదేశ అభివృద్ధి సమస్యలు

## విషయక్రమం

30.0 ఉద్దేశాలు
30.1 పరిచయం
30.2 అభివృద్ధి–అర్థవివరణ
30.3 భారతదేశ అభివృద్ధి ప్రయత్నాలు
    30.3.1 సామాజిక సమస్యలు
    30.3.2 ఆర్థిక సమస్యలు
    30.3.3 రాజకీయ సమస్యలు
30.4 సారాంశం
30.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు
30.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 30.0 ఉద్దేశాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- అభివృద్ధి స్వభావాన్ని, అర్థాన్ని వివరించగలుగుతారు,
- భారత దేశ అభివృద్ధి అనుభవాన్ని వివరించగలుగుతారు,
- భారతదేశ అభివృద్ధి అనుభవాన్ని దృష్టిలో యుంచుకొని అభివృద్ధిలో గల సమస్యలను గుర్తించగలుగుతారు.

BRAOU

## 30.1 పరిచయం

అభివృద్ధి అనే పదం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక నూతన రూపాన్ని సంతరించుకుంది. వలస రాజ్య దాస్యశృంఖలాల నుంచి ఆఫ్రికా, ఆశియా ఖండాలలో ఎన్నో దేశాలు ఈ యుద్ధం తర్వాత విముక్తి పొందనారంభించాయి. ఈ దేశాలు స్వాతంత్ర్యం పొందే నాటికి వీటి పరిస్థితులు దారిద్ర్యం, ఆకలి నిరక్షరాస్యత మొదలైన సమస్యలతో సతమతమై పోతూ అభివృద్ధి చెందడానికి రకరకాల మార్గాలను అవలంభించనారంభించాయి. అభివృద్ధి అంటే 'ఆర్థికాభివృద్ధి' అని మాత్రమే కాదు. అభివృద్ధి అంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలలో మార్పు తద్వారా మానవ జీవితానికి పూర్తి సంతోషం కల్గడం. అభివృద్ధి అంటే ఒక సమాజ సర్వతో ముఖాభివృద్ధి అని స్థూలంగా నిర్వచించవచ్చు. సమాజానికి సంబంధించిన ఆర్థిక, రాజకీయ, సామాజిక ఇతర రంగాలలో సాధన అనే దాని కన్నా ఎటువంటి రేటులో ఏ దిశలో పయనిస్తున్నాం అన్నది అభివృద్ధిలో గమనించవలసిన ముఖ్యాంశం.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 1

1. అభివృద్ధి అంటే ఏమిటి?

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## 30.2 అభివృద్ధి – అర్థ వివరణ

అభివృద్ధికి సంబంధించిన వివిధ అర్థాలలో సామాజికాభివృద్ధి అంటే సమాజంలోని ప్రతి వ్యక్తి హోదా, ఆత్మ గౌరవాన్ని పెంపొందించడం; ఆర్థికాభివృద్ధిలో 'మానవ, భౌతిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవటం. అభివృద్ధి ఫలితాలను అందరికి సమానంగా పంచడం అనే అంశాలు ఇమిడి ఉన్నాయి. అలాగే రాజకీయాభివృద్ధి అనేది సమాజాభివృద్ధికి సంబంధించి తీసుకునే ప్రతి నిర్ణయాలలో ప్రజలు చైతన్యవంతంగా పాలుపంచుకోవటం అనే విషయాన్ని నొక్కి చెపుతుంది. అలాగే సాంస్కృతికాభివృద్ధి హేతువాద దృక్పథాన్ని, లౌకిక విలువలను పెంపొందించుకోవడంగా సూచిస్తుంది. మనం అభివృద్ధి అని మాట్లాడుకొన్నపుడు పైన వివరించిన వివిధ అంశాల మొత్తంగా గుర్తించాలి. అభివృద్ధి అను అంశాన్ని కొన్నిసార్లు ప్రగతిని సూచించే అంశంగా భావించబడుతుంది. అభివృద్ధి తటస్థమైనది కాదు: ఇది నిరంతర ప్రక్రియ.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2

(1) అభివృద్ధి వివిధ అర్థాలను (రూపాలను) వివరించండి.

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

## 30.3 భారత దేశ అభివృద్ధి ప్రయత్నాలు – సమస్యలు

ఇతర దేశాల వలె భారతదేశం కూడా ప్రభుత్వ విధానాల ద్వారా స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి అభివృద్ధి సాధించడానికి అనేక ప్రయత్నాలు చేస్తోంది. వ్యవసాయం, పరిశ్రమలు, సాంఘిక సేవలు లాంటి రంగాలలో ఇప్పటి వరకు గణనీయమైన ప్రగతిని సాధించింది. ఎక్కువ భూమిని సాగులోనికి తెచ్చినందున ఆహారోత్పత్తి మూడింతలు పెరిగింది. పారిశ్రామిక రంగంలో ఎన్నో కీలకమైన పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఉదాహరణకు 1947లో ఉక్కు పరిశ్రమ దేశంలో మొత్తం ఉత్పత్తి 7 లక్షల టన్నులు కాగా, 1980 కల్లా 90 లక్షల టన్నులకు చేరుకుంది. ప్రపంచంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన 10 దేశాలలో ఇప్పుడు మన దేశం కూడా చేర్చబడింది. దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో నిపుణుల సంఖ్య కూడా పెరిగింది. సాంఘిక సేవా రంగంలో కూడా భారతదేశం చెప్పుకోతగ్గ ప్రగతిని సాధించి తన పౌరులకు ఎన్నో శ్రేయో పథకాల ద్వారా ఆదుకుంటోంది. విద్య, ఆరోగ్యం వంటి పథకాలు సమస్త ప్రజలకు చేరడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బలహీన వర్గాలకు రిజర్వేషన్ల రూపంలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడ్డాయి.

అయితే పైన చెప్పబడిన విషయాలు ఓ విధంగా చెప్పాలంటే ఒక కథలో సగభాగం మాత్రమే. మిగతా భాగం గురించి ఇప్పుడు చర్చిద్దాం. వీటిలో మనం ముఖ్యంగా భారత దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం, అసమానతలు ప్రాంతీయ అసమానతలు, ఉన్న వనరులను పూర్తిగా వినియోగించుకోలేక పోవడం, రాజకీయ అధికార పంపిణీలో కేంద్రీకృత ధోరణులు, ప్రజాస్వామ్య సంస్థల నిర్వీర్యత, సాంఘిక దౌర్జన్యాలు, పెరిగే సాంఘిక అశాంతి, ప్రజల ఉపేక్ష మొదలైన అంశాలు గురించి మనం కొంచెం తెల్సుకోవాలి. సంక్షిప్తంగా వీటినన్నింటిని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలుగా విభజించి పరిశీలిద్దాం.

### 30.3.1 సామాజిక సమస్యలు

భారతదేశ సామాజిక జీవనంలో సంఘ లక్షణం లేకపోవడం ఒక పెద్ద లోటుగా చెప్పవచ్చు. ఈ దేశంలో మూడొంతుల ప్రజలు ఇంకా గ్రామాల్లో నివసిస్తున్నారు. కులం, మతం ధనిక పేద తారతమ్యాలతో సమాజం విడిపోయింది. ఈ పరిస్థితులకు అశాస్త్రీయ విలువలు, మహిళలకు సమాన హోదా లేకపోవడం అశాస్త్రీయ విద్య విధానం తోడై ఇప్పటికి విడిపోయిన సమాజాన్ని ఇంకా విడగొట్టడానికి దోహదకారి అయ్యాయి. ఇతర మతాలంటే ద్వేషం లేని సంప్రదాయం మనకుందని మనం గొప్పగా, చెప్పుకున్నా మతోన్మాదం వల్ల కలిగే తీవ్ర పరిణామాలు

BRAOU

యిప్పటికీ కనిపిస్తున్నాయి. కుల సాంప్రదాయం వలనవచ్చే నష్టం వేరుగా చెప్పనక్కరలేదు. కుళ్లం గ్రామ సమాజాన్ని శ్రేణులుగా విభజించి సామాజిక జీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. "వేరే ప్రపంచం" గురించి ఆలోచించే తిరోగమన జీవితం ప్రజలలో అశాస్త్రీయ దృక్పథానికి దారి తీసింది. సాంప్రదాయబద్ధ జీవిత ప్రపంచ దృక్పథం ముఖ్య గుణాలేంటంటే ప్రకృతిని ఏవో అతీత శక్తులు శాసిస్తున్నట్లు వర్ణించడం. అర్థంలేని ఆచారాలతో, నియమాలు, సాంఘిక ప్రపంచం అందులో ప్రజల మధ్య ఉండే సంబంధాలు తన ఆధీనంలో లేని ఒక దైవసృష్టి అని, ఇటువంటి అశాస్త్రీయ దృక్పథాన్ని మానవులు ఆకళింపు చేసుకొన్నారు. అయితే ఇటువంటి దృక్పథం దేశ ప్రజలలో తమ తమ సమస్యల పరిష్కారాలకి ఇంకొకరి మీద ఆధారపడే సంస్కృతి (ఉదా. నాయకులు పరిపాలకుల దైవ సంభూతులు లేక దేవుడు అనుకోవడం) అలవాటు చేసింది. ఈ పరిస్థితికి ముఖ్యంగా శాస్త్రీయ విద్యావిధానం లేకపోవడం మూల కారణం అనవచ్చు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న భారతదేశంలో ప్రస్తుత విద్యావిధానం సమాజంలో ఒక నూతన వర్గ ఉద్భవానికి దారి తీసి సమాజాన్ని చదువుకొన్న, చదువులేని రెండు వర్గాలుగా ఇంకా విడగొట్టిందని చెప్పడానికి సందేహించక్కర్లేదు. విద్య ప్రజలను చైతన్యవంతులను చేయడానికి బదులు పూర్వ పరిస్థితులను గుడ్డిగా నమ్మే వారిగా తయారుచేస్తోంది. స్త్రీలకు పురుషులతో సమాన స్థానం సమాజంలో కల్పించ లేక పోవడంవల్ల అభివృద్ధి ప్రక్రియలో వారి పాత్ర పరిమితం అయింది.

సామాజిక అంశాల విశ్లేషణ వల్ల భారత సమాజం ఎన్ని విధాలుగా విభజించబడిందో తెలుసుకున్నాం. తిరోగమన ప్రపంచ దృక్పథం ప్రజలని అజ్ఞాన బంధంలో ఉంచి వారికి రాజకీయ ఆర్థిక సామాజిక పరస్పర వైరుధ్యాలు అవగాహన లేకుండా చేసి వారిని నిజాన్ని తెలుసుకోకుండా చేస్తుంది. ఈ పరిణామం ప్రతి సమాజంలో చూడొచ్చు. కాని భారత దేశంలో తిరోగమన జీవిత ప్రభావం అన్ని రంగాల మీద ప్రస్ఫుటంగా కనబడుతుంది.

## 30.3.2 ఆర్థిక సమస్యలు

మూడవ ప్రపంచంలో ఇతర దేశాల వలె భారత దేశం కూడా దారిద్ర్యం అనే వలయంలో చిక్కుకుంది. ప్రపంచ బ్యాంకు అభివృద్ధి నివేదిక 1980 అనుసారం భారత దేశం అతిపేద దేశాలలో ప్రాథమిక స్థానాన్ని ఆక్రమిస్తోంది. పేద దేశాల పట్టికలో భారత దేశం తరువాత చాలా కొద్ది దేశాలున్నాయి. ఒక అంచనా ప్రకారం భారతదేశంలో 40 శాతం ప్రజలు దారిద్ర రేఖ దిగువన ఉన్నారు (ఒక మానవుడు జీవించడానికి ఎన్ని క్యాలరీల ఆహారం అవసరమో దాన్ని సంపాదించడానికి మానవులకుగల శక్తి ఆధారంగా దారిద్ర రేఖను నిర్ణయిస్తారు). అంటే 40 శాతం ప్రజలకు తమ కనీస అవసరాలను సమకూర్చుకోడానికి తగిన వనరులు లేవన్నమాట. ఇటువంటి వారి సంఖ్య మనం స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి పెరుగుతోందంటే సమస్య ఎంత జటిలమైందో ఆలోచించాలి. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా సమస్యను పూర్తిగా నిర్మూలించలేక పోతున్నాం.

BRAOU

భారత సమాజం ఎదుర్కొనే సామాజిక సమస్యలలో, అసమానతలు ప్రముఖమైనది. వ్యవసాయం, పరిశ్రమ రంగాలలో ప్రశంసనీయమైన అభివృద్ధిని సాధించినా ఈ అభివృద్ధి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో అసమానతలను తొలగించడంలో అనుకున్నంత సఫలీకృతం కాలేదు. భూసంస్కరణలను ప్రవేశపెట్టినా, గ్రామీణ ప్రాంతాలలో ధనిక, పేద వర్గాల మధ్య అగాధం పెరుగుతూనే వస్తోంది. గ్రామాలలో ఆర్థిక వనరులు అతికొద్ది మంది చేతులలోనే కేంద్రీకృతమై ఉన్నాయి. అలాగే పారిశ్రామిక సంపద కూడా అతి కొద్ది మంది పారిశ్రామిక వేత్తల చేతుల్లో ఉన్నాయి. అభివృద్ధి వల్ల సంభవించే లాభాలు సంఘంలో వెనుకబడ్డ, పీడిత ప్రజలకు లభ్యం కావడంలేదు. తత్ఫలితంగా ఆర్థిక, సామాజిక అసమానతలు ఇంకా పెరుగుతూ వస్తున్నాయి. నిరుద్యోగ సమస్య సంఘాన్ని పీడిస్తున్న ఇంకో జాడ్యం. ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం భారతదేశంలో ఇరవై మిలియన్ల నిరుద్యోగులున్నారు. ఇంకెంతో మంది ప్రచ్ఛన్న నిరుద్యోగానికి గురి అవుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో సంవత్సరమంతా పనిఉండక పోవడంవల్ల ఋతుకాలిక నిరుద్యోగం (Seasonal unemployment) ప్రబలంగా ఉంటుంది. ఎంతోమంది విద్యాధికులకు, సాంకేతిక నిపుణులకు తమతమ విద్యార్హతలకు సరిపడ ఉద్యోగం దొరకక పోవడం చూస్తూంటాం. ఏ సమాజం అయితే మానవ వనరులను సక్రమంగా ఉపయోగించుకోలేక పోతుందో, ఆ సమాజం త్వరితగతిన అభివృద్ధి సాధించలేదు.

భారతదేశ అభివృద్ధి ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రాంతీయ అసమానతలు మరొకటి. పంజాబు, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాల పెరుగుదల రేటు ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్, ఒరిస్సా రేటును పోల్చిచూస్తే చాలా ఎక్కువ. అంటే ఒక దేశంలో కొన్ని రాష్ట్రాలు ఎక్కువగా అభివృద్ధి చెందగా కొన్ని వెనుకబడ్డవిగా వున్నాయి. ఉదాహరణకు మహారాష్ట్రలోని కొంకణ్, విదర్భ ప్రాంతాలు ఇతర ప్రాంతాలతో

పోలిస్తే చాలా తక్కువగా అభివృద్ధి చెందినవిగా పరిగణింపబడతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంతాలతో పోల్చి చూస్తే తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు వెనుకబడ్డవిగా వున్నాయి. ఇటువంటి అసమానతలు ఉపప్రాంతీయ తత్వానికి (Sub-regionalism) దారితీస్తోంది. ఇంతకుముందే పేర్కొన్నట్లు అభివృద్ధి ఈ తీరున ఉండటానికి దేశ భౌగోళిక వైవిధ్యం ఒక కారణం("భౌగోళిక లక్షణాలు" పాఠం చదండి). అదే విధంగా పెట్టుబడి తీరులు కూడా ఈ ప్రాంతీయ అసమానతలను తగ్గించేందుకు దోహదపడకుండా తీవ్రతరం చేస్తున్నాయి. దేశం అంతటిని ఒకే యూనిట్‌గా పరిగణించినపుడు ఆ యూనిట్‌లోని అసమానతలు సాంఘిక ప్రాంతీయ ఉద్రేకాలకు దారితీస్తాయి. ఇటువంటి ప్రక్రియలు అభివృద్ధి ప్రయత్నాలకు ఆటంకాలవుతాయి.

అయితే ఇంతకుముందే చెప్పినట్లు అందుబాటులో ఉన్న భౌతిక, మానవ వనరులను పూర్తిగా వినియోగించుకోలేక పోవడం ఇంకొక శోచనీయమైన విషయం. ఈ విషయాన్నే ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. భారీ యంత్రాలు ఇతర పరికరాలు పూర్తిగా వినియోగింపబడటం లేదు. అంటే అనుకున్న స్థాయికి ఉత్పత్తి చేయడంలేదు. సాంఘిక సేవలు వనరులు కూడా కొన్ని పూర్తిగా వినియోగింపబడటంలేదు. ఉదాహరణకు విద్యాసంస్థలు తీసుకుందాం. కావలసినంత గిరాకీ ఉండగా కూడా ఉపయోగించుకునే శక్తి దేశంలో లోపిస్తుంది. ఇటువంటి పరిస్థితులు దేశం పురోగమించడానికి అవరోధాలే కదా!

## 30.3.3 రాజకీయ సమస్యలు

ఇప్పటి వరకు మనం భారతదేశ అభివృద్ధి ప్రక్రియలో సామాజిక, ఆర్థిక అంశాల పాత్రని గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు రాజకీయ అంశాలు దేశ అభివృద్ధి మీద వాటి ప్రభావం గురించి చర్చిద్దాం. దేశాభివృద్ధిలో ప్రజలు పాల్గొనడం అతి ముఖ్యమైనట్టిది. దేశ నిర్మాణం, ఒక్క శిష్ట జనుల ద్వారానే సాధించబడదు. అభివృద్ధి కార్యక్రమాలు కూడా పరిపాలకులు, సాంకేతిక నిపుణుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పలేం. ప్రజలు అభివృద్ధి ప్రక్రియలో చురుకుగా పాల్గొనే అవకాశాలు, అందుకు తగిన యంత్రాంగం కల్పించాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఎన్నో పరిశీలన సంఘాలు, కమిటీలు పంచవర్ష ప్రణాళిక నివేదికలు అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల ప్రమేయం గురించి నొక్కి చెప్పాయి. గున్నార్ మిర్డాల్ అనే ఆర్థిక శాస్త్రవేత్త అభిప్రాయంలో అభివృద్ధి ద్వారా ఏ ప్రజలైతే లాభం పొందుతారో వారు బాధ్యత తీసుకుంటేనే అది సాధ్యం అవుతుంది అన్నాడు. అయితే ఈ విషయం మీద సర్వజనాంగీకారం ఉన్నా గత 35 సంవత్సరాల అనుభవం ఏంచెప్తోందంటే అభివృద్ధి పథకాలలో ప్రజల పాత్ర అలంకార ప్రాయమేనని, క్రియాత్మక పాత్రని ప్రజలకు కల్పించబడలేదనే చెప్పాలి.

భారతదేశం ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం ప్రభుత్వం నడవడానికి రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు. (వివరాలకు భారతదేశం రాజకీయ లక్షణాలు పాఠాన్ని చూడండి). సమాఖ్య రాజ్యాంగంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజనలలో సమతౌల్యం ఉండాలి. గాంధీజీ గ్రామస్థాయి సంస్థలకు అధికారాలు లభించినపుడే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంది అని అన్నాడు. గ్రామస్థాయిలో పంచాయితీరాజ్ సంస్థలు ఇందుకొరకే ఏర్పాటయినాయి. అయితే స్థాపించిన ఉద్దేశం ఒకటైతే ఈ సంస్థల పనితీరుతెన్నులు వేరేగా ఉన్నాయి. అసలు దేశ రాజ్య వ్యవస్థలోనే కేంద్రీకరణ ధోరణులు ఎక్కువయ్యాయి. రాజకీయ అధికారం కొన్ని స్థాయిలలోని, సంస్థలలోను కేంద్రీకృతం అవుతోంది. అయితే ఈ ధోరణులు ప్రజాస్వామ్య వ్యవస్థలో అపసవ్యాలు సృష్టిస్తున్నాయి.

---

## మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 3

---

(1) సమాజ అస్థిరతకు దోహదం చేసే సాంఘిక సమస్యలను వివరించండి.

BRAOU

(2) ప్రధాన ఆర్థిక సమస్యలు ఎటువంటివి.

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

(3) కింది వాటిలో రాజకీయాభివృద్ధికి అవసరమైన ప్రధానాంశం ఏది?

(అ) జాతీయ సంపదపంపిణీ సమానంగా జరగాలి.

(ఆ) నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజలందరూ పాల్గొనాలి.

(ఇ) శాస్త్రీయ విద్యా విధానం

## 30.4 సారాంశం

శాసనసభలు కార్య నిర్వాహక వర్గం, న్యాయ స్థానాలు సమర్థంగా పనిచేస్తేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. నిశితంగా పరిశీలిస్తే ఈ సంస్థ సమర్థవంతంగా పనిచెయ్యడంలో చాలా లోపాలున్నాయని తెలుస్తుంది. శాసనసభ ప్రాధికారాన్ని క్రమంగా కోల్పోతోంది. విధుల నిర్వహణలో సమర్థవంతంగా పనిచెయ్యలేక పోతున్నాయి. న్యాయ వ్యవస్థ కూడా తన విధి నిర్వహణలో క్లిష్టపరిస్థితులు ఎదుర్కొంటోంది. న్యాయం పేదవర్గాలకు అందుబాటులో లేదు. ఎంతో ధనం వెచ్చిస్తే తప్ప న్యాయం కోసం ఆశించడం సాధ్యపడదు. న్యాయం పొందడంలో ఎంతో జాప్యం జరుగుతోంది. దానివల్ల తీర్పువచ్చే సమయానికి ఇరువర్గాలు ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. న్యాయానికి నిరాకరించినట్లే, సకాలంలో జరగని న్యాయం అన్యాయంతో సమానం.

అయితే ఈ మూడు అంగాలలో కార్యనిర్వాహక వర్గం అతి శక్తివంతమైనదిగా రూపుదిద్దుకుంది. కార్యనిర్వాహక వర్గం మిగతా రెండు అంగాల పరిధులను అతిక్రమించింది. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యవస్థలను పటిష్టం చేసి సమాఖ్య రాజ్యాంగ వ్యవస్థని పటిష్టం చేయడానికి ప్రయత్నాలు జరుగలేదు. అధికార కేంద్రీకరణ, క్రింది సంస్థలపై నియంత్రణ, నిర్ణయ విధానంలో ప్రజల పాత్రను విస్మరించడం లాంటి పరిణామాలు దేశం అభివృద్ధి పంథాలో పయనించడానికి అడ్డంకులవుతున్నాయి.

అభివృద్ధి అనేది ఎంత జటిలమైందో భారతదేశ అభివృద్ధి అనుభవం వెల్లడిస్తుంది. రాజకీయ ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక రంగాలన్నిటికీ వర్తించే ప్రక్రియగా అభివృద్ధిని పరిగణించాలి. పై రంగాలలో భారీఎత్తున మార్పులు తీసుకురాగలిగితేనే అభివృద్ధిని సాధించడం వీలవుతుంది. ఈ కోణం నుంచి పరిశీలిస్తే మన సమాజం కుల మత, భాషాభిమానాలతో విడిపోయిందని తేటతెల్లమవుతుంది. మూఢ నమ్మకాలు, అశాస్త్రీయ దృక్పథంతో సాంస్కృతిక రంగం ఆశాజనకంగా లేదు. విస్తృతమైన పేదరికంలోను, ప్రాంతీయ అసమానతలతో, మానవ భౌతిక వనరులు పూర్తిగా వినియోగించుకోలేక పోవడం మొదలగు సమస్యలతో ఆర్థికరంగం ఛిన్నా భిన్న పరిస్థితులలో ఉంది. సరైనదారి చూపెట్టవలసిన రాజకీయ వ్యవస్థ కేంద్రీకృత ధోరణులతో అభివృద్ధి ప్రక్రియలో ప్రజల పాత్రకి అవరోధాలు కల్పిస్తోంది. పై కారణాలవల్ల అభివృద్ధి దిశలో పయనం అతి నెమ్మదిగా ఉంది. ఇప్పటివరకు సాధించిన విజయాలు అన్ని తరగతుల ప్రజలకు సమానంగా అందలేదు. ఒక సమగ్ర పథకం ప్రకారం అన్ని రంగాలలో మార్పు తీసుకురాగలిగితే గాని అభివృద్ధిని శీఘ్రగతిన సాధించడం సాధ్యంకాదు.

BRAOU

## 30.5 మీ అవగాహనను పరీక్షించుకోండి – మాదిరి జవాబులు

**అభ్యాసం 1**

(1) స్థూలంగా అభివృద్ధి అంటే, సమాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలలో మార్పు, తద్వారా మానవ జీవితానికి పూర్తి సంతోషం కలగడం, జీవన ప్రమాణం పెరగడం అని చెప్పవచ్చు.

**అభ్యాసం 2**

(1) జవాబు కోసం 30.2 చూడండి.

అభ్యాసం 3

(1) సామాజిక అస్థిరతకు దోహదం చేసే ప్రధాన కారణాలు : మతం, కులం, అశాస్త్రీయ విలువలు, సంఘంలో స్త్రీకి హోదా లేకపోవడం, అశాస్త్రీయ విద్య మొదలగునవి.

(2) దేశ ఆర్థిక సమస్యలలో ప్రధానమైనవి: పేదరికం, ప్రాంతీయ అసమానతలు, జాతీయ సంపద పంపిణీలో అసమానతలు, మానవ భౌతిక వనరులను సరియైన విధంగా ఉపయోగించుకోకపోవడం.

(3) నిర్ణయీకరణ ప్రక్రియలో ప్రజల చైతన్య వంతమైన భాగస్వామ్యం.

## 30.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. భారతదేశ అభివృద్ధికి సంబంధించిన ప్రధాన అంశాలను వివరించండి.
2. అభివృద్ధిని త్వరితంచేయడంలో శాస్త్రీయ, లౌకిక విలువల ప్రధాన్యతను పేర్కొనండి.
3. అభివృద్ధిపథంలో భారతదేశ అనుభవాన్ని వివరించండి.
4. అభివృద్ధిలో రాజకీయ అంశాలేవి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. అభివృద్ధి – అర్థం
2. ఆర్థిక అంశాలు – అభివృద్ధి
3. సామాజికాభివృద్ధి అంటే ఏమిటి.
4. ప్రాంతీయ అసమానతలు అంటే ఏమిటి.

BRAOU

**– ఆచార్య వి.యస్. ప్రసాద్.**

# BOOKS CONSULTED AND SUGGESTED READING


| | | |
|---|---|---|
| Gunnar Myrdal | : | Contemporary Problems of the Third World |
| A.G. Frank | : | Capitalism and Underdevelopment in Latin America |
| Frantz Fanon | : | The Wretched of the Earth |
| Friends & Rius | : | Mao for Beginners (also in Telugu, Hyderabad Book Trust) |
| Fitzerald, C.P. | : | Revolution in China |
| Belden Talk | : | China Shakes the World |
| Alladi Vaidehi | : | Freedom Movement in India |
| Bipin Chandra | : | Modern India |
| A.R. Desai | : | Social Background of Indian Nationalism |
| R.L. Singh (ed) | : | India : A Regional Geography |
| Uppal, J.S. | : | Indias Economic Problems |
| NCERT | : | General Geography of India |
| Nagireddy, T | : | India Mortgaged |
| Yogendra Singh | : | Modernisation of Indian Tradition |
| M.N. Srinivas | : | Social Change in Modern India |
| Madhusudhan Reddy, K (Et al) | : | Bharata Rajyangam, Rajakeeyalu, Palana |
| Durga Das Basu | : | Introduction to the Constitution |
| Dhar, D.P. | : | Planning and Social Change |
| Michael Todaro | : | Economic Development in the Third World |
| Biorn Hattne | : | Current Issues in Development Theory |


BRAOU

# సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు

## పాఠ్య ప్రణాళిక

| | |
|---|---|
| **ఖండం 1** | **పూర్వయుగం** |
| భాగం 1. | ఆదిమ మానవుడు |
| భాగం 2. | సమాజ ఆవిర్భావం |
| భాగం 3. | సంస్కృతి, నాగరికతల ప్రారంభ దశ |
| భాగం 4. | ప్రాచీన నాగరికతలు : విశిష్టత |
| భాగం 5. | నూతన నాగరికత ఆవిర్భావం |
| భాగం 6. | నూతన నాగరికత ప్రధాన లక్షణాలు |
| భాగం 7. | ప్రాచీన నాగరికతలు : భారతదేశం |
| భాగం 8. | మధ్యయుగాలకు పరివర్తన |
| భాగం 9. | మధ్యయుగాల ప్రధాన లక్షణాలు |
| **ఖండం 2** | **ఆధునిక యుగ ఆవిర్భావం** |
| భాగం 10. | సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణలు |
| భాగం 11. | ఉదారవాద యుగం |
| భాగం 12. | అమెరికా విప్లవం |
| భాగం 13. | ఫ్రెంచి విప్లవం |
| భాగం 14. | పారిశ్రామిక విప్లవం: పెట్టుబడిదారీ విధానం |
| భాగం 15. | వలసవాదం, సామ్రాజ్యవాదం |
| భాగం 16. | ప్రజాస్వామిక సామ్యవాదం |
| భాగం 17. | మార్క్సిజం |
| భాగం 18. | రష్యన్ విప్లవం |
| భాగం 19. | మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు |
| భాగం 20. | ఐక్యరాజ్య సమితి |
| భాగం 21. | ప్రపంచ శాంతి సమస్యలు |
| **ఖండం 3** | **మూడవ ప్రపంచం** |
| భాగం 22. | మూడవ ప్రపంచ ప్రజలంటే ఎవరు |
| భాగం 23. | చైనా విప్లవం |
| భాగం 24. | భారత స్వాతంత్ర్య సంగ్రామం |
| భాగం 25. | భారతదేశ భౌగోళిక లక్షణాలు |
| భాగం 26. | భారతదేశ ఆర్థిక లక్షణాలు |
| భాగం 27. | భారతదేశ సాంఘిక లక్షణాలు |
| భాగం 28. | భారత దేశ రాజకీయ లక్షణాలు |
| భాగం 29. | భారత దేశంలో ప్రణాళికలు |
| భాగం 30. | భారత దేశ అభివృద్ధి సమస్యలు |

BRAOU

**Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY**

# UNDERGRADUATE COURSES - I YEAR

**SUBJECT : SOCIAL SCIENCES**

## Course : FOUNDATION COURSE

**ASSIGNMENT NO. III**

**N. B.**

1. Do not copy the answer directly from any of the books.
2. As far as possible try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source give the correct reference.
4. Use your own foolscape pages for writing the assignment.
5. Leave sufficient margins for the comments of the evaluator.
6. Completion of this assignment normally should not take more than an hours time.

---

## SECTION-A

*Answer any one question out of the two questions given in this section.*
ఈ విభాగాలలోని రెండు ప్రశ్నలలో ఏదేని ఒక దానికి జవాబు వ్రాయండి

*Answer should be in about 30 lines.*
జవాబు 30 పంక్తులకు మించరాదు

BRAOU

1. Explain the relation between Kuomintang and the Communist Party upto 1949. Show how the Communist Party ultimately emerged victory.
1949 వరకు కొమిన్ టాంగ్ కమ్యూనిస్టుపార్టీకి మధ్యగల సంబంధాలను వివరించి. కమ్యూనిస్టుపార్టీ చివరికి ఎలా విజయం పొందిందో తెలపండి

2. Sketch the role of Gandhi in the independence struggle.
స్వతంత్ర సమరంలో గాంధీజి పాత్రను వర్ణించండి

## SECTION-B

*Answer any 2 questions out of the 4 quastions given in this section.*
ఈ విభాగంలోని 4 ప్రశ్నలలో ఏవేని రెండింటికి జవాబు వ్రాయండి.

*Answers should be in about 10 lines.*
జవాబు 10 పంక్తులకు మించరాదు.

1. State the main problems of the Third World.
మూడవ ప్రపంచదేశాల ప్రధాన సమస్యలను వివరించండి.

2. Explain the significance of the concepts 'society' and 'culture'.
'సమాజం', 'సంస్కృతి' భావనల ప్రాధాన్యతను వివరించండి.

3. Discuss the unitary features of Indian Constitution.
భారత రాజ్యాంగ ఏక కేంద్ర రాజ్యలక్షణాలను చర్చించండి.

4. Write about Locke's theory of natural rights.
లాక్, సహజ హక్కుల సిద్ధాంతం గూర్చి వివరించండి.

BRAOU